పై రాజకీయ కారణములకుఁ దోడాంధ్ర దేశమునందలి యప్పటి మత సాంఘిక పరిస్థితులు కూడ మహాభారతాంధ్రీకరణమున కనుకూలములు కాకుండెను. క్రీ. శ. 12వ శతాబ్ది మధ్యభాగమునఁ బశ్చిమ చాళుక్య రాజ్యము నాక్రమించిన బిజ్జలునికి బండారియు మంత్రియునైన బసవేశ్వరుఁడు వీరశైవ మతమును స్థాపించెను. ఈమతము భక్తి

ప్రధానమైనది. నిశ్చలమైన శివభక్తి యున్నచో మోక్షము కరతలామలకమగుననియు, యజ్ఞ యాగాదికర్మములు నిష్ఫలములనియు, వేదప్రామాణ్యమును గాని వర్ణభేదములను కానియంగీకరింప నవసరము లేదనియు బసవేశ్వరుఁడు ప్రచారము కావించెను. అతిలోక మహిమానుభావసంపన్నుఁడైన యతఁడు ప్రదర్శించిన మహిమలును గావించిన బోధలును బలువురి నాకర్షించెను. క్రమముగా వీరశైవమతము కన్నడ దేశమునఁ కాక పరిసర ప్రాంతములకుఁ గూడ వ్యాపించెను. వర్ణవిభేద రహితమును, భక్తిప్రధానమును నైన యామతము నవలంబించి యాంధ్రదేశమునందలి కొందఱుకవులును పండితులును దమ కవితా పాండిత్యములను ప్రతిభాసంపదను దత్ప్రచారమునకై వినియోగింపఁ దొడంగిరి. అట్టివారిలో శివతత్త్వ సార కర్తయైన మల్లికార్జున పండితారాధ్యుఁడును, బసవ పురాణ పండితారాధ్య చరితాది బహుగ్రంథకర్తయై వీరశైవమునకు గురుపీఠమని చెప్పఁదగిన పాల్కురికి సోమనాథుఁడును ముఖ్యులు.

ఆంధ్రదేశమున నిట్లు వీరశైవ మతమొకవంక వ్యాప్తి చెందుచుండ నాకాల మననే యింకొకవంక రామానుజాచార్య ప్రతిష్ఠితమైన విశిష్టాద్వైత మతముకూడ వ్యాపింప నారంభించెను. రామానుజుఁడు క్రీ. శ. 1018 వ సంవత్సరము ప్రాంతమున ద్రావిడ దేశమందలి శ్రీ పెరుంబూదూరను గ్రామమున జన్మించెను. అతఁడు కాంచీ పురమున వేదాంత విద్యా రహస్యముల నభ్యసించి, శంకరభగవత్పాదుల అద్వైత మత మును ఖండించుచు విశిష్టాద్వైతమను పేరుగల వైష్ణవమతమును ప్రచారము చేయఁ దొడంగెను. ఈమతముకూడ భక్తిప్రధానమైనట్టిదే. కేవల జ్ఞానము ముక్తిప్రదము కాఁజాలదనియు, వర్ణ విభేదముల వలన నెట్టి ప్రయోజనమును గలుగ దనియు నిందలి ప్రధాన సిద్ధాంతములు. ఆ కాలమున చోళ సామ్రాజ్యము నేలుచుండిన కులోత్తుంగ చోడదేవుఁడు (రాజరాజ నరేంద్రుని కుమారుఁడు) శైవమతాభిమాని యగుటచే రామానుజుని మతము నాదరింపక పోవుటయే కాక దానియెడ వైముఖ్యము కూడఁ బ్రదర్శించెను. రామానుజుఁ డందుచే రాజదండనమునకు వెఱచి చోళ సామ్రాజ్యమును వీడి హొయసాల రాజ్యమునకుఁ బాఱి పోయెను. కులో త్తుంగ చోడుని యనంతరము విక్రమ చోడుఁ డాతని దన రాజ్యమున కాహ్వానించెను. రామానుజుఁడు కూడ శంకరునివలె ప్రస్థానత్రయమునకు స్వమతానుగుణముగా భాష్య ములు వ్రాసి దేశ సంచారము కావించుచు విశిష్టాద్వైతమును ప్రచార మొనరించెను. ఈ విధముగా దక్షిణాంధ్ర దేశమందలి యధికభాగ మాతని ప్రబోధమునకు లోనగుట సంభ వించెను. క్రీ. శ. ౧౨వ శతాబ్ది చివరి భాగమునను ౧౩ వ శతాబ్ది ప్రథమ పాదమునను నివసించి యుండిన తిక్కన తాత యగు మంత్రి భాస్కరుఁ డొక రామాయణము రచించి నట్లు ప్రతీతి కలదు. ఈ రామాయణమే తరువాత హుళక్కి భాస్కరాదులచేఁ బెంపు చేయఁబడి భాస్కర రామాయణ మను పేరఁ బ్రసిద్ధినందెనని కొందఱు విమర్శకుల యభి ప్రాయము. తిక్కన నిర్వచనోత్తర రామాయణము నందలి

సార కవితాభి రాము గుంటూరి విభుని
మంత్రి భాస్కరు మత్పితామహునిఁ దలఁచి
యైన మన్నన మెయి లోక మాదరించు
వేఱ నాకృతి గుణములు వేయు నేల

యను పద్యమునుబట్టి మంత్రి భాస్కరుఁడు మంచికవి యనియు నతఁడు పూర్వరామాయ
ణమును మాత్రమే వ్రాసియుండుటచే నతని మనుమఁడైన తిక్కన ఉత్తర రామాయణ
మును రచించి రామాయణమును బూర్తి చేసెననియు ననుకొనుట కవకాశమున్నది.
కేతన దశ కుమార చరితమున నాతని వర్ణించుచు నతఁడు శాపానుగ్రహ శక్తి యుక్తుఁ
డనియు సాహిత్య విద్యా పారీణుఁడనియుఁ జెప్పియుండుట కూడ నీయూహకు బలము
చేకూర్చు చున్నది. పండితారాధ్య సోమనాథాదులు వీరశైవము నందభినివేశము
వహించి తత్ప్రచారమున కనువైన రచనలు సాగించు చుండ వైష్ణవ మతమునెడ
నాసక్తి గలవారు విష్ణుసంబంధి కథావస్తుకములైన రచనలు కావించు
చుండిరనియు, భాస్కరుఁడు రచించిన రామాయణ మట్టివానిలో నొకటై యుండు
ననియు భావింప వచ్చును. కేతన మంత్రి భాస్కరునికి "గౌరీపతి శ్రీపాద ప్రవణాంత
రంగుఁ"డను విశేషణము వాడెను. దీనినిబట్టి యితఁడుకూడ వీరశైవమతాసక్తుఁడే
యని తలంప నక్కఱలేదు. తిక్కనయు మొదట మహేశ్వరాంఘ్రికమల ధ్యానైక
శీలుఁడే. వీరి శివభక్తి వీరశైవ మతానుయాయుల శివభక్తివలె విష్ణు దూషణ పరా
యణమై మదురుపాకమునఁ బడినదికాదు. వీరు శివకేశవులను గొంచెమించుమించుగా
సమభావము తోడనే గొల్చుచుండిరి. అందుచేతనే భాస్కరుఁడు పూర్వ రామాయణ
మును తిక్కన ఉత్తర రామాయణమును రచించుట కవకాశము కలిగెను. ఇవి యప్పటి
వీరశైవ కవుల రచనలకుఁ బ్రతియోగముగా రచింపఁ బడినవనియు, నప్పుడు వైష్ణవ
మతానుయాయులు కూడఁ గొందఱుండి తత్ప్రచారము సాగించుచుండి రనియు
నూహించుట కాధారము లగుచున్నవి. క్రీ. శ. 1176–1182 సంవత్సరములకు నడుమ
జరిగిన పల్నాటి యుద్ధమునకుఁ గారకులైన నాగాంబా బ్రహ్మనాయకులలో బ్రహ్మ
నాయకుఁడు విష్ణుభక్తాగ్రేసరుఁడై పల్నాటివిష్ణువని ప్రఖ్యాతిగాంచెను. అతఁడు వర్ణ
భేదమును బాటింపక యన్నివర్ణముల వారును గలసి 'చాపకూడు' భుజించు నాచార
మును నెలకొల్పెను. అతని యాదరాభిమానములకుఁ బాత్రమగుటచే నా రోజులలో
వైష్ణవమతము విరివిగా వ్యాప్తి చెందెను.

మహాభారతమునకుఁ బంచమవేదమను నన్వర్థమైన పేరున్నది. వేదనిరూపిత
ధర్మనీతి తత్త్వములను గథోపాఖ్యానముల ద్వారా సామాన్య జనులకుఁగూడ సుబోధ
మొనరించుటకే కృష్ణద్వైపాయనుఁడు మహాభారతమును రచించెను. అదేకాక పురా
ణములన్నియు వేదార్థోపబృంహణార్థము రచింపఁబడినట్టివే. వైని పేర్కొనఁబడిన

వీరశైవమతము వేదప్రామాణ్యమును వేదోక్త కర్మములను అంగీకరించు నట్టిదికాదు. అందుచేఁ దన్మతానుయాయులలోఁ గొందఱు మహాకవు లుద్భవించినను వారువేద ధర్మ ప్రచారకమైన భారతము నాంధ్రీకరించుటకుఁ గడంగక స్వీయమత ప్రచారమున కను వైనవియుఁ దత్సిద్ధాంతములను బ్రపంచించు నట్టివియు నగు గ్రంథములనే రచించు టకు యత్నించిరి. ఇంక వైష్ణవ మతానుయాయులు వీరశైవుల వలె వేదప్రామా ణ్యమునకు విరుద్ధులు కాక పోయినను దమ కుపాయోపేయ భూతుఁడైన శ్రీమన్నా రాయణుని మహత్త్వమును వర్ణించునట్టియు స్వమత సిద్ధాంత ప్రచారకములైనట్టియు గ్రంథములను రచించి తద్ద్వారా అప్పుడు సత్వర ప్రచారము నందుచుండిన వీర శైవ మత ప్రభావము నిరోధింపఁ దలంచిరే కాని వేదములకు మాఱుట రూపమైన మహాభారతము నాంధ్రీకరణము కొనసాగించుటకు యత్నించి యుండలేదు. ఈవిధ ముగా నన్నయ మరణానంతరము సుమారు రెండు శతాబ్దుల వఱకును అతఁడారం భించిన మహాభారతము నాంధ్రీకరణము కొనసాగుట కవకాశము కాని యాను కూల్యము కాని లేక పోయెను.

శైవ వైష్ణవ భేదములు :

వీరశైవ వైష్ణవ మతములు రెండును భక్తిప్రధానములే యైనను, వానిలో నుపాస్యదైవము విషయమునను, వేదప్రామాణ్యము విషయమునను గొన్ని భేదము లున్నవి. వైష్ణవులు వీరశైవులవలె వేద ప్రామాణ్యమును, వేదోదిత కర్మకలాపమును బూర్తిగా నిరసించినవారు కారు. అందుచేతనే శ్రీమద్రామానుజుఁడు ప్రస్థానత్రయ మునకు భాష్యములు రచించెను. వీరశైవులు విభూతి రుద్రాక్ష మాలా ధరుఁడును బన్నగ భూషణుఁడు నైన శివుఁడే పరమదైవమని భావింప వైష్ణవులు శేష శాయియుఁ గౌస్తుభవనమాలాలంకారుఁడు నైన శ్రీమన్నారాయణునే పరమదైవముగా భావిం చిరి. బసవేశ్వరాదులు తమ రచనలను కన్నడ భాషలో సాగింప వైష్ణవభక్తులు తమిళమునఁ దమ రచనలు వెలయించిరి. ఈ విధముగా సహజసిద్ధములైన కొన్నిభేద ములు కాలక్రమమునఁ బెంపుచేయఁ బడి యీ రెండు మతముల నడుమను బరస్పర ద్వేషవైషమ్యములను రగిలించెను. నామములు వేఱైనను భగవంతుఁ డొక్కఁడే యనియు, ఏకం సద్విప్రాబహుధా వదంతి యనియు, భక్తులు తమ యభిరుచి విశేష ముల ననుసరించి భగవంతు నా యా రూపములతో భజింప వచ్చుననియు విస్మరించి వీరశైవులు శివుఁడే యధికుఁ డనియు వైష్ణవులు విష్ణువే యధికుఁ డనియు వాదించుచు నొండొరుల ద్వేషించుటకును, నిందించుటకును మొదలు పెట్టిరి. ఒక్కొక్కప్పు డీద్వేష వైరుద్ధ్యములు పరస్పర హింసనమునకుఁగూడ దారితీసెను. "శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే" యనుభావము కేవల సిద్ధాంతరూప ముననే నిల్చిపోయెను. శైవవైష్ణవు లావేశ పూరితులై పరస్పర దర్శన స్పర్శన

భాషణములనుగూడఁ బరిహరించు దుస్థితి యేర్పడెను. మల్లికార్జున పండితారాధ్యుఁడును పాల్కురికి సోమనాథుఁడును రచించిన కొన్ని పద్యములలో భవిజనులయెడ రోఁతయును, శైవేతరుల యెడ ద్వేషమును స్పష్టముగా వ్యక్తము చేయఁబడినవి.

కాదప్పు గొనఁగ నప్పి
గాదీఁ గొనఁగాదు గాదు కనఁదమలోనా
హ్లాదమునఁ బలుకఁ గాదుమ
హాదేవ పరాఙ్ముఖాత్ములగు పతితులతోన్.

శివ–268

శివభక్తులయెడ భయమును
శివునెడ నతి వీరగుణము శీలంబులయం
దవికల్పంబగు చలమును
భవియెడ రోఁతయును వలయు భక్తులకెందున్.

అనుభవ–58

మున్నగు పద్యము లిందుకు తార్కాణములు. సోమనాథునికి శైవేతరులు పండించిన ధాన్యములుగాని కూరగాయలుకాని తినరాదను నియమముండెడిదని చెప్పుదురు. మొత్తముమీఁద వీరశైవులకు మతవిషయమున వీరత్వమును ఆవేశమును అధికముగా నుండినట్లు తెలియవచ్చును. అప్పటి వైష్ణవులలో నింతవీరావేశము లుండెనని చెప్పుటకు నిదర్శనములు లేకపోయినను వారు శైవులను ద్వేషించుచు దూషించుచుండి రనుటకు మాత్రము సందేహములేదు. శైవవైష్ణవములు రెండును హిందూమతమునకుఁ జెందినశాఖలే. ఒకేమతమునకుఁ జెందిన రెండుశాఖలిట్లు పరస్పర ద్వేష విరోధములకుఁ బట్టుఁగొమ్మలై సానుభూతిలేక యొండొంటియెడ ఘోరముగను గూరిరముగను వర్తించుచుండుట సంఘమునఁగల యుదాత్తచిత్తులైన పెద్దల కత్యంత వేదనాకరమై యుండుటయు వారు యథాశక్తిగాఁ బరస్పర సానుభూతి సామరస్యములను గలిగింప యత్నించుటయు సహజము. అట్లు యత్నించిన వారిలో మహాపండితుఁడును గవియు ధీరధిషణావధీరిత దివిషదాచార్యుఁడును మంత్రిమాణిక్యమునైన తిక్కన సోమయాజి యొక్కఁడు. అందుచేతనే యతఁడు కేవల మంత్రిమాత్రుఁడుగాఁ గాక కారణజన్ముఁడుగా భావింపఁ బడుచున్నాఁడు.

తిక్కనవంశము, జీవితము :

అభినవదండి బిరుదాంకితుఁడైన మూలఘటిక కేతన తాను రచించిన దశకుమారచరితమును తిక్కనగారి కంకితము చేసియుండుటచే నందు వారి వంశమును రూపగుణశీల పాండితీప్రతిభాదులను వర్ణించియుండెను. దానినిబట్టి తిక్కనగారి పూర్వులను

గూర్చియు వారి జీవితమును గూర్చియుఁ గొంత తెలిసికొనుట కవకాశము కలుగు చున్నది. తిక్కన తల్లిదండ్రు లన్నాంబా కొమ్మన దండనాథులు. వారి యింటి పేరు కొట్టరువువారు. కొన్ని శాసనములలో కోష్టాధిపతి యను సంస్కృత శబ్దమునకు కొట్టారువు అను తెలుఁగుపదము వాడఁబడినదనియు, తిక్కనవంశమునందలి పూర్వు లెవరో కోష్టాధిపతి పదవిని నిర్వహించి యుండుటచే దానినిబట్టి వారికి కొట్టారువు అను యింటిపేరేర్పడి క్రమముగా కొట్టరువు రూపమును బొంది యుండుననియు శ్రీ చాగంటిశేషయ్య గారూహించి యున్నారు. కొట్టరువను గ్రామమునుబట్టి వారి కాగ్రహనామ మేర్పడి యుండినదని కొందఱు తలంచుచున్నారు కాని యట్టి గ్రామము గుంటూరు నెల్లూరు మండలములందెచ్చటను గానవచ్చుటలేదు. నిర్వచనోత్తర రామాయణమునందలి ''అమలోదాత్తమనిషే'' త్యాది పద్యమునుబట్టి తిక్కన వంశము వారు గౌతమ గోత్రులనియు ఆపస్తంబ సూత్రులనియుఁ దెలియుచున్నది.

తిక్కన వంశమునకు మూల పురుషుఁడు మావెన. మావెన యను పేరు గల యొకఁడు 'సుంకవెగ్గడ' (వస్తువులపై పన్ను రాఁబట్టెడి యధికారి) గా నుండి యా పన్నును గుంటూరు మండల మందలి సత్తెనపల్లి తాలూకాలోని మావెందల గ్రామమున నున్న సకలేశ్వర దేవునికి దీపము కొఱకై ధారవోసినట్లు 1129 వ సంవత్సరము నందలి యొక శాసనమువలనఁ దెలియు చున్నది. ఈమావెన తిక్కనవంశమునకు మూలపురుషుఁ డైన మావెనయే యై యుండవచ్చును. మావెన కుమారుఁడు గుండశౌరి, పౌత్రుఁడు కేతన. కేతనకు గుండన, భాస్కర మంత్రి, మహేశ్వరుఁడు అను ముగ్గురు కుమారు లుండిరి. వీరిలోని భాస్కర మంత్రియే సారకవితాభి రాముఁడును గుంటూరి విభుఁడు నని వర్ణింపఁ బడిన తిక్కన తాత. ఇతఁడు పూర్వ రామాయణమును రచించి యుండునని విమర్శకులు తలంచు చున్నారు. ఇతనికి కొమ్మమాంబ యందు కేతనబ్రెగ్గడ, మల్లన, సిద్ధన, కొమ్మన అను నలువురు పుత్త్రు లుదయించిరి. వీరిలో కేతన బ్రెగ్గడ పద్య కాదంబరీ కావ్యమును రచించెనని ప్రతీతి. సిద్ధనయు నతని కుమారుఁడైన ఖడ్గ తిక్కనయు చోడ తిక్క రాజు కడ మంత్రులును సేనాధిపతులునై పేరు గాంచిరి. కొమ్మన అన్నమాంబ యందు తిక్కన యను కుమారుని గాంచెను. ఇతఁడే మహాభారత కర్తయైన తిక్కన సోమయాజి.

కేతన దశ కుమార చరిత్రమున కొమ్మన భోగమానములకును, రూప దానముల కును, ధైర్య సత్యములకును, శౌచ శౌర్యములకును, నెలవై సూర్యవంశ భూపాల సుచిర రాజ్య వన వసంతుఁడై యలరారెనని వర్ణించి యున్నాఁడు. అతఁడు తన యర్ధాంగలక్ష్మి అన్నమ పతిభక్తి సౌభాగ్య భాగ్య క్షమాది గుణముల కిరవాలపై పోఁ డొందెనని యతఁడు ప్రశంసించి యున్నాఁడు. తిక్కన విరాట పర్వారంభమునఁ దన తండ్రి కొమ్మన గుంటూరి విభుఁడనియు, దండనాథుఁడనియు, మధుర కీర్తి నిరసించెఁ

V.R. NARLA MEMORIAL LIBRARY
DPRT
Acc. No
10246

డనియు, సాంగవేదవేది యనియుఁ జెప్పి యున్నాఁడు. అతఁడు నిర్వచనోత్తర రామాయణమునఁ దన తాత మంత్రి భాస్కరునికిఁ గూడ గుంటూరి విభుఁడను విశేషణము వాడి యున్నాఁడు. గుంటూరి విభుఁడను పదమును బట్టి కొందఱు వారు గుంటూరికి కరణములై యుండిరని తలంచుచున్నారు. వారు కరణములై యుండిన నుండవచ్చును గాని యంత మాత్రముచే వారిప్పటి కరణముల వలె వట్టి లెక్కలు వ్రాయువారుగా మాత్ర ముండిరని భావింపరాదు. తిక్కన కొమ్మనను గూర్చి చెప్పునప్పుడు వాడిన విభు, దండనాథ పదములను బట్టియు, కేతన యతఁడు గాండీవ ధన్వుఁ డోయన నెగడి సూర్య వంశ భూపాల సుచిర రాజ్యవసంతుఁడై యుండెనని చెప్పుటను బట్టియుఁ జూడ వారు శౌర్య పరాక్రమ ధుర్యులైన దండనాథులు గను బరిపాలకులుగను వ్యవహరించిరని చెప్ప వచ్చును. కొమ్మన కూడ చోడరాజుల కడ దండనాథుఁడుగా నుండి నెల్లూరు ప్రాంతమున జరిగిన యొక యుద్ధమున వీరమరణము నొందెననియు, నావార్తవిని గుంటూరు నందున్న యాతని భార్య అన్నమ సహగమనము కావించెననియుఁ జెప్పుదురు. ఆకాలమున మంత్రులు, దండనాథులు మున్నగువారు తమ కుమారులకుఁ గృతజ్ఞతా పూర్వకముగాఁ దమ ప్రభువుల పేర్లు పెట్టు నాచార ముండెను. దీనిని బట్టి చూడ మనుమసిద్ధి తండ్రియైన తిక్క రాజు పేరే తిక్కనకుఁ బెట్టఁబడెనని తోఁచుచున్నది. ఈపేరు శ్రీ కాళహస్తి యందలి తిరుకాళత్తి దేవుని బట్టి యేర్పడినదే. తిక్క రాజునకు తిరుకాళత్తి దేవ చోడుఁ డను పేరు కూడ నుండుట యిందుకు నిదర్శనము.

తిక్కన చిన్నతనము నందే యతని తల్లిదండ్రులు దివంగతులైరనియు నందుచే నతఁడు నెల్లూరున మంత్రి పదవి యందుండిన పెద తండ్రి సిద్ధనామాత్యుని కడకేగి విద్యా బుద్ధులు నేర్చెననియుఁ జెప్పుదురు. ఆ కాలమున నాతఁడు వేదవేదాంగములతోపాటు మనుమసిద్ధికి సహపాఠియై రాజనీతిని గూడ నభ్యసించి యుండును. కేతన దశకుమార చరితమున నతనికి వాడిన "సామాద్యుపాయ విదుఁడు, రాజనయ విధాప్రయోజన విశారదుఁడు, నరపతినయ విద్యా నైపుణ్య ప్రౌఢ భావుఁడు, నీతిచాణక్యుఁడు" మున్నగు విశేషణము లీవిషయమును బలపఱుచు చున్నవి. వయసున తిక్కన మనుమసిద్ధితో సమానుఁడో లేక యించుక పెద్దవాఁడో యై యుండును. మనుమసిద్ధి యాతని వరుసకు మామాయని పిల్చుచుండెనని నిర్వచనోత్తర రామాయణమునఁ జెప్పఁబడి యుండుటచే నతఁ డించుక పెద్దవాఁడై యుండునని యూహింప వచ్చును. తిక్కరాజు మరణానంతరము మనుమసిద్ధి రాజ్యాభిషిక్తుఁడు కాఁగానే తిక్కన మంత్రిపదవి నధిష్ఠించి యుండును. ఇది క్రీ. శ. 1253 వ సంవత్సరము ప్రాంతమున జరిగెననుట కవకాశ మున్నది. తిక్క రాజు శాసనములు 1252 వ సంవత్సరము వఱకును గనిపించు చున్నవి. తిక్కన కేవల మంత్రియే కాక దండాధీశుఁడు కూడ నైనట్లు కేతన వాడిన "తిక్క దండా ధీశున్" "తిక్క చమూపా" అను సంబోధనల వలనఁ దెలియు చున్నది. అతఁ డట్లు కులక్రమాగత మగు మంత్రి పదవి యందు వర్తిల్లుచు,

అందలంబు, గొడుగు, లడపంబు, మేల్కట్టు
చామరములు జమిలి శంఖములును
గంబగట్లు భూమి కానిక గాఁగఁ బెం
పెసఁగు రాచపదవులెల్లఁ

దశ–1–21

బడసి సమస్త సంపత్సమేతుఁడై రాజ్యసుఖము లనుభవించు చుండెను.

తిక్కన గుణగణములు :

కేతన దశకుమార చరితము నవతారిక యందును ఆశ్వాసాద్యంత పద్యము లందును తిక్కన గుణగణములను, రూపమును, స్వభావమును, ప్రతిభా పాండితీ విశేషములను వర్ణించి యున్నాఁడు. అందే యే విశేషణము లేయే గుణములను వ్యక్తము చేయుచున్నవో క్రింద సూచించు చున్నాను.

కీర్తిశాలి – దిక్ప్రారిత కీర్తిశాలి, దశదిశా విశ్రాంత యశుఁడు, దివిషన్నద్యంబు విమలయశుఁడు, సుజనవృత్త క్షోణీ దేవాదరోద్యద్ధన యశుఁడు, విస్ఫారయశో హారుఁడు, శ్లాఘనీయ ప్రచారుఁడు, కీర్తిస్తేమనిర్వృత్తి, అఖిల జగత్ప్రార్థకీర్తి, హృద్య స్ఫూర్తి సత్కీర్తి, సద్ధర్మోన్మననాన్వితకీర్తి, పవిత్ర చరిత్రుఁడు, పుణ్యమూర్తి, సతతశుద్ధాత్ముఁడు, అతుల శుభచరిత్రుఁడు.

విద్యాకళాపారగుఁడు – సకలవిద్యా కళాచణుఁడు, వాక్పతినిభుఁడు, చతురానన సన్నిభుఁడు, భారతీ సుస్థితి సంభావిత వదనుఁడు, వాణీస్ఫూర్తిమన్మూర్తి, విద్యా వైశారద్య సముద్యోతితమతి, కావ్యకళాజనిభూమి, వచస్సమగ్రతా చతురాస్యుఁడు, విద్వానికషోపలుఁడు.

ధైర్యగాంభీర్యాది గుణసంపన్నుఁడు – సౌజన్యాభరణుఁడు, వినయపరుఁడు, కరు ణార్ద్రస్వాంతుఁడు, పరహితార్థి, జనవినుత వివేకక్షాంతి సంపత్తి సౌమ్యాత్ముఁడు, బుధ బంధు జనాహ్లాదన తత్పరుఁడు, ధీరుఁడు, ధీరగుణాన్వితుఁడు సలిలనిధి గభీరుఁడు, సత్యభూషణుఁడు, వినయనిధి, కరుణామయాత్ముఁడు, ధైర్యజాంబూనదాద్రి, సుజన స్తుత గాంభీర్యుఁడు, ధైర్యసీమ, సద్గుణ సనాథుఁడు, కిల్బిషవికార మదస్మయదూరుఁడు, అతను గుణసమాజుఁడు.

మహాదాత – వితరణశ్రీయుతుఁడు, అర్థిమై బెక్కొళ్ళ నగ్రహారంబులు గానిచ్చు వాఁడు, భాస్వద్గుణ వితరణజిత భాస్వత్తనయుఁడు, ఆశ్రిత భరణుఁడు, కవీంద్ర లోకా ధారుఁడు, అసమదానత్యాగ లీలాసముద్య ద్వినయనిధి, అర్థిజనరాధేయుఁడు, కృతార్థి

భూతసంపన్నిధి, వందారుమందారుఁడు, సుకవీంద్రబృంద రక్షకుఁడు, విద్వద్భోగ్య భాగ్యుఁడు, విశ్రుతవిశ్రాణుఁడు.

వైభవ సంపన్నుఁడు, దేవేంద్ర విభవుఁడు, సంపద్విభవద్యో రాజపరిమాణుఁడు, దేవేంద్ర సమాన విభవుఁడు, వసుతృప్తాచార్యవర్యుఁడు, అపారవిభవ దేవేంద్రుఁడు.

సుందరాకారుఁడు – అభిరూప భావభవుఁడు, హృద్భవనిభమూర్తి, పుష్పాస్త్ర రూపోపమారాజన్మూర్తి, అంగజాకారుఁడు, సుజనాభినందితాకారుఁడు, పుష్పకోదండ తనుప్రభాచర విధాన విశారద భవ్యరూపుఁడు, మదనమూర్తి, పుష్పశర ప్రతిమాన మూర్తి, అవ్యాజలీలామనసిజుఁడు, మదనసమానాకృతి హృద్యుఁడు, వనితాబృంద నవీనమానజభవుఁడు, పద్మాతతనయనుఁడు, జలజసుభగ నేత్రుఁడు, కామినీచిత్త చోరుఁడు, అతులాకారుఁడు, శ్రీరమణీయ మహోరఃస్థల విజిత కాంచనోర్వీధర విస్తారిత బలుఁడు, కనకగిరితటీ వక్షఃస్థలాభోగుఁడు.

జితేంద్రియుఁడు – అంతరద్విషన్నిర్మథన ప్రభావ మహనీయ వివేకవిశాలబుద్ధి.
కలభాషణుఁడు – సతతప్రియ భాషణుఁడు, సరసమధురవాణి. అరభసకలభాషణుఁడు, శ్రీకరవచనుఁడు.

తేజోమహితుఁడు – మార్తాండ సమానతేజుఁడు, అతిదినకరతేజుఁడు, అలఘు మహిత ధాముఁడు, వియన్మణితేజుఁడు.

వేదవిద్యాపరీణుఁడు – సకలాగమార్థ తత్త్వవిచారోదారుఁడు, నానావేద వేదాంగ తత్త్వజ్ఞుఁడు, శ్రుతిసుభగమూర్తి, ఉదాత్త వేదవిద్యా ప్రతిపాలకుఁడు, వేదత్రితయాత్మకుఁడు, వేదాదిసమస్త విద్యాభ్యాస విభాసి, వేదాదిప్రకట వివిధవిద్యాభ్యాసాపాదిత మహత్త్వుఁడు, అనూనతపస్స్వాధ్యాయాది సుకృతపరిపాకుఁడు, నిస్తులామ్నాయ సేవుఁడు.

యజ్ఞాచరణపరుఁడు – కర్మఠుఁడు, ఉదాత్త శ్రౌతస్మార్త కర్మ తత్పరమతి, వేదోదిత కర్మవ్రతుఁడు, యాగవిద్యాభిరాముఁడు, సతతాధ్వర క్రియా కర్మఠ పాణిపద్మఁడు, మఖసంతోషిత మరుత్సమాజుఁడు: ఆగమప్రథిత కర్మ ప్రస్ఫురత్కీర్తి, అధ్వరాబ్జదిననాథుఁడు, సతత స్వాహాస్వధాది శబ్దద్వయ సంస్కృత హవ్యకవ్య సంతర్పిత మఖశిఖిముఖ నిలింప పితృవర్గుఁడు, యాగాహరణ చిత్తుఁడు, శుభకర్మ సముజ్జ్వలుఁడు.

కృతికర్త, కృతిభర్త, ఉభయకవి మిత్రుఁడు – తెనుఁగునను సంస్కృతమునను చతురుఁడు, "అపూర్వార్థచారుకవితమై నెగడిన బాణోచ్ఛిష్టం జగత్త్రయం బనిన పలుకు సఫలం బయ్యెన్, సరసకవీంద్రుల సత్పరిబంధము లొప్పఁ గొనును, లలిత నానా కావ్యములు

చెప్పు నుభయ భాషల యందు. కవి సరోజ మార్తాండుఁడు, సారకవితా నిర్మాణ చాతుర్యుఁడు.

కేతన తిక్కనకు ''పద్యాది త్రివిధ కావ్య వ-రీణుఁ''డను విశేషణము వాడియుండెను. పద్యాది త్రివిధ కావ్యములనఁగా పద్య గద్య చంపూకావ్యములని యర్థము. తిక్కన గద్య కావ్యములు కూడ నేవైన వ్రాసెనో లేక కేతన చంపూ కావ్యములందలి గద్య భాగముల నుద్దేశించియే యట్లు చెప్పెనో తెలియదు.

నీతివిద్యా నిపుణుఁడు – నీతి సంపదాఖండల పూజ్యుఁడు, భాసుర నయ శిక్షుఁడు, నీతి నిపుణ మతి జిత పురుహూతాచార్యుడు, ధీ సంపత్సార నిత్యుఁడు, మనుమసిద్ధి మహీశ సమస్త రాజ్య భార ధౌరేయుఁడు, నయోన్నతుఁడు, నీతి చాణక్యుఁడు, నరపతినయవిద్యా నైపుణ పోషిత భావుఁడు, అరిసచివ మహోపాయ హరుఁడు, అన్య సచివ దాత్రుఁడు, సామాద్యుపాయ విదుఁడు.

శివభక్తి తత్పరుఁడు – చిత్తనిత్యస్థిత శివుఁడు, అభవచరణాంభోజాతన్యస్త చిత్తుఁడు, సేవాతర్పిత శశాంక శేఖరుఁడు, పూజాతర్పిత రాజశేఖరుఁడు, సోమభృద్భక్తిమత్తుఁడు, లసిత హర పద పద్మైకావాస చిత్తమధుకరుఁడు. కేతన వాడిన యొండు రెండు విశే షణములు తిక్కన విష్ణుపద సేవా పరాయణుఁడని కూడ వ్యక్తము చేయు చున్నవి. ''హరి చరణ కమలో పాస్తి కృతస్వస్తి, శ్రీ కాంత చరణ యుగళీ కోక నదమధువ్ర తుఁడు'' అను నవా విశేషణములు. తిక్కన వంశము నందలి పూర్వులలోఁ గొందఱు హరిపూజా పరాయణులు కూడ నుండిరి. అతని పెదతండ్రి మల్లన ''హరిపూజాపరుఁ'' డని కేతన వర్ణించెను. నిర్వచనోత్తర రామాయణము నందలి ''మహేశ్వరాంఘ్రి కమల ధ్యానైక శీలుఁడ''ను దానివలన తిక్కన శివపూజా పరాయణుఁడైనట్లు తెలియు చున్నది. అంత మాత్రమున నతఁడు విష్ణుద్వేషి యని భావింప నక్కఱ లేదు. అంత దనుక నతఁడు మహేశ్వర చరణ కమలార్చనము నందే యెక్కువ మక్కువ చూపినను దరువాత క్రమముగా శివకేశవాద్వైతమును దాను భావించుటయే కాక లోకమునకుఁ గూడ చాటెను. ఆ అద్వైత భావము దాల్చిన దివ్యమూర్తి యే యాతఁడు రచించిన భారత భాగమునకుఁ గృతిపతియైన హరిహరనాథుఁడు.

తిక్కన గణపతి దేవుని దర్శించుట :

తండ్రి మరణానంతరము మనుమసిద్ధి నెల్లూరు రాజ్య సింహాసనమునఁ బట్టాభిషిక్తుఁడైనను ఆరంభ కాలమున నాతని రాజ్యము ప్రశాంతముగా సాగియుండ లేదు. అప్పుడు అక్కన బయ్యనలను దాయాదు లతని రాజ్యభ్రష్టుని గావించి రాజ్యము నాక్రమించి రనియు, మనుమ సిద్ధి వారిని దిరిగి జయించుట కశక్తుఁడై యుండుటచే మంత్రియు

మిత్రుఁడునైన తిక్కన యా కాలమున నోరుగల్లు సామ్రాజ్యమును బాలించుచుండిన గణపతి దేవుని దర్శించి యతని సాహాయ్యము నర్థించె ననియు, గణపతి దేవుఁడు పెద్ద సైన్యముతో వచ్చి వెలనాటి రాజును గెల్చి యప్పనములు గొని పిమ్మట నక్కన బయ్యన లను బాఱఁ ద్రోలి నెల్లూరు రాజ్యమున మనుమసిద్ధిని బునఃప్రతిష్ఠితుని గావించె ననియు సిద్ధేశ్వర చరిత్రము, సోమదేవరాజీయము అను గ్రంథముల వలనఁ దెలియు చున్నది. ఈ వృత్తాంతమును గణపతి దేవుని నాయకపల్లి శాసనము కూడ సూచించు చున్నది. "మహా మండలేశ్వరులైన కాకతి గణపతి దేవ మహారాజులు దిగ్విజయము సేసి పరమండళములు సాధించి దక్షిణ దిగు భాగమున నెల్లురు గాల్చి తద్విరోధులైన పడిహారి బయ్యన తిక్కనల వెరసిన శాత్రవ శిరంబులం గందుక క్రీడ వినోదము సలిపి దవిళ మండలమున కులో త్తుంగ రాజేంద్ర చోడ నిచ్చికొని నెల్లురి రాజుచేత ఎనుంగులం గన్నిగ గొనివచ్చి ...." అను నది యా శాసన మందలి ప్రసక్తమైన భాగము. పై గ్రంథములలో గణపతిదేవుఁడు సాధించినది అక్కన బయ్యన లను మనుమసిద్ధి దాయాదులనని యుండ శాసనమున బయ్యన తిక్కనలను పడిహారులైన తద్విరోధులని యున్నది. బయ్యన తిక్కనలని శాసనమునందుఁ చెప్పఁబడిన పేర్లే సరియైనవై యుండవచ్చును. పణిహారి, పడిహారి శబ్దములు ప్రతిహారి శబ్దమునకు వికృతులు. ప్రతిహారి యనఁగా ద్వార పాలకుఁడు. బయ్యన తిక్కనలు తిక్కరాజు కాలమున ద్వారపాలకులై యుందురు. వారు మనుమసిద్ధికి దాయాదులై (జ్ఞాతులై) యుండుటలోఁగూడ నాక్షేపముండదు. తిక్కరాజు మరణానంతరము వా రదనుచూచి బలము సంపాదించుకొని రాజ్యము నాక్రమించి యుందురు. వారు మనుమసిద్ధి భావమఱఁదులని శ్రీ వేదం వెంకటరాయ శాస్త్రిగారును, సోదరులని కీ. శే. దేవరపల్లి వేంకటకృష్ణారెడ్డిగారును భావించి యుండిరి. మనుమసిద్ధికి సోదరు లుండినట్లు కేతన దశకుమార చరిత్రయందుఁగాని తిక్కన నిర్వచనోత్తర రామాయణమునఁగాని చెప్పియుండలేదు. తిక్కరాజునకుఁ బెద్దభార్యవలన నొకకుమారుఁడు పుట్టి బాల్యమునఁనే మరణించెననియు, నతఁడు పుత్రార్థియై మఱియొక భార్యను వివాహమాడ నామెకు మనుమసిద్ధి జనించె ననియుఁ గొందఱు చెప్పుచున్నారు. (ఆం. సా. ఎకాడమి నిర్వచనోత్తర రామాయణ పీఠిక) తిక్కభూపతికి తిక్కరాజు నల్లుఁ డుండెననియు, నతఁడు తిక్కభూపతికి పెద్ద భార్యకుఁ దమ్ముఁడై మేనకోడలిని పెండ్లియాడి యుండుననియు, మేనల్లుఁడు చిన్నతనమునఁనే మరణించినందునఁ దిక్కరాజు రెండవభార్య కుమారుఁడైన మనుమ సిద్ధిని వారసునిగాఁ బ్రకటించుట కంటగింపుగా నుండుటచే నతఁడు మనుమసిద్ధి దాయా దుల తోడను తదితర రాజులతోడను గుట్రలు సాగించు చుండెననియు నందే చెప్పఁబడి యున్నది. ఈ తిక్కరాజు మనుమసిద్ధికి మేనమామయు భావమఱఁదియుకూడ నగును. కాని తిక్కన బయ్యనలలో నున్న తిక్కన యీతఁడగునో కాదో నిర్ణయిం చుట కాధారములు లేవు. తిక్కన (అక్కన) బయ్యనలు మనుమసిద్ధి దాయాదులని పై గ్రంథములందుఁ జెప్పఁబడిన విషయమే సత్యమైయుండును.

నాయకపల్లి శాసన మే సంవత్సరమునకుఁ జెందినదో యందుఁ జెప్పఁబడియుండ లేదు. అందుఁ బేర్కొనఁబడిన కులోత్తుంగ రాజేంద్ర చోడుఁ డెవ్వరో తెలిసి కొన్నచో నది శాసనకాలము నెఱుంగుటకుఁ దోడ్పడును. తిక్కరాజు "శైశవలీల నాఁడు పటుశౌర్య ధురంధర బాహుఁడైన పృథ్వీశ నరేంద్రుమస్తకము నేడ్తెఱఁ గందుక కేళిసల్పఁడే" యని తిక్కన నిర్వచనోత్తర రామాయణమున వ్రాసి యున్నాఁడు. వెలనాటి పృథ్వీశ్వరుని శాసనములు క్రీ. శ. 1186నుండి 1206 వఱకును గనఁబడుచుండుటచేఁ బై సంఘటనము 1206 లో జరిగెనని చెప్పవచ్చును. అతని తరువాత గొంకరాజును, రాయరాజేంద్ర చోడుఁడును, రెండవ గొంకరాజును, కులోత్తుంగ రాజేంద్రచోడుఁడును ఒకరితరువాత నొకరు వెలనాటిని గొంతకాలము చోళకులోత్తుంగునికిని గొంతకాలము కాకతిగణపతి దేవునికిని సామంతులై పరిపాలించి నట్లు తెలియుచున్నది. వీరిలో రెండవ గొంకరా జే కారణముచేతనో సామ్రాజ్యమున కెదురుతిరుగ గణపతిదేవుని సేనాధిపతియైన హేమాద్రిరెడ్డి యాతని నడఁచి వేసినట్లు ద్రాక్షారామ శాసనము (237) వలనఁ దెలియుచున్నది. బహుశః ఈకాలమునసే (1236, 37) రెండవ గొంకరాజునకు కులోత్తుంగ రాజేంద్రుఁడు జన్మించి యుండును. పులివట్టుకెఫీయత్తు "కులోత్తుంగ చోళమహారాజు" శాలివాహనం 1030 శకమందు (ఈ సంఖ్య సరియైనదికాదు. ఇది 1170 అని యుండనగును) పదకొండోయేట పట్టాభి షిక్తుఁడై నిత్యశివలింగ ప్రతిష్ఠలుచేసి రాజ్యంచేస్తూ ఉండగా తూర్పుదేశము నుంచి గజపతి సింహాసనస్థుఁడై గణపతిమహారాజు సేనాసమేతముగా వచ్చి చోడరాజు తాలూకు అకాలానను పలాయనం చేయించి దేశము స్వాధీనము చేసికొని"రని చెప్పుచున్నది. 1249 వ సంవత్సరమునాఁటి త్రిపురాంతక శాసనమున చోడెబోయఁడను నొకఁడు "రాజేంద్రచోడనృప కార్యవిధాన తంద్రుఁడై" యుండెవని చెప్పఁబడి యున్నది. ఇది చోడెబోయని భార్య జయసాని వేయించిన శాసనము. ఇప్పటికి కులోత్తుంగ రాజేంద్రచోడుని వయస్సు సుమారు పండ్రెండేండ్లుండును. గుంటూరు మండలము నందలి యినుమళ్ళ శాసనమున (1254) గణపతిదేవుని యనుచరుఁడగు కాలపనాయ కుఁడు తాను "వెలంది రాజేంద్రచోడ నిస్తారకుఁడ"నని చెప్పుకొని యున్నాఁడు. దీనినిబట్టి నాయకపల్లి శాసమునఁ బేర్కొనఁబడిన కులోత్తుంగ రాజేంద్రచోడుఁడు క్రీ.శ. 1237వ సంవత్సరమున జనించి తన పదొకండవయేట అనగా 1249 ప్రాంతమున నభిషిక్తుఁడై కాలపనాయ కాదుల సాహాయ్యము నంది వెలనాడు పాలించుచుండె ననియు, నాయకపల్లి శాసనము క్రీ.శ. 1253 వ సంవత్సరము ప్రాంతమునకుఁ జెంది యుండుననియు నూహింపవచ్చును.

కులోత్తుంగ రాజేంద్ర చోడుఁడు కాకతీయ సామ్రాజ్యమునకు సామంతుఁడై రాజ్యమేలుచుండఁగా గణపతి దేవుఁ డాతనిపైఁగూడ దండెత్తుటకుఁ గారణమేమను ప్రశ్న యుదయించును. వెలనాటి పృథ్వీశ్వరుని తిక్కరాజు సంహరించినప్పటి నుండియు వెల

నాటి చోడరాజులకు నెల్లూరు చోడరాజులపై మిక్కుటమైన ద్వేష మంకురించి యుండును. బలవంతుఁడైన తిక్కరాజు కాలములో వారాతని నేమియుఁ జేయఁ జాలరైరి. ఆతని మరణానంతరము మనుమసిద్ధి సింహాసన మధిష్ఠించుటయు నతని దాయాదులైన అక్కన బయ్యన లతని రాజ్యభ్రష్టు నొనరించుటయు జరుగుచుండ కులోత్తుంగ చోడరాజేంద్రుఁడు కూడఁ బూర్వ వైరమును స్మరించి యాదాయాదులకుఁ దోడ్పడి యుండును. ఈ సందర్భమున తిక్కరాజు నల్లుఁడును బావమఱఁదియు నైన అల్లుం దిక్కరాజు ప్రేరణ కూడఁ గొంత యుండవచ్చును. తిక్కన గణపతి దేవుని దర్శించినప్పుడీ వివరములన్నియు నాతనికిఁ దేట తెల్లము కావించి యుండును. అందుచే గణపతి దేవుఁడు మొట్టమొదట వెలనాడుపైదండెత్తి, కులోత్తుంగ రాజేంద్ర చోడు నోడించి, యాతని నక్కన బయ్యనల కుఁ దోడ్పడ రాదని మందలించి, పిమ్మట నెల్లూరుపై దాడి సాగించి యుండును. ఇదంతయు క్రీ. శ. 1253 ప్రాంతమున జరిగి యుండునని కీ. శే. చాగంటి శేషయ్యగారు కావించిన యూహ సమంజసముగానే కానవచ్చు చున్నది.

సిద్ధేశ్వర చరిత్ర, సోమదేవరాజీయములు :—

సిద్ధేశ్వర చరిత్ర మందును, సోమదేవరాజీయము నందును తిక్కన గణపతి దేవుని దర్శించుటయు, గణపతి యాతని మాట మన్నించి నెల్లూరుపై దండెత్తి అక్కన బయ్యనల సంహరించి మనుమసిద్ధిని నెల్లూరు సింహాసనమునఁ దిరిగి ప్రతిష్ఠించుటయు విశదముగా వర్ణింపఁ బడి యున్నవి. సిద్ధేశ్వర చరిత్ర కర్తయైన కాసె సర్వప్ప క్రీ. శ. 15 వ శతాబ్ది యారంభమునకును సోమదేవరాజీయ కర్త కూచిమంచి జగ్గకవి క్రీ. శ. 18 వ శతాబ్ది యారంభమునకును జెందినవారు. జగ్గకవి రచనకు సర్వప్ప ద్విపద కావ్యమే యాధారమై యుండును. సర్వప్ప తిక్కన యొరుగంటికి వచ్చుట నిట్లు వర్ణించి యున్నాఁడు.

" దిక్కు దిక్కుల నుండి తెరలి విద్యార్థు
లక్క డక్కడను గావ్యముల శ్లోకార్థ
మొక్కొక్క విధమున నొగి వినిపింప
జక్కన వినుచును నొక్కయందలము
నెక్కి తిక్కన సోముఁ డక్కడే తెంచె "

తిక్కన రాక ప్రతిహారు లెఱిఁగింప గణపతిదేవుఁ డాతని కెదురేగి, తన కొలువునకుఁ గొనివచ్చి, యాతని నతిభక్తి గౌరవించెను. పిమ్మట తిక్కన భారతాఖ్యాననును, భారత వీరులొనరించిన యుద్ధ ప్రకారములను విశదముగాఁ దెల్ప గణపతిదేవుఁడు విని మెచ్చి యతనికి వివిధ వస్త్ర భూషణాదులు బహుమానముగా నొసంగెను. అంత తిక్కన యా రాజేంద్రునితో నిట్లు మనవి చేసెను.

"తగుమాట విను మొక్క ధర్మ కార్యంబు
సూర్యవంశంబున సొబగొందు నట్టి
యార్య పూజిత వర్యుఁ డా మన్మ సిద్ధి
రాజుతా నెల్లూరు రమణతో నేల

... .

అక్కన బయ్యన లధిక బలిష్ఠు
లక్కట సిద్ధిరాయని బాఱఁ ద్రోలి
తక్కిన రాజ్యంబు తా మె యేలుచును
నొక్కకాసైనను జక్కఁగ నీరు
వారల దండించి వారి నెల్లూరు
వారి కిప్పింపు మవారణఁ బ్రీతి"

ఆ మాటలు విని గణపతి దేవుఁడు సేనలతో బయల్వెడలి

వెలనాడు చేరియు వీడెల్ల గాల్చి
వెలనాటి రాజును వెసగెల్చివాని
యప్పనంబులుగొని యటఁ జని రాజు
గుప్పన నెల్లూరు కూడనే తెంచి
యక్కన బయ్యన నచట సాధించి

. . . . . .

నెల్లూరి ప్రజలకు నేర్పువాటిల్లఁ
జెల్లించె మన్మన సిద్ధిరాజునకు
నెల్లూరు పట్టంబు నేర్పుతోఁ గట్టి

యచటఁ గొన్ని నెల లుండి తిరిగి యోరుగంటికి వెడలి పోయెను. సోమదేవరాజీయమునఁ గూడ నీ వృత్తాంత మీ విధముగనే యున్నది. తిక్కన గణపతి దేవునకు భారతార్థమునే కాక ద్వైతాద్వైత తత్త్వములును, ధర్మాధర్మ పద్ధతులును, రాజనీతి ప్రకారములును గూడఁ దెల్పెను. గణపతి దేవుఁడు అనుమకొండలో నున్న బౌద్ధ జనులను రావించి వారిని తిక్కనతో వాదింపఁ జేసెను. తిక్కన వారిని సులభముగా నోడించెను. అప్పుడు గణపతి దేవుఁడు బౌద్ధ దేవాలయములు కూలఁ ద్రోయించి, తిక్కనను బహు ప్రకారములఁ బూజించి, యతని కెనిమిది గ్రామము లిచ్చెను. తిక్కన తాను వచ్చిన పని తెల్పిన పిమ్మట గణపతి దేవుఁడు సంతసమున నందు కొడంబడి యతనికి నవ లక్ష ధనమును, యజ్ఞ కుండలములు నొసంగెను. రాజును వీడ్కొను సమయమున తిక్కన యతనికి మంత్రియైన శివ దేవయ్యను గనుఁగొని

"వసుమతీ నాథ! యీతఁ డీశ్వరుఁడు గాని
మనుజ మాత్రుఁడు గాఁడు పల్మాఱు నితని
యనుమతంబున నీవు రాజ్యంబు నెమ్మి
నేలు మని"

హిత ముపదేశించి వెడలి పోయెను. గణపతి దేవుఁడు మనుమసిద్ధిని సింహాసనమునఁ బునఃప్రతిష్ఠితునిఁ గావించి యతనికి రెండు వేల యైదు వందల గ్రామములు మనోవృత్తిగా నొసంగి మిగిలినవి తాను గ్రహించెను.

వై రెండు గ్రంథము లందును గూడ తిక్కన భారత కథను, భారత వీరుల యుద్ధ ప్రకారములను, మఱికొన్ని నీతి ధర్మతత్త్వ విషయములను గణపతి దేవుని కెఱిఁగించి నట్లున్నది. తిక్కన యప్పటికి ఉత్తర రామాయణమును గాని భారతమును గాని రచించి యుండలేదు. అతఁడు తన కభిమాన పాత్రమైన సంస్కృత భారతమును బురస్కరించు కొనియే యవి యన్నియుఁ జెప్పి యుండును. గణపతి దేవుఁ డతని వాగ్మితకు, పాండితీ ప్రాభవమునకు, వివరణ పద్ధతికి, వాద ప్రౌఢికి మెచ్చి యాతనికి వస్త్ర భూషణాదులను గ్రామములను ఇచ్చి గౌరవించుటే కాక యాతని మాట మన్నించి సేనలతో బయల్వెడలి మనుమసిద్ధి శత్రువుల నడంచి యతనిని నెల్లూరు రాజ్య సింహాసనమునఁ బునఃప్రతిష్ఠితుని గావించెను. ఈ విధముగా తిక్కనయు గణపతి దేవుఁడును గూడ మనుమసిద్ధి రాజ్య స్థాపనా చార్యులనఁ దగియున్నారు.

తిక్కన రచనలు :

క్రీ. శ. 1253వ సంవత్సరము తరువాతనే మనుమసిద్ధి ప్రశాంతముగ రాజ్యపాలనము కావించి యుండెను. అప్పటినుండియు నతనికి తిక్కనగారియెడ సహజసిద్ధమైన మైత్రీగౌరవము లినుమడించెను. అతఁడు తిక్కనగారి కవితాపాండితీ ప్రతిభా విశేషము లెఱిఁగినవాఁడు కావునఁ దానాతని మామ యని పిల్చుపిలుపు సార్థకమగు నట్లుగాఁ దనకు భారతీ కన్యనిమ్మని వినయపూర్వకముగాఁ గోరియుండెను. తిక్కనయు నందు కంగీకరించి, ధీరోదాత్తుఁడైన శ్రీరామచంద్రుని సద్వృత్తము సంభావ్య మగుటచే నుత్తరరామాయణము నిర్వచనముగా రచించి మనుమసిద్ధికే యంకితము కావించెను. అందాతఁడు మనుమసిద్ధి పూర్వులను, అతని గుణగణములను, పరాక్రమమును, విజయములను జక్కగా వర్ణించెను. సీతాపరిత్యాగ వృత్తాంతముతోఁ గూడిన యుత్తరరామాయణగాథ కరుణరస పర్యవసాయియైనట్టిది. తిక్కన దానిని రచించుట కాతని తాత భాస్కరమంత్రి పూర్వరామాయణమును రచించియుండుటయె కారణమై యుండును. తనతాత పూర్వరామాయణము రచించెనని యాతఁ డెచ్చటను స్పష్టముగాఁ జెప్పియుండక పోయినను "సారకవితాభిరాము, గుంటూరువిభుని,

మంత్రి భాస్కరు, మత్పితామహునిఁ దలఁచియైన మన్ననమై లోకమాదరించు''నని చెప్పుటలో నావిషయము వ్యంగ్యమగుచున్నది. తిక్కన యుత్తరరామాయణమును వాల్మీకిరామాయణోత్తర కాండము ననుసరించియే వ్రాసెను. అతని భారతాంధ్రీకరణమువలెనే యిందలి యనువాదమును మిక్కిలి స్వతంత్రమైనది. అతఁడుత్తర రామాయణమునందలి రామనిర్యాణగాథ ననువదింపక విడిచివై చెను. తరువాత జయంతిరామభట్టను నతఁడు దానినేకాశ్వాస ప్రబంధముగా రచియించి యుండెను. నన్నయ భారతమునవలెనే తిక్కనయు నిర్వచనోత్తర రామాయణమున మంగళా చరణమును సంస్కృతశ్లోకముతోఁ గావించెను. నిర్వచనోత్తర రామాయణ రచనము 1255–1260 సంవత్సరముల నడుమ సాగియుండును.

కేతన – దశకుమార చరితము :

సరిగా నీకాలమునసే మూలఘటిక కేతన తన దశకుమారచరితమును తిక్కన గారి కంకితముచేసి యుండును. ప్రభువుకన్న మున్నే తాను కృతిభర్తయగుటకు తిక్కన గారి వంటి యౌచిత్యజ్ఞుఁడు సమ్మతింపఁడు కావున నాకృతి స్వీకరణము నిర్వచనోత్తర రామాయణకృతి ప్రదానము తరువాతనే జరిగియుండును. కేతన వేంగీదేశమందలి వెంటిరాల (వెట్టిరాల) అనుపేరుగల అగ్రహారమునకు నగ్రణి, సంస్కృతాది భాషలఁ గావ్యకర్తృత్వమున నుతిగన్నవాఁడు; ఆంధ్రదేశమున సుప్రసిద్ధులైన ద్వాత్రింశన్మంత్రి మండనులలో నొకఁడైన బండారు కేతమంత్రికి మఱఁది. అతఁడు వేంగీదేశమును విడిచి, తనమఱఁది దండనాథుఁడుగా నుండిన వెలనాటిచోడుల కొలువునకేగి, యచటి నుండి నెల్లూరికేగి యుండును. అతఁడు నెల్లూరికెప్పు డెందుకువెళ్ళెనో చెప్పఁజాలము. తిక్కన సోమయాజి గణపతిదేవుని దర్శించుట కోరుగంటి కరుదెంచినప్పు డతనిఁ గలసికొని యతనితో నెల్లూరు వెళ్ళి యుండునని కొందటియూహ. అతఁడు తిక్కన గారి శిష్యత్వముకూడఁ జేసెనేమోయని యనుమానించుట కతని ఆంధ్రభాషాభూషణ గద్యయందలి "శ్రీమదుభయ కవిమిత్ర కొమ్మనామాత్య పుత్ర బుధారాధన విరాజి తిక్కన సోమయాజి వరప్రసాద కవితాది విలా''సేత్యాది వాక్యము వీలు కలిగించుచున్నది. అతఁడు వివిధకళా నిపుణుఁడు. బుధజనులచే అభినవదండియని పేరుగొన్నవాఁడు. సంస్కృతమున దండిమహాకవి రచించిన దశకుమార చరిత గద్య కావ్యమును జంపూ కావ్యముగాఁ దెనిఁగించి, తిక్కనగారికి వినిపించి, వారి మెప్పుగాంచి యుండెను. తిక్కనగారు మెచ్చుకొనిరనఁగా నారోజులలోఁ గవిత్వమున కొక సార్థక్యము. కవితచెప్పి వారిని మెప్పించుట బ్రహ్మయంతవానికిఁగూడ శక్యమైన పనిగాదు. అట్టివారు దశకుమార చరిత్రమును మెచ్చుకొనిరి. కేతన యానందమున మిన్నంది కృతిపతిత్వము స్వీకరింప వేడియుండును. తిక్కనగారేయడిగినట్లు దశకుమార చరిత్రమందున్నది. ఆ కవిత్వము తమకు మెచ్చుగొల్పుటచే రసజ్ఞశేఖరులైన వారు శిష్యానుగ్రహ

బుద్ధిచే తామే యడిగియు నుండవచ్చును. ఎట్లైనను కేతనకది వరప్రసాదము. అతఁడు వారి కంకితము చేసి కృతార్థుఁ డైనాఁడు. ఒక కవి యింకొక మహా కవికిఁ గృతి యిచ్చిన యీ సన్నివేశ మాంధ్ర వాఙ్మయమున మిక్కిలి విశిష్టమైనది. ఈ కృతి ప్రదానము మూలమునఁనే కేతన యందు కృతిపతి వంశ వర్ణనము కావించుటయు, తిక్కన గారిని గూర్చి మనకుఁ గొన్ని విషయములైనఁ దెలియుటయు సంభవించినది. తిక్కన అనంతామాత్యుని తాతయైన బయ్యనకు భవ్యభారతి యను బిరుద మొసంగెనఁట! ఆ కవి యుభయ కవి మిత్రు నట్టి బిరుద మిచ్చుటకుఁ బ్రేరేఁచిన కృతి రత్నము లేమి రచించెనో తెలియక పోవుట మనదురదృష్టము. తెలుఁగున మార్కండేయ పురాణము ననువదించిన మారన తిక్కన గారి శిష్యుఁడు. ఇతఁడు తిక్కన గారి అనుగ్రహము వలనఁ గవితాశక్తి తన కలవడినదని మార్కండేయపురాణము గద్యలలోఁ జెప్పుకొనియున్నాఁడు. నిజముగా నా మహా కవికి శిష్యత్వము చేయఁ జాలుట యొక యదృష్టమే.

విజయసేనము, కవి వాగ్బంధనము, కృష్ణ శతకము :

తిక్కన నిర్వచనోత్తరామాయణ భారతములనే కాక విజయసేనము, కవి సార్వభౌమచ్ఛందస్సు, కృష్ణ శతకము అను వానినిగూడ రచించెనని లోకమునఁ బ్రతీతి గున్నది. పెదపాటి జగ్గకవి తాను సంకలించిన ప్రబంధ రత్నావళిలో విజయసేనము లోనివని కొన్ని పద్యము లుద్ధరించి యున్నాఁడు. అప్పకవియు కస్తూరి రంగ కవియు సంశయప్లుత యతికి లక్ష్యముగా విజయసేనములోనిదని ''వల్లభుఁడేగు దుర్లభు'' డిత్యాది పద్యము నుదాహరించి యున్నారు. కూచిమంచి తిమ్మకవి యది చిమ్మపూడి అమరేశ్వరుని విక్రమ సేనములోనిదని సర్వలక్షణసార సంగ్రహమున నుదాహరించి యున్నాఁడు. విక్రమ సేనము కాని విజయసేనముకాని యిప్పుడు లభించుట లేదు. అందుచే వాని కర్తృత్వమును గూర్చి యిదమిత్థమని యేమియుఁ జెప్పఁ జాలము. కవిసార్వభౌమచ్ఛందమునకు కవి వాగ్బంధనమను నామాంతర మున్నట్లు తెలియుచున్నది. ''తనరన్ గవి వాగ్బంధం బను ఛందం బవని వెలయ హర్షముతోఁ దిక్కన సోమయాజి చెప్పెను జను లెల్లనుతింప బుధుల సమ్మతి గాఁగన్'' అని గ్రంథాంతపద్యము దీనిని దిక్కనయే రచించెనని స్పష్టముగాఁ జెప్పుచున్నను కేతన ఆంధ్ర భాషా భూషణమున ''మున్ను తెనుఁగునకు లక్షణ మెన్నఁడు నెవ్వరును జెప్పరే జెప్పెద''నని తనకు ముందు లక్షణ గ్రంథ మెవ్వరును రచించి యుండలేదని చెప్పుట చేతను, ఆ గ్రంథమున 'పాలవార్ధిశయన' వంటి యప ప్రయోగము లుండుటచేతను, యతులసంఖ్య యిరువది యేడుగాఁ జెప్పఁబడి యుండుటచేతను అది తిక్కన రచన కాదనియు ననంతామాత్యుని సమకాలికుఁడో ఆతని తరువాత నున్నవాఁడో దానిని రచించి యుండుననియు కీ. శే. చాగంటి శేషయ్యగారు భావ్రాయ పడియున్నారు. తిక్కన రచించిన కృష్ణశతకములోనిదని కొందఱు ''అరయన్ శంతను పుత్త్రుపై ..... జగదీశా! కృష్ణ! భక్తపోషా'' అను పద్యము నుదాహ

రించు చున్నారు. "కృష్ణ! భక్తపిఠియా" అను మకుటము గల శతకమిప్పు డెచ్చటను లభించుట లేదు. ఆ గ్రంథమో ఆ మకుటముతో నున్న మఱికొన్ని పద్యములో లభించినఁ గాని యీశతక కర్తృత్వమును నిర్ణయింపఁ జాలము.

తిక్కన సంస్కృత రచనలు :

తిక్కన కుభయ కవి మిత్రుఁడను బిరుదు కలదు. సంస్కృతాంధ్ర భాషలు రెండింటఁ గల కవులకు మిత్రుఁడని యీ బిరుదమున కర్థము. కేతన దశ కుమార చరిత్రమున "తెనుఁగునను సంస్కృతమునను జతురుఁడు, లలిత నానా కావ్యములు చెప్పు నుభయ భాషల యందు" నని చెప్పి యుండెను. మారన మార్కండేయ పురాణమున తిక్కన గారిని "ఉభయ కవిత్వ తత్త్వ విభవోజ్జ్వలుఁ"డని స్తుతించెను. తిక్కనగారే నిర్వచనోత్తర రామాయణమున "నేనుభయ కావ్యప్రౌఢిఁ బాటించు శిల్పమునఁ బారగుఁడన్" అని చెప్పుకొని యున్నారు. కంపరాయల భార్యయైన గంగాదేవి తన మధురావిజయ సంస్కృత కావ్యమున వాల్మీకి మొదలు లీలాశుకునివఱకుఁ గొంతమంది సంస్కృత కవు లను స్తుతించి చివర తిక్కయ, అగస్త్యుఁడు, గంగాధరుఁడు, విశ్వనాథుఁడు అనువారిని గూడ సన్నుతించెను. చివరి నలువురును ఆంధ్రులు. కాకతీయ యుగమున నుండిన వారు. అగస్త్యాదు లాంధ్రులయ్యును సంస్కృతమునఁ గవిత్వము చెప్పినవారు. తిక్కయ సంస్కృతమున రచించిన కావ్య మేదియుఁ గానవచ్చుటలేదు. "తిక్కయస్య కవేస్సూక్తిః" యనుచోట 'తిక్కయజ్వ కవేస్సూక్తిః' అనియున్నచో అతఁడు తిక్కన సోమయాజియేయని నిర్ణయించుటకుఁ గొంతసౌలభ్య మేర్పడి యుండెడిది. కాని యట్లులేదు. ఆమె తిక్కయనామముచే నెవరి నుద్దేశించెనో తెలియదు. తిక్కయ యను పేరుగల ఆంధ్రుఁడైన సంస్కృతకవి యెవ్వరును లేకపోవుటచే నామె తిక్కనసోమయాజినే పేర్కొని యుండెనని భావించుటలో వాఙ్మేపముండదు. తిక్కనవాసిన సంస్కృతశ్లోకములు రెండే మనకు లభించుచున్నవి. ఒకటి నిర్వచ నోత్తర రామాయణము నందలి మంగళాచరణము. రెండవది 'కిమస్థిమాలా' మిత్యాది హరిహరనాథ వర్ణనము. ఈ రెండింటిని మాత్రమే చూచి గంగాదేవి యాతనిని సంస్కృత కవుల పంక్తిలోఁ జేర్చియుండదు. అతఁడు సంస్కృతమునఁగూడఁ గావ్య రచన చేసియుండును. లేనిచో కేతన లలిత నానాకావ్యములు చెప్పు నుభయభాషల యందని యేలవర్ణించును? ఆతనిమాట యటుండ నవికత్థనుఁడైన తిక్కనయే "నేనుభయ కావ్యప్రౌఢిఁ బాటించు శిల్పమునం బారగుఁడ"నని యెందుకు చెప్పుకొని యుండును? పూర్వాంధ్రకవులు పలువురు ప్రధానముగాఁ దెలుఁగుననే కావ్యరచన కావించిన వారైనను ఉభయభాషలయందుఁ బ్రభుత్వము కలవారే. తిక్కనకూడ నట్టివాఁడేయని చెప్పుటయే పై వాక్యముల తాత్పర్యమని భావించుట యుచితము కాదు. అవి యాతఁడు సంస్కృతమునఁగూడఁ గావ్యమో కావ్యములో ప్రాసి యుండునని సూచించుచున్నవి. అవి లభింపకపోవుట మన దురదృష్టము.

తిక్కన యజ్ఞ మెప్పుడాచరించెను? అతఁడునిర్వచనో త్తర రామాయణ గద్యలలో బుధారాధన విధేయ తిక్కన నామధేయయని వ్రాసికొని భారతగద్యలలో బుధారాధన విరాజి తిక్కనసోమయాజి అని వ్రాసికొనుట యాతఁడు నిర్వచనో త్తరరామాయణ రచనానంతరమును భారత రచనకుఁ బూర్వమును యజ్ఞమాచరించి యుండె ననుటకు సూచనగా నున్నది. భారతము పంచమవేదమని ప్రసిద్ధివడసిన పవిత్ర గ్రంథము. దానిని వ్రాయువాఁడుకూడఁ బవిత్రుఁడై యుండవలయును. అందుచేఁ దిక్కన యజ్ఞము నాచరించి పవిత్రమూ ర్తియై తద్రచనకుఁ బూనియుండును. కేతన్న యాతని దశకుమార చరితమున "మఖసంతోషిత మరుత్సమాజుఁడు, యాగవిద్యాభిరాముఁడు, సతతాధ్వర క్రియాకర్మఠ పాణిపద్మఁడు" అని వర్ణించినను ఎచ్చటను సోమయాజియని పేర్కొని యుండలేదు. అందుచే నాతఁ డంతకుఁ బూర్వమొనరించినవి వైశ్యదేవాది యాగములే కాని సోమయాగముకాదని భావింపవలయును. మనుమసిద్ధి మ ర ణా నంతరమే యాతఁడు సోమయాజియై మహాభారత రచన కుపక్రమించి యుండును. మనుమసిద్ధి క్రీ. శ. 1263వ సంవత్సరమున పాండ్యులతో మోటుకూరు కడ జరిగిన యుద్ధమున మరణించెనని కొందఱును. కాటమరాజుతో యుద్ధమున నోటమి సంభవించిన పిమ్మట 1260 వ సంవత్సరము ప్రాంతమున మరణించెనని కొందఱును జెప్పుచున్నారు.

తిక్కన, భారత రచన :

తిక్కన మహాభారతమున మనుమసిద్ధి పేరైన నెత్తియుండలేదు. బహుశః అప్పటికాతఁడు మరణించి యుండుటయే యందుకుఁ గారణమై యుండును. అతని మరణానంతర మతఁడు మంత్రిపదవి నుండియు, రాజకీయములనుండియు విరమించి, యజ్ఞమొనరించి 1265–70 సంవత్సరములనడుమ భారతమును వ్రాయుటకారంభించి, సుమారు పదియేండ్లలో దానిని ముగించి యుండును.

తిక్కన తనబాల్యమునుండియు శైవవైష్ణవుల పరస్పర ద్వేషవైరుధ్యములను గమనించుచునే యుండెను. పెరిగి పెద్దయైన కొలంది ఆతనికాపరిస్థితులు మిక్కిలి మనస్తాపమును కలిగించెను. పవిత్రమైన హిందూమతమట్టి యంతఃకలహాములకును, అనవసరద్వేషములకును గుఱియై కలుషితమగుచుండుటచూచి యాతఁడు మతములకును దదనుయాయులకును సమన్వయ సామరస్యములు కలిగించుట యెట్లాయని యాతఁడు గాఢముగా నాలోచించుచుండెను. శివకేశవాంశములు రెండింటికిఁ గూడలియైన హరి హరనాథ దేవుఁడును, శివునికో విష్ణువునకో మాత్రము చెందియుండక సర్వధర్మ సమన్వయ సంధాన దక్షమయిన మహాభారతమును అతనికిఁ బరిష్కార మార్గములుగాఁ గనిపించెను. అందుచే నాతఁడాదేవుని గరణత్రయ శుద్ధితో నారాధించుచు, నామహేతిహాసమును నిరంతరము పఠించుచుండెను. అందుచేతనే యాతఁడు గణపతిదేవుని దర్శింపనరిగినప్పుడందలి విశేషములన్నియు నాతనికి వివరించి యాతని మెప్పు నొందఁజాలెను.

మనుమసిద్ధి యున్నంతకాలము తిక్కనకు రాజకీయాది వ్యవహారములతోడనే కాలము గడచిపోయెను. ఎట్లో వీలు చిక్కించుకొని యాతఁడు నిర్వచనోత్తర రామాయణమును మాత్రము రచింపఁజాలెను. ప్రధానాశయమైన మహాభారతరచన మింకను సిద్ధినిబొంది యుండలేదు. మనుమసిద్ధి మరణానంతర మాతఁడు లౌకికప్రవృత్తి చాలించుకొని భావితాంతఃకరణుఁడై యీ పంచమవేదరచనమునకుఁ బూనుకొనెను. తాను దానిని వ్రాయ నారంభించిన వృత్తాంతమును హరిహరనాథదేవుని కంకితము చేసిన వృత్తాంతమును అతఁడే విరాటపర్వారంభమున విశదముగాఁ జెప్పియున్నాఁడు. ఆసన్నివేశము పరమపవిత్రమును అత్యంత రమణీయమునై పఠితల కానందము చూఱ యిచ్చును.

తిక్కన స్వప్న వృత్తాంతము :

భారతమును రచింపవలెనను సంకల్ప ముదయించిన పిమ్మట దాని నెక్కడనుండి యారంభించుటాయని తిక్కనకు సందేహ ముదయించి యుండును. నన్నయ రచించిన యాంధ్ర భారతభాగమును శ్రద్ధతోఁ జదివి విద్యాదయితుఁడును ఆంధ్రకవిత్వ విశారదుఁడునై న యా మహాకవి దానిని దక్షతతో రచించెనని భావించిన వాఁడగుటచే నతఁడు దానినిఁ జర్వితచర్వణము చేయక మిగిలినభాగమును రచించి భారతమును బూర్తిచేయవలెనని నిశ్చయించెను. తరువాత నా ప్రబంధమండలి కెవరిని గృతినాథునిగాఁ జేయుదమని యాలోచించుచు నించుక నిద్రించు సమయమున నాతనితండ్రి కొమ్మన కలలో సాక్షాత్కరించి. దీవించి, "కిమస్థిమాలాం కిముకాస్తుభంవా పరిష్కియాయాం బహుమన్యసే త్వం, కింకాలకూటఃకిమువా యశోదాస్తన్యంతన స్వాదువదప్రిభోమే" యని నీవు తొల్లి రచించిన శ్లోకము నవధరించి భక్తవత్సలుఁడగు హరిహరనాథ దేవుఁడు నీదెస దయాళుఁడై, నాకలోకమున నున్న నన్నాకర్షించి కొలిపించికొని వీఁడె విజయం చేయుచున్నవాఁ"డని తెల్పి యాతనిఁ జూపించెను. తిక్కన యాదిక్కుచూచి సాష్టాంగ దండప్రణామ మాచరించి వినయమున ఫాలభాగమున నంజలి ఘటించి యంతంత నిలిచెను. ఆదేవుఁ డతని ననుకంపామయ దృష్టితోఁ దిలకించి దరహాసమానమునఁ దళుకొత్త తిక్కశర్మా నీవు

వైదికమార్గ నిష్ఠమగు వర్తనముం దగ నిర్వహించుచున్
భేదములేని భక్తిమతి నిర్మలవృత్తిగఁ జేయుచుండు మ
త్పాద నిరంతరస్మరణ తత్పరభావము కల్మినాత్మ స
మ్మోదముఁ బొందఁ గావ్యరసముం గొనియాడుచు నుందు వెప్పుడున్.

వ్యాసరచితమును, పంచమవేదమని ప్రసిద్ధినొందినదియు, సకల జనారాధ్యమునగు భారతమును నీవు తెనిఁగింపఁ బూనుట భవ్యపురుషార్థ తరుపక్వఫలమును బొందుటయే

నీపూనిక కియ్యకొని నేను కృతిపతిత్వ మర్థించి వచ్చితి"నని పలికెను. తిక్కన యానంద తరంగితాంతఃకరణుఁడై పునఃపునఃప్రణామము లాచరించి, తండ్రియనుమతి గాంచి, యాదేవునితో ''దేవా! భవద్భారి కారుణ్య క్షీరాంబునిధిని నాతుచ్ఛచిత్తమున విస్తార మహితముగ నునిచితివి. ఇదియెంతయు నాశ్చర్యము. ఇంతసేసిన నీకు మదీయవాణి సత్యంత విభూతి నించెసఁగు నిన్ను గొనియాడించుకొనుట యేమంతపెద్ద! నీ కరుణాతిశయమున నిట్లు పదస్థుఁడనై తిని. ఇంక జన్మాంతర దుఃఖములు తొలఁగించి నన్నుఁ గృతార్థుఁ గావింపు''మని విన్నవించి సర్వాంగా లింగిత మహీతలమగు నమస్కార మాచరించెను. అప్పుడాదేవదేవుఁడు ''ఓయీ! జననమరణాదులైన సంసార దురితముల కగ్గము కాకుండ తొలఁగు తెరువుగను వెలుఁగు నీకిచ్చితి'' నని పలికెను. తిక్కన బ్రహ్మానంద భరితుఁడై మేల్కాంచి కలలోఁగన్న చందము మరల మరలఁ దలంచుచు నా హరిహరనాథ దేవుని కంకితముగా మహాభారతము రచింపఁ బూనెను.

తిక్కన ఆరణ్యాపర్వ శేషము నేలవిడిచెను :

తిక్కన మహాభారతము నందలి యొక్కొక్క పర్వము నొక్కొక్క ప్రబంధముగా లేక కృతిగా భావించినవాఁడు. నన్నయ మూఁడు కృతులు రచింపఁగాఁ దాను నాల్గవదైన విరాటపర్వము మొదలుగాఁ బదునైదు పర్వములను దుదిముట్ట రచించు టొప్పునని యతఁడు విరాటపర్వారంభమునఁ జెప్పియున్నాఁడు. మారన, అప్పకవి మున్నగువారుకూడ నన్నయ మూఁడు పర్వములను రచించినట్లు తెల్పి యున్నారు. ఎట్టన ఆరణ్యపర్వ శేషమును బూరించుచు నాశ్వాసాంత గద్యలయందుఁ దనపేరు కాక నన్నయపేరునే ప్రకటించి యున్నాఁడు. వీని నన్నిటిని బట్టి కొందఱు నన్నయ మూఁడు పర్వములను సంపూర్ణముగా రచించియుండెననియు, నందుచేతనే తిక్కన నాల్గవదియైన విరాటపర్వము నారంభించి యుండెననియుఁ జెప్పియున్నారు. మఱికొందఱు నన్నయ ఆరణ్య పర్వమునందలి మూఁడాశ్వాసములపై నూటనలువది రెండుపద్యములనేరచించిన అమంగళమైన ఆరణ్యపర్వమును రచించుటచే మతిభ్రష్టుఁడై మరణించెనను ప్రవాదమొకటి యుండుటచేఁ దా నరణ్యశేష భాగమును రచించుచోఁ దనకేమగునో యను భయముచే దిక్కనదానిని విడిచి నాల్గవదియైన విరాటపర్వము నారంభించెనని చెప్పుచున్నారు. ఈ రెండింటియందును సత్యమున్నట్లు కనిపింపదు, నన్నయ ఆరణ్యపర్వమును సంపూర్ణముగా రచింపలేదను విషయము తిక్కన యెఱుంగును. తాను పద్యములోఁ జెప్పుచున్నప్పుడు నన్నయ రెండు పద్యములపై మూఁడాశ్వాసముల నూటనలువదిరెండు పద్యములు రచించెనని చెప్పుట యుచితమును ఆవశ్యకమును గాదని తలంచి యాతఁడు సామాన్యదృష్టితో మూఁడు పద్యములని చెప్పియుండును, అదియునుగాక తనరచించు భారతము నాతఁడు దేవదేవుఁడైన హరిహర నాథ దేవునికంకితము గావింప నిశ్చయించెను. అట్టియెడ నరణ్యపర్వమను కృతియందలి

యర్ధభాగము రాజరాజనరేంద్రునికి దత్తమై పోఁగా నందలి మఱొక యర్ధమును హరిహరనాథుని కొసంగుట కాతని మనసొప్పి యుండదు. పోనీ ఎట్టినవలె దానిని రాజరాజునకే యంకితముగా రచింపరాదా యన్న మానవాంకితముగా, నందును దనకు దెలియని యొక రాజునకంకితముగాఁ, గావ్యరచనచేయుట యాపరిపక్వ స్థితిలో నాతనికి సమ్మతము కాకపోయి యుండును. మఱియును ఏదైన నొక మహాకార్య మును జేయఁదలపెట్టినప్పు డెవ్వరో పూని కొంతవఱకుఁ జేయఁగాఁ దచ్ఛేషముతో దాని నారంభించుట పలువురి కంగీకారము కాఁజాలదు. అందుచేతనే తిక్కన ఆరణ్యపర్వ శేషము మాట దలపెట్టక తాను నాల్గవపర్వముతోఁ దనరచన యారంభించెను. అట్లుచేసినచోఁ బాఠకులకుఁ గథాసూత్ర విచ్ఛేదముచేఁ గలఁత కలుగదాయన మహాభారతకథ జగత్ప్రసిద్ధ మగుటచే దానివిషయమున నట్టిక్లేశముండఁజాలదు. ఈ విషయమునే తిక్కన.

కథ జగత్ప్రసిద్ధి గావునఁ బూర్వప
ర్వార్థయుక్తి సేయు నట్టి యెడల
యత్న మించుకంత యైనను వలవదు
వలసినట్లు చెప్ప వచ్చియుండు విరా – ౧ – 42

నని చెప్పి యున్నాఁడు. అరణ్యపర్వశేషమును రచించినచో నన్నయకు వలెఁ దనకుఁ గూడ నేదో కీడు మూఁడు నను భయముచే నాతఁడు దానిని విడిచెనని తలంచుటయు యుక్తము కాదు. తిక్కన ధీరుఁడు; వేదవేదాంగ వేత్త; తపశ్శాలి. అట్టివాఁ డట్టి మూఢ విశ్వాసములకుఁ దావిచ్చునని తలంచుట యాతని యుదాత్తతకు లాఘవము కల్పించుట యగును. పదునైదు పర్వముల రచన పూర్తియైన పిమ్మటనైన నాతఁడు మరల వెనుకకు వచ్చి యారణ్యపర్వశేషము నేల పూరింపరాదని యెవ్వరైన నడుగ వచ్చును. తన రచించిన భారతమును హరిహరనాథునికే యంకితము చేయవలెనను నిశ్చయమును, సగ మన్యదత్తమైన కృతి యందలి యింకొక సగము నాతని కిచ్చుట యుక్తము కాదను తలంపును ఆతఁడట్లు చేయమికిఁ గారణములై యుండును. మఱియుఁ బదునైదు పర్వములు రచించిన పిమ్మట నాతఁ డెంత కాల మెట్లు జీవించెనో మనకుఁ దెలియదు.

తిక్కన, హరిహరనాథుఁడు :

తనకాలమున వీరశైవులకును వైష్ణవులకును వర్తిల్లుచుండిన ద్వేషవైరములను జల్లార్చి వారికి సామరస్యము కల్గించుటకై తిక్కన హరిహరనాథుఁడను శివకేశవా ద్వైత మూర్తిని గల్పించి యుండుననియు, నతఁడు తద్భావనా కల్పితుఁడే కాని యట్టి దేవుఁ డారోజులలో జనారాధ్యుఁడై యుండుట విశ్వాస్యము కాదనియుఁ గొందఱు చెప్పుచున్నారు. మఱికొందఱు నెల్లూరున నిప్పుడు రంగనాథాలయ మున్నచోట నాకాలమున హరిహరనాథాలయ ముండెననియుఁ, దిక్కనయందుఁ గూర్చుండి భారత

మును రచించి యుండిన కతమునసే విరాటపర్వాదిని "ఈదృశంబులగు పుణ్యప్రబంధం బులు దేవసన్నిధిం బ్రశంసించుటయునొక యారాధన విశేషం బగుటంజేసి"యని రచించె ననియుఁ జెప్పుచున్నారు. ఆ రోజులలో పెన్నానది రెండుపాయలై ప్రవహించు చుండెననియు, నందొకపాయ నెల్లూరునకు దక్షిణముగాఁ బాఱుచుండెననియు, దాని దక్షిణతీరమున నప్పుడు హరిహరనాథ దేవాలయ ముండెననియు, దాని శిథిలము లిప్పుడుకూడ గోచరించుచున్నవనియు, బైచరాజు వేంకటనాథుఁడు తన పంచతంత్ర మును హరిహరనాథుని కంకితముచేసి యుండుటచే నాతనికాలము (15వ శతాబ్ది) వఱకు హరిహరనాథ దేవాలము నెల్లూరున నుండినట్లు భావింపవచ్చుననియు పదు నొకండవ శతాబ్దియందలి యొక ద్రాక్షారామ శాసనమువలన సప్తగోదావర సంగమ మున నొక హరిహరనాథ దేవాలయ ముండినట్లు తెలియుచున్నదనియు, కీ.శే. చాగంటి శేషయ్యగారు వ్రాసియున్నారు. తిక్కన హరిహరనాథుడు భావనారాధ్యుఁడని రెండుమూఁడుచోట్లఁ జెప్పినను అతని కాలమున నాదేవునికొకదేవాలయ మచ్చట నుండెనని భావించుటయే సమంజసముగా నుండును.

కాటమ రాజు కథ :

కనిగిరి సీమలోని ఎఱ్ఱగడ్డ పాటి కథిపతిగ నుండిన యాదవ వంశోద్భవుఁడైన కాటమరాజు దేశమున నతివృష్టి సంభవింప పశువుల మేతకై మనుమసిద్ధి రాజునకు సంబంధించిన పచ్చిక బీళ్ళను పుల్లరికిఁ గైకొని, పశువులను మేపుకొని, పుల్లరిచెల్లింపక యే వెడలిపోవుటచే నతని సేనలకును మనుమసిద్ధి సేనలకును జరిగిన ఘోర యుద్ధమును కాటమరాజు కథ యను చరిత్రాత్మకమైన గేయ కావ్యము విపులముగా వర్ణించు చున్నది. ఈ యుద్ధమున తిక్కన పెద తండ్రి సిద్ధనామాత్యుని కుమారుఁడును మహా వీరుఁడని పేరు పడ్డవాఁడు నగు ఖడ్గతిక్కన మనుమసిద్ధి పక్షమునఁ బోరాడి వీరస్వర్గ మలంకరించెను. ఈ ఖడ్గ తిక్కన మనుమసిద్ధి కాలమునసే కాక యాతని తండ్రియైన తిక్కరాజు కాలమునఁ గూడ సేనాపతియై యుండినట్లు క్రీ. శ. 1252వ సంవత్సరము నందలి యొక శాసనము వలనఁ దెలియుచున్నది. సిద్ధనామాత్యుని కేడుగురు కొడుకు లుండిరి. అందు జ్యేష్ఠుఁడు ఖడ్గతిక్కన. ద్వితీయుఁడు భాస్కరుఁడు. ఆఱవవాఁడు చిన భాస్కరుఁడు. కేతన దశకుమార చరిత్రమున సిద్ధనార్య సుతుఁడైన బాచన (భాస్కరుఁడు) "ఉరవడి నుగ్గిసేవణ పయోనిధి బాడబవహ్ని చాడ్పునన్ దరికొని కుంభజన్మ క్రియఁ ద్రాగె"నని వర్ణించి యున్నాఁడు. ఈ విషయమునే యతఁడు తిక్క రాజును వర్ణించునప్పుడు కూడ 'సేవణ కటక సామంతుల గర్వమడఁచె'నని చెప్పి యున్నాఁడు. ఈసేవణ దండయాత్ర క్రీ. శ. 1215 వ సంవత్సరమున జరిగినట్లు తెలియుచున్నది. ఇందు పాల్గొన్న సిద్ధనామాత్యుని భాస్కరుఁడతని రెండవకుమారుఁడని కీ. శే. మల్లంపల్లి సోమశేఖర శర్మగారు చెప్పుచున్నారు. అప్పటి కతనికి సుమారిరువది ఏండ్లుండు ననుకొన్నచో నతని యన్నయైన ఖడ్గతిక్కనకు 28, 27 ఏండ్లుండునని

శావింప వచ్చును. దీనిని బట్టి ఖడ్గతిక్కనజననము 1215–26 = 1189 ప్రాంతమని తెలియ వచ్చును. ఖడ్గతిక్కనకు నలుగురు కుమారులుండిరి. వారును దండ్రివలెఁ బరాక్రమ వంతులైన దండనాథులే. మనుమసిద్ధికిని గాటమరాజునకును జరిగిన యుద్ధము 1250 ప్రాంతమున జరిగియుండునని తెలియుచున్నది. కావున నప్పటికి ఖడ్గతిక్కన సప్తతివర్ష దేశీయుఁడై యుండవలయును. అతని తల్లిదండ్రులకు తొంబదియేండ్లు దాటియుండ వలయును. ఆ వయస్సున ఖడ్గతిక్కన యువకులైన కుమారులను బంపక తానుగా యుద్ధ మునకేగి మహాపరాక్రమవంతుఁడై పోరుటకాని, యతఁడు సైన్యమంతయు హత మైన కారణమున మొదట దిరిగివచ్చినప్పు డాతనితల్లియు భార్యయు నాతని గేలిసేయుట గాని విశ్వాస్యములు గాలేక పోవుటచేతను, ఇంకను కాటమరాజు కథయందుఁ జెప్పఁ బడిన విషయములు కొన్ని యసంగతములై యుండుటచేతను ఆ యుద్ధము జరుగు టయుఁ నందు మనుమసిద్ధి కపజయము కలుగుటయు నెంతవఱకు సత్యములో చెప్పఁ జాలకున్నాము. తిక్కన సోమయాజి యా యుద్ధము నాఁటికి మనుమసిద్ధికి మంత్రియే యైయుండినను ఆతని ప్రసక్తియం దిసుమంతయు లేకపోవుట కూడ నచ్చెరువు గొల్పు చున్నది.

తిక్కన కాలము :

మనుమసిద్ధియుఁ తిక్కన సోమయాజియుఁ గొంచెమించుగా సమవయస్కులు. మనుమసిద్ధి తిక్కనను 'మామా' యని పిల్చుచుండెను గావున తిక్కనయే యతనికంటెఁ గొన్నియేండ్లు పెద్దవాఁడై యుండును. మనుమసిద్ధితండ్రి తిక్కరాజు 1190 ప్రాంత మునఁ బుట్టి 1252 ప్రాంతమువఱకు రాజ్యమేలినట్లు తెలియుచున్నది. మనుమసిద్ధి మరణకాలము 1260 ప్రాంతమని కొందఱును 1263వ సంవత్సరమని కొందఱును చెప్పుచున్నారు. అతఁడు తిక్కరాజునకు 25 వ యేట జనించి యుండునని తలంచినచో నతని జననము 1215 ప్రాంతమగును. తిక్కన యతనికంటె నైదేండ్లు పెద్దవాఁడైన నతని జననము 1210 వ సంవత్సరము ప్రాంతమగును. మెకంజీ సంపాదించి యుంచిన యొక వ్రాతప్రతిలో తిక్కన నిర్యాణమును గూర్చి యీక్రింది వచ్యము కానవచ్చు చున్నది.

అంబర, రవి, శశి శాకా
బ్దంబులు చనఁ గాళయుక్త భాద్రపదపు మా
సంబున నంబర మణి బిం
బం బనఁ దగు తిక్కయజ్వ బ్రహ్మముఁ జేరెన్.

దీనిని బట్టి యతని నిర్యాణసంవత్సరము 1120 + 78 = క్రీ. శ. 1198 అగు చున్నది. ఆ సంవత్సరము కాళయుక్తియే. కాని యప్పటి కింకను తిక్కన జన్మించి యైన నుండలేదు. కొందఱు అంబర రవి శశి యనుటకు బదులు అంబర శశి రవి యని

సవరించినచో గాలము సరిపోవునని భావించుచున్నారు. అప్పుడా సంవత్సరము 1210 + 78 = 1288 అగును. ఇట్లు సవరింప నవసరము లేకుండ అంబర = ం ; రవి = 12 ; శశి = 1 అని వేసి అంకానాం వామతోగతిః అన్నట్లు చూచినచో శా. శ. 1210 అగును. 12 సంఖ్య నీ విధముగా వెనుక నుండి లెక్కించుట యెంత వఱకు సమంజసమో పరిశీలింప వలయును. అది 1210 = 78 = 1288 వ సంవత్సరమే యని భావించి నను కాళయుక్తి సంవత్సరము కాక సర్వధారి సంవత్సర మగుచున్నది. అప్పుడు పద్యము నందలి కాలయుక్తి సంవత్సరము పొరపాటని భావింప వలయును. లేదా కాలయుక్తి యను మాటకు కాలయోగముచే నని యర్థము చెప్పుకొన వలసి వచ్చును. తిక్కన 78 సంవత్సరములు జీవించె నను ప్రతీతి యున్నది. ఇదే సత్యమైనచో నతఁడు 1210 నుండి 1288 వఱకు జీవించె నని చెప్ప వచ్చును. దీనిని బట్టి యతఁడు 46, 47 (1257) సంవత్సరముల వయస్సున నిర్వచనోత్తర రామాయణమును రచించెననియు, 55 వ సంవత్సరమున (1265) యజ్ఞము కావించెననియు, అప్పటినుండి పది పదునేను సంవత్సరములు మహాభారతమును రచించెననియుఁ జెప్పవచ్చును. మనుమసిద్ధి మరణానంతర మాతఁడు సుమారు 25 సంవత్సరములు జీవించి యుండును.

తిక్కన సంతతివారు :

కీ. శే. కందుకూరి వీరేశలింగము పంతులుగారు తిక్కన సంతతివారిని గూర్చి తెల్పు రెండు సీస పద్యముల నుదాహరించి యున్నారు. వానిని బట్టి తిక్కన కుమారుఁడైన కొమ్మన నెల్లూరికి సమీపమున పినాకినీ తీరమున నున్న పాటూరు గ్రామమునకు కరణమై యుండెననియు నతని వంశము వారందఱును జిరకాల మచ్చటనే వర్ధిల్లిరనియుఁ దెలియు చున్నది. పాటూరు గ్రామ నివాసము వలన నా వంశము వారికి కొట్టరువు వారను నింటిపేరునకు బదులు పాటూరివారను నింటిపేరేర్పడెనఁట! తిక్కన యుపయోగించిన గంటపు ఒర చాల కాలము పాటూరున నా వంశము వారి యింట నుండెడిదనియు దానిపైనొక ప్రక్క సరస్వతీ విగ్రహమును నింకొక ప్రక్క విఘ్నేశ్వరవిగ్రహమును జెక్కఁబడి యుండెడి వనియుఁ బ్రతీతి.

తిక్కన మహత్త్వము :

తిక్కన ఆముష్యాయణుఁడై యిహపరముల రెంటిని సాధించి పూర్ణపురుషాయుషము ననుభవించిన మహనీయుఁడు. ఆతని వంశము వారందఱును మంత్రిపుంగవులును యోధాగ్రేసరులు నగుటయె కాక వేదవేదాంగ వేత్తలును కర్మిష్ఠులునై భారతము నందలి కృపద్రోణాదులవలె నిదంబ్రాహ్మ్య మిదంక్షాత్రమని పరిశంసించుటకుఁ దగిన జీవితమును బుచ్చినవారు. కొట్టరువు వంశ మణిహారమునకుఁ దరళమై విరాజిల్లినవాఁడు తిక్కన సోమయాజి. అతఁడు సౌందర్య విజిత మన్మథుఁడు. మంత్రి మాణిక్యము.

యోధాగ్రణి. రాజ్యభ్రష్టుఁడైన ప్రభువునకు మరల రాజ్యమిప్పించి సాటిలేని రాజభక్తిని ప్రకటించిన రాజనీతి ధురంధరుఁడు. పాండిత్యపాథోధియై, అంతేవాసి కల్పపాదపమై, ప్రతివాది భయంకరుఁడై ప్రకాశించినవాఁడు. ఆంధ్ర గీర్వాణ భాషలయం దుదాత్త కావ్యములు రచించి యుభయకవిమిత్ర సార్థకనామము గాంచినవాఁడు. కావ్యకర్తయే కాక కావ్యభర్తయునై సుకవీంద్ర బృంద రక్షకుఁడను బిరుదమైనవాఁడు. ఆగర్భ శ్రీమంతుఁడై, వదాన్యశేఖరుఁడై, పుత్త్రిపౌత్రాదులతోడను సిరిసంపదలతోడను శోభిల్లినవాఁడు. హరిహరనాథ పాదపద్మము లారాధించి, యతని సాక్షాత్కారమును బొంది, భక్తుఁడై, కర్మయోగియై, శివకేశవాభేదమును స్థాపించి శుభితమైన సంఘమున శాంతి సామరస్యములను నెలకొల్పినవాఁడు. అతఁడు భోగియయ్యును యోగి; మంత్రియయ్యును మహిత వేదవేదాంగతత్త్వవేది; రాజకీయ ధురంధరుఁడయ్యును యాగకర్మ ప్రవీణుఁడు; వైదిక మతాభిమాని యయ్యు సర్వమత సామరస్య సంధానదక్షుఁడు; రక్తుఁడయ్యును విరక్తుఁడు. కవితాదీక్ష నంది మహాకావ్యమును రచించి యొకవంక పరమ పురుషార్థమైన మోక్షానందమును వేఱొకవంక సంఘశ్రేయమును సాధించిన సుకవి పుంగవుఁడు, ఆంధ్రకవుల కాచార్యుఁడు. కారణజన్ముఁడు.

సుకవీంద్ర బృంద రక్షకుఁ డెవ్వఁ డనిన వీఁ
డను నాలుకకుఁ దొడవైన వాఁడు;
చిత్త నిత్యస్థిత శివుఁ డెవ్వఁ డనిన వీఁ
డను శబ్దమున కర్థమైన వాఁడు
దశ దిశా విశ్రాంత యశుఁ డెవ్వఁ డనిన వీఁ
డని చెప్పుటకుఁ బాత్రమైనవాఁడు
సకల విద్యా కళా చణుఁ డెవ్వఁ డనిన వీఁ
డని చూపుటకు గుఱియైన వాఁడు

మనుమసిద్ధి మహీశ సమస్త రాజ్య
భార ధౌరేయుఁ డభిరూపభావభవుఁడు
కొట్టరువు కొమ్మనామాత్య కూర్మిసుతుఁడు
దీసజనశానిధానంబు తిక్కశారి. (దశకుమార చరిత్ర)

దివాకర్ల వేంకటావధాని.

—:—:—

విషయసూచిక

-:→∞←:-

విరాటపర్వము. ప్రథమాశ్వాసము.

విషయము		పుట
కృతినిర్మాణ ప్రస్తావన		1
షష్ట్యంతములు		7
కథాప్రారంభము	4–1–1	8
ధౌమ్యుఁడు పాండవుల నూరార్చుట	4–1–22	11
పాంచాలీ పాండవులు దమ మెలంగవలయుపనుల నిశ్చయించుకొనుట	4–1–15	14
ధౌమ్యుఁడు పాండవులకు సేవాధర్మంబు లెఱిఁగించుట		25
పాండవులు పాంచాలితోడ విరాటునగరంబునకు బయలుదేరుట	4–4–948	30
పాండవులు తమ యాయుధంబుల శమీవృక్షమునఁ బెట్టుట	4–5–9	34
ధర్మరాజు సన్యాసివేషమున విరటు గొల్వవచ్చుట	4–6–1	39
భీముడు వంటలవాఁడై విరటుఁ గొల్వవచ్చుట	4–7–1	44
అర్జునుడు పేడిరూపమున విరటుఁ గొల్వవచ్చుట	4–10–1	46
నకులుఁ డశ్వపాలకుఁడై విరటుఁ గొల్వవచ్చుట	4–11–1	51
సహదేవుఁడు గోపవేషమున విరటుఁ గొల్వవచ్చుట	4–9–1	54
ద్రౌపది సైరంధ్రివేషమున సుదేష్ణను గొలువవచ్చుట	4–8–1	57

విరాటపర్వము. ద్వితీయాశ్వాసము.

భీముఁడు మల్లునితో యుద్ధముసేయుట	4–12–17	70
కీచకుఁడు పాంచాలిం జూచి మోహించుట	4–13–1	73
కీచకుఁడు సుదేష్ణవలన ద్రౌపదితెఱుం గెఱుంగఁ గోరుట	4–13–5	77
ద్రౌపది కీచకునితోఁ బరుషవాక్యంబులు పలుకుట	4–13–38	81
కీచకుఁడు ద్రౌపది యందలి మోహంబునఁ బరితపించుట	4–14–7	87
ద్రౌపది కీచకునింటికిఁ గల్లు దేరం బోవుట	4–14–17	91
కీచకుఁడు ద్రౌపదిం బట్టుకొనుటకు వెంటఁ దగులుట	4–15–7	97
ద్రౌపది తనభంగపాటు విరాటునితోఁ జెప్పుట	4–15–13	100
సుదేష్ణ ద్రౌపది నూఱడించుట	4–15–36	104
ద్రౌపది భీమసేనుతోఁ దన భంగపాటు సెప్పి పరితపించుట	4–16–5	107

ద్రౌపది భీమునితో ధర్మరాజు మహిమ సెప్పుట	4–17–15	111
భీముఁడు కీచకుని జంపుటకుఁ బ్రతిజ్ఞ చేయుట	4–20–1	121
ప్రభాతకాల వర్ణనము		123
కీచకుఁడు ద్రౌపది నియ్యకొలుప యత్నించుట	4–21–7	126
ద్రౌపది భీమునితోఁ గీచకుఁడు నర్తనశాలకు రాఁబోవుటం జెప్పుట	4–31–25	132
కీచకుడు ద్రౌపదియంరలి మోహంబునఁ బరితాపంబు నొందుట		137
కీచకుఁడుద్యానవనంబున విహరించుట		140
సూర్యాస్తమయ వర్ణనము		145
భీమకీచకులు నర్తనశాలలో గలిసికొనుట	4–21–38	146
భీమసేనుఁడు గీచకుని సంహరించుట	4–21–60	151

విరాటపర్వము. తృతీయాశ్వాసము.

ఉపకీచకులు ద్రౌపదిం దమయన్నశవంబుతోఁ గట్టి దహింపం గొనిపోవుట	4–21–62	159
భీముఁడుపకీచకులం జంపి ద్రౌపదిని విడిపించుట	4–22–16	164
ద్రౌపది యర్జునునితో సల్లాపంబు సేయుట	4–23–17	169
దుర్యోధనుని వేగులవారు పాండవుల వెదకి కానకవచ్చుట	4–24–5	174
భీష్ముఁడు దుర్యోధనునితో ధర్మరాజు సుగుణంబులఁ జెప్పుట	4–27–1	179
సుశర్మ దక్షిణగోగ్రహణంబు సేయుట	4–29–37	186
విరటుఁడు సుశర్మమీఁద యుద్ధము సేయఁబోవుట	4–30–8	188
విరాట సుశర్మ సైన్యంబులు సంకులంబుగాఁ బోరుట	4–31–1	192
విరాటుఁడు సుశర్మమీఁద దనరథంబు తోలించి పోరుట	4–31–17	192
పాండవులు సుశర్మ నోడించి విరాటుని విడిపించుట	4–32–26	202
ధర్మరాజు సుశర్మను సపరివారంబుగా విడిపించుట	4–32–46	206

విరాటపర్వము. చతుర్థాశ్వాసము.

ఉత్తరగోగ్రహణము	4–33–1	209
భూమింజయుండు గోవుల విడిపింపఁ గౌరవులతోఁ బోరుటకుఁ బో నెన్నుట	4–34–1	210
ఉత్తరుఁడు బృహన్నలను దనకు సారథిగాఁ జేసికొనుట	4–35–10	214
ఉత్తరుఁడు గురుసైన్యంబు గనుంగొని భయభ్రాంతుం డగుట	4–36–8	217
అర్జునుఁ డుత్తరుని దనకు సారథిఁగా జేసికొనుట	4–36–41	221
అర్జునుఁడు శమీవృక్షనిహితం బైన గాండివంబు గొనుట	4–38–1	224
అర్జునుఁ డుత్తరునకుఁ దన్నెఱింగించుట	4–39–1	227
ఉత్తరుఁడు బృహన్నల నర్జునుఁగా నెఱుంగుట	4–39–21	231
అర్జునుఁ డుత్తరసారథికం బైనరథం బెక్కి దేవదత్తంబు పూరించుట	4–1–41	234

దుర్యోధనుఁడు ద్రోణాచార్యుల నదిక్షేపించుట	4–42–20	237
కర్ణుఁడు కృపాచార్యు నధిక్షేపించి పలుకుట	4–46–1	241
భీష్ముఁ డర్జునజ్ఞాతవాసవత్సరవ్యాప్తి నిష్కర్షించుట	4–47–1	243
ద్రోణాచార్యుఁ డర్జునుం జూచి ప్రశంసించుట	4–48–3	248
యుద్ధారంభము	4–48–12	250

విరాటపర్వము. పంచమాశ్వాసము.

అర్జునుఁ డుత్తరునకుఁ గౌరవవీరుల వేఱువేఱ నిరూపించి చెప్పుట	4–49–1	253
అర్జునుఁడు గౌరవసైన్యంబుల దుఱుమాడుట		257
అర్జునుఁడు చిత్రాంగద ప్రభృతి కురుకుమారుల నిర్జించుట	4–49–7	265
కర్ణార్జునుల ద్వంద్వయుద్ధము	4–55–14	268
అర్జునుఁడు ద్రోణాచార్యులతో యుద్ధంబు సేయుట	4–53–1	272
అర్జునుఁ డశ్వత్థామతో యుద్ధము సేయుట	4–53–65	274
అర్జునుఁడు కృపాచార్యునితో యుద్ధము సేయుట	4–52–1	275
అర్జునుఁడు భీష్మునితో యుద్ధంబు సేయుట	4–56–1	278
అర్జునుఁడు దుర్యోధనునితో యుద్ధంబు సేయుట	4–60–1	283
అర్జునుఁడు దుర్యోధను నుపాలంభించుట	4–60–15	286
దుర్యోధనుఁడు పరాజితుండై మరలి తన పురంబునకుఁ బోవుట	4–61–24	289
విరాటుఁ డుత్తరుఁడు గురుసైన్యంబు గెలువఁ బోవుట విని చింతించుట	4–63–9	292
విరాటుండు గంకుని సారెగొని ప్రేయుట	4–63–44	296
విరాటుఁ డుత్తరుని సమరప్రకారం బడుగుట	4–64–12	301
అర్జునుఁ డుత్తరకు బొమ్మపొత్తికలుగాఁ గురువీరుల శిరోంబరంబు లిచ్చుట		305
అర్జునుఁడు విరాటునకుఁ దన మ్మెజీంగించుట	4–65–1	308
విరాటునకు భీముఁ డర్జును నెజీంగించుట	4–66–1	310
విరాటుని మంత్రి యుత్తరను పాండవులయొద్దకుఁ దోడ్తెచ్చుట	4–66–27	314
శ్రీకృష్ణుఁడు బలదేవాదులతోఁ పాండవులఁ జూడ వచ్చుట	4–67–19	318
అభిమన్యుని వివాహమహోత్సవము	4–67–31	321

ఉద్యోగపర్వము. ప్రథమాశ్వాసము.

పాండవులు కృష్ణాదులం గూడి భావి కార్యవిధానము నాలోచించుట	5–1–1	327
సాత్యకి దుర్యోధనుకడకు దూతం బంపఁగూడ దని చెప్పుట	5–3–1	332
ద్రుపదుఁడు దన పురోహితుని దుర్యోధను కడకు దూతఁగాఁ బంపుట	5–5–28	338
దుర్యోధనుండును నర్జునుండును శ్రీకృష్ణుని దర్శింపఁ బోవుట	5–7–2	340
అర్జునుఁడు శ్రీకృష్ణునిం దనకు సహాయునిఁగాఁ గోరికొనుట	5–7–18	342

దుర్యోధనుండు శల్యసాహాయ్యంబు గోరుట	5–8–6	345
శల్యుఁడు పాండవులం జూడ నుపప్లావ్యంబునకు వచ్చుట	5–8–15	348
ఇంద్రుఁడు వృత్రాసురునితో యుద్ధంబు సేయుట	5–9–45	353
దేవతలు నహుషుని సురరాజ్యాభిషిక్తునిం జేయుట	5–11–21	357
ఇంద్రుఁడు నహుషతేజోవిశేషంబు సూచి మఱుఁగువడుట	5–13–16	362
అగ్నిదేవుఁ డింద్రుని వెదకి బృహస్పతికిం దెలుపుట	5–15–27	365
అగస్త్యుఁ డింద్రునకు నహుషభ్రష్టతఁ దెలుపుట	5–17–7	369
సాత్యకాదులు సేనాసమేతంబుగఁ బాండవులం జేరవచ్చుట	5–19–1	372
ద్రుపద పురోహితుని రాయబారము	5–29–1	375
ధృతరాష్ట్రుఁడు సంజయునిఁ బాండవులయొద్దకుఁ బంపుట	5–22–1	381
సంజయుఁ డుపప్లావ్యంబున నున్న పాండవుల యొద్దకు వచ్చుట	5–22–39	383

ఉద్యోగపర్వము. ద్వితీయాశ్వాసము.

సంజయుఁడు ధర్మజుని సంధిపల్కులను ధృతరాష్ట్రునకుం దెల్పుట	5–32–1	409
ధృతరాష్ట్రునకు విదురుఁడు హిత ముపదేశించుట	5–33–16	414
సనత్సుజాతుఁడు ధృతరాష్ట్రునకు నధ్యాత్మతత్త్వంబుఁ జెప్పుట	5–41–2	429
ప్రాతఃకాలవర్ణనము	....	431
సంజయుండు ధృతరాష్ట్రునితోఁ బాండవుల తెఱంగు సెప్పుట	5–46–15 (5–53–3)	434
సంజయుండు ధృతరాష్ట్రునకుఁ గృష్ణుఁడు సెప్పినమాట లెఱింగించుట	5–58–18	436
సంజయుఁడు ధృతరాష్ట్రునకు అర్జునుఁడు చెప్పినమాట లెఱింగించుట	5–47–6	439
భీష్ముఁడు గర్ణునిదుర్ణయంబు ధృతరాష్ట్రునితోఁ జెప్పుట	5–48–33	445
ధృతరాష్ట్రుఁడు భీమసేనాదులపరాక్రమంబు దలంచి దుఃఖించుట	5–50–1	450
దుర్యోధనుఁడు తండ్రితో స్వపక్షవీరుల సామర్థ్యంబు సెప్పుట	5–54–1	454
సంజయుఁడు దుర్యోధనునకు ధర్మరాజునిశ్చయం బెఱింగించుట	5–55–2	458
ధృతరాష్ట్రుఁడు దుర్యోధనునితో సంధి సేయుమని సెప్పుట	5–57–4	462
దుర్యోధనుఁడు తండ్రితోఁ దన బలపరాక్రమంబు సెప్పుట	5–60–20	465
కర్ణుఁడు భీష్మునిపై రోషముచేత నస్త్రసన్న్యాసంబు సేయుట	5–61–13	470
కృష్ణద్వైపాయనుఁడు ధృతరాష్ట్రుని యొద్దకు వచ్చుట	5–65–8	473

ఉద్యోగపర్వము. తృతీయాశ్వాసము.

శ్రీకృష్ణుని రాయబారము	5–70–1	481
శ్రీకృష్ణుఁడు ధర్మరాజుతోఁ గౌరవులదుర్ణయంబు సెప్పుట	5–71–1	488
శ్రీకృష్ణుఁడు భీమసేనునిఁ గౌరవులతోడి యుద్ధమునకుఁ బురికొల్పుట	5–73–1	492
అర్జునుఁడు శ్రీకృష్ణునితోఁ దనయభిప్రాయంబు సెప్పుట	5–76–1	495

ద్రౌపది గృష్ణునితోఁ దనమున్నుపడిన భంగపాట్లు సెప్పుట	5–80–1	500
శ్రీకృష్ణుఁడు ద్రౌపది నూరార్చుట	5–80–43	505
శ్రీకృష్ణుఁడు నారదాదిమహామునులం గని సంభాషించుట	5–81–58	510
ధృతరాష్ట్రుండు విదురుతో శ్రీకృష్ణునిరాక సెప్పి సంతోషించుట	5–84–20	512
శ్రీకృష్ణుఁడు ధృతరాష్ట్రుని మందిరంబునకుఁ బోవుట	5–87–1	517
శ్రీకృష్ణుఁడు గుంతీదేవి నూఱడించుట	5–88–89	524
శ్రీకృష్ణుఁడు దుర్యోధనునితో సంభాషించుట	5–89–1	525
శ్రీకృష్ణుఁడు విదురుతో సంభాషించుట	5–91–3	531
శ్రీకృష్ణుఁడు ధృతరాష్ట్రునితో సంభాషించుట	5–93–1	535
శ్రీకృష్ణుఁడు పాండవులు సెప్పినమాటలు ధృతరాష్ట్రునితోఁ జెప్పుట	5–93–36	538
కణ్వుండు దుర్యోధనునితో గరుత్మంతునివృత్తాంతంబు సెప్పుట	5–95–1	543
దుర్యోధనుఁడు నారదాదిమునులమాటలు వినక నిరాకరించుట	5–122–1	549
భీష్మద్రోణులు దుర్యోధనునకు హితంబు సెప్పుట	5–126–1	553
శ్రీకృష్ణుఁడు దుర్యోధనునితో మున్నతండు సేసినదుర్నయంబు సెప్పుట	5–126–1	557
దుర్యోధనాదులు శ్రీకృష్ణునిం బట్టికొని చెఱం బెట్టఁ దలంచుట	5–128–1	561

ఉద్యోగపర్వము. చతుర్థాశ్వాసము.

కృష్ణుండు గుంతియింటికిం జని యాయమతో మాటలాడుట	5–129–20	569
శ్రీకృష్ణుఁడు కర్ణుని తనరథం బెక్కించుకొని కొన్ని రహస్యోక్తులు పలుకుట	5–138–1	572
కర్ణుఁడు శ్రీకృష్ణునకుఁ దగినయుత్తరంబు లిచ్చుట	5–139–1	574
కుంతీదేవి కర్ణునకు నతండు దనపుత్త్రుం డగుట దెలుపుట	5–143–1	581
శ్రీకృష్ణుఁడు ధర్మరాజునకుఁ గౌరవసభం బుట్టిన విశేషంబులు దెలుపుట	5–145–1	584
దృష్టద్యుమ్నాదులకు సేనానాయకత్వంబు నిర్ణయించుట	5–149–18	590
పాండవులు గౌరవులతోడి యుద్ధంబునకు వెడలుట	5–149–49	594
దుర్యోధనుఁడు ద్రోణప్రభృతుల సేనాపతులం జేయుట	5–152–27	598
బలరాముఁడు పాండవుల వీడ్కొని తీర్థయాత్ర పోవుట	5–154–15	604
రుక్మివృత్తాంతము	5–155–1	606
సంజయుండు ధృతరాష్ట్రుని కులూకుఁడు పాండవుల నాడినమాటలు సెప్పుట	5–157–1	608
భీష్ముఁడు గౌరవసేనలో నతిరథమహారథాదుల నిరూపణంబు సేయుట	5–162–15	614
భీష్ముఁడు గర్ణుని నర్ధరథుండని సెప్పుట	5–165–3	618
భీష్ముఁడు పాండవవీరులం డతిరథమహారథాదుల నిరూపించి చెప్పుట	5–166–14	633
భీష్ముఁడు దుర్యోధనున కంబోపాఖ్యానంబు సెప్పుట	5–170–1	627
పరశురాముఁ డంబం దోడుకొని భీష్మునియొద్దకు వచ్చుట	5–178–23	632

భీష్ముఁడు పరశురామునితో యుద్ధంబు సేయుట	5–180–18	636
భీష్మునకు వసువులు స్వప్నసాక్షాత్కారంబున మోహనాస్త్రంబిచ్చుట	5–184–1	640
నారదుఁడు భీష్మున కంబవృత్తాంతంబంతయుఁ జెప్పుట	5–187–16	645
శిఖండి యతునివలనఁ బురుషత్వంబు నొందిన వృత్తాంతము	6–192–20	651
స్థూలకర్ణునకుఁ గుబేరునివలన స్త్రీత్వము గలుగుట	5–193–39	653

———o———

శ్రీ మదాంధ్ర మహా భారతము

విరాటపర్వము – ప్రథమాశ్వాసము

1 [1]శ్రీయన గౌరి నాఁబరగు [2]చెల్వకుఁ జిత్తము పల్లవింప [3]భ
ద్రాయిత [4]మూర్తియై హరిహరంబగు [5]రూపము దాల్చి విష్ణురూ
పాయ నమశ్శివాయ యని పల్కెడు భక్తజనంబు [6]వైదిక
ధ్యాయిత కిచ్చ మెచ్చు పరతత్వముఁ గొల్చెద నిష్టసిద్ధికిన్.

—: కృతి నిర్మాణ ప్రస్తావన :—

2 వ. అని [1]సకల బ్రహ్మప్రార్థనంబు [2]సేసి [3]తత్ప్రసాదా సాదిత కవిత్వ తత్వ [4]నిరతి
శయానుభావానంద భరితాంతఃకరణుండ నగు చుండి యొక్కనాఁ డిట్లని
[6]వితర్కించితి.

3 శా. విద్వత్సం స్తవనీయ [1]భవ్య కవితావేశుండు విజ్ఞాన సం
పద్విఖ్యాతుఁడు సంయమి[2]ప్రకర సంభావ్యానుభావుండు గృ

---

1 1. శ్రీయును – ఊ.ఒ.త.న.ప.భాకూ.వ ; శ్రీయను – ఎ.ఐ.ల. 2. చెల్వల చిత్తము – ద.వ.వి.శ.స ; చెల్వగు చిత్తము – ఊ.ఏ.ఐ.ఒ.డ.ల. 3. భ,ద్రాయత – ల.వ.శ. పెక్కు తాళపత్ర ప్రతులు ; భవ్యాయత, అత్యాయత – వ. (ఇచ్చట యతిచింత్యము). 4. మూర్తినా – వ. 5. నాకృతి – అ. 6. వైదికాధ్యాయత కెచ్చవచ్చు – కీవువచ్చు – వ. (అర్థము విచార్యము).

2 1. యిష్టదేవతా ప్రార్థనంబు – ఇ.వ.శ ; సకలదేవతా ప్రార్థనంబు – ఓ.ల, సకల భువన రక్షణీయులైన బ్రహ్మహరిహరుల ప్రార్థనంబు – వ ; పరబ్రహ్మ ప్రార్థనంబు – ఊ.న ; సకలగుణబ్రహ్మ – ప. 2. సేసి సకలపురాతన కవీంద్ర ప్రముఖులం బ్రస్తుతించి – ఒ. 3. తత్ప్రసాదోదిత – స;తత్ప్రసాదసా (ధి) దిత – కొన్ని ప్రతులు ; ప్రసాదసంధిత – వ ; తత్ప్రసాదిత – న ; తత్ప్రసాద నందితకవిత్వ – ఊ. 4. నిరతిశయానంద – న ; నిరతిశయ భవానంద – వ ; నిరతిశయానురూపా నంద – స. 5. కరణుండనై నామనంబున నొక్క – ఎ.ద ; కరణుండగుచుండి – వ. 6. వితర్కించి – ఈ.వ.

3 1. భక్తకవితావేశుండు – వ ; భవ్యకలితావేశుండు – ల. 2. ప్రవర – అ.ల.స.

ష్ణద్వైపాయనుఁ డర్థిలోకహితనిష్ఠం బూని కావించె ధ
ర్మాద్వైతస్థితి[3]భారతాఖ్య మగు[4]లేఖ్యం బై నొ[5]యామ్నాయమున్.

4 క. వేదములకు [1]నఖిలస్మృతి, వాదములకు బహుపురాణ వర్గంబులకుఁ
వాఁదైన చోటులను దా, [2]మూదల ధర్మార్థ కామ మోక్షస్థితికిన్.

5 వ. [1]అదియును.

6 ఉ. [1]ఆదరణీయసార [2]వివిధార్థ [3]గతి స్ఫురణంబు గల్గి య
ష్టాదశపర్వనిర్వహణ [4]సంభృతమై పెనుపొంది యుండ నం
దాదిఁ దొడంగి మూఁడు [5]కృతు లాంధ్రకవిత్వ విశారదుండు వి
ద్యాదయితుం డొనర్చె మహితాత్మ్ఁడు నన్నయభట్టుదక్షుతన్.

7 మ. హృదయాహ్లాది చతుర్థ మూర్జిత [1]కథోపేతంబు నానారసా
భ్యుద[2]యోల్లాసి విరాటపర్వ[3]మట యుద్యో[4]గాదులుం గూడఁ గాఁ
బది యేనింటిఁ దెనుంగుభాస జన [5]సంప్రార్థ్యంబులై పెంపునం
దుది [6]ముట్టఁ రచియించు టొప్పు బుధసంతోషంబు [7]నిండారఁగన్.

8 క. అని రచనా కౌతుకమున, మనమలరఁగ నీ ప్రబంధమండలి కధినా
థునిఁగా[1]నే పురుషునిఁ బే, ర్కొను[2]వాఁడనొ యను [3]తలంపు గూరిన మదితోన్.

---

3. భారతాద్యమగు – వ. 4. వేద్యంబై న – న; నామ్నాయంబు లేఖ్యంబుగా – స. 5. యాఖ్యానమున్ – భాకూ. వ.

4 1. నిఖిలస్మృతి – ద.స.సూ. 2. మోదము – ట.వ.స.

5 1. అదియును – కొన్నిప్రతులలో లేదు; అదియును గాక – ఏ.ట.

6 1. భారతము హరివంశము లేకుండ లఘుగ్రంథమనియు, హరివంశముతో సపాదలఘు గ్రంథమనియు భాకూ. వివరణము. 2. కవితార్థ – వ; విదితార్థ – వ. 3. గతస్ఫురణంబు – వ. 4. సంవృతమై – డ; సంభవమై – వ. 5. కృతు లాంధ్రకవిత్వ – ఊ.ఎ.ద.ల.

7 1. కథాప్రీతంబు – న. 2. యోల్లాస – ఓ.ల. 3. మదియుద్యో – అ.ఈ.ఊ. 4. గాదులం – ల.వ. పెక్కు ప్రతులు. 5. సంప్రార్థంబునన్ – ప; సంప్రార్థంబులై (బునై) – అని పాఠములు. 6. ముట్టంగ రచించు టొప్పు జనసంతోషంబు – స. 7. నిండారుటన్ – ల. కొన్నిప్రతులు.

8 1. నెప్పురుషుని – వ. 2. వాడను ననుతలంపు – ఊ.ల. 3. తలంపు గొనకొను – ల.స; తలంపుగూడిన – ఒ.ఓ.వ.

9 వ. [1]ఇంచుక నిద్రించు సమయంబున.

10 సీ. మజ్జనకుండు [1]సమ్మాన్య గౌతమగోత్ర మహితుండు భాస్కరమంత్రితనయుఁ
[2]డన్న మాంబాపతి [3]యనఘులు కేతన మల్లన సిద్ధనామాత్యవరుల
కూరిమితమ్ముండు గుంటూరివిభుఁడు [4]కొమ్మనదండనాథుండు [5]మధురకీ ర్తి
[6]వి స్తరస్ఫారుఁ డాప స్తంబసూత్ర పవిత్రశీలుఁడు సాంగ వేదవేది

తే. యర్థిఁ గల వచ్చి వాత్సల్య మతిశయిల్ల, నస్మదీయ ప్రణామంబు [7]లాదరించి
తుష్టి దీవించి కరుణార్ద్రదృష్టిఁజూచి, యెలమి నిట్లని యానతి యిచ్చెనాకు.

11 వ. "కిమస్థిమాలాం కిము కౌస్తుభం వా పరిష్కృయాయాం బహుమన్య సేత్వమ్,
కిం [1]కాల కూటఃకిము వా యశోదా స్తన్యం తవస్వాదు వద ప్రభో మే".
[2]యని నీవు తొల్లి రచియించిన పద్యంబు [3]గాఢాదరంబున నవధరించి భ క్త
వత్సలుండగు హరిహరనాథుండు [4]నీదెస దయాళుండై యునికిం జేసి నిన్నుం
గృతార్థునిఁ జేయం గార్యార్థియయి నాకలోక[5]నివాసి యయిన నాకుఁ
దన దివ్యచిత్తంబునం గల యక్కారుణ్యంబు తెఱంగెఱుంగు నట్టి శక్తిం
బ్రసాదించి నన్ను నాకర్షించి [6]కొలిపించికొని వీఁడె విజయం [7]చేయుచున్న
వాఁ డనుచుం జూపుట[8]యు సవిశేష సంభ్రమ [9]సంభరిత హృదయుండ నయి
[10]యవ్వలనుఁ గలయం గనుంగొను నప్పుడు.

---

9 1. సక్కించుక – వ ; ఒక్కించుక సేపు – ల.

10 1. సన్మాన్య–త.ల. 2. డన్న మాంబ సతికనఘులు, డన్న మాంబాతనయు లనఘులు – ల.వ. (ఇది ప్రామాదికము). 3. యనఘుల కేతన – సం. 4. కొమ్మన "వెల నాటినియోగి" యని భాకూ. ఇట్టి శాఖకలదా? 5. మహితకీ ర్తి – తి.స. కొన్ని ప్రతులు. 6. విస్తారసారుడు – వ ; విస్ఫురస్ఫారుడు, (?), విస్ఫురస్ఫాంతుడు, విస్తారయముడు – వ. 7. నాచరించి – సూ. కొన్ని ప్రతులు.

11 1. కాలకూటమ్ – డ.త.ద.ల. 2. అని – కొన్ని ప్రతులు. 3. సాదరంబున – ఎ.ద ; గూఢార్థంబు – వ.స ; 4. నీపై, నేవేళ – అని పాఠములు. 5. వాసి నయిన నాకు–కొన్ని ప్రతులు. 6. కొలిపించుకొని – డ.త.ద ; కానిపించుకొని– వ. 7. చేసియున్నాడనుచుం – వ ; 8. యునేను – ల.వ. 9. పరీతచిత్తుండ నై – వ; సంభరితాంతచిత్తుండనై – ల. 10. యవ్వలనుం గనుంగొనునప్పుడు – కొన్ని ప్రతులు.

12 సీ. కరుణారసము [1]వొంగి తొరఁగెడు చాడ్పున శశిరేఖ నమృతంబు జాలువాల
హరినీలపాత్రిక సురభి చందనమునగతి నాభి ధవళ పంకజము మెఱయ
గుటిలమైన చెలువున [2]వెలసిన లోకరక్షణ [3]మనంగ గళంబుచాయ దోఁప
బ్రథమాద్రిఁ [4]దోఁచెంచు భానుబింబము నా నురమ్మునఁ గౌస్తుభరత్న మొప్ప

తే. సురనదియును గాళిందియు బెరసి[5]నట్టి, కాంతి[6]పూరంబు[7]శోభిల్లుశాంతమూర్తి
నామనంబు నానందమగ్నముగఁ జేయ, నెలమిసన్నిధిసేసె సర్వేశ్వరుండు.

13 వ. ఏను భక్తిమయం బగు సాష్టాంగ దండప్రణామం బాచరించి, కొండొక
దొలంగి వినయావనతుండనై [1]లలాటోపరిభాగంబున నంజలిపుటంబు [2]ఘటించి
నయనంబులు నవయవంబులును [3]బ్రమదబాష్పసలిల [4]విలులితంబులును
బులక[5]పటల పరికలితంబులునుం గా నంతంత[6] నిలిచిన నద్దేవుండు.

14 క. అనుకంపాశయంబునఁ, దనదక్షిణ [1]నేత్రమును సుధారోచియ కా
నను [2]వింత లేక చూచి వ, దనమున దరహాసరసము దళుకొత్తంగన్.

15 ఉ. వైదిక [1]మార్గ నిష్ఠమగు వర్తనముం [2]దగ నిర్వహించుచుఁ
భేదము [3]లేని భక్తి [4]మతి నిర్మలవృత్తిఁగఁ [5]జేయుచుండు మ
ద్భావ నిరంతర స్మరణ తత్పర భావము కల్మి నాత్మ స
మ్మోదముఁ [6]బొందఁ గావ్యరసముం గొనియాడుచునుండు దెప్పుడున్.

16 వ. అందును.

---

12 1. పొంగి – కొన్నిప్రతులు. 2. మెఱసిన – కొన్నిప్రతులు. 3. మనన్ (న) గరళంబు చాయ –కొన్నిప్రతులు. 4. నుదయించు –వ. 5. నట్టుకాంతిపూరంబు – సూ. 6. తోడుత – ట. 7. శోభిల్ల శాంతమూర్తి – ఆ.ఎ.ద.ల.వీ.శ.ష.

13 1. నిటలో – ట. 2. ఘటియించి– కొన్నిప్రతులు. 3. బ్రమోద బాష్ప – ఐ.బ.వ. స ; సంమోదబాష్ప – ల. 4. సమ్మిళితంబులు – చ. 5. పటల – కొన్నిట లేదు. 6. జేరినిలిచిన – ఒ.జ.ల.

14 1. నేత్రమున – ల. కొన్నిప్రతులు. 2. చింతలేక – వ.స.

15 1. కర్మ – ఆ.జ ; ధర్మమార్గమగు – ల.స. 2. గని నిర్వహింపుచున్ – వ.స. 3. లేక భక్తి – ఆ.వ.స. 4. మది – ఈ.ఎ.ద. 5. జేయుచుండి, జేయుచుండ – అని పాఠములు. 6. బొంది, బొందు – అనిపాఠములు.

17 క. [1]పారాశర్యుని కృతియయి, భారత మను [2]పేరఁ బరగు పంచమవేదం
బారాధ్యము జనులకుఁ ద, ద్గౌరవ [3]మూహించి నీ వఖండిత [4]భక్తిన్.

18 తే. తెనుఁగు[1]బాస వినిర్మింపఁ దివురు[2]టరయ, భవ్యపురుషార్థతరుపక్వఫలము[3]గాదె
దిని [4]కెడనియ్యకొని వేడ్క నూని కృతిప, తిత్వ[5]మర్థించి వచ్చితిఁ దిక్కనార్య.

19 వ. అనిన [1]నద్దివ్యవచనామృతంబు నా[2]యుల్లంబున వెల్లిగొనినఁ బునఃపునః
ప్రణామంబు [3]లాచరించి యప్రమేయ ప్రభావ [4]భావనాతీతుం డయ్యునుం
నప్పరమేశ్వరుం డాశ్రితులకు నత్యంత సులభుం డని బుధులవలన [5]విని
యునికిం జేసి ననుఁ బోఁటి బాలస్వభావునకు నిట్టి మహనీయ [6]మహిమ
దొరకొనుటయుం గలుగున కాకయని తలంచుచు నవ్విభునకు విన్నపంబు
సేయువాఁడ నయి కొమ్మనామాత్యునాననం [7]బాలోకించి తదనుమతివడసి
యిట్లంటి.

20 క. భూరి భవారణ్య, తీరాం[1]బుధి లోన నాదు చిత్తంబును వి
స్తారమహితముగ ననిచిని, వారయ నచ్చెరువు గాదె యఖలాండపతీ.

21 ఉ. ఇంతకు [1]నేర్చు నీకు నొక యింతటిలోన మదీయవాణి న
త్యంత విభూతిఁ బెంపెసఁగు నట్టి నినుం గొని[2]యాడఁ జేఁత దా

---

17 1. పారాశర్యకృతంబయి – వీ. 2. పేరగలుగు – ఐ.త.వ. 3. మూహింపు – వ. 4. బుద్ధిన్ – ల.స. కొన్ని ప్రతులు.

18 1. బాసను నిర్మింప – ఆ.ఓ.జ.స ; కవనంబు సేయంగదివుర – వ ; బాసవచింపంగఁ దివురుట–వ. 2. ట.యును – ఆ.ఊ.ఐ.జ.ద.న. 3. నీదె – ఈ. 4. కిని నియ్య కొని – ఆ ; కెదనియ్య; ఊ.ఓ.ల; మదినియ్య –ఓ ; నెడనియ్య – ద. 5. మర్థింప – ఓ.

19 1. నద్దేవుని దివ్య – అ.ఊ.జ.ట.డ.వ. 2. మనంబున – బ.మ. 3. చేసి – కొన్ని ప్రతులు. 4. భావాతీతుండయ్యు – త.ద.ప.మ.వ. 5. వినికింజేసి – ఈ. 6. కావ్యంబు దొరకొనుట – మ ; మహిమయుందొరకొనుట యాశ్చర్యకరంబు గాదె – చ. 7. బవలోకించి – వ.

20 1. బుధిలోన నాదుచిత్తంబునువి – ల.వ.వీ.శ. కొన్నిప్రతులు ; బుధినాదు తుచ్ఛ చిత్తంబున వి – వా. కొన్నిప్రతులు.

21 1. నోర్చు – ఓ.డ. 2. యాడుచింత – కొన్ని ప్రతులు ; యాడుటింత – ద.

[3]నెంతటి పెద్ద నీ-కరుణ [4]నిట్లు పదస్థుఁడ నై తి [5]నింక జ
న్మాంతరదుఃఖముల్ [6]దొలఁగు నట్లుగఁ జేసి [7]సుఖాత్మఁ జేయవే.

22 వ. అని యుపలాలితుండగు [1]డింభకుండు తన కొలంది యెఱుంగక మహో పదా
ర్థంబు వేఁడు విధంబున బ్రహ్మానంద [2]స్థితిం గోరి సర్వాంగాలింగిత మహీతలం
బగు [3]నమస్కారంబు సేసిన నజ్జగన్నాథుండు.

23 తే. జననమరణాదులై నసంసార[1]దురిత, ములకు నగపడ[2]కుండంగఁ దొలఁగు తెరువు
గను వెలుంగు నీకిచ్చితి [3]ననిన లేచి, నిలిచి సంతోష మెద[4]నిండ నెలవుకొనఁగ.

24 వ. [1]ఇట్లు మేలుకాంచి.

25 క. ఎలమియు నచ్చెరువును సరి, నెలసి పొదలు మానసమున నెంతయు బ్రొద్దే
గలలోనఁ గన్న చందము, దలఁచుచు నుండితి[1]ని భక్తి తాత్పర్యమునన్.

26 వ. తదనంతరంబ.

27 ఉ. ఇట్టి పదంబు గాంచి పరమేశ్వరునిం గృతినాథుఁ జేసి [1]యే
పట్టునఁ [2]బూజ్యమూర్తి యగు భారతసంహితఁ జెప్పఁ గంటి నా
పుట్టుఁ గృతార్థతం [3]బొరసెఁ బుణ్యచరిత్రుఁడ [4]నై తి నవ్విభుం
[5]గఱ్ఱెదఁ బట్ట మప్రతిమ [6]కావ్యకవిత్వ మహావిభూతికిన్.

---

3. నెంతయుఁబెద్ద – వ.వీ.ష.స. 4. నిష్టపదస్థుడ – ట ; నింకపదస్థుడ – మ. 5. నాదు – అ ; నింత – ల. 6. దలగునట్లు – అ.ఎ.ఏ.ఐ.ఒ.ద.ల.స. 7. కృతార్థు జేయవే – కొన్నిప్రతులు.

22 1. డింభుండు, బాలకుండు – అని పాఠములు ; డింభకుండగునేనతని కొలంది యెరుంగక – వ. 2. స్థితిపదంబు – ఐ.ల. 3. దండప్రచామంబు – ల.

23 1. దుఃఖములకు–ష. 2. కుండనిమ్మునకు(లకు) దెరువు – ల.వీ.శ.ష. కొన్నిప్రతులు. 3. ననఁగలేచి – ష.స.నూ. 4. నిండినెలవుకొనఁగ – వ.వీ.శ.ష. కొన్ని ప్రతులు.

24 1. ఇట్లు మేలుకాంచి – శ.ష.స ; మేలుకాంచి – వా. కొన్ని ప్రతులు.

25 1. సభక్తితాత్పర్యమునన్ – ఊ.ఎ.ఏ.ఐ.డ.వీ.

27 1. యప్పట్టున – కొన్ని ప్రతులు. 2. పుణ్యమూర్తియగు – వ ; బూజ్యమూర్తి నయి – వ.స ; పూజ్యమైపరగు – ద. 3. బొరసిపుణ్య – కొన్ని ప్రతులు. 4. నేన యవ్విభుం – స. కొన్ని ప్రతులు. 5. గట్టుదు – డ.వ. 6. కావ్యకవిత్వ మహావిభూతి కిన్ – వ.స ;కారుణికత్వ మహావిభూతికిన్ – వా.నూ. పెక్కు ప్రతులు.

28 ఉ. కూర్చుట నూత్న రత్నమునకుం గనకంబునకుం దగు[E] [1]జనా
భ్యర్చితమైన భారత మపార కృపాపరతంత్ర[2]వృత్తిమైఁ
బేర్చిన దేవదేవునకుఁ బ్రీతిగ నిచ్చుట సర్వసిద్ధి నా
నేర్చిన భంగిఁ జెప్పి [3]వరణీయుఁడ నయ్యెద భక్త కోటికిన్.

29 వ. ఇది యనన్య [1]సామాన్యకరణంబగు పరమధర్మ ప్రకారంబు.

30 ఉ. కావున భారతామృతము గర్ణపుటం[1]బుల నారఁ గ్రోలి [2]యాం
ధ్రావలి మోదముం బొరయు నట్లుగ సాత్యవ[3]తేయ సంస్మృతి
శ్రీ[4]విభవాస్పదం బయిన చిత్తముతోడ మహాకవిత్వ దీ
క్షావిధి [5]నొంది పద్యముల గద్యములఁ రచియించెదం గృతుల్.

31 వ. అని పూని యీ దృశంబు లగు పుణ్యప్రబంధంబులు దేవసన్నిధిం బ్రభం
సించుటయు నొక్క యా[1]రాధన విశేషం బగుటం జేసి.

—: ష ష్ఠ్యం త ము లు :—

32 క. ఓంకార [1]వాచ్యునకు నన, హంకార [2]విరూఢ భావ నారాధ్యునకుఁ
బ్రీంకారమయ మనోజ్ఞా, లంకారోల్లాస నిత్య లాలిత్యునకున్.

33 క. త్రిభువనశుక [1]దృఢపంజర, విభవమహితునకు సమస్తవిష్టప నిర్మో
క భుజంగపతి కఖిల జగ, [2]దభిన్నరూపునకు భావనాతీతునకున్.

---

28 1. భవాభ్యర్చిత – ల. 2. యుక్తమై – ఆ. 3. రమణీయుడ – ఓ.డ.వ.స.

29 1. సామాన్యకారణంబగు – వ.స. కొన్ని ప్రతులు ; సామాన్యాకారంబగు – ఒ.వ.స.

30 1. బలరారగ్రోలి – వ ; బులగ్రోలి సత్కవీంద్రావలి – ఐ.ల. 2. యంధ్రావలి – కొన్ని ప్రతులు. 3. తేయుసంస్మృతిశ్రీ – ఐ.వ ; తేయుసంశ్రిత – ఒ ; తేయు సంస్తుతిన్ – ఏ ; తేయసంస్కృత శ్రీవిభవ – భా.కూ. (గీర్వాణ భారతము ననుసరించి యని వివరణ చేయబడెను.) 4. విభవాకరంబైన – ఐ.ల ; విభవాన్వి తం – వ. 5. నూది – ఎ.ద.

31 1. రాధనా విశేషంబగు – ల.

32 1. నాథునకు – త. 2. నిరూఢభావ కారాధ్యునకున్ – న.ప.ల.

33 1. ధృత—ద. 2. దభినవరూపునకు—వ.

34 క. శ్రుతి సీమంతమణికి నా, శ్రితవాంఛా[1]పూర్తి కరణ చింతామణి కా
నత దురిత తమో ద్యుమణికిఁ, గ్రతుభూషణ మణికి లోకరక్షామణికిన్.

35 క. పరమశమ[1]నిరత సంయమి,వరమానస [2]కుముదహాస వర్ధన చంచ
చ్చరణనఖచంద్రికా వి, స్ఫురణా చిత్ర [3]ప్రకార [4]శోభాఢ్యునకున్.

36 క. హరిహరనాథునకు మరు, త్స్మరిదాకల్పితమనోజ్ఞ [1]చరణ శిర స్సుం
దరమూర్తికి భావనత, త్పరచేతో [2]యుక్తభక్త పరతంత్రునకున్.

-: కథా ప్రారంభము :-

సం. 4-1-1

37 వ. ఏను విన్నపంబు సేయు తెఱంగుగా [1]నంతస్సన్నిధిం గలిగించుకొని య
మ్మహా [2]కావ్యంబు నర్థంబు [3]సంగతంబు చేసెద.

38 క. శరణాగత సంశ్రితభయ, హరణా సురనికర శేఖరానర్ఘ్యమణి
స్ఫురణాపరిచయ [1]రంజిత, చరణా వనమాలికా భుజంగా భరణా.

39 క. అజగవశార్ఙ్గాలంకృత, భుజగర్వనిరస్తదైత్య[1]భూమస్తుత్యా
త్రిజగద్ధారణ నిత్యా, భుజగ సమాచరితశయన భూషణకృత్యా.

---

34 1. స్ఫూర్తికరణ—ఐ.ఒ.

35 1. నిచిత — ద.వ.స. 2. కమలహంసవర్తన — పెక్కు ప్రతులలోని ఈ పాఠము అన్వయించుట లేదు. 3. ప్రకాశ —ట.ల. 4. శోభాద్యునకున్ — వ.

36 1. చరణానఘసుందర — వ. 2. భక్తియుక్త — ద.వ.

37 1. నతనిసన్నిధి — ఊ. 2. వాక్యంబు నర్థంబు — వ.శ.స; కావ్యంబునకు నర్థంబు సుసంగతంబునుం జేసెద — ల; కావ్యంబగు భారతంబు నందలి యర్థంబు (సు) సంగతంబుచేసెద — ఎ.బ.ద. 3. సర్వసంగతంబు చేసెద — ఈ.ఒ. ఖాకూ. (అందరకును సులభము చేసెద అని వివరణము.)

38 1. కంజితచరణా — వ.

39 1. భువనస్తుత్యా — ఎ.ద.వ.స.

40 క. జలనిధి హిమవద్భూధర, కలితజనన కేళికౌతుక వ్యక్తా వ్య
క్తలలిత సౌందర్యస్ఫుర, దలఘుతను [1]స్త్రీసనాథ హరిహరనాథా.

41 వ. దేవా దివ్యచిత్తంబున నవధరింపుము.

42 ఆ. కథ జగత్ప్రసిద్ధి గావునఁ బూర్వప, ర్వార్థయుక్తిచేయునట్టి యెడల
యత్నమించుకంత యయినను వలవదు, [1]వలసినట్లు చెప్ప [2]వచ్చియుండు.

43 వ. [1]మహాభారతంబు సమస్తదురి[2]తాపహంబును నభిమతశుభావహంబు[3]ను నశుభ
హరణంబునుం గావున నొక్క మహాఫలంబు గోరి జనమేజయుండు కృష్ణ
ద్వైపాయనమహాముని కారుణ్యంబు వడసి తదీయ ప్రియశిష్యుం డయిన
వైశంపాయనువలన వినినకథ యగుటంజేసి [4]తత్ప్రకారంబు నడపెద నది
యెట్లనినం బరమపవిత్రులగు పాండుపుత్రుల[5]చరిత్రం బు[6]పాఖ్యానసహి
తంబుగా వ్యాఖ్యానంబు సేయుచుండ వారల వనవాస సమ్యగనుష్ఠానంబు
సవిస్తరంబుగా విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె.

44 చ. మహితసముజ్జ్వలాకృతులు మానధనుల్ జనమాన్య లంగనా
సహితము గాఁగ నేమిగతి సమ్యగుపాయ [1]నిగూఢవృత్తిమై
నహితుల క[2]ప్రభేద్యముగ నా పదు [3]మూఁడగు నేఁడు మత్పితా
మహులు చరించి [4]రంతయుఁ గ్రమంబున నాకెఱుఁగంగఁ జెప్పుమా

45 క. అని యడిగిన వైశంపా, యనుఁ డమ్మనుజేంద్రచంద్రు [1]నధికౌత్సుక్యం
[2]బున కలిమికిఁ దన హృదయం, బున గాఢాదరము భరితముగ నిట్లనియెన్.

---

40 1. శ్రీసనాథ – పెక్కు ప్రతులు.

42 1. వలచినట్లు – ట.ల.శ. 2. వలసియుండు – అ.చ.వ.స.

43 1. ఇమ్మహాభారతంబు సర్వదురిత – ల. 2. తాపహరం (రణం) బు – కొన్ని ప్రతులు. 3. ను నశుభహరణంబును గావున – బ.మ ; నుంగావున – వా. పెక్కు ప్రతులు. 4. తత్ప్రసాదంబువడసెన – ల. 5. చరితంబు లుపాఖ్యాన – త.ల. 6. నాఖ్యానసహితంబుగా – వ.

44 1. నిరూఢవృత్తి – వ.స. 2. ప్రభేద్యమగు – పెక్కు ప్రతులు. 3. మూడవ యేడు – కొన్ని ప్రతులు. 4. రెంతయు – ఆ.వ.శ.

45 1. నధికోత్సాహంబున – ఎ.ద. 2. బనుకలిమికి – డ ; మ్మున కలిమికి – శ.

46 వ. పాండవులు వనవాసంబు సముచితంబుగా [1]సలిపి పండ్రెండగు నేఁటి కడపటఁ దమకు ధర్మ[2]దేవతాసమాగమం బయినం దత్ప్రసాదంబున నజ్ఞాత[3]వాస సమయంబునకు భంగంబు గాకుండ వరంబు వడసి యంతకు [4]మున్ను తమ వెనుక నడవులం దిరుగుచు నగ్నిహోత్రంబులఁ దోడన కొని వర్తిల్లు భూసు రోత్తములు [5]దమ్మ్రం బరివేష్టించి యుండఁ దా రనుష్ఠింపం బూనిన పని వా రల కెఱింగింపం దలంచి [6]కర(కమల)ంబులు [7]మొగిచి సవినయంబుగా నిట్ల నిరి.

47 సీ. తెల్లంబు గాదె మీకెల్ల సుయోధను చేసిన [1]కుటిల [2]విచేష్టితంబు
లకట మాతో మీరు నడవుల నిడుములఁ బొందితి [3]రొక భంగిఁ బోయెఁ గాల
[4]మిది పదుమూఁడగు నేఁడు మా కజ్ఞాత వాసంబు సలుపంగ వలయు[5]నిందు
ధార్తరాష్ట్రులు సూతతనయ సౌబలులును జెఱుపన[6] వేతురు చిన్న సన్న

ఆ. యెఱిఁగిరేని చాల నెగ్గువాటిల్లు న, ట్లగుట మమ్ము నింక నతిరహస్య
వృత్తిమైనిరస్త విఘ్నులరై చరి, యింపుఁడని యనుగ్రహింప వలయు.

48 వ. అని చెప్పి [1]రట్టి సమయంబున ధర్మనందనుండు [2]విషణ్ణ హృదయుండై.

49 క. ఒకనాఁ డేమును నాపద, లకు [1]విడుమరఁ గాంచి విప్రులం [2]జుట్టలఁ బె
ట్టుకొని [3]సుఖ ముండఁ బడయుదు, మొకొ యిప్పా రెండుఁ గలదె యొరు లెవ్వరికిన్.

---

46 1. నడిపి, జరిపి — అని పాఠములు; నడపి కడపటి సంవత్సరంబున కడపటి దినంబున — చ. 2. దేవత సమాగతంబయిన — ఓ.వ. 3. వాసంబునకు భంగంబు — పెక్కు ప్రతులు. 4. మున్న — కొన్ని ప్రతులు. 5. దమ్ములం — ఊ.చ.వ. 6. కరంబులు మొగిచి — పెక్కు ప్రతులు. 7. మోడ్చి, మొగుడ్చి — అని పాఠములు.

47 1. కుటిల దుశ్చేష్టితంబు/ నకట — ట.మ. 2. విచేష్టితములు/ అకట — కొన్ని ప్రతులు. 3. రిబ్భంగిఁబోయె — ఊ.వ.శ.స. 4. మీ పదుమూడవ యేడు — ద. 5. నందు, ఎందు — అని పాఠములు. 6. వత్తురు మమ్మ్రుచిన్న — ఉ.

48 1. రట్టియెడ — ఆ. 2. విపన్న — వ.

49 1. నిడుమలకోర్చి — ఈ; విడుగర — ద. 2. జుట్లం, జుట్లను, జుట్టును — అని పాఠములు. 3. సుఖమందఁబడయు — ల.స.

50 వ. [1]అని డగ్గుత్తికవెట్టి దుఃఖపరవశుండగుటయు నమ్మహాసురవరులు[2]దమ్ములు
నతని నాశ్వాసించుచుండఁ దత్పార్శ్వంబున నున్న ధౌమ్యుండు తదీయ
[3]విషాదాపనోదంబు సేయం దలంచి యిట్లనియె.

—: ధౌమ్యుఁడు పాండవుల నూరార్చుట :—

సం. 4-1-22

(కుంభకోణ ప్రతి)

51 ఉ. ధర్మని[1]రూపకత్వమున ధైర్యమునఁ మహనీయ [2]వృత్తి స
త్కర్మవిధిజ్ఞతం జతురతామహిమన్ దృఢబుద్ధి నెవ్వరున్
ధర్మజు[3]పాటి[4]గారనఁగ ధాత్రిఁబ్రసిద్ధుఁడవై న [5]యిట్టి నీ
వేర్మికి నీడె దుర్దశల వెల్లునకున్ [6]దురపిల్లు టూరయన్.

52 వ. [1]అట్లుంగాక.

53 క. దేవతలకైన నొక్కొక, చోవలయునకాదె శత్రుసూదన [1]విధి కా
లావాప్తికిమును దమస, ద్భావంబు [2]లడంచి యుడుగఁబడి యుండంగన్.

54 సీ. నిషధాద్రియం దనిమిషపతి ప్రచ్ఛన్న సంచరణమున వర్తించుటయును
నదితిగర్భంబున నవతారమై వామనాకారమున హరి యడఁగుటయును
జననియూరుప్రదేశంబున నతినిగూఢంబుగా నౌర్వుండు డాఁగుటయును
ధేనుశరీరవిలీనుఁడై యజ్ఞాతచర్య మార్తాండుండు సలుపుటయును

---

50 1. అనుచుడగ్గుత్తిక — కొన్ని ప్రతులు. 2. దమ్ముల నతని — త. 3. విషాదాప
నోదనంబు, విషాదోపశమనంబు, విషాదవిచ్ఛేదంబు — అని పాఠములు.

51 1. రూపణత్వమున — వ. 2. బుద్ధి — వ.స. 3. సాటిరారనగ — చ; పాటి
వారనగ — ల. 4. రారనగ — కొన్ని ప్రతులు. 5. యట్టినీవేర్మికి — కొన్ని
ప్రతులు. 6. దురటిల్లుడారయన్ — ఈ.ఎ.ఓ; మరుపెట్టనేటికిన్ — త (?)

52 1. అదియునుంగాక — అ.ఉ.వ.

53 1. విధిగాలావాప్తికి — కొన్ని ప్రతులు; విధికాలావధికి — ఊ.వ.స. 2. లడచి
కొని యణగబడి — కొన్ని ప్రతులు; లణచి యొరవబడియుండంగన్ — వ.

ఆ. [1]వినమెయిట్లు వడిన [2]వీరలు పదపడి, తమకు నగ్గమైన తఱి జయింప
రెట్లు [3]ప్రబలరిపుల నీవును నాపద, కోర్చి భంగపాటు [4]దీర్చికొనుము.

55 క. అనవుడు నప్పలుకులు విని, తనచిత్తము కలఁక[1]దేఱి ధర్మతనూజుం
డనుజన్మలఁదెసఁ జూచిన, ననిలసుతుం డిట్టులనియె నాతనితోడన్.

56 మ. భవదాజ్ఞా దృఢబంధ [1]సంయమిత శుంభద్వేగమై కాక నాఁ
డవలీలఁ మన యర్జున ద్విపము గ్రోధావేశ దుర్దాంత ద
ర్ప[2]విలా[3]సోద్భట భంగి [4]నే పడరి కారవ్యాంబుజశ్రేణిఁ జి
క్కువడం [5]జేయదె యొక్క [6]వ్రేల్మిడిన నీకుఁ వేడ్క సంధిల్లగన్.

57 వ. అనిన విని ధర్మనందనుండు [1]తెలివొందిన [2]మొగంబుతోడ శిరఃకంపంబు
నేసె నట్టిసమయంబున నవ్విప్రులందఱు నొక్కమొగిన మీతలంపునకు
[3]దైవం బనుకూలం[4]బు గావుత మని పాండుపుత్త్రుల దీవించి పునర్దర్శనం
[5]బయ్యెడు మనుచు వీడ్కొని [6]నిజస్థానంబులకుం జనిరి తదనంతరంబ
బాహ్యపరివారం బెల్లను [7]సముచితప్రకారంబున వీడుకోలు వడసి తమతమ
[8]పొందుపట్లకుం బోయిన.

58 ఉ. [1]తమ్ములు ధౌమ్యుఁడున్ సతియుఁ [2]దానరదంబులతోడఁగ్రోశమా
త్రమ్మొకచోటి[3]కల్గఁజని ధర్మతనూభవుఁడందు నాఁటి రే

---

54 1. వినవె – కొన్ని ప్రతులు. 2. వీరులు – కొన్ని ప్రతులు. 3. ప్రబలరిపుల – పెక్కు ప్రతులు ; ప్రబలిరిపుల – వా. 4. దీర్చికొనుము – ఈ.ఉ.ప్రౌ.వ.వి.ష.సం ; దీర్చుకొనుము – వా. కొన్ని ప్రతులు.

55 1. దేఱి – ద.స;దీర – జ.వ.

56 1. సంశమిత – వ.స. 2. వివాదోద్భటభంగి – ఛ ; విలాసోద్భట వృత్తి – కవి. 3. సోన్మద – ద. 4. నేపడచి – ట.వ ; నేపడలి – ఛ. 5. జూడదె – కొన్ని ప్రతులు. 6. వేల్మిడిని – ఛ.

57 1. దెలివందిన, తెలివినందిన – అని పాఠములు. 2. మనంబుతోడ – ద. 3. దైవంబును తోడుగావుతమని – ద. 4. బయ్యెడమని – ఊ ; బుగావుతనని – వ.ష ; బగుగావుతమని – వ ; బుగాగలండని – చ. 5. బయ్యెడమనుచు – ఈ.ఊ.ద. 6. నిజనివాసంబులకు – ఓ.డ.స ; నిజాస్థానంబులకు – వ.స. 7. సమంచిత – ట. 8. నివాసంబులకు – ఓ.

58 1. తమ్ముడు – ప.వ. 2. దానురథంబులతోడ – ల.శ.ష. పెక్కు ప్రతులు. 3. కట్లజని –

యిమ్మ్లల [4]సల్పి వేగుటయు నీప్సితకార్యము సేయఁగా విచా
రమ్మ్లన నున్నచో నమరరాజతనూభవుఁజూచి యిట్లనున్.

59 క. మనమొకయేవుర మియం,గనయుం దో నరుగుదేరఁగా నెయ్యెడఁబో
యిన నెఱుఁగ కుండుదురె యి,ద్దినములు [1]గడపంగ[2]నెద్ది దెఱుఁగయ్యెడినో.

60 వ. అనిన నతం డిట్లనియె.

61 తే. ధర్మదేవత నీదు సత్కర్మమునకు, మెచ్చియెంతయుఁ [1]బ్రీతిమై నిచ్చినట్టి
వరము గలుగంగ [2]మనమేమివర్తనమున, నెచటనున్నను నొరులకు నెఱుఁగ
[3]నగునె.

62 వ. కురు[1]జనపదంబుచుట్లం బాంచాల చేది [2]మత్స్యసాళ్వ విదేహ బాహ్లీక దశార్ణ
శూరసేన కళింగ [3]మగధదేశంబులు సుభిక్షుం[4]బులు జనాకీర్ణంబులు నతిస్థిరం
బులునై నివాసయోగ్యత గలిగియున్న[5]యవి యని విందుము వాని
యందు మీకుం జూడం బోలినయెడఁ దగినచందంబున నిలుచు వారము గాక
యనినం బ్రియంబంది ధర్మనందనుం డిట్లనియె.

63 క. అగునది [1]యట్టిద దైవము, దగనిచ్చిన యవ్వరంబు దప్పునె మనకుఁ
విగతభయవాసయోగ్యం,బుగ నొక్కెడ[2]నెప్పు మిపుడ పోవగవలయున్.

64 ఆ. నాకుఁజూడ మత్స్యనరపతి [1]సద్ధర్మ,వర్తి సుజనహితుఁ డవార్యబాహు
బలుఁడు[2]గాన యతనిపాల నందఱుఁదగ,వైనపనుల నిలుచు టభిమతంబు.

కొన్ని ప్రతులు ; కొయ్యజని - ద. 4. నిల్చి – పెక్కు ప్రతులు ; నిల్పి – స.

59 1. గడువంగ - కొన్ని ప్రతులు ; గడవంగ – కొన్ని ప్రతులు. 2. నేమితెరగు, నెట్టితెరగు? నేడితెరగు – అని పాఠములు.

61 1. బ్రియముతో – ఉ.చ. 2. నీకేమి వర్తనమున – అ. 3. వశమై – ఈ.ట.

62 1. దేశంబు – వి.ష. 2. మాత్స్య – కొన్ని ప్రతులు. మత్స్యదేశమన టభ్ర దేశమని భాకూ. 3. మాగధమాలవ దేశంబులును – వ. 4. బులువాస యోగ్యత – ల. 5. యవివీనియందు – కొన్ని ప్రతులు.

63 1. యట్టిది – వ. 2. సెప్పుడిపుడ - పెక్కు ప్రతులు.

64 1. సత్పథవర్తి – పెక్కు ప్రతులు. 2. గానయతని – పెక్కుప్రతులు ; గాన నతని – వా.శ.ష.

—: పాంచాలీపాండవులు తమమెలంగవలయు పనుల నిశ్చయించు కొనుట :—

సం. 4—1—15

65 క. [1]మనలోన నెవ్వఁడెమ్మెయి, పనివెంటను విరటు[2]మనము వడయుద మదియె
ల్లను నేర్పరించి యందఱుఁ, [3]దనతనమది నున్న తెఱఁగు తథ్యమచెపుఁడా.

66 వ. అనినవిని సవ్యసాచిసవితర్కంబును సవిషాదంబును సగౌరవంబునుం గా నతని
నుపలక్షించుచు నిట్లనియె.

67 సీ. మహనీయమూర్తియు మానవైభవమును సౌకుమార్యంబును[1]సరసతయును
మార్దవంబుఁ బ్రభుత్వమహిమయు నపగతకల్మషత్వంబును [2]గౌరవంబు
శాంతియు దాంతియుఁ [3]జాగంబు భోగంబుఁ గారుణ్యమును [4]సత్య
[5]సారతయును
ధర్మమయక్రియాతత్పరత్వంబును గీర్తి[6]ధనార్జనక్రీడనంబుఁ
ఆ. గలిగి [7]జనుల నేలఁగాని యెన్నఁడును, నొరులగొల్చితిరుగ వెరవులేని
యట్టినీవు విరటునెట్టిచందంబున, ననుఁ[8]చరించువాఁడ వధిప చెపుమ.

68 క. అనినం దమ్ముని [1]నెమ్మన,మునఁ బుట్టిన వగపు భావమున నెఱిఁగియు గీ
టునఁబుచ్చుచుఁ బ్రస్తుతకా,ర్యనిరూపణ[2]దళయ[3]మెఱయ నతఁ డిట్లనియెన్.

---

65 1. మనలో నెవ్వండెమ్మెయి — కొన్ని ప్రతులు. 2. మనసు బడయుదురది — ద. 3. విన తమమదిలోని పనులు వెరవులుసెపుడా — ఆ.జ.

67 1. సరసతయును — పెక్కు ప్రతులు ; సరళతయును — వా. 2. గారవంబు — చ. 3. శౌచంబు, జ్ఞానంబు — అని పాఠములు. 4. సత్వసారతయు — ఓ. 5. శూరతయును — డ. 6. యు నార్జవ — ట. 7. రాజు లెల్లగొలువ యెన్నఁడు — ట. 8. సరించువాడ — కొన్ని ప్రతులు.

68 1. నెమ్మొగమున — ఐ. 2. వళత — జ.వ ; యుక్తి — శ ; దళయు — కొన్ని ప్రతులు. 3. దెలియ — ఒ.ఓ.డ.మ.వ.

69 క. [1]సన్యాసివేషమునరా,జమ్మ్యనిఁగని [2]యెపుడుఁగొలిచి [3]సభ్యత్వమునఁ
[4]మాన్యుఁడనై పుణ్యకథా, విన్న్యాసమొనర్తు [5]నతనివేడుకకుఁదగన్.

70 క. శ్రౌతస్మార్త [1]నిమిత్త, [2]జ్యోతిర్విద్యలు [3]వహించి యోగ్యసమయ సం
[4]జ్ఞాతప్రాగల్భ్యుఁడనై, చాతుర్యము మెఱసి మానసం బలరింతున్.

71 క. ఆతనితో నొక్కొక [1]మరి, కౌతూహల వృత్తికిం దగం [2]దొడఁగి మృదు
ద్యూతంబునఁ గ్రీడింతుం, జేతోముద [3]మొదవ [4]నటశిక్షాప్రౌఢిన్.

72 తే. మణిమయమ్ములుఁ గల ధౌతమయములును సు, వర్ణమయములు నాదిగా
వలయు నట్టి
యడ్డ [1]సాళులు గలవు నా కభిమతముగ, వానిఁ గొనిపోయి చూపుదు వరుస
తోడ.

73 వ. మటియు నవసరోచితంబు లగు వినోదంబులం బ్రమోదంబు పుట్టించుచుఁ
బ్రసాదంబునకుం [1]బాత్రుండనై కంకుండను నామధేయంబు ధరియించి చరి
యింతు నయ్యుర్వీశ్వరుండు [2]మత్పూర్వవర్తనం [3]బడిగెనేనియు ధర్మపుత్ర

---

69 1. సన్యాసి – శ.ష. మున్నగు పెక్కు-ప్రతులలో నీశబ్దము "న" కారద్విత్వ రహిత
ముగనే యున్నది. ఈరూపమే భారతకూలంకష వ్యాఖ్యయందు సమర్థింపబడినది.
"సమ్ అనే ఉపసర్గయొక్క "మ" కారము బిందువై "న" కార ద్విత్వమునుపొంది,
ఆపయిని "య" కారము ఉండుటచేత నకార ద్విత్వమున్ను లోపించినది. ఇది
ప్రాసలోనే యున్నది." సన్న్యాసి, రాజన్న్య, మాన్న్య, విన్న్యాస – అని వా;
సంన్యాసి – ఉ.ఐ.ఓ.చ.ట. (స్థిరవర్ణమునకు పూర్వము బిందువు); సన్న్యాసి వేష
మున – ఇచ్చట మూలము "కంకోనామ ద్విజోభూత్వా మతాఋఃప్రియదేవనమ్".
చిత్రశాలా ప్రతి. విరాటపర్వపుట. వావిళ్ల తెలుఁగు లిపిప్రతియందును ఇట్లే
యున్నది. 2. యతని – కొన్ని ప్రతులు. 3. సద్వృత్తమునన్ – వ.స.
4. మాంన్యుడనై .... విన్యాసము – లేఖన విశేషము. 5. కడగివేడుకకు – స.

70 1. సమేతజ్యోతి – ద. 2. జ్యోతిషవిద్యలు – ఒ.ల. 3. గ్రహించి – స.
4. జ్ఞాత – ఓ.ఐ; భూత – చ; జాత – వా. కొన్ని ప్రతులు.

71 1. పరి,యెడ – అని పాఠములు, 2. గడఁగి – వ.స. 3. మార,మంద – అని
పాఠములు. 4. నాల్పశిల్ప ప్రౌఢిన్ – స; నటశిక్షాప్రౌఢిన్ – ల. వి.శ.ష.స;
నట శీక్షా ప్రౌఢిన్ – ఐ. (శీక్షా ఆర్ష రూపము); నటశిల్పప్రౌఢిన్ – వా.

72 1. సాళ్ళను – పెక్కు ప్రతులు; సారెలు – స. కొన్ని ప్రతులు.

73 1, బాత్రంబనై, బాత్రంబై, బాత్రభూతుండనై – అని పాఠములు. 2. మత్పూర్వ
వృత్తాంతంబుర్వీశ్వరుండరసెనేని – ఐ.ల. 3. బరసెనేని – వ. కొన్ని ప్రతులు.

తోడి మైత్రిం దగిలి యతని పాల వసియింతు [4]ననంగలవాఁడ నని చెప్పి యనిల తనయు [5]నిరికించి తత్క్షాల జనితం బయిన ఖేదంబునం దొరఁగ సమ కట్టు బాష్ప జలంబులు [6]మగుడ నింకించుచు నిట్టూర్పులడంచి ధైర్యం బవ లంబించి యిట్లనియె.

74 సీ. [1]కడిమిమై [2]సౌగంధికమున యతులమద మడఁచి కృష్ణకుఁ బువ్వులట్లుదెచ్చెఁ
గిమ్మీరదానవు [3]నమ్మెయి [4]నిర్జించి విగతకంటకముఁ గావించె వనము
బక దైత్యుఁ దొడరి యాభంగి రూపఱుఁ [5]జేసి రక్షించె నేకచక్రాపురంబు
నప్పాటఁ [6]బ్రబలు జటాసురు నడరి [7]దండితుఁ జేసి మనలఁ బెట్టించుకొనియె
తే. నితఁడు పుట్టిన కోలెను నెసఁక [8]మెసఁగ, దర్పమునన వర్తిల్లునుదగ్ర[9]మూర్తి
యకట యొరుచిత్త[10]మునకెక్కు నట్లుగాఁగ, [11]మెలఁగియేమి విధంబునఁ
గొలుచు[12]వాఁడు.

75 వ. వ. అనిన [1]విని భీమసేనుం డిట్లనియె.

76 తే ఏను వంటలవాఁడనై యానకేంద్రుఁ, గొలిచి గరగరగాఁ గూడు గూరచిత్త
మునకు[1]వచ్చినచందంబున[2]నయొనర్చి,[3]నేర్చి మెలఁగుదుఁగరమువినీతి[4]మెఱసి.

---

4. ననువాడ – కొన్ని ప్రతులు. 5. విడించి – ఈ.ఊ.వ.శ ; ఉపలడించి – మ. 6. నిగుడనూకించుచు – చ.వి ; నిగుడనుంకించుచు – ఈ.ఉ.ఎ.ఐ.ఓ.ట.ద.వ ; నిగుడ నోడించుచు – త.

74 1. కడకమై – ద. 2. సొగంధికముల – ల. 3. నెమ్మిమై – కొన్ని ప్రతులు. 4. గూలిచి – ఐ. 5. జేసె – ల. 6. ప్రబల జటాసురు – ఆ.వ.శ. 7. భంజితు జేసి మనల రక్షించుకొనియె – ఉ. 8. మెసగ – కొన్ని ప్రతులు ; మెసగు దర్పమున – వా.సూ. 9. మూర్తియకట – ఒ.ఓ.వ.వి.ష.స ; హృదయుఁ డకట – వా ; హృదయుడగుటయొరు – ట.వ. 10. మునవచ్చునట్లుగాగ – ఒ.చ.వ. 11. గొలిచి తానెవ్విధంబున మెలగువాడు – కొన్ని ప్రతులు. 12. వాడొ – కొన్ని ప్రతులు.

75 1. విని – పెక్కు ప్రతులలో లేదు.

76 1. వచ్చిన యా చందముగ నొనర్చి – ఆ.డ.త.ద.వ ; వచ్చిన చందమున నొనర్చి – కొన్ని ప్రతులు. 2. యొనర్పనేర్చి – ఉ.చ. 3. నిచ్చమెలఁగుదు – స. 4. మెరయ – కొన్ని ప్రతులు.

77 ఉ. ఆఱు రసంబులం జవుల [1]యందలి క్రొత్తలు పుట్ట నిచ్చలుఁ
వేఱొక భంగిఁ బాకములు వి న్నను వొప్పఁగ [2]జేసి చేసినఁ
మీఱఁగ [3]బానసీని నొకనిం బురిఁ గానని యట్లు గాఁగ మే
గాటియ వెట్టియైన నొడి కంబుగ వండుదు [4]గూడుగూరలన్.

78 తే. పటీయ [1]వాపంగఁ దునియఁగా విఱువవలయు, నెడలఁ [2]గాళ్ళలఁ జేతులఁ
దొడలఁ [3]బట్టి
కడఁగి యనువుగఁ జేసి [4]ప్రాయ్యోడుదుఁ గాని, కత్తిగొడ్డలి యడుగనేఁ గట్టి
యలకు.

79 క. సూపాధ్యక్షుఁడు గలిగిన, నా పురుషుని [1]తోడ సఖ్య మగు [2]నట్లుగ నే
నేపాటనై న [3]నడవఁగ, నోపుదుఁ దత్తద్విధ ప్రయోగముల మెయిన్.

80 వ. [1]అట్లు గాక.

81 తే. జెట్టి తండంబు తోడఁ జేపట్టి [1]హొంత, కారి విజిచిన యట్టు లగ్గలిక విఱుతు
[2]లాఁగు వేగంబు మెఱసి [3]బలంబు నెఱపి, [4]మల్లుతనమున [5]మెప్పింతు మనుజ
విభుని.

---

77 1. యందుల క్రొత్తలు – ఒ.చ.శ. 2. సంఘటించినన్ – ష.స. 3. బానిసీని – చ.రఘు.ల.సూ. 4. గూడుగూరలున్ – ఉ.ట.వ ; నెల్లవంటలున్ – ద ; నెల్లగూరలున్ – వా. కొన్ని ప్రతులు.

78 1. వోవంగ, బాయంగ, వాయంగ – అని పాఠములు. 2. గాళ్ళను జేతుల – కొన్నిప్రతులు. 3. బెట్టి – డ.వ. 4. ప్రోవిడుదు – అ.వ.వీ.

79 1. తోడిసఖ్యము – ల.శ.ష. 2. నట్టులుగా – ఐ.వ.వీ ; చందముగా – ట. 3. మెలగగ – ఉ.చ ; దొలగుదు – ఐ.

80 1. అదియునుంగాక – చ. త.

81 1. యంతకారి – భాకూ. ఈశ్వరునివలె. శివుడుమల్లులను జయించువాడు, గనుక మల్లేశ్వరుడనబరగెను. ఇత్యాదిగా కూలంకషకారు డీ పాఠమును సమర్థించెను. ఈపాఠమున అఖండయతి యని యాతడే గుర్తించెను. లేదా "హంతకారి" యను పాఠమును గొని పూర్ణాహారుడు అని యన్వయింప వచ్చునని భాకూ ; హొంత కాడు – వ, 2. లావు – కొన్నిప్రతులు. 3. చలంబు – కొన్నిప్రతులు. 4. మల్ల తనము – పెక్కు తాళపత్రప్రతులు. రూపమువిచార్యము. 5. మెచ్చింతు – ఆ.ఊ.ఒ.చ.ట.వ.

82 క. వెక్కండ్ర నొక్క [1]పోరను, [2]నుక్కఱు [3]భంజించి జంపు టుడుగుదు రాజుం
[4]దక్కటి చూపఱు లెంతయు, వెక్కసపడఁ జిత్రగతుల విహరింతుఁ దగన్.

83 చ. అదియును గాక [1]కో[6]లుపులి నై నను గారెనుపోతు నై న ను
న్మదకరి నై న నుగ్రమృగనాథుని నై నను [2]గిట్టి ముట్టి బె
ట్టిదముగఁ గారఁ గేలను గడింది మగంటిమి యుల్లసిల్లఁ బ
ట్టుదు [3]నడఁగంగ మాత్స్యుఁడు గడుఁ [4]వెఱగందుచుఁ [5]బిచ్చలింపఁగన్.

84 వ. ఇట్లు నానాప్రకారంబుల నతని [1]మనంబు [2]వడయుచు వలలుం డను
[3]సమాఖ్య [4]వహింతు నమ్మహీపతి నీవెవ్వరివాఁడవని యడిగెనేని పాండ
వాగ్రజునకు భానసంబు సేయుదు ననంగలవాఁడ ననిన విని ధర్మజుం
[5]డమ్మెయికి సమ్మతించి బీభత్సువీక్షించి ఘూర్ణమాన మానసుండగుచు
నిట్లనియె.

85 ఉ. ఖాండవ మేర్చె దేవతలుఁగాని యీశ్వరుఁ గాంచె దోర్బలో
ద్దండ మహోసురప్రతతి దర్పమడంచి ప్రియంబొనర్చి యా
ఖండలుఁడున్న గద్దియ సగంబున [1]నుండె మహానుభావుఁ డీ
తం డొకమర్త్యుఁ జేరి యనుదాత్తత [2]నెమ్మెయిఁ గొల్చువాఁడొకో.

86 క. అనుమాట[1]లువిని సంక్రం,దన నందనుఁడిట్టులనియె [2]దైవంబుకతం
బున నాకు నొక్కచందం, బనువై యున్నయది దీనినౌఁగాదనుఁడా.

---

82 1. పోరున – శ.ష. వెక్కుప్రతులు ; పొడవున నుక్కర – ద. 2. నొక్కెడ – స. 3. భంజించి చంపుటుడుగుదు – ఉ.ద ; భంజింతుఁ జంపుటుడుగుదు – వా. కొన్ని ప్రతులు. 4. దక్కున – ఉ.చ.

83 1. కోలిపులి – ట.వ. (అర్థము విచార్యము) 2. గిట్టిపట్టి – ఊ ; కొట్టిముట్టి – వ. 3. నదుమంగ – చ ; నడుకంగ – వ. 4. వెగడందుచు – వ. 5. చంచలింపగ – చ.

84 1. మన్నన వడయుచు – ష.స. 2. వడయుదు – కొన్ని ప్రతులు. 3. నామంబు – కొన్ని ప్రతులు. 4. ధరియింతు – ఉ ; వడయుదు – ద. 5. డమ్మాటలకు – చ.న.వ.ష.స.

85 1. నున్న మహానుభావు – కొన్ని ప్రతులు. 2. నేగతి కొల్చువాడొకో – ఊ.ట. వ; నెట్టులు గొల్చువాఁడొకో – వ.స.

86 1. లకును – ద. 2. దైవవశంబున – వ. ?

87 వ. [1]అమరనగరంబున కరిగినయెడ నూర్వశి నన్ను నపుంసకుంగా శపియించిన నాకు నాకేశుండు కరుణించి యీశాపఫలంబు భవదజ్ఞాతవాస వత్సరంబున ననుభవించి తదనంతరంబ శాపమోక్షంబు వడయుమని [2]దీవించెం గావునఁ బేడితనంబుదాల్చి బాహుల దీర్ఘత్వంబునకు గుణకిణంబులకుఁ గంచుకంబును శంఖవలయంబులును మాటుసేసికొని విరాటుకడకుంజని.

88 క. ఉత్తమకన్యాజనులకు, నృత్తముగఁబంగ నాకునేర్పుఁగలదు తద్వృత్తమునకు నన్నేలుము, చిత్తమునకు [1]నెక్కఁబనులు చేసెదనందున్.

89 క. అని కొలిచి యే బృహన్నల, యనునామముతోడఁ గన్యకాంతఃపుర వర్తన మొనరించుచు [1]లాసిక, తనమున నిపుణుండనై యతని [2]మెచ్చింతున్.

90 క. మానవపతి [1]నన్నెక్కడి, దానవునీవనియెనేని ద్రౌపదికడ సమ్మానంబు వడసిమెలఁగుదు, నా[2]నగళుల [3]నృత్యగురువ యనఁగలవాఁడన్.

91 తే. అనిన నిదివోలు నని యియ్యకొని యజాత, వైరి యల్లన నకులుని వలనుసూచి
నెమ్మనంబున నుమ్మలికమ్మగదుర, నెలుఁగుచందంబు [1]వేఱుగా నిట్టులనియె.

---

87 1. ఆరణ్యపర్వమునందు ఊర్వశీ శాపవృత్తాంతము తెనుఁగులో లేదనియు, కొందరు ప్రక్షిప్తముగా చదువుచున్నారనియు, కావుననే విరాటపర్వమునందు ఈ సందర్భమున ఏతద్వృత్తాంతమును చెప్పవలసిన యావశ్యకత యేర్పడినదనియు భావం. 2. విధియించె – ఉ.ట.ప ; యానతిచ్చె – ఓ.

88 1. వలయునటుల జెప్పెద – చ.

89 1. నాట్యపుతనమున – డ ; లాస్యకతనమున – ష. 2. మెప్పింతుఁ – కొన్ని ప్రతులు.

90 1. నన్నెవ్వరిదానవు – ఆ.ఊ. 2. నగరను, నగరుల, నగరున – అని పాఠములు. 3. నృత్తగురువు – ల. కొన్ని ప్రతులు ; నృత్యగురు వనంగలవాడన్ – కొన్ని ప్రతులు.

91 1. వింతగా – ఓ.

92 ఉ. ఒప్పెడుమేనుఁ బెంపుగల యుల్లము నాగరికంపుఁ జందమున్
జెప్పకచూప కీతని విశేషముఁదెల్పెడుఁ [1]గొల్చుచెంతయుఁ
[2]డెప్పర మేమిసేయుదుఁ గడింది విచారము వుట్టె నెట్లితం
డప్పురి సంచరించునొకొ యన్యు లెఱుంగక యుండునట్లుగన్.

93 వ. అనిన నప్పలుకులకు నకులుం డిట్లనియె.

94 ఆ. అశ్వశిక్షకుండనై మత్స్యభూవిభుఁ, గొలుచువాఁడ గుఱ్ఱములకు వలయు
తెఱగులెల్లఁ [1]జాలనెఱుఁగుదు రూపుగా, వరయనేర్తు వాని ననుదినంబు.

95 సీ. [1]గోడిగజాతిలోఁ గొదమ[2]పెంటుల నేర్చి మావుల హత్తించు మార్దవంబుఁ
[3]ద్రాళ్ళఁబట్టింపంగఁ దటిలైన కొదమల [4]సంచంబులెఱిఁగి శిక్షించునేర్పుఁ
[5]గళ్యాలఁ బదిలంబు గాని గుఱ్ఱంబుల గ్రొత్త ముట్టున కియ్యకొలుపు వెరవుఁ
బెనఁగు [6]శూలకముల [7]బిరుదుతనంబులఁ జలము డింపక తీర్పఁజాలుటయును

తే. నలవరించినవాఁడ లాయమున నున్న, యపుడు [8]దొసఁగించుకయు లేని
యట్లుగాఁగ
మాటిమాటికిఁ బరికించి మందడీల, కెల్ల [9]నూఱటయగుచు [10]వర్తిల్ల నేర్తు.

---

92 1. గొల్వనెంతయున్ – ద ; గొల్చుడెంతయుఁ – న.ప.వ. 2. డెప్పర – ఱు.ఎ. ట.త.ద.ల.

94 1. జూచి యెఱుఁగుదు – ష.స.

95 1. ఈసందర్భమున నకులునకు గల అశ్వశిక్షానై పుణ్యము మూల భారతమునందు సంగ్రహముగా మాత్రమే సూచితమైనది. ఒన్నివివరములులేవు ; గోడిగె – వ. 2. లెల్లనుగూర్చి – ట.వ ; పిల్లల – చ.వ ; తేటుల (?) – ద.వ. 3. ద్రాళ్ళను బట్టంగ . స. కొన్ని ప్రతులు. 4. సంచులెఱిఁగి – శర. కొన్నిప్రతులు ; చేష్టిత మెఱిగి శిక్షించు – ఈ ; శీలంబు, చిత్తంబు, సంచారమె – అని పాఠములు. 5. గళ్ళెల – ద.ల. 6. సూకలము, ఘోటకము – అనిపాఠములు. 7. బిరుదు దనంబున – ఱు.ఎ.ద ; బిరుసుదనంబున – వ. 8. దొసఁగించుకయు – ప.వ.వీ. శర ; గొదయించుకయు – ఆ ; దొడకించుకయు – వా. కొన్ని ప్రతులు. 9. మూఱటయగుచు – శర. సం. 10. వర్తించువాడ – త.వ.

96 క. దామగ్రంథియనఁగ నొక, నామము వెట్టుకొనువాఁడ నా తొంటివిధం
బామసుజేశ్వరుఁ డడిగిన, నే మీకడవాఁడనందు నిది తెఱఁగధిపా.

97 క. అనినగడులెస్సయని[1]నె,మ్మనమున[2]నూఱడి విభుం డమానుషతేజో
ధనుఁడగు సహదేవుఁ[3]గనుం, గొని యిట్లను వగలుమిగిలికొందల [4]పఱుపన్.

98 చ. అకుటిలుఁ డార్య[1]సమ్మతుఁ డహాంకృతిదూరుఁడు నీతి నిర్మలా
త్మకుఁ డనవద్యశీలుఁడు[2] [3]సధర్మ్మఁడు [4]దాంతుఁడు గొంతి ముద్దుసే
యు కొడుకు మేనులేఁత తన యుల్లముమెత్తన యిట్టి యీతఁ డె
ట్లొకో[5]యెరు నాశ్రయించువిధి [6]యోపదెయెవ్వరి నెట్లుసేయఁగన్.

99 క. [1]అనుడు నతఁడు దనచిత్తం, బునఁదోఁచినవిధము ధర్మపుత్రునితో ని
ట్లని చెప్పె నాతనికిఁ బు,ట్టిన యుత్తలపాటుగొంత [2]డిందుపడంగన్.

100 క. కీలారితనమునకునే, జాలుదునని కొలిచి మత్స్య [1]జనపాలుకడఁ
[2]మేలగునడవడిఁ దంత్రీ, పాలుం డనుపేరితోడఁ బరగుదునధిపా.

101 సీ. [1]వంజలనై నను వల నేర్పడఁగ నొక భంగిఁ జేఁపఁగజేసి [2]పాలుగొనఁగ
బడుగులనై నను బాటించి పరికించి గోమున [3]మైఁగండ క్రొవ్వుదేఱఁ

---

97 1. తనమనమున – వ.శ. 2. నూరడిలియతం డమానుష – డ. 3. గనికొని – చ.?
4. పడుచున్ – కొన్ని ప్రతులు.

98 1. వర్తను – ళ. 2. డుచి తాత్ముడు ధర్ముడు – ఉ; ఈ పాఠమున అఖండయతి; డ సమాను డుదాత్తుడు – ల.వ.స; డు సధర్ము డుదారుడు – చ.ట. 3. సుధర్ముడు – తి. 4. శాంతుడు – వీ.స; ధీరుడు – ళ. 5. విధినాశ్ర యించు – తి. 6. యోపడె – ట.ల.

99 1. అనవుడు నాతడు చిత్తంబున – కొన్ని ప్రతులు. 2. డిల్లపడంగన్ – ఆ.ఇ.

100 1. జననాథుకడన్ – అ.ఈ.వ. 2. మేలుగమెలగుడు దంత్రీ – ఎ.

101 1. మూలభారతము నం దిన్ని వివరములులేవు; వంధ్యలనై న – వ. 2. పాలుగొనగ – చ.త.శ.శర.ష.స; పాఁడికొనఁగ – వా. కొన్ని ప్రతులు. 3. మెయిగండ – ఊ.ఎ.

దెవులు [4]గొంటులనై నఁ [5]దీర్చి సంకటమున [6]కోపి ముందటియట్ల రూపు సేయ
[7]నట్టులనై నను [8]నలువై నవెరవున [9]ముట్టెయంటగఁజట్టి కట్టి విడువఁ
ఆ. బిదుకఁ గదుపు [10]నేర్వ బెదరు వాపఁగ నీరు, మేపు గలుగు నెడకు [11]మెలఁగ
[12]వెలువ
[13]మెకము నరయ ముచ్చు మెలఁగిన వెలకొట్ట, నేర్తుఁ బసికిఁజాలఁ గూర్తు నేను.

102 వ. నన్ను విరాటుండు [1]మున్ను [2]నీవెందుండుదని నిరూపించెనేని యుధిష్ఠిరు
గోష్ఠంబుల కధిష్ఠాతనై యుండుదుననియెద నని పలికినఁ గొంతేయా
గ్రజుం డిది యుక్తంబగు నని యనుమతిసేసి పాంచాలి నాలోకించి
ఖిన్నాంతఃకరణుం డగుచు నిట్లనియె.

103 చ. ఇది కడు ముద్దరాలు పను లేమియుఁ జేయఁగనేర దెంతయుఁ
న్యుదు వొకకీడు పాటునకు మేకొనఁజాల దుదాత్తచిత్త యొం
టి దిరుగుదానికోర్వ దొకటిం దనుఁ[1]దా సవరించుచొ ప్పెఱుం
గదు తగ [2]నొడ్లనుం గొలువఁగా వెర వెమ్మెయిఁగల్గు నక్కటా.

104 క. అనిన నతనిచిత్తంబున, వెనుఁబాటంతయును బాయు వెరవుకలిమి యె
ల్లను దెలియునట్లుగా ని, ట్లనియెం బాంచాలి యుచితమగు చందమునన్.

105 క. సైరం[1]ధ్రీవేషంబునఁ, జేరుదు నంతఃపురంబు చెంతకు నన్నా
భూరమణు దేవియెంతయు, గారవమునఁబిలువనంపఁ[2]గా వినయమునన్.

ద.ష. 4. గొడ్డులనై న - వ ; గొట్లను, గొడ్లను - అని పాఠములు. 5. దీర్చి - పెక్కు ప్రతులు ; దేర్చు - వా. కొన్ని ప్రతులు. 6. కోర్చి - ట.ద.వ. 7. నరవలనై నను - ఆ ఎ.ప శ.ష ; నట్టావులనునై న - ఉ.న.ల ; నిఱువలనై నను - శర.నూ. 8. నలవున వెరవున - కొన్ని ప్రతులు. 9 ముట్టియంటగ - కొన్ని ప్రతులు. 10. నేర్పు - కొన్ని ప్రతులు. 12. మెల్లబిలువ, మేయబిలువ, మెలగ బిలువ - అని పాఠములు. 12 మలుప - శ.ష. 13. మృగము లున్కి తెలియ .... ముచ్చు మెలగి - ఆ.ఇ. (ఇచ్చట ఱు,రు. వర్ణ ములకు యతిరైనది) మృగమునరయ ముచ్చు రేపగలునుగొట్ట - శ.ష ; మృగము నరయనేర్తు .... ముచ్చునలగగొట్ట - ద. ఇచ్చటను "ఱు"రు"యతి.

102 1. ముందు - గ. 2. నీవెవ్వరివాడ వెందుండు - ఆ.

103 1. దానచరించు - ఆ.ఇ. 2. నొడ్లనుంగొలువ - పెక్కు ప్రతులు ; నొండులం గొలువ - వా ; నొండ్లనుం - గ.

105 1. ధ్రివేషమునసే - చ.ద. 2. గాఁగందుఁదగన్ - ద.వి.శ.ష ; గానరిగి తగన్ . చ.

106 క. కని కొలువుసేసికొని మా,లిని[1]నాఁ జనుసాధ్వియిది మలీమసవృత్తం
బున పొంతఁబోవదెన్నఁడు, నను[2]ద్రౌ కఁదనంబుదోఁచునట్లుచరింతున్.

107 సీ. కలపంబు [1]లభినవగంధంబు[2] లుగఁ గూర్చి తనువున నలఁదుదుఁ [3]దనుపుగాఁగ
మృగమదపంకంబు మృదువుగా [4]సారించి తిలకంబువెట్టుదుఁ[5]జెలువుమిగులఁ
బువ్వులు బహువిధంబులఁ గట్టి ముడికొక్క భంగిగా [6]నెత్తులువట్టియిత్తు
హారముల్ మెఱయ నొయ్యారంబుగా గ్రుచ్చి [7]యందంబువింతగా
నలవరింతు

ఆ. వివిధశిల్పకులఁబ్రవీణనై మజీయును, వలయుపనుల వెంట మెలఁగనేర్తు
మత్స్యరాజమహిషిమనమున మక్కువ, [8]నెలకొనంగ నిట్లు[9]గొలువనేర్తు.

108 క. మునునీవెచ్చో [1]నిలు తే, పనిమెయి వర్తిల్లు దనినఁ బాంచాలికి నే
ననుచారిణినై తగ[2]బం,చిన గరువపుఁ బనులునేర్చి చేయుదునందున్.

109 వ. అనవుడు ధర్మనందనుండు ద్రుపదనందన కిట్లనియె.

110 క. మనవంశం[1]బును వృత్తం,బును బెంపునుగావఁజాలుపుణ్య[2]సతివి దు
ర్జను లగుతులువల [3]తలఁపులు, [4]గనుఁగొని [5]యేమఱక మెలఁగఁగావలయుఁ
జుమీ.

---

106 1. నాజనుసాధ్వి - కొన్ని ప్రతులు ; నాఁజని - వా.సూ. కొన్నిప్రతులు. 2. ద్రౌక దనంబు - శ (ద్రౌక - అర్ధానుస్వార రహిత రూపము).

107 1. నభినవ - గు.ల.శర. సూ. 2. లొడగూర్చి, లొనగూర్చి - అనిపాఠములు. 3. నునుపుగాగ - చ.వ ; దనుపుగాగ - వ ; ననువుగాఁగ - వా. కొన్ని ప్రతులు. 4. మర్దించి - చ ; సవరించి - ద.వ. 5. తెలువుగాగ - వ. 6. చెండులు - ట ; నొత్తులువట్టి - వ. 7. యందందవింతగా - గు.ద.వీ.శ. శర.ష. 8. నెలవు కొనగ - వ. 9. మెలగనేర్తు - వ.

108 నెమ్మెయి పనులను - ఆ.ఇ.వ. 2. బుచ్చిన - న.

110 1. బునవృత్తంబును - త.వ.స.సూ ; బునువృత్తంబును - వా. కొన్నిప్రతులు. 2. వతివి - వ ; గతివి - ఇ. 3. మనములు . ష.స. 4. గనికొని - కొన్ని ప్రతులు. 5. మేమరక - వ ; నిచ్చలును - ఈ.

111 వ. అనినవిని యాజ్ఞ[1]సేని యనాదర మంద[2]స్మిత సుందర వదనారవింద యయి యతనికిట్లనియె.

112 క. ఆరయ నెందును గౌరవ,భారం బెడలంగ నీక పాతివ్రత్యా
[1]చారముమై వర్తింతురు, సైరంధ్రీజాతివారు సౌజన్య[2]మునన్.

113 క. కావున నుచితములగు నా.కావెంటంగొలిచి తిరుగునప్పుడు మితభా
షావిరచనమును వ్రతసం, భావనమును [1]గౌరవంబుఁ బాపభయంబున్.

114 క. అనిచెప్పిన విని యగుఁబో,మ్మనికై కొని ధర్మతనయుఁ డందఱమును ని
ట్లనపాయత వర్తిల్లుద,మని తమ్ములతోడ నిశ్చయంబుగఁ బలికెన్.

115 వ. ఇవ్విధంబునఁ గార్యంబు [1]నిర్ణయించి మన యగ్నిహోత్రంబులనెల్ల [2]ధౌమ్యులు రక్షించువారు వంటలవారును మహానసాధ్యక్షులును బాంచాలీ [3]పరిచారికలును ద్రుపదపురంబున నిలుచువారు రథంబులుగొని యింద్ర సేనాదులైన సారథులు ద్వారకానగరంబున [4]కరుగువారు వీరెల్లను దమ్మెవ రైనను మనవార్త లడిగిరేని ద్వైతవనంబున [5]మమ్ము విడిచిపోయి రట యెఱుంగ మనంగలవారని చెప్పి యిత్తెఱంగున [6]నభ్యంతర పరివారంబు నెల్ల నియోగించి వీడుకొలిపె నయ్యవసరంబున ధౌమ్యుండు పాండు కుమారుల[illegible]కిట్లనియె.

---

111 సేనియు సాదర – చ ; సేనియుసాదర – వ. 2. స్మేర – ఆ.

112 1. చారతమె – చ. 2. నిధీ – చ.త.

113 1. శీలతయును – ఇ.గ.

115 1. నిశ్చయించి – కొన్నిప్రతులు. 2. ధౌమ్యుల – ల. 3. పరివారకులు – చ.ట.
4. నిలుచువారు – అ.ఈ.వ. 5. మమ్ముసు ప్తులెన వారల దిగవిడిచి – చ.
6. 4–1–57లో బాహ్యపరివారమునుగూర్చియు, 4–1–115లో నభ్యంతర పరివార మును గూర్చియు తిక్కన ప్రసంగించుటకు మూలను సంస్కృత భారతమునందు లేదని కొందఱు విమర్శించిరి.

—: ధౌమ్యుఁడు పాండవులకు సేవాధర్మంబు లెఱిఁగించుట :—

116 క. [1]ఎఱిఁగెడువారికి నై నను, గఱపక తక్కఁ రుచితప్రకారము శుభముం
గొఱలుహితు లట్లగుట నం, దఱికును జెప్పంగ వలయుఁ దగియెడు బుద్ధుల్.

117 వ. అదియునుంగాక.

118 తే. కౌరవాన్వయజాతులై గారవమునఁ, బెరిఁగినట్టి మీరొండొకనరునిఁ గొలిచి
[1]మసలివర్తిల్లి మానావమానములకు, నోర్చియడఁకువ [2]తోడనయునికియరిది.

119 క. వాలి వివిధాస్త్ర[1]విద్యా, జ్వాలల వెలుఁగొందు పాండవజ్వలనం బా
భీలత మండం దొడరినఁ, [2]గాలవిరోధంబు మఱచి కార్యముఁ దప్పున్.

120 వ. కావున మీకు [1]నప్రమాదార్థంబుగా నా[2]నేర్చినవిధంబున నుపదేశం బవశ్య
కర్తవ్యంబు రాజులంగొలిచి యెమ్మెయి నయినను బ్రదుకు జనంబులు
[3]గీడునుం బొరయకుండునట్టి సాధారణనీతి సంక్షేపరూపంబున నెఱిఁగించెద
సావ[4]ధానులరయి వినుండు.

121 క. తగఁజొచ్చి తనకు నర్హాం, బగునెడఁ గూర్చుండి రూప మవికృతవేషం
బుగ సమయమెఱిఁగి కొలిచిన, జగతీవల్లభున కతఁడు [1]సమ్మాన్యుఁ డగున్.

122 క. నరనాథుఁ గొలిచి యలవడఁ దిరిగితి నాకేమి యనుచుఁ దేఁకువ [1]లేమిఁ
మరియాద దప్పమెలఁగినఁ, బురుషార్థం[2]బునకు హాని పుట్టక యున్నే.

---

116 1. ఎఱిగిన – చ.ద ; ఎఱిగెడివారికి – కొన్నిప్రతులు.

118 1. మలసి వర్తిల్లి – వ.స. 2. తోడుతయునికి యరుదు – వ.శ ; కొలిచి మీరునికి కడిది – చ.

119 1. శస్త్రజ్వాలల – ఊ.వ.ష.స. 2. గ్రాలువిరోధంబు నుచితకార్యము – స.

120 1. నప్రమత్తత్వంబుగా – వ. 2. నేర్చువిధంబున – కొన్నిప్రతులు. 3. గీడునం బొరయకుండు, గీడునందొరయకుండు, గీడునందొడరకుండు – అనిపాఠములు. 4. ధానమతులై – వ.

121 1. సన్మాన్యుడగున్ – కొన్నిప్రతులు.

122 1. లేకమ్మరియాద – ప్రా.శర.ష.స. 2. బులునుదప్పుపుణ్యులకెందుఁ – చ.

123 ఉ. రాజగృహంబుకంటె నభిరామముగా నిలు గట్టఁగూడ దే
యోజ నృపాలుఁ డాకృతికి నొప్పగువేషము [1]లాచరించు నే
యోజ విహారముల్ సలుప నుల్లమునం గడువేడ్క సేయు నే
యోజవిదగ్ధుఁడై పలుకు [2]నొడ్డులకుం దగ దట్లు సేయఁగన్.

124 క. పుత్రులు పౌత్రులు భ్రాతలు, మిత్రు [1]లనరు రాజు[2]లాజ్ఞ మిగిలినచోటన్
శత్రులకాఁ దమయలుకకుఁ, బాత్రము సేయుదురు నిజశుభస్థితి [3]పొంటెన్.

125 క. [1]చనువాని చేయుకార్యం,బున కడ్డము [2]సొచ్చి [3]నేరుపున మెలఁగుచుఁ దా
నును బయిఁ బూసికొనుటఁ దన,మును [4]మెలఁగిన [5]మెలఁకువకును
ముప్పగుఁ బిదపన్.

126 ఆ. రాజునొద్దఁ బలుపురకు [1]సంకటంబుగా దిరుగు[2]పనులనెంతతేజమయిన
వాని బుద్ధిగలుగు వారొల్ల [3]రది మీఁదఁ జేటు దెచ్చు కొట్లు సిద్ధమగుట.

127 క. ఊరక యుండక పలువుర,తో రవమెసఁగంగఁ బలుకఁ [1]దొడరకయు మదిం
జేరువగల నాగరికులుఁ, దారుఁ గలసి పలుకవలయు ధరణీశు కడన్.

128 క. వేఱొక [1]తెఱఁగున నొరులకు, మాఱాడక యునికి లెస్స [2]మనుజేంద్రు కడం
[3]దీఱమి గలచోటులఁ దా మీటి కడఁగి వచ్చి [4]పంపు మెయిఁ గొనవలయున్.

---

123 1. లాచరించు – ఆ.గ. 2. నొడ్డకునుందగ – కొన్నిప్రతులు ; నొండ్లకునుంపగ –ల.

124 1. లనక – వ. 2. నాజ్ఞమీరినచోటఁ – చ.శ.ష.స ; నాజ్ఞమీటినచోటఁ – గు. సిం. (శకటరేఫముతోడిరూపము) 3. పొందఁ – కొన్నిప్రతులు.

125 1. చనువాఁడు – సిం. 2. వచ్చి – కొన్నిప్రతులు. 3. యేరుపున – స. (అర్థము విచార్యము) 4. మెలగెడి, మెలగెడు – అనిపాఠములు. 5. కార్యమునకు – త.వ.

126 1. సంకటముగాఁగ – వా.వి ; సంకటంబుగా – పెక్కుప్రతులు. 2. పనులకెంత – వా పనులనెంత – పెక్కుప్రతులు. 3. రటమిన – పెక్కుప్రతులు.

127 1. దొడరకయు – వి.శ.ష. పెక్కు ప్రతులు ; డొడరుపక – వా.సూ ; దొడరక మదినిం జేరువ – కొన్ని ప్రతులు.

128 1. తెరువున – ఉ.ఐ చ.ల. 2. మనుజేంద్రునకున్ – స. పెక్కు ప్రతులు. 3. తేటిమిగలచోట్లను – రఘు. 4. పనుపు మేకొన – ఐ.ల ; పనుపు మెయికొన – ద.

129 చ. ధరణిపు చక్క [1]గచ్చెదురు దక్కి [2]పిఱుందును గాని యట్లుగా
నిరు[3]గెలనం దగం గొలిచి యేమనునో యెటుసూచునొక్కొ యె
వ్వరిదెస నెప్పు డేతలఁపు వచ్చునొ యీతని కంచుఁ జూడ్కి సు
స్థిరముగఁ దన్మ్రోఖంబునన [4]చేర్చుచు నుండుట[5]నీతి కొల్వునన్.

130 క. [1]నగఱులలోపలిమాటలు, దగునే వెలి నుగ్గడింపఁ [2]దనకేర్పడ నొం
డు[3]గడం బుట్టినఁ బతి విన, నగు పని చెప్పెడిది గాక యీతనితోడన్.

131 క. అంతిపురము చుట్టుటికం, బెంతయుఁ గీ డంతకంటె నెగ్గు తదీయో
[1]పాంతచరకుబ్జవామన, కాంతాదుల[2]తోడిపొందు కలిమి భటునకున్.

132 ఆ. ఉ త్త[1]మాసనములు నుత్కృష్టవాహనం,బులును గరుణఁ దమకు భూమిపాలుఁ
డిక తార యెక్కు[2]ఱెంటి మన్నన, గలుగువారికైనఁ [3]గార్య మగునె.

133 క. మన్నన కుబ్బక యవమతి, [1]దన్నొందిన స్రుక్కఁబడక ధరణీశుకడన్
మున్ననున్న యట్ల[2]మెలఁగిన, యన్నరునకు శుభము [3]లొదవు నాపద
[4]లడఁగున్.

134 క. జనపతి యెవ్వరినైనను, మనుపఁ జెఱుపఁ [1]బూని యునికి మదిఁ దెలియ
నెటిం
గిన [2]యేనిఁ దాను వెలిపు,చ్చునె [3]మును మున్నెట్టి పాలసుండును దానిన్.

---

129 1. గచ్చెదుర - కొన్ని ప్రతులు ; గచ్చెదుఱఁ - శ. (శకటరేఫము తోడి రూపము) 2. పిరుందన - కొన్ని ప్రతులు. 3. గడలందుగొల్చి తనునేమనునో - ద. 4. చేరిచియుండుట - ష.స. 5. నిండుకొల్వునన్ - మ. (అన్వయము పూర్తి కాలేదు)

130 1. నగరుల - అ.ట.త.తి.న.వ. 2. దమకేర్పడ - అ.సిం ; దగనేర్పడ - ఒ.చ ; తనకెప్పుడు - న. 3. గడలబుట్టిన - వీ.

131 1. పాంతజన - వ. 2. పొందుకలిమి కడుకీడరయన్ - వ ; తోడి పొందుగా దెవ్వరికిన్ - ద.

132 1. మాశ్వములును - ఏ.ట. 2. ఱెంతయుమస్మన - ఒ.ద.న. 3. గార్యహాని - వ.

133 1. దన్నొదవిన - న. 2. యుండినయన్నరు - ఆ.ఇ.చ.వ.శ. 3. లొలయు - ఆ.ఇ.ఐ.గ.చ.ద.ల.స ; లొందునాపద - అ ట.శ.సూ. 4. దలగున్ - న ; లణగున్ - పెక్కు ప్రతులు.

134 1. దలచి - ఊ ; జూచి - ద. 2. నైన - వీ.ష. 3. మున్నెటువంటి పాలసుండు - వ.

135 ఉ. ఎండకు వాన కోర్చి తనయిల్లు ప్రవాస[1]పుఁజోటు నాక యా
కొండు [2]నలంగుదుఁ నిదురకుం దటి[3]దప్పెడు డప్పి వు ట్టె నొ
[4]క్కండన యెట్లొకో యనక కార్యము [5]ముట్టినచోట నేలి నా
తం డొక[6]చాయ చూపినను [7]దత్పరతం బని[8]సేయు టొప్పగున్.

136 క. కానెంత[1]యాప్తుఁడైన మ,హీనాయకు సొమ్మ పాము నెమ్మిలుగా లో
నూనిన [2]భయమునఁ బొరయక, మానినఁ గాకేల కలుగు మానము
[3]బ్రదుకున్.

137 ఆ. ఆవులింత తుమ్మ్ము [1]హాసంబు నిష్ఠీవన,ంబు గుప్తవర్తనములు గాఁగఁ
జలుపవలయు నృపతి కొలువున్న యెడల బా, హిరములైనఁ గెలని కెగ్గు
[2]లగుట.

138 క. వైరుల దూతలు [1]నెరవగు, వారు నిరాకృతులుఁ [2]బాపవంతులుఁ [3]దమకుం
జేరువగా [4]వర్తించుట, నేర[5]మి తుదిబోయి చేటు నిందయు వచ్చున్.

139 ఆ. వసుమతీశుపాల [1]వసియించు నేనుంగు, తోడనైన [2]దోమతోడనైన
వైరమగు తెఱంగువలవదు [3]తానెంత; [4]పూజ్యులైన [5]జనులపొందు లెస్స.

---

135 1. ము జోట – కొన్ని ప్రతులు ; ము చోటనాక – గు.శ.ష. 'ఆకొండు' నిరనుస్వారముగా పూర్వముద్రణములు. ఆఁకొను – శర. 2. నలంగితిఁ – కొన్ని ప్రతులు. 3. యయ్యెడు – ఉ ; దప్పెను – ఏ.ఐ.గు.ట.వ.శ.ష. 4. క్కండను నెట్లొకో – వ. 5. పుట్టినచోట – కొన్ని ప్రతులు. 6. చోటు – స. 7. దప్పక తాపనిసేయు – వ. 8. సేయుడొప్పగుఁ – ఏ.

136 1. యాప్తుడయ్యు – కొన్ని ప్రతులు. 2. భయంబుదొడరగ మానిన – న. 3. బ్రతుకుఁ – కొన్ని ప్రతులు ; సిరియుఁ – సిం.

137 1. హాస్యంబు – కొన్ని ప్రతులు. 2. పుట్టు – ఈ.సిం ; లకట – ప ; సేయు – ద.

138 1. నేరమువారు – శ.ష. 2. పాపవంతులు – శ.ష. పెక్కు ప్రతులు ; బాపవర్తులు – వా.వి. కొన్ని ప్రతులు. 3. తనకుఁ – త.ల. 4. వర్తించిన – త.వ. 5. మి మరిపొంది – వ ; ము తొరిబొంది – ద.

139 1. వసియించు – ఊ.ఎ.ఓ.డ.ల ; వర్తించు – వా.సూ. కొన్ని ప్రతులు. 2. మైత్రితొడర వలయు – స. 3. తానెంత పూజ్యుఁడయిన – చ.ద.వి.ష.సూ. 4. పుణ్యులైన – ల ; పూర్ణులైన – ఎ.ఐ.ఒ.ప. 5. వానిపొందులెస్స – ద.

140 క. కలిమికి భోగము[1]లకదా, ఫలసుని [2]తను [3]మెఱసి బయలుపడఁబెల్లుగ వి
చ్చలవిడి భోగింపకవే,డ్కలు సలుపఁగవలయు భటుఁ [4]డడంకువతోడన్.

141 వ. అని యిట్లు పురోహితుండు [1]సేవాధర్మంబు లెఱింగించిన ధర్మజభీమార్జున
నకుల సహదేవులు ప్రసన్నచిత్తులై యిట్లనిరి.

142 క. తల్లియుఁ దండ్రియు దైవము,నెల్ల సుహృ[1]జ్జనము మీర యిట్లుగొలిచి వ
ర్తిల్లెడు తెఱంగు లెంతయుఁ,[2]దెల్లముచేసితిరి [3]బ్రతికితిమి మికరుణన్.

143 ఆ. అనిన ధౌమ్యుఁడిట్టులనియె నీ[1]వత్సర,మొకఁడు నెట్టులయిన [2]నుడిగిమడిఁగి
సంకటము[3]ల కోర్చిచరియించి యాపద, నిస్తరించి పిదప నెగడవలయు.

144 క. అనవుడు [1]నట్టుల[2]చేసెద,మనివారలు భక్తియుక్తి నతనికి నభివం
దన మొనరించినఁదగుదీ,వనలిచ్చెనతండు గాఢవాత్సల్యమునన్.

145 క. భూదేవోత్తను 'నాశీ,ర్వాదంబులఁ బ్రీతిఁబొంది వారలు ప్రస్థా
నాదరపరులగుటయు స,మ్మోదావహ పుణ్యకర్మముల కుద్యతుఁడై.

146 ఆ. అతఁడు నియతితోడ నగ్నిసముజ్జ్వలం,బుగ నొనర్చి [1]కామ్యపూజ దీర్చి
యానసమయ మంగళార్థంబులగు మంత్ర,సంచయములు తెగజపించుచుండె.

---

140 1. లెక్కుడు - ఏ.ట; లకటా - ల. 2. తా మెఱసి - వి.శ.ష.స; కడు మెరసి - వ. 3. దెలసి - ఈ; బెరసి - ట. 4. డణంకువతోడఁ - కొన్ని ప్రతులు.

141 1. సేవకధర్మము - కొన్ని ప్రతులు; రాజసేవాధర్మము - వ.

142 1. జ్ఞులు - కొన్ని ప్రతులు. 2. దెల్లమి - కొన్ని ప్రతులు. 3. బ్రతికితిమి - పెక్కు ప్రతులు; బ్రదికితిమి - వా.

143 1. యబ్దమెల్లన గడచుదాక నణిగిమణిగి - వ; వత్సర మకటయెట్టులైన నడగి మడగి - అ.ఈ.ష.స. 2. నణగిమణగి - ఒ.త; నొదిగియణగి - ఊ; నుడిగి ముణిగి - ప. 3. నకోర్చి - పెక్కు ప్రతులు.

144 1. నట్లన - కొన్ని ప్రతులు. 2. చేయుదుమని - కొన్ని ప్రతులు.

146 1. కాల్యపూజ - వి.శ.ష.స; యర్ఘ్యపూజ - ప.

—: పాండవులు పాంచాలితోడ విరాటునగరంబునకుం బయలుదేఱుట :—

సం. 4—4—48

147 వ. [1]తదనంతరంబ హుతవహునకుం బురోహితునకుం బ్రదక్షిణంబు [2]సేసి యమ్మహీసురవరేణ్యు ననుమతివడసి పాండవులు పాంచాలిం బురస్కరించుకొని యాతండును దోడన యరుగుదేరం గదలి శుభనిమిత్తంబులు గైకొనుచుం జని దశార్ణదేశంబున కుత్తరంబునఁ బాంచాల జనపదయామ్య దిగ్భాగంబున సాళ్వ శూరసేన విషయంబులలోనం గాళిందీ దక్షిణతీరం [3]బొరసికొని పశ్చిమాభిముఖ ప్రయాణంబుల నెడనెడ వన్యాహారంబుల శరీరయాత్రలు నడపుచు నానామృగ [4]వివిధ విహారంబులను [5]మనోహర కుసుమకదంబ గంధ మకరందబిందుసందోహ సుందరతరుచ్ఛాయా సేవనంబులను గమలపరాగపరంపరా ధూసరిత [6]భాసుర జలాశయ సనువగాహనంబులను సరిత్సంగమ స్నానాద్యనుష్ఠానంబులను బహు[7]ప్రకార పాదప గుల్మ లతావలోకనంబులను బక్షికుల ప్రకరానేక[8]భంగి విరుతాకర్ణనంబులను వినోదించుచుఁ గాననమార్గంబుల నరిగి మత్స్యమండలంబు[9] గడిసేరి ధౌమ్యుని వీడుకొని రవ్విప్రవరుండును నొక్క పుణ్యాశ్రమంబున [10]వసియించె వారు మటీయు నోళ్లుసొరక యడవితెరువుల నడచి విరాటునగరంబున కనతి దూరంబగు కాంతారంబున [11]దటీమిపోవు సమయంబున [12]బథిభ్రమంబు నూని యాజ్ఞసేని యిట్లనియె.

---

147 1. తదవసరంబున – త.వ. 2. వచ్చి – ఏ.టు.వ. 3. బరసికొని – వ. 4. వివిధవధ విహరణంబులను మనోహర – స. 5. త – ప్రతిలో నిచ్చట నుండి 'సమవగాహనంబులను' నంతవఱకు గల భాగము లుప్తము. 6. వాసిత – కొన్ని ప్రతులు. 7. ప్రవరానేక – స. 8. రవాకర్ణన – చ. 9. గదిసి, గదిసితిమని – అని పాఠములు. 10. ఇచ్చట మూలము నందు ధౌమ్యుఁడు పాంచాల దేశమున కేగినట్లు కలదు "గతేషు తేషు విరేషు ధౌమ్యో ఽ ధజపతాం వరః! అగ్నిహోత్రాగ్న్యుపాదాయ పాంచా లానభ్యగచ్ఛత" – చిత్రశాలాప్రతి, విరాటపర్వ – 8పుట. తిక్కనరచనకు మూలము కుంభకోణ ప్రతియందు కాన్పించు చున్నది." లుబ్ధాక బ్రువాణా మాత్స్యస్య విషయమ్ 'ప్రావిశం స్తదా, తత్ర ధౌమ్యంమహాష్వాసాఃపాండవేయావ్యసర్జయక ; అగ్నిహోత్రం పరిచరక సో ఽ బుద్ధో ఽ వసదాశ్రమే. విరాటపర్వ – 7 అధ్యాయము 12, 13 శ్లోకములు. 11. దమపోవు సమయంబున – ల; దరిసిపోవు – పెక్కు ప్రతులు. పాండవుల యజ్ఞాతవాసారంభము ప్లవసంవత్సర ఫాల్గుణ బహుళ నవమి యని – థాకూ. 12. బథభ్రమము – ళ.ష. కొన్ని ప్రతులు.

148 ఉ. [1]డప్పిజనించె [2]ద్రేళుల[3]పుటంబులు పొక్కఁదొణంగె [4]గోళ్ళలో
జిప్పిల జొచ్చెనెత్తురులు చిత్తము నాకు గడుం వళంబుగా
దప్పుర [5]మిచ్చటచ్చ టను నాసల వచ్చితి [6]నెంత[7]దవ్వకో
[8]యిప్పటి భంగి నొక్కడుగు నేఁగెడుదానికి [9]నోర్వనెమ్మెయిన్.

149 వ. అనవుడు.

150 క. తనమది గరుణయు ఖేదం,బును [1]బిరిగొనుచుండ ధర్మపుత్రుఁడు నకులుం
గనుగొని ద్రుప[2]దన్యపతినం,దనదెస యాతనికిఁ జూపి తగనిట్లనియెన్.

151 ఆ. అకట మనముపచ్చినది గడుదవ్వునేఁ, డప్పురంబు [1]సొత్త మని తలంచి
[2]తఱిమి [3]గడచితి లతాతన్వి యిది వడ, గొనియె మోచితెమ్మికొంత
దవ్వు.

152 క. అనినవిని [1]పూనిగ్రక్కునఁ, జనుదేరమినత డుడస్సెఁ జాలం డని నె
మ్మనమున నెఱింగియాతని, యనుజన్మునిఁబనిచెనతఁడు [2]నలసుండయినన్.

153 వ. సవ్యసాచింజూచి.

154 ఉ. ఇమ్మదిరాక్షి డస్సె మన[1]కీనడుమఁ [2]విడియంగ నొండుచో
టిమ్మునుగాదు నిక్కము[3]న కేమును డస్సితి మట్లుగాన నీ

---

148 1. దప్పి – ప.ల. కొన్ని తాళపత్ర ప్రతులు (యతివిచార్యము.) 2. నంగుళి – తి. కొన్ని ప్రతులు; కోమల పదంబులు – ఈ; ద్రేళ్ళుల పదంబులు – చ. 3. పదంబులు – ఈ.ఎ.ఒ. ఈ పాఠమున 'దప్పి' తో యతిసరిపడుచున్నది. 4. కాళ్ళను – ఉ.చ; గోళ్ళుల – ఏ.ప. 5. మిచ్చో టచ్చోటను – ష.స. 6. మెంతదవ్వాకో – ఈ.ఎ ఏ.ఐ.ఒ.త; మెంతద్రోవాకో – ప. 7. దవ్వకో – శ. పెక్కు ప్రతులు; దవ్వాకో – వా.ష. కొన్ని ప్రతులు. 8. యెప్పటిభంగి – ఈ.ఊ.ల. 9. నోప – న.ల.

150 1. బురిగొనుచుండ – ఏ.ఐ.ద.స; బెనగొను – చ. 2. దాధిపనందన – న.వీ.ష.స; దాత్మజ నాతని కొయ్యన జూపి – ఆ.గ.ల.స.

151 1. సొత్తుమని – అ.ఊ.డ. 2. తడవు – స.ల; తరమి – పెక్కు ప్రతులు. 3. వచ్చితిమి – ఈ.ఊ.

152 1. యతడు – ఆ.ల.స. 2. నలసితిననుడున్ – ఏ.ట; నవళుండయినన్ – వ.స.

154 1. కియ్యడవిఁ – న; కెయ్యెడనుఁ – ఏ. 2. నిలువంగ – న. 3. గనేమును – కొన్ని

వెమ్మెయినైన దీని భరియించి పురంబు సమీప భూమికిం
దెమ్మని [4]చెప్ప నాతఁడును దెచ్చెఁ బ్రియంబునఁ బుష్పకోమలిక.

155 క. [1]మోచికొని వాస వాత్మజుఁ, డాచెలువందేరనిట్టు లరిగిపురము ద్భృ
గ్గోచరమగుటయుఁ దమ్ములఁ, జూచుచు వారలకు ధర్మసుతుఁ డిట్లనియెఁ.

156 క. చక్కనిచిక్కనిమేనులు, నిక్కోదండములు[1]నైన నెఱుఁగరె మనమీ
చక్కటి నిలుతమె శస్త్రము, లొక్కెడ[2]దాఁచుటకు వేషయోజనములకుఁ.

157 వ. [1]అనిన నిది కార్యంబని మధ్యమపాండవుం డా సుమధ్యనొక్కశీతల సికతా
తలంబున [2]డించెఁ [3]దక్కినవారలు నట్లచేయుదమని నిలిచిరట్టియెడం బాండ
వాగ్రజుండు గాండీవి చేతివి ల్లుపలక్షించి యతని కిట్లనియె.

158 క. మనశస్త్రాస్త్రంబులు ద,క్కినయవి యొకభంగి వీటికిని గాండివముం
గొనిపోయితిమేని సుయో, ధనునకు [1]నగపాటు [2]నిశ్చితంబూహింపఁ.

159 వ. [1]అనవుడు.

160 చ. ఇది పెనుఁబాము చందమున నెంతయు భీషణమై జనంబులఁ
బెదరఁగఁ జేయు నట్లగుటఁ బెట్టిచనఁ [1]వలయుం దలంచి నా
హృదయము దీనిఁబాయుటకు నియ్యకొనం జొర దెట్లుచెప్పినం
దుదినొకచోట [2]వై చుటయ తోఁచినకార్యము [3]నయ్యెడుం[4]గటా.

పఠితులు. 4. చెప్పె – పెక్కు ప్రతులు. పంచె – అ.ఊ.ఏ.ట.ప.

155 1. మోచుకొని – కొన్ని ప్రతులు.

156 1. జూచి యెఱుఁగరె – ఒ.చ.ల.శ.ష.స. 2. దాపుటకు – న.

157 1. అనినవినియ(యి) ది కార్యంబని – న.ల. 2. డించి – కొన్ని ప్రతులు.
3. దక్కటివారలు – ఏ.ఒ.ట.ప.

158 1. నగుపాటు – ఉ.త. 2. నిశ్చయంబూహింపఁ – చ.ద.

159 1. అనవుడు నర్జునుండిట్లనియె – స.

160 1. వలసెఁదరింపగా – ఈ. 2. వై చుటయు, వై చుటది, నుంచుటయు – అని పాఠములు. 3. నయ్యెనక్కటా – త.వ. 4. గదా – న.ల. కొన్ని ప్రతులు.

161 వ. అని వితర్కించుచుం గిరిటి యురియాడు చిత్తంబు [1]నుత్తలంబుడిపికొని నిశ్చయించి యాయుధంబులు నిక్షేపించుటయ కర్జంబుగాఁ [2]బలికి యోగ్య స్థల నిరూపణంబునకు [3]నలుదిక్కులుం బరికించి ప్రేతభూమి పరిసరారణ్యంబునందు.

162 సీ. [1]నెగసినకొనలేచి [2]నింగినంతంతకు నవులఁ[3]దోర్చుచుఁదనరారుదానిఁ
[4]జాఁగినశాఖలాశా[5]చక్రమునకొలందులు [6]బారవెట్టంగఁ[7]బొలుచుదానిఁ
గవటలొండొంటితోఁ గదియుచు నెడములు [8]బ్రిందిగిబ్బఁగ సొంపు
[9]మిగులుదాని
లోనిజొంపము [10]పవలును [11]బెనుజీఁకటి నొదవించి పొదలంగనొప్పుదానిఁ

తే. గనియెఁబవమాన వివిధ[12]వర్తన[13]కళానువర్తిఁ గాకఘూకారవస్ఫూర్తిజాత
[14]భీతిపరిసరవర్తి నాభీలభుజగ, చండమూర్తి శమితరుచక్రవర్తి.

163 వ. కనియమ్మహామహీరు[1]హంబు ధర్మనందనునకుం జూపి యిట్లనియె.

164 శా. పక్షివ్యాకులముం బరేతనిలయోపాం[1]తోత్థముఁ డాకినీ
రక్షోభూత పిశాచగోచరము [2]దుర్గంధంబునై చూడఁ జి
త్తక్షోభం బొనరించు నట్లగుటఁజెంతం జేరరా దీశ్మీ
వృక్షం బెవ్వరి కిందు బెట్టుదమె [3]పృథ్వీనాథ శస్త్రాస్త్రముల్.

---

161 1. నుత్తలపాటు – ఎ.వ ; తోడనిది కార్యంబు – ట. 2. దలంచి . న ; నిశ్చయించి – ఓ.డ. 3. నలుగడలంబరికించి – ఉ.ఐ ; నలుదెసలం – ఓ.

162 1. నెరసిన – ఉ.ఐ.స ; నిగిడిన – ద.మ.వ.స ; నెగిచిన – న. 2. నింగినంతంత – అత్యధిక సంఖ్యాకప్రతులు ; నిగిడియంతంత – వా. 3. దోర్చుచు – చ.బ.వ.స ; తోర్వఁగ – వా.సూ. కొన్నిప్రతులు ; ద్రోయఁగ – శర. 4. సాగిన – కొన్ని ప్రతులు. 5. చక్రముల – కొన్నిప్రతులు. 6. బారులెరుగంగ – ఉ.ఐ. 7. దొరలుదాని – ట; దలచుదాని – అ. 8. మిగిలి – చ.న ; నిమిరిపట్టంగ నొప్పమరుదాని – ఐ. 9. మీరు – ఒ.న.వ,శ.ష. 10. పగలు – పెక్కుప్రతులు. 11. జిమ్మచీకటి – ఆ.గ. 12. వర్తన – పెక్కుప్రతులు ; నర్తన – వా. 13. కళానివర్తి – వీ.శ.ష. కొన్ని ప్రతులు 14. భీతపరిసరవర్తి – వీ.ష. పెక్కు ప్రతులు.

163 1. హంబు దమ్ములకుంజూపి ధర్మతనయుం డిట్లనియె – న.

164 1. తంబున – కొన్నిప్రతులు. 2. దుర్గంధంబునై – వీ.శ.ష. పెక్కు ప్రతులు ; దుర్గస్థంబునై – వా. 3. యుర్వీనాథ – ఓ ; దోర్విఖ్యాత శస్త్రాస్త్రముల్ – న.

165 క. [1]పెనుఁ[2]బొడువుఁబఱపుజొంప,మ్మునుగల యది దీన నెల్లపురుషులకుఁ బ్రజో
జనమొకఁడు లేదుచేరం, జనఁజూడఁగ [3]నరయ నెక్క సమకట్టంగన్.

166 ఉ. కావున దీనియందిడుట కార్యముకైదువులెల్లఁ[1]గేశ చ
ర్మావృత సంచయంబుగ శవాకృతిగా నొనరించి కట్టినం
బోవరు దీనిదిక్కొఱులు భూవరనెమ్మది నూఱడిల్లు మె
చ్చో వసియించినం బిదపఁజొప్పడుఁ గ్రమ్మఱవచ్చికైకొనఁ.

-: పాండవులు దమయాయుధంబుల శమీవృక్షమునఁ బెట్టుట :-

సం. 4-5-9

167 వ. [1]అని [2]చెప్పిన నందఱు నత్తెఱుంగున కియ్యకొనుటయు నతండు గాండీ
వంబు [3]నవలోకించి.

168 చ. అనిమిష దాన వాంబర [1]చరాదికజాతులనెల్లఁ బోరఁ నీ
ధనువునఁగాదె [2]గెల్తు సముద్రవిరోధిభయావహంబు దీ
నిని నొకక్రమానఁగట్టి[3]చను నిశ్చయ[4]మొందగఁజేసె దైవ మే
మనఁగల దట్లకాకయని యాత్మ నలందురి మందచేష్టుఁడై.

169 వ. ఎక్కుడించినఁ బాండవాగ్రజుండు.

170 క. దనుజకులత్రాసకరం,బును రిపుభంజనము [1]రత్నభూషితరూపం
బును [2]గురుదేశాహ్లోదన,మును నగు నిజకార్ముకంబు మోపెడలించెన్.

---

165 1. కనుఁబొడువు - స. 2. పొడవు - వి.శ.ష. కొన్ని ప్రతులు. 3. నెమక నెక్క - ద.

166 1. కీశచర్మావృత - వ ; క్లేశచర్మావృత - చ.

167 1. అనిన నత్తెరంగునకు - కొన్నిప్రతులు. 2. చెప్పె - అ. 3. నుపలఱించి - ఆ.ఇ.గ.వ.స ; నాలోకించి - కొన్నిప్రతులు.

168 1. చరాధికకోటులనెల్ల - న.ల ; చరాదిగ - కొన్నిప్రతులు. 2. గెల్చుట సముగ్ర - ఆ.ఇ ; గెల్చుట యుదగ్ధి - స ; గెల్చితి నుదగ్ర - ష.స. 3. చన నిశ్చయ మొందగ - ఉ.ఏ.చ.ద.న.ష. 4. మొందగ - పెక్కుప్రతులు ; ముందగ - వా.

170 1. భూషణ - ఏ ట.వ. 2. గురుదేవాహ్లోదకమును - ఏ-వి. శర. స ; కురుదేవా హ్లోదంబును - కొన్నిప్రతులు.

171 వ. తదనంతరంబ భీమ నకుల సహ[1]దేవులదెసఁగనుంగొని.

172 సీ. [1]సైంధవ యవ పాంచాల [2]త్రిగర్తుల దీనన యోర్చితి [3]మానధనుఁడ
సౌరాష్ట్ర [4]నాథాది శత్రులుదీనిచేఁ గాదె [5]మర్దితులైరి ఘనభుజుండ
కాళింగ పాండ్య మాగధుల నిర్జించుచో నిదియ[6]కైదువు నీకు విదితయశుఁడ
యని క్రమంబున వారలందఱ [7]విండ్లులు చెంపెసలార [8]వేర్వేఱ పొగడి

ఆ. గొనయములు వదల్ప ననుమతిసేయుఁడు, [9]వారు నట్లచేసి తేరఁ జాప
ములును దొనలు వర్మములు నసి ముద్గరా, ద్యాయుధములుఁగూడ నతఁడు
గట్టె.

173 వ. ఇట్లు పూర్వోక్తప్రకారంబునం బొదివి మహోరగంబులం బెట్టియలంబెట్టి
కట్టుచందంబున బంధించి వానింగొనుచు నయ్యజాతశత్రుండు ధర్మదేవతా
దత్తవరుం డగుటం జేసి నిశ్శంకంబైన యంతఃకరణంబుతోడ శమి[1]వృక్ష
సమారోహణం [2]బాచరించి.

174 తే. బ్రహ్మవిష్ణు మహేశ దిక్పాలచంద్ర సూర్యవనదేవతాపితృస్తుతు లొనర్చి
దివియు భువియును జూచి ప్రార్థించి యొక్క విపులశాఖ నాయుధములు
వేర్వేలఁగట్టె.

175 వ. ఇట్లు కట్టి తదీయాధి [1]దైవతంబుల నుద్దేశించి నమస్కరించి.

---

171 1. దేవులం గనుగొని – కొన్నిప్రతులు.

172 1. సైంధవపాంచాలచైద్య తికర్తల – ఆ.ఇ.గ. 2. త్రికర్తల – శ. వెక్కు కాశ పత్ర ప్రతులు; త్రిగర్తల – ష; త్రిగర్త –(సోరెఁసెఁ). 3. మానఘనుడ – అ.ఆ.గ. 4. గాంధార – ఏ.ఒ.టు.ప; నందాది – ఈ (?). 5. నిర్జితులైరి – న.ప. 6 కైదువ – కొన్ని ప్రతులు. 7. విండ్లును, విండులు – అని పాఠములు; చే నున్న విండ్లు పెంపెసగవేర్వేర – చ; విళ్ళును – ఊ.త. 8. వేర్వేరపొగడి – గ.వ; వేర్వేరపొగడి – ఏ.ఒ.త. 9. వారలట్లచేసి – వెక్కు ప్రతులు.

173 1. శాఖయందు నాయుధములు ప్రేలంగట్టి – ఏ.ట. 2. బు చేసి – త న.

175 1. దైవతంబుల ప్రార్థించి – న; దైవంబుల నుద్దేశించి – కొన్ని ప్రతులు.

176 క. నరునకు నాకుం దక్కఁగ, నొరులకు మీరూపుసూప[1]కున్నది విష వి
స్ఫురిత [2]భుజగభంగి భయం,కర[3]మూర్తులు దాల్చియుండఁ[4]గా
వలయుఁజుడీ.

177 ఉ. భీముఁడు ధార్త[1]రాష్ట్రికుల భీషణరోషుఁడు చిత్త మెప్పు డె
ట్లై మద మెత్తునో యతని యాగ్రహావృత్తికి లోనుగాక మి
[2]రేమెయినై న వంచన వహించి తొలంగుట [3]మత్స్యమిహితం
బేమఱకుండఁగావలయు నివ్విషమాబ్ధములోన నాతనిన్.

178 వ. అని [1]వేఁడికొని వృత్తుంబు[2]డిగ్గి దానికిం బ్రదక్షిణంబువచ్చి ప్రణమిల్లి
భీమసేను దెస మరలిచూచి [3]సాంత్వనవచన [4]సమేతంబుగా నతనిం గౌఁగిటం
జేర్చి [5]యనునయించి తమ చేసినవిధంబు [6]తత్ప్రదేశవర్తులయిన గోపా
లాది క్షుద్రజనంబులకు [7]మఱుగు వెట్టందలంచి వారల కభిముఖులై
పాండునందను లందఱు నిట్లనిరి.

179 చ. ఇది [1]శత[2]వృద్ధు మాజనని యిప్పుడు మృత్యువుఁబొందె [3]నట్లు సే
యుదుము కుల[4]ప్రయుక్తమగుచున్న సనాతనధర్మ మిత్తెఱం
[5]గ దహనకర్మమెల్ల మదిగానిదిగా మును నిశ్చయించి మా
మొదలిటి వారొనర్చు విధముం గొనియాడితి మేము నియ్యెడన్.

---

176 1. కుండుడు – ఎ.ద ; కున్నతవిష – వి.ష.స ; కుండతివిషవిస్ఫురిత – శ. 2. భుజం గౌఘ భయంకర – ష.స. 3. మూర్తివహించియుండ – న. 4. గావలె జుండీ – ఎ.ద.వ ; గావలయుజుమీ – కొన్ని ప్రతులు.

177 1. రాష్ట్రులకు – కొన్ని ప్రతులు ; రాష్ట్రునెడ – ష.స. 2. రేమియునై న – కొన్ని ప్రతులు. 3. మత్స్య భూహితంబేమర – ఈ ; యుక్తమిహితం – ఎ.

178 1. వేడుకొని – కొన్ని ప్రతులు. 2. డిగ్గనురికిదానికిం – ఏ.ట. 3. సాదర శాంత – అని పాఠములు. 4. పూర్వకంబుగా – బ. 5. యనూనయించి – పెక్కు తాళపత్ర ప్రతులు. 6. తత్పరిసరవర్తులై న – ద.వ. 7. మరువు – శ.

179 .1 యొకవృద్ధ, శతవృద్ధ – స. 2. వృద్ధు – వి.శ.ష. పెక్కు ప్రతులు ; వృద్ధ – వా. 3. నట్లసేయుదుము – కొన్ని ప్రతులు. 4. ప్రవృత్తమగుచున్న – ఒ.చ.శ; ప్రయత్న – ఏ.త.వ. 5. గదహాన .... గానిది – వా. ఇచ్చట అఖండవడి యేర్పడుచున్నది ; గు దహాన .... గోరికె – ఎ ; గు దహాన .... మది కూడ దటంచును నిశ్చయించి – శ ; గు దహాన .... మెల్లరదగున్ – ట ; గు దహాన .... మొల్లమదిగోనది – ఆ.గ.ల. (అర్థము విశదము కాలేదు.)

180 వ. అని యిట్లు [1]పలుమఱుం దెలియఁబలికి శస్త్రాస్త్రంబు[2]ల నిక్షేపణంబు నిగూఢం బగుటకు [3]నూఱడిల్లి యచ్చేరువం జచ్చిన పసరంబు వడియున్నం జూచి సహదేవుం బనిచి ధర్మతనయుండు దానిచర్మంబొలిపించి [4]శతాతప వర్ష [5]పరిహారంబుగా నాయుధంబు[6]లం బొదివించి మఱియును దత్సమీపంబున నొక్కశుష్కశవంబు [7]నవలోకించి యిది యుంచవృత్తియైన మానవు కళేబరంబు గావలయు ననుచు నదియునుం [8]గైదువుల కట్టపయిం బెట్టి కట్టించె నివ్విధంబున నత్యంతోగుప్తి యాచరించి దీని దుర్గంధంబున [10]వనచారు లెవ్వరుం జేర రని నవ్వుచు వార లచ్చోటు వాసి [11]విరాటపురాభిముఖులై చనుచుండి యజ్ఞాతవాస కాలంబునం దమ రహస్యపు వ్యవహారంబున[12]కు ననువుగా నేవుర పేళ్ళును గ్రమంబున జయుండును జయంతుండును విజయుండును జయత్సేనుండును జయద్బలుండు నని సంకేతించుకొని యాజ్ఞసేనీ పురస్సరంబుగాఁ బుణ్యనదీ [13]తీర్థావతరణంబు సేసి తదీయ [14]స్నానంబునం [15]బథిశ్రమం బపనయించి దేవ పితృతర్పణ మంగళ జప [16]హోమ ధ్యానాద్యనుష్ఠానంబు [17]లొనర్చిరి తదనంతరంబ యక్కాంతేయాగ్రజుండు పాంచజన్యఖండయి నిర్మలచిత్తంబున ధర్మదేవతం దలంచి యిట్లనియె.

---

180 1. పలుమారునుం దెలియ – ట.ప; మరుపడఁ బలికి – వ. 2. లు నిక్షేపించి – అ.ఈ. 3. సంతోషించి – ల. 4. శీతవాతాతప – పెక్కు ప్రతులు 5. పరిహారార్థంబుగా – ఐ. 6. ల కట్టం బొదివించి – ప.వీ; లం బొదివించి – పెక్కు ప్రతులు; లంబొదవించి – వా. 7. నాలోకించి – న. 8. గైదువుల పయిం గట్టించె – న; గైదువుల మోపుపయిం గట్టించిన – వ. 9. గుప్తంబాచరించి – కొన్ని ప్రతులు. 10. కు నవనిచరులెవ్వరు – అ.ప; వనచరులెవ్వరుం – ఇ.ఊ.గ డ.త.ద. 11. విరాటుపుర – కొన్ని ప్రతులు. 12. కనుగుణంబుగా – కొన్ని ప్రతులు. 13 తోయంబున స్నానంబుచేసి .... పథశ్రమంబు – ల. ఇచ్చట నదీస్నాన ప్రశంస మూలభారతమునందు కొన్ని ప్రతులలోఁ కనబడుట లేదు. మూలమునందలి దుర్గాస్తవము తెనుఁగున విడువబడినది. కాని యిచ్చట జాహ్నవియందు పాండవులు స్నానముచేసినట్లు కుంభకోణ ప్రతిలోఁగలదు. "తతస్తే పుణ్యజలాం శుభాం, త్రిలోకకాంతా మవతీర్యజాహ్నవీం." విరాటపర్వ నవమాధ్యాయము. 14. స్నానపానంబులం – శ.ష. కొన్ని ప్రతులు. 15 పథశ్రమంబు – శ.ష. పెక్కు ప్రతులు. 16. శోభనాద్యను – ల. కొన్ని ప్రతులు. 17. లాచరించి – అ.చ.ష.

181 ఆ. తండ్రి నీవు నాకు దయతోడనిచ్చిన, వరము చిత్తగించి వలయు తెఱఁగు
సమయసముచితముగ సమకట్టుమయ్య యీ, [1]రాకుమారులవిధిఁ [2]బోక
యుండ.

182 వ. అనుచు ననుజులదెస[1]కు దూరవగచి డగ్గుత్తిక వెట్టి మఱియును.

183 ఉ, అంబర[1]వర్తివై నఁగని [2]యతునిచే నగపడ్డ వీరి పా
ణంబులు మున్ను నిన్నడిగి నల్వురకున్ [3]నయవిక్రమప్రభా
వంబులు వేఁడికొన్న నతివత్సల[4]భావముఁబొంది యాద[5]రా
ర్ద్రంబగు [6]చూడ్కితోఁబ్రియహితస్థిరభాషల నూఱడింపవే.

184 వ. అని తారు మున్ను భూసురవరు నరణిదేర [1]నరిగిన నాఁడు సరోవరతీరంబునం
దనకు ధర్మ్మండు సేసిన మన్నన దోఁప నతనికి విన్నవించినవాఁడై కరకమ
లంబులు [2]మొగిచి ఫాలభాగంబునం గదియించి సంప్రార్థనంబుగా [3]వినయ
వినమిత [4]మస్తకుండగుటయుఁ దదనుగ్రహంబునఁ బాండవాగ్ర[5]జుం
డున్నయునికిన సన్యాసి[6]రూపం బలవడి ధాతుపట దండ కమండలు కలిత
మూర్తియయ్యె నయ్యవసరంబున వారందఱు మహోద్భుతం బంద వారి
వారికి నయ్యె వేషంబుల కనుగుణంబులగు నంబరాభరణ మాల్యాద్యుప

---

181 1. రాకుమారు లవధిబోకయుండ — పెక్కు ప్రతులు ; రాకుమాళ్ళకవధిరాక యుండ — వ. 2. బొరయకుండ, బొందకుండ — అని పాఠములు. కానియతి సరిపడుట లేదు.

182 1. కనుంగొని - ఏ.ట ; జాలవగచి - వ.

183 1. వృత్తియైన - ఏ.చ.ట.ద.ప.వ ; వర్తియైన - పెక్కు ప్రతులు 2. యతుని (ల)చే నగపడ్డ - శ.ష. పెక్కు ప్రతులు ; యతుతనీకగపడ్డ - వా. 3. మఱివిక్రమ ప్రభావం - స 4. తండగనిచ్చి - వీ.స. 5. రార్థంబగుచూడ్కి - ఏ.చ.న.వ. 6. చూపులో - అ.ద.

184 1. నరుగునాడు - న ; నరిగిననాడు — కొన్ని ప్రతులు. 2. మొగిడ్చి, మోడ్చి — అని పాఠములు. 3. నాడి - కొన్ని ప్రతులు ; వినయ - కొన్ని ప్రతులలో లేదు. 4. శిరస్కుం డగుచు - బ. 5. జునకునున్నయునికిన - పెక్కు ప్రతులు 6. వేషంబ-కొన్ని ప్రతులు.

కరణంబులు సన్నిహితంబులయినం జూచి సంతసిల్లి యెల్ల[7]వారిం గలయం
గను[8]గొని కర్మంబున [9]నొంటిమై జనుదెండని నియోగించి యతండు
నానావిధంబులగు నటుంబులముడి కటుంబున నిడికొని చని దైవయోగం
బున విరాటుండు వెడలివచ్చి [10]బయలికొలు విచ్చుటంజేసి తదాస్థానంబు
చేరంబోవునప్పుడు.

-: ధర్మరాజు సన్యానివేషంబున విరటుఁగొల్వ వచ్చుట :-

సం. 4-6-1

185 ఉ. దవ్వులఁజూచి మత్స్యవసు[1]ధాపతి యీాజనుదెంచుచున్నవాఁ
డెవ్వఁడొ నాదుచూడ్కులకు నెంతయు వేర్మిగయితోఁచె [2]నెట్లితం
డివ్విధిఁ బొందెనో జగములెల్లను నేలఁగఁజాలు తేజ మా
మువ్వుర[3]తోడి బోడియగుమూర్తి యతీంద్రుని [4]యెప్పుగంటిరే.

186 సీ. కరచరణాద్యంగకంబు లేలొకొ రత్నభూషణప్రకరంబు పొందు దొఱఁగె
నుభయపార్శ్వంబుల నిభఘట లేలొకో చనుదేవు సమదాళిసమితి [1]మెరయఁ
బాయు తొలంగు మంచాయత వేత్రహస్తుల మొత్తమేలొకో తోడ [2]రాదు
ధవళాతపత్రముల్ దఱుచుగా నేలొకో పట్టరు మౌక్తికప్రభలు [3]వెలుఁగ

తే. నితఁడురాజగు రాజనునింతమాత్ర, గాదు మూర్ధాభిషిక్తవర్గంబుఁదనదు
చరణ [4]యుగ్మంబు గొలిపింపఁజాలు సార్వ,భౌమపదవికిఁ [5]దగియెడు
భంగివాఁడు.

---

7. వారలం - కొన్ని ప్రతులు. 8. కొని కర్మంబుననొంటిమై - కొన్ని ప్రతులు.
9. నొండొంటిమెయిఁ - న.వ. 10. బయట, బయలు - అని పాఠములు.

185 1. దాధిపుడీ - కొన్నిపర్తులు. 2 నిట్లితండివ్విధిబొందునే - కొన్ని ప్రతులు. 3. తోడసాటి - ఊవీ; తోడిసాటి - శ.స; తోడజోడయిన - స; తోడబోల్పదగు మూర్తి - న. 4. జూడగంటిరే - న; చొప్పుగంటిరే - ఈ.

186 1. మెరయ - కొన్నిప్రతులు, 2. రారు - కొన్నిపర్తులు. 3. మెరయ, నిగుడ- అని పాఠములు. 4. యుగళంబు - ఒ.న. 5. నొప్పెడుభంగి - ఉ.

187 క. మనకడ[1]కు నేమిటికి వ,చ్చెనొకో [2]యేనిమ్మహాత్మ్మ చెప్పిన పనులె
ల్లను జేయువాఁడఁగోరిన, కన[3]కాంబరమణులు తలఁపు [4]గడవఁగ నిత్తున్

188 ఆ. మత్స్య [1]విషయరాజ్యమహిమ[2]కు యుక్తుండు, గాఁదలంచెనేని గారవమున
నట్లచేసి భ క్తి ననుచరింతు నమాత్య, సుతసుహృద్భ టార్యయుతముగాఁగ.

189 వ. అని సమ స్తజనంబులుఁ దదభిముఖులయి భక్తి[1]యు క్తిం బ్రత్యుత్థానంబు
సేయం దానును గద్దియ డిగ్గి యెదురుసని నమస్కరించి [2]యతని యాశీర్వా
దంబులు గైకొని సగౌరవంబుగాఁ దోడ్కొని [3]చనుదెంచి [4]సమంచిత
సమున్నతాసనంబున నునిచి విన[5]యావనతుండయి.

190 ఉ. ఎయ్యది జన్మభూమి కులమెయ్యది [1]యెయ్యది యున్నచోటుపే
రెయ్యది మీర లిందులకు నిప్పుడు వచ్చినదానికిం గతం
బెయ్యది నాకు [2]నింతయును నేర్పడఁగా [3]నెఱిఁగింపుఁ డున్న రూ
[4]పయ్యది నావుడుఁ నరవరాగ్రణి [5]కయ్యతిముఖ్యుఁ డిట్లనున్.

---

187 1, కునేమిగతి, కేమిటికిని – అని పాఠములు. 2. నేడిమ్మహాత్మ్మ, యనియమ్మ
హాత్మ్మ – అనిపాఠములు. 3. కాభరణములు – శ ; కాంబరములు దలంపు – వ.
4. గడవనొసగుయఁ – ఆ.ఇ.ఎ.చ.త.ద.ప.ల.వీ,శ.స ; గడపకయిత్తుఁ – అ.ఊ.న.వ.

188 1. రాజ్యవిజయ – ఏ.ట ; రాజ్యవిషయ – గ. 2. కుద్యుక్తుండు – స ; కునీ
శుండు – స.

189 1. యుక్తింబ్రణమిల్లి ప్రత్యుత్థానంబు – న. 2. యతనియిచ్చు నాశీర్వాదం
బులు – కొన్నిప్రతులు. 3. సభకుదెచ్చి సముచితాసనంబున – స. 4. సమం
చిత – పెక్కుప్రతులలో లేదు ; యున్నత కనకాసనంబున – శ. 5. య వినమి
తోత్తమాంగుండై – చ ; య వినమితుండై – ఐ.

190 1. యెప్పుడు నున్నచోటు – న. 2. నింతయు – పెక్కుప్రతులు ; నంతయు–వా.
3. వినిపింపుడు – ట. 4. యెయ్యది .... నరవరేంద్రునక – ఉ.ఐ.న.వ ;
పయ్యరో – ప ; పయ్యెడు – స. కొన్ని ప్రతులు. 5 యతిముఖ్యుడు – విరాటుని
సభకు పోవునప్పుడు ధర్మరాజు బ్రాహ్మణ వేషముతో వెళ్ళినట్లు కొందరు భావించు
చున్నారు. పరివ్రాజకవేషముతో చనినట్లు తిక్కన వర్ణించుట అమూలకమని వీరి
యభిప్రాయము. కాని మూలమునందు రెండు భావములకును అవకాశము
కన్పించుచున్నది. "ప్రాప్తఃకుతస్త్వం భగవాన్ కిమిచ్ఛసి, క్వయాస్యసే కింకర
వాణితే ద్విజ" "సత్యప్రతిజ్ఞాహి భవంతిసాధవో, విశేషతఃప్రవ్రజితాద్విజాతయః"
కుంభకోణప్రతి విరాటపర్వ నవమాధ్యాయము.

191 ఆ. [1]ఉన్న [2]రూప పలుకు నన్నరు [3]లెక్కఁ, గలరు తోఁచినట్లు పలుకువలుక
[4]నై న చందమయ్యె నంతియకా కంత, పట్టిచూడ గలరె యెట్టివారు.

192 వ. అని మందహాసంబు సేయుచు మఱియును.

193 క. నానావిధ భూతమయము, మే నతిచంచలము మనము మెయికొని నిక్కం
బేనరునకుఁ జెల్లింపం, గానగుసత్యంబు నడపు క్రమ [1]మట్లుండెన్.

194 వ. అనుచు మత్స్యమహీవల్లభు నవలోకించి.

195 క. ద్విజుఁడఁ గురు విషయజాతుఁడ, సుజనప్రియుఁడైన ధర్మసుతుసఖుఁడఁ బరి
వ్రజనాశ్రమకలితుండద, నుజవల్లభ యోగ్యబహువినోదకరుండన్.

196 క. ద్యూతక్రీడకుఁగొండొక, [1]నేర్తుం గపటమున [2]నొవ్వని జనంబులు నా
చేఁ [3]ధనమెల్లఁగొని పరి, భూతి యొనర్చిన విర క్తి[4]పుట్టి వెడలిరిన్.

197 చ. నృపనయవిద్యకుం దగిన[1]నే ర్పులవడ్డది గొంత[2]కొంత ధ
ర్మపరుల సంగతిం దగిలిమచ్చిక నుండుదుఁ బేరు కంకుఁ డే
వపుఁ గొలువైన నాకు నిలువఁ[3]మదిగొల్పదు కాన నిన్ను భూ
మిపతులలోన సాధుజనమిత్రుఁడు నా విని కొల్వ వచ్చితిఁ.

---

191 1. ధర్మరాజు విరాటుని సభకు వచ్చినప్పుడు వారి నడుమ దీర్ఘప్రసంగము నడచినట్లు తిక్కన వర్ణించెను. ఈ భావములకు మూలము నీలకంఠప్రతి. వావిళ్ళ (తెలుఁగులిపి) ప్రతి మున్నగు వానియందు లేదు. అచ్చట మూడు నాలుగు శ్లోకములలో సంభాషణ ముగిసినది. తిక్కన రచనకు ఆధారము కుంభకోణ ప్రతియందు కన్పించుచున్నది. అచ్చట పెక్కు శ్లోకములలో వీరి సంభాషణ నడచినది. 2. రూపు - పెక్కు ప్రతులు. 3. లెందును - ఆ.ఇ.గ. 4. నైనయట్టి చంద మయ్యెగా కీవింత - ఆ.ఇ.గ.

193 1. మెట్లుండెఁ - ఉ.న.

196 1. నేర్తుంగపటమున — అ.ఆ.ఈ.ఊ.ఎ.ఐ.ఓ.గ.ట.త.ద.న.రఘు.శ ; నేతుఁ — వా.వీ.ష. కొన్ని ప్రతులు. అప్పకవి దీనిని శేషలోపమున కుదాహరణగా పేర్కొనినాడు. అప్ప - 2-243 ; నీతిఁ - ట 2. నోర్వని, నొప్పని - అని పాఠములు. 3 బలువెల్ల - కవి ; ధనంబులు గొని - రఘు. 4 పొడమి - గు.తి.వీ.ష.స.

197 1. నేర్పుల పద్ధతి - ప. 2. మాత్ర - ఆ.ఈ.గ ; నాకు - శ.ష. 3. మచ్చిగ, మంచిగ - అని పాఠములు.

198 తే. వత్సరం[1]బునఁ గడచనువ్రతము [2]నాకు, [3]దాని నీపాలఁ[4]జల్పి యుత్సాహవృత్తి
మెఱయ[5] నీకుఁగృతజ్ఞత నెఱపి తొల్లి, యెగ్గు సేసినవారి జయింపఁబోదు.

199 వ. అనిన విని సంప్రీతచేతస్కుండై విరాటుం డతని కిట్లనియె.

200 తే. [1]అట్లచేయుఁడు రుచిరోన్నతాసనములు [2]వాహనములు భోజనములు
వస్త్రములును
వలయుభోగంబులును నెల్లవర్తనములు నాకు నె ట్లట్ల మీకును నడపువాడ.

201 క. నాయనుచరులం దెవ్వఁడు, మీయెడ భయభక్తిలేక [1]మిగిలి మెలఁగెనే
[2]నా యధమునిఁ దండితుఁగాఁ, జేయుదు నతఁడెంతయుం బ్రసిద్ధుం డయినన్.

202 వ. అట్లుంగాక.

203 చ. వెలయఁగ మత్స్యరాజ్య పదవీ[1]పరిపాలన సేయఁగా మదిం
[2]దలఁచుట యెంతయుం బ్రియము తమ్ములుఁ బుత్త్రులు బంధులుం బ్రధా
నులును బలంబునేను సుమనో[3]విభుతుల్యుఁడవై న నిన్ను మి
క్కిలి [4]యగుభక్తిఁగొల్చి కృతకృత్యతఁ బొందుదు [5]మట్ల చేయవే.

204 వ. అనినవిని దరహసితవదనుండగుచుఁ బాండవాగ్రజుం డతని కిట్లనియె.

---

198 1 బునుగడపనో వ్రతమునాకు – ల. 2. నాది – ఆ.ఏ. 3. తనర – కొన్ని ప్రతులు. 4. జేరి – ల; జలుప – న; గడపి – డ. 5, య నీకుఁ గృతజ్ఞత నెఱపి – అ.ఉ.ఎ.ఒ.ఐ.ఓ.తి.ల వీ.ష.స; సి నాదు కృతజ్ఞత నెఱపి – శ; య నాకుఁ గృతఘ్నతనెఱపి – వా. కొన్ని ప్రతులు. ఇచ్చట మూలము – తతోభవంతమ్ పరితోష్యకర్మభిః, పునర్వ్రజిష్యేచ కుతూహలంయతః, కుంభకోణ ప్రతి – విరాట. 9–42.

200 1. అట్లచేయుదు – అ ఈ.ఏ.ఐ.చ.ట.వ.ళ. 2. వాహనములు భోజనములు వస్త్రములును, వలయు భోగంబులును నెల్లవర్తనములు, నాకునె ట్లట్లనీ (మీ) కున నడపువాడ – పెక్కు ప్రతులు; వాహనమ్ములు వస్త్రముల్ వలయుభోగములును మఱి యెల్లవర్తనములును బ్రీతి నాకు నెట్లవ్విధమ మీకు నడపువాఁడ – వా.వీ. కొన్ని ప్రతులు.

201 1. మెలగిన నతనిఁ, మెలగిన యేనిఁ – అని పాఠములు. 2. నాయుధముల (న) – ఉ ఎ ఏ.చ.ట.న ల.

203 1 విం బరిపాలన – వ.వీ.ష. 2. దలచుటయుం బ్రియంబయిన – న. పెక్కు ప్రతులు. 3. భవతుల్యుఁడవై న – కొన్ని ప్రతులు. 4. యనుభక్తి – ట. 5. నట్ల (నట్లు) సేయవే – కొన్ని ప్రతులు.

205 క. ఏనుహావిష్యమ కుడుతును, భూనాయక నాకుశయ్య భూమియ యిమ్మైఁ
బూనివ్రతంబులు సలిపెడు, వానికి [1]నిన్నియును నిట్లు వలయునె చెపుమా.

206 ఆ. అనిన విరటుఁ డిట్టు లనియె [1]నె త్తెఱఁగున, నడవ నిష్ట మట్ల నడచి మీకు
మనసువచ్చినన్ని దినములు [2]సలుపుఁ డిచ్చోట నదియమాకు శోభనంబు.

207 క. [1]ద్యూతజ్ఞులదెసఁగొండొక, ప్రీతియుఁగల దట్లుగాక పెద్దల రగుమీ
రే తెఱఁగున [2]విహరించినఁ, జేతోమోదంబుదగ వసింపుఁడు నెమ్మిన్.

208 వ. అని [1]పలికి కాంతేయాగ్రజు నత్యంతసంతుష్టాంతరంగుం జేసి.

209 చ. పొరిఁబొరిఁబ్రీతి [1]రెట్టిగ నపూర్వవిలోకన మాచరించుఁ ద
త్పర [2]మగుసద్వివేకములు భావనిరూపణసేయుఁ గౌతుక
స్ఫురణఁ [3]గరంబు దత్కరముఁబొంద నయంబునఁ జేర్చి వాక్య వి
స్తర చతురత్వ మేర్పడఁగ సల్లపనం బొనరించు నర్థితోన్.

210 వ. ఇట్లు మత్స్య మహీవల్లభుం డతనిం గలిపికొని పరివారంబును దానును
దదీయ సంభావనా [1]తత్పరులై యుండి రంత.

---

205 1. నన్నియును నేలవలయుం జెపుమా – న.

206 1. నేతెరగున – కొన్ని ప్రతులు. 2. గడుపుడిచ్చోట – ఆ.గ.ష ; నిలువు డిచ్చోట – ఉ.ఊ.ఐ ఒ ఓ చ.డ.మ.వ.

207 1. ద్యూతాదుల దెస – ఆ.గ.స ; ద్యూతార్థుల దెస – ద. 2. వసియించిన – ఈ; వర్తించిన – న.బ.వ.స.

208 1; చెప్పి – కొన్ని ప్రతులు.

209 1. కిం దగ – శ ష.స. 2. మతి – వీ.స. 3. ము బొందగా ననయము శ్రవణంబున – ఆ ఈ.గ.వ.

210 1. తత్పరులై యుండిరంత – శ.ష.స. కొన్ని ప్రతులు ; తత్పరుఁడై యుండె నంత – వా. కొన్ని ప్రతులు.

—: భీముఁడు వంటలవాఁడై విరటుఁ గొల్వావచ్చుట :—

సం. 4—7—1

211 సీ. [1]చట్టువం బొకచేతఁబట్టి ఖడ్గము చంక దగిలించి సురియతో బిగియ[2]ద్రిండు
గట్టినను‌ఁ జేల [3]కప్పెంతయును జెన్నుసేయంగ [4]దాపలిచేతియందు
బెడిదంపుఁగోలలు బెడఁగొంద బహువర్ణ చిత్రితాజినము [5]పై చీరగాఁగఁ
జూపఱెల్లను దనరూపంబు చూడ్కికిఁ బ్రేఁగైన నత్యంత విస్మయంబుఁ

తే. బొందుచుండ సమీరణ పుత్త్రుఁ డగ్ర,జుండు వోయినదెస దప్ప నొండువలన
సమదవారణపతిగమనమునమత్స్య,ధరణి [6]వల్లభుసభ చేర నరుగుటయును.

212 వ. [1]అంతంతం గనుంగొని.

213 క. [1]ఉలుకును వెక్కసపాటును, దలకొనునెమ్మనముతోడ ధాత్రీరమణుం
డలఘుభుజవిపులవశు, స్థ్నలరేఖాకాంతిఁ బరవశత్వముఁ బొందెన్.

214 వ. ఇట్లతనిరూపాతిశయంబున కోటువడి చూచుచు నిజాంతర్గతంబున.

215 క. విహరింప మానవాకృతి, సహితంబుగ మహికి నర్థిఁజనుదెంచిన ప
ద్మహితుఁడొ హిమకరుఁడొ శచీ, గృహమేధియొ కాక యితఁడు కేవలనరుఁడే.

216 క. ఏమికులం[1]బున వాఁడొకొ, నామంబెద్దియగు నొకొ్క నాభృత్యులలో
నీమనుజోత్తముఁ దొల్లియు, నేమెఱుఁగుదు మనఁగ నిచట నెవ్వరుగలరో.

217 క. అనుచుండననతి దూరం,బున కల్లనవచ్చి పవనపుత్త్రుఁడు మనుజేం
ద్రునకు జయశబ్దయుతముగ, వినయంబున మ్రొక్కి విన్న [1]వించె నిభృతుఁడై.

---

211 1. చుట్టువం — ఉ.ప. 2. డిందు — ఉ.న ; దిండు — ఱు.చ.ట.సూ. 3. కట్టెంత యును — ఐ.ట.ప.ల.స. 4. డాపలి — ద.ల.వి.శ.ష ; డాపటి — ఆ.ఇ.గ. 5. మైచీరగాక — న ; పైఁజీరగాఁగ — ఉ.డ.శ. 6. నాయకుసభ — కొన్ని ప్రతులు.

212 1. ఇట్లు విరటు డంతంతం గనుంగొని — వ.శ.

213 1. అళు (లు) కును — ఎ.న.ప.ల.

216 1. బగువాఁడొ — ఆ.ట.

217 1. వించెంబ్రీతిన్ — కొన్ని ప్రతులు.

218 శా. దేవా నాలవజాతివాఁడ నిను నర్థింగొల్వఁగా వచ్చితిఁ
సేవాదక్షత నొండుమై నెఱుఁగ నీ[1]చి త్తంబునఁ మెచ్చున
ట్లే వండం గడు నేర్తు భానసమునం దిచ్చోటనే కాదు న
న్నే వీటఁ మిగులంగనెవ్వఁ[2]డును లేఁడెబ్భంగులం జూచినన్.

219 క. పేరువలలుండు కూడుం,జీరయునిడి [1]సాకతంబు సేసినఁజాలుం
గోరినవంటకములుదా, [2]నేరిమిఁదగనెఱపి కొలుతు నిశ్చలభ క్తిన్.

220 చ. అనవుఁడు నత్స్యభూరమణుఁ డాతని కిట్లనునెట్లు శూద్రుఁగా
నినుఁ[1]దలఁపంగవచ్చు ధరణీభరణక్షమమూ ర్తి వీవు నీ
కనుగుణమైన యానమును నాసనముఁ రుచిరాతపత్రముం
[2]జనవరికొల్వు నిచ్చెద గజవ్రజముం బరికింపు పెంపుతోన్.

221 క. [1]అనుటయు [2]మోఅకుచందం,బున మోమడ్డము [3]గదల్చి భూవిభుఁడు సభా
జనులు విన ననిలసుతుఁడి,ట్లనియెం బ్రస్ఫుటనిరర్గ ళా[4]లాపములన్.

222 ఉ. నాకవియెల్లనేల నరనాథులకుం [1]బ్రియమొందునట్లుగాఁ
బాకము చేయనేర్తు జనపాలక ధర్మసుతుండు పెద్దయుం
జేకొనియుండు భానసము సేయు[2]విధంబున కిచ్చమెచ్చి పు
ణ్యాకరమూ ర్తివై న నిను నాతనిఁగొల్చినయట్ల గొల్చెదన్.

---

218 1. చి త్తంబుకుంవచ్చు – ఏ.ట ; చిత్తానకున్, చి త్తంబులో – అని పాఠములు.
2. రును లేరేభంగులం – చ.ట.ద.న.

219 1. సాగతంబు – అ.ఆ.ఒ.గ.చ.ట.త ; సాకీతంబు – శ ; సావరంబు – ఐ.
2. నేరుపు – చ.ద.వ.

220 1. మది నమ్మువచ్చు – వ.స. 2. జనుపరి – ప ; జనపరిగొల్వు – వీ ; జనవర – త.ప.వ.శ.

221 1. అనవుడు – ఆ.గ. 2. వేరొక చందంబున – ఊ.చ.స ; నుమొరకు – కొన్ని ప్రతులు. 3. దాల్చి, వంచి – అని పాఠములు. 4. రావములన్ – ట.

222 1. ప్రియమందునట్లుగా – ఐ.ట.ద. 2. తెరంగునకిచ్చ – ఐ.

223 చ. వలసినవేలు [1]మేను బలవంతుఁడఁ గాఁ దెనుబోతు దంతి బె
బ్బులి మృగ[2]నాథునిం దొడరి పోరుదు శూరత యుల్లసిల్లఁగా
[3]దలమును లావువిద్య మెయిదర్పముఁ బేర్చి వెనంగుజెట్టి మ
ల్లుల విఱుతుఁ [4]వడిఁ గడియలోనన చూడ్కికి వేడ్క సేయుదున్.

224 క. కొలువు[1]గొన నొల్లకుండుట, గలిగినఁ[2]బొమ్మనుట యంతకంచెను మేలే
వలసిన[3]కడ కేఁగెద నీ, తలపెయ్యది యానతిమ్ము ధరణీనాథా.

225 వ. అనిన విని భూనాథుండు [1]సానునయంబుగా నిట్లనియె.

226 ఉ. ఇమ్మహనీయ రూపము[1]ను నేడ్తెఱఁగన్గొని వేడ్కనీకు యో
గ్యమ్మగు భంగిఁజెప్పితిమి [2]గాని నరోత్తమ యొండుగాదు నీ
వెమ్మెయినైన నిల్చుట[3]య యిష్టము వంటల[4]మేరవాఁడవై
యిమ్మలనుండు [5]సూదజనమెల్లను నీదగుపంపు చేయఁగన్.

227 క. అని హర్షోత్కర్షంబున, మనమలరఁగఁబల్క మత్స్యమనుజాధీశుం
డనిలసుతు నేలె నాతఁడుఁ. దనమనమున నూఱడిల్లె దదవసరమునన్.

—: అర్జునుఁడు పేడిరూపమున విరటుఁగొల్వ వచ్చుట :—

సం. 4—10—1

228 సీ. కాళ్ళ[1]యొప్పిదమూఁడు కట్టనుజ్జ్వలముచేయ[2]ంగ సంకులబాహు[3]లందమెడ
లఁ గంచుక మంగంబు కాంతికిమాటుగా మెడపేమ పట్టిక [4]మెఱయకుండ

---

223 1. మేలుబల — అ.ఓ. 2. నాథులందొడరి — చ. 3. బలమును, లావువిద్య మెయిబంటు తనంబున — వ.స. 4. మటిన్ గడియలోన — గు.తి.

224 1. గొను మొల్లకుండుట — చ.వ.వీ.స. 2. బొమ్మనినయంతకంచెను — వ. 3. యెడకేగెద — చ.ద.ప.వ.

225 1. నయమధురంబుగా, అనూనయంబుగా — అని పాఠములు.

226 1. ననేడ్తెఱ — ఉ.ఏ.ద.వ.వీ; నయేడ్తెఱ — సూ; నకేడ్తెఱ — ఎ.ఒ.డ.త.న. శ.ష.స; ను నిట్టితెరంగును జూచి — ఆ.గ.వ. 2. గాక — కొన్ని ప్రతులు. 3. యభీష్టము — ఆ.ఐ. 4. వాడవయ్యునీ — ఉ; పేరువాడవై — ల; మేలువాడవై — న. 5. సూపజన — కొన్ని ప్రతులు.

228 1. కాళ్ళయొప్పిదమూడు గట్టుజ్జ్వలంబుసేయఁగ సంకువులు బాహులంద మెడల — శ; కాళ్ళనొప్పారెడు గట్టునుజ్జ్వలముసేయంగ — ల. 2. సంకువుల — ఎ.గ.ద. 3. లంద మొంద — ఉ; లందు మెరయ — డ. 4. మెరయుచుండ — కొన్ని

వదనంబు[5]కొమరు భావ[6]నఁ జేసి[7] వేఱుగా నుదుటి[8]పెంపలకలఁబొదువబడఁగఁ
బవడంపు [9]జొత్తులఁ జెవుల [10]రూపడరంగఁ బాపట [11]తలకట్టుభంగి[12]దప్ప
ఆ. మంచు[13]మఱుఁగు [14]వడిన మార్తాండుఁడునుబోలె, [15]నీఱుగవిసియున్న
నిప్పుఁబోలె
వేషధారియైన విష్ణుండుఁబోలె న,ప్విరటుకొలువు[16]చేర నరుఁడువచ్చె.

229 క. చనుదెంచి పేడితనము[1]ను, వనితారూపంబు [2]నమర వాసవసుతుఁడా
మనుజాధీశునకు సభా,జనులకుఁ దనుఁజూపి మందసంచారమునన్.

230 వ. మెలంగినం గనుంగొని మత్స్యజనవిభుండు తనయొద్దివారలతో నిట్లనియె.

231 మ. వనితావేషము గల్గియున్నయది [1]చెల్వం బాఁడు [2]చందంబుగా
దు నిరూపింప మహానుభావతయు నిర్దోషత్వముఁ రాజసం
బును [3]శోభిల్లెడు నెవ్వడే నొకజగత్పూజ్యుండు క్రీడార్థ మి
ట్లొనరం దాల్చినరూపుగావలయు మీ రూహింపుఁడా యట్లగున్.

232 తే. అనినఁబరిజనంబులు విస్మయంబుగదుర, నిశ్చయముచేసి పలుకంగనేర్పులేక
చూచుచుండఁగ నాసవ్యసాచి సేరఁ,జని విరాటన్నపాలుతో సవినయముగ.

233 క. నిన్నుఁగొలువంగ వచ్చితిఁ, గన్నియలకు నాట[1]గఁబఁగానోపుదు వి
ద్వన్నుత మన్నామంబు బృ,హన్నల యేఁ బేడి ననుడు నతఁ డిట్లనియెన్.

ప్రతులు. 5. క్లీబభావంబున వెలుగంగ – ఉ. 6. న వేఱుగాఁజేసి – వి. 7. వెరవగునుదుటి – వ; పేడిగ – ఒ.చ; మెరువంగ – శ; మెరయంగ – ఏ. 8. సొంపు – ఐ.వి.శ.శర.ష.స. 9. గుత్తుల – అ.ఉ.ఐ. 10. రూపడరంగ – ఉ.ఏ.చ.ట.న; రూపడఁగంగ – వా. కొన్ని ప్రతులు. 11. నలికట్టుభంగి – సూ. ఇచ్చట మూలము "ప్రాకారవప్రే పరితిముచ్యకుండలే, దీర్ఘేచకంబూ పరిహాటకే ఋభే" ప్రతిముచ్య – పరిధాయ, దీర్ఘేకుండలే – తాటంకే కంబూనాం శంఖానాముపరి – కంబూపరి – హాటకే కనకమయేవలయేచ ప్రతిముచ్య" నీలకంఠ వ్యాఖ్య. విరాటపర్వ – పుట 17. 12. దీర్ఘ, దోప, దెలుప, గప్ప – అని పాఠములు. 13. మరువు – ఏ.ట. 14. పడ్డ – ఊ. 15. నివుఱు – వి.శ.ష పెక్కు ప్రతులు. 16. నేరెవేడ్క నరుడు – వ.

229 1. న – కొన్ని ప్రతులు 2. నమరు – ట.

231 1. రూపంబాడు – ఊ. 2. జన్మంబుగా – డ.

233 1. పాటగరపుదునోవిద్వ – వ.

234 ఉ. ఆయతబాహులుఁ బెడఁదయైన సమున్నతవక్షమున్ సరో
[1]జాయతలోచనంబులుఁ బ్రసన్నముఖంబు నుదాత్తరేఖయుం
గాయజుఁగేలిఁ సేయు [2]ననఁ గాకు మీఱు ననంగ విభ్రమ
శ్రీయును బెంపునుం గలుగఁజేసి విధాతృఁడు వేఁడిఁజేసెనే.

235 శా. మత్కోదండచయంబులోన నొక[1]సమ్మానార్హచాపంబు భా
స్వత్కాండంబులు హేమ[2]చంద్రక కన ద్వర్మంబు నీకెంతయుఁ
సత్కారంబున నిచ్చి వాహన పరి[3]ష్కారాంక సంభావ్య సం
పత్కల్యాణునిఁజేసి వైభవము దర్పంబున్ విజృంభింపఁగన్.

236 క. ఏము నినుమత్స్యరాజ, శ్రీమహిమకునెల్ల [1]యుక్తు జేయఁదలంపం
గా[2]మామనోరథమునకు, నీమాట విరుద్ధమయ్యె నిదియెట్లొకో్క.

237 వ. అనినవిని యమ్మహీపతికి బృహన్నల యిట్లనియె.

238 ఉ. ఆఁడుఁదనంబు నిక్కమున కారసిచూచిన లేదు పుంస్త్వముం
బోఁడిమి దప్పియున్నది నపుంసకజన్మ మవశ్య[1]భోగ్యమై
వాఁడిమిగల్గు శాపమున, వచ్చెఁ బురాకృతకర్మ[2]భావ్యమె
వ్వాఁడును నేర్చునే తొలఁగవై వఁగ నోర్వక పోవవచ్చునే.

239 వ. కావున.

240 తే. ఒండుపనులకు సెలవులేకునికిఁజేసి, యభ్యసించితి శేషమాదిగాఁగ
దండ లాసక విధమును గుండలియును, [1]బ్రైకృణంబు తెఱంగును బేరణంబు.

---

234 1. జాయత – శ. పెక్కు ప్రతులు, (కాని యతిభంగము). 2. నునుగొనును మిరె ననంగ – చ.

235 1. సన్మానార్హ – పెక్కు ప్రతులు. 2. చిత్రిత లసద్వర్మంబు – వి.శ.ష. కొన్ని ప్రతులు; నిర్మిత – ఉ.ఎ.ద. 3. ష్కారాది, ష్కారైక – అని పాఠములు.

236 1. నుక్తుజేయ – ట.ద.శ; కర్త – ఎ. 2. మన్మనోరథము – ఉ.ఊ.ఒ.

238 1. భోజ్యమై – ద; భావ్యమై – వ. 2. భాగ్యమె – పెక్కు ప్రతులు.

240 1. ప్రేంకణంబును, ప్రేంఖణము - అని పాఠములు.

241 క. విశ్రుతవాద్యంబులు మం,జుశ్రుతి సంభావ్యగీత సుగతులు సదా
వాశ్రయములుఁ దజ్జన్యర,సాశ్రయములునై న యభినయంబు లెఱుఁగుదున్.

242 తే. ఇన్ని లెఱుఁగుల శ్రమము చేయింతుఁ జతుర, తావిహీనములై నపాత్రములనై న
[1]నట్టువొజ్జనై మెలఁగుదునగళులందు, నిపుణనై పథ్యవిధులకు నేర్తునధిప.

243 చ. అనుడు విషణ్ణమైన హృదయంబున గారవమొంద నై పుణం
[1]బున నుచితంబుమై నరసి పొచ్చెము లేమిఁ దదీయసేవ గై
కొనుటకు నిశ్చయించి తనకూఁతు విరాటుఁడు పిల్వఁ[2]బుచ్చె న
ర్తనమునకై బృహన్నలకుఁ దత్పరతం దగ నప్పగింపఁగన్.

244 వ. ఇట్లు రావించిన.

245 సీ. [1]అల్లదనంబున యనువుమైకొనఁ జూచు నడపుకాంతికి వింతలొడవుగాఁగ
వెడవెడ[2]నూఁగారు వింతయై యేర్ప[3]డఁ దారని వళులలోనారు[4]నిగుడ
నిట్టలఁద్రోచుచు నెలవుల కల మేరలెల్లను [5]బిగియొక్కి యేర్పడంగఁ
దెలుపును గప్పును [6]వెలయంగ మెఱుఁగెక్కు తారకంబులఁ గల్కితనము
[7]దొడరఁ

ఆ. జరణములును నడుముఁ జన్నులుఁ గన్నులు, జవ్వనంబు చెన్ను నివ్వటిల్లు
చునికిఁ దెలుపుచుండ నుత్తర చనుదెంచె, [8]నలరువిలుతు పువ్వుటమ్ములోలె

246 ఆ. వచ్చికొలువుసొచ్చి నెచ్చెలిపిండు నం, తంత నిలువఁబనిచి యల్లనల్ల
గదిసి ప్రౌఢవనిత కై వడి ముద్దియ, ముద్దువుట్టఁ దనకు మ్రొక్కుటయును.

---

242 1. నటులకొజ్జనై – ట; నట్లవొజ్జనై – ప.ల.శ ; నటులయొజ్జనై – అ.వ ; నాట్యయొజ్జనై –వ (రూపము చింత్యము) ; నటన వొజ్జనై – వ. ఇచ్చట ఒజ్జఅనుటకు ఓఱురూపము కొన్నిప్రతులలో కనబడుచున్నది.

243 బును చరితంబుమై నరసి – న. 2. బంచె – పెక్కుప్రతులు.

245 1. అల్లఁదనంబున – భాసం. వీ.శ.ష ; అలసదనంబున ననువు – వ. 2. నూగారు – అ.ఆ.గ.ట.ద.శ.ష. 3. డవారని – న ; డు డారసి – ఉ ; డుదారసి – శ. 4. మిగుల – చ. 5. జిగి – ఉ.ద.న.వీ.ష. 6. బెరయంగ – ఆ.గ ; గల యంగ – అ.ఏ.మ. 7. తోడ, గదుర, నిగుడ – అని పాఠములు. 8. నలర నేయు పువ్వుటమ్ములోలె – ట ; నలర నెలయు పువ్వుటమ్ములోలె – ఏ.చ.

247 చ. తిగి[1]చి కవుంగిలించి జగతీవిభుఁ డక్కమలాయతాక్షినె
మ్మొగము మొగంబునం గదియమోపుఁ గరాంగుళులం గపోల మిం
పుగఁబుడుకుం బొరింబొరి నపూర్వవిలోకన మాచరించుఁ గ
ప్పగు మృదుమౌలి నుజ్జ్వలనఖాంకురచేష్టయొనర్చునర్మిలిన్.

248 వ. ఇవ్విధంబునం దన గాదిలికూఁతు నుపలాలించి బృహన్నలదెసం గనుంగొని సాదరదర[1]హసిత రుచిరాననుండై యిమ్మగువ నీకు నాటగుపందగు పాత్రం[2]బగునేయని యడిగి తత్ప్రీతివచనంబుల యందలి నాగరికత్వంబు నకుఁ జిత్తంబురంజిల్ల మధురసల్లాపంబుసేసి కర్పూరసహితంబగు తాంబూలంబు వెట్టి చిత్రంబులగు చీనాంబరంబులిచ్చి మణిమయంబులగు నాభరణంబులొసంగి సంభావించి యవ్విభుండు.

249 ఆ. నీవు చతురమతివి నీకు నిక్కన్నియ, నప్పగింపనేల యైనవాడు
[1]హృదయ మతులు దీనియెడఁ[2]గడు నార్ద్రమై, యుండుఁ గానఁ [3]జెప్ప
కుండరాదు.

250 క. నెచ్చెలులతోడ నెంతయు, [1]మచ్చిగఁ దన యిచ్చ[2]నాడ మరిగినయదియై
విచ్చలవిడి నింతకు ము,న్నిచ్చేడియమెలఁగు శిక్షయెఱుఁగదుసుమ్మీ.

251 ఆ. బాల కేలిమీఁది భరము క్రమంబున, విడువఁ గళలయందు వేడ్క[1]సొనిపి
నయముతోడ [2]నర్తనంబుల శిక్షింపు, నెలఁతకేడుగడయు నీవ[3]కాదె.

---

247 1. చియు కొగలించి – ఉ.ప ; చటుకొఁగిలించి – శ.

248 1. స్మితరుచి నాననుడై – పెక్కు తాళపత్రప్రతులు. 2. బు జేయుమని – ఏ.టి.

249 1. హృదయమలరి – ఉ.ఐ.వి ; హృదయమలరు – న.శ.ర.స. 2. గరుతార్ద్రమై యుండుగాన – ఊ. 3. చెప్పకుండరాదు – పెక్కుప్రతులు ; జేర్పకుండ రాదు – వా.

250 1. మచ్చిక – కొన్నిప్రతులు. 2. నాట – అ.

251 1. మిర – వ. 2. వర్తనము – ప. 3. కావె కొన్ని ప్రతులు.

252 చ. అని యుచితంబుగాఁ బలికి యంగనహా స్తముఁబట్టి తత్కరం
బునఁ గదియించి నీ గురువుఁబో లి తగం గొనియాడు మెట్లుసె
[1]ప్పినటుల భ క్తిమై [2]నడపు పెం పెసలారఁగఁ గూడు గూర చం
దన కుసుమాదులుఁ నడపి తప్పక యారసి గారవింపుమీ.

253 ఆ. ఎల్ల చుట్టములును దల్లియుఁ దోడును, [1]జెలియుఁ బరిజనంబుఁ జెలువ నీకు
గురువ యింక నొక్క కొఅఁతయు లేదిందుఁ, జేరి బ్రదుకు బుద్ధి[2]గౌరవమున.

254 క. మన యింట [1]నిచ్చ టచో్చ, టనకెచ్చట నై న నీ బృహన్నల మెలఁగం
జని[2]యెడు మానిసి తనమన, మున కిమ్మగు నట్టి చరితమున వ ర్తించున్.

-: నకులుఁ డశ్వపాలకుఁడై విరటుఁ గొల్వ వచ్చుట :-

సం. 4-11-1

255 వ. అని యిత్తెఱంగున నయ్యిరువుర [1]నొండొరులకు [2]నప్పగించి పుచ్చిన యనంత
రంబ నకులుండు.

256 ఉ. అంబుజముల్ సముద్య దరుణాంశునిఁ గన్న విధంబునఁ వికా
సంబున [1]నుల్లసిల్లి జన చారు విలోచనముల్ నిజోజ్జ్వలాం
గంబున కర్థిమై నభిముఖంబులుగాఁ జను[2]దెంచి దై వయో
గంబున భూ విభుండు తురగంబులఁ దేరఁగఁ బంచి చూడఁగన్.

257 వ. ఆస్థానంబున [1]సేరవచ్చి ఘోటకంబుల నుపలఁపించు చున్నన న్న రేంద్రుండు
గనుంగొని పరిజనంబుల కతనిం జూపి.

---

252 1. ప్పినటుల – కొన్నిప్రతులు. 2. నడువు – అ.శర.ష ; నడవు పెంపెస
లార – ఉ సం.

253 1. జెలులు – త.వ. 2. గారవమున – కొన్నిప్రతులు.

254 1. నిక్కడక్కడయనకెచ్చో – అ.ఈ.ఊ. 2. యెడునెరమానిసి మనమున –
ఊ.మ.వ.

255 1. నొండొరువులకు – కొన్నిప్రతులు. 2. నొప్పగించి – న.

256 1. సిల్లుజన – కొన్నిప్రతులు. 2. దెంచెదై వ – కొన్నిప్రతులు.

257 1. న – పెక్కుప్రతులలో లేదు.

258 క. ఇతఁడెవ్వడొక్కొ[1]రూపు ని, రతిశయమై మనమునకుఁ బ్రియంబొసఁగెడుఁజూ
చితిరే చిత్తంబు నుదా, త్తత గానఁగ నయ్యెడున్ వదనమున భంగిన్.

259 క. తురగంబులఁజూచువిధం, బరయఁగ నితఁ డశ్వ[1]విద్య యందు నిపుణతా
స్ఫురణము గలవాఁడగు బం, ధురమూర్తి పరాక్రమాన్వితుఁడు గానోపున్.

260 క. మిరెఱిఁ[1]గినఁ జెపుఁ డీతని, పేరెఱుఁగని యట్టులైన [2]బెంపారంగాఁ
జేరంజని యల్లన యొకఁ, డారసి యెఱుఁగంగ వలయు ననుసమయమునన్

261 క. చేరఁ జనుదెంచి పాండవ, వీరుఁడు మత్స్యాధిపునకు వినతుండై దే
వా రాజవాహనము లగు, వారువముల నరయ నేర్తు వల నేర్పడఁగన్.

262 వ. దామగ్రంథి [1]యనువాఁడ నాకు [2]నశ్వవిషయం బయిన విచక్షణత్వం బెల్లనుం
గల దవధరింపు మని యిట్లనియె.

263 సీ. అవయవలక్షణం బాయుఃప్రమాణంబు గర్భంబు లింగితా[1]కారములును
మాత్రాంతరము వయోమానంబు దేశ కాలోచితాహార ప్రయోగభంగి
[2]జాత్యనురూపశిక్షావిధి క్రమగత వ్యాయామ [3]సాత్వ్రప్రవర్తనంబు
ప్రమద విషాదాది బహువిధచిత్తధర్మము పోషణప్రకారము చికిత్స

ఆ. [4]పరిచితములు ధరణి పాల నీముందట, రూపురేఖ మెఱయఁ జూపనేర్తు
బవరమైన నాకుఁ బనియేమి యనఁ జేతి, బలిమి కలిమి నెఱపఁ దలఁపు గలదు.

---

258 1. రూపున నతిశయమై (?) — కొన్నిప్రతులు.

259 1. శిక్ష — స.

260 1. గి చెప్పుడీతనిపేరె — ఉ.ఒ.న ; గిన చెప్పుడితని — కొన్నిప్రతులు. 2. బెంపారగ దాజేరం — న.

262 1. యనునామంబుగలవాడ — న. 2. నశ్వశిక్షావిషయంబయిన — బ.

263 1. కారణంబు — వీ.శ.ష. పెక్కుప్రతులు. 2. జాత్యానురూప — శ. కొన్ని ప్రతులు (రూపము విచార్యము). 3. సాత్వ్రప్రవర్తనంబు — వీ.శ.ష. కొన్ని ప్రతులు ; సాధ్య — ఉ.స ; సత్వ — త.స ; సవ్య—న ; సాత్మ్య — వా. 4. పరిచయములు — వీ.శ.ష. కొన్నిప్రతులు.

264 వ. అనిన విరాటుం డతని కిట్లనియె.

265 క. నీకుఁదగు పదవి [1]యిచ్చెద, నా కలిమికి నెల్ల రఱుణం బొనరింపం
గాక హాయ [2]శిఱుకుఁడవగు, నా కొలఁదియె యిట్లుపలుకు టనుచిత మరయన్.

266 ఆ. [1]అనుడు నకులుఁ డిట్టు లను దేవ తమతమ, నేర్చు పనుల[2]వెంట నెగడి బ్రదుక
వలయుఁగాక [3]నగరఁ దలము దప్పినమెలం, కువల [4]కొలువు లియ్య కొనుటఁ
దగునె.

267 ఉ. ధర్మసుతుండు [1]వెంచెననుఁ దాన తురంగమశాస్త్ర [2]శిఱుకుం
గర్మముఁ జేసి యాత్మతురగంబుల కెల్లను నన్న [3]యుక్తుఁగా
నర్మిలి నిల్పి యీగియుఁ బ్రియంబును నాయెడ [4]నాఁడు నాఁటికిం
బేర్మి వహించుచుండ నడపెందనతమ్ములలోని వానిఁగన్.

268 క. ఆవిభుఁడు రాజ్యసుఖలీ, లా[1]విముఖత వెడలి బంధులం దొఱఁగి యధే
[2]ష్టావాసత బ్రుంగుడువడి, పోవుట నెచ్చోటఁగడుపుఁ బ్రోతునొ యనుచున్.

269 క. తిరిగితిరిగి లోకోత్తర, చరితుఁడు సుజనుండు మత్స్యజనవిభుఁడు యుధి
ష్ఠిరునట్ల యనఁగ విని నినుఁ, గరమను రాగమునఁ గొలువఁగా నియ్యెడకున్.

270 క. చనుదెంచి కాంచి నానే,ర్చిన తెఱఁగున విన్నపంబు సేసితి నన్నుం
బనిగొనఁ [1]దలఁచిన [2]నేలెడి, దను మానము గలిగె నేని నరిగెద నధిపా.

---

265 1. యిచ్చిన – కొన్నిప్రతులు. 2. శిఱుకుండన(ను)నా – వ.వీ.ను.

266 1. అనిన – కొన్నిప్రతులు. 2. వలన – పెక్కుప్రతులు. 3. నగర – ప్ర. నగరదనముదప్పిన — ప ; నగరవలనునప్పిన – న. కొలువులియ్య – గ.వీ; కొలువులియ్య – పెక్కుప్రతులు ; కలుపులియ్య – వా.

267 1. మెచ్చినను – ల. కొన్నిప్రతులు. 2. శిఱులం – పెక్కుప్రతులు. 3. ముఖ్యగా చ
4. నాడు నాటికిం – పెక్కుప్రతులు ; నాఁటినాఁటికిం–వా.

268 1. విభవముఱెడలి — ద.న. 2. చ్చావాసత – న.

270 1. వలసిన – న.వ ; వలచిన – చ. 2. నిలిచెదనను – శ.శర.ష ; నేలుమ యను మానము – వీ.

V.R. NARLA MEMORIAL LIBRARY
(V.R.NARLA)
D.P.R.I.
Acc. No.

271 వ. [1]అనవుడు.

272 ఉ. ఆ నరనాథుఁ డిట్లనియె నశ్వములం బరికించి యున్కి యిం
[1]పేని తురంగశాలలకు నెల్లను ముఖ్యుఁడవై తదీయ నా
[2]నియత [3]ప్రకార కరణంబులఁ [4]గ్రిమ్మరుచున్న వారి ము
న్నే నెటు లట్ల నీ వరసి యిచ్చ మెయిం బని గొమ్ము [5]నెమ్మితోన్.

273 క. అని చెప్పి [1]యధిక [2]సమ్మా, నన పూర్వము గాఁగ మత్స్య నరపతి మాదిన్.
తనయుఁ దగ నిలిపె నాతఁడు, తన మదిఁ బ్రియమందె నతని తమ్ముండంతన్

–: సహదేవుఁడు గోపవేషంబున విరటుఁ గొల్వ వచ్చుట :–

సం. 4–9–1

274 క. [1]భావన శాంతత్వము నిజ, భావంబున [2]సూక్ష్మలతయుఁ బ్రకటంబులు గా
[3]నా విధుఁడు మనుజ వేషుం, డై వచ్చెనొ శిఖి శరీరి యయ్యునొ యనఁగన్.

275 క. [1]తలుగుల పొదియొకదెసఁ బె, య్యలదా మెన యొక్కవలన ననువై యుండన్
మొల మోపి పెక్కు చుట్లన, బలుద్రా[2]టం జుట్టి గోప [3]భావం బలరన్.

276 చ. నును సెలగోల చేకొని మనో[1]హరమౌ తనమేను రాజు చూ
పును బ్రజ చూడ్కులం దిగువఁ బుష్కరపత్ర నిభంబు లై న[2]లో

---

271 1. అని పలికిన – ద.

272 1. పేనిదురంగ – వి.ష. 2. నియతి – ప.ల.వ. 3. కారముననందు ల – ఊ.
4. గ్రుమ్మరుచున్న – ఇ.ఎ.గ.డ. 5. పేర్మితోన్ – కొన్ని ప్రతులు.

273 1. యేలెసన్మాన – ఆ.ఇ.గ. 2. సన్మానన – పెక్కు ప్రతులు.

274 1. పావనశాంతత్వము – ఈ.ఉ.ఎ.ఐ.ద.ల.వ.వి.శ.స. 2. సూక్ష్మతయును – ఈ.ఊ.ఏ.డ.వ ; సూష్మలతయు – ల. 3. విభుడు – కొన్ని ప్రతులు.

275 1. పలుపులపొది – స. కొన్ని ప్రతులు. 2. ద్రాళ్ళంజుట్టి – కొన్ని ప్రతులు.
3. భావముమెలయన్, భావంబమరన్ – అని పాఠములు.

276 1. హరమై – పెక్కు ప్రతులు ; హరమౌ – చ.సూ. 2. లోచనములు మూర్తి

చనముల మూర్తి దెల్పఁగ స[3]సంభ్రమతం జను దెంచె నల్ల న
ల్లన వెడఖీతి దోఁప జనులఁ [4]వెగడయ్యెడు దృష్టిఁ జూచుచున్.

277 వ. ఇట్లు వచ్చి మత్స్యమహీవల్లభు నంతంతం జేరి వినయావనతుం డగుచు నిట్లనియె.

278 క. నీ[1]పసులఁ గావఁ బెట్టుము, [2]భూపాలక నన్ను నేను బూని యరసినఁ
[3]గోపంక్తులు రుజవడ వొరు, చేపడ వెన్నఁడును [4]డప్పిఁ జేడ్పడ [5]వెచటన్.

279 తే. [1]తొఱఁగు వో కుండ మెకములు గఱవకుండఁ బాఁడి దఱుఁగక యుండ [2]నా
పాటి గొల్ల
[3]లిచ్చ మెచ్చ నీ దృష్టికి నెక్కఁ గదుపు నరయనేర్తు నన్నేలుము ధరణినాథ.

280 వ. అనిన విరాటుండు పాండ[1]వావరజున కిట్లనియె.

281 ఉ. ఎక్కడి మాట గొల్లతన మించుక యేనియు లేదు [1]నీ దెసం
జక్కని మేను నీ[2]గఱువ చందముఁ [3]గాంతియుఁ జూడ వచ్చినఁ
[4]నిక్కువ మీవు సూర్య శశి నిర్మల వంశజు లైన రాజులం
దొక్క మహానుభావు తనయుండవు గావలయుఁ నరోత్తమా.

282 ఆ. వలయు పదవి యందు నిలిచి నారాజ్యమం,తయును జక్కఁ బెట్టి నయము విక్ర
మంబు నడపు [1]నంత మానిసివై యుండి, [2]కుచ్చితంపు బ్రదుకు గోరఁ దగునె.

దెల్పగ – ల. కొన్ని ప్రతులు. 3. సంభ్రముడై – వ. 4. వెడగయ్యెడు, వెరగయ్యెడు – అని పాఠములు ; వెడగయ్యెడి – ల.

278 1. పనుల – ల. 2. భూపతిలక – వ.స. 3. గ్రేపులు రుజలంబడవు – వ. 4. దప్పి – కొన్ని ప్రతులు. 5. వెందున్ – వ.ష.స.

279 1. తరు (ఱు) గు వోకుండ – అ.ఈ.ఏ.ఐ.ఓ.ట.వ ; తొఱవవోకుండ – ష ; తొరగువోకుండ ..... గరవకుండ – శ. 2. నాతోడిగొల్ల – ఆ. 3. లెల్ల మెచ్చ – పెక్కు ప్రతులు.

280 1. వవీరునకు – కొన్ని ప్రతులు.

281 1. నీయెడన్ – కొన్ని ప్రతులు. 2. గరువ (సాధురేఫరూపము) – శ.ష. 3. నాగరికంబు జూచినన్ – ఓ. 4. నిక్కమునీవు – ఆ.ఇ.ఊ.గ.వ.

282 1. పాటి – చ. 2. కుత్సితంపు – పెక్కు ప్రతులు.

283 వ. ఉత్తమ వాహనంబులు మహనీయాయుధంబులు నిచ్చెద మత్స్యదేశంబున భవదభిమత[1]స్థలం బొసంగెద [2]మదీయమండలసేనాపరిపాలనంబు సేసి వర్తిల్లుము.

284 క. అనవుడుఁ బాండునృపాలక, తనయుఁడు, మ్రొక్కుచు విరాటధరణీశున కి
ట్లను హీనకులుఁడ బాలుఁడ. మను[1]నాగరికంపుఁ గార్యముల వెరవెఱుఁగన్.

285 ఆ. పసులఁగాచికాని బ్రదుకఁ గౌరవులప్రాఁతలము మున్ను నేను ధర్మపుత్తి
పఱుగణంబు నెల్లఁ బాలింతు నమ్మహీ, వరునిచిత్తమునకు వచ్చు[1]వాఁడ.

286 వ. తంత్రీపాలుం డనంబరగినవాఁడ నాచేతం[1]గ్రేపులు పురాణించుటం జేసి [2]కొండొకకాలంబునన కదుపులం బెనుతు నేనగునని కైకొనిన యాఁబోతు పంచితంబు మూర్కొనినను బైగాలి[3]వీచినను గొడ్డునకైనం జూలు నిలుచు [4]నుంగిడి [5]యదురుఁద్రిక్కయనువానికి నాపేరు చెప్పినంజాలు మటియును బసికివలయు తెఱంగులెల్ల నెఱుంగుదు వేఱొక్క పనికిం గాను [6]గాని [7]యే నీవెంట నీమనసు వడయంజాలుదు నావలనం బ్రయోజనంబు గొన వలయునేని నొండుమాటలు దక్క పసులం బరికింప నియోగింపుము.

287 చ. అనుటయు నెట్టకేలకు ధరాధిపుఁ[1]డట్టులకాకయంచు నా
తని వదనంబు చూచి యుచితం బగునేనిఁ బ్రియంబ[2]యేని నె
ట్లును గురుకార్యవర్తనములుఁ రుచియింపక యుండునేని గో
ధనములకెల్ల రక్షణముఁ దత్పరతం దగఁ జేయు ముఖ్యతన్.

---

283 1. ఫలంబొ — వ.శ. 2. మదీయసేనా — ఏ.ఓ.ట,డ.త.వీ.ష ; మదీయ మండల పరిపాలనంబు — శ ; మదీయ సేనామండల — కొన్ని ప్రతులు.

284 1. నేగరువంబు గార్యముల — వ.

285 1. నట్లు — ఐ.డ.

286 1. గ్రేపులురాణించుట — గ.చ.జ ; గ్రేపులు పురణించు — వ. 2. కొండుక కాలంబున — అ.ఆ.ఊ.ఏ.ఒ. 3. నిలిచినను, నినిచినను, వచ్చినను — అని పాఠములు. 4. నుంగిటి — పెక్కు ప్రతులు. 5. యదరు — కొన్ని ప్రతులు. 6. గాని — కొన్ని ప్రతులలో లేదు. 7. యీపనివెంట — ఉ.ఐ.

287 1. డట్టగుకాక — స ; డట్లనకాక — అ.వ ; డట్లగుకాక — ఆ.ఇ.గ. 2. యేని యెట్లును — ఊ.ఏ.ఐ.

288 క. మున్నగలగోపవర్గము, నిన్నంగని కొలిచి భక్తి నీపని సేయఁ
[1]మన్ననమానిసివై నీ, వున్నంగడు [2]మేలకాక [3]యొప్పమి గలదే.

-: ద్రౌపది సైరంధ్రీవేషమున సుదేష్ణఁగొలువవచ్చుట :-

సం. 4-8-1

289 వ. అని పలికి యతని యభిమతంబు [1]సలిపి నిలిపె నట్లయ్యేవురును విరటుం
[2]గొలిచి నిలిచిరి తదనంతరంబ.

290 క. గారవమున నిజదేశా,చారముమై [1]నల్లియున్న [2]జడ యగు కబరీ
భారంబు[3]విచ్చి[4]తుఱుముగ, సైరంధ్రీజాతివేష సముచితభంగిన్.

291 క. వలపలిదిక్కున కించుక, మలఁగంగాఁ[1]దుఱుమిడి కుఱుమాపుడుఁబుట్టం
[2]బలవడఁగట్టి [3]జరఠవ,ల్కలమున [4]నెవ్వీఁగుఁజన్నుఁగవ [5]గప్పితగన్.

292 క. పరిచారికాత్వ రేఖా, పరిణతి దనమేన [1]నచ్చుపడ భావనకుం
దిరమై తలకొను నంతఃకరణముతోఁబురము ద్రుపదకన్యక చొచ్చెన్.

---

288 1. మిన్నకచనుమానిసివై – వ.శ. 2. మేలుకాదె, యొప్పగునదియున్ – ల.స. 3. యొప్పగునదియున్ – పెక్కు ప్రతులు.

289 1. వడసి – ఐ.ఓ. 2. గొలిచి నిలిచిరి తద – ఆ.ఇ.ఊ.చ.త.ద.బ.వ ; గొల్చిరి తద – వా. కొన్ని ప్రతులు.

290 1. నణగియున్న, నమరియున్న, కలిసియున్న – అని పాఠములు. 2. జటియగు – శ.ష ; జటయగు – వ. 3. విడిచి – అ.ఈ.ఊ.ఏ.ట. 4. తురు (ఱు) ముగ – వి.శ.ష. పెక్కు ప్రతులు ; తిరముగ – వా.సూ.

291 1. దుఱిమి కుఱుచమాపుడు – ఉ.ల.శర.ష ; దుఱిమికురులు – అ.ఊ.ఎ.ఓ. చ.వీ ; తుఱిముకుఱుచు – స ; కొప్పుదురిమిమాసిన పుట్టం – వ ; మికుఱువు మాపుడు పుట్టం – ఆ.ఇ.డ.వ ; దఱిమికుఱుచమాపుడు – గు. 2. బలవడగగట్టి నిజవల్కలమున – ఊ.ఎ.ద. 3. జటావల్కలమున – వ.వీ.శ.ష.స. 4. నును బిగువుచన్ను – స ; నబ్బిగువుచన్ను – ల.శ.ష. కొన్ని ప్రతులు ; బిగిగుబ్బచన్ను – కొన్ని ప్రతులు. 5. గట్టితగన్ – వ.

292 1. నచ్చువడు – వా. కొన్ని ప్రతులు ; నచ్చుప (వ) డ – ఉ.చ.శ.ష.

293 వ. ఇట్లు [1]సొత్తెంచి.

294 సీ. పఱు[1]మొయిల్ గప్పినఁ బాడటి నుఁగాంతి [2]గదలిన యమృతాంశు కలయుఁబోలెఁ
బెనుమంచుమీఁదఁబర్విన వికాసము [3]దప్పి చెలువు [4]గుందిన సరోజినివిధమున
ధూమంబు [5]వొదివినఁ దుఱఁగలి మెఱుగులు నలఁగి మాసినదీపకళిక [6]పగిది
ధూళిపైఁ [7]బొరసినఁ దొంగలించుటమాని లావణ్యమెడలిన లతికభంగి

తే. గంధకారికావేషంబు కతన మూర్తి, యుజ్జ్వలత్వంబు [8]మఱువడియుండఁ బాండు
తనయమహిషి [9]యంచితగతిఁ జనఁగ రాజ, వీథిఁ బౌరజనంబు లవ్వెలఁదిఁ జూచి.

295 ఉ. రోహిణియొండె నొండెను నరుంధతిగాక మనుష్య[1]జాతియే
యీ హరిణాక్షి [2]చెల్వమున [3]నేడ్తెఱ చూడ్కులు నాఁచికోల కా
దాహితగౌరవం [4]బగు[5]శుభాంగము తేజముఁజూడ బుద్ధి సం
దేహముఁ [6]బొందుచున్నది సతీ[7]జనులిట్టిరె యెజ్జగంబులన్.

296 వ. అనుచు నంతంతఁ జేరి.

---

293 1. సొత్తెంచి – పెక్కు ప్రతులు; సొచ్చిన – వా.

294 1. మొగుల్ – పెక్కు ప్రతులు. 2. గడచిన – ఆ.ఇ; కందిన – చ; కలగిన – ఒ.శ; తలరిన – వ. 3. దక్కి – చ.ట.త. 4. గందిన – కొన్ని ప్రతులు. 5. గదిరిన – న; బొడమిన – వ. 6. భంగి – కొన్ని ప్రతులు. 7. గదిసిన, దొరసిన – అని పాఠములు. 8. మార్పడి – ఓ,శ.వ. 9. యుచితగతి – కొన్ని ప్రతులు.

295 1. మాత్రయే (మే) – ఏ.ట.ల.స. 2. కింతచెలువేడ్తెర ఓ•న; కింతచెలువేర్పడ – అ.ఈ.ఊ; చెల్వమునునేడ్తెఱ – ఆగ; చెల్వమున కేడ్తెఱ – వి శ.ష. కొన్ని ప్రతులు; 3. కేడ్తెఱఁ జూడ్కులు – వి.ష; నేడ్తెరఁ జూట్కులు – ఇ.శ. 4. బును శుభాంగము – ఇ.ఒ.గ.వ. 5. శుభాంగముతేజము – ఊ.ద.శ.ష; శుభాంగముఁ దేజము – వా. 6. తోచుచున్నది – ల; నొందుచున్నది, చెందుచున్నది – అని పాఠములు. 7. జనులిట్టిరె – ఉ.ఎ.ఒ.గ; జనులుండిరె (యుందురె) – అని పాఠములు; జన మిట్టిదె – వా.

297 క. నీవెవ్వ రేమిపనికై, [1]యేవలనికిఁబోవుచునికి యిది నావుడు న
ద్దేవియు [2]సౌముఖ్యము [3]సద్భావంబును దోఁప నుచితభంగిఁజెప్పెన్.

298 ఆ. [1]ఏను [2]గట్టువాలుదాన నాకెవ్వరు, కడుపుకూడు వెట్టి[3]కట్టఁజీర
యిచ్చి [4]సాకతమున నేలుదు రట్టివా,రలకుఁబనులుసేసి మెలఁగుబుద్ధి.

299 క. వచ్చితి ననవుడు విని జను, లచ్చెరువును సందియంబు [1]నడరెడు మదితో
నిచ్చెలువ గడుపుకూటికి, [2]నెచ్చటనే నిలుచునట్టె యిది [3]పలుకగునే.

300 వ. అనుచుం గనుంగొనుచు [1]ముసురుకొనిచనుచుండం బాంచాలరాజ
నందన రాజమందిరంబు చక్కటికి [2]నరుగు నవసరంబున.

301 క. ముదమొదవ రమ్యవార్ష్ణ్యము, [1]తుదినిలువునఁ బ్రణయసఖుల[2]తోడ విహారా
స్పద మగునెలవున మెలఁగెడు' [3]సుదేష్ణతజ్జాలకములఁ జూచెంబ్రీతిన్.

302 వ. ఇత్తెఱంగున మత్స్యరాజ మహిషి [1]ద్రౌపది నాలోకించి కుతూహలంబున.

---

297 1. యేవలనం – స. పెక్కుప్రతులు ; యేవెంటన్ – ల.స. 2. సౌమ్యంబును – ఆ.ఇ.వ. 3. సద్భావంబును – పెక్కు తాళపత్ర ప్రతులు ; సంభావనముందోప - వా. కొన్నిప్రతులు.

298 1. ఒంటిపాటుదాన నొరులు నాకెవ్వరు – శ ; యేను నొంటిపాటుదాన – వ. 2. గట్టివాలు – ఐ.ద.ల.ష.సూ ; గట్టిపాటు – ఏ ఒ.ట ; గష్టపాటు – ఎ ; నొకరి పాలు – ఆ.ఇ. 3. కట్టకోక – వ. 4. సాచరముగ – ఐ.చ.వ.

299 1. నండెడు, నలరెడు – అని పాఠములు. 2. నెచ్చటనైన నిలుచునట్టె యిది – స ; నెచ్చోటనునైన నిల్చుటిది – ద. నెచ్చోటన్నిల్చునట్టె – ల. కొన్ని ప్రతులు. 3. తగవగునే – ఎ.ద.ల.

300 1. ముసరికొని – ల.వా. కొన్ని ప్రతులు ; ముసురు – ద. 2. నరుగుదెంచు సమయంబున – త.

301 1. తుద నెలవున – ల. 2. తోడివిహారా – శ.ష. 3. సుధేష్ణ – శ.ష. పెక్కు తాళపత్రప్రతులు ; చిత్రశాలాప్రతియందును సోరన్సన్ మహాభారత నామ కోశమునందును , కుంభకోణప్రతియందును 'సుధేష్ణ' యనియే కలదు.

302 1. ద్రౌపదీదేవి – వా కొన్నిప్రతులు ; ద్రౌపది నాలో – కొన్నిప్రతులు.

303 ఉ. ఎక్కడనుండి యెక్కడకు నేఁగెడినో యిది యొక్క కాంత రూ
పెక్కుడు [1]పెంపు సొంపు మన కేర్పడుచున్నది దా[2]వినీతయై
స్రుక్కుచు నీచ [3]భామినుల [4]చొప్పునఁ బల్కెడుఁ బౌరులుం గడుఁ
వెక్కసమంది చూచెదరు [5]వేగమ తోడ్కొని రండు నెమ్మితోన్.

304 క. అని పలికి పనుపఁ [1]బ్రౌఢాం, గన లిరువురు వోయి ద్రుపద కన్యకతో ని
ట్లనిరి[2]విరాటుమహిషినిఁ, దనపాలికిఁ బిలువఁ [3]బంపె దయ[4]పెంపెసఁగన్.

305 వ. అనవుడు.

306 క. తన [1]తల సీర యరసి య, వ్వనితారత్నంబు [2]వినయవైభవము [3]సతీ
[4]తను వొందిన చందంబునఁ, జని యెం గేకయసుతానుచారికలబడిన్.

307 వ. ఇవ్విధంబునం జని [1]సౌధంబు నుపరిభాగం బెక్కి.

308 సీ. పదతలంబుల [1]కెంపు పరగిన తలము [2]కుంకుమలిప్తమైన చందము వహింప
నంగంబునునుఁగాంతి యడరినగోడలు వేదులు మణిమయ విధము నొందఁ
గనుఁగవ మెఱుఁగులు [3]గదిరిన[4]ముందర పుష్పోపహారంబు పొలుపుఁ[5]దాల్ప
[6]వేనలికప్పు పర్విన[7]మీఁదు నీలదుకూలంబు మేల్కట్టు కొమరు [8]వడయఁ

---

303 1. తెంపుసొంపు — ల. 2. వినీతిమై — బ. 3. కామినుల — ల. 4. సొంపున — చ.వ. 5. వేగమె — కొన్నిప్రతులు ; వేగము — వ.

304 1. పౌరాంగనలిరువురు — ఒ.గ. 2. విరాటమహిషి — శ.ష. పెక్కు ప్రతులు ; 3. బంచె — ల. కొన్నిప్రతులు ; బంపె దద్దయునెమ్మిన్ — అ. 4. సిగురొత్తన్— ఉ.ల.స ; పెంపారన్ — ఐ.ద.న.

306 1. తలచీర — ఊ.డ.ద. భాకూ ; తలఁపునెఱసెనని — వీ.శ.ష.స ; పిలిచినపని యూరసి — వ.స. 2. దినవైభవము—ఏ. 3. తగన్—వ. 4. తనుబొందిన — అ.ఈ.ల.

307 1. సౌధోపరి — ఐ ఓ.చ.డ వ.

308 1. న — కొన్నిప్రతులు. 2. కుంకుమరసలిప్త చందము — కొన్ని ప్రతులు (పాఠము కుదురలేదు). 3. గదిసిన — డ.వ.శ.ష. 4. ముందల, ముందరఁబుష్పోప — అని పాఠములు. 5. తోప — ద.ల. 6. నెరికొప్పు విరిసిన నీలదుకూలంబు, మేల్కట్టుకొమరుల మిగులబడయ—ల. 7. నింద్రనీల — ఆ.ఇ.ఈ.గ ; మీద—ఐ.ఒ.ఓ.చ.ట.ష. 8. మిగుల —

తే. దాను జొచ్చిన కతన మత్స్యకీతీశు, నింట [9]నిమ్మెయిఁగ్రొత్తయొప్పెసక
మెసఁగ
నమ్మహాదేవి యున్నెడ కల్లనల్లఁ, బాండురాజ [10]తనూభవ పత్ని యరిగె.

309 వ. కేకయ రాజ నందనయును.

310 చ. కనుఁగొని [1]గారవంబును మొగంబునఁ [2]గేలఁ బురఃప్రసారముం
దనువున నమ్రభావమును దంతమరీచుల [3]సామి నిర్గ మం
బును [4]దమలోఁగడల్గొనఁగ భూరిత రాదర రేఖ నిందు ర
[5]మ్మనవుడు నంత నంత ద్రుపదాత్మజ సేరి వినీతి నిల్చినన్.

311 క. ఆపాదమస్తకముత, ద్రూపము వీక్షించుచుం గుతూహల మడరన్
భూపాల మహిషి యిట్లను, నాపొలఁతుకతోడ [1]నుచిత మయ్యెడి భంగిన్.

312 ఆ. [1]ఏది కులము నామ మెయ్యెది యెవ్వరి, దాన వేమి పనికిఁ బూని యిప్పు
[2]డెచటుబుద్ధిఁదలఁచి యేఁగెదవింతయు, నెఱుఁగఁ జెప్పు మాకు [3]మెఱుఁగుఁ
బోఁడి.

313 వ. అనిన విని యాజ్ఞసేని యిట్లను నేను సైరంధ్రీజాతి సంభూత నభిధానంబు
మాలిని పురుషపంచక సనాథనై యుండుదు నొక్క కారణంబున నుద్ధతు
లగు విరోధులచేతం బతులసన్నిధిం దలవట్టి యీడ్వంబడి వనంబున కరిగి
వ్రతంబుమై[1] వల్లభ సహితంబుగా [2]వన్యాహారంబులం గాలంబు గడుపుచు
బ్రహ్మచర్యంబు [3]నడపితి నిటమీఁద నియమాచరణంబునకు నొక్క సంవత్స

కొన్నిప్రతులు. 9. నెమ్మితోడను క్రొత్త – వ. 10. తనూజులపణతి (పత్ని) యరిగె– అ.చ.

310 1. గౌరవంబున – కొన్ని ప్రతులు. 2. గేలుపురఃప్రసార – పెక్కు ప్రతులు ; గేలుఁ బురఃప్రసార – వీ.ష. 3. సాధునిర్గమం – కొన్ని ప్రతులు. 4. తనలో– వా. కొన్ని ప్రతులు ; తమలో – పెక్కు ప్రతులు. 5. మ్మనుటయు – ఆ. ఇగ.వ.

311 1. నిష్టమయ్యెడు – డీ.

312 1. ఏమికులము – ఈ.చ.వ ; ఎద్దికులము – కొన్ని ప్రతులు. 2. డెటకుబుద్ధి – ఒ.స; డెచటనుండుబుద్ధి – కొన్ని ప్రతులు ; డెచటనుండదలచి – వ. 3. నిగురు బోణి – అ.ఈ.ఓ.ద ; నిగురుఁబోడి – ల.శ.స.

313 1. మెయి – కొన్ని ప్రతులు. 2. వన్యఫలాహారంబుల – చ. 3. సలిపితి – ఓ.

రంబు [4]గొఱంత కలదు నీవు ధర్మ్మ[5]వర్తిని వని వినుటం జేసి నానేర్చుపనుల వెంట [6]నీకడ నిలువం దలంచి యిందు వచ్చితి ననవుడు సుదేష్ణ యిట్లనియె.

314 క. సుర గరుడ ఖచర విద్యా,ధర కిన్నర యక్ష సిద్ధ తరుణులలో నీ
వరయఁగ [1]నొక్కఁత[2]వగు ది,ప్పరికిం జనుదేరఁగతము లొంకక చెపుమా.

315 క. [1]అనుటయు [2]దరహసితము మో, మునకుఁదొడవుగాఁగఁబలుకు ముద్దియ యేఁగృ
ష్ణునిదేవి సత్యభామకుఁ, బనిసేయుదుఁదొల్లి పిదపఁ బాంచాలికడన్.

316 తే. తగవుమైఁ బరిచారికా [1]ధర్మములకు, నెల్ల జాలి [2]వర్తించితిఁ దల్లి వినుము
[3]నాకుఁ[4]బ్రాణంబుప్రాణమై నన్నుఁదన్న,కాఁగ భావించి యాదేవి గారవించు.

317 వ. నీవును.

318 క. [1]నీచములయ్యెడుపనులకు, నాచాలమి యెటిఁగి మన్ననకుఁ బాత్రముగా
నీచిత్తంబునఁగైకొని, యాచారము తప్పకుండ నరయుము నన్నున్.

319 వ. అని యిట్లుదేవజాతి యను సందియంబువాయం బలికి మఱియును.

---

4. గోరంత – ల. 5. వర్తివని – పెక్కుప్రతులు ; వర్తివౌటంజేసి – ల; పత్ని వని – ష. 6. నిక్కడ – వ. కొన్నిప్రతులు.

314 1. నొక్కతి – ల. కొన్ని ప్రతులు. 2. వగుటిప్పరి – ఆ.ఇ.ఈ ; వగు డిప్పరికి – ద.

315 1. అన దరహసితము దన – వీ; అనవుడు దరహాసము – ఆ.ఇ.ఈ.గ. 2. దర స్మితము, అని పాఠము.

316 1. ధర్మమునకు–కొన్నిప్రతులు. 2. వర్తిల్లుదు–ఓ.న. 3. నాదుప్రాణంబు–సూ. 4. మానంబుప్రాణంబు నన్ను–అ.

318 1. నీచపు బనులకు పనుపక నాచెలువముతెఱిగి – వ.

320 క. కలపములు [1]గూర్చ బహువిధ, తిలకంబులువెట్ట వింత[2]తెరువునఁ బలు పు
వ్వులు [3]గట్టికట్టి [4]ముద్దుగఁ, దలముడువఁగ సరులు [5]గ్రువ్వఁ దద్దయునేర్తున్.

321 మ. అనినం గేకయరాజనందన ప్రభూతాశ్చర్యయై యిట్లనుఁ
విను నీరూపముచూచి [1]మాన్యపతి యువ్విళ్లూరునే నెమ్మెయిం
బనిగొందుం దగ [2]నింతలుం దగిలి నీపైఁజూడ్కినెక్కొల్పినె
మ్మనముల్ విస్మయమందఁ జూచెదరు భామా పల్కులింకేటికిన్.

322 క. [1]దుర్భరయగు నినుఁ గర్కటి, గర్భము ధరియించునట్లు గైకొని నాకై
నిర్భరవిధ్వంస[2]దశా, విర్భావము దెచ్చుకొనుట వెరవై యున్నే.

323 ఆ. అనిన నీతలంచినట్లకా దేర్పడ, వినుము నాదుపతులు వెరవు లావు
[1]నలఘువిక్రమంబుఁ గలుగు గంధర్వు లే, మఱుర నన్ను [2]నొక్కమాత్రయైన.

324 క. నీచమతి నన్ను నెవ్వఁడు, సూచిన నారాత్రిలోనఁ జూతురు [1]దెగఁ దా
రాచపలు హరిహరాదులు, గాచిన బలవిక్రమము ల[2]ఖర్వములైనన్.

325 క. బంధుశతంబులు శౌర్యము,[1]దాంధములై శక్తి సంపదా[2]భీలములై
సింధురసదృశత నున్నను, సంధుల సంధు [3]లెడలించిచంపుదు రతనిన్.

---

320 1. గూర్చి – కొన్ని ప్రతులు ; కూర్చ – ఉ.సూ. 2. తెరగున – కొన్ని ప్రతులు ; తెఱఁగునఁ – శ.ష (శకటరేఫముతోడి రూపము). 3. గట్టఁగట్టి ముడువన్ – ష. పెక్కు తాళపత్రప్రతుల పాదము దీనికనుగుణముగ నున్నది ; దండగట్టనొప్పుగఁ – శ ; దండ గట్టగ నోపుదు – ఒ. 4. ముడువన్, మోడ్వన్ – అని పెక్కు ప్రతులు ; మోడ్వగ – సూ. 5. గ్రుప్పన్ – వ. కొన్ని ప్రతులు (రూపము పరిశీలింపఁ దగినది] ; గ్రుచ్చ – ఒ.

321 1. ప్రమానుపడి – ద. ఈపాఠమున కర్తృపదము కానరాదు. 2. వింతలై తగిలి – ల.

322 1. దుర్భరమగు నిను – కొన్నిప్రతులు. 2. దిశావిర్భావము – ఏ.చ.ట.ల.

323 1. నలవు – వ. 2. నిమిషమాత్రమైన – అ.వ.

168 1. కరటి-కొన్ని ప్రతులు. 2. దెక్కియ-ఉ.ష; మేటియుబ్బు-శ; యంకనంబు-త;
దెంచియమ్ముల, డెక్కియమ్ముల – వీ.స. 3. నవల – కొన్ని ప్రతులు.
4. సింధూర – కొన్ని ప్రతులు. 5. లు–పెక్కు ప్రతులు. 6. గణగి–కొన్ని ప్రతులు.

169 ఉ. అక్కజమైన [1]శౌర్యమును నద్భుత సంపద నొందు శక్తులుం
జిక్కని మేనులుఁ మొనకుఁ జెల్వగు [2]కైదువులుం [2]దగంగ ను
క్కెక్కిన యట్టి మేటి మగ లించుక వారణ లేక ఖేచరు
ల్వెక్కస మంద [3]నొచ్చియుఁ జలింపక పోరిరి పెక్కు భంగులన్.

170 సీ. నొగనొగతోఁ దాఁకి పగులంగ [1]నరదంబుఁ బఱపి యాతేరి పైకుఱుకువారు
రథ్యముల్ వడ్డ విరథులయ్యు నసి ముద్గరాదుల నడరి పోరాడువారు
సారథి [2]నొచ్చినఁ దేరును గడపుచు నేయుచుఁ గయ్యంబు సేయువారు
నరదంబుపై వ్రాలి [3]యాలోనఁ దెలిసి తన్నేసినాతనిఁ బడ నేయువారు

తే. నగుచు రథికనికాయంబు లడరి యవ్రప, మత్త నిజచిత్తవృత్తులై మగతనంబు
ఘోరమూర్తులు గైకొని పోరునట్లు, సలిపె [4]సంగ్రామకేళి సంకులముగాఁగ.

171 వ. ఇట్లిరువాఁగును నరవాయి గొనక పెనంగుచుండ.

172 ఉ. భీకరబాణ [1]వర్షముల [2]పెల్లున వైరులు [3]పెల్లగిల్ల మౌ
ర్వీకృత గర్జితంబు పృథివీ [4]వియదంతర మెల్ల నిండ ను
గ్రాకృతి [5]కల్ప సంక్షయ మహోభ్రముచందము నొందుచుఁ శతా
నీకుఁడు దాఁకెఁ [6]గంకటమణిద్యుతి విద్యు[7]దుపాంతకాంతియై.

173 తే. అతఁడు నానాప్రకార శస్త్రాస్త్ర [1]నిహతి, నతుల విక్రమ విభవ మనర్గళముగ
యోధసారథి [2]యుగ్యసంయుతము గాఁగ, నూఱు [3]రథములు వ్రేల్మిడి
నుగ్గుచేసె.

---

169 1. శౌర్యములు – కొన్ని ప్రతులు. 2. జెలంగ – వి.శ.ష.స; గణ (డ)ంక – ఇ.గ.త.వ. 3. దాకియు – ఆ.ఊ.వ; నోర్చియు – ఏ; జొచ్చియు – ల; నొంచియు – వ.

170 1. బెడిదంపు – పెక్కు ప్రతులు. 2. చచ్చిన – చ.వ.శ.ష.స. 3. యంతలో నన దేరి యేసి నాతని – చ. 4. సంగర కేలి – వ.

172 1. వర్షమున – ఏ.చ.ట. 2. పెల్లుగ – గ.వ. 3. దల్లడిల్ల–స. 4. గగనాం తర – ఆ.ఐ.గ.చ.డ.ల. 5. గప్పి – ఏ. 6. గంకణ – కొన్ని ప్రతులు. 7. దుదాత్త – ఎ.

173 1. నియతి – ఏ.గ; సమితి – ట. 2. రథ్య – ఊ.గ.వ; తురగ – వ. 3. రథ ముల – ఆ.ఏ.ద.ల.

174 మ. [1]మదిరాశ్వుండు కడంగి యన్నకు బలోన్మాదంబు [2]రెట్టింప [3]స
ప్రదర జ్యా లతికాక్రియా సమ[4]భిహార క్రీడనం బప్పు డొ
ప్పిదమై యోగ వియోగ సంధులు నిరూపింపంగ రాకుండఁ గ
ర్ణ [5]దళోపాంతము వింతసేయ నడరెఁ [6]రౌద్రంబు శోభిల్లఁగన్.

175 క. అడరివడి రథచతుశ్శ్రుతి, పొడిసేసి పరాక్రమం బపూర్వంబై యే
ర్పడఁ[1]గరి[2]హయ నరనికరము, బడలుపడం దటిమె నలి నభశ్చరులార్వన్.

176 ఉ. మండలచారియై రథ మమానుషవిక్రమలీల నొప్ప ను
ద్దండ భుజాబలంబు ప్రథితంబుగ నత్తటిఁ[1]దాఁకి సూర్య ద
త్తుం డనివార్య [2]శౌర్యగుణ ధుర్యుఁడు [3]వీఁడ యనంగఁబేర్చి వే
దండ ఘటా[4]విపాటన [5]విదగ్ధతఁబొల్చె రణాంగణంబునన్.

177 ఉ. అప్పుడు శంఖుఁడెంతయుఁ బ్రియంబునఁ బెండ్లికిఁ బోవునట్లు మో
మెప్పఁగ నస్త్రశస్త్రముల యుల్లసనంబున శత్రునేత్రముల్
కప్పఁగఁ జీఁకటుల్ రణముఖం[1]బు సమస్తముఁ దానయై రథం
బుప్పర[2]వీదిఁ [3]దోలికొని యుగ్రగతిం బలుతెంచి తాఁకినన్.

178 తే. మందరాచల చటుల విమర్దనమున, ఘూర్ణమానమై [1]గాఢ సంక్షోభమెసఁగ
దలకు జలనిధి నాఁ ద్రిగర్తక్షితీశు, బలము తిరుగుడువడియె సంకులముగాఁగ.

---

174 1. మదిరాస్యుండు – పెక్కు ప్రతులు ; మదిరాక్షుండు – వీ.స. 2. సిద్ధింపసం – స. 3. సం – కొన్ని ప్రతులు ; సు–ల. 4. విహార – కొన్ని ప్రతులు. 5. దిళో–త. 6. రౌద్రంబుదగ్రంబుగఁ – బ.స.

175 1. భటహరికరి – డ. 2. హరి – కొన్ని ప్రతులు.

176 1. దాకె – కొన్ని ప్రతులు. 2. శౌర్యమున – కొన్ని ప్రతులు. 3. వీడె – కొన్ని ప్రతులు. 4. నిపాత – ఆ. 5. విరుద్ధ – ఆ.

177 1. బళిలంబును – ఎ.ద. 2. వీథి – కొన్ని ప్రతులు. 3. దోలు – కొన్ని ప్రతులు.

178 1. ఘోర – గ.

179 వ. అయ్యవసరంబునం [1]దక్కిన దొరలును దలపడి [2]యతిభీమంబుగా సంగ్రా
మంబు సేయం దొడంగిన.

180 చ. అనుజ తనూజ మంత్రి సుభ [1]టాత్త[2]జనంబుల పోరుచూచి నె
మ్మనమునఁ బొంగి[3]మై పెనిచి మత్స్యమహీరమణుండు సారథిం
గనుఁగొని యల్ల[4]కంఁ బె మొనఁగ్రాలుచు నున్న త్రిగర్త నాథుకే
తనమున చక్కటి మన రథంబు వెసం జన నిమ్మ్ నావుడున్.

181 క. అగ్గలిక [1]నతఁడు హయముల, పగ్గంబులు సడల విడిచి [2]పటురయమున నా
మొగ్గరము దటీయఁ బఱపిన, [3]మ్రగ్గెను రథపంచశతము మత్స్యాధిపుచేన్.

182 మ. అవనీ [1]నాయకుఁ [2]జూచి[3]యేచి [4]నలి వీరావేశ [5]దుర్దాంతమై
కవిసెం గుంత[6]భుశుండి తోమర గదా ఖడ్గాది శస్త్రాస్త్ర తీ
వ్ర విహారంబు విరోధి దుర్విషహ సంరంభంబుగా నొక్క పె
ట్ట వడిం దద్బల మెల్ల నారదుఁడు [7]వేడ్కంగుంచె [8]సారింపఁగన్.

183 వ. ఇవ్విధంబున విరాటుండు తానును సేనయుం జేయంగలవారును బరవసంబు
సేసి యొక్కుమ్మడి నడరుటయుం దెరలి మరలిన నిజసైన్యంబు [1]దైన్యంబు
గలయం గనుంగొని కోపాటోపంబునం గెంపుగదురు లోచనంబులుం బెంపా
లయు భుజశిఖరంబులుం గలిగి సుశర్మ తానుం దమ్ముండును సంగడంబుగాఁ
గొల్తలసేసి రథసమూహంబుతో విరాటవ్యూహంబు నెదురుకొని.

---

179 1. చక్కటి – అ.ఉ.ల. 2. యభిమతం – అ.ఏ.ట; యభిరామం – చ.ద; యతిభీషణంబుగా – స.

180 1. టాత్మ – ట.డ. 2. తనూజు – ఓ. 3. మేన్పెనచి – ఊ; మైవెరుగ – వ; వై పెరుగ – వ. 4. గట్టి – ఉ.ఐ.గ.చ.ల.వీ.శ.ష.స.

181 1. తనదు – ఆ.ల. 2. బలిమి మెరయ – పెక్కు ప్రతులు. 3. మగ్గె – ఉ.గ.

182 1. నాథుని – చ.ప. 2. పోరుసూచి – మ. 3. వేచి – వ; సైన్యములు వీరా – త. 4. యని – శ.ష; నను – ఓ; వెస – ఊ.వ; ఘన – ట.బ.స. 5. దుర్దాంతుడై – ఆ.చ.వ. 6. ముసిండి – ఉ.ఎ; ముసుండి – వ.స; ముభిండి – అ.ఊ.ఐ.ఓ.గ.చ.ట.వ; కృపాణ – త; మహాసి – ల. 7. చూడం – వ. 8. లీలాగతిన్ – త.

183 1. నేదుకొని – చ; గనుంగొని – ఆ.ఇ.ఎ.ఐ.ఓ.ట.ద.ల.వ.

184 క. బలవిక్రమములు [1]మెఱయఁగఁ, దలపడి రథ దంతి హయ పదాతి చయంబుల్
[2]కలను సుడివడఁగఁ దామర, కొల నేనుఁగు సొచ్చినట్లు [3]గురువుఁగఁ
[4]జొచ్చెన్.

185 ఉ. ఏలినవానిఁ [1]గాంచి మొనలెల్లను నెంతయు [2]దర్వ మెక్కి యా
భీల నిశాత హేతిరుచి భీకర[3]లీల నెదిర్చి మత్స్య భూ
పాలక సైన్యరాజిఁ దలపడ్డ మహోగ్రతఁ బేర్చి యా సమి
తేళి వియచ్చర ప్రతతికిఁ [4]వెఱఁగందఁగఁ జేసె నెంతయున్.

186 తే. కడిమి [1]మెఱయంగఁ [2]బోరు త్రిగర్తనాథు, [3]రథముఁ గనుఁగొని కడఁగి
విరాటవిభుఁడు
[4]వరవునకు నల్గినట్టుల సరకుగొనక, యతుల రభసాతిరేకత నతనిఁదాఁకె.

—: విరాటుఁడు సుశర్మమీఁదఁ దనరథంబు తోలించి పోరుట :—

సం. 4—31—17

187 వ. ఇట్లు [1]దలపడి.

188 మ. పటు[1]వేగంబగు శాతభల్లచయ సంపాతంబునఁ [2]మింట మి
క్కుటమై [3]నుంట ధగద్ధగద్ధగ యనం గోపంబు రూపంబులై
చటులక్రీడఁ జరించు [4]న ట్లిరువురుఁ శౌర్యో[5]న్నతిం బోరి రు
త్కట దర్పోద్ధతులై పరస్పర జయా[6]కాంక్షుం [7]బ్రచండంబుగన్.

---

184 1. నెరయందలపడి—ఊ.ల. 2. గలగి—కొన్ని ప్రతులు. 3. గూల్పగ—గ.వ.వీ.శ.ష.స; గూర్పగ — ఉ.ఐ; గుర్వుగ — అ.ఎ.వ. 4. బోరెన్ — పెక్కు ప్రతులు.

185 1. నాగి — ల. 2. గర్వ - అ. 3. మైకడుబర్వ - వ. 4. వెగడొందగ - వ; వెఱఁబొందఁగఁ — స.

186 1. నెర (ఱ) — వ.స. 2. నపుడు - ఐ. 3. రమణ - వ. 4. పరువునకు — చ.వీ.స; వెరవునకు — శ.ష; వరువునకు — ద.వ.

187 1. గడంగి — ఆ; దాకి — ట.

188 1. భల్లంబులచేత వేగ — త (?); వేగంబున - ద.ల. 2. మించు — వ; వీక — వ. 3. మంట - అ.ఐ.చ.వీ; మింట - ద; సాంద్రరుచుల్ ధగ - వ. 4. నయ్యురు - ల. 5. ద్ధతిం — వ. 6. కాంక్షా — వ; కాంక్షల్ — వ. 7. బనూనంబుగన్ — ల; బ్రచారంబుగన్ — శ.

189 క. తదవసరంబున నొక్కటఁ, బది[1]యమ్ములు దొడి త్రిగర్తపతి వక్షంబున్
వదనంబు [2]నేసి విరటుఁడు, మదమునఁ దురగములనేసె మఱియుఁ బదింటన్.

190 క. ఇంచుకయు నీడఁబోవక, కాంచన పుంఖప్రకాండ కాంతి[1]స్ఫాయ
త్పంచాశద్బాణంబులు, నించె నతఁడు మత్స్య[2]మేదినీపతి మేనన్.

191 తే. దొరలు తలపడ్డ నాహవదోహలమున, నుభయ [1]బలములుఁ దమకించి
[2]యోర్వలేక
కలయఁబెరసి భూరేణువు కతన రాత్రి, గాకమున్నయొండొరువులఁ గానరైరి.

192 క. ఋతములఁ బెల్లు తొరఁగు శో,ణితము రజ[1]పటల [2]మడఁచి నెఱిపిన నరుణ
ద్యుతిఁ [3]దమము[4]వాపు వేకువ, గతిఁ దత్సమయం బతి ప్రకాశత నొప్పెన్.

193 ఉ. దానికిఁ జిత్తవృత్తులు ముదంబునఁ బొందఁగ మేనులుబ్బఁగా
సేనలు రెండు నుద్భట విజృంభణతఁ వివిధాస్త్ర ఘట్ట న
ధ్వానము దిక్కులం బరగఁ దాఁకి రణంబొన[1]రించె నత్తఱిఁ
భానుఁడు పశ్చిమాద్రిఁ గనుపట్టుఁ దలిర్చిన మావిమ్రోకనన్.

194 క. సమరంభున భటులు కడు, స్రమమొందిరి తమము గవిసినంగాని సము
ద్యమ సంరంభ ముడుగ రిది,[1]సమయం బని [2]తొలఁగినట్లు సవిత్రుఁడు గ్రుంకెన్.

195 వ. తదనంతరంబ.

---

189 1. సాయకముల - ల. 2. నొంచె - ల.

190 1. చ్ఛాయ - ఐ.త.వ ; స్ఫార - ద.శ ; స్త్యాయ - స. 2. మేదినీశునిమీదన్ - ఆ.ల ; మేదినీశునిమేనన్ - త

191 1. దశములు - శ. 2. యోట - ఊ.గ.ట.వ.శ.ష.స ; యోర - ఆ.ఉ.ఎ.ఐ.చ.ద.

192 1. పటలి - ఊ.వ. 2. మణచి - ఎ.గ.ద ; నణచి - అ.ఊ. 3. దమకింపుగ వాయ - త. 4. వోవు - చ ; వాయ - వ.

193 1. రింప - వ.

194 1. సమరంబని - ఐ. 2. తలగి - అ.

196 క. [1]ముఱిముఱి చీఁకటి[2]యప్పుడు, నఱిముఱి భటు లుడుగ[3]కడరి యని
సేయంగా
[4]నెఱసి తమమెల్ల యెడఁ గ్రి,క్కిఱిసిన మటి పాసి[5]నిలిచి [6]రింతను నంతన్.

197 వ. ఇట్లుభయ [1]సైనికులు సాంద్ర సంతమసంబునం జేయునది లేక సంగ్రా
మంబు దక్కి తమకం బెక్కి నొక్కింత సేపూర[2]కున్నంత.

198 క. తన మనుమలు పాండుతనయు,లనిసేఁతకు వేడ్కసేయు టాత్మఁగని తమం
[1]బున వారు మెఱయ రని [2]వ,చ్చినక్రియ శశి పూర్వశైలశిఖరం బెక్కెన్.

199 క. వెలుఁగు గని కడఁగియిరువాఁ,గులుఁబోరికిఁ జొచ్చెమత్స్య కుంజరుఁడును న
గ్గలమగు [1]మగఁటిమి సొంపునఁ,దలపడియె సుశర్మతోడఁ దదనుజు తోడన్.

200 చ. తలపడి పోర వారి యరదంబు లనేకము లొక్కపెట్టఁ యి
ట్టలపు రయంబునం బొదివి డాసెఁ గడంగి వడిం ద్రిగర్తనా
థులు నిరుతేరుఁ దద్రథముతోఁ గదియించి తదీయ సారథిఁ
బలువిడి [1]గూల్చి రథ్యముల ప్రాణములుం గొని రుగ్రమూర్తులై.

201 వ. ఇవ్విధంబున విరాటుండు విరథుం డగుటయు.

202 చ. అతిరభసంబు [1]మైనడరి యాతనిఁబట్టి సుశర్మ [2]వెల్చ నా
ర్చి తన రథంబుపై నిడి యశేష బలంబులు [3]నల్దెసఁ భయ
ద్రుతగతిఁ [4]బాఱినఁ విజయదుందుభు లొక్కట ఁమోయ విక్రమో
[5]ద్ధతి విభవంబునఁ [6]మది ముదం [7]బొలయఁ మరలెఁ మహోత్సాహతిన్.

---

196 1. మరి (ఱి) – వ. 2. గవిసిన – ద. 3. గడగి – ఉ.ఐ.శ. 4. మెఱసి – ఊ.ల. 5. తొలగి – వ; నిలచి – ల. 6. రంతనునింతన్ – ద.

197 1. బలంబులు – అ; సైన్యంబులు – ల. 2. కయున్నంత – ఎ; కయుండిరంత – అ.ఊ.

198 1. బున మెఱయనేరరని – వీ.శ.ష.స. 2. నిల్చిన – శ.

199 1. బలంబు – త.

200 1. ద్రుంచి – వ.

202 1. తో – ద. 2. వేర్చి – ల. 3. దద్దెసన్ – శ; దద్దశన్ – వ.వీ.ష; బల్దెసన్ – ఊ.ఐ.గ.ట.స; నద్దెసన్ – స. 4. బోరినన్, దారినన్ – వ. 5. ద్ధత – ఎ.ద.న. 6. కడు – వ. 7. బొదవన్ – ఊ.చ.ద.వ. 8. న్నతిన్ – కొన్ని ప్రతులు.

203 వ. అట్టియెడ ధర్మ[1]తనయుం డనిల[2]నందను [3]నవలోకించి సత్వరంబగు చిత్తం
బుతో మత్స్యవిభుని వలనను చూపుచు నిట్లనియె.

204 తే. ఇతని యాశ్రయమున మన మెల్ల[1]బ్రదికి, యున్న వారము గావున నుగ్ర రిపుల
[2]పాలువడకుండ విడిపింపఁ బాడి యితని, [3]నెయిదు మెయిదుము రథ[4]రయ
మెసక మెసఁగ.

205 చ. [1]అన[2]వుడు మేను [3]పెంచుచు మహాబలనందనుఁ డప్పుడన్న కి
ట్లను నిదె సాలవృక్షము రయంబున [4]దీన నరాతిసేన డొ
ల్ల [5]నడిచి యీసుశర్ముని బలంబుఁ జలంబును [6]మాన్పి [7]య వ్విరా
టుని విడిపించెదఁ రణపటుత్వము వైరులు పిచ్చలింపఁగన్.

206 తే. నీవుఁ దమ్ములు [1]వొక్కెడ నిలిచి చూచు, చుండుఁ డని పల్కుటయుఁ బుయి
లోట[2]తోడఁ
గీచకారాతిఁ దప్పకచూచి వగుచు, నతనికి కిట్లని [3]చెప్పె ధర్మాత్మజుండు.

207 క. తరువు వెసఁ బెఱికికొని నీ,[1]వురవడిమైఁ గవిసి తేని నుభయబలము న
చ్చెరు[2]వందుచుఁ జూచి వృకో,దరుఁడ వగుట యెఱుఁగకున్నె తద్విధమేలా.

208 వ. కవలు నీకుఁజక్రరక్షకులుగా లోకసామాన్యంబులైన చాప కృపాణ గదాదు
లగు నాయుధంబుల విరోధివధం [1]బాపాదించి వేవేగ విరాటు విడిపింపుము.

---

203 1. నందనుండ – ఆ.వ.వ. 2. తనయు – ఓ.త.ద.ల. 3. గనుంగొని – ద ; నాలోకించి – వ.

204 1. బ్రతికి – ఆ.ఊ.గ.త.వ ; బ్రతుకుచున్న – డ. 2. పాలవడ – చ ; బారి – వ. 3. నేయుమేయుము – అ.గ.వ.శ ; మెరసి విడిపింపు – ఆ. 4. వేగ – ల.

205 1. అనుటయు – ప. 2. విని – వ.ష. 3. వెంచు – ద.వీ. 4. గొంచు – ల. 5. నడచి – ఓ.డ.త.ద ; నణచి – ఊ. 6. మాన్పి – అ.ఆ.ఎ.ఓ.ద.బ.మ.వ. 7. యావిరాటు - కొన్ని ప్రతులు.

206 1. నొక్కట – ఐ.ల.శ ; నొకచోట – త. 2. దొడగి – ల. 3. పలికె – ల.

207 1. వురువడి – అ.ఎ.ఓ.ద.ల.శ. 2. పడినిను – ద.

208 1. బాచరించి – వ.

209 చ. అను పలు కంకుశం[1]బున కి్రయం గుదియించిన నిల్చి భూరుహం
బున దెస వోక మత్తగజపుంగవు చందమునఁ సమీరనం
దనుఁడు శరీర[2]దోళన విధా పరిశోభిత విక్ర మోద్యమం
బున విలసిల్లి యిట్టు లను భ్రూకుటి ఫాల మలంకరింపఁగన్.

210 క. [1]మి పనిచినట్ల [2]చేసెద, [3]నే పారిన వై రిబలము నెల్లను బాహా
టోపమున నోర్చి మత్స్యమ,హీపతి విడిపించి తెచ్చి యిచ్చెద మీకున్.

211 వ. అనిన విని కౌంతేయాగ్రజుండు సంతసిల్లి తమ యంతవట్టునుం [1]గూడుకొని.

—: పాండవులు సుశర్మ నోడించి విరాటుని విడిపించుట :—

సం. 4—32—26

212 తే. తాను మున్నుగ శాత్రవసేనమీఁద, రథము లొక్కటఁ [1]బఱపిరి పృథివి యద్రువ
నుఱక యేచి [2]త్రిగర్తులు [3]నుద్ధతముగఁ, జెలఁగి మార్కొని [4]పొదివి సంకు
లము గాఁగ.

213 క. [1]ఏయుచుఁ [2]బొడుచుచు [3]వ్రేయుచు, [4]డాయుచు [5]నుద్వ ృత్తిఁ [6]దఱు[7]ము
టయుఁ బొడిసేసెఁ వాయు సుతుఁడు [8]రథముల నిరు, [9]వేయిటి [10]రథి రథ్య సూత [11]విత
థంబులుగన్.

---

209 1. బగు — ఆ.త.వ.శ ; బను — వ. 2. దోహళ — ఆ.ఎ.ద ; డోలన — చ.ల.స.

210 1. నీ — ల. 2. నేయుదు — త.వ. 3. నోపార్థివ — ల ; నేపార్థివ — వ.

211 1. గూర్చుకొని — వ.

212 1. బరపించి — ఐ ; బరపినబ్ర — ప ; బఱపెను — వ.స. 2. త్రికర్తలను — ఊ.ద.శ. 3. నురుతరముగ — ద. 4. పొదివిరిసంకులముగ — ఊ.ఐ.గ.వ.వీ.ష ; పొదివె — ద.శ.

213 1. ఏయను — డ.ల. 2. బొడువను — డ.ల ; పొదువుచు — ద. 3. వ్రేయను — డ ; పరుసున — ల ; పాయుచు — ద. 4. డాయను — డ.ల. 5. సద్వ ృత్తి — డ ; దరుముటయు — ద ; దరముటయు — ల. 6. సరుముటయు — డ ; వెసం దర ముటయు — వ ; దరుముటయువెస — వ. 7. సమరతలమున — ద. 8. రయ మున — ల ; రథములు — గ. 9. వేయింటినిరథ్య — ద.వ.స. 10. రథ — ఓ.వ. 11. విహితంబులుగన్ — శ ; వితతంబులుగన్ — వ ; వితథమ్ములుగన్ — ద ; యుతముగ గూల్చెన్ — ల.

214 తే. ఏడు నూఱు [1]రథంబులనేపు [2]మాఁపె, నకులుఁ డప్పుడు మున్నాటి నామ
[3]మడఁచె
నతని యనుజుండు [4]గుంతీసుతాగ్రజుండు, రథిక ముఖ్యుల [5]వేవురఁ బృథివిఁ
గూల్చె.

215 వ. అతండు మఱియును.

216 చ. తఱిమి సుశర్మఁ గిట్టి యతి దారుణ [1]భంగి రణంబుసేయ వాఁ
డుఱక నిశాత సాయకము లొక్క మొగిం[2]బది మేనియందుఁ గ్రి
క్కిఱియఁగఁ [3]జేసి నాలుగిటనేసెఁ దురంగములఁ యుధిష్ఠిరుం
డటి ముటిఁ జంపె సారథిఁ [4]దదశ్వములఁ [5]వరబాణపాణియై.

217 వ. అయ్యవసరంబున మత్స్య మహీ[1]నాథుండు జనితోత్సాహుండై.

218 ఆ. ఆ సుశర్మ తేరి యందున్న ఘనగదా, దండమెత్తికొని యుదగ్ర[1]వృత్తి
జరఠ దేహుఁడయ్యు దరుణ వయస్కున,ట్లవని [2]కుటికి [3]పోయి యతనిఁ ద్రోసె.

219 క. అట్టి సమయమునఁ గరువలి, పట్టి [1]త్రిగర్తేశు రథముపై కుటికి వెసం
బట్టికొని యతనిఁ బెడగే, లగ్గట్టి పెలుచ నార్చెఁ [2]దద్బలము వెల్లగిలన్.

220 వ. ఇట్లు సుశర్మం బరాజితుం జేసినఁ జక్ర రక్షకుం [1]డైన [2]శోణాశ్వుండు
మొదలుగా నాప్త భృత్య వర్గంబు ననుజుండైన సుశర్మ లోనైన బంధు

---

214 1. రథమ్ముల – ద ; రథంబులయేపు – ల. 2. చూపె – చ ; మాపి – వ.
3. మణచె – కొన్ని ప్రతులు. 4. మున్నాటి నరిమిత్రుంచె – త. 5. పెక్కండ్ర – త.

216 1. మెన – ఆ ; లీల – ద. 2. బడి – ప ; బదియింటనేసె – చ. 3. నేసి – వ.
4. రథాశ్వములన్ – ఊ.గ వ ; తదశ్వములుద్ధుర – వ. 5. బటు – ఆ.ఊ.ఐ.ప.
వ.వీ.శ ; బటుఖడ్గ – ఉ.త.వ.

217 1. వల్లభుండు – ద.

218 1. లీల – గ.త.వ. 2. కెఱిగి – బ.స. 3. యప్పుడ – వ.

219 1. సుశర్మ్మని – ఆ.డ. 2. దళము పల్లటిలంగన్ – ఊ ; దళము వెల్లగిలంగన్ – వ.

220 1. డగు–ఆ.ఎ.ఐ.గ.చ.త ; డుఱోణీశ్వరుండు–ఓ. 2. శోణితాస్యుండు – అ.ఊ.గ.త.

జనంబులు నాదిగాఁ గల పరివారం[3]బు [4]పలాయన పరాయణం బగుటయు వెనుకొని యెయిది గోధనవర్గంబు మరల్చి కరి తురగ రథంబులం దలమీటి పొదివి తెచ్చి యన్నపాలికి వచ్చి తాను మున్ను త్రిగర్తేశు రథంబుకడ నిలువ నియోగించియున్న తమ్ములం గూర్చుకొని తమ యంతవట్టును నొక్కట విరాటునకుం బొడసూపిన.

221 క. ఆదరము సంభ్రమంబును, [1]మోదంబును దన మనమున ముప్పిరిగొన నా
భూదయితుఁడు వివిధప్రియ, వాదంబుల గారవించె వారల నెల్లన్.

222 వ. ఇట్లు సంభావించి పాండవాగ్రజు [1]నవలోకించి.

223 క. మానముఁ బ్రాణముఁ గాచితి, దీనికి సరిగాఁగ నీ [1]మదికిఁ బ్రియ మెసఁగం
గా నాకుఁ జేయనయ్యెడు, దాని నెఱుఁగఁగాన మత్పదము గైకొనవే.

224 తే. ఒడలు సిరియును నాకు [1]నీయొసఁగి[2]నవియ, కానఁ [3]దగ సమర్పించెదఁ
గరుణ నీవు
సమ్మతించి [4]యిమ్మత్స్య [5]దేశంబుఁ [6]గావు, పంచి పనిగొని నన్ను రక్షించి
కొనుము.

225 వ. అనిన విని యజాతశత్రుం డతని కిట్లనియె.

226 చ. మనుజ వరేణ్య [1]నావలని మన్నన యట్టిదకాదె శత్రు మ
ర్దన మొనరించి మత్స్య నగరంబున కుత్సవ ముల్లసిల్ల నీ
చనుటయ నాకుఁ జేజమును సంపదయుం గరిమంబుఁ గాక యి
ట్లునఁ దగునయ్య [2]యే నిచట నైనది యేటిది యింత యేటికిన్.

---

3. బులు - ఆ. 4. పలాయనంబగుటయు — ఆ.

221 1. మోదము దనమనమునందు — ఆ.వ.

222 1. నాలోకించి — అ.ఊ.త.వ.వీ.

223 1. మదింబ్రియ - వ.

224 1. నీ వొసగి — అ.ఆ.ఎ.గ.ద.ల.శ. 2. నవియుగాన — ఎ; నదియ — ఆ.ఐ.ఓ. చ.వ.శ; నట్టివి — ద. 3. నీకు నమర్చియుంచెదఁ గరుణ నీవు—స. 4. యీమత్స్య — ఆ.త. 5. దేశమ్ము — ఎ.ద.వ. 6. గొనుము — ఓ.వ.

226 1. నా కొలది — వ; నీ వలని (న) — వ. 2. యీవి - వీ.స.

227 క. అను పలుకులకును విస్మయ,మును [1]సంతోషమును జిత్తమునఁ బెనఁగొన నా
జనపతి ధర్మతనూభవుఁ, గనుఁగొని యిట్లనియె మఱియు [2]గౌరవ మెసఁగన్

228 క. ఉప[1]కారమె [2]బంటుతనమె, కృపయొ పెంపో సమగ్ర కీర్తి [3]ప్రియమో
రిపు దుస్సహమగు నీరణ, నిపుణతకుం గారణంబు నెయ్యమె [4]యెఱుఁగన్

229 ఉ. మంటయుఁ బోని శాత్రవ సమాజము [1]నించుక యేని శంక లే
కంటఁగఁ దాఁకి [2]వెండి తెగటార్చె మహోద్భుత [3]శక్తి[4]శాలి యీ
వంటల [5]వాని చేసిన యవార్య పరాక్రమ మొండుచోటులం
గంటిమె వింటిమే [6]యితఁడ [7]కాఁడె వెస [8]గెలిపించె నన్ననిన్.

230 క. కంధరములు దెగితలలు వ,సుంధర నతిపక్వ తాల సుభగఫలాళీ
బంధురత [1]రాలు దామ,గ్రంథి పగఱమీఁదఁ గినిసి కవిసిన యెడలన్.

231 క. ఎక్కడజూచినఁదావై, యక్కజమగు [1]కడిమికలిమి నరిసేనఁ గరం
బు[2]క్కఱఁ దంత్రీపాలుం, డొక్కడ [3]పొలియించె నీ రణోత్సాహమునన్.

232 క. ఈ నలువురు తక్కఁగ మన,సేనల నొక్కరునినైన [1]జేర్పడని భటుం
గానం [2]జెలికెడరైనం, బూని తగులు నతఁడచూవె పురుషుం డెందున్.

---

227 1. సంతోషంబు - ద.శ ; సంతోషంబునాత్మ ముప్పిరిగొనగా - ల.స. 2. గారవ – ఆ.ఱి.ఎ.ద.బ.మ.వ.

228 1. కృతియొ – వ. 2. సాహసమో – చ. 3. ప్రదమో - అ.ఆ.ఱి.వ. 4. జెపుమా - ద.

229 1. నెల్లనొకింత - ల. 2. వేగ - ల.స ; చెండి - శ.ష.స. 3. శార్య – ఎ. 4. వాలి - వ. 5. వాడుసేసిన – కొన్ని ప్రతులు. 6. యితడె - ట.ల. 7. కారణమై గెలి - ద. 8. విడిపించె - ఆ.ల.వీ.శ.స.

230 1. మెరయ - ఆ ; దాల్చు - వ.

231 1. బలిమి – ద. 2. క్కణగ – గ. 3. పొదలించె – ఏ.గ.చ.ద.శ.ష.స ; విహరించె – ల ; పొడవణచె – త.

232 1. జేడ్వడని – ఆ.ఱి.ఎ.ట.గ. 2. బడియెందైనం – గ ; జెలికినెడ – ఉ.ఎ.వ.

233 ఉ. కావున మీకు [1]దంతి హయ కాంచన రత్న విభూషణంబులుఁ
దేవనితంబినీజన సదృశ మృగాక్షులు నాదిగాఁగ నా
నావిధ వై భవంబులు మనంబుల వాంఛలకుం దగంగ [2]నీ
కేవిధి నీఁగువాఁడ ఋణ మెయ్యది యేనియు వేఁడుఁడిచ్చెదన్.

234 క. అనవుడుఁ బాండుతనూభవు, లనఘా యిట్లెంతయుం బ్రియంబున సంభా
వన సేసితి మాకిది యా, ధనము వడయుదానికంటెఁ దక్కువె చెపుమా.

—: ధర్మరాజు సుశర్మను సపరివారంబుగా విడిపించుట :—

* సం. 4—32—46

235 వ. మమ్మెఱవుగాఁ దలంచి యియ్యెడ నిట్టట్టున వలవదు పురంబున కరిగి
యయ్యెడ నీకెట్లు ప్రియం బట్లు మన్నింపు మని రందుఁ గంకుండు మఱీయు
నిట్లనియె.

236 క. తగనొక్కటి వేఁడెదనిను, జగతీశ్వర యిచ్చుటొప్పు సరథగజాశ్వం
బుగ విడిచి పుచ్చు మిప్పుడ, త్రిగర్తపతి నిదియ నాకుఁ బ్రియ మెబ్భంగిన్.

237 వ. మన నగరంబునకు [1]జంఘాలురం బంపుము పురంబున వారలువోయి భవ
ద్విజయ ఘోషం బాచరించి శోభనధ్వజోన్నయనంబును మంగళతూర్య
[2]నాదంబులును బరస్పర గంధ సలిల సేచనంబులును గీతవాద్య [3]నృత్తంబు
లును నాదిగాఁగల వివిధ శుభాచారంబులం బ్రవర్తింప నియోగింప వలయు
ననిన విరాటుండును బనిచినం [4]గాలరులు వేగునంతకు వీటికిం జని గెలుపు
ప్రకటించి పట్టణాలం[5]కరణ ప్రముఖ నిఖిలభద్ర విధానంబులు చేయించి రిట
పాండవులును [6]మత్స్య[7]మహీవల్లభుండును సమస్త సేనాసమేతులై విభవం

---

233 1. ఘట — ఊ. 2. మీ — కొన్ని ప్రతులు.

* భండార్కరు ప్రతియందు కాన్పించదు. చిత్రశాలా ప్రతియందు మాత్రము కలదు. (33 వ అధ్యాయము. విరాట.)

237 1. జనగాలువురంబను — ఉ; గాలరుల — ఊ. 2. వాదనంబును — ఓ; ఘోషంబును — ద. 3. నృత్యంబును — కొన్ని ప్రతులు. 4. చారులేఁగు — శ.ష. 5. కార — త.ద.ల. 6. విరాటుండును — ఉ. 7. భూవల్లభుండు — ఊ.ఎ.గ.త.ద.

బెసఁగ విలసిల్లుచు లజ్జావనతాననుం డగు సుశర్మ [8]సపరిచ్ఛదంబుగా విడిచి పుచ్చి గుత్తులకొలందికిఁ గృత్తంబులయి పడి యున్న పాదంబుల వలనం [9]గెందలిరుల సెజ్జల చందంబులగు చోట్లును దునిసిచిక్కువడియున్న యూరు కాండంబుల వలన మదగజంబులు సొచ్చిన కదలీ వనంబు[10]లుం బోని యెడ లును బ్రోవులు గొనియున్న పేర్మివులవలన లావుగల యంచపిండు పేరాఁ కలి నటిమిటిం బెటికినఁ [11]గుఱుకులు గట్టిన మృణాళ నాళంబుల నొప్పు కమలా[12]కరోద్దేశంబులఁ గేరిణిసేయు ప్రదేశంబులును నంగుళీయకరుచు లడర [13]నెటిం జాఁగి పడియున్న బాహుదండంబుల వలన నురగ నివాసంబుల ననుకరించు తలంబులును గీలాలజాలంబులపయిం దేలుచు వవ్వినట్లున్న శిరం బులవలన వికచారవింద[14]దీర్ఘికల విడంబించు కావులును నవయవ భేవంబు [15]లడంగునట్లుగాఁ దుత్తునియలై పడియున్న గాత్రంబుల వలనం గృతాంత మహానసశాలలపగి[16]ది నొప్పునట్లును గల పొలికలను గలయం గనుంగొనుచు వెడలి [17]చంద్రికాసుందరం బగునొక్క నైకతస్థలంబున [18]నారాతి[19]వుచ్చి రని చెప్పిన విని మఱునాఁటి వృత్తాంతం బెట్లయ్యెనో యని సాదరంబుగా ... [20]నవలోకించిన.

238 చ. అపరిమిత ప్రకార వినిరస్త సమస్త వికార షట్ప్రమా
ణ పరమదూర గాఢ [1]భజనక్రమ గత్యను [2]భావ్య [3]పార దే
వ పితృ[4]పథ[5]ప్రవర్తన వివర్జన నిర్మలచిత్త [6]చోర [7]శాం
తి పరమహోత్మ సంసరణ తీర నిరంజన భక్తరంజనా.

---

8. సపరివారంబుగా – చ.త.వ.శ.ష; సపరిచ్ఛేదంబుగా – గ.ద.వ.ల; పరికర సహితంబుగా – ఎ. 9. కెందావివిరుల – ఎ; కెందమ్మివిరుల – గ.ద. 10. లబోలిన – ఆ; నుంబోని – ద. 11. గుదురులుం – గ; గుమురులు – ఆ. 12. కరంబులన్ – ఆ.వ. 13. నెటిసాఁగి – వీ.ష; నెటిజాటి – వ. 14. చారువికుద్ధ దీర్ఘికల – డ.వ. 15. లణంగు – కొన్ని ప్రతులు. 16. దింగలపట్లును – చ; దిందలంపజాలు – ఆ. 17. చంద్రకాంత – గ.ల. 18. నాటి – ఎ. 19. వసియించి పుచ్చిరని చెప్పిన – ఓ. 20. నడిగిన – ఆ.ఊ.వ.

238 1. భుజవి – ఓ. 2. భవ్య – ఉ.శ; భాగ్య – వ. 3. సార – ఆ ఉ.ఎ. గ.చ.ద.వీ.శ.ష. 4. పద – ఓ.వీ. 5. ప్రవర్ధన – ఓ. 6. బోధ – ఓ.త.వ. 7. కాంతి – వ.శ.

239 క. విజ్ఞానానంద రసా, భిజ్ఞ హృదయ కమల [1]హంస భీమ దురిత మ
ర్మజ్ఞ వివిధాభిధానా, యజ్ఞాత్మకరూప నిశ్చ లావ్యయ [2]దీపా.

240 మాలిని. తిర్జగదవననిత్యకీర్జనోద్య త్పర్జమో దా
రజనిచర విధూ తారంభ లీలా వినోదా
భజన నిరత [1]సౌఖ్య [2]పార్జిప్తి జాగర్త్పర్జసాదా
నిజతను విభవతోన్మీల నాచ్ఛిన్న [3]నాదా.

గద్యము. ఇది శ్రీమదుభయకవి మిత్ర కొమ్మనామాత్య పుత్ర
బుధారాధన విరాజి తిక్కన సోమయాజి పరిణీతం బయిన
శ్రీ మహా భారతంబున విరాట పర్వంబు నందుఁ
ద్వి తీ యా శ్వా స ము.

---

239 1. భృంగ – ఆ. 2. రూపా – ఓ.త.ద.

240 1. సౌఖ్యా – ఓ.ద.ల. 2. పార్థితా – శ; ప్రాప్త – ద. 3. ధారా – ఆ.

శ్రీ మదాంధ్ర మహాభారతము

విరాటపర్వము – చతుర్థాశ్వాసము

1 శ్రీమదరేఖ విషాద వి,రా మాహిత గాఢశమ ధురా నిర్భర ని
ష్ఠా మర్దిత వివిధ వికా,రామల చేతోనివాస హరిహరనాథా.

—: ఉత్తర గోగ్రహణము :—

సం. 4—33—1.

2 వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె.

3 క. సూర్యోదయావసరమున, దుర్యోధను బలము ప్రబల దోర్బల లీలా
ధుర్యగతి నడచె భీష్మా,చార్య రవి సుతాది యోధ సంఘోద్భటమై.

4 వ. ఇట్లు నడచి మత్స్యనగరంబున కనతిదూరంబున విరాటు పశుగణంబులం
బొదివె నట్టియెడ ప్రుక్కడి మూఁకలు సని యొక్కడెక్కడ యని తల
పడినం గృపాశ్వత్థామ శకుని దుశ్శాసన కర్ణ వికర్ణ దుర్ముఖ ప్రముఖ రథిక
జనంబులు గోపాలవర్గంబు ననర్గళ ప్రసారంబగు శరాసారంబునం గప్పినం
గని కౌరవబలం బగుట యెఱింగి [1]బెగ్గలించి గవాధ్యక్షుండు రథంబు
దోలికొని యాక్రోశించుచుం బురంబున కరుగుదెంచి రాజమందిర
ద్వారంబుఁ జొచ్చి రథావతరణంబు సేసి యంతఃపురంబున నున్న భూమిం
జయుం గాంచి ససంభ్రమంబుగా నిట్లనియె.

5 మ. ధరణీచక్రము సంచలింపఁగ సముద్ధ్వాంతంబులై ప్రక్కునం
గురుసైన్యంబులు వచ్చి ముట్టికొనియెఁ గోవర్గముఁ వేగమై
మరలం దెచ్చుటకుం గడంగుము రిపుశ్మాపాలలోకంబు నీ
శరజాలంబులపాలు సేయుము భుజోత్సాహంబు [1]శోభిల్లఁగన్.

---

4 1. బెగ్గలం బగ్గలింపగ – శర.స.

5 1. సంధిల్లఁగన్ – ఉ.ఓ.ల.వీ.శ.ష.

6 ఆ. తేరుఁ బూన్పఁ బంపు తెప్పింపు దృఢతను, త్రాణ ముగ్రచాప బాణపూర్ణ
తూణ ఘనగదాసి తోమర చక్రాదు, లనువుగా నొనర్పు మతి రయమున.

7 చ. విరటుఁడు నిన్ను నెప్డుఁ బదివేవుర ముందటఁ జెప్పు బాహువి
స్ఫురితుఁడు శౌర్యశాలి [1]కులభూతి విశేష విధాయకుండు భూ
భరణ విశారదుండు జన భవ్యతపః ఫల సంభవుండు [2]కా
తర పరిరక్షకుం డనుచు దానికి నీడుగఁ జేయు మిత్తఱిన్.

8 క. అని కాంతాజనములలోఁ, దను నగ్గించుటయుఁ బొంగి దర్పోద్ధతి ని
ట్లను నుత్తరుండు దన మన,ముల సంగర కౌతుకంబు ముడి[1]వడుచుండన్.

—: భూమింజయుండు గోవుల విడిపింపఁ గౌరవులతోఁ బోరుటకుఁ బోనెన్నుట :—

సం. 4—34—1.

9 ఉ. [1]ఎత్తునఁ గొందుఁ గౌరవుల నెల్లను మార్కొ[2]నిరేని గోవులం
దెత్తు ముహూర్తమాత్రమునఁ దేరికి సారథి లేమిఁ జేసి నా
చిత్తమునన్ విచారదశ చెందెడు నెవ్వఁడు గల్గునొక్కొ నా
కిత్తఱి నేఁగదా కడప నెంతయు నేర్తు [3]రథం బనం బురిన్.

10 క. తగుసారథి [1]దొరకొనినం, బగతుర [2]భంజించు నెంతపని కదుపుల ద
వ్వుఁగఁ గొని పోదురొకో [3]యి, ట్లగునె కలండేని సూతు నరయుం డెందున్.

11 చ. కురుపతి భీష్మ కర్ణ కృపకుంభజ ముఖ్యులు [1]మత్స ముద్యమ
స్ఫురణము చూచి పార్థుఁడను బుద్ధిఁ గలంగఁగ [2]బెట్టు గిట్టి సం
గర[3]మున నోర్చి యేఁబసులఁ గ్రమ్మఱఁ దేరకయున్న నన్ను భూ
వరుఁడు సుహృజ్జనంబుఁ బరివారముఁ జిత్తములందు మెత్తురే.

---

7 1. గుణభూతి — ప.వ ; కులభూష — ల. 2. సాదర - వ.

8 1. గొను — వ.

9 1. ఎత్తెల — ఓ.చ.బ.ప.స.సూ ; ఎత్తల — ప.వ ; ఎత్తుర — ల ; ఎత్తెర — ఆ;ఊ.గ.వ ; ఎత్తర — స ; ఇత్తెర — ద.న.మ. 2. యేను — న.శ ; ఱేని — సం ; యేచి — త. 3. రథంబునాపురిన్ — ఆ.ఉ.వీ.ష.స ; రథంబు నీపురిన్ — స.

10 1. దొరికినను — వ. 2. నిర్జించు — వ.స ; సాధించు — బ.వ.స. 3. యిట్లగునే కలఁడేని సూతుఁ డర్వ్ఞాడునాకున్ - వ.స.

11 1. మద్భుజాబల — బ.వ.స. 2. బిట్టు — వ 3. మొనరించి గోవులనుగాఢ జవంబునఁ దేలకున్న — వ.

12 వ. అనునప్పుడు తత్ప్రదేశంబున నునికిం జేసి.

13 క. విని ద్రుపదధరణిపతినం, దన [1]సామర్షాపహాస తరళహృదయయై
చని [2]తద్వృత్తాంతము మె, త్తని పలుకులఁ జెప్పె నింద్ర తనయుని తోడన్.

14 వ. అతండు నజ్ఞాతవాస వత్సరం బతీతంబగుట నిరూపించి పాంచాలి కిట్లనియె నీవుపోయి వారలతో నిట్లనుము మన బృహన్నలకు సారథ్యంబు సేయు సామర్థ్యంబు గలదు దొల్లి ఖాండవ దహనంబునం బాండవ మధ్యమునకు సారథియై యతని చిత్తంబు వడసె మఱియుఁ బెక్కెడలం దదీయం బగు రథంబు గడపఁదానయై యుండు నేను నెఱుంగుదుం దత్సాహాయ్యంబునం గురు సైన్యంబుల జయింప వచ్చుటకు సంశయంబు వలదనుము వారేమని రేని మఱియుందగ నాడి నన్నుంబిలిపించునట్టి తెఱంగు గావింపుమన నట్లు చేయుదునని సైరంధ్రి యుత్తరయున్న యెడకుంబోయి.

15 చ. జనపతి నందనుండు తగు సారథి నారయుచున్న వాఁడెఱిం
గినపని సెప్పఁగా వలయుఁ గ్రీడి మనంబున మెచ్చు నట్టినే
ర్పును భుజశక్తియుం గలిగి రూఢికి వెక్కిన సూతవృత్తియై
నని సడిసన్న యేడ్తెఱ బృహన్నలకుం గల దంబుజాననా.

16 తే. అర్జునునకు ఖాండవ దహనాదులై న, విక్రమములా[1] బృహన్నల వెరవులావు
గాదె జయమొనరించె లోకంబులెఱుఁగ, నువిద దీని నెఱింగింత ముత్తరునకు.

17 క. అని యమ్మదితయుఁదానును, జని యతనికి నత్తెఱంగు సముచితముగఁ జె
ప్పిన నక్కుమారవరుఁడి, ట్లనియెం బాంచాలి తోడ నల్లన నగుచున్.

---

13 1. యప్పుడు సాధుహార్షతరళ – వ; సాహర్ష ప్రసాదతరళనయనయై – ల. ఇచ్చట మూలమిట్లున్నది.

"తస్య తద్వచనం శ్రుత్వా స్మ్రిషు చాత్మప్రశంసనమ్
నామర్ష యత పాంచాలీ బీభత్సోః పరికీర్తనమ్"

కుంభకోణం ప్రతి. 4-38-12. 2. తద్వృత్తాంతంబు నతని పలుకుల – ఉ.ఓ.గ.ద. న.ప.వ.శ.ష.స; తద్వృత్తాంతము నాతని పలుకుల – ఎ.మ.వ.వీ.

16 1. లీ – ప.వ.స; లు – ఆ.చ.ద.ల.

18 తే. అకట సైరంధ్రి [1]నన్ను నిట్లాలిగొనఁగ
నేల చక్కఁగఁ గనువిచ్చియేను బేడిఁ
జూడ రోయుదు రణమున సూతకృత్య
భరముఁ దాల్చుట కెమ్మెయిఁ బనుచువాఁడ.

19 వ. అదియునుంగాక.

20 చ. కురుబల మేఁగు [1]దెంచెనఁట గోవుల [2]బిట్టఱఁ బట్ట దానిపైఁ
బరికొని శౌర్య సంపదయు బాహుబలంబును జూపఁబూని యే
నరిగెద నట్లె తేరికి బృహన్నల సారథియైన [3]దీని న
వ్వారె పురిలోన నింతకఱవా రథచోదకు లింత యేటికిన్.

21 వ. అనిన విని సైరంధ్రి యతని కిట్లనియె.

22 ఉ. కౌరవసేన గాదు త్రిజగంబులు నొక్కట [1]నెత్తి వచ్చినం
దేరు బృహన్నలా వశగతిం [2]జరియించిన గెల్వవచ్చుఁ ద
ద్వీర గుణంబు [3]సొంపు పృథివీవరనందన మున్నెఱుంగుదుం
గారణజన్మమై తను వికారము వచ్చినఁ బెంపు దప్పునే.

23 వ. అనవుడు.

24 క. మనమురియాడుచు నుండఁగఁ, దనకొరులప్పటికి లేమి ధరణీశ్వరనం
దనుఁడు బృహన్నలఁ బిలువం, బనుచుట కొడఁబడినపలుకు వలుకుటయుఁదగన్.

25 వ. సైరంధ్రిదెసఁ గనుంగొని యేనుబోయి తోడ్కొని వచ్చెదనని పూని.

---

18 1. నన్నిట్టులలరికొనగ – ల ; నన్నిట్టులానికొనగ – వ ; నన్నుయాలాడికొనగ – వ; నన్నిట్టులాలికొనగ – వ ; యిట్లునన్నాలికొనగ – వ ; నన్ను నిట్లాడికొనగ – వ ; నన్ను నిట్లాడ నీకునేల – డ.

20 1. దెంచునఁట – ద.ల. 2. బిట్టఱఁబెట్ట – సూ ; బిట్టలఁబట్ట – సూ. 3. దీన – ఊ డ.వ ; నన్ను – ఎ.

22 1. యెత్తి – కొన్ని ప్రతులు. 2. జననిచ్చిన – ప.వ. 3 పెంపు – డ.ల.

26 సీ. అడుగులనునుఁగాంతి నయ్యెడ పద్మరాగంబుల నెలకట్టు కరణినొప్పఁ
[1]బాలిండ్లు [2]దనువెడ వ్రాలింపఁ జెన్నొందునపుడుఁ గౌఁదీఁగె యల్లాడుచుండఁ
[3]దటి వేచి వెనువెంటఁదగులు కామాంధకారములీలఁ [4]గ్రొవ్వెద కొమరుమిగులఁ
గర్ణభూషణ మౌక్తిక[5]ప్రభా డోలన మిళణ[6]దీప్తుల నినుమడింప
తే. నందియల [7]మొరపంబున కరుగుదెంచి, ప్రోదిరాయంచరయమునఁబోవునవ్వి
ధంబు దగ నభ్యసించు చందమునఁదోన, చనఁగ నుత్తర నర్తనశాల కరిగె,

27 ఆ. మెఱుఁగు [1]మొగిలుసొచ్చు తెఱఁగున నాట్యమం
దిరము సొచ్చి తనదు గురువుకడకు
నరిగి నెమ్మినిట్టులను నింతి[2]ప్రార్థనా
వినయ సంభ్రమములు పెనఁగొనంగ.

28 క. ఇచ్చట నొకకయ్యంబునఁ, జెచ్చె మదీయాగ్రజన్మసారథి తగువాఁ
డెచ్చోట లేమి నాతం, డచ్చుపఱుపఁ డయ్యె నీక్రియకు నొండొకనిన్.

29 వ. అది యట్లుండె నేఁడు కౌరవులు పసులం బట్టిరని కూయి వచ్చిన నన్న
సన్నద్ధుఁడై వెనుకందగుల సమకట్టి సారథ్యంబు సేయువాఁడు లేమికి
విషాదంబు నొందిన నీకందువ సైరంధ్రి సెప్పినం బ్రియంబంది నిన్నుఁ
దోడ్తెర నన్నుఁబనిచిన నేనును నీపాల నాకుఁ జనవు గలుగుటంజేసి యెల్ల
విధంబులం దెత్తునని పూనివచ్చితి నీవును నా పలుకులు కుఱుచసేయక నీ
వెంపునుం బ్రకటంబుగా నయ్యుత్తరకుమారునకు రథంబు గడప నియ్య
కొని యియ్యాపదఁ దలఁగవలయు నిట్లొడంబడక తక్కుట నావలని
వాత్సల్యంబు గొఱంత పఱచుట యనిన నమ్మ్రొద్దియ పలుకులు ముద్దుసేసి.

---

26 1. పాలిండ్ల – న.స. 2. తనువెద – వ ; తనువెద – గ.ష.స. 3. వ్రేగై నవేనలి (అలివేణి) వెనువెంటదగులు కామాంధకారము లీలనతిశయిల్ల – వ.స ; తనుగొని–వ ; తరికొని – ల. 4. క్రొమ్మ్రొడి – అ.ఇ.ఊ.ఏ.గ.న.వ ; క్రొవ్వేణి – ఆ.ఓ.చ.డ. 5. ప్రభాందోళన – ఆ.ఏ.జ.డ.ద.ప.వ ; ప్రభాజాల సమీళణ – ల. 6. రోచుల – ఊ.ఐ.గ.న.వ. 7. మ్రోతనెపమున నరుగుదెంచి – ప ; మ్రోతరవమున – వ ; మ్రోయు రవమున – అ.

27 1. మొగులు – పెక్కు ప్రతులు ; మెరసినట్టి తెరగున – న. 2. ప్రార్థన – పెక్కు ప్రతులు.

30 క. నగుచు బృహన్నల యిట్లను, జగదీశ్వరపుత్రి నాకు సారథ్యము నే
ర్పు గలదె నీ మాటకునే, మిగులంగా వెఱతుఁ [1]బొదము మీఁ దట్లుండెన్.

31 క. భవదీయ ప్రార్థనచేఁ, దివిరి పరమదుష్కరములు దీర్చియయిన ను
త్సవ మొనరించెద సార,థ్య విధం బొకఁ డనఁగనేల యంబుజవదనా.

32 వ. అనుచు సంగీత నిలయంబు వెలువడి సలీలంబుగా మెత్త మెత్తన నడతెంచు
మత్తకుండాలంబునుంబోలె.

—: ఉత్తరుఁడు బృహన్నలను దనకు సారథిగాఁ జేసికొనుట :—

సం. 4—35—10.

33 తే. [1]అరుగుదెంచు బృహన్నల నంత నంతఁ, గని నృపాల సుతుండను గారవమున
గౌరవులతోడఁ గయ్యంబు గలిగెనాకుఁ,గడఁగినేఁడు రథ మ్మివు గడపవలయు.

34 క. [1]వేరమ్మ మైమఱువుఁ దొడి, తేరెక్కుము దప్పఁగ్రుంకఁ దీఱదు నీకుఁ
సైరంధ్రి సెప్పె నీ దగు, [2]బీరమ్మును బెంపు లావు [3]వెరవును మాకున్.

35 చ. అనుటయు నాట పాట గల [1]యప్పటికిఁ ననుఁ గోరి పిల్వ బం
చినఁ ధగుఁ గాక సంగరము సేఁతకు సారథి గమ్మ [2]రమ్మ నీ
వను టుచితంబె యెల్లెడల నారసి బాహు బలాఢ్యుఁడైన యొ
క్కని రథ మేఁ డ్తెఱుం గడపఁగా నియమింపుము రాజనందనా.

---

30 1. పోదు మిదెట్లుండెన్ — శ.ష.స ; కాక మిదెట్లుండెన్ - వ ; పదుము మిదెట్లుం డున్ — ఏ.

33 1. ఈ పద్యమునకు మాఱుగా న, స ప్రతులందు ఆట వెలది కనిపించు చున్నది.
ఆ. అరుగుదెంచు నా బృహన్నల నంతంత, గని నృపాల సుతుఁడు గా(గౌ)రవమునఁ
గౌరవులకు నాకుఁ గయ్యంబు గలిగెను(గలదీవు), గడఁగినేఁడు రథము గడపవలయు —
న.స. పెక్కు ప్రతులందు పై తేటగీతి యందలి 3,4 పాదములకు మాఱుగా ఆట
వెలది పాదములు కన్పించు చున్నవి.

34 1. లేరమ్మ — న ; ధీరత — ఆ.ఊ ; నేరవు - వ. 2. వీరంబును — పెక్కు ప్రతులు ;
వీరత్వము బాహు బలము — వ.స. 3. వెరవుగ - వ.

35 1. యప్పనికిన్ నను — ఒ.ల ; యప్పుడు నన్నిటు — ఇ.గ. 2. లెమ్ము—వ.వీ.శ.ష.

36 వ. అనిన విని వై రాటి కిరీటి కిట్లనియె.

37 ఉ. భాండవ మేర్చునప్పుడు తగఁ రథచోదకవృత్తి సల్పి యా
ఖండలసూతికిఁ జయముగల్గ నొనర్చిన [1]యట్టి బుద్ధియుఁ
దండితనంబు [2]నియెడన తక్కినె నా దెస మైత్రి [3]పెన్పు మిం
కొం డొకమాట దక్కుము రణోత్సహనం బొనరింపు గ్రక్కునన్.

38 తే. [1]అనిన నాతని మాటకు నడ్డమాడ, వెఱచినట్టి తెఱంగు భావించి యల్ల
నియ్యకొనుటయు నమ్మను జేంద్రసుతుఁడు,దృఢతనుత్రాణమతనికిఁ దేరఁబనిచె.

39 క. తెప్పించి యొడుగు మీవని, యొప్పించిన నిట్టు నట్టు [1]నొఱవలుగా మైఁ
గప్పికొని యా బృహన్నల, యప్పుడు [2]నగుపించె నచటి యబలా జనమున్.

40 క. ఉత్తరుఁడు సత్వరంబుగఁ, దత్తనువున మఱువు [1]దొడిగి తాను[2]ను హృద్యో
దాత్తం బగు [3]కంకటమిడి, చిత్తము పసిఁ గ్రమ్మఱింపఁ జిడిముడి పడఁగన్.

41 వ. బృహన్నల నవలోకించి.

42 క. హయములఁబూన్పము రథమున,రయమున సిడమెత్తుమిపుడ రావలయునుగో
చయము గొని యస్మదీయ వి,జయమభినందింపఁ బురముజను లెదురుకొనన్.

43 తే. అనిన నీవేమి పనిచిన నట్లచేయ, వలయు నీవున్న యెడ నుండవలయు నీవు
సన్న దెసఁ జనవలయునా శక్తి యెఱిఁగి,పంచిపనిగొని కడిమిమైఁబగఱ గెలుము.

44 వ. అని పలుకుచు మనంబున ముదం బొదవ నా ధనంజయుండు.

---

37 1. యత్తెరంగునీ, కుండు నటంచు మానిని సమున్నతి పెద్దగఁ జెప్పినప్పుడున్ – వ.
2. లియ్యెడ – వ ; నియ్యెడ – కొని ప్రతులు ; నయ్యెడ – కొన్ని ప్రతులు ; నెయ్యెడ – వ. 3. పెంపు – పెక్కు ప్రతులు.

38 1. కడిమినెఱ్ఱైన నరదంబు గడుపవలయు నంచు బల్కిన నతడు భావించి యట్ల – వ.

39 1. నొరుగులు – డ.త.న.వ.శ ; నొరుపులు – చ.ద ; నొరువులు – ఉ.ఒ.వ ; నొరగాద నమై – వ. 2. నగియించె – ఏ.ఐ.ద.ల.వీ.స ; నగిపించె – వ. శర.స.సూ ; నవ్వించె– ఉ.ఊ.చ.

40 1. దొడిపి – ఉ.ఎ.స. 2. సుహృద్యో – ఆ.డ.వ. 3. కత్తళ – ఉ.ఐ.

45 క. కాంచనమాలాలంకృత, చంచత్తనులీల మెఱయ జవనాశ్వములం
బూంచి రథంబున మణిమయ, పంచానన కేతువెత్తె బంధుర [1]భంగిన్.

46 వ. ఇట్లు సన్నాహంబు మెఱసిన సారథిం జూచి యుత్తరయుం జెలులు నిట్లనిరి.

47 క. కురువీరుల గెలిచి తదం, బరములలోఁ జిత్రవర్ణ భాసురములుగాఁ
దర మెటిఁగి లోచనోత్సవ, కరములుగా బొమ్మపొత్తి కలకుం దెండీ.

48 క. అనుడు బృహన్నల యిట్లను, జనపాలక నందనుండు [1]జయలక్ష్మిం జే
కొను నఁట చీరలు దెచ్చుట, పనియే యటు సూడుఁ డెల్ల భంగులఁ దెత్తున్.

49 వ. అనుచు ధనుస్తూణీర కృపాణ ముద్గరాది వివిధ సాధనంబులు రథంబు పైఁ
బదిలంబుగా నిడి నొగలెక్కి పగ్గంబుల స్రుక్కి సక్కంజేయ నుత్తరుండును
బసులం బట్టిన దెస గోపాలకు నడిగిన వాఁడు పితృవణంబు వలనని చెప్పిన
వినుచు రథారోహణంబు సేసి వెడలి పౌర వృద్ధ పుణ్యాంగనా భూసుర
సమూహంబులు బృహన్నలం జూచి తొల్లి ఖాండవ దహనంబున నర్జునునకు
నీ కతంబున నయిన మాంగల్యం బెట్టి దట్టిద భవత్సాహాయ్యంబున భూమిం
జయున కయ్యెడు మని దీవించి సేసలు సల్లం బురంబు నిర్గమించి నిరర్గళ
పరాక్రముం డయిన యా ఫల్గును నైపుణంబున వల్గదశ్వం బగు రథంబు
రయంబునకు మెచ్చుచుం బరేతనిలయప్రాంత ప్రదేశంబు సేరం జని.

50 సీ. అభినవజలధరశ్యామంబు లగునెడ లాకుజొంపంబుల ననుకరింప
సాంధ్యరాగోపమచ్ఛాయంబులగుపట్లు కిసలయోత్కరములఁ గ్రేణిసేయ
రాజమరాళ గౌరములగుచోటులు తఱుచుఁబూఁబొదలచందబు నొంద
హరిద్రరుచి సమానాకృతులగు [1]తావు లడరెడు [2]పుప్పొడులట్లు మెఱయఁ

తే. గలయ [3]నెగసి ధరాధూళి లలితవనము
దివికి [4]నలిఁగాఁపువోయెడు తెఱఁగు [5]దాల్ప

---

45 1. ఫణతిన్ — అపం. కవి. గు.

48 1. జయలక్ష్మినిజేకొనినన్ — న ; జయలక్ష్మినిజేకొనుటయు — ఇ.ఊ ; జయలక్ష్మిని జే
కొనుడే — స.

50 1. తావు - వ. 2. పుప్పొళ్ళయట్లు — కొన్ని ప్రతులు. 3. బెరసి — ఆ.ఊ.ఓ.డ.ద.న.
బ.వ ; నెరసి — ఏ.ఒ.గ.ట.శ. 4. నరిగాపు — పెక్కు ప్రతులు. 5. దోప — న.ల.

గోగణము [6]ముంగలిగనేల గోడివడఁగ
నడుచు కౌరవ రాజసై న్యంబుఁగనియె

—: ఉత్తరుఁడు కురుసైన్యంబు గనుంగొని భయభ్రాంతుండగుట :—

సం. 4-36-8.

51 క. కని యుత్తరుండు గరుపా, టినమేనును దలఁకుమనము టిచ్చవడినచూ
పునుసై తోట్రుపడుచు ని,ట్లనియె దిగులు సొచ్చి యాబృహన్నలతోడన్.

52 శా. భీష్మద్రోణ కృపాది ధన్వినికరాభీలంబు దుర్యోధన
గ్రీష్మాదిత్య పటుప్రతాప విసరాకీర్ణంబు శస్త్రాస్త్రజా
లోష్మాస్కార చతుర్విధోజ్జ్వల బలాత్యుగ్రం బుదగ్రధ్వజా
ర్చిష్మత్తా కలితంబు సై న్యమిదియేఁ జేరంగ శక్తుండనే.

53 క. అకృతాస్త్రుఁడ బాలుఁడఁ గా, ర్ముకవిద్యాప్రౌఢిమై నిరూఢులయిన యీ
శకుని జయద్రథ దుర్ముఖ, వికర్ణకర్ణాది యోధవీరుల కెదురే.

54 క. ఇట్టగుటెఱుఁగక వచ్చితి, మెట్టొకో మనభంగి వీరలిందఱును గడున్
బెట్టిదులు మనకు మార్కొను, నట్టికొలఁది గాదు భీతియడరెడుఁదోడ్తోన్.

55 ఉ. కౌరవసేనఁజూచి వడఁకందొడఁగెఁ మదితోనమేను నీ
వూరకపోవుచున్క యిది యొప్పునె యిప్పటిభంగిఁ జూచిన
న్వీరల నేను మార్కొనమి నిశ్చయ మట్లగుటఁ రయంబునం
దేరుమరల్పు ప్రాణములు [1]దీ పన ముఁ[2]వినవే బృహన్నలా.

56 వ. అనిన దరహసితవదనుం డగుచు శతమఖతనయుం డతని కిట్లనియె.

57 చ. అసదృశలీలఁ బొల్చు రథికావలిమీఁద జనంగ వెట్టినే
మసలక యామిషంబుగొని మార్గము వట్టిన తుచ్ఛసై న్యముల్
వెసఁజని [1]ముట్టిగోధనము వేగ మరల్చము గాక యిమ్మెయిం
బసు లటువోవఁగా మరలఁబాడియె నీకు నరేంద్రనందనా.

---

6. ముంగలను – వ ; ముందటను – ఒ.

55 1. తీపని – పెక్కు ప్రతులు. 2. వినమే – ఓ.వ.స.

57 1. మున్పుగోగణము – వ.

58 ఉ. అంతిపురంబులోనఁ గలయంగన లెల్లను నెమ్మనంబులన్
సంతస మందగాఁ బసులఁ జయ్యనఁ దెచ్చెదనంచుఁ బూని నీ
వెంతయు మేటివై యరదమెక్కి రయంబున వచ్చి యిచ్చటఁ
దంతి తురంగ సద్భట [1]కదంబముఁ జూచి కలంగు టొప్పునే.

59 ఆ. అనిన పలుకులకు బృహన్నలఁ గనుఁగొని
యెలుఁగువడక నాతఁడిట్టులని యెఁ
బసుల దయ్య మెఱుఁగుఁ బడఁతుల సంతోష
మేలనాకు ననికిఁ జాలనేను.

60 వ. అనవుడు.

61 చ. తనభుజశక్తియున్ రిపుల దర్పము నేర్పడఁ జూచిచూచి యె
ట్లును దెగకున్నబోక యిదిలోకము చక్కటి శూరులైన దీ
నిని మది మెచ్చరీబలము నీదెస దేఱియుఁ జూడ దింతకున్
మును భయహేతువైన విధముం దగఁ జెప్పుము నాకు నిత్తటిన్.

62 సీ. దెసలుబీఁటలు వాఱుఁ దివురు [1]చిందంబుల కోలాహలములకుఁ గుదియఁబడక
యురవడి సేనలు దెరలఁబైదోఁతెంచు ధూళిపెల్లడరినఁ దూలపోక
చతురంగబ[2]లమతిసాంద్రతఁ గవిసిన యగ్గలికమునకు బెగ్గడిలక
శస్త్రాస్త్రములు రథ్యసారథి వర్మాంగ తతినాటు తఱిచునఁ దల్లడిలక
తే. బహువిధంబులఁ బగతుర బరవసమున, నిత్తెఱంగునఁ గలుగు క్రందెల్లనోర్చి
నిల్చిగెల్చిన సత్కీర్తి నెగడుఁగాక, దవ్వుదవ్వుల [3]నిశ్లొననవ్వరెట్లు.

63 చ. అనుదివిజేంద్రనందనున కమ్మను[1]జేంద్రతనూజుఁ డిట్లనున్
వినుము త్రిగర్తవాహినులు విక్రమసంపద సొంపుమీఱ గో
ధనములఁ బట్టినం బతియుదగ్రతసైన్యము లెన్ని యన్నియుం
గొని యటవోయెఁగాన మనకుం బురి బాసటలేర యెవ్వరున్.

---

58 1. రథంబుల – పెక్కు ప్రతులు.

62 1. చిందముల కోలాహలంబులకుఁ గలంగఁ బడక – వి.శ.ప. పెక్కు ప్రతులు.
2. ములునతి – పెక్కు ప్రతులు. 3. విఱిగిన – ఉ.ఐ.వి.ప.స.

63 1. జేశ్వరసూనుడిట్లనున్ – పెక్కు ప్రతులు.

64 తే. ఒంటిఁదలపడి కురుసేన నోర్చువాఁడ,నే యిదేటికి వెడమాట లిట్టులాడ
వారు గానక ముందఱ తేరు దోలు,కొని రయంబునఁ బురికరుగుటయ నీతి.

65 వ. అనినం భార్థుండు పార్థివనందనున కిట్లనియె.

66 క. వెగడొంది యిట్లువలుకఁగ, నగునే పగతురు ప్రమోద మందఁగఁ బసులఁ
దిగవిడిచి పురజనంబులు, తెగడంగా [1]మగడిపోక దీనతగాదే.

67 వ. అట్లుంగాక.

68 మ. ననుసై రంధ్రి గడంగి పేర్కొనియె దానం బెంపుమైఁబిల్చితో
డని తోడ్తెచ్చితి [1]వీవు బంటుతన మట్లగ్గించి పారాలి దీ
వన లిచ్చెం దుదిఁబోయి కౌరవులు గోవర్గంబుఁ గొంపోవఁగాఁ
గని యేఁ గ్రమ్మఱి రిత్త[2]వోదునె భయోత్కంపంబు నీకేటికిన్.

69 తే. చిత్తవృత్తి యొక్కించుక చిక్కఁబట్టు
మిపుడ కౌరవ సైనికులెల్లఁజూచి
[1]వెఱఁగు పడవేగమును లావు వెఱవుమెఱయఁ
గదుపుఁ బెట్టించి పోదము క్రమ్మఱంగ.

70 వ. అనుచు వివ్వచ్చుండు గడంగి తేరువోవనిచ్చుటయు నాననంబు పల్లటిల్ల
మానసంబు దల్లడిల్ల [1]నాభూవల్లభు కుమారుండు.

71 క. దవ్వుల విఱిగినఁ బౌరులు, నవ్వుదురఁట మేలుమేలు ననునాఁగకు నీ
క్రొవ్వుఱుగదేనిఁదలపడు, మెవ్విధిఁ జనితేని యనుచు నెత్తినభీతిన్.

72 క. శరములు శరాసనమున, య్యురదముపై డిగ్గవిడిచి యతిరభసమునఁ
ధరణికి లంఘించివెసం, బురిదెసకును లజ్జ [1]వీటిఁబోవం బాఱెన్.

---

66 1. మగుడ – పెక్కు ప్రతులు ; మగుడి – న.శ.స.

68 1. నీవు – పెక్కు ప్రతులు. 2. వత్తునె – చ.న.

69 1. వెగడుపడ – ప.

70 1. భూవల్లభ – పెక్కు ప్రతులు.

72 1. విడిచి – పెక్కు ప్రతులు.

73 వ. ఇట్లు వాటీనం దనమనంబునం గుత్సించుచు బీభత్సుండు యుగ్యంబుల పగ్గం
బుల నొగలముడిచి రథంబు డిగ్గ నుఱికి లంబకేశభారుండును నాందోళిత
రక్తాంబర యుగశాంచలుండును నగుచు నతనివెనుకం బఱచు సమయంబున
నిలిచి కసుంగొను కౌరవబలంబునందు.

74 ఉ. అజ్ఞులు కొందఱప్పు డపహాసము సేయుచు గూఢరూప శే
ఖాజ్ఞత లేమిఁ దద్వికృత కాయముమీఁదను [1]దృష్టినిల్పఁగాఁ
బ్రాజ్ఞులు మూర్తి [2]సౌమ్యతయు బాహులదీర్ఘతయుం [3]భటత్వ త
త్త్వజ్ఞతయుఁ గతిస్ఫుర దుదాత్తతయుం గని సంశయంబుతోన్.

75 తే. ఆఁడుచందంబుఁ బురుష సమాకృతియును
[1]గలిగి[2]యున్నది యొప్పు నూష్మలత సొంపు
వికృత [3]వేషాకృతంబులై [4]వెలయకితఁడు
నివుఱు గవిసిన మెఱయని నిప్పువోలె.

76 ఉ. బాహుల [1]చాయయుఁ గమన భంగియు నర్జునునట్లు దీన సం
దేహము లేదితండు తన తేజము [2]డాఁపఁగ మత్స్య భూమి భృ
ద్దేహమునందుఁ బేడి యనఁ గీడ్పడియుండెనొ కాక యీ కురు
వ్యూహముతోడి కయ్యమున కొండొకరుం డిటు లొంటి వచ్చునే.

77 చ. విరటుఁడు [1]దక్షిణంబునకు వీరుల సారథులఁ నిజాజ్ఞకై
పురిఁ గలవారినెల్లఁ గొని[2]పోయిన [3]నొండులు లేమిఁ జేసి యు
త్తరుఁ డిట వచ్చుచుండి యరదంబు దగం గడపంగ నెవ్వరుం
దొరకునకున్నఁదా నితనిఁ దోడ్కొని వచ్చినవాఁడు సూడఁగన్.

---

74 1. దృష్టి – సం. కొన్ని ప్రతులు. 2. సామ్యత – అ.ఉ.ఏ.ఓ.ద.వ. 3. బటుత్వ– కొన్ని ప్రతులు.

75 1. కలసి – కొన్ని ప్రతులు. 2. యున్నవి – గ.ట ద. 3. వేషావృతంబయి వెలయఁ డితఁడు – శర ; వేషావృతంబులై – ఉ.ఓ.శ.ష.స.సూ ; వేషావృతంబునై – ఆ.ఎ. ఐ.గ.ద ; వేషవృత్తంబుల – మ.వ. 4. వెలయు నితఁడు – ఆ.ఒ.డ.ద.వ.సూ.

76 1. రీతియున్ – ప. 2. డాఁగఁగ – ప.ష ; దాగగ – ఊ.చ.ల.

77 1. దండు దట్టముగ – బ.వ.శ.స ; దట్టువట్టముగ – ఐ.వ ; దట్టు దిట్టముగ – ఓ ; పట్టు దట్టముగ – స ; బెట్టు దిట్టముగ – స ; నట్లు దట్టమగు – ద. 2. పోవుట సారథి లేమి – న.ప. 3. నొండొరు – అ.ఆ.ఏ.ఐ.చ.డ.వీ.స ; నొడ్డులు – ఒ.ల ; నొడ్లును – ఉ.ట.వ ; నొండొకరుండు లేమి నుత్తరు – ఊ.

78 చ. [1]పరి సనుదెంచి గోగణముఁ బట్టిరనఁ విని పిన్నగాన మీఁ
దరయక రాజ నంచసుఁ డహంకృతిమ్రోఁ బఱతెంచి సైన్య వి
స్ఫురణముఁ జూచి భీతిఁ దన బుద్ధి గలంగినఁ బాఱఁ జొచ్చె ని
ప్పురుషుని శౌర్య సంపదయు భూరి బలంబు నెఱుంగఁ డేమియున్.

79 వ. అనుచు నిశ్చయ రహిత హృదయులగుచుండ కుండాలరయ లీలా సమరేఖం
బగు గమనంబునం బురుహూతపుత్రుండు పదశతమాత్రప్రదేశ పలా
యితుండై న భూమింజయు నెయిది పట్టికొనిన నతండు.

80 సీ. వెలవెలఁ బాఱుచు వెగడొందుఁ, బెదవుల [1]తడియాఱ నెంతయుఁ దల్ల డిల్లు
[2]జల్లన నంగంబులెల్ల నిండఁ జెమర్చుఁ బదములుఁ గరములుఁ [3]గుదియవడఁకు
హృదయంబు తటతట నదరంగఁ బెలుకుఱు దీనదృష్టుల మోముఁ దేటి చూచు
నెలుఁగు గద్గదికఁ దొట్రిల నేడ్చు విడుమని ప్రార్థించు మాటఁ గీడ్వాటుదోప

తే. నిష్కశత శుద్ధ హేమంబు నిర్మలోజ్జ్వ
లాష్ట వైడూర్యములుఁ దురగాధ్య రథముఁ
గరటి [4]దశకంబు నొక యూరుఁ బురము సొచ్చి
నపుడ యిచ్చెద నీ కను నార్తుఁ డగుచు.

81 క. నా తోడి [1]ప్రేముడిం గడు, నాతురయై యెదురుచూచు [2]నంబకుఁ జేతఃప్రీతిగఁ జని యా యమఁబొడ, సూతుం బోనీఁగదే విశుద్ధ చరిత్రా.

—: అర్జునుఁ డుత్తరునిఁ దనకు సారథిఁగాఁ జేసికొనుట :—

సం. 4—36—41.

82 వ. అని మఱియు నానావిధ దీనాలాపంబులం బ్రార్థించుచుండం బార్థుండు నగుచు నతనిం దేరు సేరందెచ్చి.

---

78 1. పరువడివచ్చి — వ.

80 1. తడపుచు - ఐ.గ.న. 2. ఝల్లన - పెక్కుప్రతులు. 3. బొదువ - ఆ.డ ; గుదులు - ఇ.ఊ.గ.స ; గుదువ — ఒ.ఓ.ద.వ.స. 4. శతకంబు - మ.వ.

81 1. ప్రేమముడిబడ - ఐ ; ప్రేమచేగడు — త ; 2. నవ్వకు — వ ; నమ్మకు - ఒ.వ.

83 చ. వెఱవకుమన్న పోటు కురు వీరులతోడ నశక్యమేని న
త్తెఱఁ గదియేల [1]నీ కుడుగు తేరికి సారథిగమ్మ నాకుఁ [2]జి
చ్చుఱ పిడుగెట్టు లట్టడరి శూరుల మొత్తము నుగ్గుసేసెదం
బఱపెద సేన రాజుధృతిఁ బాపెద గోవులఁ గ్రిమ్మఱించెదన్.

84 క. అనుచు నొడఁబాటు లేకు,న్నను నయ్యుత్తరుని నొగల నడుకొన నిడి తా
నును రథమెక్కి రథికుఁ డయి, చనియె నరుఁడు జమ్మిసేర సమ్మదలీలన్.

85 వ. ఇట్లు సవ్యసాచి నిక్షిప్తాయుధంబైన శమీవృక్ష సమీపంబున కరుగు నవస
రంబునం గ్లీబరూపచ్ఛన్నుం డయ్యును బ్రిస్ఫురణ విశేష భీషణుం డగు
నతనిం గనుంగొని కౌరవ సైనికులు గలంగినమనంబులతోడ నివ్వెఱపడి
యుండ వారలం గనుంగొని తోఁచు నుత్పాతంబుల నాలోకించి గురుం
డిట్లనియె.

86 క. మాసె నభోమణి నక్కలు, కూసెం గలయంగ దెసలకుం బలు చాయల్
సేసెం బఱమొయిళు లడరి, భ్రమోసెం దమయంతఁ దూర్యము లపధ్వనులై.

87 క. ఇగ్గజములు మిన్నకయును, మ్రొగ్గెడు సుత్తమ తురంగములు బాష్పజలం
బగ్గలము విడుచుచున్నవి, తగ్గెడుఁ గారణములేక తడఁబడి పడగల్.

88 క. దగ్ధము లైనట్టులు స,మ్యగ్ధైర్యము లెడలె మండె నాయుధ చయముల్
దిగ్ధూమం బెసఁగె నసం, దిగ్ధము మన కాజియగుట దీనికిఁ దగఁగన్.

89 క. మొన లొఱపుగఁ దీర్చికొనుఁడు, చన తన వాహనము లాయుధములెల్ల జనం
బును నసువు సేసికొనుఁడో,పినయంతయుఁ గాచికొనుఁడు బెదరక పసులన్.

90 వ. అని చెప్పి తా నప్పు డర్జును నెఱింగినవాఁడు గావున నతనికి నజ్ఞాతవాస
సమయ భంగం బగునో యను భయంబున సురనదీ సూను వదనంబు వీక్షించి
సన్నవాఱి నిట్లనియె.

91 చ. [1]వెరవరిగాక వీఁడు కురువీరులకుం బొడసూపువాఁడె య
చ్చెరు [2]వొకభ్రమాని [3]పేరనిట సేరఁగ వచ్చుచు నున్నవాఁడహం
కరణము కాని యొండొకటి గానఁడు మూర్తివిశేష మారయన్
సురపతియట్ల వీనిమదిచొప్పది యెట్లో యెఱుంగ నయ్యెడున్.

---

83 1. నీవుడుగు – ఇ.ఊ.ఐ.వి.శ.ష.స. 2. జిచ్చర (ఱ) .... శత్రుల – వ.

91 1. వెరవిడి – పెక్కుప్రతులు. 2. వుగనొక్కభ్రమానుదెస – వ. 3. సేరి – వి.ష.స.

92 క. అనినవిని యెఱిఁగికొని[1]యా
తనిమదిసందియము మాన్పఁదలఁచి నరేంద్రుం
గనుఁగొనుచు నతనితోఁ జె
ప్పిన భంగి నిగూఢవృత్తి భీష్మ్ఁడు వలికెన్.

93 క. తలఁపఁగ రిపులకు నిమ్మగు
కొలఁది గడచి వచ్చితిమి యకుంఠిత బాహా
బలము నెఱపఁ దటి యయ్యెను
జలింప వలదింకమనకు శత్రులవలనన్.

94 వ. అనవుడు నాచార్యుండయ్యర్థంబు గనికొని పార్థునకు సమయ భంగంబు వలని సంకటంబు లేకునికి మనంబునం బ్రియంబంది మొగంబునం దోఁపనీక పుయిలోట దక్కి యిట్లనియె.

95 శా. సింగం బాఁకటితో గుహాంతరమునం [1]జేడ్పాటుమై నుండి మా
తంగ స్ఫూర్జితయూథదర్శన సముద్యత్రోష్మధమై వచ్చునో
జం గాంతార నివాస భిన్నమతి నస్మత్సేనపై వీఁడె వ
చ్చెం గుంతీసుత మధ్యముఁడు సమరస్థేమాభి రామాకృతిన్.

96 ఉ. ఈతనితోడి కయ్యమున కియ్యకొనం దగువార లస్మదీ
యాతత సేనలోఁ [1]గలుగుటారయ [2]సంశయ మెల్లభంగి గో
వ్రాత నివర్తనంబు [3]సుకరంబ కిరీటి [4]కితండు రుద్రునిం
బ్రీతునిఁ జేసెనా వినమె పెంపెసలారెడు బాహుసంపదన్.

97 వ. అను పలుకు లాకర్ణించి కర్ణుండు కటకటంబడి కుంభసంభవున కిట్లనియె.

98 ఉ. పాండవ పక్షపాతమునఁ [1]బల్కుదు నోరికి వచ్చినట్లు ని
న్నొండన రామిఁ జేసి యిది యొప్పునె కౌరవసేనకెల్ల [2]నొ

---

92 1. యాతని సందేహంబు మాన్ప - పెక్కు ప్రతులు.

95 1. జేడ్పాటునంబొంది – గ ; జేడ్పాటుమైనొంది - ప.శ.

96 1. గలుగుడారయ – ఏ.న.వ ; గలుగడారయ – ద. 2. దుర్లభ - వ.స. 3. సుకరంబు – పెక్కు ప్రతులు. 4. కతండు - ఆ.ఊ.ఓ.గ.ప.ల.

98 1. బల్కెదు - డ.న.ల.శ.ష.స. 2. నొండొండ మహోత్సవం బొనరనుగ్రగణంబొనరించియేనయు , ద్దండత శత్రుసంఘముల దర్పమడంచెద విక్రమంబునన్ - ఆ.డ.

క్కండవమేటి [3]వీ బలము గర్వముఁ గుందఁగ నిట్లు [4]శత్రుదో
శ్చండిమ కోహటించితి నిజంబునకుఁ నరుఁడింత యెక్కుడే.

99 ఆ. అతఁడు వచ్చెనేని నస్మచ్ఛిలీముఖ, పాతచలిత హృదయపద్మఁజేసి
వెగడుపఱిచి యోధవీరుల [1]కెల్లను,త్సవ మొనర్తు బాహుదర్పమొప్ప.

100 వ. అనిన విని సుయోధనుండు రాధేయున కిట్లనియె.

101 ఆ. తప్పఁబలి[1]కి తీవుసెపెప్పెదవిను మితఁ
డర్జునుండ యేని నడవికేఁగి
భ్రాతృయుతము గాఁగఁ బండ్రెండు వత్సర
ములును నంద నిలువలవయు మగుడ.

102 క. [1]ఒరుడయ్యెనేని మామక, శరాసనచ్యుతదీప్త సాయకపంక్తిం
బరిమార్చెద వ్రేల్మిడి న,చ్చెరువుఁ బ్రమోదంబు లొంది సేనలు వొగడన్.

103 క. అను[1]పలుకులకును భీష్మం
డును ద్రోణుఁడు ద్రోణసూనుఁడును గృపుఁడును మే
లని యియ్యకొనిరి [2]హృదయా
నురూపములైన తెలువు లాస్యముఁ బొందన్.

—: అర్జునుఁడు శమీవృక్ష నిక్షిప్తంబైన గాండీవంబు గొనుట :—

సం. 4—38—1.

104 వ. అట్టియెడ శమీవృక్ష సమీపంబున నరదంబు నిలుపం బంచి పార్థుండుత్తరున కిట్లనియె.

---

3. వీవబలగర్వ – వ.శ.ష ; వీవుబలగర్వ – ఇ.ఏ.ఒ.గ.స. 4. వానిదో – ఓ.వ ; శక్తిదో – న.

99 1. నెల్ల – వ.

101 1. కెదీవు – వ.

102 1. నరుడయ్యెనేని – వ.

103 1. కులువిని—ద.వి.శ.స. 2. మనములకనురూప – వ ; హృదయములనురూప—ఆ.వ.

105 క. ఇన్నగమునందు గాండివ, మున్నది యదిగాని మద్భుజోద్రేక విలా
సోన్నతికోర్వవు పెద్దయు, నన్నువలీవిండ్లు కుఱుచ[1]లఁతిబలంబుల్.

106 క. ఇవి నీతెగ[1]కొలఁదివి వీ, రవినోదము నప్పు డధిక రభసములగు మ
ద్వివిధాటోపములకుఁ జా, లవు విల్లది నూఱువేల లావరయంగన్.

107 క. [1]వీనిఁగొని గట్టిమైమఱు, వేనుంగును మటీయు నెట్టివేనియుఁదునియం
గానేయ నగునెకైదువు, లేని యలవుకలిమి పోర లెస్సెయున్నే.

108 వ. కావున నిమ్మహీరుహం బెక్కి యమ్మహనీయ చాపంబుదెచ్చి యిమ్ము
ధర్మజ భీమార్జున నకుల సహదేవులు దమతమ సమస్తాయుధంబులుఁ గూడం
గట్టి యిందుఁ బెట్టిన వారాకట్ట విడిచి యందు గాండీవంబు వుచ్చికొని
తక్కటియవి యెప్పటియట్ల బంధింపుమని చెప్పి శవాకారంబున నున్న
శస్త్రాస్త్ర సంచయంబు సూపిన భూమింజయుం డతనికిట్లనియె.

109 క. పీనుఁగు నంటఁగనగునే, భూనాథ తనూజుఁడనక పుయిలోడక న
న్నీ నీచపుఁబనిఁ బనుపం, గానీకుం దగునె పాపకర్మముగాదే.

110 వ. అనినవిని ధర్మనందనానుజుం డత్యాదరంబు[1]న.

111 ఆ. మనుజు లంటకుండ మఱు[1]వడఁ జేసిన, యస్తశస్త్ర సంచయంబుగాని
శవముగాదు మత్స్యాజన పాలతనయయే, నట్టిదైనఁబనుతు నయ్యనిన్ను.

112 క. నమ్ముము కైదువు మోపగు, జమ్మివెసం బ్రాఁకివిడిచి చాపము నాకం
దిమ్మనుడుఁ జేయునదిలే, కమ్మగ్గుం డమ్మహీజ మలసత నెక్కెన్.

---

105 1. లంత్యబలంబుల్ – అ.ఏ.గ.త.న.బ.మ.ల ; లల్పబలంబుల్ – ఆ.ఉ.ఒ.ద.ప.శ.ష.

106 1. కొలదులు – ఎ.ప.

107 1. దీని – కొన్ని ప్రతులు ; దీన – ఏ.గ.వ ; దేని – వ.

110 1. ననతని కిట్లనియె – కొన్ని ప్రతులు.

111 1. పడ – కొన్ని ప్రతులు.

113 వ. ఇట్లుత్తరుండు సమారూఢ శమీవృక్షుండగుటయు నరదంబుపయి నిలుచుండి పాండవ మధ్యముండు వే వేగ విడువు మనవుడు నతండు నాయుధ సంచయ బంధం బెడలించిన.

114 క. మెఱసి యుదయించు గ్రహముల, తఱచుప్రభలఁ గ్రేణిసేసి దశదిశలం గి
క్కిఱిసి వెడలె నావింల్లక్ష, మెఱుఁగులు నృపతనయు దృష్టుమిఱుమిట్లుగొనన్.

115 వ. అట్టియెడ నయ్యాయుధంబులు.

116 క. పెనుబాముల చందంబున, నునికికి భయమంది వడఁకు నుర్వీశసుతుం
గని తగుమాటలఁ గుంతీ, తనయుఁడు వెఱవాపుటయు నతండచలితుఁడై.

117 వ. [1]పొదువు విరియం దట్టి కనుంగొని నిరూపించి సారధీయని సవ్యసాచిం బిలిచి యిట్లనియె.

118 క. ఇదియొక చాపము విస్మయ
మొదవించుచుఁ గొండచిలువ యొకో నాఁదగియు
న్నది ఖచిత కనకకమల స
ముదయ ద్యుతి సముపగూహ నోజ్జ్వలమగుచున్.

119 వ. దీనిం బాండవులయం దెవ్వరు ధరియింతురని మఱియు బహువిధంబులగు నాయుధంబు లుపలక్షించి వేఱువేఱ వానిచందంబు లుపన్యసించి యివి యెవ్వరెవ్వరివని యడిగిన నర్జునుం డిట్లనియె.

120 తే. తొలుతనీవు నన్నడిగిన దొడ్డవిల్లు
గాండివము ఫల్గునున కేడుగడయు [1]నదియ
సమరమున దేవదానవ సమితినై న
గెలుచు నశ్రీమమున దానివలన నతఁడు.

121 క. ఆద్యపురుషోపలాలిత, ముద్యోతితరోచి రుద్గమోగ్రం బరిని
ర్భేద్యము దివ్యజననమన, వద్యంబిది కార్ష్ణకై కవరము గుమారా.

---

117 1. పొదవు – అ.ఆ.వ; పొది – ఊ.ఎ.ఓ.ద.ల.వ.

120 1. నిదియ – కొన్నిప్రతులు; నిదియు – కొన్నిప్రతులు.

122 వ. ఇమ్మహానీయ చాపంబు బ్రహ్మ [1]శతసహస్రవర్షంబులు [2]ప్రజాపతి చతు
ష్షష్టి సహస్రవర్షంబులు నింద్రుండు పంచాశీతి హాయనంబులును సోముండు
పంచశతాబ్దంబులు వరుణుండు శతశరత్సమితియుఁ గ్రమంబున ధరియించిరి
వరుణుచేత నగ్నిదేవుండు వేడుకపడి [3]పుచ్చికొని పదంపడి [4]ఖాండవ దహ
నంబున నద్భుతకర్మంబునకు మెచ్చి విష్వచ్చునకిచ్చె నతండును నటువ
దేనేండ్లు ధరియింపలగలవాఁడిట్లిది త్రిలోకపూజ్యమహిమ నొప్పుచుండు.

123 సీ. నీలోత్పలచ్ఛాయనెరసి [1]సౌవర్ణ వృషావలి నొప్పు బాణాసనంబు
దాశ్రప్రమాణ సుందర[2]మునై భర్మశాభా మృగాంచిత[3] మగు కార్ముకంబుఁ
దీవ్ర [4]కృశానుసందీప్తాకృతియుఁ గన తక్కనక మత్స్యంబులుఁ గలుగు ధనువుఁ
మెఱుఁగారుసారంబు మెఱయు కాంచనమయూరముల శోభిల్లు చాపమును
వరుసఁ

ఆ. బాండవాగ్రజుండుఁ బవనపుత్రుఁడు నకు,లుండుఁ దదనుసంభవుండుఁ బట్టు
నవి కుమార యగ్గవాజిన కోశమ,హోశరంబు పార్థునదియె చూవె.

124 క. ఎద్దెసలం దనరుచులు స,ముద్దీప్తము లగుచునుండ నుజ్జ్వలమగు న
య్యుద్దండ గదాదండము, పెద్దయు [1]నెడమెచ్చి పట్టు భీముఁడు పోరన్.

—: అర్జునుఁ డుత్తరునకుఁ దన్నెఱిఁగించుట :—

సం. 4—39—1.

125 వ. అని చెప్పి మఱియు బాణ కృపాణ తనుత్రాణాదు లగు వివిధ సాధనంబులు
వేఱువేఱ నిరూపించి గ్రక్కున నెఱిఁగించె నప్పుడు మూఢాత్ముం డగు
నయ్యుత్తరుండు పాండవోత్తము నెఱుంగమి నిట్లనియె.

---

122 1. ఇచ్చట మూలము "వర్ష సహస్రంతు బ్రహ్మ". 4-42-5 ; సహస్ర వర్ష ంబులు-వ.
2. ఇచ్చట మూలము "ఉమాపతిశ్చతుష్షష్టిం". 4-42-6 ; చతుష్షష్టివర్ష ంబులు —
ఏ.జ త. 3. పుచ్చుకొని - కొన్ని ప్రతులు. 4. ఖాండవదహనంబున — వీ.శ.ప.
పెక్కు తాళపత్ర ప్రతులలో లేదు.

123 1. ఇచ్చట మూలము. "బిందవశ్చాత్రసౌవర్ణాః". 4-42-9. 2. మైన — కొన్ని
ప్రతులు. 3. మైన — పెక్కు ప్రతులు. 4. ఇచ్చట మూలము "కుశాగ్ని ప్రదీపి
తాః" 4-42-11 ; దీనిని బట్టి "కుశానల" తాళపత్రప్రతుల పాఠము సమంజసమని
తోచును.

124 1. నెద — ల.వీ.స ; మది — ఉ.ఏ.ఐ.చ.ట.ద.న.బ.మ.వ ; నది — ఆ.ఇ.గ.

126 క. ఈయెడ నిట్లిమ్మహానీ, యాయుధములు పెట్టి యెచటి కరిగిరి మన కౌం
తేయులు బృహన్నలాతగ, నీ యెఱిఁగిన యంతవట్టు నిక్కము సెపుమా.

127 వ. అని సస్నేహంబును సగౌరవంబును సవిషాదంబునుంగా [1]మఱియును.

128 క. ఏ నమ్మహానుభావుల, మేనల్లుఁడ వారలార్యమిత్రులు శత్రు
ష్మానాయక [1]గర్వతమో, భానుఁబు బంధుహిత కార్య పరతంత్రాత్ముల్.

129 తే. అయ్యుధిష్ఠిరుఁ డెచ్చట నడఁగియున్న
వాఁడొ భీమని పార్థుని వర్తనంబు
లెయ్యెడల నేమి చందంబులయ్యె [1]నక్క
టా విధాత్రుండ కవలెందు డాఁగి రొక్కొ.

130 క. భూపాలవల్లభా జన, [1]దీపికయనఁజాలు దాత్రిపదికి నెయ్యెడలం
దేపాటులు వాటిల్లెనొ, కాపురుషులవలన నిట్టి [2]కాటీయ పుట్టెన్.

131 క. కపటద్యూత మొనర్చిన, నృపతియు దుర్యోధనాది నీచుల [1]వలఁ బా
టిపడియెఁగడుఁ బెక్కడుమల, రిపుమర్దన వీర్యభుజ [2]గరిష్ఠుఁ డయ్యున్.

132 క. వినఁబడ రెచ్చోటను దమ, వినుత మహీరాజ్య మహిమ విడిచి చనుటనే
మని వినియెదనో నీచే, ననుడు నతం డిట్టు లనియె నాతని తోడన్.

133 వ. వారలకు వగవ వలవదు విధి వశంబున వచ్చిన యాపదకు నోర్చి బాస దప్పక తారును బాంచాలియు నొక్కటఁ బండ్రెండేండ్లు వనంబున వసియించి పదు మూఁడగునేఁ డజ్ఞాతవాసంబు సలుపవలయుట నిట వచ్చి మన వీట [1]నవ్యా పన్నులై యున్నవారు వినుము వారి నెఱిఁగించెద.

---

127 1. మఱియు నిట్లనియె – కొన్ని ప్రతులు.

128 1. వర్గ – ఒ.న.వ.

129 1. నొకటా – ఎ.ఓ.చ.తి.

130 1. దీపక – ఐ.ద.వ. 2. కార్యము – కొన్ని ప్రతులు.

131 1. చేనోటువడియె – ఉ.ఐ.స. 2. వరిష్ఠుం – కొన్ని ప్రతులు.

133 1. నత్యాసన్నులు – పెక్కు ప్రతులు ; నత్యాపన్నులు – స ; పనులుగై కొనియున్న వారు – న.

134 క. కంకుఁడు ధర్మసుతుఁడు వల, లాంకుఁడు భీముండు కవలుహాయ శిఖుక గో
కింకరులు సెప్పఁదొడఁగితి, నింక గొఱఁత వెట్టనేలయే నర్జునుఁడన్.

135 తే. అధిపనందన మాలిని యనఁగఁబరగు
కాంత ద్రౌపది దానికై కాదె సింహ
బలునిఁ దమ్ముల గంధర్వపతులు సంపి
రనఁగఁ జంపె మహోగ్రత ననిల సుతుఁడు.

136 వ. అనిన విని భూమింజయుండు సంభ్రమాశ్చర్య సంశయంబులు మనంబున
ముప్పిరిగొనం దప్పక చూచి సవ్యసాచికి వెండియు నిట్లనియె.

137 క. చిరకీర్తి ప్రియుఁడగు న, న్నరునకుఁ బది గలవు భవ్యనామములు మనో
హరముగ నవి సెపుమా యెుం, డరయక యే నమ్మెదను బృహన్నల నిన్నున్.

138 వ. అనుడు నతండు సస్మితాననుం డగుచు నర్జునుండు ఫల్గునుండు పార్థుండు
కిరీటి శ్వేతవాహనుండు బీభత్సుండు విజయుండు జిష్ణుండు సవ్యసాచి ధనం
జయుఁడు నను నివి పదియును నాపేళ్ళ నవుడు నుత్తరుఁడు పాండవ
మధ్యమున కిట్లనియె.

139 క. ఏమి కతంబున నిట్లో, నామంబులు సంభవిల్లె నరునకు నవి చే
తో మోదంబుగఁ జెప్పుము, నీ మదిఁ దత్త ద్విధంబు నిశ్చితమేనిన్.

140 వ. అనుటయు నట్ల చేయుదునని యతం డిట్లనియె.

141 ఆ. ధరణి యెల్ల గెలిచి [1]తగ ధనంబులుగొని, యునికి నే ధనంజయుండనై తి
నెట్టివారినైన నెదిరినఁ బోరజ,యంబుగొనుట విజయుఁడందు నన్ను.

142 తే. తెలుపు లగు వాహనములు నా[1]తేర సమర
భూములం దెప్డు నియతిమైఁ బూన్కఁ జేసి
శ్వేతవాహననామవిఖ్యాతి నాకు
సకలజనసమ్మతంబుగ సంభవించె.

---

141 1. తగు – కొన్ని ప్రతులు.

142 1. తేరు – పెక్కు ప్రతులు.

143 చ. రవియుదయించునట్లు సమరంబున నాతలమీఁద గాంతి మూ
ర్తివెలుఁగు నింద్రుఁ డిచ్చిన కిరీటమభేద్య మహోగ్రసుస్థిర
త్వ విభవరూఢిమై జనులు దానన నన్నుఁ గిరీటి నామ సం
స్తవన విశేషపాత్రముగ సమ్మతిఁ జేసిరి మాత్స్యానందనా.

144 తే. వీరులకుఁజూడ బీభత్సవిధముగలుగు
నట్టి [1]కార్యంబు సేఁతకు నెట్టిసమర
భంగులను దడఁబడక బీభత్సనేయ
దాన బీభత్సుఁడను నభిధానమయ్యె.

145 క. భండనమున నిరుగేలను, గాండీవము దివియనేర్పు గలిగిన నం దు
ద్దండ మగు సవ్యకరము ప్ర, చండతఁ బరగుదును సవ్యసాచి యనంగన్.

146 తే. ధరణి దుర్లభమగు నవదాతవర్ణ, మారగలుగుట నర్జునుఁ డంభ్రుననున్న
ఫల్గునాహ్వాయ ముత్తర ఫల్గునీవి, శిష్టకాల సంజన తఁ జేసికలిగె.

147 క. అని మొనమార్కొని వ్రిణ మేఁ, గనుగొన ధర్మజునిమేనఁ గావింపఁగ న
య్యనిమిషులుఁ జాలరెవ్వరుఁ, జెనకినఁ బరిమార్తుఁగాన జిష్ణుఁడనైతిన్.

148 క. పృథయను పేర మదంబకుఁ, బ్రీతితంబై యునికిఁ జేసి పార్థుఁడనైతిఁ
వృథయుగఁ బలుకుదునే యవి,తథవచనుండైన ధర్మతనయుననుజుఁడన్.

149 వ. ఈపది పేళ్లును నివి కారణంబులుగాఁ బ్రకాశంబులయ్యె సకల సురనికరంబు
లడ్డపడినం బుండరీకాక్షసహాయుండనై భాండవం బేర్చినప్పుడు మెచ్చి
భద్రమూర్తులైన రుద్రవిరించులు సన్నిధిసేసినం బెన్నిధిఁగన్న పేదచందం
బున సంభ్రమించు నాకుం గరుణించి కృష్ణుండను నేకాదశనామంబును
నప్రతిహత బాణంబులు నొసంగిరి వారల యనుమతి నింద్రాదులయిన విబు
ధులును వివిధంబులగు దివ్యాస్త్రంబు లిచ్చిరి పదంపడి గీర్వాణులకు నోర్వ
రాని యట్టివారి వరదాన గర్వితుల నివాతకవచులనియెడు దైతేయుల
మాతలి సారథికంబగు నైంద్రస్యందనం బెక్కి యొక్కండన మూఁడుకోట్ల
నిర్జించితి దుర్జయులగు హిరణ్యపురనివాసుల నటువదివేవుర దేవారాతుల

144 1. శార్యంబు – న.

వారాశి తీరంబునం బరిమార్చితి నప్పుడు [1]ప్రీతుండై గిరిభేది కిరీటం బొసంగె దేవసంఘంబు శంఖంబిచ్చె నది[2]కతంబుగా నచ్చిందంబు దేవదత్తం బనం బరగె మటియు నెయ్యెడల నెవ్వరు దొడరినం బొలి[3]వోని బలిమి [4]కలిమి వెలుంగుదు గాంధారీనందనుండు గంధర్వరాజుచేతం బట్టుపడిన యప్పుడు పదునాలుగువేల గంధర్వుల జయించి యతని విడిపించితి నీవోడకు మికూడిన కురుబలంబుల గెలిచి కర్ణ గాంగేయ కృప ద్రోణ ద్రౌణి దుర్యోధనులు కనుంగొనుచుండఁ గదుపులం గ్రమ్మఱించెదనని సత్వరంబుగాఁ జెప్పిన విని యుత్తరుండు చిత్తంబున నద్భుత [5]హర్షంబులు వొదువ మ్రానుడిగ్గనుటికి సర్వాంగసంగతోర్వీతలం బగు దండ ప్రణామం బాచరించి చేతులు మొగిచి నిలిచి యిట్లనియె.

—: ఉత్తరుఁడు బృహన్నల నర్జునుఁగా నెఱుంగుట :—

సం. 4—39—21.

150 ఉ. బాహు సమగ్ర శత్రు మద భంజన శౌర్య సమస్తలోకచే
తోహరమూర్తి నీ విటులు దోఁచుట నాకుఁ బ్రసన్న విస్ఫుర
ద్దేహము[1]తోడ భాగ్యమయదేవత సన్నిధిసేఁత గాదె స
మ్మోహము పాసెఁ జిత్తము ప్రమోద[2]రసత్వముఁబొంది పొంగెడున్.

151 క. నిన్నెఱుఁగక యేనేమే, నన్నపలుకులెల్ల మఱచి యాశ్రితరక్షా
సన్నద్ధభావ మేర్పడ, నన్నుం గృపఁజూడవే సనాథుఁడ నగుదున్.

152 క. అన వినుచుఁ దేరు డిగి గ్ర,క్కునఁ గౌఁగిటఁజేర్చె విరటుకొడుకును గుంతీ
తనయుఁడు సమ్మదమునఁ దన, కనుఁగవఁ గడు నశ్రువారికడలు కొనంగన్.

153 వ ఇట్లు సమాలింగితుండై.

---

149 1. ప్రీతుండైకదా—పెక్కుప్రతులు. 2. కారణంబుగా—ఆ.డ.శ.శర.ష. 3. వోవని — పెక్కుప్రతులు. 4. కలిమివెలయు మెలంగు—పెక్కుప్రతులు ; కలిమిమెఱయు మెలంగు — వ.శ.ష. 5. హర్ష లజ్జలు — ఊ.ఒ.గ.వీ.స.

150 1. తోడి — ఉ.ఊ.ఐ.ప.వ.శ. 2. రసంబున — అ.వ.స.

154 చ. మనము కలంక దేఱి రిపుమర్దనవిక్రమ యెక్కు తేరు నీ
ఘన భుజశ క్తి ప్రాపున నఖండిత శౌర్య మహోన్నతుండనై
యని మొన సారథిత్వము మహా త్త్వము వైరులు మెచ్చఁ జూపెదఁ
ననుఁ బనిగొమ్ము లెమ్ము కురునాథు నదల్పు మరల్పు గోవులన్.

155 క. మనమునఁ గోరుదు నే న,ర్జునునకు సమరమున రథ్య చోదక భావం
బునఁ బని సేయవలయునని, యనిశము విధి కరుణ నాకు నది సిద్ధించెన్.

156 వ. అని పలుకు నుత్తరు నత్యాదరంబునం జూచి సవ్యసాచి యతని కిట్లనియె.

157 మ. ప్రియ మఱీణము నాకు నీదెస మదిఁ [1]భీతి ప్రదోద్వేగ సం
శయముల్ సేరఁగ నీను నీకు ఘనరక్షా కల్పనా బుద్ధి ని
శ్చయ సంపాదిని నాదు దృష్టి నిను నశ్వవ్రాతముం జోఁక గా
లియు రానీను [2]దృణీకరింపు రిపు దోర్లీలాసముల్లాసమున్.

158 వ. అనిన విని భూమింజయుండు సవినయంబుగా నిట్లనియె.

159 క. నిను నర్జునుం డని యెఱిం,గిన యంతన పాసె నెల్ల కిల్బిషములు నీ
తనువేల షండ భావం,బునఁ బొందెనో యెఱుఁగవలయుఁ బంస్త్వా భరణా.

160 చ. అనవుడు నాతఁ డిట్లను మదగ్రజు పంపున బ్రహ్మచర్య వ
ర్తన [1]కయి పూర్వశాప విహితం బగు రూపముఁ దాల్చి యేకహా
యన పరిపాలనీయ మగునట్టి వ్రతంబు సమా ప్తిఁ బొందఁ జ
ల్పిన జతనంబు లోకులకుఁ బేడితనంబయి తోఁచె నిమ్మొయిన్.

161 వ. అదియును నిట మీఁద లేదనినఁ [1]బ్రమోదమానమానసుండయి మత్స్యపతి
సూనుండు పాండుసూనున కిట్లనియె.

---

157 1. భీతిన్ భ్రమోద్వేగ – కొన్ని పర్తులు. 2. దృణీకరింతు – కొన్ని ప్రతులు.

160 1. మున – వ.

161 1. బ్రమోదమానసుండయి – పెక్కు ప్రతులు.

162 ఆ. ఇట్లు తెలియఁ జెప్పుచెల్ల నాదెసదయ, పెంపుతోడికూర్మి పేర్మిఁగాదె
యింక సురలకైన శంకింతునే భవ, ద్బాహువప్రగు ప్తి [1]బలుపు గలుగ.

163 వ. నాకుంబని యెయ్యది పసుపుమనిన నతండును గాండీవంబును గాంచన
పుంఖంబులగు బాణంబులుగలతూణీరయుగళంబును మదీయ తనుత్రాణ
కృపాణంబులును బుచ్చికొని తక్కినవాని నెప్పటిభంగిన కట్టిపెట్టి రమ్మని
నియోగించిన నాతండు నట్లచేయుటయు నమ్మహాత్ముండు నియతా
త్ముండయి యధిదేవతలకుం బ్రణమిల్లి భక్తితోడ దివ్యకోదండాదులగు
సాధనంబులు గైకొని సవిశేష స్ఫూర్తియగు మూర్తి నత్యంత దర్శనీ
యత్వంబు నొంది.

164 క. బలరిపుఁ డిచ్చిన కుండల, ములునుష్ణీషంబుఁ జిత్తమున భక్తిమెయిం
దలఁప నివచ్చె వెండ్రుక, లలవడఁగా బాచిముడిచె నమర దృఢముగన్.

165 క. తలచుట్టు చుట్టఁగుండల, ములువెట్టెను ద్రిండుగాఢముగఁ గట్టెగరం
బుల వలయంబులు గనుఁగొని, యెలనవ్వోలయంగ నెక్కెనేడ్తెఱ రథమున్.

166 వ. అట్టియెడ వరదానమహానుభావంబునం జేసి.

167 క. పెట్టక కట్టక మౌళిం, బుట్టినక్రియ దీధితులు నభోభాగంబుఁ
ముట్టివెలుంగఁగ నింద్రుని, పట్టి కిరీటంబు పొలిచెఁ బ్రస్ఫురితంబై.

168 వ. ఇవ్విధంబున సన్నద్ధుండై యతిరథశ్రేష్ఠుండు రథంబెక్కి యందాయుధంబులు
పదిలంబుగానిడి తనుత్రాణ [1]తలత్రాణంబులు తాల్చి కవదొనలం బూని
గాండీవంబుఁ బుచ్చికొని యెక్కువెట్టి ముష్టినలవరించి గుణధ్వని సేసిన.

169 తే. పక్షిమృగజాతులెల్లను భ్రమసియిట్టు
నట్టుఁగలగొనఁ జెదరె వృక్షాళి యదరెఁ
గురుబలంబునుబెదరె నంబరము దిశలు
బూరిటిల్లంగఁ దొడఁగెఁ దదారవమున.

---

162 1. బలము – ఉ.ఎ.న.మ.వ.శ.స ; బలువు – ఇ.ఒ.ప.వ.

168 1. శిరస్త్రాణంబులు – కొన్ని ప్రతులు. బద్ధాసిఃసతలత్రాణః – మూలము 4–45–5.

170 వ. తదనంతరంబ యగ్నిదేవుం దలంచిన నతండును దనవరంబున మున్న కలిగి విశ్వకర్మ నిర్మితంబును మాయామయంబును వానరాకారంబును నగు మహోగ్రకేతనంబును దదాశ్రితంబులై న వికృతాభీ[1]నానావిధభూతంబులఁ బుత్తెంచిన నుదాత్తచిత్తుండయి యుత్తరుసింహపతాక శమీవృక్షంబునం బెట్టించి నిజధ్వజంబు రథంబునం గట్టించి దివ్యంబుగావున దేవదత్తంబు చిత్తజ్ఞత్వంబున సన్నిధిసేసిన సవినయంబుగాఁ గైకొనియె నక్కుమారుండును నాయితంబై నొగ లెక్కి పగ్గంబు లమర్చికొని యగ్గలికతోడం దురంగంబుల యంగంబులు తొడయుచు వాని జవసత్వంబులు వేఱువేఱ వర్ణించిన.

—: అర్జునుఁ డుత్తరసారథికంబైన రథంబెక్కి దేవదత్తంబుపూరించుట :—

సం. 4—1—41.

171 చ. [1]తడవగుదెంచె జమ్మికిఁ బ్రదక్షిణవృత్తిగఁ దేరువోవ ని
మ్మెడ గలుగంగఁ బోయెఁ బసు లిప్పుడ కూడుదమన్న నాతఁడుఁ
నడపఁ దొడంగుడుఁ మనమునఁ రణకౌతుక ముల్లసిల్లఁగాఁ
బిడుగులపిండు బిట్టులియు పెల్లునఁ బార్థుఁడు శంఖమొత్తినన్.

172 మ. కలఁగెం దోయధిసప్తకంబు గిరివర్గం బెల్ల నూటాడె సం
చలతం బొందె వసుంధరావలయ మాశాచక్రముల్లాడెఁ గొం
దలమందెం ద్రిదశేంద్రుపట్టణము పాతాళంబు ఘూర్ణిల్లె నా
కులమయ్యెఁ గ్రహతారకాకులము సంక్షోభించె నవ్వేధయున్.

173 తే. అపుడు నిశ్చేష్టితంబులై హయము లవనిఁ
జాఁపకట్టుగఁబడియె మత్స్యక్షితీశ
నందనుండును నొగలపై ద్రుందినట్లు
మొగ్గతిలఁ [1]జాఁగి బలితంపు మూర్ఛఁబొందె.

---

170 1. నానాభూతంబుల — పెక్కు ప్రతులు.

171 1. తడవరుదెంచె — కొన్ని ప్రతులు.

173 1. బడి — ఎ.ఐ.ద.శ.శర.ష.

174 చ. కనుఁగొని ఫల్గునుండు తురగంబుల వాగెలు వట్టియె త్తి త
త్తనువులు నూల్కొన నివిరి తత్పరతం దగమత్స్య భూమి భృ
త్తనయుని నూఁదిపట్టి వికృతంబగురూపము చక్కఁ జేసి నె
మ్మన మొకభంగిఁ దేర్చి గరిమంబుగఁ గౌఁగిటఁ జేర్చి యిట్లనున్.

175 తే. శంఖభేరీ రవంబులు సామజముల, బృంహితంబులు వింతలే పృథులసై న్య
పరిచయోదాత్తులగు నరపాలసుతుల, కెలమిఁబొందుము దీనికి నింతయేల.

176 చ. అనవుడు మత్స్యరాజసుతుఁ డాతని కిట్లనుఁ దొల్లిశంఖ సి
స్వనములు విందు భేరుల రవంబులు విందుఁ గరీంద్రబృంహిత
ధ్వనులును విందు నద్భుతవిధంబుగ నిట్లవి యెల్లఁజిత్తమో
హన మొనరింపఁ జాలునె మహో నినదంబిది యోర్వవచ్చునే.

177 చ. చెవులవిసె దిశల్ దిరిగెఁ జిత్తము [1]నీరయిపోయె నాకు నీ
రవమున నిమ్మహోగ్ర కపిరాజ పతాకయుఁ జూడ్కిఁజీకటుల్
గవియఁగఁ గ్రాలెడున్ భవదఖండిత తేజము పర్వి యాత్మకుఁ
వివశతఁ జేయుచున్నయది విహ్వలభావము మానసేర్చునే.

178 క. అనవిని తగుమాటలనా, తనికొందలపాటు పాండుతనయుండు క్రమం
బున డిందుపడిచి యరదము, సనఁగా నెఱిఁగించి పట్టె శంఖము మటియున్.

179 వ. ఇత్తెఱంగున నయ్యుత్తరకుమారు ధీరుం గావించుకొని పాండవవీరుండు
రథనేమి నిస్వనజ్యానాదమేదురంబగు శంఖారవంబు సెలంగ నడచుసమ
యంబున నాచార్యుండు దుర్యోధనునకిట్లనియె.

180 సీ. శ్రవణ పుటంబులు వ్రయ్యంగ దాఁకి సంక్షోభంబు గావించె గుణముద్రోఁత
బ్రహ్మాండ భాండంబు పగిలించి భూతనిశ్చైతన్య మొనరించె శంఖరవము
గగన భాగంబెల్లఁ గప్పి కాలుచు బెగడడరించె నుగ్రంపుఁబడగపఱపు
మిఱుమిట్లుగొని చూడ్క పఱివోవ వెలిఁగి పరిభ్రాంతి సేసెఁ గిరీటకాంతి

తే. తెల్లమిది గాండివంబును దేవదత్త, మును గపిధ్వజమును వాసవుని వరమునఁ
గన్నమకుటంబు నగువేఱకొన్నయైన, నుజ్జ్వలాద్భుతభంగులై యున్నెయిట్లు.

---

177 1. నీఱయి – వా ; నీరయి – శ.

181 ఉ. అచ్చెరువైన విక్రమము నగ్గలికఁ సమరంబుగోరి యీ
వచ్చుచునున్న వాఁడు బలవద్రిపుభీషణ బాహుడైన వి
వ్వచ్చుఁడ యింక మిన్నక వివాదముసేసినఁ బోవదియ్యెడం
బొచ్చెములేని బల్మగలఁ బోరి కమర్పము దర్ప మేర్పడన్.

182 వ. అని కృపాశ్వత్థామాది యోధముఖ్యుల నవలోకించి.

183 క. మనమొనల దుర్నిమిత్తము, లనేకములు వుట్టఁదొడగె నట్లగుట జయం
బనుమానంబొక కార్యము, వినుఁడా మికెల్లఁజూడ వెరవగునేనిఁ.

184 ఉ. ముందర రాజుఁ బుచ్చి బలముల్ గలయంబడి గోవ్రజంబులఁ
దందడి వెట్టకుండఁ బిఱుఁదఁ నడిపింపఁగఁ బంచి గట్టిమై
నందఱు నింతకుఁ వెనుకయ్యె మొనలేర్చి చనంగ నెప్డు సం
క్రందనసూతి డగ్గటియెఁ గయ్యము సేయుట కప్పు డిమ్మగున్.

185 వ. అనిన విని సుయోధనుండు భీష్మకృపకర్ణ వికర్ణులదెసం గనుంగొని మున్ను
నుం జెప్పితినకాదె జూదంబునం బరాజయంబొంది పాండునందనులు
పండ్రెండు వత్సరంబులు వనంబున వసియింపను బదుమూఁడగునేఁడు జన
పదంబున మనమెఱుంగకుండఁ జరియింపనుం బూనికాదె భూమివెలువడిరి
యా పదుమూఁడవయేఁటి కొఱంత గలుగం బార్థుండు దన్నెఱింగించి
కొనియెనేని నెప్పటియట్ల వనవాసంబుసకుం జనవలయు నిది మనము
మోహంబునం గానమి నొండె వారు లోభంబున వచ్చుట నొండె నగుం
గావున నెక్కువదక్కువలు నిరూపించి భీష్ములు దీని నిశ్చయింప నర్హులు
రిత్తయుత్తరుండ కాక గాండీవియు నగుట మనకార్యంబు సఫలంబు సుశర్మ
నక్కడ గోవులం బట్టంబనిచి యిక్కడ మనమును బట్టుట మత్స్యనగరంబు
నం గొంతేయు లున్నవారని శంకించి వారలు కూయివచ్చినం గనుటకుం
గాదె యిట్లు నిశ్చయించి చేసినపనికి నిపుడు విచారం బేలయని పలికి
వెండియు నిట్లనియె.

186 ఉ. అర్జునుఁడైననేమి సురలైనను నేమగు విద్విషచ్ఛిదో
పార్జితమైన గోగణముఁ బట్టితి మెవ్వరు వచ్చిరేని వి
స్ఫూర్జిత బాహుసంపదలు సూపుద మొండొరు మీటి నిర్మలా
త్యూర్జిత కీర్తికారణ రణోద్ధతి వెల్వెలఁ బాఱ నేటికిన్.

187 చ. మనసుల నూలుకొల్ప యనుమానములెల్లను బాచియేచి వా
హనములు నాయుధంబులను నాయితమయ్యెడుభంగిఁ జేయుచున్
మొనలకు హెచ్చుగా మనము మున్ను గడంగినఁ గాక శత్రులం
గనుఁగొని యిట్టు లొండొరు మొగంబులు సూచుచు నున్నఁ బోవునే.

—: దుర్యోధనుఁడు ద్రోణాచార్యుల నధిక్షేపించుట :—

సం. 4—42—20.

188 ఆ. వారుల హేషితములు ననుకూలవాయు సం
చారములును మనకు జయము కలిమిఁ
దెలుపుచున్నయవి యుధిష్ఠిరానుజుఁ డొక్కఁ
డీ బలంబు గెలువ నెట్లు నేర్చు.

189 క. ఎవ్వరు వినినను దీనికి, నవ్వుదురని యెఱుఁగఁ డకట నా యెదు రెదురఁ
బ్బివ్వచ్చుఁ జూపి సేనలు, క్రొవ్వుఱఁ బలు పలుకు లిట్లు ద్రోణుఁడు పలికెన్.

190 తే. రోష మొండెను రాజ్యాభిలాష మొండెఁ, గాక యీతని రాకకుఁ గారణంబు
[1]పెఱ యెఱుంగమ యెదిరిని బెద్దఁ జేసి, పూని వందివిధంబునఁ బొగడనేల.

191 వ. ఆచార్యులైనవారలు కార్యంబు దవ్వులం గని యెడువారు గాన కయ్యంబు
తెఱంగు వారల నడుగ వలవదు బుద్ధిమంతు లిండ్లకడనుండి భోజనావసరంబుల
నాయుధ శ్రమ సమయంబుల నీతిశాస్త్ర గోష్ఠికాలంబుల నుచితాలాపంబులు
పలుకుదురుగాని పోట్లాడెడువారు గారు వారిం గలనం గలసి నిలువనీక
పిఱిందిదెస నిలిపిన మనకు వారు విజయంబు గోరుచుండుట లెస్స యనిన
విని యశ్వత్థామ యతని కిట్లనియె.

192 ఉ. కావలివారిఁ దోలి యెసకంబున గోవులఁ బట్టికొంటి నం
చీ వెడమాటలేల ధరణీశ్వర యింతకు మున్న వీటికిం
బోవవు శత్రునే పుడిపి పోయెడు వాఁడవు గావు నీవు సై
న్యావలి యైనఁ జేడ్పడక యాతల కెయ్యుట లేదు నేనియున్.

---

190 1. బీర మెఱుగమి - కొన్ని ప్రతులు ; బీర మెఱుగని — కొన్ని ప్రతులు.

193 క. సమరమున గెల్చి యెురు రా
జ్యము గొనియును సుజనుఁ డిట్టు లాడఁడు సిరి జూ
దమునఁ గొని రజ్జులేటికి
సమయం బరుదెంచెఁ దొంటిచందము గలదే.

194 ఉ. పాండవవీరులం గలన బాహుబలంబున నోర్చియే సము
ద్దండత నీవు దొల్లి ద్రుపదక్షితిపాత్మజఁ గొల్వులోనికిం
దెండని [1]వుచ్చి తద్దెసకుఁ దెచ్చుట సొబలు నీతిఁ గాదె యా
తండ మరల్చుఁగాక సముదగ్ర[2]త వచ్చు [3]విరోధి నిప్పుడున్.

195 వ. అబ్భంగి నవమానింపంబడిన[1]వాఁడు గావున ధార్తరాష్ట్ర[2]కులధూమ
కేతు వగు కపికేతనుండు దోఁచె నీకు దుర్మదంబున ద్రోణాచార్యుల
నధిక్షేపింపవచ్చు నంతియకాక దేవ దానవుల కయినను దుర్జయుండగు
నర్జునునకుం దలసూపవచ్చునే నయ విక్రమంబుల నతిలోకుండగు నతని
నెవ్వరికేనియుం బొగడవలయు [3]ననినం బుత్ర నిర్విశేషుండగు నిజ ప్రియ
శిష్యుని నగ్గించుట గురునకుం గొఱంతయె యింక సిగ్గుమాలి రణంబు
సేసెనేనియు ద్రోణుండ సేయుంగాని యే నిట్టిదాని కోర్వ నదియునుంగాక.

196 క. పరిభయాంతకుండు బడ బా,నలమును మృత్యువును నెదిరినం గొఱఁతవడఁ
[1]నిలిపినను నిలువు మార్కొని, చెలఁగిన నరుశరము లనవశేషము సేయున్.

197 ఆ. కుటిలబుద్ధు లిచటఁ గొనవు నెట్టన ఘన, దోర్బలంబు మెఱసి తొడరవలయు
నతఁడు గాండివమున నడ్డసాళులువై వఁ, [1]డురుల నంపవాన గురియుఁగాని.

198 క. విను మట్టులు గాకున్నం, దన గోవుల వెనక మత్స్యధరణీశుఁడు వ
చ్చిన మార్కొందుము నరుఁడేఁ, పున ముట్టిన నతని పొంతఁబోదుమె యధిపా.

---

194 1. పంచితద్దెసకు — ఎ.ద.వ; పంచియద్దెసకు — ఇ.ఉ.న.ల; పుచ్చియద్దెసకు — ఆ.ఏ.చ.వీ.శ. 2. విరోధుల సైన్యమిప్పుడున్ — మ. 3. కిరీటి — ఊ.

195 1. వాఁడగుటంజేసి — పెక్కు ప్రతులు. 2. కుల — పెక్కు ప్రతులలో లేదు. 3. ననినం — పెక్కు ప్రతులలో లేదు.

196 1. నిలుపుదుముగానిమార్కొని — ద.

197 1. డరుల — పెక్కు ప్రతులు.

199 వ. అనిన విని రాధేయుండు సక్రోధుండై యోధవీరలోకంబు నాలోకించి.

200 చ. వడిగొని గోగణంబుఁ బొదువం బఱతెంచితి రెల్లవారు ము
న్నొడఁబడి పాండునందనుల యున్నెడ యిమ్మెయిఁ గాన వేఁడి యి
ప్పుడు నరుఁగాంచి మీ రతనిపోటు నుతించుచు భీతి నిట్లు [1]వా
విడిచి యనేకభంగిఁ బృథివీపతి వీటిఁడిఁ జేయు టొప్పునే.

201 చ. వెఱచితిరేని నిల్వుఁ డొక వీరున కొక్కఁడ చాలుఁగాక యెం
దఱు వలయుం గపిధ్వజము దవ్వుల వ్రేల్మిడిఁ ద్రుంచి వైచెదం
బఱపెదఁ దత్పితాచముల భగ్నముసేసెదఁ దేరు సారథిఁ
నెఱఁకులు నొంచెదం బొదులు నించెద నర్జును గాత్రశాలలోఁ.

202 శా. జ్యాఘోషం బతిభీషణం బయి దిశాచక్రంబు నిండఁ శర
వ్యాఘాతంబున శాత్రవుండు వికలస్వాంతుండుగా నారద
శ్లాఘా పాత్రమునై యనర్గళ భుజా సంరంభతఁ రౌద్ర రే
ఖా ఘోరాకృతి యేన [1]చూపెద నశంకం జూడుఁడీ యేర్పడఁ.

203 క. క్రోధ జ్వాలలు నిగుడ వి,రోధి బలేంధనముఁ బొదువు క్రూరతమై దు
స్సాధమగు నర్జునాగ్నిని, సాధించెద నేన పూని శరవర్షమునన్.

204 వ. పాండవ మధ్యముండు పదమూఁడు వత్సరంబులు [1]పూఁచి పట్టి కయ్యం
బునకు వచ్చె నతని లావును బీరంబును లోకంబునకు నెక్కుయున్న యవి
యేనును గురుసేనయందు శక్తి శౌర్యంబులు గలవాఁడనపోలె వర్తించెదం
గావున నే మిరువురము నొండొరులకు బాహు బల విలాసంబును విక్రమ
క్రీడా కౌశలంబును బ్రకటించుట యుచితంబుగాదె యని వెండియు
నిట్లనియె.

---

200 1. వోవిడిచి – వ.స ; గావిడిచి – వ.

202 1. చూపెదను వేడ్కఁజూడుఁడీ – న ; చూపెదను జక్కఁజూడుఁడీ – వీ.శ.ష.

204 1. పూని – ఆ ; పూన్చి – ఓ.వ ; బుచ్చి – డ.

205 సీ. అనుదినంబును నంత కంతకుఁ బెరిఁగెడి యధిపతి మన్నన యప్పుఁ దీర్ప
నర్జును నోర్చెద ననిలోన నేనని యతనితోఁ బలికినపగిన నెఱపఁ
గర్ణార్జునులయందు ఘనుఁడెవ్వడగునొక్కొ యనుజనంబులసందియంబుమాన్ప
జమదగ్ని సుతకృపాశ్రయమునఁ బడసిన విలువిద్య కలరూపు వెలయఁ జేయఁ

ఆ. గనుట నేఁడు పుణ్యదినమయ్యె నాకు మీ,కెల్లఁ బోరుసూడ నిష్టమేనిఁ
జూడుఁ డట్లుగాక వేడుకలేదేని, సంతసమునఁ బసులజాడఁ బొండు.

206 వ. అనిన నమ్మాటలు విని కృపాచార్యుం డతని కిట్లనియె.

207 ఆ. కయ్యమున[1]క యెపుడుఁ గాలు ద్రవ్వుదు కార్య
గతికిఁ జొరవు నీతియుతులు సమర
మధమ సాధనముగ నాడుదు రర్థ సం
సిద్ధిఁ బొందు తెఱఁగు సేయునెడల.

208 క. అగు దేశకాల బలయుత,ముగఁ [1]జేసిన పోర నర్థములు మోఅకులై
తెగఁబాటి తమ్ము నెదిరిని, వగవక తొడరుటలఁ గీడు వర్తిల్లుఁ దుదిన్.

209 వ. అక్కిరీటి యొక్కరుండకాఁడె యని తలంతుమేని.

210 సీ. శక్రాది సురలతో సంగ్రామ మొనరించి ఖాండవం బేర్చె నొక్కరుఁడ కాఁడె
యాదవబలమెల్ల [1]నాఁగఁద్రోచి సుభద్రఁ గడిమిమ్మైఁ దెచ్చె నొక్కరుఁడకాఁడె
దిగ్విజయంబునఁ దేజంబుచేసె నిక్కురువంశమునకు నొక్కరుఁడ కాఁడె
బలముతో గంధర్వపతినోర్చి విడిపించెఁ గౌరవేశ్వరుని నొక్కరుఁడఁ కాఁడె

ఆ. యని నివాత కవచులను దానవుల నాతఁ, డొక్కరుండకాఁడె[2]యుక్కుమడఁచె
నమరులకు నజేయులగు కాలకేయుల, నొక్కరుండకాఁడె యొడిచెఁగర్ణ.

211 క. భూవరులెల్లను నొక్కట, ద్రోవదికై తొడరి యతనితోఁ బెనఁగి కడుం
జేవసెడి పోవునప్పుడు, నీవచ్చటఁగలవొలేవో నిక్కము చెపుమా.

---

207 1. కునెపుడు — కొన్ని ప్రతులు.

208 1. దొడరిన — ఉ.వ.

210 1. నాఁగి — వీ.శ.ష.స; నాగదోలి — అ.వ. 2. యుక్కడంచె — ఒ.బ.వ; యుక్కువడఁచె — వ.

212 శా. కుంతీనందను లొక్కఁడొక్కఁడ రిపుక్షోభంబు సంధిల్ల ధు
ర్దాంతస్థైర్య పరాక్రమంబులు మహోత్సాహంబునం జేసి ర
త్యంతోదగ్రతఁ బల్కె దీ విచట బాహాశక్తి యిమ్మేదినీ
కాంతుం డియ్యకొనంగఁ [1]బూనితి వృథాగర్వంబు నీకేటికిన్.

213 తే. ఏచి మున్నీరు చేయూఁత నీఁదనగ్ని
నుఱుక వాసుకికోఱలు పెఱుకఁ గడఁగి
నట్లుగాదె రాధేయ నీవర్జునునకుఁ
బోరనెక్కటి మార్కొనఁ బూనుటరయ.

214 క. బలుగాలిఁ బేర్చుదావా, నలమొక్కరుఁడార్వఁబోయినను దీఱునె నీ
చలముడుగు సాహసమునం, గలదే మేలెట్లు నధిపుఁ గావఁగ వలదే.

215 తే. కురువిభుండును భీష్ముండు గురుఁడు గురుత
నూభవుండును నీవునేనును గడంగి
కూడుకొని తాఁకుదముగాక క్రీడితోడ
నొంటి మార్కొనవశమె ముక్కంటికైన.

-: కర్ణుఁడు గృపాచార్యు నధిక్షేపించి పలుకుట :-

సం. 4–46–1.

216 క. అని పలికిన సంరంభం, బున నినసుతుఁడిట్టులను రివులయెడఁ జిత్తం
బుననీవు ప్రియము గలుగుటఁ, గనికని నినుఁదోడు పిలువఁగాఁ బతి బేలే.

217 క. పలినవాని ధనంబులు, బాలురు బంధువులుఁదారు బ్రతికినదినముల్
[1]వేలారిచి తిండ్రాతని, [2]మోలముగని పిదప భీతి నొదుఁగుదు రాజిన్.

218 క. జన్నములు సేయునెడఁ బ,క్వాన్నంబులు గుడుచుచుండు మధిపతినిన్నా
జన్నియవిడిచె రణముతటి, మిన్న [1]కకినువడక పొమ్మ్ము మిగ్గృహమునన్ .

---

212 1. జూపితి – కొన్ని ప్రతులు ; జూపెదు – వ ; జూపితె – ల.

217 1. ప్రవేలారిచి – సూ ; వేలడచి – ఎ.ద.ల ; మేలనుకొని – ఆ.ఒ.న ; మేలడిచి – గ.చ.వ ; ప్రవేలుమడచి – ఏ ; ప్రబేలడచి – న ; బేలడచి – ఐ. 2. యూలము – ఉ.వ ; యోలమి – వ.

218 1. కినుకుడిగి – ఆనం.ఎ.కవి.చ.వ ; కినుకపడక – ష.సూ ; కినుపుడిగి – ఇ.గ.

219 తే. ఏనువిల్లందుకొనిన నీరేడుభువన,ములును వడవడవడఁకు నాయలఘు బాహు
బలముఁ దలఁపక పలికితి పార్థుఁడనఁగ, నెంతవాఁడొక్కరథికున కింతయేల.

220 వ. [1]అనియె నిత్తెఱంగున నందఱుఁ బలుకు పలుకులెల్ల వినుచు గాంగేయుండు కౌరవేశ్వరు నుద్దేశించి ధర్మార్థ సంగతంబును [2]సువిహితంబుగా నిట్లను ద్రోణాచార్యుండు నీతిపథంబునం బలికె నాచార్య తనయు వచనంబులు చితంబులు కృపాచార్యుం డాడిన చందంబును దెఱంగువడియున్నయది మన్ననగల మానిసియగుట నంగరాజునకు సంగరపాటవంబు మాటలు దగుంగాక మాన్యుల [3]నధఃకరింప నగునే యని వెండియు.

221 ఆ. [1]నేల ప్రొద్దెటింగి చాలుమానిసి రణో,ద్యమమొనర్చి కాక తగిన వారి
చెవికిఁ జేఁదుగాఁగ నవమానవాక్యంబు, లుడుగ కిట్లు పలుకు టొప్పునెట్లు.

222 క. ధీరములావును మిగులఁగ, వై రులు తటిహైనఁ [1]దొడరవచ్చిన చోటఁ
దూరమున వెరవుతోడివి, చారము గలుగుటిది తగదె సద్బుద్ధులకున్.

223 ఆ. అరులగుణములైన నగ్గింతు రెప్పుడుఁ, గలయ బెరసినపుడు కలితనంబు
మెఱయుదురుమహాత్ములెఱుఁగఁడు తుదిమొద,లెట్టి వారినితఁడు బెట్టుపలుకు.

224 వ. ఆచార్యులైన వారలు పూజావాక్యంబుల కర్హులు గాక గర్హించుటకు విషయంబె యనుచుఁ గృపాశ్వత్థామలకరంబులకు నిజపాణి పుటంబులు సాఁచి యిట్లనుఁ బని చాలినంతగలదు విద్వచ్చుండు వచ్చుచున్న వాఁడు విరోధంబునకు సమయంబుగాదు మనమందఱముం గూడికొని కయ్యంబు సేయుదము బలవద్వ్య సనంబునందు భేదంబు గలుగు టొప్పదని బుధులు సెప్పుదురు వేదంబు లొక్కవలనను ధనుర్వేదం బొక్కవలనమ గలమియట్టి మహానుభావు లెందునుంగలరె కురుబలంబున కొకటివుట్టినం బ్రసిద్ధులరు గావున నది మీతలన నిలుచు నట్లగుటం జేసి.

---

220 1. అనియి త్తెఱంగు — పెక్కు ప్రతులు. 2. సువి — పెక్కు ప్రతులలో లేదు.
3. నుధిక్కరింప — ఆ.ప; ధిక్కరింప — అ.ఇ.ఊ.ఎ.

221 1. దేశకాలౌతు సంప్రేక్ష్య — మూలము 4-51-3.

222 1. దొడరి — ఐ.ఒ.ద.ప.ల.వీ.శ.ష.

224 1. కొకకీడు — ఇ.స; కునొకకీడు — కొన్నిప్రతులు.

225 క. ఱమియింపవలయు నొకఁడెఱుఁగ, గమినేమే నన్ననంతఁ గటకటఁ బడి భూ
రమణుని కార్యస్థితిచి, త్తములం దెడ సేయునట్టి తరమే మిరల్.

226 వ. అనిన విని వారలిట్లనిరి.

227 క. ఱమియింప నెవ్వరముభూ
రమణుని కార్యమున కెవ్వరము ద్రోణుల చి
త్తము శాంతివొందఁ జేయుట
మముఁ [1]దెలచుట యిట్టులేల మా కొలఁదులకున్.

228 వ. అనిన విని గాంగేయకర్ణులం గూర్చికొని కురుపతి గురునిం బ్రార్థించి యశ్వత్థామను వేఁడికొని కృపాచార్యులం దేర్చినం బ్రసన్నుండయి యోధ వీరులం గలయం గనుంగొని ద్రోణాచార్యుం డిట్లనియె.

229 తే. అలుక భీష్ముని పలుకుల యపుడ పోయె
మీఁది కార్యంబు నడపుఁడు మీరలింక
మోహసాహసములఁ గురుముఖ్యదెసకుఁ
గీడురాకుండఁదగఁ బరికింపవలయు.

230 క. వాసవనందనుఁ డెంతయు, గాసిలియున్నాఁడు మనలఁగని యించుకయుం
దా సైరణసేయఁడు[1]గను, మోసములేకొక్కమొగిన ముసరఁగవలయున్.

231 వ. అప్పుడు కురుపతి సమయకాలవిషయంబుగా నాడినమాటయుం గలదు దాని నిరూపించి యున్నరూపు గాంగేయుండు సెప్పనర్హుఁడనిన నతండు దుర్యోధనున కిట్లనియె.

-: భీష్మఁ డర్జును నజ్ఞాతవాస వత్సరవ్యాప్తి నిష్కర్షించుట :-

సం. 4–47–1.

232 సీ. రెండవయేఁట నొక్కం డధిమాస మిట్లెక్కిన యన్నెల లెల్లఁగూర్చి
కొనఁ బదుమూఁడుహోయనములు దప్పక నిన్నటితోడన నిండె నంత
యెటీఁగియ తమపూన్కి యెల్లనుదీర్చితి మని పొడసూపె నర్జునుఁడు నేఁడు
పాండు పుత్రులు ధర్మపరులు ధర్మాత్మజుం డేరి కధిష్ఠాత వారు ధర్మ

---

227 1. దలచుట – అ.ఓ.ప.ద ; దెలుచుట – ఇ.వ. శర.సూ.

230 1. గడుమోసము – అ.ఏ.ట.

తే. పథము దప్పుదురే యన్ని పాటులట్లు, పడినవారలు దటీయంగఁ బాఱనేర్తు
రెట్లు తమకించి నీతివిహీన వృత్తిఁ, దమకు నొకకీడు వచ్చువిధంబుఁగాఁగ.

233 ఉ. అట్టిదయైననాఁడ తటీయంబడి మూర్ఛితనంబు సేయరే
నెట్టన ధర్మపాశముల నిల్చిరి కాలము వేచియుండి రిం
కెట్టును వారు గొంత తమయే డ్తెఱు సూపక మానరేర్తురే
ముట్టఁగ వచ్చిరేని మనముం దగ నో ర్తము గాక దానికిన్.

234 ఉ. వచ్చినవాఁడు ఫల్గునుఁడవశ్యము గెల్తు మనంగ రాదు రా
లచ్చికినై [1]పెనంగిన బలంబులు రెండును గెల్వ [2]నేర్చునే
హెచ్చగుఁ గుందగుం దొడరుఁ జెల్ల విధంబుల [3]కోర్చుటట్లుగా
కిచ్చఁదలంచి యొక్కమెయి నిత్తటిఁ బొందగు[4]చేతయుం దగున్.

235 వ. అనిన విని కురుపతి దరహసితవదనుండగుచు నిట్లనియె.

236 ఆ. మనకుఁ బాండురాజతనయవర్గమునకు, [1]నెట్లు పొందు గలుగు నేను రాజ్య
భాగమీను [2]సమర [3]భంగిక [4]విక్రమ, నిరతిఁ బూనుటిదియ నిశ్చయంబు.

237 వ. అనిన నయ్యురువురవచనంబు లాకర్ణించి గురుం డిట్లనుఁ గార్య గతియును
గయ్యంబుభంగియు భూపతికంఁటె మిగులం గనియెడివారు లే రయినను
నా యెఱింగినయంత నొక్క తెఱంగు సెప్పెద నీ బలంబున నాలవ పాలు
గొని మహీపాలుండు సత్వరంబుగా ముందర పోవవలయు నఁతియసేన తద
నంతరంబ కదుపులం బొదివికొని చన వలయుఁ దక్కటి సగంబుతో మనము
నిలిచి మోహరించి యల్లనల్ల నరుగవలయుఁ గవ్వడి యెయ్యెడం గనిసె
నయ్యెడన తలపడవలయు నిశ్చైన మానవేశ్వరుండు సురక్షితంబుగా సందడిం
బడక నడచు గోవులు [1]నిన్నెలం గడచు మనమును ధనంజయునకుం జాలిన
యప్పుడ యట [2]దోడుపడ నెవ్వరు గలిగినను వారికిం [3]జాలి నిలుత మనిన

---

234 1. పెనంగెడు – వ. 2. వచ్చునే – ఎ.వ. 3. కోర్చుడట్లు – ఊ.ల.స ; కొచ్చునట్లు – ఎ. 4. సేతకుందగున్ – వ ; కెంతయుందగున్ – ఐ.

236 1. నేలపొందు పొసగునేని – ప.స. 2. సమయ – వ. 3. భంగిని – ఐ.వ. 4. విక్రమమున నియతి – ప.

237 1. నిన్నెలవు – ఎ.ట.త.వీ.శ.ష.స. 2. దొడర నెవ్వరు – ప. 3. జాలుపమనిన విని – న.స ; జాలితిమనినవిని – ఒ.ఓ.వ ; జాలెదమనివవిని – వ ; జాలింతమనిన

విని సురనదీ సూనుండు దాని కియ్యకొని రాజన్యునకు సైన్యంబుఁ [4]బంచి యిచ్చి పుచ్చి పసులకుం దోడగుభాగంబునుం బంచి యున్నంతవట్టు [5]చతు రంగంబుల [6]నియతి [7]సేసికొని యాచార్యుండు నడుమను గృపాచార్యుండు [8]వలపటను నాచార్యపుత్రుండు దాపటం గర్ణుండు ముందట వికర్ణ దుశ్శాసన శకుని సైంధవ సోమదత్త బాహ్లీక భూరిశ్రవః [9]ప్రభృతి యోధ [10]వీరులెల్ల నెడనెడం గలయ నిలుచునట్లుగా మోహరించి మహోత్సాహం బున [11]సన్నాహ సౌందర్యంబునొంది తాలధ్వజం బెత్తించి మెఱసి తాను [12]వెనుక యయి నడిపించుచుండె నట్టి సమయంబున.

238 చ. అరుదుగ [1]నిట్టు లొక్కని[2]కి నంత బలంబునకుఁ మహోగ్ర సం
గర మగు[3]డుఁ మనం [4]బతుల కాతుక మొంది కనుంగొనఁ సురే
శ్వరుఁడు సుదర్శనం [5]బనఁ బ్రశంసకు నెక్కు విమానమెక్కి యం
బరగతి వచ్చె దేవమునిపంక్తులు సిద్ధగణంబుఁ గొల్వఁగన్.

239 వ. అద్దివ్య [1]యాన రత్నంబునందు.

240 తే. స్వర్గమున నున్న రాజులుఁ జక్రవర్తి
లును [1]యథోచితచ్ఛత్రంబులును నిజాస్త్ర
చామరంబులుఁ జెలువొందఁ జారులీలఁ,
గొలిచియుండి వేడ్కలు కొనలు నిగుడ.

241 క. పాండుమహీపాలుండా, ఖండలుచేరువ[1]న పెద్ద గద్దియ నమరీ
మండలి [2]వీచోపు లిడఁగ, నుండి కనుంగొనుచు నుండె నుజ్జ్వల భంగిన్.

విని – స. 4. బనిచియున్నంత – కొన్ని ప్రతులు. 5. చతురంగ బలంబుల – పెక్కు ప్రతులు. 6. సరవి – ల. 7. సేసి యాచార్యుండు – అ.ఆ.ఏ.ఒ.ఓ.ట. 8. వలపల – ఒ. 9. ప్రముఖులగు యోధ – వ ; ప్రభృతులగు యోధ – అ. ఆ.ఊ.ఏ.ఐ.చ.డ.ద. 10. వీరులందరు – ఏ. 11. గాంగేయుండు తాల – వ. 12. ముంగలియై సేన నడిపించుచుండె – వ.

238 1. గ్రీడియొక్కని కనంత – ఊ. 2. కనంతబలంబుల – అ.ఇ.ఊ.ఏ.ట.న.ల.శ. 3. టుం – ఓ. 4. బధిక – త.వ ; బలర – ద.ప. 5. బునబ్రసిద్ధికినెక్కి – వ.

239 1. విమాన – ఏ.ఐ.చ.న ; విమానంబునందు – ద.శ.వ.

240 1. నిజోచితచ్ఛత్ర – ల.స.

241 1. ను – కొన్ని ప్రతులు. 2. వినుతింజూడగ – న ; వింజామరలిడ – ఉ.

242 వ. [1]అంత.

243 సీ. దేవదత్తాభీలరావంబు వెసఁ గర్ణముల దీటుకొన [1]లేటమొగము పడుచు
రథనేమిదళిత ధరాధూళి యంగంబులెల్లఁ [2]గప్పఁగ [3]వెలువెల్ల నగుచు
బహుళ కపిధ్వజ ప్రభలు లోచనములు మిఱుమిట్లుగొనఁ బర్వ[4]మేడు పడుచు
నుద్భటాకారసముద్ధతి మనము లుత్తలపాటు దోఁపంగఁ దల్లడిలుచు
తే. [5]నడచు కౌరవ[6]రాజసై న్యంబుఁగదిసెఁ, [7]దీఁగదిగిచినగతిఁ దనతేఱుమెఱయ
రయముమైఁ [8]జనిపళ్ళయ భైరవసహసి, [9]గర్జనోద్యగ్రతర్జనుఁ డర్జునుండు.

244 వ. ఇవ్విధంబునఁ గురుబలంబులఁ [1]గ్రోశద్వయంబునం గూడముట్టి క్రీడి తల యెత్తి చూచి యుత్తరున కిట్లనియె.

245 చ. ఇదియొక పెద్దగట్టిమొన [1]యీమొనముందట గోగణంబుతో
నదియొక యల్పసై న్య[2]మట యాతల వేఱొక కొంతసేన య
ల్లదె యిటు పంచిపెట్టఁ జనునంతటిలోన వృథాభిమాన దు
ర్మద బహుభాషియైన కురురాజెచటం జనుచున్నవాఁడొకో.

246 క. అరయుదము[1]గాని యిమ్మో,హరమునకును [2]డాపలించి [3]యరదముఁబోని
[4]మ్మురవడి [5]నతనిక యురికెద, నరుదుగనెబ్భంగి [6]నెవ్వ రడ్డంబైనన్.

---

242 1. పెక్కు ప్రతులలో ఈవచనము లేదు.

243 1. తేట – ద.వ. 2. గప్పిన – కొన్ని ప్రతులు. 3. వెలవెల్ల – వీ.ష.స. 4. మెండు – సూ. పెక్కు ప్రతులు. 5. నడుచు – కొన్ని ప్రతులు. 6. రాజు – ఒ.చ.ల. 7. దీగె–కొన్ని ప్రతులు. 8. జనె – త.వ. 9. గర్జితోద్యగ్ర – న.వ ; గర్జనోగ్రతర్జనుడగు – వ.

244 1. గ్రోశమాత్రంబున, గ్రోశద్వయ మాత్రమున, గ్రోశమాత్రంబు చనునంత కూడి – అని పాఠములు.

245 1. యీవల – ఇ. 2. మదియీవల – పెక్కు ప్రతులు.

246 1. గాక – డ.వ. 2. డాపలించి – కొన్ని ప్రతులు. 3. యరదము వోనిమ్మ – ఎ.వ. 4. మ్మురువడి – ఉ.ఎ.ఒ.జ.ట.ద.ల.శ.ష. 5. నటపై కురికెద – వ ; నతనికి నురికెద – కొన్ని ప్రతులు ; నతనిక యురికెదమరుదుగ – ట.వ. 6. నెంద – ఐ.ఒ.న.ప.ల.

247 ఉ. ఆతఁడు సిక్కనేని బలమంతయు విచ్చు మరల్ప వచ్చు గో
వ్రాతము [1]నట్లయైన సుకరంబుగ నంతట నెల్లఁదీఱు నీ
యాతత సేనయం దతని నారసి కానక యున్నవీరి ని
శ్లే తలడించి యాకదుపు నెయ్యఁగఁ బోదము గాక వ్రేల్మిడిన్.

248 క. విచ్చి చనకుండఁ బసులం, దెచ్చుట మునుమున్న వలయు తెఱఁగాపనికిం
జొచ్చియది చక్కఁబెట్టఁగ, [1]నచ్చోటన [2]దాయ మనకు [3]నగపడెడు బలే.

249 క. అనినవిని యుత్తరుండ, మ్మొన[1]వలపటఁ బెట్టి యరదమును బోవఁగ ని
చ్చిన సరస కరిగి కవ్వడి, కసువిచ్చి [2]బలంబు నెల్లఁ గలయఁగఁ జూచెన్.

250 వ. [1]ఇట్లు గనుంగొని [2]మధ్యదఱిణ వామాగ్ర పశ్చిమో[3]త్తర భాగంబుల
నిట్టిట్టి వారలు [4]నడచుచున్న వారని సారథితో నేర్పడంబలికి [5]వీరలలో
నురగకేతనుండు లేఁడతఁడు గోవులంగొనిపోవనోపు నిరా[6]మిషంబైన
యీ సేనతో ననిసేయంబనిలేదు [7]వీరలెయిది యడ్డపడి తడవు [8]సేయకుండు
నట్లుగా ముట్టికొని పసులన్ [9]బెట్టించి దొరయును [10]నెల గడవంబోవక
యుండఁ బొదువవలయుననిచెప్పి యతని నద్దెసకుఁ దేరు వఱుపం బనిచి
గురుకృప గాంగేయులకుఁ జరణ సమీప[11]స్థలంబుల [12]నిలువరెండును గర్ణా
భ్యర్ణ ప్రదేశంబులం జన రెండునుగా నాలుగేసి [13]యమ్ములేసిన నా సవ్య
సాచిం జూచి యాచార్యుండు పరిసర[14]వర్తులగు [15]నాప్తజనంబులతో నల్లన
యర్జునుం డింత [16]యొప్పియుండునే యని [17]యగ్గించి [18]వెండియు.

---

247 1. నట్టులైన – శ. కొన్నిప్రతులు ; నెట్లనైన – వ ; నేట్టులైన – ప.

248 1. నచ్చోనట. నచ్చోటనె, నచ్చోటను – వ. 2. డాయ – ఆ.ఊ.ఒ.జ. 3. నగ పడడటవే – వ ; నగపడడు – అ.ఐ.ట ; నగపడరు – త ; నగపడెడి – ఊ.ఒ.వ.ష.

249 1. వెలుపల – జ.వ ; వలపల – ఆ.ఉ.డ.త. 2. బలంబులెల్ల – ఉ.ఏ.ఐ.ట

250 1. ఇట్లు గలయం గనుంగొని–వా. కొన్ని ప్రతులు ; ఇట్లు గనుంగొని–ఆ.ఏ.ట.త.ద. 2. మధ్యమ దఱిణ వామ పశ్చిమో త్తర – ల ; మధ్యమాగ్ర దఱిణ – వ. 3. త్తర పూర్వదిగ్భాగంబుల – ఎ.ఏ.ట. 4. నడచుచున్నారని – ఐ.వ. 5. వీరిలో – పెక్కు ప్రతులు. 6. మిషయైన – వ.శ. 7. వీరలడ్డపడి – వ ; వీరలెదిరి యడ్డపడి – న.వ ; వీరయ్యెడ – ప ; వీరియ్యెడనెయిది – వీ.శ.ష. కొన్ని ప్రతులు. 8. సేయక మున్న వారల ముట్టి–చ.వీ.శ.ష. 9. బట్టించుకొని పోవుదొర – అ. 10. నెల–పెక్కు ప్రతు లలో లేదు. 11. స్థలంబులంబడ – చ.శ.ష. 12. వలనబడ – జ. 13. బాణంబులేసి– ఐ.ద. 14. వర్తులైన – ఉ.ఐ. 15. నాప్తులతోడ నల్లన–ఊ ; యాత్మజనంబుల – ఐ. 16. యొప్పుననుండునే – వ. 17. యెరిగించి – ఐ. 18. వెండియు నిట్లనియె – త.వ.

—: ద్రోణాచార్యుఁ డర్జునుంజూచి ప్రళంసించుట :—

సం. 4—48—3.

251 మ. విలసద్గాండివ చాలనోద్ధతి కనద్విద్యుల్లతాలీలగా
నలఘుస్ఫారకపిధ్వజధ్వని సముద్యద్గర్జ చందంబుగా
జలదాకారత [1]నొందెఁ దేరితఁడు పర్జన్యాకృతిం బొల్చె దో
ర్బల [2]తీవ్రారినిదాఘదుర్విషహగర్వస్ఫూర్తి [3]నిర్మూర్తిగాన్.

252 వ. ఇప్పుడు నాకుఁ బ్రణామంబులుగాఁ బాదంబుల మొదలం బడ రెండమ్మ్ము లేసి పెద్దకాలంబేనిఁ బాసి యున్నవాఁడు గావునఁ గుశల ప్రశ్నంబుగాఁ జెవులు సోఁకియు సోఁకములుగా రెండమ్మ్ము లేసెనని పలికి వెండియు నిట్లనియె.

253 క. [1]ఇడుమలఁ బదు[2]మూఁడేండ్లుం, బడి కడుఁగోపించి వచ్చె బలువిడినీక
వ్వడి దటియనుటకి వడిని, ప్పుడ [3]యిమ్ములఁ బ్రోవునెల్లఁ బొరిగొనెడు బలే

254 తే. విపినవాసంబు నజ్ఞాతవిధము వర్త
నంబు గడపి నవాభ్యుదయంబునొంది
రాత్రిఁబుచ్చి తోఁ తెంచుమార్తాండుమాడ్కిఁ
జూడ నుజ్జ్వలుండగుచు నర్జునుఁడు పొలిచె.

255 వ. అనియెఁ గృపాచార్య భీష్ములు పార్థబాణపాతప్రకారంబులు ప్రణామ కుశల ప్రశ్నంబులు నంతరంగంబులం గనికొని సంతసిల్లిరి ధనంజయుండును దక్కినవారికి దుర్నిరీక్ష్యుండగుచు నమ్మోహరంబుదెస ననాదరంబు సేసి గోవులపజ్జంబోవుచుండె నతనిం జూచి సురనదీసూనుం డు కురువీరులతో నిట్లనియె.

---

251 1. నొప్పె — ఐ.ట.ద.న.శ.ష.స ; బొందె — ఆ.ల ; నొంచదేరతడు — వ. 2. తీవ్రాతి — ఆ.ద.వ. 3. మన్మూర్తిగాన్ — వ.స ; నున్మూర్తిగాన్ — స ; నిర్మూర్తితో — మ ; నిర్మూర్తియై — బ ; శోభిల్లగా — వ ; తన్మూర్తిగా — వ.

253 1. ఇడుముల—కొన్నిప్రతులు. 2. మూఁడేడులువడి—కొన్నిప్రతులు. 3. యిమ్ముటి—చ.వీ.శ.స ; యిందర — బ ; యీమన — వ.

256 క. చిరకాలమునకుఁ గంటిమి, నరునక్కట వీఁడు సజ్జనప్రియుఁడు సుహృ
త్పరతంత్రుఁడు శాంధవహితుఁ, డరిభీకరుఁ డిట్టివారలవనిం గలరే.

257 క. మనచూడ్కికి ప్రేఁగయి యీ
తనియతులితమూర్తి యత్యుదాత్తతఁ గడునొ
ప్పినయది గంటిరె జగమె
ల్లను [1]నేలఁగఁదగు సముజ్జ్వలత యూహింపన్.

258 క. వెనుకదెస వచ్చి కదిసియుఁ, దనరథము దొలంగనిచ్చి తఱియఁబడుట కొ
ల్లనితలఁపు గలిగి క్రేఁగం,టన మనలం జూచుచుం గడచి యటనడచెన్.

259 క. మొనఁగలయఁ జూచి యూరక, చను టధిపతి నరసి తానిచటఁ గానక యా
తనిపజ్జ నరుగుతెఱఁగగు, ననుమానము లేదు క్రోధమగలము మదిన్.

260 చ. మనకును గౌరవేంద్రునకు మధ్యముఁ జొచ్చినయేని నాతఁడ
ర్జునునకు నొంటి సాలఁడని రుద్రుఁడు నెక్కటి మార్కొనంగ లేఁ
డనిన నొరుండు శక్తుఁడె రయంబుమెయిఁ [1]మనమెల్ల నిప్పుడా
తనికడ సేరఁగాఁ జనుట దప్పినఁ గార్యము దప్పునెంతయున్.

261 ఆ. వాసవాత్మజుండు వసుధేశనందను, ముట్టికొనిన నొకటి వుట్టనేని
మన ప్రయోజనంబు మటియేమి పసులవి, యేటి [1]కొండుధనము లెల్లనేల.

262 వ. అని పలికి [1]బలంబుఁ బురికొల్పికొని యతండు రాజరథుణ తత్పరత్వం
బున నరదంబు సత్వరంబు సేసిన సేనాపతిం గని సైనికనికాయంబులుం
గడఁగి చనందొడంగె నిప్పాట నమ్మేటిమొనయును వెసంబోవ గోవుల
కావలిమూఁకయు వానిందఱిమికొని యతిరయంబున నరుగం దానును
గెలనఁ గ్రోశద్వ్యయమాత్రంబు నడచి పురుహూతపుత్రుం డుత్తరునకిట్లనియె.

---

257 1. నేలఁగనగు – చ.వ.వీ.శ.ష.

260 1. మొనలెల్ల - ఇ.జ.వ.

261 1. కొడ్లన – ఎ.ల.

262 1. బలంబు – పెక్కుప్రతులలో లేదు.

263 మ. ఇదె గోవర్గము సేరవచ్చితిమిపో నింకేల సై న్యంబులుం
గదియఁ వే చనుదెంచె రెంటినడుమం గాఁజొచ్చి యీవచ్చును
న్మద వీరావలికిఁ భుజావిభవ విన్యాసంబు [1]గాన్పించి మా
న్నెద గర్వంబు మరల్చెదం బసుల నాచేఁ జిక్కు రా జెమ్మెయిన్.

-: యు ద్ధా ర ం భ ము :-

సం. 4—48—12.

264 క. అనుటయు విరాటతనయుఁడు
మొన కడ్డముగాఁగఁ దూర్పు మొగమై రథముం
గొని కట్టెదిరికిఁ బోయినఁ
దనమూఁపులు రెండునపుడు దలకుం గడవన్.

265 వ. తేరు సమ్ముఖంబు సేయించి పేరు వాడి క్రీడి కరతలంబె త్తి నిలు నిలు మని యదల్చిన ఘోషంబుతోడన వెడలునిశితశరపరంపరల దట్టంపుఁ బఱపున నంబరంబు నీరంధ్రం బగుటయుఁ దదంధకారంబును భయతిమిరంబునుం గలసి గుండియ లవిసి కురుబలంబు లెదురునడవను మరలంబఱవను మఱచి వెఱచఱచి హరి తనహ స్తలాఘవ ప్రశ స్తి దక్కం దక్కినచేష్టలు దక్కియుండె నతండు గోవుల వెనుకంబోవు నల్పబలంబు బెదరి తూర్పుదెసకుం జెదరు నట్లుగా నరదంబుఁ బఱపించి తెఱపిసూపి వెలిచీర సారించి దేవద త్తంబు పూరించినం గేతుకపి గర్జిల్లం దదీయభూతంబు లార్వ మౌర్వీరవంబును రథనినదంబును బ్రతిపతాకినీ తుములంబును గగనంబునం బొగడు నమరుల యెలుంగులును నొక్కటఁ జెలంగ సముదిత సాంద్ర సంరావంబు రోదసీ కుహరంబు నిండిన నొండొండ [1]తోకమట్ట లెత్తుకొని నేలమట్టవియుచు నద్రువం బసులు వెసం దిరిగి మున్ను విచ్చుండు వచ్చిన జాడ గైకొని దక్షిణదిశకుఁ [2]గెరలు వొడుచుచుం [3]దెరలం బాఱిన.

---

263 1. గావించి — పెక్కు-ప్రతులు.

265 1. నుంట — పెక్కు-ప్రతులు ; తోకమట్ట—చ ; మట్ట — వా. శర.సూ. 2. జిట్టలు— వీ. ష.స ; జెరలు — ఊ.ఒ.జ.వ.స ; దెరలు — స. 3. మరలం — కొన్ని ప్రతులు.

266 క. గోవులతోఁ బొదువంబడి, పోవుచునున్నట్టి గోపపుంజంబు తదీ
యావసరంబున సరభస,మై వానిపిఱుందఁ [1]దిరిగి యమ్మ్రోయిఁ బఱచెన్.

267 ఆ. అప్పుడర్జునుండు దప్పకచూచి యీ, బలము పసుల కడ్డపడకయుండ
నెడ సొరంగ వలయునిట యెద్దుకొనుమని,పనిచె మత్స్యభూమిపాలసుతుని.

268 క. పనిచిన నాతఁడునమ్మ్రోయిఁ. జననిచ్చె రథంబు గోపసంఘముఁ దిరమై
కొనిపొండు పసులనోడక, యని తానెలుఁగిచ్చి వీటికై నూల్కొలిపెన్.

269 వ. అట్టి సమయంబున.

270 క. కరితురగసమితిఁ [1]గారొక్కని
కురు[2]వీరుల మొనలు మొగులుకొమరునఁ గవియన్
శరవేగంబున నరుఁడు
ద్ధురమారుత చండభంగి దోఁపఁ దెరల్చెన్.

271 క. కదిసిన బలములు విచ్చినఁ, గదుపులఁ జెదరంగనీక గాండీవి వెసం
బొదివి యటకడపె నవియును,గొదగొని తమపొలముసొచ్చె గోపాలురతోఁ.

272 వ. అనిచెప్పిన విస్మయంబు నొంది.

273 ఆ. పసులు వట్టువడిన పదపడి నరుఁడెద్ది, యాచరించెఁ గౌరవాధినాథుఁ
డేమిసేసె బలము లెట్లయ్యె భీష్మాది, వీరులెవ్విధంబువారలైరి.

274 వ. అనవుడు.

275 మ. నవతా [1]దూర పురాణ తానుపగతా నానాత్వ సంశోభితా
వివిధత్వాపగమోజ్జ్వలా బహుకళావిర్భావశాలీ సము
ద్భవ రాహిత్య నిరూఢ సూక్ష్మతర [2]సంభాసా మహోస్థూల మూ
ర్తివిశేషా నిరూపాధికా గుణమయా ధీ[3]వర్తకా నిష్క్రియా.

---

266 1. దగిలి – వీ.ష.స.

268 1. నెలిఁగించి – వా.సూ ; వెలుఁగిచ్చి – ఓ.ద.వ.వీ.శ.శ.ర.ష.స ; నెలుగెత్తి – ఆ.ఏ.ఒ.చ.ట.త.

270 1. దారొక్కని – పెక్కుప్రతులు. 2. వీరులు మొగులుగముల - పెక్కు ప్రతులు.

275 1. గార – ట ; రూప – శ ; ధూత – ఉ ; భూత – వ. 2. సంభావా – పెక్కుప్రతులు ; సంభాషా – ఐ.జ.త.న.వ.స. 3. వర్తనా – వీ.ష.స.

276 క. అంతఃకరణ చతుష్టయ, శాంతి సముద్యద్వివేక సంపద్వేద్యా
చింతా తంతుతుల్యటనా, త్యంతవిదగ్ధైకభజనతత్పర హృద్యా.

277 మాలిని. ప్రణమదవనవిద్యా ప్రౌఢ సంరూఢకాంతి
ప్రణుత చరణపద్మా పద్మజాదిత్య సత్పో
షణ చతుర దయా విస్ఫారితా లోకలోకా
పణ నిపుణ జనాంచద్భక్తి విక్రీతమూర్తీ.

గద్యము

ఇది శ్రీమదుభయ కవిమిత్ర కొమ్మనామాత్య పుత్ర బుధారాధన
విరాజి తిక్కన సోమయాజి ప్రణీతంబయిన [1]శ్రీ మహా
భారతంబున విరాట పర్వంబునందుఁ
జతుర్థాశ్వాసము.

278 1. శ్రీ మహాభారతంబున — పెక్కుప్రతులలో లేదు.

—:o:—

శ్రీ మదాంధ్ర మహాభారతము

విరాటపర్వము - పంచమాశ్వాసము

1 శ్రీ[1]సంపాదనచాతు
ర్వా సేవ్యపదారవింద యోగికవిద్యో
[2]ద్భాసితమూ ర్తి [3]మయాత్మ
వ్యాససమాసై కరూప హరిహరనాథా.

—: అర్జునుఁడుత్తరునకుఁ గౌరవవీరుల వేఱువేఱు నిరూపించి చెప్పుట :—

సం. 4—49—1.

2 వ. దేవా వైశంపాయనుఁడు జనమేజయున కిట్లనియె నివ్విధంబున విరోధివర్గం
[1]బుక్కుదక్కి వెక్కసపడి చూచుచుండ నిరర్గళ భుజార్గళ సంరంభ విజృంభ
ణంబు శోభిల్లఁ బసులఁ [2]బెట్టించి యనతిదూరవర్తియగు కౌరవచక్రవర్తి
దెసం గనుంగొని ధనంజయుండు భూమింజయు నక్కడఁదేరు [3]వఱుపం
బనుప నప్పళించు నప్పుడు కురువీరులు గూడుకొని మూఁడువేల రథంబుల
తోడను గాంగేయకర్ణ లొక్కొక్కరుండు వేయింటితోడను దలకడచి రాజున
కడ్డపడి కవ్వడిదిక్కు మొగంబుగాఁ దిరిగి రట్టియెడఁ గదుపులు వట్టువడుటకు
నిట్టూర్పు [4]నిగిడించుచు [5]మగిడి మనుజపతియు [6]ననుజసహితుండై సహస్ర
స్యందనంబులతోడ వెన్నుదన్ని నిలిచె నంతఁ దక్కటిబలంబులు [7]నెయిదికొని
యమ్మెయిన [8]దళంబుగాఁ [9]గవిసిన.

---

1 1. సంపాదిత చాతుర్వా — ఆ.జ.బ. 2. సద్భాసితమతి (గుణ) మూ ర్తిమయా, వ్యాస సమానై కరూప — స. 3. మయా విన్యాస సమానై కరూప — వీ.శ.ప. పెక్కు ప్రతులు. అర్థము విచార్యము; మయాసం (శ్రీ. సద్) వ్యాస సమానై కరూప—స. తెలుఁగునందలి యుద్ధ వర్ణనమునందు చాల భాగములు భండార్కరు ప్రతిలో అధిక పాఠములుగా అథోజ్ఞాపికలో చూపఁబడియున్నవి. ఈ భాగములు కుంభకోణ ప్రతి యందు విరాటపర్వము 56 వ అధ్యాయమునుండి కలవు.

2 1. బుక్కు సెడి — ట. 2. బెట్టించికొని — డ ; బెట్టించుకొని—ఆ.ఊ. 3. వఱుపం—కొన్ని ప్రతులలో లేదు. 4. నిగుడించుచు — కొన్ని ప్రతులు. 5. మగుడి — పెక్కు ప్రతులు. 6. ననుజ తనుజ—ఆ.ఇ.జ. 7. నెదురుకొని, డికొని—అని పాఠములు. 8. సరభసంబుగా—ఆ.వీ.శ.ప ; నడ్డంబుగా — ఉ. 9. గలసిన, గదిసిన, గవసిన — అని పాఠములు.

3 క. కనుఁగొని యెలనవ్వొలయువ,దనమున గరువంపుఁజెన్ను తలకొనఁగా న
ర్జునుఁడు విరాటసుతునకి, ట్లనుఁ గేవలవీరరసమయాత్మకుఁ డగుచున్.

4 సీ. కాంచనమయవేదికా కనత్కేత నోజ్జ్వలవిభ్రమమువాఁడు కలశజుండు
సింహలాంగూల [1]భూషితనభోభాగకేతు ప్రేంఖణముపాడు ద్రోణసుతుఁడు
కనకగో వృషసాంద్రకాంతి పరి[2]స్ఫుట ధ్వజసముల్లాసంబువాఁడు కృపుఁడు
లలితకంబు ప్రభాకలితపతాకా విహారంబువాడు రాధాత్మజుండు

తే. మణిమయోరగరుచి జాలమహితమైన
పడగవాఁడు కురుక్షితిపతి మహోగ్ర
శిఖరఘన తాళతరువగు సిడముపాఁడు
సురనదీసూనుఁ డేర్పడఁ జూచికొనుము.

5 క. గురునకుఁ బ్రదక్షిణంబుగా, నరదముఁ బోని త్త మిమ్మహాపురుషునెడం
బరిభవము వలవదీతఁడు, కురుకుల నృపతనయశిక్షకుఁడు సుమ్మనఘా.

6 క. శస్త్రప్రకారనిపుణుం, డస్త్రవిదుఁడు దూరపాతనాభీలుఁడు వ
ర్చస్త్రాసితరిపుఁడు, ధను శ్శాస్త్రపరిజ్ఞానఘనుఁ డసదృశుఁడు శక్తిన్.

7 ఉ. ఈతని తోడికయ్యమున కియ్యకొనందగదేను దుష్పథ
ద్యూత [1]జయోద్ధతుండగు సుయోధనునిం [2]బరిమార్ప్ బోవుచో
శాతశరోత్కరం బితఁడు చక్కఁగ నేయునొ నన్ను నేయఁడో
చూతము దాన మున్ననికిఁ జొచ్చినఁ జొ త్తముగాక పిమ్మటన్.

8 క. గురువుత్రుఁడు తేజోనిధి, సురాసురుల్ కైనఁ దేటిచూడ నరిది సం
గరమున నీతని నీశ్వర, వరజనితుఁడు మేటి కౌరవవ్యూహమునన్.

9 క. ధైర్య[1]ధనుఁడితఁడు ద్రోణా,చార్యుల కెనవచ్చు దివ్యశరవిదుఁడు కృపా
చార్యుఁడు మత్పితృసఖుఁడా, చార్యక మొనరించె మాకు శైశవము తఱిన్

---

4 1. సంశ్రిత – అ; భాసిత – ఉ. 2. స్ఫురధ్వజ సముల్లాస – అ.ఉ.ఏ.ఓ.జ.ట.ద.

7 1. జయోన్నతుండగు – పెక్కు ప్రతులు. 2. దెగటార్ప – ద.

9 1. ఘనుడితడు – అ.ద.

10 తే. వీర లిరువురు [1]మాన్యులు వీరితోడి, కయ్యమునకిప్డు మనమంత గాలుద్రవ్వ
వలవ దెచ్చోట నెదురుగాఁ మెలఁగి రచట, మనరథం బల్లనల్లన చనఁగ నిమ్మ.

11 శా. యోధాగ్రేసరుఁ డిద్ధతేజుఁడు రణోద్యోగాసురక్తుండు దు
స్సాధప్రక్రమ బాహువీర్యుఁడు కురుక్ష్మాపాలవాల్లభ్యల
క్ష్మీధామాత్మ్ముఁడు [1]జామదగ్న్య కవితల్రేష్ఠాస్త్ర విద్యాధ్యుఁ డీ
రాధేయుం డొకచీరికిం గొనఁడు వీరవ్రీతమున్ బోరులన్.

12 క. శౌర్యాటోపంబున దో, ర్వీర్యంబున నస్త్రశస్త్ర [1]విత్వమునను మా
త్సర్యంబు సేయు నాకును, దుర్యోధనుఁ డెపుడుఁ దన్నెదురు సేయంగన్.

13 చ. అతిదృఢవేధి పేరుగల యట్టిమగండు రణంబు గల్గె నేఁ
డితనికి నాకుఁ దెల్లముగ నిట్టియెడం బరికించి చూడుమీ
మతి గలఁగంగ నీక యనుమానము వాయఁగ నీవు సాయకో
ద్ధతిఁ బ్రకటించుచో బహువిధంబుల నిద్దఱతారతమ్యముల్.

14 క. [1]ఈయన ననుఁగని[2]సై రణ, [3]సేయండితఁడగ్గమైనఁ [4]జిచ్చుఱపిడుగై
పోయి పయిఁ బడుదు నీవర, వాయించుకలేక [5]పఱపవలయు రథంబున్.

15 ఉ. ఉగ్రుఁడనూనమాన మహిమోన్నతచిత్తుఁ[1]డజయ్యవిక్రమో
ద్యగ్రుఁడు హస్తలాఘవ సమన్వితుఁ డేయునెడల్ సమగ్రకో
పాగ్రహ[3]బుద్ధి మాదెస [4]ననార్యుఁడు కార్యమునందు ధార్తరా
[5]ష్ట్రాగ్రజుఁ డీతనిం గదిసినప్పుడు పండువు నాకు నుత్తరా.

---

10 1. పూజ్యులు – ద.

11 1. జామదగ్న్య కలిత – శ.ష. పెక్కు ప్రతులు.

12 1. విద్యోన్నతిమా – ద.

13 1. దృఢవేధి – స; దృఢవేది – వా. పెక్కు ప్రతులు.

14 1. ఈయన ననుఁగని – వీ.శ.ష. పెక్కు ప్రతులు; ఈయెడ ననుఁగని – వా. 2. సైరణ – ఏ.ట.ద.వ; వారణ – వా. పెక్కు ప్రతులు. 3. సేయం డితఁడగ్గమైన – పెక్కు ప్రతులు; సేయుడు నితఁ డగ్గ – వా. 4. జిచ్చర – కొన్ని ప్రతులు. 5. నడపవలయు – జ.

15 1. డజేయ విక్రమో – ల.శ.ష. పెక్కు ప్రతులు. 2. సమంచితుఁ – వ. 3. వృత్తి – వ. 4. నవార్యుడు – ఆ.ఓ.జ.త. 5. ష్ట్రాగ్రణి యీతనిం – వ.

16 తే. అరసికొని యెన్నిభంగులనైన నితని
తేరు మనబారి కగవడు తెఱఁగుగాంచి
యడరి బాసటయై యెవ్వరడ్డపడిన
[1]మెఱపు మెఱచిన చాడ్పునఁ దటీయఁ[2]జొరుము.

17 క. అస్మత్పితామహుం [1]డతి, విస్మయ [2]జననప్రతాప విభవాగ్నిశిఖా
భస్మీభూత ప్రతిప, దుస్మయ కాననుఁడు ప్రథమగణ్యుఁడు బుద్ధిన్.

18 క. బహుమహితాయుధ విద్యా, రహస్యసంవేది ధార్తరాష్ట్రులకును మా
కు హితంబ కోరు సముఁడై, సహాయమగు వారలకు నచటఁ దానునికిన్.

19 క. వివిధములగు లక్ష్యంబుల, నవలీలం దునియనాట నవియఁగ నేయఁ
భువనైకధన్వి నత్యు, గ్రవిచేష్టితు నోర్చెఁ బరశురాముం బోరఁ.

20 క. శంతనునందనునరదము, పొంతంబోవలవ [1]దలుకవుట్టి యతఁడు భూ
[2]కాంతునకు సైన్యమునకుం, జెంతలఁ జేరంగ నీక సిలుగులఁ బెట్టున్.

21 వ. అని యిట్లు వేఱువేఱం జూపి క్రమంబున నేర్పడం జెప్పి సవ్యసాచి సమ
రోన్ముఖుం డగు సమయంబున [1]సస్మితుం డగుచు నశ్వత్థామ రవితనయు
నవలోకించి యిట్లనియె.

22 క. నినునీవ పొగడికొని పలి,కిన పలుకులు పెక్కు గలవు కీడి యనికి వ
చ్చినవాఁడిదె పులివలె మా,ర్కొనరాదె కర్ణ సేనకుం బ్రియమెసఁగన్.

23 క. తలఁకు గలదేని శకునిం, బిలిచి విచారింపఁ బొమ్ము పృథివీపతి నీ
తలన [1]మనకార్యఖడ్గం, బులమోపెక్కించె రిత్తవోవునె నీకుఁ.

---

16 1. మెఱుగు – పెక్కు ప్రతులు. 2 జనుము – ఇ.జ.

17 1. డరి విస్మయ – ల స. 2. జనక ప్రతాప విభవాగ్ని - కొన్ని ప్రతులు.

18 1. పహాయుఁ డగు నచటఁ దాను సన్నిధి యగుటన్ – స.

20 1. దలుక బుద్ధి – ఆ.డ. 2. కాంతుదెస – స.

21 1. సస్మితానను డగుచు – కొన్ని ప్రతులు.

23 1. తన కార్య – చ.వి.ష.సూ ; మును కార్య – ప.

24 వ. అనిన యతండు కోపిధఘూర్ణమాన [1]తారకుండగుచు నిట్లనియె.

25 చ. తలకెఁడు వానికిఁ మగఁడ తానఁటె నన్నడఁకించువాఁడి సీ
పలుకకు భీతునట్లొదుఁగఁ బాఱునె శూరుఁడు నిన్ను నచ్చి యే
కలనికి వచ్చితిఁ నరుఁడ కాఁడట వాసవుఁడై ననేమి నా
బలముఁ జలంబు నేరిమియు బంటుతనంబును నీవచూడుమీ.

26 క. అని కడఁగు నినసుతునకు
న్మనుదోహిణుఁడు దోహిణనందనుఁడుఁ గృపుఁడును శాం
తనవుఁడుఁ గడఁగుట దుర్యో
ధనుఁ డవలోకించి యత్యుదగ్రితఁ [1]గడఁగెఁ.

27 వ. ఇవ్విధంబున నయ్యేవురు దొరలును ధరణీశుండును సరభసంబుగా బర
వసంబు సేసిన దుశ్శాసన దుష్పహ దుర్ముఖపముఖ నిఖల కురుకుమార
నికాయంబును శకుని సైంధవ పభృతి బంధు[1]నివహంబును బాహ్లిక సోమ
దత్తాది సామంత నికురుంబంబును మఱియునుగల వివిధ యోధవీరనిచ
యంబును నొక్కటఁ గరటిఘటాఘోటక ధట్టరథ యూథపదాతి వితతి
సంరంభ శుంభత్సేనా సమూహసహితంబుగాఁ దోచి నడచిన.

28 చ. ధరణి వడంకె ధూళి దివిఁ[1]దన్నిన [2]భానుని గానరాద బం
ధుర వివిధపకార పటుతూర్య రవంబులఁ బొంగె దిక్కులా
స్ఫురిత మహాయుధోగ్ర రుచిపుంజ విజృంభణ ఘోరమయ్యె నం
తరము సహస్రనేత్రిముఖ దైవతమండల దుర్నిరీక్షమై.

—: అర్జునుఁడు కౌరవసైన్యంబుల నుఱుమాడుట :—

29 వ. అట్టియెడ నుద్భట హాసోల్లాసభాసురముఖుండగుచు శతమఖతనయుండు

---

24 1. మానసుం డగుచు – కొన్ని ప్రతులు.

26 1. నడరెన్ – కొన్ని ప్రతులు.

27 1. జనంబును – కొన్ని ప్రతులు.

28 1. దాకిన – పెక్కు ప్రతులు. 2. భానుఁడు గానరాఁడు – వీ.

30 చ. గుణమున ల స్తకంబునను గోటియుగంబునఁ [1]గేలఁ దార భీ
షణముగ నుప్పతిల్లి రభసంబున రేఁగినమాడ్కిఁ దివ్వి మా
ర్గణనికరంబు లొక్కట నరాతిబలంబులఁ గప్ప గాండివ
క్వణనము రోదసీకుహరకర్పరముం బగిలింప నుగ్రతన్.

31 క. తలపడి తలమీటినకా
ల్బలములఁ బొడిసేయు మటియుఁ బై పైఁ బీనుం
గులఁ ద్రొక్కికొనుచు వెస ముం
గలిమొనఁ గవియుటకు [1]వేడ్క కడలుకొనంగన్.

32 క. తనదృష్టియు ముష్టియుఁదగు
ననువున మొన్నెత్తి యేయునతఁ డప్పుడు డిం
చిన గాయముల సపాటం
బునఁ బదియుఁబదేను నుచ్చిపోయెం గోలల్.

33 చ. ఉడుగక [1]వెండియుఁ సుభటు లొక్కమొగిఁ వెసనంటఁదాఁకి క
వ్వడిపటుబాణభాస్వదనివార్యసముద్ధతిఁ జేసి మంటలో
మిడుతలు సొచ్చినట్లయిన మేటిమగల్ గని యూడఁబోక బ
ల్విడి మటియుఁ వడింబొదువ వ్రేల్మిడిఁద్రుంచె నతండు తోడుఁగొతో.

34 తే. అంతకంతకుఁ గదిసి సైన్యములు సుట్టు
ముట్టి శస్త్రాస్త్ర సంచయము నభంబు
దీటుకొనునట్లు సేయఁ గిరీటిగాండి
వంబుపరిచాలనంబు దీవ్రంబు గాఁగ.

35 సీ. గోర [1]బోఁజినమాడ్కిఁ గొన్నింటిఁ జక్కసాఁబాలుగా వ్రయ్యలువాపిపాపి
[2]బాడిసనఱకినభంగిఁ గొన్నింటిఁ దుత్తునియలుగా [3]బిట్టు త్రుంచిత్రుంచి
వెస నంపమున నిడ్డ[4]వసిగఁ గొన్నిటిని సుమంతలుగా నుఱుమాడియాడి
పనివడి ఓలఁ గొట్టినలీలఁ గొన్నింటిఁ జిఱునిగ్గుగాఁ బొడిసేసి చేసి

---

30 1. జాల భీషణముగ – శ.ష. కొన్ని ప్రతులు.

31 1. యు గడక – ఏ.ట.

33 1. వెండియున్ – వి.శ.ష. పెక్కు ప్రతులు ; నెంచియున్ – వా.

35 1. జీరినమాడ్కి – వి.శ.ష. కొన్ని ప్రతులు. 2. బాడిద, బాడిత, బాడిశ – అని పాఠములు. 3. బెట్టుత్రుంచి – కొన్ని ప్రతులు. 4. పసగ – ద.

తే. యడరి పొదివినబలము నానాయుధములఁ
బ్రతిహతంబులఁ గావించె నతిరయమున
నతతధ్వజ సూతహయత్వలసద
ఫల్గురథవల్గనుండగు ఫల్గునుండు.

36 క. ఆమెయిన వివిధవర్మ, స్తోమం బఱువుల్గ నేసి సునిశితబాణో
ద్దామ ప్రసారవిభవ, శ్రీమార్తుర కద్భుతంబు సేసెం గడిమిన్.

37 క. గర్జద్గుణుడై పగతుర, జర్జరితాంగులుగఁ జేసె సాయకజాల
స్ఫూర్జన [1]చూపఱు వొగడఁగ, నిర్జరవరనందనుండు నిమిషార్ధమునన్.

38 శా. శక్తిస్ఫారధనంజయాయత భుజాసంరంభగాండీవని
ర్ముక్త క్రూరశరావలీ దళితశత్రువ్రాతముల్ శోణితా
సిక్తాకారతఁ బొంది సాంద్రకుసుమశ్రేణీవికాసోల్లస
ద్రక్తాశోక తరువ్రజంబుల క్రియఁ రంజిల్లి యొప్పెం గడున్.

39 చ. తదవసరంబునఁ దొర లుదగ్రతఁ ద్రోచిన వజ్రఘట్టముల్
మదమున నొక్కఁ బెట్ట బలమర్దను సూనురథంబు గ్రక్కునం
బొదివెఁ దురంగకింకిణులభూరిరవంబుఁ గరీంద్రఘంటికా
ధ్వ్యదితనినాదముఁ రథవరోత్థితఘోషము [1]నుత్కటంబుగన్.

40 తే. అట్టియెడ వేల్పు వచ్చినయట్ల మేను, పొంగ నలిరేఁగి పాండవపుంగవుండు
మత్స్యనృపనందనుని బలుమాటతోడి, యేపు సెవికిని జూడ్కికి నింపునొసఁగ.

41 క. మేదుర దీర్ఘతరంబగు, నాదం బెడ తెగకగుణమునను వడి నిగుడం
గోదండము సంతతవల, యోదాత్తస్ఫురణ వెలుఁగు చుండఁగ నేసెన్.

42 మ. ఒకమాత్రఁ వితతప్రసారనిబిడాత్యుగ్రాస్త్ర సంతానముల్
సకలానీకములందుఁ బర్వ నరు భాస్వన్మూర్తిశోభిల్లె దీ
ప్తికలాపంబులు లోక మంతటను విస్తీర్ణంబులై యొగప
ద్వ్యకృత వ్యాప్తి వెలుంగ నొప్పెసఁగు మార్తాండుఁ విడంబించుచున్.

---

37 1. వైరులు వొగడఁగ – ఏ.

39 1. నద్భుతంబుగాన్ – కొన్ని ప్రతులు.

43 క. నరులొరులు దృశ్యములపై, బరగింపఁగఁ జూడ్కి లెట్లు వడుఁ దప్పక యప్పరుసుననరుఁ డేయు నిశిత, శరములు లక్ష్యములు తప్పిచన వించుకయున్.

44 క. గజఘోటకరథసూత, ధ్వజ కంకట యోధ గాత్రి తతియం దెచటఁ
విజయ ధనుర్ముక్తశర, వ్రజములు దవులంగఁ బడ కవారణ నిగుడున్.

45 చ. కవ దొన లేల [1]పూను నొకొ కవ్వడి నావలదుగ్రిసంగ రో
త్సవమున సవ్యపాణి నప సవ్యకరంబున మార్చి మార్చి గాం
డివము ధరింపఁగా శరపటిష్ఠతయుం బొరిఁ జేయి మార్చి చూ
పువెరవు తోన వీడ్వడక పొందొడఁగూడెడు నెప్డు సూచినన్.

46 క. సమవిషమ వినిమ్నోన్నత, సమీపదూరస్థలములు సదృశములుగఁ [1]జి
త్తముకి్రయ నవిహతగతులను, సమరమహిం గ్రిడిరథము సను నవితథమై.

47 వ. వెండియు నతండు.

48 మ. బలమెల్లఁ వెఱ రెండుపాయలుగ శుఁభద్వేగుఁడై చొచ్చి యా
వలగా నడ్డము వచ్చి నాలువుగ దుర్వారోద్ధతిం బోయి మూ
లల నానాశకలాకృతిం బొరయ లీలా యాన దుర్దాంతుఁడై
[1]వలయంబుల్ సనిచించి చిక్కు వఱచుఁ వైకల్య సంపాదియై.

49 వ. ఇవ్విధంబున నంబుధిలోన మహామత్స్యంబు విహరించు చందంబునఁ దదీయ రథంబు కౌరవ సైన్యంబునందు సంచరించు నయ్యవసరంబున.

50 ఆ. రత్న కేతనములు రాజితశేఖరం, బులును రుచిరఘంటికలును బార్థు
బాణనిహతిఁ దునిసిపడుఁ గౌరవులచేటు, దెలుప డుల్లు [1]నుల్కకలునుబోలె.

51 క. నరుభల్లంబుల నగ్రిమ, చరణంబులు [1]ద్రెసి్న మ్రొగ్గు జవనాశ్వంబుల్
కరుణమెయి రాహుతులకుఁ, శరణంబగు మనుచు మ్రొక్కుచందం బొందెన్.

---

45 1. పూనెనొకొ – కొన్ని ప్రతులు.

46 1. జిత్తముక్రియ – త.ల.స ; చిత్రముక్రియ – వా. పెక్కు ప్రతులు.

48 1. వలయక్రీడనుజించి – ఆ.ఒ.

50 1. నుల్కములుబోలె – పెక్కు ప్రతులు.

51 1. దునిసి – చ.శ.ష.

52 క. దంతిఘటాసంతానము, కుంతీ సుత నారసములఁ గూలినతఱి న
త్యంత నిబిడా భ్రముల దివి, యెంతయు [1]సొంపారుభంగి నిలసెలు వొందెన్.

53 క. పలుపులుఁ [1]గాండ్లుం బగ్గం, బులుఁ దన యస్త్రంబు లడరి పొడిసేసిన వి
చ్చలవిడిఁ బాఱెడు రథ్యం,బుల నేయఁడు దివిజ రాజపుత్రుఁడు [2]గృపతోన్.

54 ఆ. అర్జునాస్త్రఖండితాతపత్రధ్వజ, చామరములు గాలిఁ జదలఁ [1]దూలిఁ
జిహ్నముల విభూతిఁ జెందంగఁ [2]గడునొప్పె, నప్పుడాడుచున్న యట్టులచట.

55 క. ఒకమరి కిరీటి కచ్చెది,రికి న[1]టిముటిఁ బోయిరేని రెండవ మాటి
య్యకొనుట కోర్వఁగ లేరై, రొకళ్లుఁ గురురాజసేన యోధులలోనన్.

56 సీ. మండితధ్వజ దండ మండలంబులఁ గిట్టి [1]విటతాటనంబుగా విటిచి విటిచి
చటుల ఖురోద్ధటాశ్వశ్రేణిఁ బొదివి రయంబునఁ దునిమి తూఁటాడి యాడి
రాజిత బహువిధరథసమూహముఁ జొచ్చి [2]గలిబిలి యగునట్లు కలఁచి కలఁచి
మదభర భీషణ మాతంగముల [3]ముట్టి చిందఱ వందర చేసి చేసి

ఆ. పటుపదాతి చయము పైఁ రౌద్రరసమహో, గ్రముగ నడరినేలఁ జమరి చమరి
సవ్యసాచి బాణసంఘంబు మత్తళుం, డాలఘోరలీలఁ గేలి సలిపె.

57 ఉ. శిక్షిత చిత్ర సంగర విశేషములం బ్రతి[1]హేతి ఖండనా
దక్షత పెంపుసొంపునను దైవబలంబున నత్తఱిఁ సహా
సాక్షతనూజు సారథి రథాశ్వచయ ధ్వజముల్ పరాస్త్ర శ
స్త్రక్షతి లేక యొప్పెఁ గురుసైన్యము [2]వెక్కసమంది బెగ్గిలన్.

---

52 1. నొప్పారు – త.

53 1. గాఁడులు – చ.వీ.శర.ప. 2. కరుణన్ – కొన్ని ప్రతులు.

54 1. దూలి – కొన్ని ప్రతులు ; దూల – వా. కొన్ని ప్రతులు. 2. గడునొప్పె – అ.ఊ ; గరమొప్పె – వ ; జెండియొప్పెసగె – వ ; గనియొప్పె – వా. పెక్కు ప్రతులు.

55 1. నటిముటి – వ.వీ.శ.ష ; నఱుమున – మ ; గ్రమ్మున – కొన్ని ప్రతులు ; నుఱుమున – వా.

56 1. వీటతాటంబుగా – స. 2. కసిబిసి – కొన్ని ప్రతులు ; గజిబిజి – శర. కొన్ని ప్రతులు. 3. గిట్టి – ఏ.ట.వ.

57 1. పక్షఖండనా – ఉ. 2. నివ్వెఱఁగంది బెగ్గిలన్ – స.

58 క. [1]తేజో ధనుఁ డగు నరుఁడు, ద్రాభృజితగతి నడుమ మెఱసి బడబాగ్ని దళం
బై జలనిధిఁ ద్రెక్కొనియెడు, నోజం గురుబలము పేర్మి యుడిపెం దోడ్తోన్.

59 తే. కాలపక్వంబులైన లోకముల జముఁడు, బారిసమరెడుచాడ్పున మారిమసఁగి
యుగ్రరూపుఁడై శౌర్యసమగ్రబాహు, సంపదుద్దాముఁడగు క్రీడి చంపె రిపుల.

60 వ. అట్టియెడ మున్ను తురంగము ఖురాదులం దూలిన [1]కెంధూళియుం, బై పయి
నెగయఁ బరబలంబు నెత్తుట జొత్తిల్లుచు నుచ్చి చను విచ్చు నిశితశరపరం
పరలు సైనికశరీరంబులపై సుడిసి తడిసి రుధిరశీకరనికర వికీర్ణ రవికిరణ
పరిణతంబగు సమీరణంబును ధారాళకరాళరక్త పరిషిక్తవిశ్వంభరా
భాగంబును గలయం గెంపు సంపాదించి యకాలసంధ్య నావహించినం దదుచిత
వ్యాపారపారంగతంబులై పొడసూపిన యుడుగణంబులుంబోలెఁ బొలుచు
ధనంజయసాయక దళితకుంజరకుంభ వికీర్ణ మౌక్తిక విసరంబులవలనను సము
దీర్ణ మదవేగ దుర్నివారవారణ విదారణంబులగు నర్జునాస్త్ర పాతంబుల
బెదరి తేంప్లెగయుట పొగలెగయుటయుం బ్రతిభటబాణఘట్టనంబునం
బాండవమధ్యము కాండప్రకాండంబులనిబడజ్వాలలు నిగుడుట మంట
యునుగా, మూర్తంబగు తదీయక్రోధదవానలంబు చటచ్చటా శబ్దంబుల
చాడ్పునం జెలంగుచున్న యుధిష్ఠిరానుజునతినిష్ఠుర భల్లభజ్యమాన బలవద
రాతి ఖరాస్థినిస్వనంబులవలనను, దొట్టితొట్టి యెడనెడ మడువులు గట్టు
శోణితంబు నీళ్లు నందుఁబడితేలాడు వెలిగొడుగులు పుండరీకంబులును,
వింజామరలు మరాళ పుంజంబునునై కొలంకులచందంబు నొంద వాని
కెఱఁగెడుకొదమతుమ్మెదపదువులపగిదిఁ దొరఁగు నాఖండలతనయ ఖండిత
పరవీరకాలాయసనారాచశకలంబులవలనను, గిరీటిశరపాటవ పరిస్ఫోటితరిపుక
పాలగళిత మస్తిష్కపలల పంకంబునను, నలుదెసల నంతంతఁ గదియం జూఁగి
పడి యున్న కృత్తకరచరణంబులను, వెదపదనికి రొంపిఁకలంచి వరుజులు
పదిలంబుగా నమర్చిన కేదారంబు తెఱంగు దోఁచుటకు నీడై చతురహ
కుండు సల్లుపరువంపు మొలకలచెలువునఁ బెల్లుడుల్లు ఫల్గునాశుగ సంతాడనవి
కీర్ణశత్రుశేఖర వజ్రవ్రజంబులవలనను, సంగ్రామం బభిరామంబయ్యెను
ఘోరప్రకారంబయ్యె నమ్మహాభయంకర సంకులసమరంబున.

---

58 1. తేజోధరుడు – వ.

60 1. కెందూళి – వా. కొన్ని ప్రతులు; కెంధూళి – కొన్ని ప్రతులు.

61 చ. ఉఱక విరోధిసైన్యముల నుక్కుమడంగఁగ నుల్లసద్గతిం
బఱప రథద్విపాశ్వములు పాండవమధ్యము తేరి వీథియం
దఱవఱలై పడంగని భయంపడి యిద్దెస వచ్చెనేని న
త్తెఱఁగయిపోమె యంచునెడ [1]తెంపిగఁ గొందఱు [2]పాయవాఱఁగన్.

62 క. వాలమ్ములుదాఁకి ధరఁ, ద్రాలుభటులఁజూచి [1]యెదలువడఁకఁగ మేనుల్
దూలఁగఁ దముఁ దాఁకకయును, నాలము సాలించి కొంద[2]అవలఁ జనంగన్

63 తే. ప్రొద్దుగ్రుంకిన మఱీకాని పోవఁడొక్కొ
క్రీడియని కొంద ఱాజికి నీడఁబోవ
బలమునెల్లను [1]దెగటాఱఁ బఱపికాని
తక్కఁడెట్టులుననుచుఁ గొందఱు చలింప.

64 క. తరతరమ ప్రజలఁ దునిమెడు, నరునప్పటియెత్తికోలునకు సురవిద్యా
ధర[1]ఖేచరులును భీతిం, బొరసిరి [2]తమదెసకు నేమి పుట్టునో యనుచున్.

65 క. తమతమ [1]యొద్దిబలంబులు, క్రమవిరళములైనదొరలు గాండివిపై ను
గ్రముగఁ దఱుముటయు నాతఁడు, సమరోల్లాసమున దివ్యశరతత్పరుఁడై.

66 సీ. ఆచార్యు డెబ్బది యమ్ముల నాచార్యపుత్రు నేడింటఁ గృపునిఁబదింట
దుష్పీహుఁ బండ్రెంట దుర్మోసనునిఁ బదియేనింట సౌబలు[1]నెనిమిదింట
నమరనదీసూను నఱువదింటనునేసి రవిసుతురథ్య సారథుల నొంచి
వర్మమంతయుఁ ద్రుంచివైచి మర్మాస్థిబంధములు భేదించి విక్రమము [2]నెఱపి
ఆ. యిట్లు దొరలు నొవ్వనేడ్తెఱఁ దనచేతి, కొలఁది సూపి క్రీడి నెలఁగిదేవ
దత్తమొత్తుటయును దత్సైన్యములు నెడ, విజిగిపాఱి భీష్మమఱువుసొచ్చె.

---

61 1. తెంపుగ, త్రెవ్వగ – అని పాఠములు. 2. పాయవాఱగన్ – శ.శర.ష.స. కొన్ని ప్రతులు; వాయఁబాఱఁగన్ – వా. కొన్ని ప్రతులు.

62 1. యొడలు వడఁకఁగ – పెక్కు ప్రతులు; యొడలు వడకగ – స.సూ; యొడ దవణకగ – ల. 2. ఱువుల – స. కొన్ని ప్రతులు.

63 1. తగదీర – ఎ.

64 1. ఖేచరులతిభీతిన్ – మ.వ. 2. మనదెసకు – ఎ.మ.

65 1. మోఘబలంబులు, యొద్దబలంబులు – అని పాఠములు.

66 1. నేబదింట – ఊ. 2. మెఱసె – మ.

67 క. గాంగేయుఁడవష్టంభో, త్తుంగతనుండగుచు నిట్లు దూలినకురుసే
నాంగంబులఁ బురికొలిపిసు, సంగతములుసేసె సమరసమ్ముఖములుగన్.

68 వ. ఇట్లు భగ్నబల సమాశ్వాసనోద్భాసి యగు భీష్మ భుజబలంబు [1]పా్రపున
నేచి మాతంగ తురంగ స్యందన సందోహంబులతోఁ గుంభ సంభవ కృపా
శ్వత్థామ కర్ణ [2]వికర్ణ పా్రముఖ నిఖల యోధజనంబులు సుయోధను
ముందటఁ బన్ని నిలిచినం జూచి సవ్యసాచి ప్రత్యేక ప్రథన కుతూహలా
యత్త చిత్తుండగుచు నుత్తరున కిట్లనియె.

69 ఉ. కందము లప్పళించి తురగంబుల నించుక నిల్పు వైరిసే
నం దెలియంగఁ జూడుము ఘన పా్రకరంబునుబోలెఁ గాఱుకొం
చుం దఱచైన [1]దంతి భట సుందర కేతన రాజి గా్రలఁగా
[2]ముందర గట్టిమై నిలిచి మోహర మున్న విధంబు గాంచితే.

70 ఆ. కర్ణు కేతనంబు గా్రలెడు [1]నల్లదె
యీతఁ డాజికేళి కౌతుకమునఁ
గడఁగి వచ్చుటయును గలిగియున్నది మున్న
తొడరవలయు నతనితోడ మనము.

71 వ. అని మఱియును.

72 చ. రయమునఁ [1]గిట్టి యీతని పరాక్రమలీల యడంచి [2]నొంచి దు
ర్జయుఁ డని నమ్మియున్న కురురాజునకుఁ వగ పుట్టఁ జేసెదఁ
హయములఁ బోవ నిమ్మనుఁడు నాతఁడు నాతని లావు నచ్చి ని
ర్భయమునఁ దేరు [3]వేనడపె భాస్కరసూతికి సమ్ముఖమ్ముగన్.

---

68 1. పా్రపుననేచిమాతంగ – ఇ.స; పా్రపునమాతంగ – వా. పెక్కు పా్రతులు.
2. వికర్ణ దుర్ముఖ పా్రముఖ – అ.ల.స.

69 1. దంతిఘట – కొన్ని పా్రతులు; దంతిరథ – త.స. 2. ముందరనిల్చి – ఆ స; ముందరగట్టిమై నిలిచి – ఊ.వ.స; ముందట నిల్వఁగల్గెదిరి – వా. కొన్ని పా్రతులు.

70 1. కంటివె – ట; చూచితె – స; నందదె, నాదిదె – అని పాఠములు.

72 1. నంటి – వ. 2. వైరిదుర్జయుడని – ఉ. 3. వేనడపె – పెక్కు పా్రతులు; వోఁబఱుపె – వా. కొన్ని పా్రతులు; వోనడపె – ఓ.

—: అర్జునుండు చిత్రాంగద ప్రభృతి కురు కుమారుల నిర్జించుట :—

సం. 4—49—7.

73 వ. ఇవ్విథంబున వృషభంబున కాదికొను బెబ్బులియునుంబోలె రాధేయుడెస
నడచు కవ్వడిం గని చిత్రాంగదుండును జిత్రరథుండును సంగ్రామ[1]జిత్తును
దుష్పరిహుండును జితశత్రుసేనుండును వివింశతియును దుర్ముఖుండును దుర్జ
యుండును వికర్ణుండును శత్రుంతపుండును దుశ్శాసనుండును లోనుగాఁ
గల కురుకుమారవర్గంబు నిరర్గళ[2]పరికారంబు లగురథచిత్ర ప్రచారంబులు
మెఱయ మొనకుం దలకడచి చటుల పటుబాణ వేణికా పరంపరలు నిగుడ
నొక్కపెట్ట కవిసిన నతండును గుణధ్వని తంత్రీనాదంబుగా [3]నావింల్ల వా
రొత్తుకాఱుగా గాండీవంబు [4]వీణగా వినోదంబు సలిపె నట్టియెడ విక్రుండు.

74 క. తలమిటి నిశితశరమం,డలిఁ గప్పెం బార్థు నుత్కట కోపమునఁ
విలువిఱుగనేసి యతనిం, దొలఁగంగాఁ జేసె నరుఁడు దోర్బలలీలన్.

75 క. ఇంతయుఁ గనుఁగొనియును శ,త్రుంతపుఁ డోసరిలకాజి దోహల మలరం
గాంతేయుతోడఁ దలపడి, వింతలయిన కూర్మ నఖర విశిఖము లేసెన్.

76 వ. అర్జునుండును.

77 క. సూతుఁ బదింటను నైదిట, నాతని యంగంబు నొంచి యంత నిలువమిఁ
శాతఘనశరము [1]వేకొని, యాతల వెడలంగ నేసి యసువులఁ బాపెన్.

78 తే. ఇట్లు[1]శత్రుంతపునిఁద్రుంచి యివ్విధమున, నొక్కడొక్కఁడ తలపడు టుడుపఁదలఁచి
వివిధ బాణపరంపర వెల్లిఁగొలిపె, భయరసము వఱ్ఱుపెట్టునఁ బగఱు వాఱ.

---

73 1. జిత్తుండును — శ.ష. పెక్కు ప్రాఁతప్రతులు. 2. ప్రసారంబులగు — అ.వ.
3. వింటివారొత్తురుగ — ల ; విళ్ళవారు — ఊ. 4. వీణె — కొన్ని ప్రతులు.

77 1. చేకొని, వెసగొని — అని పాఠములు.

78 1. శత్రుంతపుని — శ.ష. కొన్ని ప్రతులు.

79 క. అందఱు రథికులు పఱవఁగ, నిందేటికి మున్ను [1]వచ్చి తిస్సీ యన సం
క్రందన సుతు మార్కొనియెఁ ద, గందెగి సంగ్రామజిత్తు గర్వోద్ధతుఁడై.

80 క. తలపడి వాలమ్ములువై, నలవేర్పడ [1]నినుచుటయును నలుక పొడమినం
దల దునిమివైచె నాతని, బలసూదన సూనుఁ డొక్కపటు [2]భల్లమునన్.

81 తే. అపుడు రాధేయుఁ డిమ్మెయి ననుజు [1]పడుటఁ
జూచి యేనుంగునకు సిళ్లు సూపినట్లు
కవిసి హయముల మత్స్య భూకాంతు తనయు
నేసి పండ్రెండుశరముల నేసె నరుని.

82 ఉ. కేసరి విక్రముండు కపికేతనుఁ డత్తటి వైరి వీర సం
త్రాసకర[1]ప్రకార మగు దర్ప మెలర్పఁగ బాణజాల వి
న్యాసమునఁ వెసం బొదివె నర్కసుతుఁ [2]గరుడుండు పామును
ద్భాసితపక్షుఁడై పొదువు భంగి సురావలి పిచ్చలింపఁగన్.

83 క. ఇరువురువీరులు నిట్లొం, డొరువులఁ దలపడుట సూచి యుత్కటమగు [1]న
చ్చెరువాటుఁ గొతుకంబున, డర నూరక [2]యుండె నయ్యెడం గురుసేనల్.

84 మ. ప్రళయాంభోధరముక్త సాంద్రవిసరత్పాషాణ వర్షంబు మి
క్కిలియై శైలముఁ గప్పునట్లు నరు నశీతాస్త్ర సంతాన మి
ట్టలమై కప్పినఁ దీవ్రమారుతము గాఢవ్యాప్తిజీమూత మం
డలిఁబోలెఁ విరియించె భానుజుఁ డవష్టంభోజ్జ్వలాకారుఁడై.

---

79 1. వచ్చిరిస్సీయని – ఉ.ఒ.వీ.శర.ష.స.సూ ; వచ్చి తిస్సీయని – వా.శ. కొన్ని ప్రతులు,

80 1. నించుటయును – పెక్కు ప్రతులు. 2. బాణమునన్ – వ.స.

81 1. పడుట జూచి – పెక్కు ప్రతులు ; పాటుఁ జూచి – వా. కొన్ని ప్రతులు.

82 1. ప్రయుక్తమగు – వ. 2. గరుడండు – కొన్ని తాళపత్ర ప్రతులు.

83 1. నచ్చెరుపాటు – ల.శ.ష. పెక్కు ప్రతులు. 2. యుండిరయ్యె డంగురువీరుల్ – స.

85 క. విల్లును దానును శిఖ రా
జిల్లఁగ వెలుఁగొందువహ్నా[1]చెలువంబున శో
[2]భిల్లుటఁగని కురు_సైన్యము
లెల్లను దూర్యములు ప్రమోయనేడ్తెఱఁ [3]జెలఁగెన్.

86 క. రవితనయుబాణములు వా, సవనందనుఁ బొదివినపుడు సంతోషముఁద
ద్వివిధాస్త్రము లాతనిపైఁ, గవియ విషాదంబునొందుఁ గౌరవసేనల్.

87 వ. ఇవ్విధంబున నేట్లాడుచుం [1]గదిసి గాండీవి కర్ణున కిట్టనియె.

88 ఆ. సభలఁ బలుకుదీవు సరిలేరునాకని, యిదె రణంబువచ్చె నెల్లవారి
కెఱుఁగవచ్చు దీనఁ బెఱచోటరజ్జైన, యట్లు పూరగింపనగునె యిచట.

89 క. మాటలు పెక్కాడితివి, పోటుమగలు వినఁగనింకఁ బోవుటదగ దె
ప్పాట నదిగాక తమ్ముని, పాటును గన్నారఁ గంటి పాఱకు మింకన్.

90 ఆ. పలుకవచ్చుఁగాక పలికినయట్టుల, చేయవచ్చునెట్లు దాయయెందుఁ
బోయెదట్లు ద్రుపదపుత్రికఁ [1]బఱుపంగఁ, గాంచి నగినఫలము గందుగాక.

91 క. ఏనపుడు ధర్మపాశా, ధీనుఁడనై కోపమునకు [1]దీకొనరింపం
గానేరకున్న [2]మెయిమెయిఁ, బోనయ్యెంగాక యింకఁ బొమ్మాయిచటన్

92 వ. అనిన విని రాధేయుం డిట్లనియె.

93 ఉ. అప్పుడు ధర్మహానికి భయంపడి నిల్చితివో కడంకతో
నిప్పుడు వచ్చినాఁడ విటయెల్లను జేయుదుఁగాక యన్నపైఁ
దప్పుఘటించి నీవు నొకతాలిమి గల్గినవాఁడవై నెపం
[2]బొప్పినఁ జెల్లె[3]నీదునిలుపోపును జూతము గాక యిచ్చటన్.

---

85 1. చెలువునదగ – కొన్ని ప్రతులు. 2. భిల్లగ, భిల్లంగ – అని పాఠములు. 3. మెరసెన్ – ల.

87 1. గవిసి – ఎ.ఓ.ల.వ.

90 1. నొలువంగ – ప.

91 1. దెంపొనరింపన్ – ఏ.ట ; దీరొనరింపగా – ఉ.ప. 2. మైమై – ఇ.జ.గర ; నమ్మెయి – ఆ.డ.

93 1. నిల్చితిపో – ల.స ; నిల్చితివౌ – డ. 2. బొప్పిన చెల్లునే – ద. 3. నీనిలుపు నోపును – ల.వీ.ర.స. సూ.శ.

94 క. సమయంబు నడపినను రా,జ్యముభాగం బీరెయెట్లు ననునాస నర
ణ్యమున [1]వసించితిగాక ని,జమునకు నీయందు [2]ధైర్యసారము గలదే.

95 క. మునునీ వచటనచటఁ జే,సిన బంటుతనంబులెల్లఁ జెప్పఁగ విందుం
గనినగదా నమ్ముదు నవి, [1]యనుమానము నాకు నీ భయస్థితిఁగనుటన్.

-: కర్ణార్జునుల ద్వంద్వాయుద్ధము :-

సం. 4-55-14.

96 వ. అనుచు వాలమ్ములు గురిసిన నర్జునుండును బ్రీ[1]తుండై గాండీవ విక్షేపఖో
భిత [2]నభోభాగుం డగుచుం గానీనుపై నానానిశితవిశిఖంబులు [3]నినిచె
నట్లయ్యిరువురును దేవాసుర సంగ్రామ సాదృశ్య [4]విక్రమప్రక్రియం బొలిచి
రట్టిసమయంబున.

97 క. రవి దీప్తులు సొర నేరమిఁ, గవిసెం జీఁకట్లు పవసు గమనం [1]బడఁగెఁ
వివిధాస్త్రంబుల నంబర, మవిరళముగఁ బొదువఁబడుట నద్భుతభంగిన్.

98 ఉ. అప్పుడు కర్ణసైన్య మమరాధిపనందనుఁ జుట్టుముట్టఁ దే
రుప్పరవీదిమై వలయమొప్ప వెసం బఱపించి కీడి పెం
గుప్పలుగా రథావలిని ఘోటతతిం గరిరాజిఁ గూల్చుచుం
దప్పక భానుసూనుమెయి దాఁకఁగ నేయుచు నుల్లసిల్లినఁ.

99 వ. రాధేయుండును.

100 క. తటిమి పయి నడరుటయు విలు, విఱుగంగా నేసె నరుఁడు వికీమలీలం
గొఱఁత వడనీక కర్ణుఁడు, మెఱుఁగు లడరుశక్తి సురలు మెచ్చఁగ వైచెఁ.

---

94 1. చరించితి – ఆ. 2. ధర్మసారము – స.

95 1. ననువా యెనెనీకు నీజయస్థితి యెల్లన్ – వ.

96 1. బ్రీతుండై – శ.ష.స. పెక్కు ప్రతులు; గుపితుండై – వా; జైత్రుండై – త.
2. దిగ్భాగుండై – త. 3. నించె – ల. కొన్నిప్రతులు. 4. విక్రమక్రియం – ల.

97 1. బుడిగెన్ – ఊ.వ.

101 ఆ. వై చుటయును సవ్యసాచియుఁ గౌరవుల్, విస్మయంబుతోడి [1]వెఱపువొంద
నధికరయము మెఱయ నది పెక్కు దునియలు,చేసె నంతరమున శితశరముల.

102 వ. అట్టియెడ నినతసయు మన్నించు జోదు[1]లు దెగి పయింబడినఁ గ్రోధారుణ
నయన పల్లవితంబును దంతకాంతి స్తబకితంబును గుంభస్థల ఫలితంబును నగు
తదీయ కరటి ఘటా వికట విటపి పటలంబు నాత్మీయ విశిఖవ్యాపార మహో
వాతంబునఁ బడలువడం గూల్చి చండమూర్తి దాల్చి శోభిల్లుబీభత్సం గని
యతండు బొమముడి వడ నెక్కొన వేఱొక్క విల్లెత్తికొని.

103 క. తురగముల నాలుగిట ను,త్తరు నాటిట నెనిమిదిట రథముఁ బదిటను వా
నరు నఱువది శరముల న, న్నరు [1]నంగంబులను బెలుచ నాఁటఁగ నేసెన్.

104 వ. ఇత్తెఱంగున.

105 సీ. [1]రోషంబు భీషణరూపమై చెలువొంద నతులకేతువు శిఖయై వెలుంగ
శరజాలములు పటుజ్వాలలై నిగుడ నర్క తనూభ వోగ్రాగ్ని పర్జ్వరిల్ల
సుద్ధతి సైఁపక యుజ్జ్వల దివ్యపతాక మెఱుంగుగా దశిత ధరణి
రథనేమిరవము గర్జనముగ శరపరంపరలు ధారలు గాఁగఁ బరగి యడరె

ఆ. నర్జునాంబుదం బనన్యసామాన్యస, ముద్యమమున ముఖపయోరుహముల
కాంతి దఱిఁగి యపుడు కౌరవ సేనాస, రోవరంబు దీనభావమొంద.

106 క. వెండియు నుడుగక రవిసుతుఁ, డొండొండ నిశాత సాయకోత్కరము సము
ద్దండతఁ బైనించిన నా, ఖండల నందనుఁడు కెంపు కనుఁగవఁ గదురన్.

107 క. శిరము లలాటంబును గం, ధరమును బాహువులు నురము దండడి వ్రయ్యఁ
గిరిపైఁ బిడుగులు దొరఁగెడు, [1]పరుసున దృఢదీప్తశాత భల్లము లేసెన్.

---

101 1. వెఱపు పొంద – స.

102 1. లతని తేరిపయింబడిన – వ.శ ; లు తఱిమిపయింబడిన – స.

103 1. నంగములెల్ల బెలుచ – వ.

105 1. కోపంబు – వ.

107 1. కరణినిదృఢ - - - సాయకంబుల నేసెన్ – ఏ.టి.

108 క. అటీముటి నంగము లెల్లను
నుఱుముగ నిట్లడరు నర్జునుని [1]యమ్ములకుఁ
వెఱచఱచి సూత పుత్రుఁడు
పఱచెఁ బుడమి యదుర్విష మత్స్యాపతిసుతుఁ డార్వన్.

109 వ. ఇట్లు కర్ణుండు కయ్యం[1]బు విడిచి పాటీనఁ బార్థుండు దేవదత్తంబు పూరించి యుత్తరున కిట్లనియె.

110 క. వీఁడొకఁడు కురుబలంబున,
వాఁడి మగండనఁగఁ జాలువాఁ డిబ్బంగిం
బోఁడిమి సెడియెను ద్రోణుల
వేఁడిమి [1]యిట మనకు మునుము విక్రమమునకున్.

111 వ. అనుచు వీరావేశంబునఁ గౌరవానీకంబు నాలోకించునప్పు డుత్తరుండు.

112 ఉ. వెక్కసపాటు [1]భీతియును విహ్వలభావమునొంది యిట్లను
న్మిక్కిలియైన [2]శౌర్యమును నిర్భరతేజము నంత కంత కి
ట్లెక్కడు లావుఁజూచి మది యెంతయు బెగ్గిలె మేను చేష్టలం
దక్కె నశక్య మింకిట రథ వ్యవహారము నిర్వహింపఁగన్.

113 ఆ. పుట్టినంతనుండి యిట్టివి యెన్నఁడుఁ, గాన నెందునట్లుగాన చోద్య
మంది యంతరంగ మవశతఁబొందిన, కతన నింద్రియముల [1]కడఁక దక్కె.

114 తే. అనినఁ గొండొక నవ్వోలయంగఁజూచి, యింద్రనందనుఁ డాతని కిట్టులనియె
నేను గలుగంగ నీకేమి యెలమి వాహ,నముల కుబ్బగ [1]సంచోదనంబు సేయు.

---

108 1. శరములకున్ — ల.

109 1. బునలజ్జవిడిచి — వ.స.

110 1. యికమీఁద మనకు — వీ.ష.స.

112 1. ధైన్యమును — శర. 2. మున్వారుస — స.

113 1. కడఁకదటిగె — స.

114 1. సంబోధనంబు — శ.ష.స. పెక్కు ప్రతులు.

115 క. అనుటయు నాతఁడు దగనూ,లొక్కనినం [1]దానుదితనినదకోదండుడై
[2]యనితరసులభోద్యమమున, ధనంజయుం డిట్టులను నతనితో మటీయున్.

116 క. అరుణాశ్వంబులఁ [1]బూనిన, యరదంబున [2]వీఁడె నిడుపులగు చేతులు బం
ధుర కంధరంబు వెడలుపు, టురమునునై ద్రోణుఁడొప్పె ను త్తర కంజే.

117 వ. అని చూపి వెండియు నిట్లనియె.

118 ఆ. సకల కురుకుమార చాప [1]శిక్షాచార్యుఁ, డాజిదుస్సహుండు సాంగవేద
వేది నీతిశాస్త్రవిదుఁడు దివ్యాస్త్రకో,విదుఁడు సుజనహితుఁడు విమలబుద్ధి.

119 వ. [1]అని యగ్గించి.

120 క. తన తనయుకంటె నెమ్మన,మున నాకుం [1]గూర్చు భావమున గురులకు మా
ర్కొనియెదము [2]రాచధర్మం,బున కీడునఁ జేసి యింత పుట్టఁగ వలసెన్.

121 చ. ఎదురుగఁ బోవ [1]నిమ్మ్ల రథ మీతని [2]తేరికి నన్న నాతఁడుం
బదిలముతోడ రథ్యముల పగ్గము [3]లే ్తొఱ నూలుకొల్పి యు
న్మనగతి నట్ల చేసిన నమానుషవిక్రముఁడైన ద్రోణుఁడుం
[4]గదిసి యిభం బిభంబుఁ జెనకం జనుదెంచిన లీల వచ్చినన్.

---

115 1. దానప్పుడుదిత కోదండుండై – డ.వ. 2. యనుపమ సులభోద్యమమున – ఱ.ఒ.డ.

116 1. బూన్చిన – ఆనం.ళ; బూచిన – తి. 2. వెడదనిడుపులగు – కవి; వీఁడె నిలుపులగు – తి.

118 1. దీక్షాచార్యుడు – ప.

119 1. అని యెరింగించి – డ.వ.

120 1. గూర్చుపాసమున – అ.ఱ.జ.త.ల.వ.వీ.ష.స; గూర్చు చాపమున – ఱ. 2. రాజ ధర్మంబున – పెక్కు ప్రతులు.

121 1. నిమ్మరద మీతని తేరికనంగ – వ. 2. కి ్తరినన్న – ట. 3. లేర్పడ నూలు కొల్పి – వ.స; లెంతయు నూలుకొల్పి – వ. 4. గదలి – ల.శ.ష. కొన్ని ప్రతులు.

122 వ. నరుఁడు నమస్కరించి గురున కిట్లనియె.

123 క. అడవులఁ బెద్దయుఁ గాలం, బిడుమలఁ గుడిచితిమి మాకు నిది తఱి యని యి
ప్పుడు వచ్చితిమి విపన్నుల, యెడఁ గృపసేయుటయ లెస్స [1]యీరలుగకుఁడీ.

—: అర్జునుఁడు ద్రోణాచార్యులతో యుద్ధంబు చేయుట :—

సం. 4—53—1.

124 క. మును వెఱతు నేను మీరలు, నను నేసినఁగాని యనుఁడు నాకేశసుతుఁ
ధనురా[1]చార్యుం డిరువది, సునిశిత బాణములనేనెఁ జూపఱు వొగడన్.

125 ఆ. అర్జునుండు వాని నన్నింటి నడుమన, తునియ నేయుటయును ద్రోణుఁ[1]డలిగి
శత సహస్ర సంఖ్య [2]శరముల గప్పిన, నతఁడు నతనిఁ గప్పెఁ బ్రతిశరముల.

126 చ. అతిరథు లస్త్ర శస్త్రవిదు లద్భుత బాహు బలుల్ పరాక్ర[1]మో
ర్జితయశు లిట్లు దాఁకి గురు శిష్యులు గౌరవసేనలోని భూ
పతి [2]సుత కోటికిఁ వెఱఁగుపా టొనరించిరి బాణజాల సం
వృతగగనాంగణం బగు నవీన మహాహవ [3]విక్రమంబునన్.

127 వ. అట్టియెడఁ గురుసైన్యంబు జనంబులు.

128 క. గురుఁ డొక్కరుండు దక్కఁగ, నరుఁడు గడఁగినపుడు మార్కొనం జాపధరుం
డొరుఁడు గలఁడె మఱి వెదకిన, హరుఁడు గలండింకఁ గలుగు ననరాదెందున్.

129 క. ద్రోణుఁడు రయమున నేసిన, బాణము లెడతెగక యొక్క బాణమ పోలెఁ
శ్రేణి యయిపోవఁ బార్థుఁడు, రేణువు [1]గావించుఁ గంటిరే చిత్రగతిన్

---

123 1. యిపుడలుగకుడీ — త.వ.స.

124 1. చార్యుడు డెబ్బది — తి.వీర.

125 1. డలిగి—ఏ.ట.ద.వ ; డడరి—వా.శ.ష. కొన్ని ప్రతులు. 2. శరములుగప్పిన—వా. పెక్కు ప్రతులు ; శరములగప్పిన—ఊ.ద.

126 1. మార్జిత యశు — పెక్కు ప్రతులు. 2. సురకోటికిన్—కొన్ని ప్రతులు. 3. విభ్ర మంబునన్ — శ.శర.ష. కొన్ని ప్రతులు.

129 1. గావించె — కొన్ని ప్రతులు.

130 క. గురు శరములు సితపఙ్కు, స్ఫురణంబున నంచపిండుపొలుపు వహించెఁ
నరుభాణతతి ఘనావలి, కరణి మిగుల నొప్పె నల్లగఱుల [1]చెలువునన్.

131 వ. అనుచుం గనుంగొనుచుండ.

132 శా. శ్యావ్యంబై చెలఁగఁ గభీర మధుర జ్యానాద ముద్దామ వీ
రవ్యాపార నిరూఢతం బ్రతిశరారంభంబు మర్దించుచుఁ
సవ్యప్రౌఢి దృఢాపసవ్యగతి నాశ్చర్యంబుగా నేయుచుఁ
దివ్యాస్త్రంబులఁ బోరి రిద్దఱును సాదృశ్యం బదృశ్యంబుగన్.

133 వ. ఇంద్రాగ్ని వాయువరుణ దైవత్యంబు లగుశరంబులు గురుండేసిన నరుం
డును దత్తద్దేవతా[1]కంబు లగునంబకంబులఁ బ్రతిహతంబులు సేయుచు వచ్చె
నయ్యిరువురుఁ బెల్లేయుసాయకంబు లంతరిక్షంబున దళంబై సంతమసంబు
గలిగి యునికి నే బాణంబెక్కడఁ బాఱుటయుం దోఁపకుండె నట్టియెడఁ
గుంభసంభవు బలంబు [2]సరభసంబుగా నతని కడ్డంబు సొచ్చిన విచ్చుండు
వేల్మిడిం బొడిసేసి సకేయూరంబులగు బాహుదండంబులను సకుండలంబు
లగు కర్ణపాశంబులను సకిరీటంబులగు శిరోభాగంబులను భూభాగం బలంక
రించి యప్పుడావ[3]హిల్లినరుధిరసాగరంబునకు రత్నాకరత్వం బలవరించె
దుర్జయుండగు నర్జునుండు సైన్యంబు దైన్యంబు నొందించుచు నాచార్యునకు
[4]భరంబుగ నేట్లాడుచున్నం జూచి [5]గురుండు విస్మితుండై.

134 క. అర్జునుని నాహవంబున, నిర్జింపఁగ[1]నగునె ఫాలనేత్రునకైనం
బర్జన్యసుతుఁడు శరవ, ర్షోర్జితమూర్తి యగుటరయ నుచితమకాదే.

135 వ. అని మఱియును దగిన పలుకుల నగ్గింప నిలింప నికరంబు.

---

130 1. చెలువనన్ – ల.

133 1. కలితంబులై – వ. 2. ససంరంభంబుగా – వ.వీ.ష.స. 3. హిల్లిన నరరుధిర–ల. 4. పరవశంబుగా, భయంబుగా – వ. 5. గురుండు - ఱు.ట.వ ; యతండు–వా. కొన్ని ప్రతులు.

134 1. వశమె – స. కొన్ని ప్రతులు.

136 తే. ఇంతప్రొద్దు కిరీటికిఁ జెదురఁ నిలువ
వెఱవ[1]కున్నప్డు ద్రోణుండ వింటివాఁడు
నల్లవో తనయున్న సేనకు నొకండ
బలిమిఁ దలమిఱునే యిట్లు నిలువ[2]వలదె.

137 మ. అనుచుండం ద్రిదశేంద్ర సూనుఁడు [1]రయంబత్యంత ఘోరంబుగా
ఘనశాతోజ్జ్వల దుర్నివార [2]విలసత్కాండంబులఁ ద్రోణునా
హవ సూతధ్వజ దేహముల్ పొదివె నిట్లస్త్రాబ్ధి నిర్మగ్నుఁజే
సిన హాహానినదంబు లొక్కమొగిఁ బేర్చెఁ సర్వసైన్యంబులన్.

138 క. [1]ఈమెయి నిజజనకు భుజో
ద్దామబలము దోడుతోడఁ దఱుఁగుటయు రథ
స్తోమంబుఁ దాను నశ్వ
త్థామ వెసం దాఁకెఁ బాండు తనయునితోడన్.

-: అర్జునుఁ డశ్వత్థామతో యుద్ధముచేయుట :-

సం. 4–53–65.

139 చ. అతఁడును దీవ్రబాణముల నాతనిఁగప్పుచు మారుకొన్న నా
శతమఖ వృత్రి సంగరము చందము దోఁచె వడిం ఛటచ్ఛటా
యితరవమప్డు వేణువుల నేర్చు దవానలు మోఁతభంగి ది
క్తతిఁబరగెఁ మహోద్భుతము గౌరవసేనకు నావహిల్లఁగన్.

140 వ. అట్టియెడ.

141 చ. ఉఱుక నరుండు ద్రోణసుతు యుగ్యములఁ వెసనొంచె నాతఁడుం
దెఱపి యొకింత గాంచి ఘనతీవ్ర[1]శరంబున నారిఁ[2]ద్రుంచి క
న్నిఱిపినమాత్రలోన నతనిం బటుబాణ చతుష్కయుగ్మ మే
డ్తెఱఁ దొడి మార్వ్యిగ్రమ్మఱ ఘటించునెడఁ వడినేసి యార్చినన్.

---

136 1. కున్నాడు ద్రోణుండ – ఎ.ద ; కున్నంత ద్రోణుండు – ట. 2. గలడె – వ.

137 1. లయంబత్యంత – త.వ. 2. విసరత్కాండంబులన్ – ల.

138 1. ఈమై – ఎ.జ.డ.వ.

141 1. శరంబుల – కొన్ని ప్రతులు. 2. దూల్చి – వ ; యూడ్చి – అ.ఊ.

142 క. కురుసేనలోన నిట్లై
వ్వరుఁ జేసిన వారు లేరవార్యభుజావి
స్ఫురణోదగ్రుండు[1]గదే
గురుపుత్రుండనుచు సమరకోటి నుతించెన్.

143 చ. చిటునగ వొప్ప గాండివము చెచ్చెర సజ్యము సేసి సేనలు
క్కటి రభసంబుమై [1]నడరెఁ గవ్వడి ద్రౌణియు నీడఁబోక య
త్తటిఁదటుమంగ [2]నస్త్రములు దందడి [3]మార్కొని మండుచుండెఁ [4]జి
చ్చటపిడుగుల్ వడిందొరఁగుచాడ్పున నంబరవీథి నుగ్రమై.

144 వ. ఇవ్విధంబున ధనంజయుడు రయంబున నేయ వేగంబున నేయుద్రోణ
తనయు తూణీరంబులు శరశూన్యంబులయ్యెఁ దన తూణీరంబు లక్షయ
బాణంబు లగుటం జేసి యంతకంతకు నతిశయిల్లు పెల్లున నేయుచు నధికుండగు
నప్పాండవ మధ్యముం గనుంగొని కృపాచార్యుండు సెంగటం దలమిఁజిన.

-: అర్జునుఁడు కృపాచార్యునితో యుద్ధము చేయుట :-

సం. 4–52–1.

145 క. గురుపుత్రుని రథముఁవిడిచి
సరభసముగ నందు సవ్యసాచి కవియుడుం
దిరమై యాతఁడు శితశర
పరంపరలు గురిసె నుగ్రబంధుర [1]గతుల.

146 వ. పాండుపుత్రుండును జిత్ర[1]సంచారంబుల మెఱయుచు.

---

142 1. గదెయీగురు – వ.స.

143 1. నడవ – వీర ; నడరికవ్వడి – ఊ.ద. 2. శస్త్రములు – అ.వ. 3. దార్కొని– డ.వ.వి.స. 4. గ్రచ్చర – వీర. చిచ్చుఱ పిడుగుల్ .... చొప్పున – ద.వ.స.

145 భంగిన్ – అ.స.

146 1. ప్రచారంబులు – స.

147 క. పటువిశిఖపం_క్తి[1]యత్యు,త్కటరయమున నిగుడఁ జేయఁగా నవ్విధమూ
దుట యైన మండె దీప్తో,ద్భటభంగిఁగృపానలంబు[2]బలములు పొంగన్.

148 వ. ఇట్లు [1]మండి శిఖఁబోలెడి కనకలి_ప్త ఘనబాణంబు వనచర కేతువుందాఁకించి
వేఁడిమిసూపి వివిధాస్త్రజ్వాలలు [2]గవియించి దిక్కులు [3]సెలంగ నార్చినం
గోపంబున నాటోపంబు మిగిలి బలసూదన సూనుం డతనికేతనంబు దునిమి
[4]తరణి కిరణానుకార పారంగతంబులగు నారాచంబులు తదీయాంగంబుల
[5]నిలుపం దొడంగిన రథచక్ర రక్షకులగు చంద్రకేతుండును జిత్రాశ్వుండును
మణిమంతుండును మంజుమౌళియు హేమవర్మయును సురథుండును
సుషేణుండును నరిష్టుండును [6]సుకేతుండును నుక్కుమెఱయ [7]నొక్కటుం
దాఁకిన.

149 ఆ. అన్నివెడఁద వాతియమ్మ లద్భుతముగ, నొక్కముష్టిఁదొడిగి [1]గ్రక్కనంగ
నతఁడు లీలఁదునిమె నందఱతలలును, ఘోరభంగి రక్తధార [2]లెగయ.

150 సీ. తునిమితోడన యొక్క సునిశితశరమునఁ గాఁడియు రెంట[1]నక్షములఁ[2]ద్రుంచి
హరుల నాల్గిటఁ జంపి యాలంపుఁ [3]గేలితోనొగలు మూఁడమ్ముల నుగ్గుసేసి
ధనువును సూతునితలయుఁ [4]జెఱొక్కట నఱకి లోచనముల నవ్వు[5]మెఱయఁ
గృపుని నాలోకించి క్రీడితద్వజుఁ స్థలంబునఁ గ్రూరభల్లంబు [6]నాఁట

ఆ. హతరథుండు నిపతితాశ్వుండు సంచిన్న, చాపుఁడును నికృత్తసారథియును
నయ్యునొచ్చియును భుజార్గళ సంరంభ, మతిశయిల్ల శక్తినతఁడువై చె.

---

147 1. యందుక్కట–స. 2. బలములు వొగడన్–కొన్ని ప్రతులు ; బలముప్పొంగన్–వ.

148 1. మండెడు – కొన్ని ప్రతులు. 2. నిగుడించి, గురియించి – అని పాఠములు.
3. కలంగ, పెల్లగిల్ల – వ.స. 4. తరుణకిరణ – వ. 5. నిను పంపొడంగిన –
కొన్ని ప్రతులు. 6. నృపకేతుండును – ఎ.ద. 7. నొక్కమెయిందాకిన–వి.శ.స.

149 1. యుక్కుమెరయ – ఎ.ద.వ.వి.శ.శర.స. 2. లొలుక–ప.ద.వ ; లొలయ–వ.

150 1. పగ్గముల – శ. 2. దునిమి – ఆ.డ. 3. గేలితో – న ; చెలుగుతో – స ;
గోలతో – వా. పెక్కు ప్రతులు. 4. వేరొక్కట – న.వి.స ; నొక్కొక్కట–స ;
ను నొకటను – ప. 5. మెఱయ – ఏ.ట.ల ; నెఱయ – వా. పెక్కు ప్రతులు.
6. జొనిపె – ట.

151 ఉ. మండుచు [1]వచ్చుదానిఁ బదిమార్గణముల్ గొని [2]వేగమొప్ప నా
ఖండలనందనుండు గడికండలు సేసినఁ జూచి యప్పు డా
తండుడి వోక లేక సమదంబున ఖడ్గము ఖేటకంబు ను
ద్దండతఁగొంచుఁదేరుడిగి తాఁగవిసెఁ రయముల్లసిల్లఁగన్.

152 వ. ఇట్లు గవిసిన.

153 క. పలకయువాలును నింతిం,తలు దునియలు సేసె బాణతతిఁ బాండవుఁడి
ట్టలమైన వెఱఁగుపాటున, నిలిచికృపుఁడు ద్రోణపుత్రుని రథంబెక్కెన్.

154 ఆ. అప్పుడేపడంగి యన్నిసేనలు భీష్మ, రథముపొంత [1]కొదిఁగె రౌద్రరసవి
నోదియైన యర్జునుఁడు ధను[2]శ్చాలన, దీప్తమూర్తి యగుచుఁ దిట్టకుఱికె.

155 వ. ఇత్తెఱంగున నుఱక తటీయనుటీకిన.

156 క. బలములు దొరలుఁ బొదివి సం, కులయుద్ధము సేయఁ గ్రోధ ఘోరాకృతియై
యిలఁ బ్రోవుగఁ జతురంగం,బుల ద్రేళ్ళిడిఁ బాండురాజపుత్రుఁడుగూ ల్చెన్.

157 ఉ. చేతులతీఁట వోనిటు లశేషబలంబుల నుగ్గుసేసి మాం
సాతతపంకమై బహువిధాయుధమీనము లొప్పఁజామర
వ్రాతము ఫేనభంగిగ నిరంతర వీరశిరస్సరోరుహ
స్ఫీతవిభూతిఁ బొల్చునదిసేసె రణస్థలియందు నెత్తుటన్.

158 తే. [1]ఇట్లు కారవానీకంబు నెల్లఁగలఁచి
యాడి భీష్మునిదెసఁ బోవుక్రీడిఁదాఁకెఁ
గొండతోఁ దాఁకుతగరు నుద్దండవృత్తి
దోఁప వృషసేనుఁ డాహవదోహలమున.

---

151 1. బోవుదాని – ఏ ; పోవదాని – అ.త.న.వ. 2. వేగిరంబు – వ.

154 1. కరిగె – కొన్ని ప్రతులు. 2. స్ఫాలన దీప్త – వ.

158 1. కలన గౌరవ బలములం గలచియాడి కెరలి భీష్మునిదెసవోవ క్రీడిదాకె – న.

159 వ. విజయుండును.

160 తే. భల్లమొక్కట నాతని విల్లుదునిమి, యైదు [1]నారసములు వఱ[2]మాడనేసె
నతఁడు సైరింపరాని నొవ్వడరుటయును, బెగ్గలంబున నరదంబు డిగిపాఱె.

161 వ. అట్టియెడ దుశ్శాసన శకుని దుర్ముఖ వింశతివికర్ణులు చన్నం బొదివికొనిన
వారల రథరథ్యకేతువర్మంబులు జర్జరితంబులుగా నేసి గాసిచేసిన నందఱుం
గనుకనిఁ బఱవం దొడంగినఁ బార్థుండును [1]బ్రహాసోల్లాస భాసియగుచు
నుత్తరుం గనుంగొని.

162 తే. కనకమయ తాలకేతువుక్రాలఁ జిరత
టిల్లతాలీలఁగలిగి శోభిల్లునంబు
దంబుచాడ్పున సురనదీతనయుఁడున్న
వాఁడు చూచితె మత్స్యభూవరతనూజ.

—: అర్జునుఁడు భీష్మునితో యుద్ధంబు చేయుట :—

సం. 4-56-1.

163 క. బలువిడి [1]మన దివ్యాస్త్రం,బుల చవి [2]సూపంగవలయుఁ బోనిమ్మా రథం
బలసగతి నతనిదెస కని, పలికిన నతఁ డట్లచేసెఁ బరమ ప్రీతిన్.

164 శా. శాంతనవుండు నప్డు నిజ శంఖము కౌరవ రాజ సైన్యముల్
సంతసమంద నొత్తుచు ససంభ్రమలీల నెదుర్కొనంగ దు
ర్దాంత భుజా బల ప్రకట దర్ప మెలర్ప నరుండు నొత్తె ది
గ్దంతినికాయ కర్ణపుట దారణ [1]వృత్తము దేవదత్తమున్.

---

160 1. నారాచములు – ఊ.ఏ.ప.ల. 2. మంటనేసె – ట.త.

161 1. బ్రహర్షోల్లాస – స.

163 1. ఘన దివ్య, నా దివ్య – అని పాఠములు ; హరదివ్యాస్త్రం – వ. 2. చూడంగ వలయు – సూ.

164 1. వృత్తము – ఊ.ద.స ; విత్తము – వా. పెక్కుప్రతులు.

165 తే. మలసి అంకెలు వైచుచు [1]మాఱుకొనిన
వృషభముల భంగి నక్రూరు వృషభు లిట్లు
[2]సమదగతిఁ [3]జేరునెడఁ జూచి రమరు లర్థి
ననిమిషత్వంబు దమ కప్పు డచ్చ పడఁగ.

166 వ. ఇవ్విధంబునం గనుంగొనుచు వారలు దమలోన.

167 క. మనలను దానవులను గడ,చిన యవి భుజ బలము లస్త్ర [1]శిక్షా విధముల్
గొనియాడఁ గొలఁదిగా దీ,తని నాతఁడ యతని నితఁడ తగుఁ జెనయుంగన్.

168 సీ. అనుచుండ సైన్యంబు లార్పులుఁ బెడబొబ్బలును దూర్యనాదంబు [1]లుల్లసిల్ల
బేర్చి యొక్కుమ్మడి భీష్ము నగ్గింపంగ నతఁడు నిశాత [2]బాణాష్టకమునఁ
బడగవైహనుమంతు నొడలను బహు[3]శరంబుల నందుఁ జెలఁగెడు భూతములను
దశ విశిఖముల రథ్యములను సారథినేసె వాసవియును నెసక [4]మెసఁగు

తే. నగ్గలిక గాండివంబు చక్రాకృతి పఱి,కాశ వహ్నిస్వరూపత [5]గలిగి [6]విడుపు
తెఱపి గానంగరాకుండ మెఱసి యొప్పు,సాంద్రసాయకతతి నాకసంబు గప్పె.

169 తే. అర్జునుండు [1]గవించిన యంప [2]మూడ,మంచు [3]దళముగఁగప్పిన మార్గణాంశు
జాలముల [4]వెస విరియించె శాంతనవప,తంగుఁ డుద్యోతమాన ప్రతాప లీల.

170 క. అమరేంద్ర తనయుఁ డుగ్రా
స్త్రములు వడిం [1]గురియఁ గురియఁ దరమిడి వానిం
[2]దుమురుగఁ జేయుచు వచ్చెను
సమరోల్లాసంబు మెఱయ [3]శంతను సుతుఁడున్.

---

165 1. మాఱుకొన్న - కొన్ని ప్రతులు. 2. సమరగతి – ఏ.ఓ. 3. పోరునెడ – ప.

167 1. శిక్షాధనులన్ – ఐ.

168 1. ను జెలంగఁ – వీ.స. కొన్ని ప్రతులు. 2. బాణాష్టమునను – వ. 3. రవంబుల నందు – ఇ.జ. 4. మెసఁగ – కొన్ని ప్రతులు. 5. గడల – కొన్ని ప్రతులు. 6. విడ్రువు – ఉ.ఏ.జ.స ; విడ్రుపు – ఎ.ద.

169 1. గురియించిన - పెక్కు ప్రతులు ; గవియించిన–శర. కొన్ని ప్రతులు. 2. వాన - ఆ.ఏ.డ.ప ; వెల్లి - ఇ.ఐ ; మూడుమంచు - ద.శ ; మూకమంచు – మ. 3. దళ మయిన యప్పుడు - కొన్ని ప్రతులు. 4. జేసివిరియించె – ఉ.ఐ.

170 1. దొరుగజేయ–ల.స ; గురియనడుమ–చ.శ.ష.స.సూ. 2. దుమురుగనేయుచు-వ ; దురుముగ - కొన్ని ప్రతులు. 3. శంతనసుతుడున్ - శ. పెక్కు ప్రతులు.

171 క. అర్జునుఁడు దివ్యబాణ, స్ఫూర్జితదోశ్శక్తి తనకుఁ జూపిన నతఁ డ
[1]త్యూర్జిత [2]బలుఁడై నియమో,పార్జిత ఘోరాస్త్రవితతిఁ బ్రతిహతిఁ జేసెన్.

172 క. కవ్వడి [1]యెమ్మెయి నేసిన, నవ్విధమున నా శరంబు లన్నియు దాదా
దవ్వులన నిలువరింపఁగ, వివ్వచ్చుఁడు కినిసి యేసె విలు విఱుగంగన్.

173 మ. తన కోదండము ఖండితం బగుడుఁ గ్రోధంబార మందాకినీ
తనయుం డప్పు సటా [1]విలుంచన సముద్య[2]త్కోపసింహాకృతిఁ
ధను వొం[3]డుద్ధతలీల నెత్తికొని యస్త్రశ్రేణిఁ [4]బర్వించె న
ర్జునుపైఁ దాఁకిరి చక్రరక్షకులు నార్పుల్ నింగి ముట్టఁ వడిన్.

174 చ. విజయుఁడు వారినెల్ల నొక వేల్మిడిఁ [1]దుంచియు భీష్మ సాయక
వ్రజము [2]నడంచియుఁ రథము వాజుల నొంచియు నాజికేళియం
దజిత విలాసముల్ మెఱయ నప్పుడు విస్మయమందుచుండెఁ గుం
భజ ముఖయోధ వీరతతి ప్రస్తుతి సేసిరి సిద్ధ ఖేచరుల్.

175 క. కొండొక [1]యెడఁగని శాంతన,వుం డాఖండల తనూభవుని డామూఁపు
ద్దండ భుజ బలము మెఱయఁ బ్ర,చండాస్త్రకృతముసేసె సరభసవృత్తిన్.

176 చ. కినుక మనంబునం గదిరి కీడ్మి పితామహు విల్లు వేల్మిడిం
దునిమి [1]నితాంత గాఢ రయదోర్విభవంబున నొండు విల్లు [2]గై
కొనియెడు సందునఁ నినిచేఁ గూర్మ శరంబు లురంబునందు గ్ర
క్కున నతఁ డొల్లబోయి రథ కూబర మూఁతగ [3]నిల్చె సోలుచున్.

---

171 1. త్యూర్జస్వితుడై-న ; త్యూర్జస్వనుడై – శ ; త్యూర్జస్వలుడై-ఏ.వ. 2. కరుడై-ఆ.ఓ.డ.వ.

172 1. యిమ్మెయి నేసిన – పెక్కు ప్రతులు.

173 1. విలుంతన – శ.ష.స. కొన్ని ప్రతులు. 2. త్కోపసింహాకృతిన్ – పెక్కు ప్రతులు. 3. డుద్ధురలీల – ఊ.త.వ. 4. వర్షించె – ఎ.ఏ.ద.వ ; బర్వింప – ప.

174 1. చంపియు – వ. 2. లు ద్రుంచియున్ – పెక్కు ప్రతులు.

175 1. విలుగొని – ఒ.ప.

176 1. నిశాతకాండరయ – ఏ.వ.స ; నిశాతగాఢరయ – అ.ప. 2. దాగొనియెడి – ప. 3. వ్రాలె – చ.

177 క. కనుఁగొని సూతుం డరదముఁ
గొనిపోయెం దొలఁగ నపుడు కుంతీ తనయుం
డనిఁ దనివి సనక గుంపులు
గొని యున్నెడ లరసెఁ గలయఁ గురు సైన్యములన్.

178 వ. [1]ఇట్లట్లొత్తి చూచి గాండీవంబు దొడసి గుణంబు సారించి కవ దొనలు బిగియించి.

179 క. ఆచార్య [1]సూర్యతనయ కృ,పాచార్య [2]ప్రభృతి రథికు లందఱు [3]బ్రోవై
జూచుచు నుండఁగ నద్దెస, కేచి భుజా బలము మెఱయ నింద్రజుఁ డరిగెన్.

180 వ. అప్పు డశ్వత్థామ కర్ణున కిట్లనియె.

181 ఆ. [1]వీఁడె వచ్చుచున్నవాఁడు పార్థుఁడమన
మేమి సేయువార మీవుదక్క
నొరులు నిలువరింప [2]నోపెడు వారులే
[3]రోటలేక[4] తాఁకి యోర్వ[5]వలయు.

182 క. అని తను నుల్లస[1]మాడినఁ
గినిసి యినతనూజుఁ[2]డేను గ్రీడి నిచట మా
[3]ర్కొనువీఁకఁ గన్నులారం
గనుఁగొనుమి నిలిచి యనుచుఁ గవిసెం బెలుచన్.

---

178 1. ఇట్లు భీష్మునొప్పించి, గాండీవగుణంబుసారించి, దేవద త్తంబుపూరించి – ప.

179 1. సూతతనయ – వ. 2. ప్రముఖ – వ. 3. బ్రోవై – వీ.శ.ష.స; బ్రోడై – వ.స; మోవై – కొన్ని ప్రతులు; పొందై – వ; దన్నుం జూచుచు – వా. కొన్ని ప్రతులు.

181 1. చూడు వీడె వచ్చుచున్న వాడర్జునుడేమి, చూడు వీడె వచ్చుచున్నాడు పార్థుండు – వ; చూడు వీడె వచ్చుచున్నాడు పార్థుడే మేమిసేయు – స. 2. నోపుదురే యిక – ప; నోపరు నీవింక – ట; నోపెడువారలే, యోటలేక – వ.వీ.స; వారు లేరోపి కవిసి తాకి – వ. 3. రోరలేక – కొన్ని ప్రతులు. 4. వానినోర్వ – చ. 5. వలదె – ష.సం.

182 1. మాడిన – వీ.శ.ష.స. కొన్ని ప్రతులు; మాడుట – వ. కొన్ని ప్రతులు; మాటకు – వా.సూ. 2. డేనక్రీడి – చ.వ. 3. ర్కొనియెదను – కొన్ని ప్రతులు.

183 క. దొరలును సుభటులుఁగర్ణుని
యరదమునకు మున్నపొదివి రర్జును నచటం
గరి[1]సొచ్చిన తుంగమడువు
పరుసున మొన చాఁపకట్టు వడియె నతనిచేన్.

184 తే. ఇవ్విధంబునఁ బోరెడు నింద్రతనయు
నుక్కు[1]లావును నంతంతకెక్కుడయ్యె
[2]నలసి మేనులు [3]దూలాడ నిలిచిరంత
నంత నయ్యోధముఖ్య లాహవము దక్కి.

185 వ. అట్టియెడ నుత్తరుండు నరునకిట్లనియె.

186 చ. [1]ఉడుకువలేని కయ్యమున [2]కోర్వఁగ వచ్చునె నాకు డప్పి వు
ట్టెడు నొకమాటు నాగ్రహము డింపవు నీవును [3]జక్కుసేసి ప
చ్చడి గలపంగ వెండియును జండితనంబున వచ్చివచ్చి పో
రెడు మొనలింకఁజాల నొనరింప భవద్రథ సూతకృత్యమున్.

187 వ. అనిన విని కవ్వడినవ్వుచు నేను గలుగ నీకు నోహటింపనేల [1]యంతియ వలసి
నం దురంగంబులఁదోడు గడపెద నించుక సైరించి నిలువవలయు నెల్ల
పనులును [2]జక్కనయ్యె రాజొక్కరుండు కొఱంత యాతం [3]డభిమాని
మనలంగని సరకుగొనం డిప్పుడున్న చందంబు మనతోడం దలవడం గడం
గుట దోఁచుచున్నయది తమ్ములు [4]నాప్త భృత్యులు నిరుగెలంకుల నగ్గలిక
[5]మెఱసి డగ్గటి యున్నవారని కౌరవేశ్వరుని గట్టిమోహరంబు సూపి
యతనిం బురికొల్పి [6]యద్దిక్కు తేరుపోవనిమ్మనుటయు నతండును దలకొని

---

183 1. సొచ్చిన తుంగమడువు పరుసున – వి.శ.ష. వెక్కు ప్రతులు; సొచ్చుతుంగ మడువున పరుసున – వా.

184 1. లావంతకంతకు నెక్కు – ఒ.న; లావును నంతంత కెక్కువయ్యె – శర. 2. సొలసి – కొన్ని ప్రతులు. 3. దూగాడ – ఐ.వ.స.

186 1. ఉడుగకసేయు కయ్యము – ఇ.జ; ఉడుగవదేమి కయ్యము – స; ఉడుగుట లేక – ల. 2. కోపగ – ఎ.ద.స. 3. చిక్కుసేసి – ఊ.ప; చిక్కజేసి – వ.

187 1. యంతియ యలసిన – ల. 2. జక్కంబడియె – ద. 3. డు దురభిమాని – శ.ష.స. 4. నాత్మభృత్యులు – ఎ.ద.వ.ల. 5. బెరసి – వ. 6. యద్దెసకు –

యట్లచేయ నడరి యెడనెడ నడ్డపడు కురు[7]వీరులం జిఱునగవు[8]గెడ నిగుడ
మెఱుంగు వాలమ్ములఁ దొలంగ జడియుచుం [9]గదిసిన నమ్మేదినీ వల్లభుండు.

—: అర్జునుఁడు దుర్యోధనునితో యుద్ధంబు చేయుట :—

సం. 4—60—1.

188 క. పులిగోల [1]వేసినట్టి
ట్టలపురయంబునఁ గడంగుటయుఁ దద్వ్యథ
స్థలమునఁ గిరీటి రెండ
మ్మల [2]నాఁటఁగనేసె బొమలు ముడివడుచుండఁ.

189 క. ఋతములఁ బెల్లు దొరఁగుశో
ణిత ధారలు మదముగా [1]వినిర్గళకరియా
కృతిఁగవిసి యతండేసెను
శతమఖసుతుఫాల తలము శాతశరమునన్.

190 తే. రక్తధారలు వెడలంగ రశ్మి[1]వెలుఁగఁ
బొలుచు బాలార్కు [2]చాడ్పునఁ జెలువు[3]మిగిలి
ఫల్గుసుండు [4]ప్రతాపసంభరిత మూర్తి
[5]యగుచు శర[6]కిరణంబులు నిగుడఁ జేసె.

191 శా. వానిం దీవ్రశరంబులం దునిమి గర్వంబెక్కి నానాస్త్ర సం
తానంబుల్ గురిసెఁ సుయోధనుఁడు దుర్దాంతాకృతిఁ గోత్రభి
త్సూనుండుం బటుసాయకోత్కరమునం జూపెఁ భుజాటోప మి
ట్లేనుంగేనుఁగుఁ [1]దాఁకునట్లు సమరం బేపారఁగా [2]నయ్యెడన్.

కొన్ని ప్రతులు. 7. బలంబుల — వి.శ.ష.స. 8. నెడనిగుడ — ల. 9. గవిసిన — వి.శ.ష. కొన్ని ప్రతులు.

188 1. ప్రవేసిన — కొన్ని ప్రతులు. 2. గాడగనేసె — ఆ.ఊ.చ.డ.

189 1. వినిద్రకరీంద్రాకృతి — శ.ష.స ; వినిర్గత కరియూకృతి — వి.స.

190 1. మెరసి — త. 2. బింబంబు — ఆ.ఒ.డ.స. 3. మిగుల — పెక్కు ప్రతులు. 4. నుగ్రక్రోధసంభ — ఏ.టి.వ. 5. యెగచి — వ.స. 6. నికరంబులు — ఆ.ఒ.

191 1. దాకినట్టి సమరంబు — ల. కొన్ని ప్రతులు. 2. జేసినన్ — వ.

192 తే. హస్తిపురిఁ బేరుగల [1]మదహస్తినెక్కి
[2]క్రాలుకావలి [3]రథములు [4]గవియుదేర
నభ్రగజముపైఁ బర్జన్యుఁడనఁగ నంప
వాన [5]పరగ వికర్ణుండు వచ్చెతాఁకె.

193 ఉ. వీఁక నెదిర్చి యిట్లు కురువీరులకుం బ్రమదం బొనర్చుచుం
దాఁకినఁ గ్రోధవేగసముదగ్రత నెట్టని చూడ్కిఁజూచి పే
రాఁకలితోడ నున్న జమునాకృతి భీషణరేఖ యొప్పఁగా
వ్రేఁకని నారసంబు దొడి క్రీడి కరిఁ వృథముష్టినేసినన్.

194 ఆ. ఫాలకుంభ [1]సంధిఁ బడి వాలమున [2]దెస
నుచ్చిపోవుటయును నుర్వియద్రువఁ
గూలె నగ్గజంబు కులిశ [3]చండాహతిఁ
బడుమహానగంబుభంగి దోఁప.

195 క. అరుణమణిమాలికా వి
స్ఫురణంబున దంతితనువు సూడఁగనొప్పెఁ
[1]ధరణిఁబడియున్న బహుముఖ
పరిగత దావాగ్నిఁబొల్చు పర్వతముక్రియన్.

196 వ. ఇవ్విధంబున నేనుంగు పీనుంగైన వికర్ణుండు వెఱచఱచి పఱచి వివింశతి రథంబెక్కి నాలోనన యట్టినారాచంబున రారాజుసురంబు [1]నోనాటనేసినఁ గరీంద్రుండు [2]సచ్చుటయు నశేంద్రుండు నొచ్చుటయుంగని తీచ్చవడు రథికుల వివ్వచ్చుం డనర్గళ ప్రసారంబగు మార్గణాసారంబున ముంచిన

---

192 1. యట్టిహస్తి — ఒ.జ. 2. కాలుబలములు రథములు గవియుదేర — న. 3. మూకలు - వీ.శ.శర.ష.స ; రథికులు - స. 4. గ్రమ్మ్రుదేర — ప. 5. పరపి - ల; గురియు (గురియు) — ఆ.ఒ.ప.

194 1. పీథి, స్థలి - అని పాఠములు. 2. వెస - కొన్ని ప్రతులు. 3. ధారాహతి — త.ల.స.

195 1. ధరబడియున్నను - ల.స. కొన్ని ప్రతులు.

196 1. నోనాడనేసి — ఆ.ఏ.వ.వీ.ష. 2. సచ్చుటయు - వీ.శ.ష ; వడుటయు — వా.

[3]వెగడుపడి విఱిగి పాఱి రిత్తెఱంగునఁ దనచుట్టును బయలైన నయ్యురగ
కేతనుండును మరలె నిట్లు [4]దొరయును విఱిగి [5]కలసువాసి [6]కాలుద్రోసి
పోవుటయు నతిరథ మహారథులెల్లం జెల్లాచెదరగుటయుం జూచి సైన్యంబు
లున్నవి యున్నచోటన తెరలి కనుకనిం బఱవం దొడంగిన.

197 తే. యూథపతితోడిదంతిసముత్కరంబు
వెనుకఁ [1]దగిలెడు సింగంబు విధముదోఁప
నార్పునాదంబుగాఁ నరుఁడంటఁదాఁకె
రాజుఁదారును బాఱెడురథికవరుల.

198 క. వెనుకొని కర్ణుని పెడతల,యును దుశ్శాసనునివీఁపు నొక్కొక్క శరం
బున నేసె నప్పుడయ్యిన, తనయుం డిట్లనియె నతిరథశ్రేష్ఠులతోన్.

199 ఆ. కూడముట్టఁ గ్రీడి కురువంశమునకెల్ల, మూలకంద మీనృపాలుఁడితని
నిచటఁ గాచికొనుట యెల్లపౌరుషములుఁ, జేత నిలిచి లావు సేయవలయు.

200 క. అన వినుచుఁ గురుపితామహుఁ
డును ద్రోణుఁడు ద్రోణపుత్రుఁడును గృపుఁడును గ
ర్ణునిమాట సరకుసేయక
చనుచుండఁగ దీనవృత్తి జనపతి పలికెన్.

201 క. లోకంబు తోడివారుగ, మీకుం [1]జనునయ్య మగఁటి[2]మికి [3]గుఱిగాదే
నాకెడరైన యెడం దగఁ, జేకొని యదిమీరు చక్కఁజేయుట యరయన్.

202 ప. అనినవిని వారలువెనుకయ్యె యాశ్వాసవచనంబులు వలుకుచుం బోవంబోవు
చున్నయన్న రేంద్రు నెలుంగెత్తి పిలిచి పార్థుం డిట్లనియె.

కొన్ని ప్రతులు. 3. వెరగుపడి – కొన్ని పఠితులు. 4. దొరలును – పెక్కు ప్రతులు. 5. కాలు నిలువక పోవుటయు – ఆ.ఇ.జ ; కాలు దూసి పోవుటయు – స. 6. కాలు ద్రోసి – కొన్ని ప్రతులలో లేదు.

197 1. దరిమెడు – వ.

201 1. దగునయ్య – ప. 2. మీగుటకాదే – వ (అఖండ యతి) 3. తరిగాదే – న.

-: అర్జునుఁడు దుర్యోధనునుపాలంభించుట :-

సం. 4-60-15.

203 ఉ. క్షత్రియుఁ డోడునే తగదు కౌరవరాజ యొకండనేఁ బృథా
పుత్రులలోనఁ బిన్ననినుఁబోరికిఁ బిల్వఁ[1]గ మాని నాఁగ ని
ద్ధాత్రిఁ [2]బ్రసిద్ధికెక్కి బలదర్పసమగ్రుఁడవై న నీవు నీ
మిత్రులుఁగూడ నిట్లయిన మెత్తురె వత్తురె కొల్వ [3]భూభుజుల్.

204 సీ. ఏనుంగునెక్కి పెక్కేనుంగు లిరుగడరాఁ బురవీథులఁ గ్రాలఁగలదె
మణిమయంబై ం భూషణజాల[1]ముల నొప్పియొడ్డోలగంబున నుండఁగలదె
కర్పూరచందన కస్తూరికాదుల నింపు[2]సొంపార భోగింపఁగలదె
యతిమనోహరలగు చతురాంగనలతోడి సంగతి వేడ్కలు సలుపఁగలదె

తే. కయ్యమున నోడి [3]పాటీనఁ గౌరవేంద్ర
వినుము నా బుద్ధిమఱలి యీ తనువు విడిచి
సుగతి వడయుము తొల్లింటి చూఱఁగలదె
జూదమిచ్చట నాడంగ రాదు సుమ్మ్మి.

205 వ. అనివెండియు.

206 క. నీయట్టివాడునిస్సీ పోయెడి
దే యిట్లు వోకుపోకుమనుడు భూ
నాయకుఁడు మరలి పట్టుకో
పాయత్తతఁ ద్రొక్కఁ[1]బడిన యహిగతిఁ గవిసెన్.

207 వ. ఇట్లుగ[1]విసి రథంబులం గడచి కవ్వడిం దలపడియె భీష్మద్రోణాది యోధ
వీరులు నొక్కుమ్మడి మగిడి యధిపతితోడన [2]నిగిడి క్రీడియరదంబుఁ
బొదివిరి తక్కిన [3]బలంబులు నంతకుమున్న కౌంతేయుదెస మరలి చూచు

---

203 1. గఁబోకపాడియే - శ.ష.స. 2. బ్రశస్తి - కొన్ని ప్రతులు. 3. భూపతుల్ - పెక్కు ప్రతులు ; భూజనుల్ - స.

204 1. ములుదాల్చి - స. 2. సొంపెలయ - ఆ. 3. పాటీనఁ - స. కొన్ని ప్రతులు ; పోయినఁ - వా. కొన్ని ప్రతులు.

206 1. బడిన - పెక్కు ప్రతులు ; బడ్డ - వా. కొన్ని ప్రతులు.

207 1. మరలి, గదిసి—అని పాఠములు. 2. నిగుడి - కొన్ని ప్రతులు. 3. జనంబులు - న.

చుం బాఱుచునికిం జేసి యేలినదా [4]నియఱుముటయును దొరలు [5]తెగువ కుంజొచ్చి తిరుగుటయుంగని తెంపుసేసి కూడికొని రభసంబునం జుట్టుముట్టి యతని పైఁ గ్రందుకొననడరె నివ్విధంబున వివిధవ్యూహంబులగు బహు యోధ యూథంబులు [6]గురిసినయనేకాస్త్రశస్త్రంబులు నానా ప్రకా రంబులఁ [7]గుప్పంగూరలుగాఁ దొరఁగినం బెరిగిన శౌర్యసంరంభంబు విజృం భించి విజయుం [8]డాశ్చర్య ధుర్యనిరతిశయ రయభరితకరయుగళుండయి రథరథ్య [9]సారథిస్వాంగంబులు కాచికొని తనతోడంబుట్టువుల ప్రతిన లూహించి యొండుసేయ నొల్లక సపరివారంబుగా ధార్తరాష్ట్రుల భంగ పెట్టందలంచి [10]యింద్రదైవత్యంబును సత్యసం [11]పాతంబును నరాతిసైన్య [12]ధైర్యసంపాదనంబును నగుసమ్మోహనాస్త్రం[13]బుఁ బ్రయోగించిన.

208 ఆ. ఆయుధములు విడిచి యంగముల్ [1]సోలంగఁ
దలలు మెడలుఁ జక్కనిల వ కొఱగ
నెల్లవారు [2]నెఱుక లెడలి చొక్కికి ని
ర్ధాతిశయము [3]గూరినట్లులై రి.

209 వ. [1]అప్పుడు పాండవో త్తముం డుత్తరమాటలు దలంచి [2]యు త్తరుం గనుంగొని.

---

4. వాని యరుముటయు – పెక్కు ప్రతులు ; వాఁడఱుముటయు – వా. 5. తెగువ కుం జొచ్చి – ఇ.జ.ద.శ.ప.స ; తెగితిరుగుటయు – వా. 6. కవిసి యనేకాస్త్ర – కొన్ని ప్రతులు. 7. గుప్పఁగూరలు, గుప్పన గూరలు, గుప్పగూరుగా – అని పాఠములు ; కుప్పలు గొనం దొరగిన – ప. 8. డవార్య ధైర్యధుర్యుండును – ప. 9. సూత సర్వాంగంబులు – ఏ. 10. యింద్ర దైవతంబును – వ. 11. సంపాతంబును–ల.శ.ప. పెక్కు ప్రతులు ; సంపాదంబును – వా. 12. ధైర్యసంహారంబును – న. 13. బుసమం త్రకంబుగా ప్రయోగించిన – ద.

208 1. దూలంగ, సొలయంగ – అని పాఠములు. 2. నెఱుక లెడలి – కొన్ని ప్రతులు ; నెఱుక నెడలి – వా. 3. గూలినట్లయిరి – ఒ.జ.ద.శర ; గోరినట్లయిరి – అ.

209 1. అప్పుడు విజయుపై దేవసంఘంబులు సంతసిల్లి పువ్వులవాన గురియించిరి, అట్టి రణ మండలంబుచూచి భూత భేతాళ వ్రాతంబు పెక్కు భంగుల నృత్యంబులు సలుపుచు జొక్కి యుండె నవ్వేళపాండవోత్తముం డుత్తర – త. 2. యుత్తరున కిట్లనియె – కొన్ని ప్రతులు.

210 సీ. ఇక్కురుసైన్యంబు సొక్కుదక్కక మున్న గ్రక్కునఁ జనుము రారాజు దోర్మిణ
తనయుండుఁ జుట్టిన తలచుట్లు నల్లనియవి సూతపుత్ర శిరోంబరంబు
[1]పచ్చనియది కుంభభవ కృపాచార్యుల యుష్ణీషములు [2]వెల్ల లుఱుక నీవు
తెమ్మిం తవట్టును దేవనదీ సూనుఁ డియ్యస్త్రమునకు మాఱుఁగుఁగాన

ఆ. నతఁడు దెలిసియుండు నాతని దెసవోకు,మనిన మత్స్యరాజతనయుఁ డెలమి
[3]దొలఁక నొగలఁ బగ్గములు గట్టి చని వాని, నెల్లఁదెచ్చి యరద మెక్కుటయును.

211 వ. ఈ రథ బృందముల [1]యిఱుకటంబు వెడలి నిలుతమని కదలినం గిరీటిం దాఁకి కురు పితామహుండు శరవర్షంబులు గురిసిన.

212 క. ఆతని రథ్యంబులఁద,త్సూతుని నొప్పించి సాంద్ర సునిశిత బాణ
వ్రాతంబు మేననించి పృ,థా తనయుఁడు నిలిపి వెడలె [1]దర్పోజ్జ్వలుఁడై.

213 వ. [1]ఇవ్విధంబున నరదంబుల యిఱుకటంబు గడచి యెడఁగలుగ నిలిచి రాహు [2]నిగ్రహ నిరాస [3]భాసురుం డగు భానుండునుం బోలె వెలుంగుచున్నంత బలంబులు దెలిసిన.

214 ఆ. కౌరవేశ్వరుండు కనువిచ్చి దిక్కులు, గలయఁజూచి పార్థుఁగాంచి కడఁగి
[1]యడరఁ జూచుటయును నమరనదీసూనుఁ, డతనికిట్టులని యె నల్లనగుచు.

215 క. ఇంతయెఱుంగవు సైన్యము
లింతవడిం [1]దలలచీర లెఱుఁగక మోహా
[2]క్రాంతంబులయ్యఁ [3]బనిదెగుఁ
గాంతేయుఁడు సారఁడుగాని క్రౌర్యంబునకున్.

---

210 1. పచ్చనకుంభసంభవకృపా - వ.స. 2. తెల్లలు – కొన్ని ప్రతులు. 3. వెలయ–ప.

211 1. యిఱుకటంబు–వీ.శ.ష. కొన్ని ప్రతులు ; యిఱుకటంబు–వా.సూ. కొన్ని ప్రతులు.

212 1. దర్పోద్ధతుడై – ఆ.డ.వీ.శ.ష.స.

213 1. ఇత్తెఱంగున–కొన్ని ప్రతులు. 2. గ్రహణ – ట.స. 3. భాసమానుండగు – త.వ.

214 1. యడరఁ జూచుటయు - శ.ష. పెక్కు ప్రతులు ; యదరఁ జూచుటయు – వా.

215 1. దలలు చీర - వా. కొన్ని ప్రతులు ; దలలచీర - కొన్ని ప్రతులు. 2. క్రాంతమగు చునికి – వ. 3. బనితెగు కౌంతేయుఁడు – ల.శ; బనితెగకౌంతేయుడు – ఎ.డ.ద.

216 క. [1]మెడయొఱగఁ జేతికైదువు, వడ నిను నీవెఱుఁగకున్న భంగి గనియుఁగ
వ్వడి యూరకుండునఁటె చె,ప్పెడు కొలఁదియె వానికరుణఁ బెంపు కుమారా.

217 వ. అతండు మన ప్రాణంబులపై రానొల్లక నిలిచిన మనమింతట నిలుచుట కార్యంబు.

218 ఉ. మోహనబాణపాతమున [1]ముందలచీర లెఱుంగకున్న యీ
బాహుబలంబుతోఁ గడఁగి పార్థునిఁదాఁకెడు బుద్ధి గ్రమ్మఱఁ
సాహసవృత్తిఁ జేసి యవిచారతఁ బోయితిమేని వాఁడు [2]పూ
ర్ణాహుతి సేయఁడే మనల నందఱ నొక్కట మార్గణాగ్నికిన్.

219 వ. కావున.

220 క. మనదేశమునకుఁ బోదము, మన[1]మల్లన తెరువువట్టి మత్స్యవిభుని గో
ధనముఁ గొని యతడు ప్రీతిం,జనుఁ[2]గా కటు మనకు నంతచల మేమిటికిన్.

—: దుర్యోధనుఁడు పరాజితుండై మరలి తనపురంబునకుఁ బోవుట :—

సం. 4-61-24.

221 వ. అని చెప్పిన పితామహుహితవచనంబు లాకర్ణించి [1]సంగ్రామాతికామియుం గోపాటోప ఘూర్ణమాన మానసుండు నగు నమ్మానవేశ్వరుండు నిట్టూర్పు నిగిడించి యుద్రేకంబు [2]దక్కి నిలిచెం దక్కటివారలు నూర్జితంబగు నర్జు [3]నానలంబు నాలోకించి ధార్తరాష్ట్రి రణ తాత్పర్యంబున శార్యంబు సాలించి భీష్మవాక్య పరికారంబు సేసి రిట్లందఱు ముందర దమ వచ్చిన వంకన తిరిగి యరుగుచున్నం గని కిరీటి శంఖరవజ్యానాదంబులు నెలంఁగఁ గొండొకదవ్వు [4]వెన్నడిం దఱిమి బిరుదులతోడి గొడుగులును వడియా లంబులతోడి సిడంబులును వైపించుకొని తృప్తింబొంది మరలువాఁడై యెల్లవారును వినం బెద్ద యెలుంగునం బోయి వచ్చెదనని చెప్పి గాంగేయ

---

216 1. ఎడపక నీవతనికి నగపడి నిను – ఏ.వ.

218 1. ముంద రెఱుంగ కున్న యట్టి – వీ.శ.ష ; ముంచిన లజ్జ నెరుంగకుండి–ఏ.ట.వ.స; ముందరి కార్య మెరుంగకున్న – చ. 2. ప్రాణాహుతి – వ.

220 1. మియ్యెడ మసలనేల – ఏ.ట.వ.స. 2. గాకట – కొన్ని ప్రతులు.

221 1. సంగ్రామాతీతకాముండును – స. 2. దప్పి – వ. 3. నానలంబు – ల.వీ.శ.ష.స. కొన్ని ప్రతులు; నాననంబు – వా. కొన్ని ప్రతులు. 4. వెన్నాడి తరిమి – కొన్ని

ద్రోణ కృపాచార్యులకుఁ బ్రణామ బాణంబులేసి వారి వీడ్కొనినవాఁడై [5]మిట్టకోలల రారాజు మకుటంబు మణులు డుల్చి యతనికిం జెప్పినవాఁడై యఖర్వ [6]బాహాగర్వ నిర్వహణంబు మెఱయ నప్పుడు మధ్యందిన మార్తాండ ప్రచండుం డగుచుండఁ గౌరవవీరు లతనిం దేఱి [7]చూడనుం జాలక చని రతండును జూపఱుం దోలి నిల్చిన [8]మదపు టేనుంగు చందంబున నిలిచి విరాట తనయున కిట్లనియె.

222 ఆ. పసులు మరలె శత్రుబలము పీనుంగు, పెంటలయ్యె రాజుఁ బెద్ద దొరలుఁ
జీర లొలువఁబడిరి సిగ్గఱి బిరుదులు, వైచి రింక [1]మగుడవలదె మనకు.

223 క. హయముల మరల్పు మీ త,ల్లియు బంధులు [1]నెడలు సంచలింప [2]గుమురుగ
ట్టి యెదురు సూతురు వారికిఁ, బ్రియముగ శీఘ్రమ్మునం బురికిఁ బోవలయున్.

224 వ. అనిన నతండు రథంబు మగిడించినం జని చని.

225 తే. కాలు [1]తక్కువవారలు గలయఁ జెదరి
వెనుకఁబడి [2]పోవునెడఁ దన్నుఁ గని భయమునఁ
బ్రాణ దానంబు వేఁడినఁ బార్థు డభయ
హస్త మిచ్చుచు [3]దయ పెనుపారఁ బలుకు.

226 వ. ఇట్లు నానావిధ దీనదశా దందహ్యమాను లగు కృపణులం దన కృపా[1]మృతం బునం [2]దడిపినం దేఱి వారు దీవించుచుం బ్రణమిల్లుచుం బొగడుచుం బోవుచుండ ధనంజయుడు భూమింజయుం జూచి.

ప్రతులు. 5. మింటకోలల – చ. 6. బాహుగర్వ – కొన్ని ప్రతులు. 7. చూడం జాలక – కొన్ని ప్రతులు. 8. మదమునేనుగు – ల.శ.ష.స. కొన్ని ప్రతులు.

222 1. మరల వలదె – కొన్ని ప్రతులు.

223 1. నెదలు – కొన్ని పాఠములు ; చెలులు – ఇ. 2. గుములు గట్టి – కొన్ని ప్రతులు.

225 1. మెత్తని మానుసుల్ – ఆ. 2. పోవుచున్నెడగని – కొన్ని ప్రతులు. 3. కరుణ పెం పార బలుకు – కొన్ని ప్రతులు.

226 1. రసంబున – ఊ. 2. దేర్చినం – ఓ.వ.

227 ఆ. కురుబలంబు గెలిచి గోవులఁ గ్రమ్మఱఁ, దెచ్చుకొల్ల నీ యుదీర్ణ బాహు
బలమకాఁగ నీవు పలుకుము వెలిఁబుచ్చు,టుడుగు మధిపుపాల నొండు తెఱఁగు.

228 క. అనవుడు నీ చేసిన యీ, పని నాచేఁ గాకయునికి పతి [1]యెఱుఁగఁ డొకో
జనులు నిజము సేయుదురే, నిను నెటిఁగింపక[2]య చెప్పనేర్తునె పొసఁగన్.

229 వ. అని యుత్తరుండు మఱియును.

230 క. నీ [1]వలచిన యప్పుడ ధా,త్రీవల్లభుఁ డెఱుఁగునట్టి తెఱఁగు [2]నడపెదఁ
దే వేంద్రిపుత్రి యేననఁ,గా వేఱొక [3]పేరు గలదె కార్యము నడపన్.

231 వ. అను వచనంబు లియ్యకొనుచుం జని శమీవృక్ష సమీపంబున నిల్చి గాండీ
వాది సాధనంబులు పూర్వ పరికారంబున నిక్షేపింప నియోగించి కపిధ్వజ
దేవదత్త కిరీటాది దివ్య పరికరంబుల సవినయంబుగాఁ బ్రార్థించి యంత
ర్ధానంబు సేయించి యెప్పటి సింహ పతాక రథంబున బంధింపం బనిచి
విరాట తనయుండు నిజాయుధంబులు గైకొని [1]రథికుండయి వచ్చినట్లుగాఁ
[2]జేసి తొంటి చందంబునం దలచీర యలవరించికొని సారథియై సవ్యసాచి
నొగలెక్కి నట్టి సమయంబునఁ బురందరాది బృందారకులును దేవ ముని
సిద్ధ గంధర్వాదులును బాండు పరిముఖ రాజ లోకంబును నాశ్చర్య హర్ష
యుక్త చిత్తులయి సమర విషయంబు లయిన మాటలాడుచు నిజ నివా
సంబుల [3]కరిగి రిట నరుండు నుత్తరు నాలోకించి నీ విజయంబు పురంబున
ఘోషింప గోపాలురం [4]బుచ్చుమనిన నతం డది దెఱంగుగాఁ గైకొని
యట్లచేయ నిట్లు నిగూఢంబుగాఁ బట్టణంబునకుం జనుచుండ నంతకుమున్న
మత్స్య మహీవల్లభుం డాహవ జయదర్పిత వాహినీ పరివృతుండై నగరంబు
సొత్తెంచి.

---

228 1. యరయడొకో – కొన్ని ప్రతులు. 2. యు – కొన్ని ప్రతులు.

230 1. వలసిన–ల.వి.శ.ష.స. కొన్ని ప్రతులు. 2. సలిపెదన్–వ. 3. పట్టు–వ.వి.శ.ష.స; చాటు – ఆ.ఇ.జ ; మాట – ఎ.ద ; తనువు – చ.

231 1. రథియై – అ.వ. 2. నియమించి – ఆ. 3. కుంజనిరి – కొన్ని ప్రతులు. 4. బంపుమని – అ.వ ; బంచుమని – ఏ.చ.

232 తే. మందిరాభ్యంతరము[1]న కానంద లీలఁ
బాండు పుత్రులుఁ [2]దక్కటి బంధు జనులుఁ
దానుఁ [3]జని విప్రులును వనితాజనంబు
సేస లొలుక సింహాసనాసీనుఁ డయ్యె.

233 వ. ఇవ్విధంబునం దనవిజయంబు గొనియాడ వచ్చినవారినెల్ల నభినందించి యుత్తరుం డెచ్చట నున్నవాఁడని యడిగి వారల వలనం గురునాథుండు భీష్మద్రోణ కర్ణ కృపాశ్వత్థామాది యోధవీరులు బెరసిన బలంబుల తోడ నడచి యుత్తరంబునఁ బసులం బట్టిన నతండు బృహన్నల సారథింగాఁ గైకొని యొక్కరుండ కుయివోవుట విని విషాదవేదనాదోదూయమాన మానసుం డగుచు మంత్రుల మొగంబుసూచి యిట్లనియె.

—: విరాటుడుత్తరుఁడు గురుసైన్యంబు గెలువఁబోవుట విని చింతించుట :—

సం. 4—63—9.

234 చ. అసమున మీఁదెఱుంగక మహాగ్రహవృత్తిఁ గడంగి చెచ్చెరం
బసులకుఁ [1]గూయిగాఁ జనియెఁ బాపఁడు కౌరవసేన యేడ యొం
టి సనుట యేడ నాకిది కడిందివిచారము వుట్టె సైన్యముల్
వెసఁజని తోడుగావలయు వేగమ పంపుఁడు [2]వాలునట్లుగన్.

235 చ. అనుటయు గంకుఁడిట్లనియె నక్కడవచ్చి సుశర్మ యోడెఁ గా
వున నిటవీరికిఁ [1]జయమవుఁ వెఱపేటికి నీకు నుత్తరుం
డని నొకరుండు నాకుము బృహన్నల సారథిగాన గెల్చు న
య్యమిష [2]కోటినైన నతఁ డద్భుతవిక్రమ జృంభణంబునన్.

---

232 1. సనానందలీల—ఐ.జ.ద.వ. 2. దక్కున — ఉ.ఐ. 3. వేడుకజనివనితాజనంబు — ట.వ.

233 1. కూయివోవుట — ఉ.ఐ.ఒ.

234 1. గుయ్యిగా — అ.డ ; గాయఁగా జనియె — తి. 2. వాలునట్లుగన్ — వ ; సాలునట్లుగన్ — వా. పెక్కు ప్రతులు.

235 1. భయముబొందగ నేటికి — చ ; 2. నాథునైన — జ.

236 చ. అన వినుచుం గలంగు హృదయంబునఁ దాపము నివ్వటిల్ల ని
ట్లను మఱియుఁ విరాటుఁడు రణావనియందుఁ ద్రిగ ర్తసేనచే
ననయము నొచ్చినట్టి జనులందఱుఁ దక్కఁగ [1]నేటుఁబోటుఁ దాఁ
కని ఘనయోధకోటి సనఁగా వలయుఁ బలువై రయంబునఁ.

237 క. చని యక్కుమారుఁడేమ
య్యెనొ యత్తెఱఁగెఱిఁగి మనకు [1]నెయిదించుట పు
ట్టిన కార్యమునకుఁ దగియెడు
పని యట విధి [2]గెలువ వశమె బ్రహ్మకునైనఁ.

238 వ. అనుచు నుత్తలపడు నయ్యవసరంబున నుత్తరుఁడు వుత్తెంచిన గోపాలురు
పఱతెంచి యతనిం గాంచి.

239 చ. కురుబలముఁ జయించి మనగోవుల నెల్లను గ్రమ్మఱించి యు
త్తరుఁడిదె తాను సూతుఁడు నుదగ్రితవచ్చుచు నున్న [1]వాఁడు త
త్తురగరథధ్వజాళి నొక [2]తుప్పుడు రాలదు మమ్ముఁ బిల్చివే
పురి నెఱిఁగింపుఁ డన్న నృపపుంగవ వచ్చితి మేము నావుడున్.

240 తే. అంతరంగంబు నిండి [1]రెండలువులందు
వెడలు సంతోష పూరంబు విధము దోఁపఁ
గన్నుఁగవ సమ్మదాశ్రులు గడలుకొనుచు
[2]గండపులకాంకు[3]రములతోఁ గ్రిమ్మువేర.

241 క. ఏమేమీ యని గోప
స్తోమముఁ బలుమాఱు నడుగుచుఁ మెయివొదలఁ
భూమీశుఁ డపుడు మంత్రుల
మోములు గనుఁగొని [1]సగర్వముగ నిట్లనియెన్.

---

236 1. నాటుపోటు – పెక్కు ప్రతులు.

237 1. నెరుగించుట - ఉ.ఏ.శ. 2. గడవ - శ.ష; గడుప – త.

239 1. వారు దత్తురగ – ఎ.శ. 2. త్రుప్పుడు - ఇ.జ.

240 1. రెండలుగు – ఒ.శ. 2. నుండ పులకాంకురంబులు (ల) - ఒడలునాడె – వ; క్రందుపులకాంకుర – ఊ; గడచి - ఎ.ద. 3. రంబులుగడలుకొనగ – ట.

241 1. సగర్వమున - వా; సగర్వముగ – పెక్కు ప్రతులు.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

242 శా. వీటఁ వీథులనెల్ల నేనుఁగులపై [1]విస్ఫార ఘంటాధ్వనిం
జాటం బంపుఁడు పేర్మి నుత్తరు [2]జయాశ్చర్యంబుఁ బుణ్యాంగనా
కోటిం [3]బుచ్చుఁ డెదుర్కొనంగ మహితక్ష్మాణీ సురవ్రాతముఁ
ఘోటస్యందస [4]వారణప్రితతులం గూడఁ సతూర్యంబుగన్.

243 క. ఉత్తమ కన్యాజనములు
నుత్తరయును గంధమాల్య యుక్తముగఁ గుమా
రోత్తము నెదుర్కొనందగు
నత్తెఱఁగున సంఘటింపుఁ డభిరామముగఁ.

244 వ. అని నియోగించి గోపాలురకుం గట్ట [1]నిప్పించి పుచ్చి కంకు నాలోకించి నెత్తంబొక [2]పలక యాడుదమే యని [3]యుబ్బుమై మాటగాఁ బలికిన నతండు నీవు [4]సుమాళంబున నున్నవాఁడవు నేఁడు నీతోడ నాడి జయింప రాదు వెఱతుననిన విరాటుండు నగుచుఁ దత్ప్రదేశంబున మెలంగు సైరం ధ్రిం గనుంగొని సారెలు దెమ్మని పనిచి పలక ముందటికిఁ దిగిచికొనుచు నిందు రమ్మనవుడుఁ పాండవాగ్రజుండు జూదం బాడుట [5]యెంతలెస్స యనుచుం జేరి యాడం [6]దొడంగు నప్పుడు మఱియు నిట్లనియె.

245 ఆ. జూదమాడి ధర్మసూనుండు రాజ్యంబు
ననుజులను బ్రియాంగనను బణంబు
గాఁగ నొడ్డియాడి [1]కాఱియఁబడఁ డెయ
ట్లగుట దీనితోడి [2]యర్థి కీడు.

246 వ. అని పలికి యాడుచుండుసమయంబున.

---

242 1. విస్తార ఘంటా – కొన్ని ప్రతులు. 2. భుజాశ్చర్యంబు – వ. 3. బంచు డెదుర్కొనన్ – ఏ; బంపుడెదు – ఐ.ఒ. 4. హస్తిసైన్యతతులం – వి.శ.ష.స.

244 1. నిప్పించిపుచ్చికంకు – అ.ఇ.జ; నిప్పించికంకు – వా. కొన్ని ప్రతులు. 2. పలుక – వి.శ.ష.సూ. కొన్ని ప్రతులు. 3. యుబ్బుపై మాటగా – కొన్ని ప్రతులు. 4. సుమాణంబు – ఏ.త వ.స. 5. యంతలెస్స – కొన్ని ప్రతులు; కునంతలెస్సయె – ప. 6. దొడం (ణం) గి యిట్లనియె – ఓ.వ.

245 1. కాజియవడడె – కొన్ని ప్రతులు 2. దధిపకీడు – స; తగవు తగదు – త.

247 మ. నరనాథుండు ప్రమోద సంపదుదితోన్మాదంబుమై నిట్లనుం
గురుసైన్యంబుల [1]ముట్టి గెల్చి యెలమిఁ గోవర్గముం దెచ్చె ను
త్తరు బాహాబల శౌర్య[2]సారము లుదాత్తంబుల్ గదే యెందు నె
వ్వరు నెక్కాలము [3]నిట్టుసేసిరె [4]కులైశ్వర్యం బవార్యంబుగఁ.

248 వ, అనిన విని కంకుం డతని కిట్లనియె.

249 చ. కురుపతి భీష్మకర్ణ కృపకుంభజ ముఖ్యమహోగ్ర యోధవి
స్ఫురణము నోర్వఁ జాలి రణభూమి భుజాబల ముల్లసిల్ల ను
త్తరుఁడ జయించెనేని వసుధావర యింతటికంచె నింక న
చ్చెరువును గల్గునే ధరఁ బ్రసిద్ధికి నెక్కఁడె యాతఁడొక్కఁడున్.

250 తే. అనినఁ గటకటఁబడి యిట్టులాడుచెల్ల
నతని విజయము సందియమనుట గాదె
యింత[1]వట్టును సైరించి తీవుగాన
యింక నీమాట లుడుగుము కంకభట్ట.

251 వ. అనుచు విరాటుండు కటంబులదరఁ గన్నులఁ గెంపుగదురఁ బలుకచప్పు
డగ్గలంబుగా నాడుచున్న సరకుసేయక యుధిష్ఠిరుండు వెండియు నిట్లనియె.

252 చ. కురుబలమేల దైత్యసురకోటులు వచ్చిన గెల్వరాదె యు
త్తరునకు నా బృహన్నల రథంబుపయిం బరవాహినీ భయం
కర భుజసారముఁ మెఱయఁగాఁ దటిగాంచితి నంచు విక్రమో
ద్ధురగతి నాజికేలి[1]నిరతుండయి దుర్దమలీల నుండఁగన్.

253 వ. అనినవిని సక్రోధహాసోల్లాసవికృతాననుం[1]డై మత్స్యమహీనాథుండు.

---

247 1. ముట్టగెల్చి - ఎ.ద.ల. 2. సంపదలుదారంబుల్ – వ 3. నిట్లు సేసిరి – కొన్ని ప్రతులు 4. బలైశ్వర్యంబు ధైర్యంబుగాన్ – ప.

250 1. వట్టుసైరించితి నీవుగాన – పెక్కు ప్రతులు.

252 1. నిపుణుండయి – ఆ.ఇ.జ.

253 1. డగుచు మత్స్యమహీ – ల. పెక్కు ప్రతులు.

254 ఉ. వింతలు సాల నీవలన వింటిమిగాని ధరిత్రినెందునే
మింతకుమున్ను సారథుల నెవ్వరిఁజూడమె వైరివీరదు
ర్దాంత భుజావిలాస మలరం దెగి పోరుల నస్త్రశస్త్రవి
క్రాంతిఁ గడంగువారి నని కన్నుల నిప్పులు రాలుచుండఁగన్.

255 క. నాకొడుకు పోటుమాటలు, నీకేటికిఁ బొసఁగ నాడనేరవు మౌర్ఖ్యో
ద్రేకమునఁ బలుకు[1]చుండుట, మాకు సహింపంగరాదు మానుము విప్రా.

256 క. అనినం జలమునఁ గుంతీ, తనయాగ్రజుఁ డిట్టలనియె దరహాసం బా
ననమున ముసుఁగువడఁగ న,జ్జన నాయకుతోడఁ[1]దా నళంకిత[2]భంగిన్.

257 ఉ. ఆహవకేళి వేడుక బృహన్నలచిత్తమునం [1]దెలర్చినఁ
సాహసవృత్తి నుత్తరుని సారథిఁగాఁ గొనిపోయి కౌరవ
వ్యూహము నోర్చి నీ పసుల [2]నొక్కఁడుఁ [3]దక్కకయుండ సత్వరో
త్సాహతఁ దెచ్చెఁగావలయుఁ దప్పదు నా [4]పలుకట్ల చూడుమీ.

258 క. అని యంతట నిలువక య,మ్మను జేశ్వరు మొగముఁ జూచి మఱియును నతఁడి
[1]ట్లనుఁ బురములోనఁ జాటం, బనుపు బృహన్నలజయంబు భవ్యవిచారా.

—: *విరాటుండు కంకుని సారెగొని ప్రేయుట* :—

సం. 4—63—44.

259 ఆ. అనిన రౌద్రరసము మనమున నడరంగఁ
బడఁగ యెత్తు సురగపాలురేఖ
నెనయుచేతిసారెఁ గొని ప్రేసెఁ [1]బతి వేడి
[2]గడన యుడుగుమన్న [3]నుడుగవనుచు.

---

255 1. చుండగ — కొన్ని ప్రతులు.

256 1. దానశంకిత — ఏ.ఓ.టు ; దగన శంకిత — కొన్ని ప్రతులు ; నిట్ల శంకిత — వా. కొన్ని ప్రతులు. 2. బుద్ధిన్ — ల.శ.ప. కొన్ని ప్రతులు.

257 1. దలిర్చినన్ — స ; దెలర్పగా — ఇ.జ. 2. నొక్కటి — కొన్ని ప్రతులు. 3. దిక్కక యుండగా - ఉ.ఊ.వ.స. 4. వచనంబు - స.

258 1. ట్లనియె బురంబున — కొన్ని ప్రతులు.

259 1. నుడువుల నుడుగుమన్ననేల యుడుగవనుచు — ఆ.డ. 2. నుడుగు పొగడ కన్న నుడుగవనుచు — ఇ.ఏ.జ.ట. 3. నుడుగడనుచు — ల. కొన్ని ప్రతులు.

260 వ. ఇవ్విధంబున [1]వ్రేటువడి యజాతశత్రుం డలుక గదురని హృదయంబుతోడం
బాంచాలిదెసం జూడ్కి [2]మలఁగ నూరకుండె నన్నారీరత్నంబును రయంబు
నంజేరి వ్రేటుగంటిం దొరఁగురుధిరంబుఁ దనయుత్తరీయంబున మెత్తన
యొత్తి యచ్చేరువనున్న కనకకలశంబుజలంబులం గరతలంబు దడిపికొని
తుడుచునప్పుడు మత్స్యమహీవల్లభుం డీశోణితంబుపై చీరంబట్టుటకుఁ
గతంబేమి యని తన్నడిగిన నతని కిట్లనియె.

261 తే. విమలవంశంబునను బుణ్య[1]వృత్తమునను
వఱలు నీతనిరక్తంబు వసుమతీశ
ధరణిపైనెన్ని బిందువుల్ దొరఁగె నన్ని
[2]వర్షములు గల్గు నిం[3]దనావర్షభయము.

262 వ. అని చెప్పి యుత్తమద్విజ [1]లోహితపాతం బెట్లునుం గీడుగావున నీకు
నొకహాని పుట్టుటకుఁజాలక యిబ్భంగిం జేసితినని వెండియుఁ గొండొక
కీలాలంబు [2]దొరఁగం దొరఁగం దుడుచుచుండె నంతనటు నుత్తరు నెదు
ర్కొనంబోయి.

263 క. మంగళ తూర్యరవములు సె
లంగఁగ మౌక్తిక విమిశ్రి [1]లలితాక్షతవృ
ష్టిం గురిసిరి విప్రులుఁ బు
ణ్యాంగనలును భద్ర వాక్చయంబుల తోడన్.

264 ఉ. అత్తఱిఁ గన్యకాజన సహస్రముఁ దానును జేరి వేడ్కమై
నుత్తర చందనార్ద్ర కుసుమోత్కరముఁ నవరత్న సంచయో
ద్దాత్త సువర్ణపుష్పములు దండడి చల్లెఁ గిరీటిమీఁద న
య్యుత్తరుపైఁ బ్రమోదకల నోత్కట సంభ్రమ సంభృతంబుగన్.

---

260 1. నేటు వడి – కొన్ని ప్రతులు. 2. నిగుడ, నిలిపి – అని పాఠములు.

261 1. వర్తనమున – వ. 2. వర్షములగు ననావృష్టివలని భయము–ట.స. 3. దనా
వృష్టి భయము – కొన్ని ప్రతులు.

262 1. శోణిత – కొన్ని ప్రతులు. 2. దొరలం – కొన్ని ప్రతులు.

263 1. లాజాక్షత – ల.స.

265 ఉ. తక్కటి వారలుం గని ముదం [1]బలరారఁగఁ గౌఁగిలించుచుఁ
మొగ్గికుచ్చు నాదటం దనదు మోమునయిం దనివోని చూడ్కులం
గ్రిక్కిలియించుచుం బొదివి గెల్పు నుతింపఁగ రాజపుత్రుఁ డ
య్యెక్కుడుమాట కోరువక యిట్లను నవ్హాజనంబు[2]తోఁ దగన్.

266 చ. కురుబలముఁ జయించుటయు గోవులఁ దెచ్చుటయుఁ బృహన్నలా
స్ఫురిత భుజాబలంబునన చూవె నిజంబిది నాక యేల యె
వ్వరికిని [1]గెల్వవచ్చునె ధ్రువంబుగ నిట్టి సహాయ సంపదం
[2]బొరయక యున్న మికెఱుఁగఁ [3]బోలునె నాబ్రదు కెట్టిభంగియో.

267 వ. అని సారథ్య ప్రశంసా ప్రకారంబుగా నక్కమారుం డత్యుపచార వచనం
బుల చందంబున సంక్రందన నందను [1]నుతించుచుం జనుదెంచి రాజమందిర
ద్వారంబుఁ [2]జేరునవసరంబునఁ [3]బ్రతిహారి ససంభ్రమగతిం జని భూవల్లభు
నకుం బ్రణమిల్లి భూమింజయప్రవేశంబు తెఱంగు విన్నవించిన [4]నారథిక
సారథులం జూచువేడ్క మనంబు వేగిరపెట్టెడు నయ్యురువుర నియ్యెడకుం
జయ్యనఁ దోడితెమ్మను విభుని పలుకులు విని ధర్మతనయుండు [5]పణిహారితో
నల్లన యిట్లనియె.

268 క. ఇన్నెత్తురు గనుఁగొనిన బృ
హన్నల గోపించు నన్ను నతిభక్తి మెయిఁ
మన్నించుఁ గాన రాజుం
దన్ను విచారింపకేమి [1]దప్పఁ[2]దలఁచునో.

---

265 1. బుననందఱఁ - ఇ. 2. తోడుతన్ — కొన్ని ప్రతులు.

266 1. గెల్వవచ్చునె ధ్రువంబుగనిట్టి — వీ.శ.ష.స; నెవ్విధిం గెలువ వచ్చునె — స ; నెవ్వరిం గెలువవచ్చున యిట్టి — వా. 2. బొరయగగన్న — పెక్కు ప్రతులు. 3. బోలదె - వీ.శ.ష. కొన్ని ప్రతులు.

267 1. వినుతించుచు - కొన్ని ప్రతులు. 2. నరు (గు) దెంచునవ — అ.ఊ.డ. 3. ఫణి హారి, పణిహారి — అని పాఠములు. 4. నతండు సారథి రథికులం జూచి వేడుక— ఆ.ఊ.డ. 5. ఫణిహారి — ల.శ.ష. పెక్కు ప్రతులు.

268 1. దప్పు దలచునో - కొన్ని ప్రతులు. 2. బలుకునో — ఢ.

269 వ. ఇది లెస్సగా దుడుచునంతకుఁ దదీయప్రవేశం బించుకవడి వారింపుము పదంపడి [1]రానిత్తుగాని యంతకు నుత్తరుం డొక్కరుండ వచ్చునట్లుగాఁ జేయుము.

270 క. అనిచెప్పి హర్షసంభ్రిమ
మున నజ్జననాయకుండు మునుఁగుట నదియే
మని యడుగఁ దలంపమిఁ దన
కనువై కార్యము ఘటించి యతనిం బుచ్చెన్.

271 చ. అతఁడును [1]బార్థు నిల్పి వినయంబున నుత్తరుఁ దోడితెచ్చినం
బిత్ర చరణాంబుజంబులకుఁ బ్రీతిమెయిం బ్రణమిల్లె నాతఁ డా
పతియును [2]జిక్కఁ జేర్చె గరుపాఱెడు మేను[3]ను హర్ష బాష్ప సం
[4]ప్లుతమగు నాననంబునయి పుత్రునిఁ బెద్దయుఁ బ్రొద్దు కౌఁగిటన్.

272 వ. ఇవ్విధంబున నాలింగితుండయి భూమింజయుండు పునఃపునః ప్రణామంబు సేసి కంకునిం గనుంగొని సగౌరవంబుగా నమస్కరించి మొగంబు [1]గంటి సూచి యిదియేమి యని యడిగి[2]న.

273 క. ఏ నీ [1]విజయము వొగడఁగఁ
దానప్పుడు వేడిఁబొగడె దానం గోపం
బూనిన సైరింపక నా
చే నడిచితి సారెఁగొని విశృంఖలవృత్తిన్.

---

269 1. రానిత్తువుగాని – ఆ.జ.ల.వ; రావింపుదుగాని – ఏ.ఓ.

271 1. బార్థునుంచి – జ. 2. జక్కఁజేర్చె – ల. కొన్ని ప్రతులు ; నక్కుఁజేర్చె – ఎ. 3. సెమర్ప – వ. 4. భృతమగు, వృతమగు–అని పాఠములు (యతి విచార్యము.)

272 1. గంటు – ఊ.ఓ. 2. న తండ్రి యిట్లనియె, న యప్పుడు విరాటుం డిట్లనియె– అని పాఠములు.

273 1. జయంబు – స. కొన్ని ప్రతులు.

274 క. అని [1]పతి పలికిన విని నె
మ్మనమున భయసంభ్రమములు మల్లడిగొన న
మ్మను జేంద్ర నందనుం డి
ట్లను నత్యాదరము మెఱయ నాతనితోడన్.

275 తే. తప్పుసేసితి [1]రిరిట్లు దగునె వీర
లేమిగతిఁ బల్కినను నదియెల్ల మనము
గై [2]కొనవలయుఁ గాకిట్లు గాదుకూడ
దని నిషేధించు టొప్పునె [3]మనుజనాథ.

276 వ. అని మఱియును.

277 క. సవినయముగఁ బ్రార్థింపుఁడు
పవిత్ర [1]చారిత్రులైన పరమ [2]ద్విజు లి
ట్లవమతులై కోపించిన
నవనీశుల కేలకల్గు నాయువు సిరియున్.

278 వ. అనిన విని యమ్మాటలు పాటిగాఁ బట్టి విరాటుండు భయభక్తి యుక్తం
బుగా వేఁడికొనినం బాండవాగ్రజుండు నగుచు నాకు నలుక యెక్కఁడిది
యితండును [1]గీడు తెరువువాఁడు గాఁ డిదియొక్క [2]కీడుప్రొద్దున నయ్యెం
గాని యని తాను రాజుదెసఁ బ్రసన్నుండగుట తెలియునట్లుగా నుత్తరు
తోడం బలికిన నమ్మహీవల్లభుండు సంతసిల్లి తదవసరంబునఁ బ్రవేశించి
కాంచిన యాబృహన్నల నాదరించి నిజనందను నాలోకించి యిట్లనియె.

---

274 1. యిట్లు నృపతి పలికిన – వ.స ; పలికిన విని తన – స.

275 1. రీరిట్లు – వ.వి.శ.ప.స ; రిట్టులు – వా.సూ. 2. కొనగవలయునుగాక – కొన్ని ప్రతులు. 3. యవనినాథ – ఉ.వ.

277 1. సుచరిత్రులైన – ల. 2. ప్రతులిట్ల – ప.

278 1. గినిసినవాడు – ఆ.ఊ.ఒ. 2. కీడు ప్రొద్దున – ఎ ; కీడు గుణంబున – వ.స ; కీడు కారణంబున – స ; ప్రొద్దు కీడున – వా. కొన్ని ప్రతులు.

—: విరాటు డుత్తరుని సమర ప్రకారం బడుగుట :—

సం. 4—64—12.

279 ఉ. ద్రోణుఁడు భీష్ముఁడుం గృపుఁడు ద్రోణసుతుండును గర్ణుఁడుం బళు
ద్రాణ పరాయణత్వమున దర్ప[1]సముజ్జ్వల భంగి నుల్ల స
ద్బాణ పరంపరల్ గురియఁ బార్థివుఁడుఁ వెనుదన్ని చూడ న
క్షీణ[2]జపంబునం [3]గవియుసేనకు [4]మార్కొన నగ్గలించితే.

280 ఉ. బాసట[1]లేదు [2]క్రొవ్వడర బంటుతనంబునఁ [3]దాఁకితేనియుం
బాసినచోట వాయుఁ బెఱపట్టుల వీరు లుదగ్రవృత్తిమై
మూసికొనంగ వత్తురొక మోహర [4]మమ్ముల [5]ప్రమ్గెనేని నా
సాసల నొక్కరుండ యను నాగ్రహవృత్తి బలంబుపైఁ బడుఁ.

281 ఆ. ఒకఁడు పరశురాము నోర్చిన వాఁడొక్క
రుండు ధనువునకు గురుండు దాన
హరువరమునఁ బుట్టి యక్షీణ బల విక్ర
మముల నొక్కఁడొప్పు మాఱు లేక.

282 ఉ. తక్కటి వారలుఁ సురల దైత్యులనైనను బోరఁగెల్చు వా
రక్కురు సేన మేటి మగ లా ధృతరాష్ట్రి తనూజు లాజి నొ
క్కొక్కఁడ ధాత్రి యంతయును నోర్వఁగఁజాలుదు రట్టివారి నీ
వెక్కటి దాఁకి నొవ్వకయు నెమ్మొయి గెల్చితి నాకుఁ జెప్పుమా.

283 ఉ. గోవులు నెట్టు [1]లాఁగితి వకుంఠిత విక్రముఁడైన రాజ రా
జేవిధి మాన భంగమున కెల్లను నోర్చి పలాయమానుఁడై
నీ విజయంబు సైఁచి [2]ఘన నిందకు నియ్యకొనంగఁజాలఁ బు
త్రా వెఱఁగయ్యెడుఁ రణ విధం బఖిలంబు [3]నెఱుంగఁ జెప్పుమా.

---

279 1. మెలర్పగ బేర్చివారు త—ఒ.డ.స. 2. బలంబులన్—ఏ.ట.వ.శర ; రయంబునన్—త. 3. గదియు—కొన్ని ప్రతులు; గినియు—ద. 4. మార్కొనియెట్లు నిల్చితే—ఊ.

280 1. లేరు—కొన్ని ప్రతులు. 2. క్రొవ్వలర—కొన్ని ప్రతులు. 3. డాసితేనియుం—ఏ; దాఁకితేనియుం—కొన్ని ప్రతులు. 4. మిమ్ముల—ల.స. కొన్ని ప్రతులు; మెమ్మొయి—వ. 5. ప్రమొగ్గనేని—ఎ.ఏ.వ.వి.

283 1. దెచ్చితి—త. 2. తన—ఉ వ. 3. నుమాకు జెప్పవే (జెప్పుమా)—స. కొన్ని ప్రతులు.

284 చ. అనవుడు నాతఁ [1]డిట్టనియె నక్కురుసేనల నేను గెల్వ గో
ధనమును నే మరల్ప మన దైవ బలంబునఁ జేసి దేవ సం
జనితుఁడు నాగ నర్హ్యమగు చందమువాఁడు మహాత్ముఁ డొక్కరుం
డని ననుఁ గాచెఁ గౌరవుల నందఱి [2]గెల్చి మరల్చె గోవులన్.

285 వ. అత్తెఱంగు వివరించి విన్నవించెద నవధరింపుము.

286 తే. ధూళి పెల్లుగ నెగయంగ నేల [1]గోడి
వడఁగఁ జనుమూఁకఁ [2]గని వడ వడ వడంకి
పాఱు తేరంగ నమ్మహాభాగుఁ డప్పు
డోడ కోడకుమని నన్నుఁ గూడ[3]వచ్చి.

287 వ. పట్టుకొని మగుడం గొనిపోయి రథంబుపైఁ బెట్టిన నే నతని యాజ్ఞకు [1]మిగులకుండితి.

288 ఉ. కౌరవసేన గోగణముఁ గైకొని పోవ నతండు ముట్టి యం
దారసి రాజుఁ గానక యుపాంతమునం దొలఁగించి వేగ నా
తేరట దోలి యడ్డపడి తీవ్ర శరంబుల నబ్బలంబు దు
ర్వార రయంబు మాన్చి పశువర్గము [1]నిద్దెస [2]వెల్చె నార్చుచున్.

289 ఆ. చెదరకుండఁ బసులఁ బొదివి యించుకమేర
యిచ టరుగుదెంచి యెలమి [1]మగిడి
కడచి పోవుచున్న కౌరవ పతి [2]ముట్ట
నడరినంత సేన లతనిఁ గూడె.

---

284 1. డిట్టులను – కొన్ని ప్రతులు. 2. గెల్చె – కొన్ని ప్రతులు.

286 1. గోడువడగ – ప.శ. 2. గనియేను వడ వడంక – వ. 3. ముట్టి – చ.ట.

287 1. మీరకుండితి – ఐ.

288 1. నీ దెసకై మరల్చుచున్ – ట. 2. దెచ్చె – ల.వి.శ ; దెల్చె – ఏ.

289 1. మగుడి, మరలి – అని పాఠములు. 2. ముట్ట నరుగునంత – అ.ఊ.ఓ.ట.వ.

290 మ. కురురాజుఁ సబలంబుగాఁ [1]గవిసినఁ ఘోరాహవం బయ్యె నం
దరదంబుల్ నుఱుమయ్యె నశ్వములు నుగ్గయ్యెం గరివ్రాతముల్
ధర దంతంబుల యూఁతగా నొఱగె నుద్యద్బాహు దృప్య ద్భటో
త్కరముల్ తిట్టినయట్లు గూలెఁ గలయం దద్బాణ పాతంబులన్.

291 క. శత్రుంతపాదు లగు నృప, పుత్రులుఁ బేరుగల యోధపుంగవులును ద
చ్చిత్ర శరనిహతి సంగర, [1]ధాత్రిఁ బడిరి వారి నెన్నఁ దడవై యుండున్.

292 తే. మొనలు [1]దెరలినఁ గర్ణుండు [2]మించి తాఁక
నమ్మహా వీరుఁ డాతని [3]తమ్ముఁ జంపి
హరుల నొప్పించి సూతు నోనాడ నేసి
యంగముల బాణములు సించి యతనిఁ బఱపె.

293 క. గురుఁడు దలపడిన నతఁ డ
చ్చెరువుగ దివ్యాస్త్ర వితతిఁ జిక్కువఱిచి త
ద్వర సుతుఁడు గృపుఁడుఁ దాఁకినఁ
దెరలిచి భీష్మునకుఁ గవిసె దృఢరభసమునన్.

294 మ. అతనిం దీవ్ర శరంబులం బొదివి నానాస్త్రంబు లేసెఁ నదీ
సుతుఁడుం దత్సమయంబునం గినియ నా శూరుండు చాపంబు ద్రుం
చి తదీయాంగము నొంచినఁ వివశుఁడై చేడ్పడ్డచో సూతుఁ డు
ద్గత భీతిం దొలఁగంగఁ దోలె రథముం దత్ప్రాణ రక్షార్థియై.

295 క. తమ తమ బలములతో ని,ట్లమిత భుజావీర్యులైన యా రథికవరుల్
గ్రమమునఁ దలపడి [1]యోడిన, సమర విహారమునఁ దనివి సనక యతండున్.

---

290 1. బొదివినన్ – ఐ.ల.

291 1. ధాత్రిం బడి రెన్నచూడ దడవై యుండున్ – స.

292 1. విరిగిన – వ. 2. మొనసితాక – వ. 3. యనుజుజంపి – అ.ఊ.ఏ.వీ.ష.స.

295 1. యొడిగిన – వ.

296 మ. ధరణీ నాథుఁడు దానుఁ [1]దమ్ములును దుర్దాంతోద్ధతిం గూడి మో
హర మత్యార్జిత భంగి [2]నేర్చికొని యుద్య ద్విక్రమం బొప్ప బం
ధుర సంరంభత నున్నఁ జూచి [3]బలవద్దో స్తంభలీలా భయం
కర రేఖా వలమాన చాపుఁ డయి వీఁకం దాఁకె నా సేనతోన్.

297 క. కౌరవపతి యనుజన్మ్ముల, దూరమునఁ విశిఖ [1]నిహతిఁ దొలఁగ జడియుచుం
జేరి వికర్ణుని కరి నొక, నారసమునఁ గూల్చి కదిసి నరపతి [2]నేసెన్.

298 తే. రాజు [1]నొచ్చిన విటిగిరి రథికవరులు
విభుఁడుదోడన [2]తిరిగె నవ్వీరుఁ డపుడు
[3]దోలి యాచిక్కుమూఁకలతోడఁ గూడ
నతని దవ్వుల నడవికి నడిచి మగిడె.

299 వ. ఇది యమ్మహాపురుషు చేసిన [1]విధం బనిన విని యచ్చెరువంది విరాటుండు.

300 ఆ. అతఁడెవ్వఁడొక్కొ యమ్మహాత్ముని గనుం
గొనఁగఁ గోఁగిలింప వినయమొప్ప
నర్ఘ్యపాద్యవిధుల నర్చింప భక్తిసం
యుక్తి నెపుడుఁ గొలిచి యుండవలయు.

301 క. ఎచ్చోటనున్నవాఁ డతఁ,డిచ్చోటికి నేలరాఁడొ యిప్పు డనుడుఁ దా
నచ్చట [1]నంతర్హితుఁడై, యిచ్చఁజనియెఁ దోఁచు నేటియెల్లిటిలోనన్.

---

296 1. సేనయును – ఏ. వ. 2. గూర్చికొని – త. 3. ప్రచలద్దోస్తంభ — ద.వి.

297 1. పంక్తి – ఆ.ఊ.డ.త.స ; తతుల – వ.స. 2. నొంచెన్ – ద. వి.శ. శర. ష. కొన్నిప్రతులు.

298 1. నొంచిన – వ. 2. నరిగె – శ.ష.స. 3. ఆకగొనక యరుగు పెనుమూక తోడ, నతనిదవ్వుల నడవికి ననిచె మగుడ – ల ; తోడివిడిచిక్కు – వి ; తోలబడి చిక్కు - శ.ష.స.

299 1. పొరుపంబనిన – ఎ.ద.శ.ష.

301 1. నెతిరోహితుడై – ఐ.

302 ఉ. దేవ[1]కుమార కుండయగుఁ దేజముచందను సూడనాతఁడీ
గోవులఁ గ్రమ్మలీంచుటకుఁ గూడిన యంతియకాదు నాకు సం
భావన సేయువత్సలతభంగులఁ దా మనవంశమంతయుం
గావనుఁబ్రోవనుం దలఁపుగల్గుట దెల్లముసేసె నెంతయున్.

303 వ. అనిచెప్పి యుత్తరుండతనిం బ్రమోదాయత్త చిత్తుండై నట్టి సమయంబునఁ
గౌంతేయాగ్రజుండు ముఖ[1]ప్రాంతంబుపై చీరచెఱంగునం బొదివికొని
ధనంజయునిఁ జక్కం[2]జూడకయుండె విరాటుండు గిరీటిపరాక్రమంబు
గ్రమంబున నిట్లు దనతనయునివలన వినియునుం దెలియక యెప్పటి
నపుంసకత్వబుద్ధితోడన సంభావించి పోవంబనిచిన బృహన్నలయును
జతురంబుగాఁ బలికి [3]తిదియ తెలుపు తెఱంగు ధర్మనందనునకు నింతకు
మిక్కిలి యెఱింగింపకుండునది యని వైరాటితో నల్లన చెప్పుచుం జనియె
నజ్జన నాయకుండును గంకునిం [4]బొమ్మని యుచితపరివార పరివృతుండయి
భూమింజయు [5]నంతిపురంబునకుం [6]దోడ్తొని యరిగి సుదేష్ణాసందర్శన
[7]సమాచరణంబు నడపి యతండడుగఁ ద్రిగర్తపతి నోర్చిన [8]తెఱంగెఱింగించె
నట్ల నరుండు నాట్యశాలకుంబోయి.

—: అర్జునుఁడుత్తరకు బొమ్మపొత్తికలుగాఁ గురువీరుల శిరోంబరంబు లిచ్చుట :—

394 తే. చెలులుదానును నుత్తర యెలమిఁదన్నుఁ
గాంచుటయుఁ బ్రీతి యెసలార గారవించి
బొమ్మపొత్తిక లడిగితి కొమ్మ యిందఁ
మనుచు నిచ్చోదాఁ దెచ్చిన యంబరములు.

---

302 1. కుమారుడాతడగు — ల.స.

303 1. వర్ణంబుపై — చ. 2. జూడనొల్లకయుండె — ల. 3. తిట్టిద, తదియేతెరంగు— అని పాఠములు; తింకిట వృత్తాంతంబు తెరంగు — ఎ.ద. 4. బోవంబనిచి — ఇ.ఓ.ట.ల. 5. నంతఃపురంబునకు — పెక్కు ప్రతులు. 6. దోకొనుచు నరిగి — వ. 7. సమాచారంబు — వి.శ.ష. కొన్నిప్రతులు. 8. భంగి యెరింగించె — పెక్కు ప్రతులు.

వ. ఇవ్విధంబునఁ గృతకృత్యుండయి యథా[1]పూర్వంబుగా మజ్జన భోజనంబులు [2]సలిపి ధర్మతనయు నివాసంబునం దేకాంతస్థలంబునఁ దా రేవురును ద్రౌపది యునుఁ గూడఁబడునట్టి తెఱంగు సంఘటించి సమాగమ సముచిత ప్రకారంబు నడపి గోగణనివర్తనంబును రణప్రవర్తనంబును ననోన్యవిదితం బైన యనంతరంబ యగ్రజు నుద్దేశించి [3]బీభత్సుండు భీమసేనున కిట్లనియె.

306 క. మొగ మొప్పదు [1]నా దెస నీ, జగతీ నాథునకు నే విచారించియునుం
దగ దీనికిఁ గారణ మిది, యగునని యేర్పఱుపనేరనయ్యెద నెట్లున్.

307 వ. అనిన విని యుధిష్ఠిరుం డతని కిట్లనియె.

308 క. ఒండేమియులేదు విరా,టుం డాత్మ తనూజుఁ బొగడుడును దుర్దమ దో
ర్దండత గల్గు బృహన్నల, యుండఁ గొఱంతయేమి పగఱ నోర్చుట కంటిన్.

309 ఆ. అనిన బేడిఁ [1]బొగడెదని యవివేకివై, కోప మడర సారెగొని యతండు
వ్రేసె నెత్తు రపుడు వెడలఁబోయినఁ జీరఁ, గప్పికొంటి నీవు గానకుండ.

310 క. అని చెప్పి గంటి సూపిన, ననిల తనూభవుఁడు గనలి యా దుష్టాత్ముం
దనయాది బంధుయుతముగ, ననిచెద జముప్రోలి కనియె నంగము [1]వొంగన్.

311 వ. [1]కిరీటియుం గోపించి.

312 క. తన కొలఁది యెఱుంగని యి,మ్మను జాధము నిపుడ పట్టి మర్దింపక త
క్కినఁగాదు వీని రాజ్యము, నిను నంతయుఁ [1]జేరుగాకనియె ధర్మజుతోన్.

---

305 1. పూర్వకంబుగా — అ.ల.ష. 2. నడపి — అ. 3. విచ్చుండు — కొన్ని ప్రతులు.

306 1. నాయెడ — పెక్కుప్రతులు.

309 1. బొగడితని — ఉ.ఊ.ఐ.స.

310 1. బొదలన్ — అ.

311 1. అనినం గిరీటి — వ.

312 1. జేర్తుననియె నిష్ఠుర భంగిన్ — ఒ.

313 చ. అనవుడు నాతఁ డిట్టులను నక్కట యింతకు ముందరేమియుఁ
మనల నెఱుంగఁ డవ్విభుని మాటునఁ బూనిక దీర్చికొంటి మా
తని కొక యెగ్గు [1]సేఁత యుచితంబె యెఱింగెడు నట్లుగాఁగఁ బో
యినఁ గనియుఁ [2]దురుద్ధతి వహించినఁ జూతముగాక పిమ్మటన్.

314 వ. అని పలికి వారల [1]కుందుమాన్పి యిది యట్లకాక యొండు దగునే
యనుచుఁ దక్కినవారిదెసయుం గనుంగొనిన నెల్లవారు నుపశమించిరి
తదనంతరంబ తమ్ము నెఱింగించు తెఱంగు దలపోసి [2]వారంపఱు విరాటు
కొలువుకూటంబునకుం బోయి బయలు మెఱసి యుండువారుగా నిశ్చ
యించి యా రాత్రి గడపి వేగుటయుం గృతస్నానులయి పాండు సూనులు
సమయ విహితాచారంబులు నడపి యుచిత ప్రకారంబున.

315 క. తెలుపులగు చీరలును బూఁ, తలఁ బువ్వుల నొప్పి రాజ తనయానుగుణో
జ్జ్వల మాననీయ వేషము, లలవడఁ గూడుకొని నగరి కరిగిరి ప్రీతిన్.

316 క. చని ధర్మసుతుఁడు సింహో,సనమున భీమాదు లాత్మ సముచిత రుచిరా
సనముల సభాస్థలిం[1]గయి, కొని పంచాగ్నులును బోలెఁ గూర్చున్నంతన్.

317 తే. వేడ్కఁదొడి పూసి కట్టి యవ్వీరటుఁ డుత్త
రుండు దోఁ జనుదేరఁ గొల్వుండు బుద్ధి
నచటి కేతెంచి కని విస్మయంబునొంది
యెల్లిదంబుగఁ దలఁచుచు నిట్టు లనియె.

318 క. ఇదియేమి కంక నీవు,న్మద వృత్తిని శంకదక్క [1]మా గద్దియపైఁ
బదిలంబుగఁ గూర్చుండితి, వదియునుగా కిపుడు [2]డిగ వహంకారమునన్.

---

313 1. కీడు – స. 2. మహోద్ధతి – స.

314 1. కుందు – పెక్కుప్రతులు ; కందు – వా. 2. తారందరు – పెక్కు ప్రతులు.

316 1. జేకొని – అ.

318 1. నాగద్దియ – పెక్కుప్రతులు ; మాగద్దియ – స. 2. దిగ – కొన్ని ప్రతులు.

319 వ. అనిన విని మందహాసంబు నేసి సంక్రందన నందనుం డతని కిట్లనియె.

320 సీ. నడదివియలునేసె నగరికి మాణిక్య మకుటముల్ పూనిన మనుజ పతులఁ
దగు నాజ్ఞ [1]సూయాణముగ నొనరించె [2]మంచిగ నేల నాలుగు చెఱఁగులకును
బ్రీతార్థిజనుల సచేతన త్యాగ ధ్వజములుగా నన్ని దేశములఁ [3]బఱపె
దిక్కు లన్నింటను దెలుపారు పూఁత గావించె నుజ్జ్వల యశోవిభ్రమంబు

తే. రాజసూయాధ్వర ప్రవర్తకుఁడు నిత్య
సత్యభాషా మహావ్రతశాలి పాండు
[4]రాజ [5]దుగ్ధ పయోనిధిరాజు ధర్మ
[6]రాజు సుమ్మి మత్స్యావనీరమణ యితఁడు.

321 ఉ. ఈతఁ డజాత శత్రుఁడు మహిం దగ దిగ్విజయంబు సేసె [1]వి
ద్యాతిశయార్థి వాసవు మహాసనమైనను నెక్క నర్హుఁడు
ద్యోతితమూర్తి కౌరవ కులోద్వహుఁ డార్య నికాయ [2]సంతత
ఖ్యాత చరిత్రుఁ డీ చిఱుత గద్దియకుం దగఁడే నరేశ్వరా.

—: అర్జునుఁడు విరాటునకుఁ దమ్మెఱింగించుట :—

సం. 4–65–1.

322 వ. అనిన విని యతండు విస్మయ సంశయంబులు మనంబునం బెనంగొన నితండు ధర్మ తనయుండయేని భీమార్జున నకుల సహదేవులుం బాంచాలియు వేరి యని యడిగినఁ గవ్వడి యిట్లనియె.

323 చ. వలలుఁ డనంగ నీ [1]నగర వంటలవాఁడయి నిల్చి వేడ్కకుం
బులిఁ గరిఁ గేసరిం దొడరి పోరఁగఁ బంచినఁ బోరు జెట్టి మ
ల్లుల విఱుచుం గడంగి ప్రబలుం డనఁగాఁ జరియించు చుండు వి
చ్చలవిడి భీముఁ డీతఁ డవిషహ్య పరాక్రమ దుర్దముం డనిన్.

---

320 1. చెల్లించె ధర్మైకనిరతి మచ్చిగ – స. 2. మచ్చిగ – అ. స. 3. నిలిపె, బనిచె – అని పాఠములు. 4. వంశ జలనిధి పూర్ణ జైవాతృకుండు – స. 5. వంశ పయో నిధి – ఊ.స. 6. రాజవరుడు మత్స్య – స.

321 1. విద్యాతిశయర్థి – స. 2. సమ్మత – వి.స ; సూన్మత – ఓ.

323 1. నగరివంటల – ఓ.టి.త.

324 తే. బకమహాసురు నిర్జించి బ్రాహ్మణులకుఁ
బ్రీతిఁ గావించెఁ గిమ్మీరు వేరడంచి
వనము నిష్కంటకము సేసె ఘసు హిడింబుఁ
గూల్చి యాతని చెలియలిఁ గొనియె నితఁడు.

325 క. నీమెచ్చు వారువంబులఁ
దామచ్చిగ నరయు నిత్య తాత్పర్యమునఁ
దామగ్రంథి యనఁగ నొక
నామము ధరియించె నితఁడు నకులుం డధిపా.

326 క. శత్రున్నృప కాలకూటము
మిత్రామృతవృష్టి బుధ సమీహిత [1]సిద్ధి
క్షేత్రము సజ్జన సంస్తుతి
పాత్రమితఁడు మాద్రితొలుతపట్టి నరేంద్రా.

327 క. నీపాలికివచ్చి నిఖిల
గోపాలక ముఖ్యవృత్తిఁ గొలువువడసి తం
త్రీపాలుఁడనఁగ మత్స్య
క్ష్మాపాలక మెలఁగు వీఁడె సహదేవుండున్.

328 క. సుకుమార మానసుఁడు గొం
తికిఁ [1]బ్రాణము ప్రాణమితఁడు తేజోగణ్యం
[2]డకుటిలుఁడు రాజనీతి
ప్రకార సంవేది వంశపావనుఁ[3]డు నృపా.

329 వ. అని యిట్లు ధర్మజ భీమ నకుల సహదేవులం గ్రమంబునం జూపి చెప్పి మఱియు నిట్లనియె.

---

326 1. బుద్ధి – సం. కొన్నిప్రతులు.

328 1. బ్రాణంబితడు మిగుల ; ప్రాణము తలపనితడు – స. 2. డకుటిలమతి నృపనీతి ప్రకార – స. 3. డధిపా - కొన్నిప్రతులు.

330 క. వినుసైరంధ్రీ వేషం
బున మాలిని యనఁగఁ బరగి పూతచరిత్రం
బునఁ గేకయ భూవర నం
దనకడ మెలఁగు [1]సతి ద్రుపదతనయ మహీశా.

331 క. ఆచపలాక్షికిఁ గా మన
కీచకులందఱును రాత్రి గీటడఁచె రహా
స్యోచిత విధమున గంధ
ర్వాచరణము పేర భీముఁ డతిభీమముగాన్.

—: విరాటునకు భీముఁడర్జును నెఱింగించుట :—

సం. 4—66—1.

332 వ. అనియె నప్పుడు వృకోదరుండు.

333 సీ. షండరూపమునఁ బ్రచ్ఛన్నుఁడై వచ్చి
కన్నియలకు నెల్లను నృత్తగీత
వాద్యనైపుణ మనవద్య శిక్షావిధి
నలవరించుచు బృహన్నల యనంగఁ
బరగునీఁతడు భీతత్సుండు సుమ్మని
చూపి యమ్మత్స్యరాజునకుఁ జెప్పి
వెండియుఁ బలుకు నా ఖండలు నోడించి
ఖాండవ మేర్చె నాతండు దన్ను

తే. గారవించిన నెక్కటి కాలకేయ
వర్గములఁ బరిమార్చె నివాతకవచ
సంఘముల నోర్చె గంధర్వ సమితి గెలిచి
[1]ధార్త రాష్ట్రగ్రహుని చెఱఁ [2]దలఁగెనితఁడు.

---

330 1. నదిద్రుపద — అ.ద.

331 1. కీచకతతిబట్టిరాత్రి — స.

333 1. ధారరాష్ట్రుని విడిపించెదగనితండు — ట.స. 2. యార్తియుడిపి — ఆ.డ.

334 వ. అనినవిని యద్భుత రసా[1]క్రాంతం బగునంతరంగంబున గలుగు [2]సందేహా
వేశంబు వినయసంభ్రమంబుల నిగుడ నీకునికిం జేసి చిక్కువడి యున్న నిజ
జనకునకు నర్జునుం జూపి యుత్తరుం డిట్లనియె.

335 తే. ఈత[1]డింతకు మీకుఁ దన్నెఱుఁగఁజెప్ప
వలవదని నియమించినఁ దెలియఁ బలుక
నలికి యొకదేవ సన్నిభుం డంటిఁగాని
నిన్న నంతయుఁ దాఁగదా నిర్వహించె.

336 చ. ఒకరుఁడ తాను భీతి వెగ డొందెడు రెండవ [1]యేను నెట్టకే
లకు [2]ననుఁ దేర్చునప్పుడు బలంబులతోఁ గురురాజు సూడ దా
నికి మది శంక[3]లేమి మహనీయ పరాక్రముఁడై న యీకిరీ
టికిఁ [4]జనుఁగాక యివ్విధము డెప్పర మన్యుల కోర్వవచ్చునే.

[illegible] చ. తము నెటిఁగించి [1]యల్ల నుచితప్రియ భాషల నన్ను సూతకృ
[illegible] జొన్పనేను బ్రమదంబున [2]నప్పటి కియ్యకొంటి లో
[illegible] లట్లయని కయ్యము తీవ్రితకుం దగంగ ర
[illegible] జేత భరమై తుదిఁ [3]బల్మఱు నోహటించితిఁ.

[illegible] గౌరవ
[illegible] [1]జవమున వెనుకం
[illegible]
[illegible] ను ననియె నతనితోన్.

---

2. సందేహాలేశంబు — ఊ.వ.వి.శ.ష ; సందే

[illegible] ా.సూ. కొన్ని ప్రతులు.
[illegible] క — కొన్ని ప్రతులు.

339 ఆ. అనిన [1]నతఁడు వెఱపు నత్యాదరంబును
సంతసంబు మానసమున బెరయ
నవయవముల సంభ్రమావేశ మేర్పడ
గారవమున విజయుఁ గొఁగిలించె.

340 క. వినయంబు మిగులఁ గుంతీ
తనయాగ్రజు పాదపీఠతలమున ఫాలం
[1]బును బొందఁజాఁగి ప్రేమొక్కియ
తని కాఁగిలి వడసె సమ్మదము దళుకొత్తన్.

341 ఆ. ప్రీతి [1]నలుమడింప భీమునిఁ గవల నా
లింగనంబు సేసి యంగకములఁ
బులక లెగయఁ గేలు దలమోడ్చి ధర్మజు
నాననమున [2]దృష్టి యడర నిలిపె.

342 ఉ. అత్తటి లేచివచ్చి తనయన్నలఁ దమ్ములఁ గానిపించె
య్యుత్తరు నర్జునుండు దగవొందఁగ నప్పుడు పిల
తోన్యత్తముఁ డార్యమిత్ర సచివోత్కర సోదర
దాత్త భటాదియోగ్యుల ముదంబునఁ బాండ

343 వ. ఇట్లు సమస్త జనసమేతంబుగా ధర్మతనయు
సముచిత రుచిరాసనంబున నుండి వి
యంతయు సుదేష్ణ కెఱింగింపం బనిచి
వించునట్లు [2]గావించె నట్టియెడ ధనం

---

339 1. విరటుడప్పుడత్యా – ఏ.వ

340 1. బనువొంద – ఏ

346 ఉ. ఏనన వేఱ యొక్కఁడనె యిట్లనఁగ [illegible]
గానన దేశవాసముల కాటియకోర్చి యడింగి యుండి [illegible]
పూనిక దీర్చి మీ రెలమిఁ బొందుట యెల్లను బుణ్యదేవతా
నూన దయా సమృద్ధి నను నొందుటగాదె సురేంద్ర నందనా.

347 వ. అని పలికి ధర్మనందనుఁ జూచి.

348 చ. ధరణియుఁ బట్టణంబు హయదంతి రథంబులు గోవులుఁ భటో
త్కరము నమాత్యవర్గమును[1]గాఁ గల రాజ్య మితండ యేలు ని
[2]ర్భరమున నేనుఁ బుత్రులును బంధులుఁ దమ్ములుఁ గొల్చియుండెదం
గరిపురి కెత్తునట్టి పని గల్గిన నోపిన యంత [3]సేసెదన్.

349 చ. అన విని యుత్తరుండు తగ నజ్జనపాలకుతోడ నిట్లను
న్మన కొక రాజ్యముం గలదె నన్నను నిన్నును నిన్న మొన్న వీ
రనితర సాధ్య శత్రు విజయంబునఁ గాచిన యప్డు గల్గఁ జే
సిన యది దక్క దాని మఱి సెప్పఁగ నేటికి నింత వింతఁగన్.

350 వ. అది [1]సిద్ధం బట్ల చెల్లుంగాక యించుక విశేషంబు గల[2]దు వినుము.

351 చ. సవినయవృత్తిఁ [1]గొల్వ [2]మిట చన్నదినంబుల వీరు నీయెడ
గవిసిన నిప్పు లట్ల యధికం బగుతేజము [3]దోఁపకున్క న

---

344 1. వాసచిత్త – వ.వీ.శ.ష. పెక్కు ప్రతులు; వాప్తచిత్త – వా. 2 నిర్భరులమై – కొన్ని ప్రతులు.

348 1. గ్రాలగ – ఓ. 2. ర్భరతను – కొన్ని ప్రతులు. 3. దీర్చెదన్ – ల.

350 1. సిద్ధంబయియున్నయది యదియుం జెప్పనేల యింకొక్క – డ. 2. దవధరింపుము – అ.

351 1. గొల్వుమిట – వీ.ష; గొల్వనిట – శ. 2. మిటఁజన్న – ఆ.వీ.ష.సం; మిటసన్న – ఓ.శ. 3. డాచియున్క – వ.వీ.శ.ష.

[illegible]ను వే తో డ్తేరఁ బనుపు [illegible]

మత్స్య మహీవల్లభుండు మనం బలర మంత్రుల మొగంబు
కుమారిక నలంకరించుకొని [1]తెండని నియోగించిన వారును ప్రియం
బునం జని తత్కార్య శ్రవణ సంప్రీతయగు సుదేష్ణ యనుమతంబున.

355 క. పదనికిరాఁ బులు గడిగిన, మదనాస్త్రము రేఖ గలిగి మానినిమెయి [1]సె
న్నొదవఁ గయిసేసిరప్పుడు, ముదితాజనములు ప్రమోద[2]మున లలితముగన్.

—: విరాటుని మంత్రు లుత్తరను పాండవుల యొద్దకుఁ దోడ్తెచ్చుట :—

సం. 4—66—27.

356 వ. ఇట్లు [1]శృంగారంబు సేసిన యమ్మద్దియకు ముక్తాఫల [2]ప్రాలంబ మాలికల తోడి గొడుగు వట్టించి యత్యాదరంబున నయ్యమాత్యులు దోడ్తేర ధారా ధర నికర మనోహరయగు పర్జన్య [3]లక్ష్మియుంబోలె వచ్చుచున్నం గని విరాటుం డెదురువోయి పురోహితులును బంధు జనంబులు సచివులునుం దానునుం బొదివికొని పాండవాగ్రజు నగ్ర భాగంబునకుం దెచ్చి యచ్చెలువ నిలిపి సపరి[4]వారంబుగా దండ ప్రణామంబు సేసి చేతులు మొగిడ్చి యిట్లనియె.

---

353 1. లెక్క సేయవు — వ. 2. కానుక — పెక్కు ప్రతులు. 3. యును దోడ్తే రంగబనుపు — ఉ.ఊ.ఐ.శ.ప.

354 1. రండని — పెక్కు ప్రతులు.

355 1. సొంపొదవ — వ. 2. ములుదై వారన్ — వ.

356 1. శృంగారించిన — వ. 2. ప్రలంబమాలికల — ఊ.చ.వ. 3. లతికయుం బోలె — వ. 4. జనంబుగా — కొన్ని ప్రతులు.

357 క. [1]ఎఱుఁగమి [2]చీఁకటి నీ పె, ద్దఱికంబు [3]దలంప నేమి తప్పు గలిగినఁ
మఱచి దయఁజూడు [4]మిట్లం,దఱు నీకుం బనులు సేయఁ దగుదురు వీరల్.

358 వ. అని [1]నిజానుజ తనూజులం జూపి మఱియును.

359 క. ఇమ్మొద్దియ నర్జునునకు, నిమ్మొపని బంధు జనుల కిందఱకుఁ గడుఁ
[1]సమ్మత మెల్ల ప్రజకు నే, నిమ్మెయి [2]మిముఁ జేరి బ్రతుకు టిష్టం బధిపా.

360 క. అని పలికిన విని కుంతీ, తనయాగ్రజుఁ డింద్ర సుతువదన మాలోకిం
చిన నాతఁ డిట్టులను న,మ్మనుజేంద్రుఁడు వినుచునుండ మత్స్యాధిపుతోన్.

361 క. ఈ కన్నియఁ [1]గోడలిఁగాఁ, గైకొని యెదఁగాని యిది దగ దు[2]చితవృత్తిఁ
నా కడన[3]యబల మెలఁగుట, లోకము [4]శంకించు ననుఁ లోలాత్మునిఁగన్.

362 వ. అదియునుంగాక [1]నృత్త గీతాదులయెడ నికోఁమలికి గురుండనైన నాకు
నివ్విధంబు ధర్మంబుగాదు కావున.

363 మ. హరి మేనల్లుఁడు బాహు వీర్య పటు శౌర్యస్ఫూర్తి త్రైలోక్య సుం
దరుఁ డాచార పవిత్రుఁ డంచిత కళాదక్షుం డుదారుండు కా
తర సంరక్షకుఁ డార్య సమ్మతుఁడు విద్యా వైభవోల్లాసి య
త్యురుతేజుండు వరించుఁ[1]గాక యభిమన్యుం డీసరోజాననన్.

364 వ. అనిన విని మత్స్య మహీకాంతుం డత్యంత సంతుష్టాంతరంగుఁడై.

---

357 1. ఎఱుగమినింకిటనీ పెద్దఱికంబు దలంచి యేమితప్పు గలిగినన్, మఱచి దయ జూడు మిట్లందఱమును నీ పనుపు సేయదగుదుము తలపన్ – వ.స; ఎరు (ఱు) గమియను చీకటిఁ బెద్దరి (ఱి) కంబు దలంచియేమి – డ.ద.ప.మ. 2. నిజేసి నీ పెద్ద – చ.వి.శ; నింకిట నీ పెద్ద – వ.ష.స; జేసిన నా పెద్ద – ఆ.ఙ. 3. దలంచి – వ.స. కొన్ని ప్రతులు. 4. మీ యందరు నీకుం – న.

358 1. తనూజం జూపి – శ; నిజతనూజం జూపి – ల.స.

359 1. సమ్మద – కొన్ని ప్రతులు. 2. మిముఁజేరి – పెక్కు ప్రతులు; నినుఁజేరి–వా.

361 1. కోడలుగా – చ.వ. 2. శిష్యగతిన్ – ఏ.ఐ.స; గురు వృత్తిన్ – ఒ.
3. బాల – ల.వ. 4. నిందించు – ద.

362 1. నృత్యగీతాదు – వ.

363 1. గాని – ఓ.

365 తే. [1]అర్జునుని వియ్య మనియెడునంత[2]కంఱె
[3]గడవఁబెంపు నాకెయ్యది కార్యనిశ్చ
యంబు ధర్మతనూభవుం డానతిచ్చు
వాఁడు మనమెల్లఁగావించువార మదియు.

366 ఆ. [1]అనుఁడు నతని కిట్టులనుఁ బాండవాగ్రజుం
డింద్రతనయుఁ డుచిత మెటోఁగిపలికె
నిట్ల సేయువార మిప్పుడు సుట్టాల
కెల్లఁజెప్పి పుచ్చుఁ డీశుభంబు.

367 వ. అని నిశ్చయించి పలికిన విరాటుండును గౌరవాన్వయ సంబంధంబున మాత్స్య వంశంబు పావనంబయ్యెనని పలుకుచు ధర్మజ భీమార్జున నకుల సహదేవులకుఁ గ్రమంబున నుత్తరఁ బ్రణామంబు సేయించిన వారు దీవించి యంతఃపురగమనంబునకు ననుజ్ఞ సేయ నచ్చెలువ నెచ్చెలులుం దానును దత్సమయ సముచిత పరివారవృతయై యరిగిన యనంతరంబ మౌహూర్తికుల రావించి లగ్న [1]నిరూపణంబు[2]సేసి యాదవ పాంచాలాది బంధుజనంబుల నెల్లఁ బెండ్లికిం బిలువ రెండు దెఱంగుల వారును గాలరులం బనిచి రజాత శత్రుండును విరటు గారవించి తారతనిపాల నజ్ఞాతవాసంబు సుఖవృత్తి [3]నడపికొనుట వాక్రుచ్చి పలికి యతని గుణంబులు గొనియాడి నీవు మాకు వాసుదేవునట్లకాక సామాన్యబంధుండవే యని సంభావించి వినయ[4]నిభృతుం డగు నతనిం దిగిచి పునఃపునరాలింగనంబు సేసిన నతండును ససంభ్రమ పరిజన సముపనీయమానంబులగు నానావిధోపకరణంబులం గొంతేయులకు వివిధోపచారంబు లాచరించి మహోర్ధ్వమజ్జన భోజనంబులు నడపె నంత నక్కడ దుర్యోధనుండు నిజపురంబునకుం జనిచని నడుమ విడిసినయెడం గర్ణశకుని దుశ్శాసనుల దుర్మంత్రంబుబట్టి గాంగేయుని వచనంబు ల ప్రమాణంబులుసేసి ధర్మతనయుం డసత్యంబున కియ్యకొనమి యెటింగి

---

365 1. అర్జునుడు వియ్య మయ్యెడు నంతకంఱె కలదె మిక్కిలి నాకది కార్యనిశ్చ—ప. 2. వట్టు - ఇ. 3. కడమ నాకు బెంపెయ్యది - వ ; కడమ పెంపు — అ.

366 1. అనిన — కొన్ని ప్రతులు.

367 1. నిశ్చయంబు - అ. 2. చేయించి — కొన్ని ప్రతులు. 3. నడపుట — కొన్ని ప్రతులు. 4. నిభృతుండగు — ల.శ.ష. కొన్ని ప్రతులు ; సంభృతుడు — వా.

యాతని పాలికి దూతం బు త్తెంచిన వాఁడు నేతెంచి యజాతశత్రుం గాంచి యిట్లనియె.

368 తే. [1]వాలి యజ్ఞాతవాస సంవత్సరంబు
[2]నిండకుండంగమున్న పార్థుండు బయలు
మెఱసి సమయంబు దప్పి నీవెఱిఁగి దీని
కేది తగునది సేయుము మేదినీశ.

369 వ. అని పునర్వనవాస [1]కరణంబు దోఁప [2]నాడిన నవ్వి యధిష్ఠిత సత్యవ్రతుం డయిన యుధిష్ఠిరుం డతని కిట్లనియె.

370 క. నిండె సమయాబ్దములు నిం
కొండనలే దిపుడచని సుయోధనుతో భీ
ష్మ్రుండును గురుఁడును వినఁగా
[1]నిండె ననుము నిండె నిండె నిక్కంబునకున్.

371 చ. అని తగఁ[1]జెప్పి పుచ్చఁ జని యాతఁడు తప్పక చెప్పె నంతయుఁ
విని ధృతరాష్ట్ర సూనుఁడు వివేకవిహీనత నాఁటిరాత్రి కొ
ల్వున గురుభీష్మకర్ణ కృపులుం దనతమ్ములు నుండ ధర్మనం
దనునకు దూతఁ బుచ్చినవిధంబు ప్రకాశముసేయ కిట్లనున్.

372 ఆ. మనము మోసపోయి యనిమిషపతిసూతి
తోడఁ[1]బొడిచితిమి యదోషవృత్తి
నతఁడు సమయకాల మంతయుఁ గడచిన
వచ్చెనో యెఱుంగవలయు నిజము.

---

368 1. సాగి యజ్ఞాతవాస వత్సర దినములు నిండకుండంగ పార్థుండు నిన్న బయలు – వ.వీ.స ; వారి యజ్ఞాత – ఊ.ఒ.ఓ.ద.ప.బ.మ. 2. నిండకయు మున్నుగాను పార్థుండు – ప.

369 1. కారణంబుదోప – ఒ.ఓ.వ. 2. బలికిన – జ.

370 1. నిండెననుము నిండెననుము నిక్కంబునకున్ – ఊ.ఓ.ట.డ.ల.స.సం.

371 1. నచ్చిపుచ్చ – కొన్ని ప్రతులు.

372 1. పెనగితిమి – ఐ ; దొడరితిమి – చ.

373 క. అనిన విని [1]యేటిమాటలు
వినువారలు నగరె యేను వివ్వచ్చుఁడు వ
చ్చిన యపుడ తెలుపనే వల
దనుమానము సమయకాల [2]మటమును కడచెన్.

374 క. అనవుడు భీష్ముని పలుకులు
విని యందఱు సమ్మతించి [1]వెరవిఁడియే ఫ
ల్గునుఁ డనిరి పతియుఁ బురికిం
జనియెను మఱునాఁడు విరళ సైన్యంబులతోన్.

—: శ్రీకృష్ణుఁడు బలదేవాదులతోఁ బాండవులఁ జూడవచ్చుట :—

సం. 4—67—19.

375 వ. ఇవ్విధంబునం [1]బ్రకాశులై పాండునందనులు శమీవృక్ష నిక్షిప్త [2]సమస్త సాధనంబులుఁ బూజా పూర్వకంబుగాఁ దెచ్చుకొని యుప[3]ప్లావ్యంబున వసియించి మత్స్య మహీనాథుండు పంపుసేయం బెంపు మిగిలి పౌర జాన పద సమానీత నానావిధోపహారంబులు గైకొనుచు బహురత్నంబులకు భాజనంబులై మహనీయ విభూతి [1]శోభిల్లుచున్నంత వాసుదేవుండు బల భద్ర పురస్సరంబుగా సాత్యకీసమేతుండై సుభద్రాభిమన్యులం దోడ్కొని కృతవర్మయుఁ బ్రద్యుమ్నుండును సాంబుండును యుయుధానుండును రుక్మ్మండును నకూ్రరుండును నింద్రసేనాది పాండవసారథులును రథా రూఢులై కొల్చిరా మఱియు ననేక యాదవ కుమారులును గరితురగ స్యందన నిబిడంబు లగు బలంబులతోడ నిరుగెలంకుల నడవం జనుదెంచి.

376 తే. భవ్యవిభవంబుతో నుపప్లావ్య పురము
సొచ్చి సంభ్రమమునఁ బాండుసుతులు తనకు
నెదురు వచ్చిన నాహ్లాద మెసకమెసఁగఁ
దత్సమాగమ యోగ్యవిధంబు నడపె.

---

373 1. యిట్టి మాటలు — వ. 2. మంతయు గడచెన్ — ట.

374 1. వీఱిడియే — త.శ.ష.స.

375 1. బ్రకాశమానులై — అ.ఊ. 2. సమస్తాయుధంబులు — ఊ.ఎ.ట.ద. 3. ప్లావ్య పురంబున వసియించి - కొన్ని ప్రతులు. 4. శోభిల్లనున్నంత — శ.ష. కొన్ని ప్రతులు.

377 వ. బలదేవప్రముఖులకును తదీయ సందర్శన సముచిత సమాచారంబు [1]లొనర్చి సుభద్రాభిమన్యులం బాంచాలి పాలికిం గొనిపోవ నభ్యంతరజనంబుల నియోగించి.

378 క. [1]లలితమణిమయ విభూషణ
ములురుచిరాంబరములును బ్రమో[2]దమెదల ని
ట్టలముగ హరి గుంతీ పు
త్రులకెల్లను నిచ్చి పిదప [3]ద్రోవదికిచ్చెన్.

379 వ. [1]ఇట్టు గట్టనిచ్చి వేఱువేఱ రథకరి తురగ దాసదాసీ జనంబుల నొసంగి పద్మనాభుండు పాండవులుం దానును గలసి సంతసంబున నలరారు చుండెఁ దదనంతరంబ.

380 సీ. ద్రుపదభూవిభుఁడు పుత్రులుఁ దానుఁ
జతురంగబలములతో వచ్చి పాండుసుతుల
గాంచి వారలు తన్నుఁ గరము సంప్రీతిమై
గారవింపఁగ నుండెఁ గాశిరాజు
శై బ్యుండుఁ బదపడి సైన్యసమేతుఁడై
చనుదెంచి ధర్మ[1]నందనుని చేయు
సత్కారముల గాఢసమ్మదంబునఁ బొంది
రవ్వీరాటుండును నంతవట్టు

తే. వారలకుఁ దత్తదుచిత పరికారములఁ బరి
యంబుఁ దలకొన సంవిధానంబు సేసె
మఱియు బహు దేశముల బంధు మాన్య మిత్ర
వర్గముల వేడ్కఁ బెండ్లికి వచ్చెఁ గలయ.

---

377 1. లునడపి – అ.ట.

378 1. లలితములగు మణిభూషణ – స. 2. ద మెడల – ట.వీ; ద మెడద – శ.ష.స; దంబున – కొన్ని ప్రతులు. 3. ద్రుపదజ కిచ్చెన్ – స.

379 1. ఇట్లు – పెక్కు ప్రతులు.

380 1. నందనుడు చేయు – కొన్ని ప్రతులు.

381 వ. ఇవ్విధంబున రెండు దెఱంగుల చుట్టంబులునైన భూపతులు తమ తమ విభవంబులు మెఱసి వచ్చియుండ విరాటుండు పురంబున నుత్సవంబు [1]సాటించిన.

382 క. కలువడములు మణి తోరణ,ములుఁ గట్టిరి క్రముకకాండ మోచా స్తంభం
బులు నాఁటిరి కుంకుమమునఁ, గలయ నలికి మ్రుగ్గులిడిరి కర్పూరమునన్.

383 క. వివిధాలం[1]కరణంబుల, నవకాంతి వహించి పట్టణంబు వివాహో
త్సవ [2]మాధవ లక్ష్మికి లలి, తవనంబై [3]యెలమి కలిమి తావల మయ్యెన్.

384 ఉ. తాను సుదేష్ణయుఁ సుతులుఁ దమ్ములు బంధులు గంధమాల్య నా
నా నవరత్న భూషణ మనఃప్రియ [1]మాంగలిక ప్రసాధనా
నూన విభూతి మత్స్యవిభుఁ డుజ్జ్వలలీల వహించి భూమిదే
[2]వా నయనాది కృత్యపరులైన జనంబుల గారవించుచున్.

385 వ. గరువంపు సంభ్రమంబులతోడ నిజ మందిరంబునందు.

386 సీ. [1]అమలరత్న ప్రదీపావలి మెఱుఁగిడఁ బనిచి మణిస్తంభ పంక్తిఁ గ్రొత్త
జిగి దళుకొత్తునట్లుగఁ దొడయించి విచిత్ర వితానముల్ చెలువు మిగులఁ
గట్టించి నూత్న ముక్తాదామములతోడఁ గుసుమమాలిక లెడఁ గ్రుచ్చి[2]వ్రేలఁ
గీలింప నియమించి కేవల మంగళ భూరుహ పల్లవ తోరణములు

తే. సంఘటింప నియోగించి చందనమునఁ
బరిణయాగార [3]మలుకంగఁ బాణియాణి
గలుగు ముత్తియముల ముగ్గుగా నొనర్పఁ
జతుర పుణ్యాంగనా జనతతిఁ [4]బొనర్చె.

---

381 1. సాటంబంచిన – ఐ.ఓ.

383 1. కారంబున(ల) – ఎ.ద.వ. 2. మొదవ లక్ష్మికిన్ లలిత విహారంబులకు నపుడు తావల మయ్యెన్ – ప. 3. యెలమి మిగుల – న.

384 1. మంగళ సంప్రసాధనా – వ. 2. వానునయాది – ట.ద.

386 1. అతులరత్న – వ.స. 2. వెలయ – ద. 3. మలికించి – అ.ఆ.ఊ.ఉ. 4. నొనర్చె – పెక్కు ప్రతులు; నమర్చె – శ.ష.స.

387 క. వైదిక లౌకిక విధి సంపాదిత వివిధార్థవస్తుభరితత్వమునన్
వేదిక పొలుపగునట్లుగ, మోదమునం బురోహితుండు మునుకొని చేయన్.

388 క. ఉత్తర నలంకరింప ను,దాత్త భరణాది వస్తుతతి యొసంగి నరేం
ద్రోత్తముఁడు [1]నేర్పుగల చెలి,కత్తియలం బుచ్చెఁ బ్రీతి కడలుకొనంగన్.

-: అభిమన్యు వివాహ మహోత్సవము :-

సం. 4–67–31.

389 వ. ఇట్లు వైవాహిక వర్తన సంవిధాన సావధానుం డగు మత్స్య మహీ నాథుండు మౌహూర్తికాది శిష్ట జనులు పరివేష్టింపనుండి లగ్నం బాసన్నం [1]బయ్యెనని ధర్మతనయున [2]కెటింగింపం బనిచిన నతండు ననుజ తనుజ సహితంబుగా నలంకృతుండై వివిధ పరిసాధన శోభితులగు సమస్త బంధు జనంబులం గూర్చికొని యభిమన్యునకు శృంగారంబు సేయించి భద్ర గజారూఢుం [3]జేసికొని యేనుం[4]గులం బేరుగలవారువంబులను [5]మట్టపుదట్టంబు సేసికొని పుణ్యాంగనాజనంబులతోడంగూడి మణిగణం బులు నంబరనికరంబులు పుష్పపుంజంబులు ఫలప్రచయంబులు లోనుగాఁ గల యోగ్యవస్తువుల విస్తరిల్లిన క్రంతనడవ మంగళతూర్యనాదంబులు విప్రాశీర్వాద నాదంబులు మాగధగానంబులు వందిజనవాక్య సంతానంబులుఁ జెలంగ వాసుదేవ పురస్సరంబుగా విరాటుమందిరంబున కేతెంచి శంఖజయ ఘంటా పణవాది నిక్వణంబులతోడ నెదుర్కొని చల్లుసేసలు గైకొనుచుం [6]జొత్తెంచిన

390 క. విరటుఁడు సంభ్రమమును నా
దరమును భక్తియును నాత్మఁదలకొనఁ బూజా
పరుఁడై సమయసముచి
తాచరణంబులు నిర్వహించె సమ్మదలీలన్.

---

388 1. వెరపుగల – ఆ.ఐ.ఓ.డ.

389 1. బయ్యెనని – అ.ఇ.ఉ.ఊ.ఋ; బై వచ్చెనని – వ.శ.ష; బగుచు వచ్చెనని – వా. 2. కెరుంగించి పుచ్చిన – కొన్ని ప్రతులు. 3. గావించుకొని – ట. 4. గులకు నెనయగు బేరుగల వారు వంబుల – డ. 5. మట్టంపు వస్తువులు విస్తరిల్లఁ బుణ్యాంగ నాజనంబులు క్రంత నడప – స. 6. చనుదెంచిన – ట.

391 తే. విహితపరిపాటితో విప్రవృద్ధజనులు, పుణ్యకర్మ పరంపరఁ బూని నడుప
[1]నర్థిఁ గృష్ణయుధిష్ఠిరపార్థ మత్స్య,వరులు దెరయొద్ద నవ్వధూవరుల నిలిపి.

392 వ. సాంవత్సరికదత్త కాలకళా విశేషంబుల మంగళతూర్యంబులు చెలంగ నత్తెర యెత్తించిన.

393 ఉ. వీనులఁ దియ్యమెక్క మును [1]విన్కిఁ బరస్పరరాగ వృత్తి లో
నూనినఁ జూచువేడుకల నువ్విళులూరెడు నెమ్మనంబు ల
చ్చోనొకయింతసేపు నెడసొచ్చుట [2]కోర్వక [3]యుండనున్నయ
మ్మానినియుం గుమారుఁడును మారవికారము లంకురింపఁగన్.

394 వ. అన్యోన్యావలోకనంబు సేయు[1]నప్పుడు.

395 సీ. వరుచూడ్కి ముద్దియవదనంబు[1]పైఁ బాఱి
తివుటమైనునుఁ గాంతితీపుగ్రోలు
సుందరీరత్నంబుచూపు మనో[2]రము
నడుగుల యొప్పుపై నల్లనడరుఁ
బతివిలోకనములు పడఁతుక[3]మైఁ దీవఁ
గలయంగఁ బలుమఱు మెలఁగుచుండు
వెలఁది కటాక్షముల్ విభునిపైఁ బ్రమమున
నెగసిమోమున [4]సోకి [5]మగుడవచ్చు

తే. నొండొరువుల లేఁజెమటల నూని[6]వ్రేఁగు
పడినచాడ్పున నవయవభంగులందుఁ
దగిలి [7]మఱపునఁ దడయు నిద్దఱవిశాల
నయనదీప్తులు [8]నెఱుకువ బయలుపడఁగ.

---

391 1. పరగ – స.

393 1. విన్న విధంబుల చిత్తవృత్తిలో – వ.స; విన్న పరస్పర చిత్తవృత్తిలో – వ.
2. చాలక యుండ – వ. 3. యుండి యుండి రమ్మానిని – ఆ.డ.

394 1. సమయంబున – ద.

395 1. పైబ్రాలి – ల.వీ.ష; నేపార – ఊ.ఓ.టు; చెలువార తివుటమై – ఉ.ఐ.ఒ.
2. హరు – అ.టు.వీ.స. 3. మైదీఁగె – శ.ష. కొన్ని ప్రతులు. 4. జోకి, జారి, సోకు – అని పాఠములు; జోఁకి – వా. 5. మగుడవచ్చు – పెక్కు ప్రతులు; మగిడి–వా. కొన్ని ప్రతులు. 6. వ్రేక–స. 7. మఱువున–ఊ.స. 8. నెఱుకలు – స.

396 వ. తదనంతరంబ.

397 తే. ఒండొరుల దోయిళుల నినుపొందఁ జేయు
నతుతప్రకరంబు లన్యోన్యమస్త
కములఁ బోసిరి మందారకల్పలతలు
విరు[1]లగముల నొండొంటిపైఁ గురియునట్లు.

398 చ. లలితతనూ విలాసముల లజ్జకతంబునఁ జేసి మున్ను వి
చ్చలవిడిఁ [1]బట్టఁగా వెరవుసాలక యోరలు వాఱుచూపులఁ
లలిఁ దలఁబ్రాలు పోయునెడలం [2]దగ వొందిన నూలుకొల్పి యి
మ్ములఁ [3]బచరింతు రొండొరుల మోహనమూర్తులపై వధూవరుల్.

399 తే. చిత్తమున గాఢరాగంబు చేఁత జూపు
తెఱఁగు దోఁపఁ గెంపారెడు [1]తీఁగబోఁడి
మృదులపాణిఁ గుమారుండు మెలపుమై గ్ర
హించెఁ బల్లవాలంబి మత్తేభలీల.

400 వ. ఇట్లు పాణిగ్రహణం బాచరించి,

401 క. పెనుఁగుదుట నిడిన చూతం
బును నవమాలికయుఁ బోలెఁ బొలుపొంది రతం
దును నమ్మగ్ధయు నేకా
సనమున నున్నపుడు నూత్న సౌభాగ్యమునన్.

402 సీ. కోర్కులు గెడఁగూడుకొనిపార [1]మేదినఁ
జిత్తంబు లూఱటఁ జిగురులొత్తఁ

---

397 1. లగముల – ఐ.సు; లుగమియ – వా.

398 1. బారగా. పర్వగా, జేరగా – అని పాఠములు. 2. తడవంది – ద. 3. బర గింతురు – ద.వ.వీ.

399 1. మెరుగు బోడి(ణి), తీగె బోడి(ణి) – అని పాఠములు.

402 1. మేదిన చిత్తంబు – ఇ.ఉ.వీ. పెక్కు ప్రతులు; మెద్దుంగఁ జిత్తంబు – వా.

బులకాంకురములకుఁ దల[2]తాఁకుఁడై యిరు
మేనను మవ్వంబు మిగిలిపొదలఁ
దటి వేచి చనఁబోయి తడఁబడి [3]మార్గతి
వడిచూపు లాదట బయలు[4]పఱుపఁ
జెమటలతావులు తమలోనఁ గలసి వే
ఱొక్కసౌరభమయి చొక్కసేయ

తే. గాఢసంస్పర్శ భంగులు గలుగునట్టి
హోమసమయ కృత్యంబుల నొదవి సౌఖ్య
రసము [5]వెన్నిట్ట పొరిఁబొరి గ్రమ్మదేర
సమ్మదాంబుధిఁ దేలిరి సతియుఁ బతియు.

403 వ. ఇవ్విధంబున వివాహంబు నిర్వహించి మత్స్యమహీనాథుండు మణిభూష
ణంబులు రుచిరాంబరంబులుఁ గర్పూరాది సుగంధ ద్రవ్యంబులుఁ [1]దాంబూ
లంబుల తోడి పళ్ళెరంబులఁ బచరించి పాండవులకు వాసుదేవ పూర్వకం
బుగాఁ గట్టనిచ్చి పురోహిత పరికరంబునకు నిప్పించి యాజ్ఞసేనీ సుభద్ర
లకు ననురూపాభరణ పరిధానంబు లంతఃపుర వర్తులై నయర్హాజనంబులచేతం
బుచ్చి సౌభద్రునకు భద్రసామజ సప్తశతియును లోకోత్తర తుంగ దశ
సహస్రంబును సలక్షణ గోపంచలక్షయు [2]రథంబులు రెండువేలును దాస
దాసీజనంబు లక్షయు మఱియు నానాప్రకారంబులగు ధనంబులు నరణం
బిచ్చె నమ్మహనీయ మహోత్సవంబు మంగళ సంవిధాన సావధాన పుణ్యాం
గనలవలనను నృత్తగీతాది వైచిత్ర్య మనోహర వారనారీ జనంబులవలనను
వినూత్న రత్నమయ [3]భూషణాది దీప్త వేషవిరాజమానులగు కుమారుల
చతుర పరిహాసాది విలాసంబులవలనను బ్రభూత విభవ విభ్రాజితులగు రాజ
సూనుల మాననీయ గరిమ లలిత విహార విశేషంబుల వలనను బాంచాల
యాదవకేకయాది బాంధవ మహిత మహిమాంచిత సంచరణంబులవలనను

---

2. తాకువై, తాకులై – అని పాఠములు. 3. మార్పడి – వి.స. 4. పడగ–వి. కొన్ని ప్రతులు. 5. వెన్నిటఁబొరి – వి. వెన్నింటబొరి – స; వెన్నిట్టలనుబోలి – స.

403 1. దాంబూలాది యుతంబుగా బళ్ళెరంబుల – ఉ.ఐ.ట. 2. రథంబులు..... లక్షయు – వెక్కు ప్రతులలో లేదు. 3. భూషాది సమస్తాలంకరణ విరాజమానులగు – వి.శ.ష.

నానంద నిష్యంది పాండునందన సౌహార్దంబువలనను మత్స్య మనుజపతి మందిరంబు పరమసంపద్భరితంబై యుండెనని చెప్పిన విని వైశంపాయనునితో జనమేజయుండు.

404 క. కుంతీనందను లట్లగ్ని తవిభవమెసఁగఁ బరిణయముసేసి సుహృ
త్సంతోషోజ్జ్వలులై తద,నంతరమెబ్భంగి నడచి రనవుడుఁ బ్రీతిన్.

405 చ. అమృతమయాత్మభక్తి సుగమానుభవోజ్జ్వల దివ్య వర్త్మ ష
ట్సమయగతానుభావ పురుషత్రయతావివృతస్వభావ ని
ర్మమ హృదయైకవాస మునిరంజన నిత్యవిలాస దోషసం
గమ వినికర్తనా పరమ గౌరవధుర్య పదప్రవర్తనా.

406 క. దుర్వహ పటుతాపత్రయ
నిర్వాపణ [1]నిపుణబోధ నిర్మలజన హృ
త్పర్వాచరణ మహోసుర
[2]గర్వహరణ తత్వ సంప్రకాశన కరణా.

407 మాలిని. నిగమ కుసుమ గంధోన్మేష భూతాభిధానా
సుగుణ విగుణబీలా సౌమ్యసాక్షిత్వనానా
జగదవన [1]పిధాన స్థైర్య దత్తావధానా
నగ శరధినివాసానంద సంస్తూయమానా.

గద్యము

[1]ఇది శ్రీమదుభయ కవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధన విరాజి తిక్కనసోమయాజి ప్రణీతంబయిన శ్రీ మహాభారతంబున విరాట పర్వంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

(విరాటపర్వము సమాప్తము)

---

406 1. నిపుణ - స; కరణ – వా. పెక్కు ప్రతులు. 2. గర్వహరణ తత్వసం ప్రకాశన కరణా – వీ.శ.ష. పెక్కు ప్రతులు; గర్వాప హరత్వ సంప్రకాశైక కరణా - వా; గర్వాపహ, తత్త్వ సంప్రకాశనమూర్తి - స.

407 1. విధాన – స. కొన్ని ప్రతులు.

1. ఇచ్చట 'డ' ప్రతిలో నన్నయ గద్య రీతిని అనుకరించుచు విషయ వివరణ మొసంగుట కాన్పించు చున్నది.

శ్రీ మదాంధ్రమహాభారతము

ఉద్యోగపర్వము – ప్రథమాశ్వాసము

1 క. శ్రీ గౌరి [1]పల్లవ [2]పుట
యోగాశ్రయ మంజరీ సముజ్జ్వలమూ ర్తి
యోగీంద్ర సంతతాంత
[3]ర్యాగపరీపాకరూప హరిహరనాథా.

2 వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లని యె.

-: పాండవులు కృష్ణాదులంగూడి భావి కార్యావిధానము నాలోచించుట :-

సం. 5–1–1.

3 తే. ఎలమి నభి[1]మన్యు పెండిలి యివ్విధమునఁ
జేసి యుల్లాసలక్ష్మి కై సేసి మత్స్య
మనుజపతి యన్వయంబు పావనము సేసి
దినచతుష్టయానంతరమునఁ బ్రియమున.

4 వ. ధర్మ తనయుండు దమ్ములుం గొడుకు[1]లుం బరివేష్టించి [2]యుండ విశాల రమణీయం బగు విరాటు కొలువుకూటంబున [3]కరిగి యందు.

---

1 1. వల్లభ – న.ప.బ.స ; వల్లవ పటుయాగ – వ ; వల్లభపుల – ల ; వల్లభపుట – ర ; వల్లవ – ఘు. 2. పటు – ఈ.స. 3. ర్యాగమప(బ)రి పాకరూప–స. కొన్ని ప్రతులు ; ర్యాగమ పరిపాకరూఢ–స.

3 1. మన్యునకు బెండ్లియివ్వి – కొన్ని ప్రతులు ; మన్యు పెండ్లియై యివ్వి–ఊ.వ ; మన్యు పెండ్లియు నివ్వి – ఓ వ ; మన్యు పెండ్లి వారివ్వి – ర ; మన్యు పెండ్లి తారివ్వి – శ.

4 1. లుందగు వారునుబరి – గ.ట. 2. చనుదేర – స. పెక్కు ప్రతులు. 3. కుంజని యందు – ర.

5 క. విరటుఁడుఁ బాంచాలుండును
హరియును రాముండు వారి యనుజ [1]తనూజుల్
పరిణయ సమా[2]గతాఖిల
ధరణీ[3]శులు [4]బలసియుండఁ దద్దయు నెమ్మిన్.

6 వ. ఉన్న సమయంబున సభాసదులైన మానవేంద్రులు నానా విధంబులఁ గృష్ణ యుధిష్ఠిరులతో సంభాషణంబులు సేయుచుండఁ బాండవ [1]కార్యార్థియై కృష్ణుండు తదీయ వచనంబులు [2]వారించి వారలఁ [3]గలయం గనుంగొని యిట్లనియె.

7 మ. కపటద్యూతమునందు సౌబలునిచేఁ గొంతేయు లాత్మీయ రా
జ్యపద భ్రంశముఁ బొంది [1]సత్యనిరతిఁ [2]శక్తాత్ములై యుండియుం
గుపితస్వాంతులు గాక తత్సమయ సంక్షోభంబు గాకుండఁగా
విపినావాసము గూఢచర్యయును గావింపం [3]దలం పొప్పదే.

8 ఆ. తలఁచినట్లు వ్రతము [1]సలిపి యమ్మాడ్కిఁబం,డ్రెండు వత్సరములు పాండవేయు
లకట [2]క్రూరసత్వ యాతుధానావలి, తోడఁ గాననమునఁ గూడి మనరె.

9 క. పదపడి దుస్తరమగు నీ
[1]పదుమూఁడగు [2]నేఁడు గడవఁబడు[3]ట యరిది త

---

5 1. తనుజులుం – ద.మ.య. 2. హితాఖిల – ఝు.ప.బ.వ. 3. ణిపులును–ద.వ. 4. గొలిచి యుండ – ఏ.ఖ.న.ల.శ.ష.స; బలసి కొలువ – ద.స.

6 1. కార్యార్థమై – ఖ; కార్యార్థంబుగా – ఇ.ప. 2. పరిహరించి–ఘు. 3. గనుం గొనియిట్ల – కొన్ని ప్రతులు.

7 1. ధర్మ నిరతిన్ – స. కొన్ని ప్రతులు; ధర్మనిరతిన్ సత్యాత్ములై – వ.స. 2. శక్త్యాత్ములై – కొన్ని ప్రతులు; శాంతాత్ములై – న. 3. బలంబొప్పదే–ర; జలంబొప్పదే – ఖ.

8 1. సలిపిరిమ్మాడ్కిపం – వ; సలిపెడి మాడ్కిపం – వ; సలిపిన మాడ్కి – ఖ.ర. 2. ఘోర – ద; క్రూరసర్ప – వ.

9 1. పద – కొన్ని ప్రతులు; పదుమూడవయేడు – స. కొన్ని ప్రతులు. 2. నేడు గడవ – వ. 3. టరుదై తమ్మొదు – ఆ.చ.ణ.ల; టరుదది తమ్మొదు – న; టకు

మ్మెదు [4]రెఱుఁగమికై యాపద
[5]లొదవిన [6]సైరించి రిట్టి యునికియుఁ గలదే.

10 క. [1]మీరలు ధర్మజువర్తన, గౌరవ మెఱుఁగుదుర కాదె కావున నా గాం
[2]ధారీ తనూభవులకును, వీరలకును [3]హితమ కా వివేక ప్రౌఢిన్.

11 తే. ధర్మమార్గంబు [1]దప్పక తలఁపుఁ డొక్క
తెఱఁగు ధర్మువు దప్పి యుధిష్ఠిరుండు
వడయ నొడఁబడఁ [2]డయ్యాంధ్రపదవిఁ బ్రియున
నుచితగతి నెంత [3]వడిసిన నుల్లసిల్లు.

12 వ. కావునఁ బాండ[1]వులకుఁ బిత్ర్య ధనం బగు రాజ్యంబు [2]గపట ద్యూతంబున
దుర్యోధనుం డపహరించు[3]టయు నది వీరలు దిగ్విజయంబుఁ జేసి యలవ
రించుకొన్న [4]పదం బగుటయు ధర్మసూను మహ[5]నుభావంబు [5]విచారింపక
ధార్త రాష్ట్రు[6]లు [6]పరిభవించినం దెగి యితండు వారలకుం గీడు [7]రో[6]య
మియు [8]నీరెండు [9]దెఱంగులవారికిం బంచి [10]కుడువం దగుటయుం దల
పోసి తగినకార్యంబు [11]సెప్ప నర్హ్యుల రేనును [12]నా కన్నంత నెవ్వేద
వినుండు.

దైవమ్మెదు రెఱుఁగుటకై – ఖ. 4. రెరుగకుండ యాపద – వ; రెఱుగకుండ నాపద నొదవఁగఁ జరియించి రిట్టి – స. 5. లొదవగసై – కొన్ని ప్రతులు; యొదవగ – ఖ.ల.వ.ర. 6. చరియించిరిట్టు లునికియు – వ.

10 1. ఆరయ ధర్మజు – వ.స. 2. ధారి తనూభవులకు మరివీర – ల; ధారీ నందను లకు మఱి – న.ప. 3. హితముగా – స. కొన్ని ప్రతులు; హితవుగా – వ. కొన్ని ప్రతులు.

11 1. దప్పఁగ దలపఁ డొక్క, తెఱఁగు గైకొని సేయు యుధిష్ఠిరుండు (మూలవిపర్య యము) – వ.స; తప్పంగ – ఝ. 2 డితఁడింద్ర – ఊ. 3. వచ్చిన – అ.ట. ణ.త; గల్గిన – ఔ.

12 1. వుల పిత్ర్య – ఈ. 2. గపటంబున – స. పెక్కు ప్రతులు. 3. కొనుటయు–వ. 4. పథం – ఔ.ఘ.వ; ధనం – బ.మ; విధం – ర. 5. నుదలంపక – క.ఖ.య. 6. పరిహరించినను – వ; పరిభవించుటయు తెగి – ల; పరిభవించిన దవిలి యతండు – వ. 7. సేయరోయమి – వీ.స. 8. మీ రెరుంగుదురీ రెండు – కొన్ని ప్రతులు. 9. చెరంగుల – వ. 10. కుడువందగు పొందగుటయు – స. 11. నకర్హ్యులైనను – ఓ.వ; విచారింప నర్హ్యుల – గ; సెప్ప నర్హ్యుల రేనును నా యెఱింగినంత – స; సెప్ప నర్హ్యులరైనను–స. కొన్ని ప్రతులు. 12. నాయెరింగి నంత – ట.వ; వాకుఁ దోచినంత – ఔ.

13 క. కుంతీతనయులు సమయము, [1]శాంతతమై నడపి తమ భుజాబలమును దు
ర్దాంతోద్యమ శౌర్యము నెఱఁ,[2]గింతు మనుచు నున్న వారు గినుకెదఁగదురన్.

14 క. [1]వీరి తలం పెఱిఁగినగాం,ధారీ తనయుఁడు సుహృద్వితానముఁ [2]గూర్చుం
బోరఁ బరి[3]మార్తుఁ గొంచెపు,వారై [4]యున్నెడన యని యవశ్యము గడఁకన్

15 క. [1]అలఘు బల విక్రమోదా,త్తులకైనను [2]బలములేక దో[3]ర్గర్వముమై
గెలువఁగ వశమె సహాయము, [4]కలిమి ననంతంబులగు పగఱు [5]సైన్యములన్.

16 క. కావునఁ బాండవపక్షము, భూవల్లకోటి యిచటఁ బ్రోవగు [1]నిమ్మై
[2]నీ వీరులు నావీరులు, దేవాసురు లట్ల యనికిఁ దెగుదురు గడిమిన్.

17 వ. [1]ఇది యిక్కడి [2]తెఱంగునకుఁ దోఁచినతలం పక్కడివారిచిత్తవృత్తి
[3]యెట్టిదగుట యెఱుంగ మెదిరి[4]మతం బెఱుంగక [5]యెట్టి కార్యంబు
నిశ్చయింప [6]నెరవగునే కావున నియ్యవసరంబున[7] దగిన మానిసి నందులకుం

---

13 1. సాంతంబుగ – వ.స. 2. గింత మనుచు – బ.మ.ల ; గింతుమనుచున్న – వ.

14 1. వీరల తలపెరిగిన – ల ; వీరితలపెరిగిననుగాం – ర ; వీరితలంపెరిగియు – ఉ.ప. 2. గూర్చం – వ.స. 3. మార్చు – కొన్ని ప్రతులు. 4. యున్న యెడనని – వ. కొన్ని ప్రతులు; యున్నెడనెరిగియవ – ర ; యున్నెడనరసియవ – వ ; యున్నపుడె యని – మ.

15 1. అలఘుతర – ప. కొన్ని ప్రతులు ; 2. దళములేక – స. కొన్ని ప్రతులు ; దోడులేక – వ.స. 3. దోర్దర్పము – ఖ.చ.ల.స. 4. కలిమినగెలుపంగనగుపగలు – ప.స ; కలిమి నంతంబులగు పగర గెల్వనగున్ – ల.స. 5. సైన్యంబున్ – కొన్ని ప్రతులు.

16 1. నెమ్మై – కొన్ని ప్రతులు. 2. నీవీరులునావీరులు – పెక్కు ప్రతులు ; నావీరులు నీ వీరులు – వా.వీ.శ.ష.

17 1. ఇదియొక్క తెరంగునందోచినతలం – వ.న ; ఇది యిక్కడి కార్యంబునకుఁ దోచిన తెరం(తలం) – శ.స. 2. తలంపునకునుం దోచినతెరం – ఓ. ఖ. గ. చ. ణ ; వారి తలంపునకు దోచిన తెరం - ర.ల. 3. యెద్దియేనియెఱుంగక కార్యంబు నిశ్చయింపనగునె – చ.ప ; యెట్టిద(ది)యగుటయు నెఱుంగుదుమె – స. కొన్ని ప్రతులు. 4. తలంపెఱుంగక యిట్టి – స ; తలంపెఱుంగక యెట్టి – కొని ప్రతులు. 5. యిది కార్యంబని – మ.య.ర. 6. నేరనగునే – ఖ.ఘ.న.బ.ర.ల.స. 7. నకుంబగిన – ల.

[8]బుచ్చవలయు దుర్యోధనుండు వీరికి రాజ్యంబుపాలిచ్చిన [9]మేలగుఁగాక తక్కిన [10]నప్పటికిఁ బోలిన[11]పని సూచుకొందమని పలికిన [12]విని బలదేవుం డియ్యకొని రాజలోకంబు నాలోకించి యిట్లనియె.

18 క. హరివాక్యము వింటిరె[1]యిది, యిరుదెఱఁగుల [2]జనములకు హితమును ధర్మ్మ
[3]త్తరమునునై యున్నది [4]యీ, వెరవున [5]శక్యంబు మనకు వీరలఁ దీర్పన్.

19 చ. తమసగపాలు గోలుపడి దానిన యిప్పుడు గోరువీరికిఁ
సముచితవృత్తి నిచ్చి తమసామున సంతసమంది యున్కి యు
క్తము ధృతరాష్ట్రసూను[1]నకు దాన నపాయము లేక [2]యుండుఁ గో
ప ముడిగి వీరు సేయుదురు బాంధవ మిజ్జ[3]గముం బ్రియం[4]పడున్.

20 వ. కావున [1]నిక్కార్యం బెడసేయక యొక్కరుం బనుపవలయు వాఁడునుం
జని[2]యభిమతంబు [3]సాధించునప్పుడు.

21 ఆ. మాట పొందెఱింగి యౌట[1]మై నల్లన
[2]చేరి కారవేంద్రు చిత్తవృత్తి
కనుగుణంబుగాఁగ నానతుండగుచుఁ బ్రా
ర్థించి యడుగకున్నఁ దెఱఁగుపడదు.

---

8. బంప–ఖ; బంచ–వ. 9. మేలట్లుగాక–స. పెక్కు ప్రతులు 10. యప్పటికి–గ.ర.శ ; మనమప్పటకి–వ. 11. తెరంగు – ఔ. మ. య. 12. విని – ర.వ. ప్రతులలో లేదు ; విని బలభద్రదేవుం – కొన్ని ప్రతులు.

18 1. యది–వీ. స; యని–వ 2. జనంబులకును – ద.ర.వ; బలములకును– బ 3. త్కరము–ర. ల. 4. యే వెరవున–వ.స. 5. శక్యంబె–ఖ. ర. ల; సఖ్యంబు–వ

19 1. లకు – కొన్ని ప్రతులు 2. యుంటగో – వ. 3. నముల్ – య. వ. 4. ప డన్ – ర. వ. స.

20 1. నిక్కార్యంబునకెడ–స; నిక్కార్యంబు సేయ నొక్కరునింబనుప–ఓ.ర. 2. వా రలయభి – ర. 3. సంధించినప్పుడు – వ.

21 1. లేకల్లన – వ.స; మిమ్మైనల్ల – ఖ; మ్మైమెల్లన – న. ఐ.వ. 2. జేరి – ఖ.వ; జీరి – ర.

22 వ. అది యెట్లనిన [1]ధర్మనందనుం డతని యుద్ధతికిం[2]బుయిలోడి మెయివడి గల నడవడిం బ్రవర్తిల్లు [3]చుండియుం జూదంబువెంట [4]మోసపోయి తొడరి చిక్కినం బడియె నదియును నతం డతివిద్యాపాటవంబు దనకు మిగుల లేమిం జేసియు బంధు[5]జనంబులు దన్ను వారించు[6]టయుఁ దా నాడుట మాని గాంధారరాజు నియమించినం దక్కా కౌశలంబునఁ బరిణతుండు గావున నాశకుని యాడి యుధిష్ఠిరుం డొడ్డిన [7]యొడ్డిమియు గెలుచుచు [8]వచ్చె నట్లగుట నాతని యందును గొఱంతలే దిత్తెఱంగున వార ల[9]ధర్మపరు లని [10]నిందింపరాకునికి [11]కారణంబుగా వీరలు వచ్చినమానిసి వినయంబు [12]తోన యిక్కార్యంబు దీర్చికొని రావలయుననిన సాత్యకి గోపించి యిట్లనియె.

—: సాత్యకి దుర్యోధను కడకు దూతం బంపఁగూడదని చెప్పుట: —

సం. 5—3—1.

23 ఆ. ఇట్టు లాడఁదగునె యిది నీక[1]పోలు ని
న్నేమనంగ నేర్తు [2]నిత్తెఱంగు
పాడి గాఁగఁ బూని పలుకంగఁ [3]జెనియొడ్డి
యాదరించువారి నందుఁ గాక.

24 క. వేడుక వుట్టిన జూదం
బాడెనె ధర్మజుఁడు వారలందఱు [1]దమలోఁ
గూడికొని పిలిచి బలిమిన
యాడి కపటజయము గొనుట యిది దగవగునే.

---

22 1. తనయుండ - కొన్నిప్రతులు; తనయుండతనికిం బుయిలోడి — ఖ. ల. 2. బుయిలోట గలుగునడవడింబ్రవర్తిల్లుచుం — స; బయలాడి, బుయిలోట - వ 3. చుండజూదం - వ. 4. గోలుపోయి-ఈ. 5. మిత్రజనం—కొన్ని ప్రతులు. 6. టను-కొన్ని ప్రతులు. 7. యొడ్డనంబులెల్ల—కొన్ని పఠితులు; యొడ్డుగెలుచుచు - వ; యొడ్డిమియెల్ల—ఖ. 8. వచ్చె—స. కొన్ని ప్రతులు; వచ్చి — వా. ష. కొన్ని పఠితులు. 9. నధర్మ—ర. ల. వ. 10. నిషేధింప — య.వ.స. 11. యుగారణంబులుగా — ల. 12. తోడన(ని)కార్యంబు — కొన్నిప్రతులు.

23 1. యొప్పు — వ; పోలు నిన్నేమియనగ - కొన్ని ప్రతులు. 2. మిత్తె - ఒ.ఖ. ద.ల. 3. జెవులొడ్డి - స. పెక్కు ప్రతులు; జెవియొగ్గి యూలకించు — వ. స.

24 1. సభలో — శ. స.

25 క. ధర్మ[1]తనూభవుదెస దు,ష్కర్మము రూపించి సభనొకండును [2]మైమైఁ
బేర్మి నెడక పోనెర్చునె, ధార్మికులిం[3]కెట్టివారు తథ్యం బరయన్.

26 చ. పలికినచంద[1]ముల్ నెఱపి పైతృకమై [2]చనురాజ్యభాగ మి
మ్ములఁ బడయందలంచి బలముం జలముఁ [3]నెఱపం గడంగు వీ
[4]రలు నొరు వేఁడఁ బోదురె యరాతులు సాధుల మెత్తురే రణం
బుల జయులఁ జ్మీఁ జేకొనుటఁ బోలునె యొండొక రాజధర్మముల్.

27 తే. సముచి[1]తములగు మాటలఁ జక్కఁబడక
[2]తక్కెనే నుక్కువుండగు ధార్తరాష్ట్రుఁ
గ్రూరశరముల నే నియ్యకొలుపువాఁడ
[3]నవని గౌంతీయులకు నిచ్చునట్లు గాఁగ.

28 క. భీమార్జునులకు రణమున
నేమగలును [1]బ్రతియెవీరు [2]నేనును సైన్యో
ద్దామములమై నడచిన నే
భూమీశులు [3]నెదిరిబ్రదికి పోవం[4]గలరే.

29 ఆ. [1]కవలవారుఁ గొడుకుగమియుఁ బాంచాలవ
రంబు వృష్ణివరులుఁ గడఁగిరేని
నొక్కమాత్రలోన నువ్వెత్తు గొనరె దు
ర్యోధనాది శతము నుద్ద[2]విడిన.

---

25 1. తనూజుని – కొన్నిప్రతులు. 2. నెమ్మై – కొన్నిప్రతులు; నిమ్మై – కొన్ని ప్రతులు. 3. కేటివారు – వ.స.

26 1. మున్ – కొన్ని ప్రతులు. 2. తగునాత్మభాగ–పెక్కు ప్రతులు ; చనునాత్మ భాగ – స. కొన్నిప్రతులు 3. బరపం – వ. 4. రలతనివేడ – ఎ.

27 1. తంబగుమాటల – కొన్ని ప్రతులు. 2. తక్కువను – ర.ల; తక్కెనే నిక్కితవు డగు – వ. 3. నరసికాంతేయు – వ.స.

28 1. సరియె – వ.స. 2. నేమునుశార్యా–ఖ.వ.స. కొన్ని ప్రతులు 3. మమ్మునె దిరిపోరంగలరే – య. 4. గలదే – వ.

29 1. కవలవారుఁ గొడుకుగమియును బాంచాల। వర్గమునకు వృష్ణివరులుగణగి। రేనియొ క్కమాత్రలో ననుగొనరె దు।ర్యోధనాది శతమునుద్దవిడిన–వ. 2. విడిని–పెక్కు ప్రతులు; వడిని – స. కొన్నిప్రతులు.

30 క. ఈమత్స్యపతి సహా[1]యము
గా మాకుం దీర్పరాని కార్యము గలదే
సామాద్యుపాయ [2]పరుఁడు
ద్దామ [3]భుజాబలయుతుం డితఁడు కేవలుఁడే.

31 క . నామతమునఁ గార్యము సం
గ్రామము సేయుటయ [1]యిట్లు గా కీలోనఁ
[2]సామవచనంబు లక్కురు
భూమీశ్వరు [3]తోడ నాడఁబుచ్చెదరేనిన్.

32 ఉ. వైన్యము దక్కి [1]దూత యుచితంబుగఁ బాండునృపాలుపాలు రా
[2]జన్యవరుండు ధర్మజుఁడు [3]సమ్మతి వేఁడెడు నన్న లోకసా
మాన్యవిధిం దగంగ గరిమంబు[4]న నిచ్చినఁ బుచ్చికొంద మ
న్యోన్య విరుద్ధభాషణము లాడినఁ దత్పల మాతఁ[5]డం దెడున్.

33 వ. [1]అనిన [2]దుర్యోధనుం డిదివోలు [3]బలదేవుమాట మాటగాదు బలపరాక్రమ
వంతుండును సహాయసంపన్నుండును దుష్టాత్ముండు నైన దుర్యోధనుండు
ప్రియవచనంబుల [4]రాజ్యంబు పాలిచ్చుట [5]కియ్యకొనమి సిద్ధంబు యుద్ధంబు
నంగాని చక్కంబడఁ డని [6]పలికి మఱియు నిట్లనియె.

---

30 1. యుడుగా – స. పెక్కు ప్రతులు; యుడుగామనకున్ – య. 2. విదుడు – డ, రతుడు – బ. 3. యళోబల – వ. స.

31 1. మేలుగాకీలోనన్ – కొన్ని ప్రతులు; లెస్సగాకీలోనన్ – పెక్కు ప్రతులు; యట్లుగాకీలోన్ – లెస్సయటు(యతి–?)గాకున్నన్ – స. 2. సామవచనములు నక్కురు – స; సామవచనములనక్కురు – ళ. వ. 3. తోడజెప్ప – వ.స.

32 1. ధర్మము చితంబుగ – ఈ.ఉ; దూతయుచిత స్థితి – వ. 2. జన్యవిభుండు–స; జన్యుడు ధర్మ నందనుఁడు – వ.స. 3. సన్మతి – కొన్ని ప్రతులు. 4. గ – ల. 5. డొందెడున్ – స. కొన్ని ప్రతులు.

33 1. అనినవిని – కొన్ని ప్రతులు. 2. ధృష్టద్యు మ్నుండిది – బ. 3. బలభద్ర దేవుమాట – కొన్ని ప్రతులు; బలదేవు మాటలు పాడిగావు – వ.స; బలదేవు మాట పాటిగాదు – వ.స. 4. వీరికి రాజ్యంబు – అ.ఘు.య.వ.స. 5. కియ్య కొననియది – వ; కొడం బడమి – ష; కియ్యకొనునే యర్థంబున – వ. 6. పలికి – పెక్కు ప్రతులలో లేదు.

34 క. మృదుభాషణముల దుర్జన
హృదయములు పరిసన్న తామహిమఁ బొందునె [1]యె
ల్లిదముగఁ గొని యంతంతకు
మద మెక్కుఁగాక దురభిమానము పేర్మిన్..

35 వ. అదియునుంగాక.

36 తే. కూటికై ద్రోణభీష్ములు గుమతి యనక
యను[1]సరింతురు ధృతరాష్ట్రుండును దనూజు
తృష్ణనూనినవాఁడు రాధేయుబోఁటి
తులువలెల్లను [2]నతని సద్బుద్ధి యండ్రు.

37 వ. కావున నతండు దుర్వినీతుండై యుండు నెల్లభంగుల సంగరంబు గాఁగల యది యూ[1]సమయంబున బలంబులుం గూర్చికొని పిలువందగురాజులం [2]బిలిచి పుచ్చవలయు సుయోధనుండును దోడాసపడి [3]పుచ్చు నుచితపరు లగు నరపతులు దొలుతఁ జెప్పినవారిక సహాయత్వంబుఁ జేయం జూతురు [4]మనము వెసగల కాలరుల వేగంబ పుచ్చి శల్య కేకయ ధృష్టకేతు జరాసంధ తనయ ప్రభృతులయిన భూపతులకును వారివారి బంధుమిత్ర జనంబు లకును నెటిం[5]గించి పుచ్చుట కార్యం బిది [6]నాకుం బోలిన తెఱంగని పలికి తన కెలన సముచితాసనంబున నున్న విప్రవరుంజూచి.

38 క. ఇతఁడు మదీయాగ్రపురో
హితుఁ డితనికి నెల్లపనులు నెటిఁగించి తగన్
ధృతరాష్ట్రు కడకుఁ బనుపుఁడు
చతురవచనరచనఁ గఱపి సంప్రీతిమెయిన్.

---

34 1. యెల్లిదములయి యంతకంతకు – ఖ.ల.

36 1. చరింతురు – కొన్ని ప్రతులు. 2. వాని – ఘ.స.

37 1. యవసరంబున – వ. 2. బిలువం బుచ్చవలయు – కొన్ని ప్రతులు ; బిలువం బంచియుద్ధ సన్నద్ధులమయి యుండవలయు – పీ.శ.ష.స. 3. పిలువంబుచ్చు–ఖ. ల.స ; పిలిచి వుచ్చునుచిత – స. 4. మనదు దెసగల – ఆ.వ ; మనము వేగము గల – ప.ల.శ. 5. గించుట కార్యం – కొన్ని ప్రతులు. 6. నాకుం జూడ బోలిన – న.ప.ర ; నాకుందోచిన – ఖ.మ.య ; నాకుం జూడందోచిన – వ.

39 ఉ. ఆతని సమ్ముఖంబునఁ దదగ్రతనూజుకడఁ [1]మరున్నదీ
జాతుని సన్నిధిం గలశసంభవు నొద్దఁ [2]గృష్ణమోచితంబుగా
నీతెఱఁ [3]గిట్టులాడుమని యేర్పడనంతయుఁ జెప్పిపుచ్చఁగా
నీతిమెయిం దగం బలుక నెయ్యము [4]లాభముఁ జొప్పుడున్.

40 వ. అనిన వాసుదేవుండు పాంచాలపతివచనఁబు లుచితంబులయి యున్నయవి
యిబ్భంగిన చేయనలయు నని పలికి మఱియు నిట్లనియె.

41 క [1]కౌరవులకుఁ బాండవులకు
నారయ నేనొక్కరూప యట్లగుటఁ దగఁ
వారును వీరును దమతమ
[2]నేలిమిమెయి ధరణి యేలి నెగఁడఁగఁ జూతున్.

42 తే. పెండ్లి[1]కని పిల్వఁబంచినఁ బ్రియముతోడ
నేగుదెంచితి మిన్నాళ్లు [2]నెల్లయొప్పి
దములఁ జూచితిమియ్యెడఁ దడవుగాఁగ
నిలువఁదీఱదు పోయిరావలయు మాకు,

43 వ. అని పలికి ద్రుపదు నాలోకించి మీరు మాకెల్లవారికి గురుస్థానంబు
మి మాట యనిన ధృతరాష్ట్రుండు బహుమానంబు సేయు మిమ్మ
శాంతనవుండునుం గొనియాడు మియందు ద్రోణ [1]కృపాచార్యులు
సఖ్యంబు వాటింతు రట్లగుటం జేసి.

---

39 1. వియన్నది – వ.స. 2. బ్రియోచి – ల. 3. గెల్లనాడు – వ. 4. తియ్య
ముబెంపు – ర.వ.స.

41 1. కారవులును పాండవులును నారయ నాకొక్కరూప – బ.వీ.శ.స. 2. నేరుపు
మెయి – య.వ.స.

42 1. కినిబిల్వ – న.ప.బ.ర.వీ.స. 2. నెలమి యొప్పి – వ.స.

43 1. కృపాదులు సఖ్యంబు – య.వీ.స.

44 తే. పాండవార్థమై యొక్కరుఁ బనుప మీక
భరము మీ పలు కందఱపలుకు మీరు
తెఱఁగు పఱుపంగ [1]మిగిలి యుద్రేకులైన
వార చెడు[2]వారు విమల విచార [3]విభవ.

45 క. పొందైన లెస్స [1]విరసపుఁ, గ్రందయ్యెడు చందమైన రాజుల నెల్లన్
ముందర [2]రావించి క్రమం, బొందఁగ మముఁ బిలువఁబంపుఁ డొయ్యన పిదపన్.

46 క. మీ పనుపున రాజ్యము పా,లీ పాండు తనూభవులకు నీకున్న [1]భుజా
టోప భయంకరుఁ డర్జును, కోపానల మడరి ముట్టికొనదే వారిన్.

47 చ. అని గమనోన్ముఖుం [1]డయి మురాంతకుఁ డా ద్రుపదుండు ధర్మ నం
దనుఁడు వృకోదరాదులగు తమ్ములు మత్స్య మహీవిభుండుఁ ద
న్ననుప హలాయుధ ప్ర[2]భృతి యాదవలోకముతోడ రా ముదం
బున నిజ పట్టణంబునకుఁ బోయె సముజ్జ్వల వైభవంబునన్.

48 వ. వివాహ మహోత్సవంబునకు వచ్చిన తక్కటి [1]రాజులును సంగ్రా[2]మ సన్నా
హంబునకై తమ తమ పురంబులకుం జనిరి తదనంతరంబ.

49 క. సమరమునకుఁ దగు నుద్యో
గమునఁ బ్రవర్తిల్లి రెలమిఁ గౌంతేయులు మ
త్స్య మహీనాథుఁడు [1]సన్నా
హము సేసెఁ ద్రుపద విభుఁడు నాయిత మయ్యెన్.

---

44 1. లూని, మీరి - అని పాఠములు. 2. దురు - ఎ.ఐ.బ.వ.స. 3. హృదయ-జౌ.వ.స.

45 1. విసరపు, వీరపు, కయ్యపు – వ.స. 2. రాబనిచి – బ.ర.

46 1. జయాటోప – వ.స.

47 1. డగు - ఈ.ల. 2. ముఖ - కొన్ని ప్రతులు.

48 1. రాజ లోకంబును - కొన్ని ప్రతులు. 2. మోద్యోగంబున - ఇ.ఈ.

49 1. నుత్సాహము - స. పెక్కు ప్రతులు.

50 వ. ఇట్లు సన్నద్ధులై [1]వెలివీడు విడిసి తమకు ననురక్తులైన రాజుల పాలికిం దగుదూతలం [2]బుచ్చి రట దుర్యోధనుండు వీరలచందంబు విని తానును దన [3]బంధుమిత్రగణంబైన రాజలోకంబు నెల్ల రావించిన.

51 క. ఇభ తురగ స్యందన గతి, రభసంబునఁ బృథివి యద్రువ రాఁ దొడఁగిరి భూ
విభులు నలు దిక్కులను లో,క భయంకరలీల నుభయ కటకంబులకున్.

—: ద్రుపదుఁడు దన పురోహితుని దుర్యోధనుకడకు దూతగాఁ బంపుట :—

సం. 5—5—28.

52 వ. అట్టి [1]సమయంబున నజాత శత్రు ననుమతి వడసి పాంచాలపతి వయోజ్ఞాన వృద్ధుండైన తన పురోహితుం [2]గురుపతి పాలికిఁ [3]బుచ్చువాఁడై యతని రావించి.

53 క. హితుఁడవు మతిమంతుండవు, చతుర వచన కోవిదుఁడవు [1]సమయజ్ఞుఁడ వు
న్నత వంశవర్ధనుఁడ విం,గితవేదివి నెచ్చెలివి సుకృతి వట్లగుటన్.

54 తే. నాకుఁ గర్తవ్య మగుపని నీకుఁ జేయఁ
దగవు గావున నెల్లవిధములఁ బూని
పాండ[1]వార్థంబు ధృతరాష్ట్రు పాలి కరిగి
నేర్పు వాటించి కార్యంబు దీర్పవలయు.

55 వ. అని చెప్పి యొడంబఱిచి యతనితో [1]మఱియు నిట్లనియె.

---

50 1. వెడలివీడు(వడసి) విడిచి — స. 2. బనిచిరంత — స. పెక్కు ప్రతులు. 3. బంధు- కొన్ని ప్రతులలో లేదు.

52 1. యవసరంబున — పెక్కు ప్రతులు; యొడ నజాత — ఐ.ఒ.త.వ.వీ.శ.ష. 2. బిలిచి యాతని నవలోకించి యిట్లనియె — న.ప. 3. బనుచు — స. కొన్ని ప్రతులు.

53 1. సర్వజ్ఞుడ — ఆ.ఊ.వ.స.

54 1. వార్థమెధృత — వ.

55 1. మఱియు — కొన్ని ప్రతులలో లేదు.

56 క. విను కొడుకు[1]గొన్న వేఁదుఱ
కొని [2]కొట్టిన తిండికాఁడు [3]కుటిలుం డతఁ డా
జనపతి చందము ధర్మజు
ననుపమ శీలంబు నెఱుఁగు నది యట్లుండెన్.

57 తే. పుడమి [1]పాలు పాండవులకు నడుగఁబోయి
నీవు ధృతరాష్ట్రుతో ధర్మనిష్ఠ[2]మైన
యుచిత మాడిన నందుఁ [3]బోటొడ్డియున్న
దొరల భృత్యుల మనములు దిరుగఁబడవే.

58 క. గురు భీష్మాదుల మనములు, దురము[1]లకుం జొరకయుండ దుర్యోధనుఁ డా
తురుఁడై యొడఁబఱుపఁగ ని,ప్పరుసున నెరవైన జిచ్చవడు బల మెల్లన్.

59 ఉ. పాండు తనూభవుల్ వడినపాటులు బంధులకెల్లఁ [1]దెల్పుచుం
బండిత వృద్ధ సజ్జనుల పాలికిఁ బోయి కులోచితంబుగా
కుండుట సూపి చెప్పుచుఁ బ్రియోక్తులఁ దక్కటివారి [2]నిట్లు మే
లొండొకచంద మొప్ప దని యుల్లములం దల[3]పోయఁ జేయుచున్.

60 వ. మఱియు సమస్త జనం[1]బుల మనంబులు నిక్కడ వ్రాలునట్టి యుపా
యంబు లెన్నిగలవన్నియు నయ్యె[2]తగవులమై నాచరించు[3]చుఁ జరియించు
నది యిచ్చట విరాటు కొలువుకూటంబునం బుట్టిన కృష్ణాదుల సంవాదంబు
తెఱంగును మన యెటింగినయదియె తదనురూపంబుగాఁ బలికి పాండ

---

56 1. గన్న – కొన్ని ప్రతులు. 2. క్రొవ్విన తీటుకాడు – స; కట్టిడి నీతిలేని – ఇ.ఈ.వ. 3. కుజనుండత – వ.స.

57 1. పాండవేయులకు నైయడుగ – ఆ.చ.ణ; పాండవులకు నయినడుగ – ఖ.ల. 2. మెరయ – ఐ.వ. 3. బొందొంది, బెంపొంది, పోరాడి, వాదొడి – అని పాఠములు.

58 1. నకుం – పెక్కు ప్రతులు.

59 1. జెప్పుచున్ – కొన్ని ప్రతులు. 2. కెల్ల మే – స. కొన్ని ప్రతులు; కిట్లు మే- అ.ఆ.ఎ.ఒ.క.ఖ.చ.ణ.ప.వ. 3. పోయనాదుమా – వ.

60 1. బులుం బ్రియోక్తుల నిక్కడ–ప.వీ.ప.స. 2. కరపుల–ఖ. 3. నదియచ్చట–ఈ.ఉ.

వులకుఁ దేజోలాభంబుం గావించుట కర్తవ్యంబు నీవు కరినగరంబున [4]వసి
యించి ధృతరాష్ట్ర ధార్తరాష్ట్ర గాంగేయ విదురగురు కృపాదుల [5]కడ
కరిగి నానాఁటికి వారి[6]వారి చిత్తంబుల తెఱం గెఱంగి ప్రవర్తింపుము
దైవగతిం జేసి నీ[7]యొడ్డిన సూత్రంబునకు సుయోధనుం డొడం[8]బడి
యెనేనియు నదియ సకలజనసమ్మతం బయిన[9]విధంబగు దాన నజాత
శత్రుండును భీతుండగుఁ బోయి రమ్మని నిశ్చయంబు సేసిన నమ్మహీసుర
వరుండు.

61 క. మును పాంచాలవిభుని వీ
డ్కొని ధర్మజు భీము నరు నకులు సహదేవుం
గని [1]యనుమతుఁడై యందఱు
ననుపఁగ మన్ననలు వడసి యరిగెం బ్రీతిన్.

-: దుర్యోధనుండును నర్జునుండును శ్రీకృష్ణుని దర్శింపఁబోవుట :-

సం. 5-7-2.

62 వ. అంత నక్కడ దుర్యోధనుండు సకలరాజన్యసామాన్యంబుగా గోపాలదేవు
పాలికి దూతంబుచ్చుట దగవగునే యని విచారించి.

63 క. [1]వెరవుమెయిఁ దాన కతిపయ, పరిజనసహితముగ నరిగెఁ [2]బటుతురగగతి
స్ఫురణానుమోదలీలా, [3]భరితుఁడగుచు వేగిరింపుఁ బయనములఁ దగన్.

64 వ. చని తదీయపుర ప్రవేశంబుసేసె నాదివసంబున ధనంజయుండును గోవిందుం
గానవచ్చె నట్టియెడ.

ఓ.బ. 4. కరిగిధృత – ణ.ప.బ.వ. 5. యిండ్లన(కడ)కరిగి - స. కొన్ని ప్రతులు.
6. వారి – పెక్కు ప్రతులలో లేదు; వారి చిత్తంబు లెరింగి – కొన్ని ప్రతులు;
వారి చిత్తవృత్తు లెరుంగుచు – కొన్ని ప్రతులు. 7. యాడిన-స. పెక్కు ప్రతులు.
8. బడెనేని యది సమస్త జన సమ్మతంబైన – కొన్ని ప్రతులు. 9. విధంబు దాన –
కొన్ని ప్రతులు.

61 1. యందరు వేడుకతో ననుపగ – ట.వ.స.

63 1. వెరపు–వ. 2. బటుతరగతి విస్ఫుర–య.ల.వీ.స. 3. పరిణతుడై –కొన్ని ప్రతులు.

65 తే. అతఁడు పవడింప మను కౌరవాధినాథుఁ
డరిగి తలయంపి దెస నున్న తాసనమున
[1]నుండెఁ బదపడి కాల్కడయెద్ద కల్లఁ
జని వినమ్రుఁడై నిలుచుండె సవ్యసాచి.

66 వ. అంత.

67 క. మేలుకని కృష్ణుఁడర్జును
నాలోకించి మఱి కౌరవాధిపుఁ గని త
త్కాలోచిత [1]బహుమతియైఁ
జాలఁ బ్రియం బిరువురకుఁ బ్రసన్నతఁ జేసెన్.

68 వ. తదనంతరంబ.

69 ఉ. వారలఁజూచి కేశవుఁడు వచ్చినకార్యము నెప్పుఁడన్న న
క్కౌరవనాథుఁ డిట్లనియెఁ గయ్యము [1]సేయువగ్గ సహాయముం
గోరి [2]భవత్సకాశమునకుం జనుదెంచితి మేము వీరు నీ
కారయ నొక్కరూప హృదయంబునఁ బేర్చినబాంధవంబునన్.

70 క. ము న్నేను గానవచ్చితి, నిన్ను సుజను లైనవారు నెమ్మిని మునుముఁ
[1]గన్నం దగఁగైకొండ్రు స,మున్నత సౌజన్యసారయుతుఁడవు నీవున్.

71 వ. కావున లోకంబు [1]పాడి విచారించి నాకుం దోడు [2]గావలయు ననిన వాసు
దేవుం డిట్లనియె.

---

65 1. నుండె నున్నఁ బదంపడి కా(లి)ళ్ల కడకు ; నుండె బదపడి కాల్కడ కొయ్య నొయ్య – స ; గణకనున్నఁ బదంపడి కాళ్లకడకు – వ ; గూరుచుండెను కాళ్ల దిక్కునకు నొయ్య – ఖ.

67 1. బహుగతియై, కృతిమతియై చాల – వ.స.

69 1. సేయు నెడన్, సేయుతరిన్, సేయుటకై - అని పాఠ భేదములు ; సేయును పాశ్రయంబునన్ – బ.వ.స. 2. భవత్ప్రకాశమునకుం ; భవత్ప్రసాదమునకుం – వ.స ; భవన్ని వాసమునకుం - మ.

70 1. గన్నంతనె కైకొని – స. కొన్ని ప్రతులు.

71 1. తోటిపాటి - వ ; పాటి - కొన్ని ప్రతులు. 2. రావల – ర.ల.

72 ఉ. నీ విట మున్న వచ్చి[1]తిది నిక్కము పార్థునిఁ [2]దొ ల్తఁ గాంచితిం
గావున [3]మీకు నిద్దఱకు గౌరవ మొప్పఁగఁ దోడుపాటు స
ద్భావము [4]దీనికిం దెఱఁగు దప్పకయుండఁగ నేర్పరించెద
న్మీవల [5]పెట్టు లట్ల తగ [6]నీవును నీతఁడుఁ గోరికొం డొగిన్.

73 క. నాపాటియ పదివేవురు, గోపాలురు [1]గలరు సమరకోవిదబాహా
టోపాభిరామమూర్తులు, చాపాద్యాయుధ కళావిశారదచిత్తుల్.

74 క. నారాయణాభిధానులు, వారలు గయ్యంబు[1]సేయు వా రొక్కొడ నే
నూరక నిరాయుధవ్యా, [2]పారతమై నుండువాఁడఁ బరమాప్తుఁడనై.

75 క. వారొకతల యే నొకతల, యీ రెండు దెఱంగులందు నెయ్యదిప్రియ మె
వ్వారికిఁ జెప్పుడు దొలితొలి, గోరికొనఁ బాలునికిఁ దగుం బాడిమెయిన్.

-: అర్జునుఁడు శ్రీకృష్ణునిం దనకు సహాయునిఁగాఁ గోరికొనుట :-

సం. 5–7–18.

76 క. అనిపలికి హరి గిరీటిం
గనుఁగొని [1]కొండొకవు నీవు గావున నీకుఁ
మును గోరఁ బాడి[2]యనవుడు
విని కృష్ణునిఁ గోరికొనియె విజయుం డెలమిన్.

---

72 1. తివి – పెక్కు ప్రతులు; తది – య.స. 2. మున్ను – జౌ.ఖ.ల. 3. మీరలి – జౌ.వ. 4. తోడ నెంతయును, దీనికిందగవు దప్పక రెండుగ – వ.స; దీనికే తగవు – ఒ.ఖ.చ.ణ.ప.ల. 5. పెట్లయట్ల, పెట్టిదట్ల – అని పాఠములు. 6. మీరును మీరును – ల.

73 1. సమర విజయ కోవిద – చ; గలరు సర్వ కోవిద – వ.

74 1. సేయువలను గలరునే – వ.స; సేయు వారొక్కఁడనే – ల.స. 2. పారు డనై – వ.

76 1. కొండికవు – ఐ.న.బ.వ.ష.స.
2. యనుటయు – వ.

77 ఆ. దాని కాత్మఁబొంగి ధార్తరాష్ట్రుఁడు వారి
నపహరించి కొనినయట్ల కాఁగఁ
దలఁచి చెన్ను [1]మీఱి బలములఁగై కొని
చనియెఁ బ్రీతిరాము సదనమునకు.

78 వ. చని యతనింగని [1]సమ్మానంబు వడసి తనవచ్చిన కార్యం బెఱింగించిన దుర్యోధనునకు బల[2]దేవుం డిట్లనియె.

79 క. అభిమన్యు వివాహమునకుఁ
బ్రిభువర్గంబెల్ల గూడఁబడియుండఁగ నా
సభ నీకై యేఁ బలికితి
నిభపురమున మాటవుట్ట [1]దేయీవు వినఁ.

80 వ. దానికిఁ గొంద అసహ్యపడి పాండవపక్షపాతంబునం బ్రతికూల వచనంబులు వలికిన నవికృష్ణునకుఁ బ్రియంబులై [1]యుండె నట్లగుటం జేసి.

81 తే. అతనిఁ బాసి యొక్కింత ప్రొద్దైన నిలువఁ
జాల[1]మియు మూలముగ విరసంపుమాట
[2]లాడనొల్లమి నేమియు ననకయంత
నుండి యొకనిశ్చయమ్మునై [3]నున్న వాఁడ.

82 వ. అది [1]యెయ్యది యంచేని.

---

77 1. మిగిలి – పెక్కు ప్రతులు ; మిగిలి దళము – ఆ.ఓ.ఖ.చ.ణ.ర.ల.స.

78 1. సన్మానంబు – పెక్కు ప్రతులు ; సన్ముఖంబు – వ. 2. భద్రుం – కొన్ని ప్రతులు ; భద్ర దేవుం – కొన్ని ప్రతులు.

79 1. దె(ది)ట్లీవు వినన్ – వ.స. కొన్ని ప్రతులు.

80 1. నట్లగుట యెఱింగి – స. పెక్కు ప్రతులు.

81 1. జయమూల – వ. 2. వినఁగ – ఓ.వ. 3. నుండు వాఁడ–వ. కొన్ని ప్రతులు.

82 1. యెట్లంచేని – కొన్ని ప్రతులు.

83 క. మీరును వారును జలమునఁ
బోరెడు నెడ [1]నెద్దియెట్లు [2]వోయిన నెటి నే
నూరక యుండుదుఁ దోడె
వ్వారికిఁ బోనింత నిక్కువం బెబ్భంగిన్.

84 వ. అనిన విని దుర్యోధనుండు దానికియ్యకొని సవినయంబుగా బలదేవుని వీడ్కొని వాసుదేవు నామంత్రణంబుసేసి కృతవర్మపాలికిం [1]జని యాతం డొక్కయక్షోహిణితోడఁ దన్నుం గలయ వచ్చువాఁడయి యూఅడం బలికినఁ బ్రియం బంది నిజపురంబున [2]కరిగెఁ దదనంతరంబు కృష్ణుం డర్జునున కిట్లనియె.

85 క. నారాయణ గోపాలుర, భూరిపరాక్రములఁ గురువిభుఁడు గొన సంగ్రా
మారంభరహితు నన్నుం, గోరికొనుట నీకు [1]మేలగునె తలపోయన్.

86 క. [1]అనుటయు నాతఁడు హరి కి,ట్లను నేను రణంబునకు [2]సహాయం బొల్లఁ
[3]విను సుప్రసిద్ధుఁడవు నీ,వని నేసినఁ బేరు నీక యగు నెప్పాటన్.

87 వ. [1]నీ కెదురై జయంబుగొన [2]రాదట్లగుటం జేసి విజయ మూలం[3]బగు నీ తోడును [4]వలయు నీవు సమరంబు సేయ[5]కునికియుం బ్రియంబు కావున నిన్నుం గోరికొంటినని చెప్పి మటియు నిట్లనియె.

88 క. సారథ్యం బొనరింపు మ, పారకృపా[1]లీల నెల్లభంగుల [2]నాకీ
[3]గౌరవమును జిరకాలము, గోరినయది దీని నిమ్మ గుణరత్ననిధీ.

---

83 1. నెవ్వరెట్లు, నెవరి వంకఁబో – వ.స; నెవ్వరెట్లు వోయిన వినుమే – వీ.శ.ష. 2. పోరిన – ఎ.ఖ.చ; బోలిన – ల.

84 1. జనిన నాతం – కొన్ని ప్రతులు. 2. కుంజనియె – కొన్ని ప్రతులు.

85 1. మేలొకో – వ.స.

86 1. అనవుడు – స. పెక్కు ప్రతులు. 2. సభాయత యొల్లన్, వినునీవు సుప్రసిద్ధు డవని – స. 3. వినునీవు సుప్రసిద్ధుడవని – వ.

87 1. నీకెదిరి – మ.య.వ. 2. రామియు నెరుంగు దట్లగుటం – వ. 3. బైన– పెక్కు ప్రతులు. 4. మేలు నీవు – కొన్ని ప్రతులు. 5. కునికియ పిఱియం–స. కొన్ని ప్రతులు; కునికి నాకుం బ్రియం – బ.మ.వ; కునికి యుచితం – ఖ.

88 1. తిలక – అ. 2. ననికిన్ – వీ.శ.ష.స. 3. గౌరవమున – ఓ.న.ల.వీ.శ.ష.స.

89 క. అనినఁ గిరీటికి హరి యు, ట్లను నీదగుకోర్కి దీర్చుటది నాకు [1]వ్రతం
బనఘా [2]తగసారథ్యం, బొనరించెద నీకు [3]నసమయుద్ధక్రీడన్.

90 క. అని యూఅడించి నరుఁ దో, డ్కొని ధర్మతనూజు నొద్దకుం బ్రియ మెసఁగం
జనుదెంచెం గార్యాలో, చనమును దగఁ జేయుబుద్ధి శౌరి గడంకన్.

91 వ. అంత నట శల్య[1]పాలికిం బోయినదూత లతనిం గని సముచితాలాపంబుల
సమరసహా[2]యత్వంబునకుఁ గోరి పిలిచినం బ్రీతుండై యతండును బుత్ర
[3]మిత్ర సమేతంబుగా నానా[4]సేనాతిసంకులంబుగాఁ గదలి పాండవు లున్న
యెడకు నిత్యప్రయాణంబుల [5]నడచు సమయంబున.

–: దుర్యోధనుండు శల్యసహాయంబు గోరుట :–

సం. 5–8–6.

92 తే. ఇంతయును విని కౌరవాధీశ్వరుండు
దక్షులగు [1]నాప్తజనములఁ దక్షణంబ
మద్ర[2]నాథుని చనియెడు మార్గమునకుఁ
[3]బుచ్చియెడనెడ నతులవిభూతి మెఱయ.

93 సీ. అరుదారుమేలుక ట్లాయితంబై చూడ
నొప్పారి [1]తనువగు చప్పరములుఁ
[2]బరపైన చెలువంబు గరగరి[3]కయుఁ
దియ్య తెలినీరుఁ [4]గలిగిన దీ రికలును
[5]బొడవైన మువ్వంచఁ బొలుచునట్లుగ
నేనుఁగులకు గుఱ్ఱములకుఁ గొట్టములును

---

89 1. బ్రియం – కొన్ని ప్రతులు. 2. తగు – అ.ఊ.ఖ.మ.ల. 3. నతుల యుద్ధ–వి.స ; సమరయుద్ధ – (?) కొన్ని ప్రతులు ; సమయయుద్ధ – ఊ.ణ.

91 1. వద్దకుం – మ. 2. యంబుంగోరి – అ.ఈ.ర.వ ; యత్వంబుగోరి – కొన్ని ప్రతులు. 3. మిత్రా మాత్యసమే – అ.డ.ర.ల ; మిత్ర పౌత్రామాత్య–ఈ.ఉ ; మిత్ర భృత్యామాత్య – కొన్ని ప్రతులు. 4. సేనాసంకులంబు–కొన్ని ప్రతులు. 5. వచ్చు సమయంబున – ఊ.ఎ.మ ; వచ్చు నప్పుడు – వ.

92 1. నాత్మ – ఖ. 2. నాథుండు – కొన్ని ప్రతులు. 3. బుచ్చెనెడ–కొన్ని ప్రతులు.

93 1. తరుచగు – వ ; తగువగు – వ. 2. బరపులై చెలు – స. కొన్ని ప్రతులు. 3. కల – వ. 4. గలయట్టి – ఖ.ణ.ల. 5. పొడవులై – స. కొన్ని ప్రతులు.

ముందర బయలై న చందంబుఁ జతురాశి
[6]మతమైన యాస్థాన మండపములు

ఆ. [7]బియ్యములఁను [8]నేయుఁబెరుగునుగూర[9]ఁ గా
యలును వంటకట్టియలు గడ్డి
[10]కవణములును బెల్లుగా నొడఁగూర్చిని
గూఢవృత్తిఁ దానుఁ గూడ నడచె.

94 వ. ఇవ్విధంబున విడిదల పయనంపు సంపద[1]లు వొంపిరివోవం [2]దనకు సమకట్టిన సమస్తవస్తువులయవై కల్యంబునకు శల్యుండు సంతుష్టాంతరంగుండై నిజ పరిజనంబులం జూచి యిట్లు చతురంబుగా మనకు [3]వలయువాని సంపా దించుటకుఁ బ్రవర్తకులై న యుధిష్ఠిరామాత్య లెవ్వారు వారలందోడ్కొని రండు [4]వారలు ప్రసా[5]ద దానంబున కర్హులని పలుకునవసరంబున నటమున్న పలుదెఱంగులఁ బసులు సేయుచున్న [6]తనపల్లాయనంబువారి[7]లోఁ గలసి మఱువడియున్న కౌరవేశ్వరుం డమ్మాటలు విని [8]యతనికిఁ బొడసూప నిది[9]య సమయంబని సముచిత ప్రకారంబునఁ దన్నెఱింగించుకొని వినయం బునఁ గనిన నతండును సంభ్రమంబునం గాఢాలింగనంబు సేసి కనకాస నంబున నునిచి యింతయు నిమ్మహాత్మ నుద్యోగంబున నయ్యెం గావలయు నని తలంచి విస్మయం బంది నీకెయ్యది యిష్టంబు [10]గోరు మిచ్చెద ననిన గాంధారీ నందనుం[11]డు పరమానందంబునం బొంది యిట్లనియె.

---

6. మతములే నాస్థాన - వీ.శ.ష.స. 7. బియ్యములు కూరగాయలు నెయ్యి పెరుగు – ఉ.వ ; బియ్యమును నేయి పాలును పెరుగుకూర – గ.ఝ.ల. 8. నెయ్యి – పెక్కు ప్రతులు. 9. కాయలును వంటకట్టియల్ ఖాణములును–ల.వ. 10. ఖాణములును – స. కొన్ని ప్రతులు.

94 1. లంబొంపిరి – ఈ.ఖ.బ.ర.ల. 2. దమకు - కొన్ని ప్రతులు. 3. ననురక్తులై వలయు – కొన్ని ప్రతులు. 4. వారలు మత్ప్రసాదం – కొన్ని ప్రతులు. 5. దంబున – కొన్ని ప్రతులు. 6. తనవారిలోపల మరుగు – ర. 7. లోమరు వడి – కొన్ని ప్రతులు ; లోమరుగువడి – కొన్ని ప్రతులు. 8. తానతనికి–వ. 9. యవసరంబని - కొన్ని ప్రతులు. 10. వేడుమనిన గాంధారీ–కొన్ని ప్రతులు. 11. డానందంబునం – కొన్ని ప్రతులు.

95 క. సత్యసరస్వతి వగు[1]మో
చిత్య విశారదము నీదుచి త్తము [2]నియమో
దా త్త్యంబు [3]మెఱయ నాకు న
మాత్యుఁడవై పూని నడుపు మత్తై న్యంబున్.

96 ఆ. తలఁపఁ [1]బాండవులును ధా ర్తరాష్ట్రులు నీకు
[2]నొక్కరూప భ క్తియు క్తిఁ [3]జాల
[4]నీవు నన్ను [5]మాననీయుండు గాఁగ న
నుగ్రహించి తగఁ బరిగ్రహింపు.

97 చ. అనవుడు శల్యుఁ డియ్యకొని యట్టిదకాదె విభేద[1]వృత్తి నా
మనమున లేదు పాండవసమాజము మీరును నొక్కరూప కా
వున నిది లెస్సమాట దగవుం దలపోయఁగ [2]మున్ను ప్రీతిఁ గాం
చిన నిను నెమ్మిఁ గూడుటయ చేయుదు [3]నిట్టుల యెల్లభంగులన్.

98 ఉ. దానఁ గొఱంత లే దభిమతం బిది గాకయుఁ [1]గల్గెనేనియుం
బూనియొనర్తు నన్నఁ గురుపుంగవుఁ డెంతయుఁ [2]బొంగి నీవు స
మ్మానము [3]సేసి నాకిటు లమాత్యుఁడవై న [4]పదంబుకంటె మే
లై నుతి కెక్కు [5]కోర్కి యెటు లారసి [6]చూచిన నొండు గల్గునే.

99 వ. అనిన విని [1]వికచవదనుం డగుచు మద్రేశ్వరుండు.

---

95 1. దౌచిత్య - ఈ.స. 2. నీయోదాత్త్యము–స. వెక్కు ప్రతులు. 3. నెరయ–ఖ.

96 1. పాండుసుతులు – ల. 2. భ క్తి నొక్కరూప పాలనీయులందు మాననీయునాగ నన్ను ననుగ్రహించి తగబరిగ్రహింపవలయు – ఖ.ణ.ల. 3. పాలనీయు నన్ను మాననీయునిగాగ ననుగ్ర - వ. 4. నెయ్యమలర – ఖ.వ. 5. మాననీయుని గాగ - స ; మాననీయుగాగ ననుగ్రహించి తగబరి గ్రహింప వలయు – వ.

97 1. బుద్ధి – స. కొన్ని ప్రతులు. 2. నిన్ను మున్నుగాం-వ ; నన్ను మున్నుగాం-ల. 3. నేనిటు(నె)లెల్ల భంగులన్ – కొన్ని ప్రతులు ; నిట్టులనేక భంగులన్–స.

98 1. నెట్టు లేనియుం - వ. 2. ప్రీతి బొంగిన – వ.స. 3. తోడనా – వ. 4. విధంబు – వి. కొన్ని ప్రతులు ; వరంబు కంటె – న.స. 5. కొర్కు(లె)లిటు – కొన్ని ప్రతులు. 6. చూచినఁ గల్గ నేర్చునే – స. కొన్ని ప్రతులు.

99 1. వికసితవద – కొన్ని ప్రతులు.

100 క. చను[1] నీవు హస్తినగరం
బున కేనును బాండుభూపపుత్త్రులఁ బ్రీతిం
గని యట వత్తు నవశ్యం
బును వారలఁ జూడవలయుఁ బోయెద[2] ననినఁ.

101 ఆ. అట్లుకాక [1]వేగ మటవోయి మరలుండు
వరము మఱవకుండవలయు మిమ్ము
జేరి నెగడువాఁడఁ గారుణ్యమున [2]నిట
యరసి యుండుఁ డనియెఁ గురువిభుండు.

102 వ. అనవుడు.

103 క. దరహాసముతో మ్రదే
శ్వరుఁ డాలింగనము సేసి సందియపడ కీ
వరుగు మని [1]యనుప నాతఁడు
కరిపురికిం జనియె మది వికాస[2]ముఁ బొందన్.

—: శల్యుఁడు పాండవులం జూడ నుపప్లావ్యంబునకు వచ్చుట :—

సం. 5—8—15.

104 వ. [1]అంత శల్యుండు నుపప్లావ్యంబునకుం జని [2]స్కంధావారంబు దటీయం
జొచ్చి ధర్మనందను [3]నివాసంబున కరిగిన నతండు దమ్ములుం దానును
ద్రౌపదీ సుభద్రలు నభిమన్యు ప్రభృతి [4]పుత్త్రివర్గంబును నెదురువచ్చి కృత

---

100 1. మీవు — వ; నీవు హాస్తినా పురమున కేనును బాండు — కొన్ని ప్రతులు; నీవును హాస్తిపురం — ఊ.బ.వ. 2. ననుడున్ — ఇ.ఈ.వ.స.

101 1. యెగుమట - ప. 2. నిట్టులరసి — ఆ.ఏ.ద.

102 1. ఈ వచనము పెక్కు ప్రతులలో లేదు.

వ్వనికిని మానముఁ [2]బ్రాణం,బును దగఁ దక్కించుకొనఁగఁ బోలునె చెపుమా.

281 క. దుర్యోధను [1]నింటం దగు, కార్యమునకు ఖడ్గమునకుఁ గలవాఁడై చా
తుర్యంబు [2]మెఱయు కర్ణుని, యార్యత్వము నెల్లుచున్న యదియే నెమ్మిన్.

282 వ. అనిన విని సంజయుండు సవినయంబుగా [1]నిట్లనుఁ గురురాజు నొద్ద [2]నవి
నీతులు నీతిమంతు[3]లు సత్త్వ సంపన్నులు దురహంకారులు మఱియు వివిధ
[4]ప్రకారులు నయి [5]బెరసియుండుదురు వారొకళ్లొకళ్ల మాటలం బోయెడు
[6]వారు గా[7]రు కావున వారినంత యనం బనిలేదు నా విన్నప[8]ంబు చిత్త
గింపుము.

---

5. రా - కొన్ని ప్రతులు. 6. వృత్తి భూము–కొన్ని ప్రతులు. 7. పొగడుపడునె–ర.

279 1. గలపగా – వ.

280 1. యెట్లును నొవ్వని – అ.వ. 2. ప్రాణము మునుగ దక్కించు - వ.

281 1. పీటందగు - వ. 2. మెరయ గర్ణుని – కొన్ని ప్రతులు.

282 1. నిట్లని యెగురు – కొన్ని ప్రతులు. 2. నవనీతులు – కొన్ని ప్రతులు. 3. లు సత్య – కొన్ని ప్రతులు ; లసత్య వాదులు - వ ; లుగర్వం – ఉ. 4. ప్రకారంబుల బొలసి - వ. 5. బలసి – కొన్ని ప్రతులు. 6. వారు గారట్లు కొన్ని ప్రతులు ; వారట్లు గావున - న. 7. రట్లు కావున – కొన్ని ప్రతులు. 8. బవధరింపుము – ఒక.వ.

283 క. పొం దొందఁగఁ దలఁచితినీ, విందు [1]శిశిరమైన విమల హృదయంబున వా
[2]రందఱకును నేమం బిట, ముందర లేకున్న నేఁడు మొదలుఁగఁ గలుగున్.

284 క. ధృతరాష్ట్ర [1]భూపతికి వృ,ద్ధతకతమునఁ జిత్త మొకవిధము గామి సుతో
ద్ధతి మాన్పఁడ [2]నాఁడు మనఃి, [3]ఋతి పిదపం బుట్టి యిపుడు శాంతుండయ్యెన్.

285 తే. ఇట్టి [1]చందంబు లెల్లను నీవు పుణ్య, చిత్తవృత్తి[2]మై సైఁచినఁ జెల్లి [3]వచ్చు
నీ యజాత శత్రుత్వంబు నిఖిలలోక, విశ్రుతముగాదె ధర్మప్రవీణహృదయ.

286 చ. జగముల నెల్లెడఁ దురిత సంతమసం[1]బు జయింపఁగోరి పొ
ల్పుగఁ బరమేష్ఠి నిల్పిన వెలుంగు మహీసురు లట్టి వారికిం
దగవు ఘటిం[2]ప సత్పురుషదత్తులై [3]చను జీవనంబు లెం
త గుమతులైన మార్తురె పదంపడి యాయువు శ్రీయు నొల్లరే.

287 ఉ. ఒక్కొక చోఁ గడంగి ప్రతి యోధులు మార్కొ[1]ను నప్పు డాత్మలఁ
నెక్కొని మోములం [2]బొడము నెవ్వగ[3]తోడ జనంబు లిట్టియం
దక్కట భీముఁడైన మన యర్జునుఁ డైనను మాద్రి పుత్రులం
దొక్కరుఁడైన నీ పగఱ [4]నుక్కడఁగింపరె [5]యొక్క వ్రేల్మిడిన్.

288 క. [1]వా రొక యాగ్రహవృత్తిం, [2]గూరి యధర్మంబు సేఁతకుం జాలరు దు
ర్వార బలు లయ్యుఁ బాండు కు,మారులు శాంతాత్మ లండ్రు [3]మనుజాధీశా.

---

283 1. కులాభరణ విమల - గ. 2. రందరు సేమంబున నిట – వ.

284 1. భూమిపతి వృద్ధత – ల ; భూమిపతి కంధతమసమున జిత్త – వ. 2. నాడ మనస్కత – స ; నాడు మనస్కత – కొన్ని ప్రతులు ; నాడు విమృశ్యతవిద–గ. 3. ఋతింబుట్టెం బుద్ధి యిపుడు – వ ; ఋతి వితథం బందెవిదప – వ.

285 1. పాపంబు – వ. 2. సైరించిన – ఔ.ద.బ.వ.స ; మై జేసిన – స. 3. వచ్చె– కొన్ని ప్రతులు.

286 1. బణగింప – ఔ.వ. 2. చి – కొన్ని ప్రతులు. 3. తగు – అ ల.

287 1. ని – కొన్ని ప్రతులు. 2 బొదువు – వ.స. 3. తోడిజనంబు లిట్టిచో నక్కట–స. 4. యుక్కడ – కొన్ని ప్రతులు. 5. యందు రెల్లెడన్ – స. కొన్ని ప్రతులు ; చూడ నెల్లెడన్ – స ; యుండ్రు నెల్లెడన్ – కొన్ని ప్రతులు.

288 1. తారొక – వ. 2. గోరి – వ ; గూరియు ధర్మంబు చెడుటకు – స ; పెక్కు ప్రతులు. 3. మహిజను లెల్లన్ – ఉ.శ.ష.స.

289 క. సలువురు దమ్ములు భవదా ప్తులుఁ గృష్ణుఁడు వినుచునుండ భూవర నీకేఁ
గొ[1]లువునను విన్నవింపం, బలుకులు గల వవధరింపు పరిపాటి మెయిన్.[2]

290 చ. అనవుడు వీరె తమ్ములును నాప్తులుఁ గృష్ణుఁడు [1]వీరె తక్కు కొ
ల్వునఁ గలయట్టి సర్వజనులుఁ వినుచుండెదరయ్య నిన్ను నే
మను మని పంచేఁ జెప్ప మదియంతయు [2]నేర్పడ నన్న ధర్మనం
దను గరువంపుఁ బల్కుల విధంబునకున్ మదిలోన [3]నుల్కుచుఁ.

291 ఆ. సంజయుండు గృష్ణు సద్భక్తి నీడించి
పవన[1]పుత్రుఁ బార్థుఁగవల ద్రుపద
తనయు సవినయమునఁ గనుఁగొనిప్రీతిఁ బాం
చాలు మత్స్య ధరణిపాలుఁజూచి.

292 వ. సావధానులరై వినుండని పలికి యుధిష్ఠిరుదెసకు మోడ్పుఁ గేలు[1]నిగిడించి
యిట్లనియె.

293 ఉ. శాంత[1]తఁ బొంది కార్యము దెసఁ ధృతరాష్ట్రమహీశుఁ డాత్మ న
త్యంతముఁ[2]దేటి నన్నిట ప్రియంబునఁ బంచెడునప్డు నాకుఁ దే
[3]రెంతయు వేడ్కదాన [4]వెరవేర్పడఁ జెప్పుచు బన్నఁబంచె ని
ట్లింత ఘటించేఁ బొందు [5]మన మీపదనం దెలివోందఁగాఁదగున్.

---

289 1. లువునగల – – – మదిలోన దల్కుచున్ అని 'ఎ' ప్రతిలో తరువాతి పద్య భాగము కలదు – 2. వ అనిన ధర్మజుం డిట్లనియె – అను అధిక పాఠము 'త' ప్రతిలో గలదు.

290 1. వీడె – స. కొన్ని ప్రతులు. 2. నేర్పున – వ. 3. నల్కుచున్ – స; మెచ్చుచున్ – క.

291 1. తనయు – కొన్ని ప్రతులు.

292 1. మొగిడించి – స; గీలించి – వ; మోడ్చి – ఱ.బ.

293 1. ముబొంది – అ.త.న.వ. 2. దీటు – స. 3. రెంతయుఁ దానయిచ్చి ప్రియ మేర్పడ – స; రెంతయు వేడ్కతోన – వ. 4. ప్రియ మేర్పడ – ఖ.వ.శ ష.స. 5. మనమీ వలనం – స; మనకీ పదనం – స. కొన్ని ప్రతులు; మదినింతటనుం–ఘ.

294 క. చులకని కార్యముసేయం
దలచుఁట మియట్టి [1]సర్వధర్మజ్ఞులు శాం
[2]తులు ననఁబ్రసిద్ధులగు పె
ద్దలకుం దగవగునె యెవ్విధంబునఁ [3]జూడన్.

295 ఆ. మడుఁగుఁజీరయందు మసిదాఁకినట్లు[1]మి
సత్కులమునఁ గల్మషంబు గౌర
వేంద్రుకతనఁ [2]బొందె నింతయుఁ బాపంగ
నీవనేర్తు [3]కార్య నిపుణహృదయ.

296 చ. అఖిల జనక్షయం [1]బయి జయాపజయంబులు రెండుసుం దుదిన్
సుఖములు గాసి యీపనికిఁ జొత్తురె యుత్తము లట్లుగాక యీ
నిఖిలసుఖంబు లేమిటికి నీవని వృద్ధజనంబు బాల్యుర
సఖులను బంధులన్ గురులఁ [2]జంపితయేని దయాపయోనిధీ.

297 ఉ. పెట్టనికోట [1]నీకు హరి భీముఁడు నర్జునుఁడున్ [2]రణంబునం
దొట్టినమంట లాకొలఁది యోధుల సాత్యకియున్ విరాటుఁడుం
జుట్టపు[3]మేరు వుగ్ర[4]రణ శోభితుఁ డీద్రుపదుండు [5]నిన్ను ని
ట్ట ట్టనవచ్చునే సురులకైనను నొల్లవు గాక చివ్వకున్.

298 వ. మటియు నక్కడ.

---

294 1. ధర్మతత్వజ్ఞులు – అ. 2. తులు సుప్రసిద్ధులగు – ర.వ ; తులనం బ్రసిద్ధు–వీ.
3. దలఁపన్ – ఈ.వ.స.

295 1. భవత్కులమున గౌరవాధి నాథుకతన కల్మషంబు గల్గెను చెడబాప – వ.
2. గల్గె – కొన్ని ప్రతులు. 3. ధర్మనిపుణ – స. కొన్ని ప్రతులు ; కార్యనిపుణ
ధుర్య – డ.ద.వ.

296 1. బును – కొన్ని ప్రతులు ; బగు – ఒ.ఖ.త.న.ల. 2. జంపుద యేని – స ;
జంపితి వేని – కొన్ని ప్రతులు.

297 1. కృష్ణుడును – వ ; గాదెహరి – ఐ.మ. 2. దురంబునన్ – వ. 3. మేర
యుగ్ర – వి.శ.ష. 4. సుత – స. కొన్ని ప్రతులు ; రణ కోవిదు – వ.స.
5. నుండ – కొన్ని ప్రతులు ; గల్గ – వ.

298 1. ఈ పదనము పెక్కు ప్రతులలో లేదు ; అని మరియును – ఔ.మ.

299 ఉ. ద్రోణుఁడు భీష్ముఁడుం గృపుఁడు దో్ణసుతుండును [1]గర్ణశల్యులుం
బ్రాణము లా సుయోధనుని పాలివయంద్రు నిజానుజన్ముల
క్షీణపరాక్రముల్ [2]సుతులజేయులు బాహ్లికసోమదత్తులా
స్థాణునకైన నోడరు వశంబె జయింపఁగ [3]వారినేరికిన్.

300 ఆ. అధిపయిట్టి మీకు ననోన్య కలహంబు
నాకుఁజూడ మేలనంగరాదు
రెండు పక్షములకుఁ బ్రియము హితంబును
నాత్మఁ గోరువారి నడిగి చూడు.

301 వ. అని పలికి సూతనందనుండు గొలువు గలయం గనుం[1]గొని.

302 ఉ. మ్రొక్కెద వాసుదేవునకు [1]మోడ్చెదఁ జేతులు సవ్యసాచికిం
[2]దక్కటి మిత్ర బాంధవ హిత ప్రియ మంత్రి వయస్య కోటికిన్
[3]స్రుక్కుచు విన్నపించెద నసూయలు దక్కఁ యనుజ్ఞ సేయుఁ డీ
యిక్కరుణాకరున్ శరణమేనిదె వేఁడెదఁ గ్రోధశాంతికిన్.

303 వ. అనుచుం బ్రణామ పూర్వకంబుగాఁ బాండవాగ్రజు వదనంబునం జూడ్కి
నిలిపి దేవా యుపశమించుట [1]లెస్స [2]యిమ్మెయికిం గురుపితా మహుండును
సంతసిల్లు నాతనికి [3]మతం బయిన తెఱంగు సర్వలోక సమ్మతం బగు నన
విని ధర్మనంద[4]నుం డిట్లనియె.

304 ఉ. నెయ్యము [1]దప్ప నొం డొకటి నీ చెవి సోఁకెనె నాదు పల్కులం
[2]దియ్యెడ సంజయా యనికి నెమ్మెయి [3]నల్కదు నీవు మాకుఁ దాఁ

---

299 1. శల్య కర్ణులున్ – కొన్ని ప్రతులు. 2. గలర జేయుట – వ.స. 3. నెట్టి వారికిన్ – ఈ.ర.

301 1. గొని యిట్లనియె – జౌ.ఖ.ద.వ.

302 1. మోడ్పు ఘటించెద సవ్య – అ. 2. దక్కన – ర.వ. 3. స్రుక్కుక – ఐ.

303 1. గడు లెస్స – వ. 2. యిమ్మెయింగురు – ఆ.ఎ.ఐ.ఖ.న.ర.స. 3. నను మతం – పెక్కు ప్రతులు; సమ్మతం – ఆ.ర; నుచితం – క.వ. 4. నుండతని కిట్లనియె – కొన్ని ప్రతులు; నుండు సంజయున కిట్లనియె – కొన్ని పఠితులు.

304 1. దక్కయెం – వ; దక్కయెం – ఘ. 2. దెయ్యెడ – గ.ఐ.వ. 3. నుల్కదుమీరు వారితో మాకుగా – స; నల్కదు మాకు వారితో – జౌ.పీ.ష; నల్గి(ల్కఁ)

గయ్యము దక్కి [4]మన్కి తగు కార్యము గాదొకొ పోరితంబు లే
కయ్యెడు [5]నర్థసిద్ధి వెడఁ గైనను నొల్లక యొండు సేయునే.

305 క. జనులకు నెల్లను [1]బథ్యము, లనఁగా ధర్మానుగతము [2]లగునటఁ బొగడం
జనుపనులు సేయు భీమా,ర్జునులే దుష్కర్మమునకు రోయని వారల్.

306 క. మది సుఖము గోరి దుఃఖం, బొదవం గల కార్యములకు నుత్సాహము సే
యుదు [1]రొప్పని తృష్ణం బడి, చదు[2]రేమియు లేనియట్టి జను లాతురులై.

307 ఆ. యోగ్య [1]తృష్ణదారు లుచితంపుఁ గొలదిఁమై
[2]నడచినట్టి వారు బెడిదములకు
[3]నంత సొత్తు రెట్లు సంతాప[4]కారుల
కాక [5]పెనఁకువలు సుఖంబు లగునె.

308 వ. [1]భోగంబులు [2]వలదా యని తలంతు మేని.

309 తే. వస్త్ర మాల్యాను లేపనావసర[1]ములును
జతుర తూర్యత్ర[2]యంబుల సమయ[3]ములును
నేము వెలిగాఁగ మా తండ్రి [4]కించు నెట్లు
పుత్రులన వట్టి మమ్మేల పోవఁ ద్రోచు.

డుమాకు వారితో – ఖ న.ర.శ. 4. యున్కి – వ. 5. సర్వసిద్ధి–మ ; నర్థభంగి–క

305 1. దథ్యము – వ ; దథ్యంబనగ – య. 2. లనుచుంబొగ – ఒ.క.వ ; లనగా బొగ – శ.ష.

306 1. రింపని – వ. 2. రెలమియు – ఎ.

307 1. తృష్ణ దగిలి యుచితంపు బోడిమై – స ; తృష్ణ దగిలి యుచితంబు – వీ.శ.ష; తృష్ణదారు నుచితంబు కొలదిమై – ర ; తృష్ణతానుచి – పెక్కు ప్రతులు ; తృష్ణమానియుచి – వ. 2. నడచు చుండు – కొన్ని ప్రతులు ; నడచు నట్టి – కొన్ని ప్రతులు ; నెగడు నట్టి – ఏ. 3. సంతసింతు రెట్లు – ఏ.ణ. 4. కారులు గాన – ల ; కరములు – కొన్ని ప్రతులు. 5. పెనకువల సుఖంబు గలదె – స.

308 1. ఈ వచనము 'ర' ప్రతిలో లేదు. 2. వలవదా – ఔ.వ.

309 1. ములను – శ.ష.స. పెక్కు ప్రతులు. 2. యోచితసమ–ఐ. 3. ములను–పెక్కు ప్రతులు. 4. యిచ్చు నెట్లు – వ.వీ.శ.ష.స. కొన్ని ప్రతులు ; కిచ్చునెట్లు – పెక్కు ప్రతులు.

310 వ. అయినను [1]నొకమాట నెవ్వెద సమచిత్తుఁడవై విసుమని [2]యిట్లనియె.

311 క. [1]తానైన నపుడు వక్రుం, డై నీతిపథంబు విడిచె నక్కట పతి మ
మ్మైనను జక్కని తెరువునఁ, [2]బూని నడవుఁ డనుచు నిపుడు బుద్ధులు నెవ్వెన్.

312 క. ఎదిరిం దమ యట్టుల కా
మదిఁ దలఁచినఁ బొసఁగుఁ గాక మాకుం [1]గుడు మిం
డిదె [2]మీరు వ్రక్కఁ గొనుఁ డని
చదు [3]రడిచిన [4]మనసు పొందు చక్కం బడునే.

313 వ. [1]అని చూపి చెప్పి వెండియు.

314 ఉ. సంపద దక్కియుండఁగ నశక్తు [1]లనం జను మమ్ముఁ బిల్చి పూ
జింపఁ[2]గ నంత బేలె పతి నెవ్వెడు వారల బుద్ధి నాఁడ [3]మ
న్నింపఁడ యింక నేల యగు నీ వడియాసల వచ్చి [4]రి త్తగా
[5]రింపక మాను మాతని చరిత్రము [6]నీకును [7]మాకు వింతయే

215 క. తగు మాట లాంబికేయుం
డగునని కైకొనునె యెన్నఁ డైనను గొడుకుఁ
మగఁటిమి గలఁ డనియెడు [1]న
మ్మిగఁ జూచుచు నుండు విషము మింగిన యేనిన్.

---

310 1. నొక్కటి చెవ్వెద – కొన్ని ప్రతులు. 2. పలికి యిట్ల – క.ఝు.బ.వ.

311 1. తానైన బుత్రునకు వశుడై – వ.స. 2. బోనిమ్మని(యి)నిపుడు నాకు బుద్ధులు చెవ్వెన్ – వ.

312 1. గుడమిం – స. 1. మీకు – క.డ.మ.స; మీరుమక్క – ఘ; మీరునూక – ఝు. 3. రాడిన – ర.ల.వ; రడచిన – కొన్ని ప్రతులు. 4. మనసు కుందు–అ.స; మనము పొందు – స; మనసు పొసగి – వ; మనసు కందు – ఒ.వ.

313 1. ఈ వచనము కొన్ని ప్రతులలో లేదు. అని నిరూపించి వెండియు – వ.

314 1. లమంచును – ఎ; లనందగు – వ.స. 1. నతండు – ఖ.న.బ.వ.వీ.శ.ష.స. 3. మన్నింపక – వ; మన్నింపడె – బ.మ.ర.ష. 4. యింత – వ; తింత–మ; రిత్తవా – ఖ. 5. రింపకు – వీ; రింపగ – ఖ. 6. మీకును - కొన్ని ప్రతులు. 7. నాకు – కొన్ని ప్రతులు.

315 1. నెమ్మిగ – వ.స. కొన్ని ప్రతులు.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No

316 క. జూదపు సిరి యాసపడం, గా దని విదురుండు సెప్పఁగా నప్పుడు క
ర్ణాదుల పలుకు[1]లు విని, పతి యాదరణము సేయ[2]కున్న నంతన తీరున్.

317 క. ధృతరాష్ట్రుఁ డిటమీఁదను
సుతులను శకునియును సూత [1]సుతుఁడును [2]దను వే
గతి నడపించిరి వారల
మతమ యనుష్ఠించుఁ గాక మరలం బడునే.

318 క. కార్యము తెఱఁ గిట్టిది నీ, వార్య చరితమునకుఁ జొచ్చి యాడెదు నీ కా
దుర్యోధను [1]నవినయ మని, వార్యం బని [2]యెఱుఁగ రామి వలనో వేడఁగో.

319 క. చక్రధరు లెక్కగొనఁడు ప, రాక్రమ నిధి యర్జునునకు రాధే[1]య భుజా
విక్రమ మెదురుగఁ గొని ని, ర్వక్రముఁ జేసికొనువాఁడు రాజ్యం బెల్లన్.

320 వ. అని పలికి వెడవెడ యలుక వొడమిన మఱియు నిట్లనియె.

321 శా. చాపాచార్యుఁడు భీష్ముఁడుం గృపుఁడు నశ్వత్థామయుం గర్ణుఁడున్
భూపశ్రేష్ఠుఁడు [1]దారు మున్నెరుఁగరే [2]పోరెట్లుఁ గయ్యంబు లా
శాపాళంబులు [3]చుట్టలావెఱిఁగియుం జావేఁడి మార్కొందు రిం
తేపో తమ్ముఁ గపిధ్వజప్రభల [4]యంధీభూతులం జేయవే.

322 క. మునుమమ్ముఁ బొగడి పదపడి
యని [1]వారల గెలువ నరిదియని [2]పొత్తుగఁ జె
ప్పిన[3]మాటకు నే నొడఁబడ
వినుసంజయ పటుపాత[4]వృత్తి విడువుమీ.

---

316 1. వినకపతి – వ. 2. డయ్యెనంతన – న.ప.ర ; కున్న యంతన తీఱెన్–ఎ.ఐ.స.

317 1. సూనుండునునే – పెక్కు ప్రతులు. 2. మతినేగతి నడిపించిరి – వ.

318 1. దుర్ణయమని – అ.మ.వ. 2. యెరుకరామి – వ ; యెరుగరాని – ర.

319 1. యు – పెక్కు ప్రతులు.

321 1. దాను మున్నెరుగడే – చ.స. 2. పోరెట్లు – ల వ.స. 3. తమ్ముజుట్టి దిగువన్ జాలెడి – మ.ర ; ముట్టలావె – వ ; చుట్టిలా వెఱుగమిం – పెక్కు ప్రతులు; సుట్టిరా నెరుగమిం – క. 4. మందీ భూతులం – ఖ.న.

322 1. వారిం (నీ) – కొన్ని ప్రతులు ; వారల గెలుచుటరిది – వ.శ. 2. పొందుగ– ఐ.ఓ.త.మ.వ. 3. నీ మాటకు నొడంబడు – ఖ.గ.న.ల. 4. వృత్తికవిడుమా–స.

323 స్రగ్ధర. గాండీవజ్యారవం బుత్కటమయి చెలుచం గ్రమ్మినన్ భీముబాహో
దండం బేపారి శుంభద్గ[1]ద జడియుచు రౌద్రంబుగాఁ [2]దోఁచినఁ వే
దండద్వాంద్వంబు మాడ్కిం [3]దటిమి కవలు మాద్యద్గతిం దాఁకినం [4]జా
కుండం [5]బోకుండఁ గౌరవ్యులకు వశమె [6]బిట్టల్కి మూర్ఛిల్లకుండన్.

324 వ.. [1]కావున.

325 చ. రణముల [1]వారలఁ గెలువ రాదను[2]పల్కి లటుండ నిమ్మి స
ద్గుణుఁడవు నీవు [3]వచ్చితి ప్రకోపశమంబుగఁబల్కి తింక సై
రణ దగఁ జేయువారము పరాభవ[4]మొందియు [5]మున్ను వారి దు
ర్గుణములు సైఁచు [6]టీవు నొకకొంత యెఱుంగు[7]దు వింతయేటికిన్.

326 ఉ. ఇంకను నట్లకాఁ దలఁపు మేమొకకీడునకుం దొడంగ మా
శంకలు దక్కి మయ్య కువిచారము గల్గిన యేని బాంధవం
బంకుర [1]మొత్తమావలన నక్కటికం బొలయంగ మమ్మి నే
[2]వంకకుఁ బోవనీక గరువంబు [3]జగంబు ప్రశంస సేయఁగన్.

327 క. [1]రండని పిలువఁబనిచి పా
లిండని కొడుకులకుఁ జెప్పి యిందఁ్రప్రస్థం
బొందెను వేఱొక పట్టణ
మొండెను మా[2]కిచ్చి యనుచు టుచితమకాదే.

---

323 1. తిమిడియుచు – వ ; తిజడియుచు – ఉ. 2. దాకినన్ – క.వ ; ద్రోచినన్ – ఖ.డ.న.య. 3. దరమిడి గవలు ద్యద్గతిం – స. 4. రాకుండం – వ. 5. గానింక – మ. 6. బెట్టుల్కి – య ; బెక్కొల్కి – ఝ.

324 1. కావున – కొన్ని ప్రతులలో లేదు.

325 1. వారిగెల్వ గనురాదను – వ. 2. పల్కటు లుండ – ఖ.ర్ల ; మాటలటుండ–వ; మాటటులుండ – వ. 3. వచ్చిటు – ఖ.న.ప ; వచ్చినాడ విటుకోప – వ. 4. మూదియు – ద.వ. 5. మున్న – స. 6. దీవు – ఖ.బ. 7. దయింత – ఒ.క.స.

326 1. మొత్తు – స ; మొప్పగావలయు – వ ; మెత్త – ఖ.ప.య.వ. 2. వంకకు ప్రాలనీక – వ స ; వంకకు బోకయుండ – వ. 3. జనంబు – ఖ.వ.

327 1. రండనుచు బిలిచి మముబాలిం – బ.వ. 1. కిచ్చియునుచు – స. కొన్ని ప్రతులు; కిప్పుడిచ్చు టుచితమ – డ.వ.

328 ఉ. నావిని సంజయుండు నరనాథున కిట్లను [1]నెట్టి తప్పులుం
బోవఁగఁ [2]బ్రోచి తాలిమియ పూనుదుగావున నిన్నిమాట లి
ట్లీవు వినంగ నాడియును నేఁదనివో[3]వక విన్నవించెదఁ
[4]నీవిభవం బహింసయు ననింద్య చరిత్రమకాక [5]యన్యమే.

329 క. పాలిక కారవులు దు
శ్శీలతఁ జెడఁ దలఁచి రేనిఁ జెప్పెద రుధిరా
[1]భీలాన్నంబున కంచెను
మేలగు భిక్షాన్నమైన మీనడివడికిన్.

330 వ. [1]అది యెట్లంచేని.

331 సీ. రాజసూయ మహోధ్వ[1]రం బట్లు[2]నడిపి
సద్ద్విజులకు [3]సురలకుఁదృప్తిఁ జేసి
శాంతియు దాంతియు సకలలోకంబు[4]లఁ
బొగడొంద బ్రదికిన పుణ్యమూర్తి
విట్టి నీచరితం[5]బు హింసాకళంకితమగు
[6]నెంత[7]యెప్పుడు నదియుఁగాక
దుర్ణయవృత్తి దుర్ధ్యాతంబు [8]పుట్టించి
యంతలు సేసినయట్టివారి

---

328 1. నెల్ల తప్పులున్ – కొన్ని ప్రతులు ; నేతలంపులం – ఇ.ర. 1. జూచితా-య. 3. వగ – వ. 4. నీవచనంబు సత్యనింద్య చరిత్రముగాక యల్పమే – ఖ.న.వ. 5. యల్పమే – స. కొన్ని ప్రతులు ; యుక్తమే – ఘ.బ.వ ; వ్యర్థమే – ఉ.ఎ. ఓ.ఔ.ఝు.మ ; వింతయే – కత.వ.

329 1. భీలాన్నముదిమ కంచెను మేలగు – వ ; భీలాన్నము కంచెను గడు – కొన్ని ప్రతులు.

330 1. ఈ వచనము 'ల' ప్రతిలో లేదు.

331 1. రంబొనరించిన–ఝు. 2. నలిపి–కొన్ని ప్రతులు. 3. బహుధన తృప్తి–ఝు. మునులకు–ర. 4. లుపొగడంగ–వ ష ; లఁబొగడొంద జేసిన–స. 5. బహింసాకళంకిత–వ. వీ.స. 6. నంత–కొన్ని ప్రతులు. 7. యెప్పెడు–స. కొన్ని ప్రతులు. 8. ప్రకటించి–స.

తే. నేలగర్వంబు సెల్లంగ నిచ్చిజగము
[9]చేతఁదిట్టులు వడునట్లు సేసిపోయి
తేలయడవుల నిమ్మొయి నిడుమగుడిచి
తేల [10]తాల్మియ ధనముగా నింతవడితి.

332 క. తుదిఁబోయి కూర్మిరకర్మా
స్పదమగు [1]తెఱఁగున[2]కుఁ జొచ్చి బంధుల [3]గురులన్
[4]వెదకి వధియించు సౌఖ్యం
బదియేటికి నార్యవింద్య మస్థిరమరయన్.

333 తే. అల్పులకు మిగ్గిం[1]జేదై హాలహాలము
భంగిఁ బొంగెడు కోపంబు మిగ్గింగికొనఁగ
నీలగళు నెన్ని [2]నిన్నెన్నఁ బోలునట్టి
నీవు [3]సాలినఁగా కేల నెగడుఁబేరు.

334 చ. ఆనవుడుఁ బాండురాజతనయాగ్రణి సంజయు మోముఁజూచి యి
ట్లను నదియెల్ల నీపలికినట్టిద ధర్మ్మవు లట్ల [1]యుండి బో
ధను లరయంగ వచ్చిన నధర్మ్మములై చెడుఁ గొన్ని ధర్మ్మవ
ర్తనములు గాకతోఁచి తుదిధర్మ్ములై చనుఁ గొన్ని [2]కర్మ్ములే.

335 వ. కావున [1]నన్ను దూఱఁతలం[2]చితేని నాచేయునది [3]ధర్మ్మంబధర్మ్మంబని నిరూ
పించి మఱీదూఱుము కోపంబు నివారింపం దగు నహింసయ యుత్తమ

---

9. చేత బ్రువ్వంగఁ బడునట్లు – స ; చేత నిందింప బడునట్లు – ఝు. 10. తొడవుగా – ఖ.న.ప.వ.

332 1. విధమున జరించి – ఒ.వ.స. 2. కుఁదొడగి – స. కొన్ని ప్రతులు ; కుఁగడగి– కొన్ని ప్రతులు ; కుదొడరి – ఘు.ఝు.మ.స ; దొడంగి – కొన్ని ప్రతులు. 3. నెల్లన్ – ఒ.క వ. 4. వధియించి పడయు సౌఖ్యం – వ.

333 1. జేదగు – ఝు.ర ; బెల్లైన – వ.స ; ప్రేగైన – వ. 2. యెన్నంగ బోలు–స. కొన్ని ప్రతులు ; యెన్నినఁబోలు – స. కొన్ని ప్రతులు. 3. సైచిన – వ.

334 1. తోచి – ఝు.వ. 2. ధర్మ్ముల్ – స. కొన్ని ప్రతులు ; కర్మ్ములు – స.

335 1. నీవునన్ను–కొన్ని ప్రతులు. 2. చెదేని–ఒ.ఖ.న.ర. 3. యధర్మ్మంబని నిరూ – స.

ధర్మం బగునట్లయినను వంశదూషకులును లోకకంటకులునునగు పాపాత్ముల నిర్మూలంబుగాఁ [4]జెఱచుట ధర్మంబని [5]పెద్దలచేత విందు మదియట్లుండె సంగ్రామంబు రాజులకు [6]ధర్మంబవుంగా దని నీవచెప్పు మట్లుంగాక [7]యిది కర్తవ్యం బిది యకర్తవ్యంబని [8]మనలశాసింప వాసుదేవుండు గలండు మన కీవితర్కం బేటికినితండు ధర్మాధర్మవిదులకు గురుండు గార్యాకార్యనిరూప కులకు శిక్షకుం డుచితానుచితజ్ఞులకుఁ బ్ర[9]దర్శకుం డితనిపంపునం గాదె యదుభోజాంధక వృష్ణిసంజయకేకయ ప్రభృతి భూపతిప్రకరంబు ప్రశస్త పథంబునం బ్రవర్తిల్లు మన్నయది విశేషించి మాకు నితని బుద్ధియ సమస్త పురుషార్థమ్ములకు మూలం బగుట నితనివచనం [10]బవశ్యంబు నలంఘనీయం బనిన విని జనార్దనుండు సంజయున కిట్లనియె.

336 ఉ. పాండుతనూజకోటికి శుభం [1]బెడఁగోరుదు [2]నెప్డునాంబికే
యుండును బుత్ర[3]పౌత్ర మహిమోజ్జ్వలుఁ డక్కటచేటు మేలెయం
చుండుదునట్లఁ [4]గాక తెలివొంది యతండిట [5]వీరిదేర్పఁగా
నిండుమనంబుతోఁ బనిచె [6]నిన్నని దీనికిఁ బ్రీతిఁ బొందితిన్.

337 ఆ. నీవు నుచితవృత్తి నెయ్యంబు ధర్మంబు
వినయ మొప్పఁదెలిపి పిరుశాంతిఁ
బొందునట్టి భంగి [1]పొసఁగఁ బల్కుటయును
[2]నాకు సమ్మదం బొనర్చెనిపుడు.

కొన్ని ప్రతులు. 4. జేయుట(పరమ)ధర్మం – ఖ.ర.వ. 5. పెద్దలుచెప్ప – వ ; పెద్దల వలన – ఔ ; పెద్దలచేత వినంబడు – ఎ.ఓ. 6. గర్తవ్యంబు – వ ; నర్హం – ఖ.వ. 7. కర్తవ్యంబిది యని మనల – స. 8. యనుమానింప కమనల–ఖ.న.ల. 9. వర్త – ఖ.మ.వ. 10. బుల వశ్యంబు నలంఘనీయం – బ.ను ల.వీ ; బవశ్యంబ లంఘనీయం – ర.వ.

336 1. బులుగోరు – వ. 2. నేను – స. 3. మిత్ర – ప.మ.వ. 4. గాన దెలి వొంది – బ ల.వీ. 5. వీరిఁ దీర్పగా – స. కొన్ని ప్రతులు ; వీరి దెల్పగా – స. 6. నిన్నును – ఝ ; నిన్న నినేవిని ప్రీతి – వ.

337 1. పొసగంగ బల్కుట నాకు – ఇ.ఖ.ర.వ. 2. దగగనాకు సమ్మదం బొనర్చె-వ.స.

338 ఆ. అనఘ [1]యిట్టు [2]లంతయును దలఁపంగడు
నెనసి[3]నట్టు లుండెనేనివించె
పాండవాగ్రజన్మఫలుకులచందంబు
సూడ సంధిలేనిచొప్పు దోఁచె.

339 క. అది యట్టిదసంధానము
దుదినెమ్మెయిఁ [1]గల్గునెట్లు దుర్యోధనుఁడు
న్మదుఁడు ధృతరాష్ట్ర భూవిభు
హృద[2]యంబు తెఱంగుగొంత యెఱుఁగుదుముగదా.

340 క. ఆరాజు సేయునెయ్యము, [1]గారామును జెప్పె దీవుగడుఁ దీపులుగా
వీరు దమపాలు వడయక, నేరిమి మాటల[2]న తీరనేర్తురె చెపుమా.

341 ఉ. వీరలు పెద్దద్రవ్య [1]కొకవెంట నొడంబడి [2]తేటిశాంతులై
కారవకోటిఁ గూడి మనఁగా [3]మదిఁగోరుట పెంపుఁ దాల్మియుం
గారుణికత్వముం దగవుగాదె జగంబున [4]పాడిఁ దండ్రిపా
లీరని తెంపుసేసి పయినెత్తిన [5]నెత్తిరి గాక ద్రోహమే.

342 క. విను మవమానము పడియి
ట్లునికిఁ బడయు [1]పొగడుకంటె నుజ్జ్వలులై మా
ర్కొనిన నదిలెస్స [2]యెట్లయి
నను వీరికిఁ [3]బోటుమేలు నాకుంజూడన్.

---

338 1. యిప్పు డీవునంతయు దెలుపంగ – ర ; యిట్టి వింత – ఖ.న. 2. లింత–ఙ.ఙ. క.చ ; లిన్నియును – బ ; లెంతయును – య. 3. నట్టులుండె నిపుడువించె–ఖ; నట్లయుండె నేనియిపుడ – ఙ.

339 1. గల్గ నేర్చు – వ.స ; గలుగునట్లు – ఆ.క.ల.న. 2. యంబున తెరగు – వ ; యంబు తెరంగొకింత – వ.

340 1. గారవమును – కొన్ని ప్రతులు ; గారవమున జెప్పి – ఖ.బ.వీ. 2. నదీర–వా; నీతీర – య ; కుఁదేఱు, కుఁదీర – స.

341 1. రొక – య.ల.వ.స ; 2. శాంత చిత్తులై – కొన్ని ప్రతులు. 3. మదిఁ దేఱుట – స ; దుది దేరుట – ర.వ. 4. మాకుఁదండ్రి – స. 5. నెత్తిరకాక – ఖ.

342 1. పొగడు – వా. కొన్ని ప్రతులు ; పొగడు – కొన్ని ప్రతులు. 2. యేదయి నను – ఖ ; చేఁజెనను – వ. 3. బోరు – ఘ.

343 వ. సంగ్రామంబు రాజులకు ధర్మంబవుం గాదని నీవ చెప్పుమని యుధిష్ఠిరుండు నిన్నడిగెఁ గదా ద్విజాతులకు యజనయాజనాది కర్మకరణ విభాగంబు ధర్మ [1]శాస్త్రాచార్యులు విధించునప్పుడు రాజు లిచ్చువారు గాన వేఁడుకొను వారు గారని చెప్పుట సకలలోక ప్రసిద్ధంబు సర్వవర్ణాశ్రమ ధర్మపరిపాలనంబు సేయునట్టి రాజులు [2]దార నిజధర్మంబు వదలుదురా యదియునుం గాక పాడితోడి [3]యార్జనంబునం దమకుఁగలకలిమి యనుభవించుచు సత్ప థంబున నడచుచుండఁ దమ్ములరన్యాయంబు [4]సేసిన యప్పటికిం గదా [5]యాశస్త్రాస్త్ర [6]ధర్మంబు లింద్రాదులగు పెద్దలు గావించిరి నీచెప్పెడి ధర్మంబులు గౌరవులకుం జెప్పవలవదా వారలుగదా మీఁదెఱుంగక కొఱఁ తనుఱుకులై చెడుతెరువునం బోయెదువారని పలికి మఱియు నిట్లనియె.

344 క. నెట్టనసభలో [1]వేవుర
కట్టెదుర నరాతితనము గాకెంతయు వా
రెట్టితులువలో ద్రౌపది
[2]నట్టుల పఱిచెడిదె జూదమాడరె యెందున్.

345 వ. [1]అనవుడు సంజయుండు దేవా నీచిత్తంబున నిడి దీని నింత గొనియాడినఁ గర్జం బొడగూడునే యనిన వాసుదేవుండిట్లనియె.

346 ఉ. అత్తటి భీష్మముఖ్యులగు నచ్చటి వృద్ధజనంబు లెల్ల నో
[1]రెత్తక యూరకుండిరి మహీశ్వరుచిత్త మెఱుంగకున్కిఁ దా
నొత్తి కుమారులం గినియ నోపఁడ [2]యక్కట మాన్పఁగన్న నా
చిత్తమ కాదు లోకముల చిత్తములెల్లను సంతసింపవే.

---

343 1. శాస్త్రంబులు - వ. 2. నిజ ధర్మం — ఖ.ర.వ. 3. వంబునం — మ.వ.స. 4. సేయు నప్పటి — ఖ. 5. యీ సర్వవర్ణాశ్రమ ధర్మ పరిపాలనంబు చేయు శస్త్రాస్త్రంబు లింద్రాదులగు — స. 6. కర్మంబు — స; వర్మంబు - ఖ.మ.వ.

344 1. నేవుర — ఖ.య.ర.ల.స. 2. నట్టులు పఱిచెడిదె జూద — న.వ.స; నట్టు పఱిచి రొరులు జూద — శ.ష.స.

345 1. అనిన విని — కొన్ని ప్రతులు.

346 1. రెత్తగ లేక యుండిరి మహేశ్వరు డూరక యున్కి జేసితా — వ. 2. యక్కడ- ఖ.న; యప్పుడు — వ.

347 ఉ. [1]తిట్టులఁబోయి యకొ్కలువు తేఁకువవారలలోని కింతిఁ దా
నట్టులు దుస్ననేనుఁ డదయాకృతి ముందల వట్టియూడ్వఁగా
నెట్టుసహించె మామ సతియేడ్పు లెలుంగున కెట్టులోర్చె నీ
పట్టున నేమ మారయఁగఁ బంచుట కెట్టు[2]లు నేర్చెఁ గ్రిమ్మరన్.

348 చ. ఇది దగదంచు నడ్డపడు నింతకు నేరక సభ్యులందఱున్
మది [1]మరగొన్న యట్టియెడ మానినికిందనుఁ దానకాచికో
లొదవిన దానఁ జేసి సభ[2]నొచ్చెము దక్కినఁ బాండునందనుల్
బ్రదికిరి[3]గాక యయ్యెడరు [4]రాజకుమారుల [5]కోర్చునట్టిదే.

349 వ. సంజయా వినవే యప్పుడు సభాసదులకుఁ గర్ణశూలంబు లగునట్లుగాఁ
గర్ణుండు.

350 క. లే రిచట మగలు నీకును, వీరలు జూచమున నోడి విడిచిరి నిన్నున్
వారిజలోచన [1]నీపైఁ, గూరిమి గలమగని [2]వెదకికొను మొరు ననఁ డే.

351 క. నరునకు నది వాఙ్మయమగు, శరమై హృదయంబు నాఁటి చలియింపక దు
ర్భర వేదనఁ జేయంగాఁ, జిరకాలము దచ్చికిత్స సేసెనె చెపుమా.

352 వ. మఱియు దుశ్శాసనుండు వీర [1]లందఱును గొడ్డువోయిన [2]వారలు పౌరు
షంబు గల మానిసి యిం దెవ్వం డనియె నతని చెప్పినట్ల పెద్దగాలం బేని
వీరల గొడ్డువోయిరి గాక వీరి దెస వారికి నేమి ఫలించె వెండియుఁ దత్సమ
యంబునఁ బుట్టిన మాట లుగ్గడించునట్టివి గా వీసంధికార్యం బత్యంత
దుర్ఘటంబు దీని ఘటియింపం జేయుట యశక్యం బని తలంచెద నయినను.

---

347 1. తిట్టుల కోర్చి – ర. 2. లోనర్చె – స.

348 1. మరుగొన్న – మ.ర. ; మదినున్న - వీ ; నరగొన్న – వ. 2. నొవ్వమి-వ.
3. గాక – కొన్ని ప్రతులు ; గాన – వా. కొన్ని ప్రతులు. 4. రాచ కొమాళ్లకు
నోర్వ – ఘ.వ. 5. కోర్వ వచ్చునే – క.స.

350 1. నీకుం గూరిమి – కొన్ని ప్రతులు. 2. నేరికొను - కొన్ని ప్రతులు.

352 1. లిందరు – కొన్ని ప్రతులు. 2. వారు పేరు – కొన్ని ప్రతులు.

353 సీ. పాండవేయులఁ దగం బ్రార్థించి యందుల [1]కక్కట యేనైన నరుగుదెంచి
[2]కౌరవులకు బుద్ధిగాఁ జెప్పి [3]రాజ్యంబు పాలుసేసిన మృత్యుపాశములకుఁ
దప్పరే [4]వారలు దగవును నేర్పును నామీఁద నిలుచుట నాకుఁ గీడె
నన్ను మన్నింతు రన్యాయంబు సొరని నా మాటకుఁ [5]దా రొడఁబాటులేక

తే. యుండుదురె [6]కేరడము లాడుచుండిరేనిఁ
[7]గవియు పాండవ బాణాగ్ని గాదు సువ్వె
తమ్ముఁ దమ లోభ మను చిచ్చు దరికొనంగఁ
[8]దెగినవారయి పోదు రింతియ తలంప.

354 వ. అని పలికి వెండియు నిట్లనియె.

355 ఆ. [1]రోషమయ మహాతరువు సుయోధనుఁ డురు
స్కంధ మందులోనఁ గర్ణుఁ [2]డలరుఁ
గొమ్మ సౌబలుండు [3]గుసుమ ఫలములు దు
శ్శాసనుండు మూలశక్తి తండ్రి.

356 ఆ. ధర్మజుండు ధర్మతరు వర్జునుఁడు ఘన
స్కంధ మనిల సుతుఁడు శాఖ కవలు
పుష్పఫలము లేను భూసురులును వేద
ములుఁ దదీయమైన మూలచయము.

357 క. ఈ రెంటియందు [1]నరసి య, సారం బిది గాఢసార సహితం బిది నా
నేర వలయు నదియును గా, కేరూపం బయ్యె[2]నేని నీ సేమిటికిన్.

---

353 1. కకటయే నైనను నరుగుదెంచి – కొన్ని ప్రతులు. 2. కౌరవ్యులకు – కొన్ని ప్రతులు. 3. యొక తెరుపాటు చేసిన మృత్యు – ఉ. 4. వారును – కొన్ని ప్రతులు. 5. వారొడ – స. వెక్కు ప్రతులు. 6. కోఅడము – స. కొన్ని ప్రతులు; గారడము – ఈ.గ.ప.స. 7. గదిసి పాండవ – శ.ష.స; గవయు పాండవ – స; కదియు – ల. 8. దెగుదురింతయ సూవెసందియము లేదు-ఘు.ద.

355 1. క్రోధమయ – అ.ఝు.ప.వ; క్రోధమను – ఘు. 2. డరయ – అ.ఖ.త.న. వ.స. 3. గుసుమంబు ఫలము దుశ్శా – ఖ.వ; గుసుమ చయంబుదుశ్శా–ఐ.త.వ.

357 1. నరయన సారం – కొన్ని ప్రతులు. 2. నేమియూ నేమిటికిన్ – స. కొన్ని ప్రతులు.

358 మ. ధృతరాష్ట్రుండును బుత్రులుఁ వనము గుంతీనందనుల్ సింహాముల్
మతి నూహింప నసింహ మైన వనముఁ మర్దింతు రెందుఁ వనా
వృత వృత్తంబులు గాని సింహాములకుఁ వేగంబ [1]చేటొందుఁ గా
న తగం బొందుట కార్య మీయుభయము న్సం[2]తుష్టిమై నున్కికిన్.

359 క. పరిచారకులై యుండుదు, రరి వర్గ వ్యతికరమున కగుదురు వీరిఁ
సరిఁ దన [1]కొడుకుల మెలపిన, తెరువున మెలగింప [2]వలదె ధృతరాష్ట్రునకున్.

360 క. ఏ నీ పనికై వచ్చెదఁ, [1]దా నొప్పఁ దలంచె నొండెఁ దప్పం దలఁచెఁ
దానన నెగడెద మేమ, మ్మానవనాథునకుఁ జెప్పు మామత మెల్లన్.

361 వ. అనిన విని సంజయుండు ధర్మతనయుం గనుంగొని [1]యట్లయినను గడు
లెస్స[2]గదా దేవా నా వచ్చిన కార్యంబు సఫలం బయ్యెఁ బనివినియెద నని
వాసుదేవునకు నట్ల విన్నవించి భీమార్జున నకుల సహదేవ సాత్యకి ద్రుపద
విరాటుల నీక్షించి మీ యందఱచేత ననుజ్ఞాతుండన కదా పోయివచ్చెద నా
యాడిన మాటలయం [3]దేమియుం దగని యట్టివి లేవుగదా యనుటయుఁ
జాండవాగ్రజుం డతని కిట్లనియె.

362 ఆ. పోయివత్తుగాక యీ యున్న యందఱు, వినఁగ నాడి తీవు విశదభంగి
నొక్కమాటయైన నుచితంబు గానిది, గలదె [1]యిట్లనంగ వలయు నెట్లు.

363 క. ఎదు రున్న రూపు వలుకఁగఁ
దుదిఁ గటకటఁ బడవు నీవు దుర్ణయమును బె
ట్టిదమును [1]బెండును నగు పలు
కొదవదు నీ నాలుకకు నహోన్నత [2]యెపుడున్.

---

358 1. పోటొందు – వ. 2. తుష్టమై యున్కికిన్ – పెక్కు ప్రతులు.

359 1. కొడుకులు మెలగిన తెరగున – కొన్ని ప్రతులు. 2. దగదె – కొన్ని ప్రతులు.

360 దానొప్పిన మేలుగాక తప్ప దలచినన్ – శ.ష; దానొప్ప దలంచె నేనిదగ మేలగు నా భూనాథుడీక తక్కిన దానెరిగెడు మీది కార్యతంత్రంబనఘా – ఱు.

361 1. యిట్లయి నంగడు – కొన్ని ప్రతులు. 2. గాదె – కొన్ని ప్రతులు. 3. దేమేని యుం – కొన్ని ప్రతులు.

362 1. యెట్లనంగ వలయునిన్ను – స.

363 1. గీడునునగు – గ.ల. 2 చరితా – కొన్ని ప్రతులు.

364 క. నీ వొండె విదురుఁ డొండెను, గా వలయుంగాక యిట్టి కార్యంబులకుఁ
రా వేఱు కలరె తగువా, రి [1]వినయము నేర్పు గలదె యితరుల కెందున్.

365 చ. అరిగిన [1]యప్డు పెద్ద లగు నందలి విప్రుల నెల్లఁ గాంచి యా
దరమున వారి సేమ ముచితంబుగ నారసి [2]వెండి కాన్పుమీ
గురునిఁ బితామహుం గృపునిఁ గూర్తురు వారలు [3]నాకు నా నమ
స్కరణము గాఁగ [4]వారి కధిక ప్రియ భక్తి నమస్కరింపుమీ.

366 సీ. మా తండ్రిఁ గనియేను బ్రీతి మ్రొక్కుట గాఁగ దండ ప్రణామంబు దగ నొనర్పు
దుర్వృత్తిఁ [1]బొరయు నా దురోధనుని సేమ మడిగితినని చెప్పు మతనితమ్ముఁ
డగుటకుఁ దగియెడు [2]నాదుస్సనేనుని కుశల మారయుము దక్కును గుమార
వర్గంబు నెల్లను వనితాజనంబుల నుచితం[3]పుమై సుఖ మున్క యడుగు

ఆ. విదురు శల్యుఁ గాంచి వినయంబు దోఁపంగ
నాడు దోర్ణ తనయు నకుఁ జేర్చి
కొంటి నసుము బాహ్లికుని సోమదత్తు భూ
రిశ్రవసునిఁ [4]దెలఁచి పిఱియము [5]నెఱపు.

367 వ. మఱియు [1]వంశవంతులు వయోవృద్ధులు నగు భూపతులను గృతవర్మను
గర్ణ శకుని సైంధవ పరిభృతులను దక్కటి రాజలోకంబును గయ్యంబునకుఁ
దోడు వచ్చిన సకల దేశాధీశులనుం గని యెవ్వరితోడ నెవ్విధంబునం
బలుకం [2]దగు బ్రణామ వినయ బాంధవ మైత్రీ [3]వాత్సల్యంబులకు నయ్యె
ప్రకారంబుల మద్వచనంబులుగాఁ బలికి యుచితం[4]బు మెయి నుపచరింపుము.

---

364 1. వెరవును – ఝ.మ.

365 1. నాడె – వ. 2. కాన్పుమి తగన్ – ఔ.వ. 3. నీవు – ఐ.త.వ. 4. నందు
గల సభ్యుల కెల్ల నమస్క – ఐ.త.వ.స.

366 1. బొరయని దుర్యో – స. కొన్ని ప్రతులు ; బొదలిన దుర్యో – ఆ.ఈ.డ ;
పరుడగు దుర్యో – మ. 2. నట్టి దుశ్శాసను – వ. 3. బుమై – కొన్ని ప్రతులు.
4. దెలచి – ఖ.న ; తలచి – వా. పెక్కు ప్రతులు. 5. నడపు – ఇ.ఈ.ర.వ.

367 1. వంశ కర్తలు – ఖ.గ ; గుణ వృద్ధులు – శ.ష. 2. దగు నవ్విధంబు నంబ్రణామ–
ఖ.మ.య.వ.స. 3. వాత్సల్యంబులగు – వ.స ; వాత్సల్యాదుల (గు) – పెక్కు
ప్రతులు. 4. పు – కొన్ని ప్రతులు.

368 క. దాసీ[1]దాస జనముల కు
దాసీనము గాకయుండఁ దడయకయే మి
త్రీసంగ మొంది శత్రుని
రాసం బొనరించి తమ్ము నరసెద ననుమి.

369 క. పోయిన మొగమున నచ్చటఁ
జేయు తెఱంగెల్ల నీకుఁ జెప్పితిఁ బిదపఁ
మాయయ్య పెద్దకొలువున
వాయోడక యిట్లనంగ వలయుం జుమ్మీ.

370 చ. అనఘ భవద్బలంబునన యాపద [1]యించుకలేక పాండునం
దనులు నిజాప్తబంధు [2]సహితంబు [3]సుఖస్థితి నున్నవారు త
జ్జనకుని రాజ్యపీఠమున సమ్మద [4]మొందఁగ నిల్పి శైశవం
బునన ప్రభుత్వమిచ్చి తగఁబోధించితి వారల విశ్రుతంబుగఁ.

371 ఉ. ఇప్పు డుపేక్షనేసి కృప[1]యేమియు లేక విహీన[2]వృత్తి వా
రొప్పమిఁ బొందఁ జూచుటిది యొప్పునె యింతట సంతసింప రా
[3]దిప్పుడు నంతకంతనట యెక్కుడు గోరినఁ [4]జాలకుండదే
యొప్పదె కూడి మన్కి మన [5]కొప్పనివారల యుక్కు దక్కఁగన్.

372 వ. అని [1]తదవసరంబునం బితామహుతో నిట్లనుము.

373 చ. అడఁగఁగ నీక శంతనుని యన్వయముం గలిగించి తీవ యి
ప్పుడు [1]దగ నీమతంబునన పొందొడఁగూడఁగఁ [2]జేర్చి పౌత్రులన్
సడికి నధర్మవృత్తికిని జావునకుం దొలఁగించి మన్చినం
బుడమి జనంబు రాజులును భూసురులుఁ నినుఁ బ్రస్తుతింపరే.

---

368 1. జనముల కెల్లను దా – ఈ.వ.

370 1. లేమియులేక – వ. 2. లునుదారుసుఖ - కొన్ని ప్రతులు. 3. సుఖంబున–గ. డ.ద.స. 4. మొప్పగ – కొన్ని ప్రతులు.

371 1. యించుక లేక – త.స. 2. వృత్తి దా – ఓ.మ.స. 3. దెప్పుడు నంత కంత కట (కె) యె – స. కొన్ని ప్రతులు. 4. బోలకుండదె - ఔ. 5. దొప్పని–ప ; సొప్పని – ఖ ; కోర్వని – ద.వ.

372 1. తదనంత రంబున – స. కొన్ని ప్రతులు.

373 1. దగు – స. 2. జేసి – స. కొన్ని ప్రతులు ; బిల్చి – ఖ.గ.న.స.

374 వ. అని [1]పలికి వెండియు.

375 క. ఇంతలు వుట్టినచోటను
శంతను నందన యహీన శాంతిపరుండై
కౌంతేయాగ్రజు డాలము
పొంతం బోనొల్లఁ డనుము బుధు లియ్యకొనఁ.

376 సీ. [1]ఆసమయంబున నచ్చటివారెల్ల
విను[2]నట్లుగా సుయోధనునితోడ
బాహుబలాఢ్యుల బలవిహీనులక్రియ
వెడలంగ నడచిన వెట్టితనము
నత్యంతచిరకాల మడవులఁ గొండల
బాధలఁబెట్టిన [3]పరుసఁదనము
సభలోన నట్లు పాంచాలరాజాత్మజఁ
దలవట్టి యీడ్చిన తులువతనము

తే. ధర్మపుత్రుండు సైరించెఁ దథ్యమివు
కురుకుమారుల నని మిగింగికొనకు మొరుల
సొమ్మునకు నాసపడఁ దగ దిమ్మువారి
పాలు వారలతోఁ గూడి బ్రదుకు మనుము.

377 వ. ఏము కలహం బొల్లక పొందుగోరుట [1]తనకు మేలు దనమనంబున దరికొను తృష్ణానలం బార్ప [2]నొరు లడ్డంబు సొరమిం జేసి యేన బుద్ధి నెప్పవలసెఁ దనయొద్దం గల యోధవీరు [3]లెయ్యెడల లేమి దెల్లంబయినను మాకుఁ జేదోడు ధర్మంబు [4]గల దదియునుఁగాక యఖిలలోక సేవితుండైన కృష్ణుండు పెనుఁబ్రాపు గావునఁ దమకు మమ్మ [5]గెలువం గొలఁది గా దది

---

374 1. పలికి — పెక్కు ప్రతులలో లేదు.

376 1. ఈ పద్యమునకు ముందు 'ఝ' ప్రతిలో "అని యళో మహిమాన్వితుండవై సమరంబు గాని తెరం గూహింపమని చెప్పియు" అను వచనము అధికముగా కలదు 2. చుండగా — కొన్ని ప్రతులు. 3. పందతసము — డ.ద.వ.స.

377 1. తమకు — కొన్ని ప్రతులు. 2. నొరులెవ్వరు లేమిం జేసి — స; గురులక్కడ లేమిం జేసి — ఝ. 3. లియ్యెడ లేమి — కొన్ని ప్రతులు. 4. గలదు కృష్ణుండును బెను — కొన్ని ప్రతులు. 5. గెలువ రాదది — ఒ.క.స; గెలువన శక్యం

యట్లుండె నేను భీమసేనాదులకుం దమకుం బెద్దవాఁడనగుట వీరును దారును మదీయ ప్రార్థనాభంగంబు సేయక నాదగు శాంతియు దాంతియుఁ[6]జెల్లించి న న్నలజడిఁ బెట్టక పోరితం బుడిగి తమతమధనంబులు గుడిచి సుఖంబుం డుట మనపెద్దలకుం దక్కటి [7]బుద్ధిమంతులకును సంతోషంబగుఁ బెద్ద యీ[8]నోపఁడయ్యెనేనిఁ గుశస్థలంబును వృకస్థలంబును వాసంతియు వార ణావతంబును [9]జాలుఁ గాదేని మఱియు [10]నెందేని నొక్కటి యగునట్లుగా దనతోడఁబుట్టుపు లేవురకు నిలువ రావు లయి దిచ్చిన సర్వశాంతియగు నట్లయినను నిందలి యందలి బంధుమిత్ర సహాయజనంబులు గలసి నవ్వుచుం దెగడుచు నునికి మనమనంబులకుఁ బ్రియంబు సేయుఁ గురుపాంచాల యాదవమాత్స్యులు పరస్పరప్రీతి సంపాదకత్వ సంపన్నులై బ్రదుకుట నాకుం గోర్కి యింతయు నమ్మహాపురుషునకుం దెలియం జెప్పు మనిన విని దేవా నీయాన తిచ్చినమార్గం బంతయు నడపెద మీతండ్రి నీకును దమ్ములకును వాసుదేవునకును నెట్లు ప్రియం బట్లు సేయువాఁడ కాక యనుచుం బ్రణా మంబు సేసిన సంజయునకు ధనంజయుం డిట్లనియె.

378 క. బాలసఖుండవు [1]నాకును, నీలెస్సఁ దనంబు నేము నీతి విడిచి దు
శ్శీలుర మగుటయు శైశవ, లీల మొదలు గాఁగ మును దెలియదే నీకున్.

379 మ. బలమత్తాకృతియైన భీముఁడను శుంభత్కుంభి సంరంభము
నిలిపెఁ నాఁడును నంకుశంబయి [1]తుదిఁ నేఁడుం దదుద్రేకము
మలుగం జేయ నజాతశత్రుని కృపా[2]మౌగ్ధ్యంబు చాలంగ వా
రల కేలా నయవిక్రమోచిత విచారక్లేశముల్ సంజయా.

బది – వ ; గెలువ నలవి గాదది – ఖ.న. 6. జెల్ల నిచ్చి – వ.ల. 7. బంధు మిత్రులకు – గ.త. 8. నోపండేనియు – కొన్ని ప్రతులు. 9. నింత్ర ప్రస్థం బును జాలు – కొన్ని ప్రతులు - నాస్తిపురంయనుజాలు ఏ.చ.ణ. 10. నెద్దెయేని నొక్కటి – కొన్ని ప్రతులు ; నొక్కటియగు – క.గ.ర.

378 1. మాకును – ఖ.ర.స.

379 1. వడినేనిడుం – ఆ.ఏ.చ.ణ 2. మౌడ్యంబు - స.

380 వ. అని పలికి ధర్మతనయానుమతంబున సంజయునకు సపరివారంబుగా సము
చితప్రకారంబున మజ్జనభోజనంబు లొనరించి [1]మాల్యానులేపనాద్యు
పచారంబు[2]లు సేయించి మణిభూషణ చిత్రాంబరంబు లొసంగి వీడుకొల్పిన
నతండును బాండవులను వాసుదేవుని [3]వీడ్కొని చనియె నని చెప్పిన.

381 క. విని యత్యంతకుతూహా ల,మునఁ బొదలుచు సంజయుండు మున్నెచ్చటికిం
జనియె[1]ను నెవ్వరితో నే, మనియె[2]ను వినవలతు మునిజనాధిప చెపుమా

382 వ. [1]అని యడిగిన.

383 ఉ. భూరికృపానుషంగ మునిపుంగవచిత్త సరోజభృంగ సం
సారదవ ప్రపర్ష సురసంస్తుత దివ్యగుణ ప్రకర్షదో
స్సార నిరస్తదైన్య [1]శమశాలి మనస్థితనిత్య లోకని
స్తా[2]రకశీల [3]నిర్వృతివిశాల నిరంజన పాపభంజనా.

384 క. శ్రుతి మౌళిరత్నమూర్తీ, శతధృతి ముఖపద్మషండ సౌరభకీర్తీ
రతిపతి హితాహితాక్షా, సతతసమాచరిత భక్తజన సంరక్షా.

385 మాలిని. సదయవిమలదృష్టీ [1]సంశ్రితాశీఃప్రవృష్టీ
హృదయ[2]కమలవాసా [3]యిద్ధమాయా విలాసా
విదిత[4]నిఖలభూతీ విశ్వ[5]రక్షాత్తహేతీ
సదసదుపచితాత్మా సంభృతానందవర్త్మా.

---

380 1. గంధ మాల్యాను – కొన్ని ప్రతులు. 2. లాచరించి – పెక్కు ప్రతులు.
3. (స) వినయంబున వీడ్కొని – కొన్ని ప్రతులు.

381 1. నొ – కొన్ని ప్రతులు. 2. నొ – కొన్ని ప్రతులు.

382 1. ఈ వచనము కొన్ని ప్రతులలో లేదు.

383 1. దమ – స. 2. రణశీల – ఈ.ర. 3. నివృత్తి సువిశాల – స.

385 1. సంశ్రిత ఖీర వృష్టి – స. పెక్కు ప్రతులు ; సంశ్రిత క్షేమ వృష్టి – ఝ.
2. విమల భాసా – స. 3. హేయమాయా – స. పెక్కు ప్రతులు ; హేతు
మాయా – ఝ.స. 4. నిఖల భాతీ – స ; బల విభూతీ – అ. 5. రక్షార్థ – స.
కొన్ని ప్రతులు.

గద్యము :

ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర
బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి
ప్రణీతంబయిన [1]శ్రీమహాభారతంబున
యుద్యోగపర్వంబునందుఁ
బ్రథమాశ్వాసము.

---

386 1. (శ్రీ) మహా భారతంబున – పెక్కు ప్రతులలో లేదు.

→∞←

శ్రీ మదాంధ్ర మహాభారతము

ఉద్యోగపర్వము – ద్వితీయాశ్వాసము

1 క. శ్రీ విస్తార [1]కరణ కరు
ణావేశోదార శశ్వదమలాకారా
భావవికారవిదూర శు
భావహనామ ప్రకార హరిహరనాథా.

—: సంజయుఁడు ధర్మజుని సంధిపల్కులను ధృతరాష్ట్రునకుఁ దెల్పుట :—

సం. 5–32–1.

2. వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నివ్విధంబున వీడ్కొని సూతనందనుండు [1]పవనజవంబు లగు నరదంబుతురంగంబులం దటీమి ప్రొద్దుగ్రుంకునంతకుం గరి[2]పురి సొచ్చి నగరి కరిగి యంతఃపురంబున నున్న ధృతరాష్ట్రునకుం దనరాక యెటింగించి పుచ్చి [3]యతనిం గాంచి యడుగుల కెఱఁగిన నమ్మహీవరుండును నత్యాదరంబున నెత్తి [4]సమీపంబున నునిచినం గొలిచియుండి చేతులు [5]మోడ్చి యిట్లనియె.

3. ఉ. దేవర [1]పంపఁగాఁ జని యుధిష్ఠిరునిం గని వచ్చినాఁడ నా
భూవిభుఁ డప్రమేయగుణపూజ్యుఁడు మీకు సమస్క[2]రించె సం
భావన[3]సేసె నా కిచటిబంధుల నెల్లఁ [4]దలంచె మీసుఖ
శ్రీ విభవంబులుఁ సుతులసేమము నన్నడిగెం బ్రసన్నుఁడై.

---

1 1. విభవ – కొన్ని ప్రతులు ; కఘున – ఏ.ణ.

2 1. పవన జవంబులగు – పెక్కు ప్రతులు ; పవన జవసంబులగు – వా ; పవన జవంబులగు తురగంబులంబూన్చిన యరదంబుంచటీమి కొని చని – కొన్ని ప్రతులు. 2. పురంబు – కొన్ని ప్రతులు. 3. సొచ్చి యతనిం – ఔ.ఝు. 4. తనసమీ – కొన్ని ప్రతులు. 5. మొగి(డ్చి)చి – కొన్ని ప్రతులు.

3 1. పంపు నంజని – శ.ష. 2. రించి – స. కొన్ని ప్రతులు. 3. సేసి – స. కొన్ని ప్రతులు. 4. దలంచి – స. కొన్ని ప్రతులు.

4. తే. [1]అనుఁడు ధృతరాష్ట్రుఁ డిట్లను నయ్యజాత
శత్రునకు నేమమే యనుజన్మ్ములెల్ల
సుఖులె బంధులు [2]భృత్యులు సఖులు మంత్రి
వరులు సంప్రీతి[3]మెయి నున్నవారె యచట.

5 వ. [1]అనిన సంజయుం డిట్లనియె.

6 క. వారెల్లను భవదీయ, స్ఫార[1]బలము గారణముగ సౌఖ్యంబున ను
న్నారమని పలుకుదురు నిజ,మారయఁగా నట్లకాదె యది జననాథా.

7 క. ధర్మజునకు భోగంబులు, ధర్మ్మవున ట్లింపుగావు ధర్మ్మంబులలో
నిర్మ్మలబుద్ధి నహింసకుఁ, గూర్మ్మి[1]గడుం గలఁ డతండు [2]కురువంశనిధీ.

8 ఉ. మానుషశక్తి యెల్లఁడు సమంచిత [1]దైవము యూఁదియుండు నీ
పైన యతండు పుణ్యమును బాపముఁ బెట్టినవాఁడు నీవు నీ
సూను[2]వశంబ కాని యొకచొప్పుఁ దలంపవు కర్ణసౌబలా
ధీనము కార్యనిశ్చయము తెల్లము నీమత మొప్ప దేమియున్.

9. ఆ. ఆలుబిడ్డలేనియట్టి త్రిమ్మరి యగు, కొయ్యగాక కుదుటఁ గూడువెట్టి
కుడుచువార లిట్టిక్రొవ్విదంబులు సేయఁ, జొచ్చు టిచ్చగించి చూతురయ్య.

10 చ. కొడుకులఁ గానరే నృపు లకుంఠితతేజుల నెందు [1]నిమ్మెయిం
జెడుతెరువై న[2]చోఁ దగవు సెప్పక [3]యొప్పరికించి చూతురే
పుడమిజనంబులెల్ల నినుఁ బ్రువ్వఁగఁ దిట్టఁగ వించుననిక్క నొ
చ్చెడు మది యెప్పుడుం జెవులు చీములు గట్టెడుఁ [4]గారవేశ్వరా.

---

4 1. అనిన – కొన్ని ప్రతులు. 2. పుత్త్రులు – ఆ ఓ.మ; దనయులు – శ.ష.
3. సుఖమున్న – స.

5 1. అనిన విని – కొన్ని ప్రతులు.

6 1. గుణము – ఝ.

7 1. గలడు ఘనుడతండు – ఖ.వ. 2. గుణరత్ననిధీ – ణ.

8 1. ధర్మము – వ. 2. మతంబె కాని – స. కొన్ని ప్రతులు.

10 1. నెవ్వరుం – స. 2. చోట దగ చెప్పరె – వ. 3. యొప్పడఁగించి – ఱ.
4. మానవేశ్వరా – ఇ.ఈ.

11 చ. చలమున దుస్సహేసుఁడును [1]సౌబలుఁడుఁ మిముఁబట్టి [2]యార్వ బో
మ్మలక్రియ నాడుచుండుదురు మానక నీవు సుయోధనుండుఁ [3]దా
రలసి యొకప్డు పాండుసుతు లాగ్రహావృత్తికిఁ జొచ్చిరేని [4]నీ
చలము బలంబునుం గులముఁ [5]జక్కగఁ జేయరె యొక్క వ్రేల్మిడిన్.

12 క. వినుము యుధిష్ఠిరుసైరణ, మనవారలు [1]వెఱపుగా సమర్థింతురు డీ
[2]కొనఁగం దగరే కొండం, గని యోటమి వెట్టినట్లు కౌరవనాథా.

13 క అనుజులకు నడ్డపడి యే, మిని జేయఁగ [1]నీమిఁ జూచి [2]మెచ్చితిగా కీ
వును సాదు రేఁగెనేని, న్వీను తలపొలమునన కాని నిలువదు సుమ్మీ.

14 చ. [1]అనయము వుట్టె జూదమున యప్పుడ యెంతయుఁ [2]జిచ్చువెట్టి కా
ల్చినయది నీయు పేఱయ వశీకృతచిత్తుఁడు ధర్మసూతి మె
త్తనిపులి యెల్ల[3]వారలు నధర్మము నీపయిఁ బెట్టునంతకు
న్వీనఁడును గానఁడుం బిదప నీకును నాకు [4]మరల్పవచ్చునే.

15 చ. అనయము నొచ్చుచున్న యవి యంగము లెల్లను [1]వేగ వచ్చుట
న్మనము వశంబుగాదు జననాయక ప్రొద్దును బోయె నిప్పుడేఁ
బనివిని రేపు వుత్రులును బంధులు నాప్తులు నీవు నేర్పడఁ
విన మన కార్యమంతయు సవిస్తరతం దగ విన్నవించెదన్.

16 ఆ. అనిన నట్లకాక యని సంజయుని వీడు, కొలిపి కొంత ప్రొద్దు కురువిభుండు
కార్యచింత [1]మునిఁగి కంచుకి నొక్కరుఁ, బిలిచి వేగ విదురుఁ బిలువు మనియె.

---

11 1. సైంధవుడున్ – స. 2. యాట బొమ్మల – స. 3. వారలసి – పెక్కు ప్రతులు. 4. మీ – పెక్కు ప్రతులు. 5. జక్కగ – స. కొన్ని ప్రతులు.

12 1. వెఱపు గాఁగ మదిఁదలఁ తురుదీ – స. 2. కొనఁగాఁ దగరని వాసిన ; కొనఁ దగరు వెనుకఁ దీసిన – స.

13 1. లేమి – కొన్ని ప్రతులు. 2. మెచ్చెడు – బ.వ.

14 1. అనలము ..... నప్పుడ – స ; అనయము వట్టి జూద – గ.మ. 2. జిక్కు వెట్టి నిల్చిన – స. 3. వారును నధర్మ – అ.వ. 4. నుమాన్య – ఝు.

15 1. తేర – వ.స.

16 1. యున్కి గంచుకి – ర.

17 వ. [1]వాఁడును సత్వరంబుగాఁ జని యతనిందో డ్తెచ్చికాన్పించిన
నమ్మహీవరుం డత్యాదరంబున విదురుం దనయొద్ద నునిచికొని యతని
కిట్లనియె.

18 ఆ. పాండురాజసుతులపాలికిఁ జని యిప్డు, సంజయుండు వచ్చి సమ్ముఖమున
నన్నుఁ జూలదూటి నాకురే పచ్చటి, పనులు సెప్పువాఁడ [1]ననుచుఁ జనియె.

19 క. అప్పట నుండియు నెవ్వగ
గప్పికొనినఁ జిత్తవృత్తి గలఁగెడు మేనున్
నిప్పులఁ [1]బొరలినయట్లయి
చొప్పడ దించుకయు నిద్ర ఋద్ధవిచారా.

20 వ. అనిన విదురుం [1]డిట్లనియె.

21 క. బలవంతుఁడు పై నెత్తిన
బలహీనుఁడు ధనముగోలు[1]పడినయతఁడు [2]మ్రు
చ్చిల వేచువాఁడు గామా
కులచిత్తుఁడు నిద్రలేక కుందుదు రధిపా.

22 క. ఇకొక్కఅగామములలోపల
నొక్కటి నీచిత్తవృత్తి [1]నొందెనొ యెరు [2]సా
మ్మెక్కటి గుడువఁ దలంచితో
నిక్కము గతమేమి [3]సెపుమ నిద్రచెడుటకున్.

---

17 1. వాడు – ఖ.వ ;

18 1. ననుచు నరిగె – పెక్కు ప్రతులు.

19 1. జొ(ఱ)రమిన – ర.

20 1. డతని కిట్లనియె – కొన్ని ప్రతులు.

21 1. పడ్డ యతడు – కొన్ని ప్రతులు. 2. మ్రుచ్చుల – కొన్ని ప్రతులు; మ్రుచ్చులి
వైచు – ఖ.

22 1. నొదవెనొ – కొన్ని ప్రతులు. 2. సొమ్మొక్కట – ఖ ; సొమ్మొకటి – ల.
3. యిట్లు – స. కొన్ని ప్రతులు.

23 తే. అనిన ధృతరాష్ట్రుఁ డిట్లను నతనితోడ
ధర్మసుతుమాటచొ ప్పెవ్విధంబొ యెఱుఁగ
[1]కునికిఁ జేసి [2]చింతిల్లతి నోపు [3]దీవు
దెలియఁ జెప్పి నాయలమట [4]మలుగఁ జేయ.

24 చ. అనవుడు నిట్లనున్ విదురుఁ డక్కట ధర్మసుతుండు బాంధవుం
డను చెలికాఁడునుం దగుభటుండును బ్రెగ్గడయున్ [1]గురుండుఁగాఁ
డె [2]నృపవరేణ్య నీకుఁ బ్రకటీకృత [3]సత్యుఁడు శాంతమూ ర్తి [4]స
ద్వినయ వివేకశీలముల విశ్రుతుఁ డాతఁడు గీడు వల్కనే.

25 ఆ. నీవుఁ గొడుకు వారి [1]నెటిలేక పటిచితి
రదియ చాలు నుచితమైనపాలు
పంచి యిండు పిల్లిపట్టిన [2]యీరువు
సేసి యున్న నేల [3]చెల్ల నేర్చు.

26 వ. మీరు శకుని కర్ణదుశ్శాసనులమీఁద రాజ్యభారంబు వెట్టికొని యుండుదు
రిది తుదిముట్టనేర [1]దెట్లంఁ జేని.

27 క. తముఁ [1]దా రెఱుఁగుట వేగప
డమి దాలిమి [2]విడుపుగలుగుటయు లేని ప్రభు
త్వము గలదె వారియందీ
సుమానుషము లొకఁడుఁ బట్టి చూడంగలఁడే.

---

23 1. కునికియే భీతి నొందించి - య. 2. చింతించితి – ర.వ. 3. దేని – త.వ.
4. దొ(ద)లఁగఁ జేయు – వ.స.

24 1. సుతుండు – కొన్ని ప్రతులు ; గురుండు వించె – స. 2. నరవరేణ్య - బ.ల.
3 సత్వుడు – ఘ.ల.స ; చిత్తుడు - వ.స. కొన్ని ప్రతులు ; శౌర్యుఁడు – స.
4. సద్వినుత వివేక – వ.

25 1. నెఱుఁగక పనిచితి – స ; నెటీదప్పి – ఱొ ; నెఱుగక పటిచితి – వ. 2. యీ
లువు – ఔ.క.య.శ.స ; యీరువ, యీవురు, యెూవురు, యెూరువ – వ.
3 చెల్లి వచ్చు – వ.స

26 1. దది యెట్లంఁజేని – కొన్ని ప్రతులు.

27 1. దామెరుగుట – కొన్ని ప్రతులు ; దామెరింగివేగ - ల. 2. వసలి(లు) విడు
చుటలు – ఆ.ఱొ.ఎ.

28 వ. యుధిష్ఠిరుండు నీవు [1]నిక్కమ తండ్రివని తగవు [2]నమ్మి చాల సైరించి
యున్నవాఁ [3]డది నీవ యెఱుంగు దనిన విని ధృతరాష్ట్రుఁ డిట్లనియె.

29 తే. సంజయునిచేతఁ గార్యంబు చంద[1]మెల్లి
యెఱిఁగి మన కెద్ది సేయంగఁ దెఱఁగు దానిఁ
[2]బనిచి చేయింపు మిపుడ నామనము [3]తల్ల
డిలుట [4]హితభాషణంబుల డిందుపఱుపు.

30 వ. నీవు [1]ధర్మార్థవిదుండవు నయానయజ్ఞుండవు నాకుం బ్రజాగరం బొనర్చు
చున్న సంతాపం బుప[2]శమించునట్లుగా భవద్వచనామృతంబు [3]నాయుల్లంబున
వెల్లి[4]గొల్పు మనిన విదురుం [5]డిట్లనియె.

-: ధృతరాష్ట్రునకు విదురుఁడు హిత ముపదేశించుట :-

సం. 5—33—16.

31 క. [1]జనులకు నొడఁబా టగు విధ
మున [2]నడచుచు లోక నింద్యముల నుడుగుచు మీఁ
దని యొకని కలిమి [3]కులుకక
మనుజులతోఁ బొంది పొసఁగి మను టొప్పు నృపా.

---

28 1. నింకను — మ. 2. పెద్ద తనంబును నీపయిం బెట్టి చాల సైరించి — య.
3. డగుటనీవ — గ; డటనీవ — ఖ.వ; డిటనీవ — కొన్ని ప్రతులు.

29 1. మెల్ల నెరిగి — కొన్ని ప్రతులు; మెల్లి యెఱిఁగి చేయగఁ దగు తెఱఁగెద్ది, దాని—స; మెరిగి యెట్లు సేయంగ దెరగగునట్లు సేయు — మ; మెల్లి నెరిగి సేయంగ దగు తెరంగెద్ది దాని — వ. 2. నయము మీరంగ నడుపుము నామనంబు తెల్లముగ తల్ల డిల్లుట డిందు పరుపు—మ. 3. పల్లటిలుట — ల. 4. నీసుభాషణముల డిందు—ర.

30 1. ధర్మార్థ విదుం — ల. 2. ప — ల ప్రతిలో లేదు. 3. నాయుల్లంబున — కొన్ని ప్రతులలో లేదు. 4. విరియం జేయు — ఇ.ఈ. 5. డతని కిట్లనియె — కొన్ని ప్రతులు.

31 1. ఈ పద్యము ఏ.ణ. ప్రతులలో 32 వ పద్యము తరువాత నున్నది. 2. నడుపుచు — ఇ.ఈ. 3. కులుకుచు — స. కొన్ని ప్రతులు; కలరుచు — ణ.వ.స; కళుకుచు — క; కలుగక — త.న.ప.వ.

32 క. కోపము నుబ్బును గర్వము, నాపోవక యునికియును ద రభిమానము [1]ని
ర్వ్యాపా[2]రత్వము నను నివి, కాపురుష గుణంబు లండ్రు కౌరవనాథా.

33 క. ఫలినవానిని దైవము, నాలిని బంధులను సముచితా రాధన సం
శీలతఁ బ్రీతులఁ జేయని, [1]పాలసుఁ డాఫలము లాస[2]పడు మనుజేంద్రా.

34 క. నెమ్మి గలవారి నొల్లరు, తమ్ముల్లని వారి వెనుకఁ దగులుదు రధిక
త్వ మ్మెఱిఁగి [1]యెఱిఁగి తొడరుదు, రి మ్మెఱుఁగని యట్టివార లిభపురనాథా.

35 క. ధనమును విద్యయు వంశం,బును [1]దుర్మతులకు మదంబుఁ [2]బొనరించును స
జ్జనులైనవారి కడఁకువ,యును వినయము నివియ తెచ్చు సుర్వీనాథా.

36 క. అరిది విలుకాని యుజ్జ్వల, శర మొక్కని [1]నొంచుఁ దప్పి చనినం జను నే
ర్పరియైన వాని [2]నీతి, స్ఫురణము [3]పగరాజు నతని భూమిం దెచ్చున్.

37 తే. ఒకటిఁ గొని రెంటి నిశ్చల యుక్తిఁ జేర్చి
మూఁటి [1]నాల్గింటఁ గడు వశ్యములుగఁ జేసి
యేనిటిని గెల్చి యాటిఁటి నెఱిఁగి యేడు
విడిచి వర్తించు[2]వాఁడు వివేక [3]ధనుఁడు.

38 క. విను మధురాహారంబులు
గొనుటయుఁ బెక్కండ్రు నిద్రగూరినయెడ మే
ల్కని యునికియుఁ గార్యాలో
చన[1]ముఁ దెరువు నడుచుటయును జన దొక్కనికిన్.

---

32 1. దుర్వ్యాపా – స. కొన్ని ప్రతులు. 2. రంబును నను – క.వ.

33 1. బాలిశుడా ఫలము – వ. 2. పడునె నరేం|ద్రా – ల.స ; పడడు నరేం|ద్రా–బ.

34 1. యెదిరి – ర ; యెఱిఁగి తొడగుదు – స.

35 1. దుర్మదులకు – స. 2. బొదలించును – స ; బొందించును – వ.

36 1. ద్రుంచు – ఈ.బ.వ ; జంపు – ఐ.వ. 2. రీతి – వ.స. 3. పరరాజు – క.ఖ.

37 1. నాల్గింటి – స. కొన్ని ప్రతులు. 2. వారు వివేక ధనులు – ఖ.ర.వ.
3. ఘనుడు – కొన్ని ప్రతులు.

38 1. మును దెరువు నడచుటయు జన – ర.

39 క. నడవడి యను [1]మున్నిటిం, గడవం బెట్టంగ నోడకరణిం దగి తా
నొడఁగూడు ననిన సత్యము, గడచిన గుణ మింక నొండు గలదే యరయ[2]న్

40 క. క్షమియించు[1]వారిఁ గని చా
లమి వెట్టుదు రై ననుం దలంప ననూన
క్షమయ కడు [2]మెఱయు తొడ వు
త్తమ రూపము గోరు[3]వారు దాల్తురు దానిన్.

41 క. పురుషుండు రెండు [1]దెఱఁగుల
ధర ను త్తముఁ డనఁగఁ బరగుఁ దా నెయ్యెడలం
బరుసములు వలుక కునికిఁ
దరితంబులు వొరయు పనులు దొఱఁగుట [2]కతనన్.

42 తే. చెల్లియుండియు సైరణ సేయు నతఁడుఁ
[1]బేదవడియును నర్థికిఁ బ్రియముతోడఁ
దనకుఁ గల భంగి [2]నిచ్చు నతండుఁ బుణ్య
పురుషులని [3]చెప్పి రార్యులు గురువరేణ్య.

43 ఆ. పాడి దప్పకుండఁ [1]బడయు సొమ్ములకున
పాత్రములకు నీగి పాత్రములకుఁ
బెట్టకునికి యనఁగ నెట్టన రెండు వి
ధములఁ గీడు తొడరు ధరణినాథ.

---

39 1. మున్నిరుం – పెక్కు ప్రతులు. 2. ఈ పద్యము తరువాత ర.వ. ప్రతులలో 'అని మరియు ధృతరాష్ట్రునకు విదురుం డిట్లనియె' అను వచన మధికముగా గలదు.

40 1. వాని – కొన్ని ప్రతులు. 2. మేలుగా నుత్తమ రూపము – య. 3. ఘనులు – ప.

41 1. గుణముల – స. 2. వలనన్ – పెక్కు ప్రతులు.

42 1. బీద వడి – వ.స. 2. బెట్టి నతండుఁ బుణ్య చరితులని – వ.స. 3. రార్యులం దరు గురువరేణ్య – ఊ.

43 1. బడసిన యర్థము పాత్ర – శ.ష; బడసిన సొమ్ముల పాత్ర – వ.

44 తే. వెలఁది జూదంబు పానంబు వేఁట పలుకు
పల్లదంబును దండంబుఁ బరుసఁదనము
సొమ్ము నిష్ప్రయోజనముగ వమ్ముసేత
[1]యనెడు సప్త వ్యసనములఁ జనదు తగుల.

45 తే. తగిన వేషంబు దనుఁ దాన పొగడుకొనమి
[1]నొచ్చియును గీడు వలుకమి యిచ్చి వగవ
కునికి దన కెంత నడవకయున్నఁ బథము
దప్పకుండుట నడవడి [2]కొప్పు సేయు.

46 క. చెలిమియు సంభాషణమును
బలిమి వివాదంబు [1]ద్రోపుఁ బాడియు దమయం
తలవారితోన తగునధి
కులహీనులతోడ [2]నైనఁ గొఱగా దధిపా.

47 తే. కొంచె మైనను దగఁబంచి కుడువ[1]మేలు
పనుల యెడ దుఃఖ మోర్చి [2]యల్పంబు సుఖము
ననుభవించుట [3]హితము శత్రునకు నైన
నిచ్చుటయ లెస్స యడిగిన యెడ నృపాల.

48 క. తను లోకము గొనియాడఁగ
విని యుబ్బఁడు సజ్జనుండు వెండియుఁ గడు మే
లొనరించుఁ గీ డొకించుక
యును దనదెసఁ దోఁపనీక [1]యుడుపుచు వచ్చున్.

---

44 1. యనిన – కొన్ని ప్రతులు.

45 1. నొచ్చి యుండియు పరులకు నిచ్చుటయును దుఃఖ వేళల దైవంబు దూరమి యును – ఱు. 2. కొప్పఁ జేయు – అ.ఈ.ఖ.య.ల.ష.స.

46 1. ప్రోపు – మ.వ ; ప్రాపు – వ. 2. దొడరఁగొఱ – స.

47 1. వలయు – ర.వ. 2. యల్పంపు – వ. 3. లెస్స – ఐ.బ.వ ; మేలు–య ; సుఖము – ఈ ; యొప్పం – వ.

48 1. యుడుగుచు – స. కొన్ని ప్రతులు ; యుడుగుచునుండన్ – ఔ.

49 వ. ఇట్టి చందంబు[1]లు ధర్మనందనునకుం గల[2]వని పలికి విదురుండది ప్రసంగం బుగాఁ బాండవులఁ బ్రశంసించి నీవు వారలం[3]బెనిచి [4]మానుసులం జేసి రక్షించి [5]యిప్పు డుపేక్షించి వారలు వెలినుండ నూరకుండం [6]దగునే [7]తగు పా లిచ్చి వారి రావించి నీకొదుకులతోడివారింగా నడపుట యుచితంబు మీరును వారును నొక్కటియై యున్న మీదిక్కు దేవతల[8]కుం దేటీచూడ [9]రా దనిన నమ్మాటలు వెడవెడ యూఁకొని ధృతరాష్ట్రుండు విదురున కిట్లనియె.

50 తే. [1]హితముఁ గర్తవ్యమును [2]నాకు నెఱుఁగు దీవ
ధర్మసుతుచందమును విదితంబు నీకు
నట్లు గావున నెటిఁగింపు మఖిలకార్య
[3]జాతమును జిత్తతాపోపశమము గాఁగ.

51 క. [1]అసుడు విదురుఁడాతని కిట్లను నిమ్మెయి నన్ను నొత్తియడిగినఁ జెప్పం
జను నున్నరూపు సెప్పెద,విను మవధానంబుతోడ విమలవిచారా.

52 ఉ. [1]డక్కెను రాజ్యమంచు నకటా యిటు దమ్ముని భాగ మీక నీ
వెక్కటి ప్రింగఁజూచె దది యెట్లరుగుఁ విను మీను లోలతఁ
గ్రక్కున నామిషంబు [2]చవి గాలము ప్రింగిన [3]చాడ్పు సూవె యి
ట్లుక్కివుఁడైన నీకొడుకు [4]నుల్లము నున్నటు లాడఁగూడునే.

---

49 1. లు – కొన్ని ప్రతులలో లేదు. 2. దని – కొన్ని ప్రతులు. 3. బాలత్వంబు నాట నుండియుం బెనిచి – ఐ.య. 4. మానులంజేసి – ఖ. 5. యిప్పుడు పేక్షించి – కొన్ని ప్రతులలో లేదు. 6. దగవగునే – కొన్ని ప్రతులు. 7. తగు వారి నునుచి వారి రావించి – స. 8. కైనం – శ.ష. 9. రాకుండు ననిన – కొన్ని ప్రతులు ; వచ్చునే యనిన – ఇ.ఈ.

50 1. హితవు – కొన్ని ప్రతులు ; హితవు నాకంచె గర్తవ్య మెరుగు దీవు – య. 2. దగ - శ.ష ; జెప్పితీవు నాకు – ఊ.ఎ ; నెరిగించితీవు – వ. 3. సర వియును – వ.స ; చతురమును – ఊ.ఎ.

51 1. అనవుడు విదురుడతని కిట్లను – కొన్ని ప్రతులు ; అనవుడు విదురుండిట్లను నను నిమ్మెయి నొత్తి యడిగినన్ జెప్పంగా – ర.వ.

52 1. దక్కెను – కొన్ని ప్రతులు ; దక్కెను రాజ్యమంచును కదా మరి తమ్ముని–ఆ. 2. సవి – కొన్ని ప్రతులు. 3. యట్లు చూవె యిట్లుక్కునని సుతుండు తన యుల్లము నన్నిటు లొప్పఁ గూర్చునే–వ.స. 4. నుల్లము నందిటు లోరఁ గూరునే ; యుల్లము నన్నిటు లాడఁగూడునే – స ; నుల్లము నన్నిటు లారగూరునే – ఏ.ఐ.

53 క. అన విని నిరు_త్తరుండయి
మను జేంద్రుఁడు గొంతసేపు మ్రాన్పడి తలఁపుల్
పెనఁగొన నిద్రాహానిం
దను వలయఁగ విదురుతోడఁ దా నిట్లనియెన్.

54 క. ఇందాఁక నీదుపలుకుల
[1]డెందము తాపంబు గొంత డిందుపడియె నా
కుం దగ నయానయంబుల
చందంబులు [2]సెప్పుచుండు సౌజన్యనిధీ.

55 వ. [1]అనిన విని విదురుం [2]డిట్లనియె.

56 ఆ. [1]తనియఁ బండకుండ మును గోసికొనఁ జవి
చేఁటుకాదు వి_త్తుచేటుఁ గలుగుఁ
బక్వ[2]మైనఁ గొనిన ఫల[3]మించుఁ జెడదు [4]జీ
జంబుఁ గార్యసిద్ధి చంద మిట్లు.

57 తే. మాలకరి పుష్పములు గోయుమాడ్కిఁ [1]దేఁటి
పువ్వుఁ దేనియఁ [2]గొనియెడు పోల్కి నెదురు
గందకుండ[3]ఁగఁ గొనునది కార్యఫలము
బొగ్గులకుఁ బోలె మొదలంటఁ బొడువఁ[4]జనదు.

58 క. [1]పరులధనమునకు విద్యా, పరిణతికిం దేజమునకు [2]బలమునకు మనం
బెరుఁగఁగ నసహ్యపడు న,న్నరుఁడు దెవులులేని [3]వేదనం బడు నధిపా.

---

54 1. డెందఁబు కలంకు గొంత–వ.స. 2. సెప్ప వయ్య–మ ; దెల్పు చుండు–ఈ.య.

55 1. అనుటయు విదు – కొన్ని ప్రతులు. 2. డతని కిట్లనియె – ట.ప.బ.

56 1. కమియఁ బండకుండఁ గాయఁగోసినఁ జవి – స. కొన్ని ప్రతులు ; కమియ బడక మున్న కాయ – య. 2. మగుడుఁ గోయ – వీ.శ.ష ; మైనగోయ – స. 3. మిచ్చు – స. కొన్ని ప్రతులు. 4. నిజంబు – స.

57 1. వెండి – స. 2. గ్రోలెడు – కొన్ని ప్రతులు. 3. గై కొనునది – ఆ.ఖ.న. మ.ల. 4. వలదు – కొన్ని ప్రతులు ; దగదు – కొన్ని ప్రతులు.

58 1. ఒరుల ధన – స. కొన్ని ప్రతులు. 2. బలుమరును – ఖ. 3. విధమునం–ఈ.

59 క. ఎదిరికిహితమును [1]బ్రియమును,మది కింపును గాఁగఁ బలుకు మాటలు [2]పెక్కై
యొదవినను లెస్స[3]యటుగా,కిది యది యనకూర కునికి యెంతయు నొప్పున్

60 క. చెలిమియుఁ బగయును [1]దెలివియు
గలఁకయు ధర్మంబుఁ బాపగతియును [2]బెంపుం
దులువతనంబును వచ్చును
బలు[3]కుబడిన కాన పొసఁగఁ బలుకఁగ వలయున్.

61 క. బెడిద[1]ముగఁ గత్తి[2]గొడ్డటఁ
బొడు[3]వఁ దెగినభ్రమానఁ జిగురువొడుముఁ బలుకులం
జెడఁ దునిసిన [4]కార్యంబు ని
గుడ నేరదు పిదప నెట్టుఁ గురువంశనిధీ.

62 క. తనువున [1]విటిగినయలుఁగుల
ననువునఁ బుచ్చంగ వచ్చు నతినిష్ఠురతఁ
మనమున నాఁటిన[2]మాటలు
విను మెన్నియుపాయములను వెడలునె[3]యధిపా.

63 ఉ. అక్కట ధర్మనందనుని యాస్యమునం దొకనాఁడుఁ గీడుప
[1]ల్కొక్కఁడు లేదు నీ కొడుకు లొండొరు మీటి నికృష్ట వాక్యముల్
[2]పెక్కులు పెక్కుభంగులను భ్రేలుచునుండఁగ నీవు దానికిఁ
[3]స్రుక్కక వించు నుండె దనురూపమె నీ కిది కారవేశ్వరా.

---

59 1. నిజమును – స. పెక్కు ప్రతులు. 2. దగ పెక్కొద – స. 3. యది–కొన్ని ప్రతులు ; లేదా యిది – స.

60 1. తెంపును – చ.ణ ; తేజము – త. 2. మెప్పుం – ఖ. 3. కులబడి – వ.

61 1. మగు కత్తి – కొన్ని ప్రతులు. 2. గొడ్డలి – కొన్ని ప్రతులు. 3. వంచెగి తరువు చివురు పొడుముం బిదపన్ – ఝు. 4. కార్యంబుల మడి యున్నాయువును శ్రీయుమను జాధీశా – ఝు.

62 1. నంటిన యలుగును – ఝు. 2. యలుగులు – వ. 3. చెపుమా – త.

63 1. ల్కొక్కటి – పెక్కు ప్రతులు. 2. పెక్కు విధంబులం గణఁగి భ్రేలుచు – స. 3. స్రుక్కుచు వించు – ఔ.ప.వ.

64 ఆ. చేటుకాలమైనఁ [1]జెట్టమాటలు నెఱి, గాని తెరువు [2]వట్టుకర్ణములును
[3]దగినయట్ల తోఁచుఁ దగిదెమొదునవి [4]యవి, నీతులని మనంబు నిశ్చయించు.

65 వ. నీబుద్ధి పాండవులతోడి విరోధంబునెడ మరలంబడమి పాపం బింతియ కాక యేమి సేయుదము మనకులంబునం దేఱో ధైర్యధార్మికత్వాది గుణంబుల గరిష్ఠుండయిన యుధిష్ఠిరుండు నీసిరికి వెలిమై యట్లుండుట దగవగునే నీ పెద్దతనంబు సూచి సైరణ వాటించి యున్నవాఁ డనిన విదురుదిక్కు మొగంబై ధృతరాష్ట్రుండు నీచెప్పిన నీతివాక్యంబుల నామనంబు దనివోవ దింకను జెప్పు మనవుడు నతండు వెండియు నిట్లనియె.

66 ఆ. సకలపుణ్య[1]కర్మచయమును నొకదెస, వినుము పాడి దప్పకునికి యొక్క
[2]దిక్కు దీని శ్రుతులు తెలిపెడునెడఁ బాడి, కలిమి[3]యెందుఁ బెద్దగా నుతించె.

67 తే. పాడిగలిగిన నిహలోకఫలము లెల్లఁ
[1]జేరుటయ కాదు కీర్తియుఁ జెందుఁ బురుషు
ధరణిఁ [2]బొగడిత యెందాఁకఁ బరగునంత
కాలమును బుణ్యలోకంబు గల్గునంద్రు.

68 వ. తొల్లి ప్రహ్లాదుండు దైత్యజాతిసంభవుం డయ్యును దనకొడుకు విరోచనుండును నంగిరసుం డనుమిత్రుకొడుకు సుధన్వుండును దమతమ ప్రాణంబు [1]లొడ్డుగా నొడ్డి యొక్క ధర్మ [2]సందేహంబునకుఁ బన్నిదంబు సఱచి [3]వచ్చి తన్నడిగిన నితండు గొడు [4]కితండు లాఁతి యని తలంపక మధ్యస్థుండై సుధన్వం గెలిపించి యతనిచేత నిజతనయుని [5]జీవితంబు [6]దానం

---

64 1. జెడ్డ – పెక్కు ప్రతులు. 2. బోవు కార్యములును – ఎ. 3. దగవు(న)లట్ల – స. పెక్కు ప్రతులు. 4. యవనీతు – బ.వ.

66 1. ధర్మ – వ ; కర్మ సంచయ మొకదెస – వ.స. 2. వలను దీని శ్రుతులు – వీ. శ.ష. 3. యందు బెద్ద గానుపించె – కొన్ని ప్రతులు.

67 1. జెకురుట కాదు – అ. 2. బరగు బొగడ్త యెందాక – పెక్కు ప్రతులు ; పై గీర్తి పరగు నెందాక – వ.

68 1. లుపణంబుగా – య. 2. సందేశంబు – వ. 3. వచ్చి – కొన్ని ప్రతులలో లేదు. 4. కతండు – కొన్ని ప్రతులు. 5. ప్రాణంబు – ఆ.ఏ. 6. విదితం

బుగాఁ గొని వాని బ్రతికించెం గావున నీవును ధర్మంబు విడువక [7]యధర్మ్మ పేతులైన నీ కొడుకుల [8]వలని పక్షపాతంబు విడిచి తెఱంగు సేయుము వారును నాపదలేక [9]బ్రదుకుదురు [10]నీకును శోకంబు [11]లేక తక్కునని చెప్పి మఱీయును.

69 క. పాపంబులు గర్జము లని, యేపునఁ జేయంగ నవియు [1]నిం పగు ధర్మ
వ్యాపారంబు[2]లకార్యము, లై పరిణతిఁ బొందెనేని నట్టుల చెల్లున్.

70 చ. అది సభయే ప్రియం బెసఁగ నార్యులు నిల్వర యేని నార్యులే
మదిఁ [1]దలఁపంగ వారలు సమంచిత [2]ధర్మము వల్కరేని న
ట్టిదియును ధర్మ్మవే తగ ఘటించిన నిక్కము [3]లేదయేనిఁ దాఁ
బదిలపు నిక్కమే యొకనెపం [4]బిడు చొప్పగునేని భూవరా.

71 ఉ. నీతిపథంబునఁ బ్రజక[1]నేర్చుట యుత్తమభంగి [2]శౌర్యసం
జాతములై [3]కరం బలరుసంపద లొందుట మధ్యవృత్తి య
స్ఫీతములైన భారవహజీవనముల్ దలఁపం గనిష్ఠముల్
నీతికి జాహ్యులైన ధరణీవర మెత్తురె వారి నుత్తముల్.

72 ఆ. కయ్యమున[1]క యెపుడుఁ గాలుద్రవ్వుదురు నీ,పుత్రులెల్ల సూతపుత్రుఁడాది
యగుతదీయమంత్రు [2]లంతకు ముందర, బిరుదు లీవు నీతి తెరువు సారవు.

బుగా – ల. 7. యధర్మ్మోప హతులైన – కొన్ని ప్రతులు ; యధర్మ్మ పరులైన– ఊ.ఎ.య. 8. దెస – వ. 9. తక్కుదురు – ఐ.టి.వ. 10. నీవును శోకంబు పాలుగాక – వ.వీ.బ.ష ; నీవును లోకంబు ననిందగాక తక్కుదువని – వ. 11. గాక – కొన్ని ప్రతులు.

69 1. నెగ్గగు – వ. 2. లు – కొన్ని ప్రతులు.

70 1. బరికింప – ఖ.వ. 2. బుద్ధి దలంపరేని – ఏ. 3. లేనిదేని – స. పెక్కు ప్రతులు ; గాకవేని, లేని రీతి – వ.స. 4. బిటు చొప్పడు నేని – వ.

71 1. నేర్చిన నుత్తమ – స. 2. కార్యసం – ర.ల. 3. తగంబరుల – ఉ ; కరం బరుల – ల.వ.

72 1. కునెపుడు – పెక్కు ప్రతులు. 2. లందర కందరు – వ.

73 క. పాండవులు శౌర్య మొల్ల[1]ర, ఖండిత[2] నీతిప్రకారకార్యము [3]మెచ్చె
యుండుదు రెదు[4]రేచినఁ దుది, మండుదు రార్పంగ రాదు మఱి యెవ్వరికిన్.

74 క. తమతండ్రి భంగి నీకును, సముచిత[1]మగు భ క్తి సేసి సజ్జన[2]సుతమా
ర్గమున [3]నడచువారల [4]నీ,వ మలమతిం గన్నకొడుకుల ట్లరయఁ దగున్.

75 వ. అని పలికి [1]మఱియు నిట్లనియె.

76 క. కారణము లేకయును నుప,[1]కారపరత్వమున నొరుల [2]కార్యంబులకున్
[3]వారనియలజడిఁ బడియెడు, వారల చూ యేడుగడయు వారికి వధిపా

77 చ. ఒకరుని చేతి [1]ప్రాపును దదున్నతి ప్రాపును గాంచి యెల్ల వెం
టకును గొఅంతలేక పొగడం దగుసంపద నొంది యట్టి దా
[2]తకుఁ దుదిఁ గీడు సేసిన కృతఘ్ను నిపినుఁగునైన రోఁత పు
ట్టక కబళింపఁ గుక్కలు నొడంబడునే కురువంశ వర్ధనా.

78 వ. కావునఁ గృతము దలంపమి గీడు పాండురాజు [1]నీకుం బరమ భక్తుండు
పాండవులునుం దేజోలాభంబులు గావించిన వారలు వారల [2]నాదరింపు మని
చెప్పి [3]వెండియు నిట్లనియె.

---

73 1. కఖండిత – త.వ ; రఖండవినీతి – వ. 2. విక్రములు నీతికార్య – స.
3. మేలై – ల.శ.ష.స. 4. రేవినఁ – స ; రేచినమది – అ.ఈ.వ.

74 1. గతి భక్తి–కొన్ని ప్రతులు ; ముగ భ క్తి–కొన్ని ప్రతులు. 2. మతమా–న.బ.మ.స ;
మతిమా – వ. 3. దగ నడచు వారల నమల మతిం – వ. 4. నీదమలమతిం – స.

75 1. విదురుండు మఱియు – పెక్కు ప్రతులు.

76 1. కార పరాయణత నొరుల – ఔ ; కారత్వంబునను(కు) నొరుల – ఊ.త.
2. కార్యమునకు నొప్పారసి మలజడి – వ. 3. చారల జడిఁబడి తిరిగెడు – స.

పాలు సోమదత్తుఁ డాలంబునకు నిట్లు, నిశ్చయించి రచట నృపవరేణ్య.

230 క. నకులుఁడు సహదేవుండును, శకుని నులూకాది సుతుల సారస్వతులం
బ్రకట బలులైన కాళిం, గకులను సమయించువారు కౌరవనాథా.

231 క. కేకయులు మనలఁ గలసిన, కేకయుల జయించువారు కృతపుణ్యుఁడు సు
శ్లోకుఁడు ధర్మతనూజుఁడు, లోకోత్తరు [1]శల్యుఁ దా గెలుచువాఁ డధిపా.

232 వ. అట్టి పలుకుల [1]సమయంబున నచ్చోటఁ గొందఱు జనంబులు ధర్మనందను
నుద్దేశించి.

233 క. ఇతఁ డెక్కడ మద్ర మహీ,పతి యెక్కడ నితని కతఁడు పాటియె యనుడుం
బ్రతి వచనంబుల శల్యుని, యతి బల శౌర్యములు వారి కాతఁడ చెప్పెన్.

234 వ. ఇట్లు గాకయు నెవ్వరిమొగంబున నెవ్వరు వడిరి వారికి వార చాలి
యుండు[1]వా రని రివ్విధంబునఁ [2]గ్రొవ్వు మిగిలి కొఱంతలేని [3]తెగువం
దేజరిల్లుచున్నవారు నీకు నీ కొడుకునకు నెయ్యది గర్జంబై తోఁచె నదియ
చేయుం డనిన విని విచిత్రవీర్య తనయుం డిట్లనియె.

235 క. నా కొడుకుల కెక్కడి బ్రదు, కేకొలఁది దలంప నిప్పు డెన్నిన వీరా
నీకంబు సోర్వవచ్చునె, [1]యీ కూడిన సైనికులకు నే మనువాఁడన్.

---

229 1. సైంధవ కృపాశ్వత్థామ - వ.

231 1. శల్యునని గెలుచు - స.

232 1. పలుకు సమయం – కొన్ని ప్రతులు.

234 1. వారమని పూనిరివ్వి, వారని పూనిపల్కి – అని పాఠములు. 2. గ్రోధంబు-ల.
3. తెంకువ – ఐ.ఘ ; తెరంగునం – కొన్ని ప్రతులు.

235 1. కౌరవ సైనికులకు – స. పెక్కు ప్రతులు.

236 క. రాజు యుధిష్ఠిరుఁడై హరి
దా జయ [1]మొడఁగూర్ప నున్నఁ దత్సైన్యము రా
రా జిట్లు సరకు సేయమి
నా జన్మము దుఃఖభాజనం బగుటఁ జుమీ.

237 క. నా కుడుప నేల వశమగు, నీ కూడినభూపతులకు నింతియకాలం
బై కడ చన్నది సంజయ, నీ కీవగ వేల యింక నిలుపుము పలుకుల్.

238 వ. అనిన విని దుర్యోధనుండు నిజ జనకునితో నిట్లనియె.

239 ఉ. ఏమును బాండునందనులు నేకకులంబునఁ బుట్టి యొక్కచో
[1]నే మొకఁ డైనఁ జేసి గెడ నెప్డు చరించినయట్టివార ము
ద్దామ బలంబు శౌర్యమును దర్పము వారికి కల్గి వార సం
గ్రామమునఁ జయింతు రనఁగా నొక నిశ్చయ మెట్లు గల్గెడున్.

240 ఉ. వారిని వారివారి నిటు వర్ణన సేసెదు గాని మమ్ము మా
వారిఁ దలంప విప్పుడమి వారికిఁ బాయను [1]మాకు నంతయుం
జేరను ముఁ సృజించె విధి సిద్ధము దీని నొకండు మాన్పఁగా
నేరఁ డకారణంబ మది నెవ్వగ [2]లేటికిఁ [3]బట్టుకొల్పఁగన్.

241 వ. అనిన [1]విని సూతనందనునకు నంబికానందనుం [2]డిట్లను నా [3]కొడు
కున్మత్త ప్రలాపంబులు సేయుచున్నవాఁ డింతయ కాని సత్య ధర్మనయ
పరాక్రమ సహాయ సంపన్నులైన పాండవులఁ దనకు గెలువ వచ్చునే
తాను బ్రిబలుం డయినను బెనఁకువ గీడ కాక మే లగునే యది యట్లుండె
నొక్కటి యడిగెద సంజయా చెప్పుము.

---

236 1. మొడఁ గూర్పఁ గడఁగు – స.

239 1. నేమును వారు నుంబెరిగి యెప్పుడు గూడి చరించు వారముద్దామ – ర.

240 1. మమ్ము నంతయుం – స. 2. పేటికి – స. 3. నిండు కొల్వునన్ – ఔ.వ.

241 1. విని – కొన్ని ప్రతులలో లేదు. 2. డిట్లనియె – కొన్ని ప్రతులు. 3. కొడుకు రిత్త ప్రతాపంబులు వల్కు చున్నవాడు, కొడుకు ప్రలాపంబులు వలుకు చున్న వాఁడు – స.

242 క. సమరమునకుఁ బురికొల్పుచు, మముఁ దలఁచిన [1]నుల్లికుట్టు మాటలఁ దచ్చి
త్తము లుడికించుచుఁ బాండవ, సమితిం గడఁగించువా రచట నెవ్వరొకో.

243 క. నావుడు సంజయుఁ డిట్లను, దేవా పాండవులయలుక ధృష్టద్యుమ్నుం
డే వెరవుమాట నైనను, నే వోసిన యగ్నిభంగి [1]నిగుడం జేయున్.

244 వ. అతండు ధర్మ తనయుతో నిట్లను గాంగేయ కుంభ సంభవాది మహావీర
క్రూర సత్త్వ బహుళంబును గరిఘటా గిరికదంబ కలితంబును దురంగ
నికర తరంగ పరంపరా [1]ఘోరంబునగు కౌరవసేనా సముద్రంబునకు నేనొక్క
చెలియకట్టనై [2]నిలిచెద ననవుడు నయ్యుధిష్ఠిరుండు నీ వింతకుఁ జాలుట
యెవ్వరు నెఱుంగరే యెట్లును సంగరంబున మమ్మొద్దరింపు మనియె నిట్లు
గొనియాడిన నాతండు నాదెసం గనుంగొని సంజయా మీవారల కెల్లనుం
దెలియం జెప్పు మిశ్వరాదిదేవతలు సమకట్టినసవరణగల యర్జునుచేత నిర్జింపఁ
బడిన యుత్కృష్టజాతు లనేకు లగుట యెఱుంగుదుర కాదె మనుష్యు లతని
కెంతపెద్ద [3]యిట్టిజెట్టి వెన్నఁదన్ని చూడఁగలవాఁడు గావున మము
బోంట్లెల్లఁ బోక పెనంగినం బోరు భరంబైనం బ్రాణంబులపై వచ్చునంత
కంటెను బరమదయాపరుండైన పాండవాగ్రజుమఱువు సొచ్చి బ్రదుకుం
డను మంతలంతలు దప్పులుసేసితి మని [4]తలంక వలవ దెంతలు సేసినను గాం
తేయ పూర్వజుండు శాంతిసుధానిధి యగుటం జేసి శరణు సొచ్చినం గాచునని
పలికె ననిన విని ధృతరాష్ట్రుండు దుర్యోధనున కిట్లనియె.

245 క. పరిజనులకు నీకును ని
ద్ధరలోన సగంబు సాలుఁ దక్కటిసగముం
గర ముచితంబుగఁ [1]బాండవ
వరుఁడగు ధర్మజున కిచ్చి బ్రదుకుము నెమ్మిన్.

---

242 1. నుల్కుపుట్టు – ఎ.వ.స.

243 1. నెగడం – బ.మ.వ.స.

244 1. ఘోషంబును – న.ల. 2. నిల్వెద – ఖ.ల. 3. యెట్టి – ఖ.స; యిట్టి జగ
జెట్టి – కొన్ని ప్రతులు. 4. తలంప – క.మ.య.ర.

245 1. ధార్మి కవరు – ఆ.

-: ధృతరాష్ట్రుఁడు దుర్యోధనునితో సంధిసేయుమని చెప్పుట :-

సం. 5–57–4.

246 చ. చెనఁకువ నాక[1]యేల మనచెడ్డల కెవ్వరి కియ్యకోలు గా
దనుచితవృత్తి గాన గురుఁ డాదిగ నాప్తులు బంధుమిత్రులుఁ
గొనకొని పోరికిం జొర రకుంఠిత తేజుఁడు ధర్మపుత్రుఁడా
తనిఁ దగఁ గూడి మన్కి [2]ప్రమదం బగు గౌరవజాతి [3]కెంతయున్.

247 వ. అని చెండియు.

248 క. కర్ణుండు రేఁచి చెట్టఁగ
దుర్ణయపరులైన శకున దుశ్శాసను లీ
నిర్ణయమె మే లనఁగ నీ
కర్ణములకు నించు నెట్లు కార్యవచనముల్.

249 వ. అనినఁ గటకటంబడి సుయోధనుం డిట్లనియె.

250 క. [1]నీచెప్పెడి పెద్దలు ద్రో
ణాచార్యులు మొదలుగాఁగ [2]నని కొల్లని వా
రై చేరనివారిం గొని
యే చక్కం బెట్టువాఁడ నేఁ బాండవులఁ.

251 శా. [1]రాధేయుండును దుస్సనేనుఁడును బోరం బ్రాపుగాఁ బాండవ
క్రోధజ్వాలల [2]నార్తు నొండొకఁడు నాకుం[3]దోడె నీ వింక నఁ
బాధం బెట్టకు వాఁడి సూదిమొన [4]మోవం జాలునంతైన నే
నీధాత్రీతల మీను వారలకు [5]నాకేలింత నేగిం బడన్.

---

246 1. కాదు మన – స. కొన్ని ప్రతులు. 2. యుచితంబగు – త.వ. 3. కింత కున్ - స; కంతకున్ – కొన్ని ప్రతులు; కెప్పుడున్ – ఇ.ఈ.ర.

250 1. చెప్పిన – కొన్ని ప్రతులు. 2. నాకొల్లని - వ.

251 1. 'ఖ' ప్రతిలో 252.వ. వచనమైన "అనిన గాంధారీ" అనునది యిచ్చట నుండి యీ పద్యము 253 వ. పద్యమైన " నీకు నంతవగవ ". తరువాత నున్నది. 2. నోర్తు – ఆ.వ. 3. బ్రాపె – వ.స. 4. మోపం – కొన్ని ప్రతులు. 5. నాకేలంత – ఘ.స; నాకింతేల – క.బ.మ.య.ర.వ.

252 వ. అనిన గాంధారీవల్లభుం డతని కిట్లనియె.

253 ఆ. నీకు నంత వగవ నీపోవు తెరువునఁ
బోవువారు గాఁగఁ బూని యున్న
వారికెల్ల నేను వగచెదఁ గయ్యంబు
వలవ [1]దుడుగుమయ్య చలము గొనక.

254 చ. ఉభయబలంబులుం బొగడ నుగ్రత భీముఁడు విస్ఫురద్గద
రభస మెలర్పఁగుంభములు ద్రవ్యఁగ [1]ద్రేసిన నెత్తు రొల్కఁగా
నిభములపిండు [2]గావిసెలయేఱులతోడి నగంబులట్లు సం
క్షుభితములై [3]పయిం బఱవఁ[4]జూచి తలంచెదు నాదువాక్యముల్,

255 చ. ఉఱక ధనంజయుండు వివిధోగ్రశరంబుల నొక్కమాత్ర నే
డ్తెఱ [1]నుఱుమాడినం బుడమిఁ దెళ్ళిన నీదగుసైన్య మంతయున్
నఱికినఁ బడ్డ ఘోరవిపినంబు విధంబున నున్నఁ జూచి య
త్తటి నయినం [2]దలంచె దుచితం[3]బగు నావచనంబుఁ బుత్రకా.

256 వ. అనిపలికి యతనివల[1]నం బలుకు గానక మనంబు [2]మరలం బెట్టికొని కొడు
కులు జయింప నోపుదురొకో యను[3]నాస సంజయుదిక్కు [4]మొగంబు సేసి
పాండవ కౌరవ పక్షంబులం గలవారి [5]నడుగుచుం గొలందులు దలపోయుచు
నాతని వచనం[6]బులను దనవిచారంబులను బలాబలంబులు నిశ్చయించి
పాండవేయు లెక్కు డవుట యెఱుంగుచుఁ గ్రమ్మఱ నాసూతపుత్రుతో

---

253 1. దుడుగ వయ్య చలము మాని – ఖ.గ.స.

254 1. మోదిన – ర.స ; నేసిన – కొన్ని ప్రతులు. 2. గాగసెల – వ. 3. మహిం
బడఁగ – వీ.శ.ష. 4. జూడుము నా వచనంబు పుత్రకా – వ.

255 1. దునుమాడి – ర. 2. దలంచెదుచి – ఖ.వ ; దలంపుముచి – వా. పెక్కు
ప్రతులు. 3. బుగ – ఐ.ఔ.స.

256 1. నజంకు – ఖ.న. 2. మొగుడం – స. 3. నాసం జేసి సంజయు – పెక్కు
ప్రతులు. 4. మొగంబై పాండవ – పెక్కు ప్రతులు. 5. తారతమ్యంబు లడు
గుచు గొలందులు – కొన్ని ప్రతులు. 6. బులను – కొన్ని ప్రతులు ; బులం

లెక్కలు వెట్టుచుం [7]బోలించుచుఁ బెద్దప్రొద్దు వితర్కించి కౌంతేయులశక్తి దేవశక్తియు గాంధారేయుల శక్తి [8]మనుష్య[9]శక్తియుంగాఁ దెలిసినవాఁడై యంబికానందనుండు నిజనందనునితో నిట్లనియె.

257 క. నరుఁ డగ్ని దేవుఁ దనకును
వరదునిఁగాఁ గొలిచినాఁడు వానికిఁ గేతు
స్ఫురణం బాదిగఁ గలసం
గరపరికర మెల్ల నతఁడు గావించె[1]దయఁ.

258 వ. అదియునుంగాక ధర్మదేవతయు వాయుదేవుండును వాసవుండును నాశ్వినులును వారలకుఁ బాండురాజుతోడివారలు వారి నొకకీడునం బొరయకుండ రక్షింతురు గావున భీష్మద్రోణ ప్రముఖులకుఁ బాండవులం బరిభవింపరామి దెల్లంబు.

259 క. [1]దేవత లేటికిఁ బార్థుఁడు
దేవసముఁడు గాఁడె వాఁడు [2]దివిజులచేతం
[3]బోవనిదై తు[3]లఁ జంపఁడె
యీవును నీవారు నతని నెఱుఁగరె చెపుమా.

260 వ. కౌరవులకు వచ్చిన యిమ్మహాభయంబునకుఁ బ్రతీకారంబు శాంతిం గడచినయది లే దెన్నిభంగులఁ జూచినఁ గయ్యం బుడుగుటయ మనకుం గర్తవ్యంబై యున్నయది యుపశమింప[1]వయ్య దీర్ఘవైరంబు వలవ [2]దనినఁ దండ్రికి గొడు కిట్లనియె.

దన – వా. 7. జాలించుచు – ఖ.న వ.స. 8. మానుష – కొన్ని ప్రతులు. 9. శక్తియుంగా – కొన్ని ప్రతులు ; శక్తంగా – వా.

257 1. దగన్ – వ.స. కొన్ని ప్రతులు.

259 1. దేవపతి సుతుడు సంజయ దేవేశ సముండు గాడె దివిజుల – ప. 2. త్రిదశుల చేతం – ట. 3. జావని – ఇ.ఈ.ర.వ.

260 1. వలయు దీర్ఘు – ఐ. 2. దుడుగు మనిన – ర.వ.

261 క. దేవత లర్జునునకుఁ [1]దో ,డై వత్తు రనంగ వలవ దది [2]యెట్లనినఁ
దేవత్వము రాగద్వే, షావేశము లేమిఁ గాదె యైనది మొదలన్.

262 వ. కావున వారొకళ్ళ వారుం గా రట్లుం గాక పఱు[1]పాతులై పూని వత్తుర యేని
నది దేవత్వంబు గా దట్టిదేవత్వంబున నర్జునుండును సురఱితుండు గానేరఁడు
నీకు నాపనికిఁ జింత వలవ దని పలికి వెండియు నిట్లనుఁ బెఱిగి వచ్చు కార్చిచ్చు
నుడుపను బాషాణవర్షంబు వారింపను మహావాయువు నిలుపను నీళ్ళు
గట్టిగా నభిమంత్రించి వానిపైఁ గరితురగాదుల నడపింపను నాసేన నడచు
నప్పుడు వలసినచోట జలంబు [2]లుత్పాదింపను జాలుదు సింహశరభశార్దూల
భూత బేతాళాది క్రూరస త్త్వ సంరంభ స్తంభనప్రకారం బెఱుంగుదు [3]మి త్ర
శత్రువిషయంబులై న శుభాశుభంబులు వలయుభంగి నావహింప నేర్తు
మఱియు నానావిధసిద్ధి[4]ప్రదంబు లగు [5]మంత్రధ్యానాద్యనుషానంబు[6]ల
నాకుం గొఱంత లేదు నీచెప్పిన యగ్నిప్రముఖదేవతలం ప్రసన్ను లగు నట్లుగా
నారాధించినవాఁడ వారికి నాకుం బోలె మహానుభావంబు గలిగినఁ బదు
మూఁడువత్సరంబు లబ్భంగి నిడుమలం బడుదురె వినుము చెప్పెద.

—: దుర్యోధనుఁడు తండ్రితోఁ దనబల పరాక్రమంబు సెప్పుట :—

సం. 5—60—20.

263 క. ఏ నలిగిన [1]వారిని సుర, లై నను రక్షింప నోప రమరు లలిగినం
బూని చెడకుండఁ గాతును, మానవు లొక[2]సరకె నాకు మనుజాధీశా.

264 తే. గర్వమున నాడు మాటలు గాఁ దలంప
వలవ దిది యెల్ల నిక్కంబు వసుమతీశ
నన్ను నేఁ జెప్పికొందునే యెన్నఁ డైన
[1]నాత్మ సంస్తుతి పౌరుషం బగునె చెపుమ.

---

261 1. దిక్కై — వ. 2. యెట్లన్నన్ — ఈ.వ.

262 1. పాతంబునంబూని — అ.ఇ.ఈ. 2. లగల్పింపను — మ. 3. 'త' ప్రతిలో యిచ్చట నుండి గల పై వచనము '263' వ పద్యము తరువాత కలదు. 4. ప్రకరణంబులగు — స ; ప్రకారంబులగు — అ. 5. మంత్ర తంత్ర — క.ప. 6. లునాకు గలవునీ — శ.ష.

263 1. వానిని — ఖ.ర.ల. కొన్ని ప్రతులు. 2. సరియె — వ.స. కొన్ని ప్రతులు.

264 1. యాత్మ పౌరుష సంస్తుతి యగునె చెపుమ — ఏ.

265 వ. ధర్మతనయాది పాండవేయులును ద్రుపదాది పాంచాలురును విరాటాది మాత్స్యులును వాసుదేవాది యాదవులును మఱియునుం గేకయ పాండ్య మాగధ చైద్య ప్రముఖ నిఖిల దండనాయకులును నాబారిం బడి మున్నీరు సొచ్చిన యేఱుల చందంబున నడంగి పోవుట యవధరించెదు గాక వారెల్లఁ దేజో ధైర్యపరాక్రమోపాయ విచార వివేకంబుల నాయెత్తు వత్తురె పితా మహద్రోణ కృపాశ్వత్థామలు శస్త్రాస్త్ర విషయంబుగా నేమేమి యెఱుంగుదు [1]రెంతంత నేర్తు రదియెల్ల నెఱుంగుదు నంతయు నేర్తునని పలికి యందఱు వెఱఁగుపడి యుండం దాను సంజయుతో సంగరంబు తెఱంగు నాలోచనంబుగాఁ బాండవుల[2]దెస మాటలాడుచుండఁ గర్ణుండు ధృతరాష్ట్రుం గైకొనక ధార్తరాష్ట్రునకుం బ్రియంబుగా నిట్లనియె.

266 క. గురునలుక నాకు నస్త్ర
స్ఫురణ మెడలె నండ్రు జనులు బొం కది పూజా
పరతమెయి నమ్మనీశ్వరు
కరుణ [1]గొఱలి మగుడఁ బడయఁ గాంచితిఁ [2]బ్రీతిన్.

267 ఉ. కావున నస్త్రశస్త్రము లఖండిత సంపద [1]నొంది [2]యుండు దే
వావలి కైన నన్నుఁ జెనయఁ భర మేఁ గలుగంగ నర్జునుం
డే విడిపించు మేదిని గడింది మగంటిమి యుల్లసిల్లఁగా
నీవు బలంబు మెచ్చ నని నిల్చెద గెల్చెదఁ బాండవేయులన్.

268 శా. గాంగేయాదులు [1]నీ కడఁ నిలిచి వేడ్కఁ జూడఁ[2]గా సర్వ సే
[3]నాంగాంగంబుల మీఁద గాలియును జిట్టాడంగ నీ కేను [4]వీఁ
కం గౌంతీయులఁ దాఁకి తత్తనువు లుగ్ర[5]స్ఫార బాణాళిఁ గూ
లం గోదండ విలాపముల్ మెఱయ లీలం బోరఁ గ్రీడించెదన్.

---

265 1. రంతయు నేర్తునని పలికిన నందరు – త. 2. వలని వి.శ.ష.

266 1. వడసి – ర.శ.ష.స. 2. బుద్ధిన్ – న.

267 1. గల్గియుండ – ర. 2. యుండ – స. కొన్ని ప్రతులు.

268 1. నాకడన్ – స.ఐ. 2. గౌరవ్య – ఇ. 3. నాంగశ్రేణుల – అ. 4. పోరం గౌంతేయుల – ర. 5. స్ఫూర్తి – బ.

269 వ. అనిన విని [1]యిననందనునకు మందాకినీనందనుం డిట్లనియె.

270 క. కాలుఁడు ప్రేరేపఁగ నిటు, ప్రేలిన యంతటన నిన్నుఁ బెద్దగఁ దలఁపం
బోలునె [1]మాకును నుడుగుము, చాలుదు నీ వెల్లపనులు సాధింపంగన్.

271 ఉ. కూలెడువారె పాండవులు ఘోరపుఁ బోర నొకం డొకండ యీ
చాలెడు వార లెల్ల మును చావఁ గ్రమంబున సేన లన్ని యుం
గూలఁగఁ గౌరవుల్ పిదపఁ గూలుదు రింతియ [1]కాక నోరి[2]చే
కేల వృథాభిమానమున నన్నియుఁ బ్రేలెదు సూతనందనా.

272 తే. దివిజ పతికి నీకు నిచ్చిన [1]తీవ్ర శక్తి
చేతఁ గవ్వడి వడునని [2]చూతువేని
వాసుదేవుని చే నది వ్రయ్య లయ్యెఁ
దునియ లయ్యెను బొడి యయ్యెఁ దొరఁగు ధరణి.

273 క. సర్ప ముఖ శరము గల[1]దను
దర్పంబునఁ గ్రీడిఁ దొడరఁ దలఁపకు హరి పెం
పేర్పడఁగ నదియ కాదట
తీర్పవలయు [2]వాని నెల్లఁ దీర్చు నరునకై.

274 వ. అని పలికి ధృతరాష్ట్రునితో నిట్లనియె.

275 క. జ్ఞాతులు దమలోఁ [1]బొందినఁ, జేతో మోదమున వెలిఁగి చెలు వొందుదు ర
న్నితిం బాసిన విగత వి,భూతిం [2]గడ కొఅవు లట్ల [3]పొగయుదు రధిపా.

---

269 1. సూత – వి.శ.ష.

270 1. మాకడనుడుగు – అ.

271 1. నోటి మాటచేటుల – ఏ.ణ 2. చేదేల – మ.య.వ.

272 1. దివ్య శక్తి – ల.స. 2. చెప్పెదేని – ల.స.

273 1. దని – కొన్ని ప్రతులు. 2. దాని నెల్ల – ఉ.ఎ.

275 1. బొందిన చేతో మోదంబు నెలిఁగి – స. 2. కారవులు మీద పొగయు – ఝు.
3. పొలయుదు – స ; పొగయు దురనఘా – ఊ.ఎ.య.

276 వ. కావునఁ దమలో విరోధం బొప్పదు సంభాషణ [1]సహ భోజనాది సత్కారంబులను సవినయ వర్తనంబులను బ్రీతులైన జ్ఞాతు లిహ పరార్థ సాధకులగుదు రని చెప్పి వెండియు.

277 క. విను మే నొక శైలమునకు, మును భూసురవర్గ సహితముగ నొక పనికిం
జను నెడఁ జన రానితటం,బున నొకజు న్నుండె దానిఁ బొగడిరి తజ్జుల్.

278 తే. దీని తేనియఁ ద్రావిన మానవులకు
జరయు రుజయును డప్పియుఁ జావుఁ గలుగ
దనఁగఁ గొందఱు బోయలు విని కడంగి
యుఱక మొఱకులై [1]చటిఁ బడ నటికి రపుడు.

279 వ. ఇట్లుటికి మృతిం బొంది రట్లపోలె నవినీతు లైన నీ కొడుకులు పుడమి యెల్లను దార యేలుతీపుఁ జూచెదరు గాని తమ పొలిసి పోవుటం గానరు వీర లర్జునుతోడం బెనంగి [1]మాన ప్రాణంబులు దక్కించుకొనువారె యట్లుంగాక సమబలు[2]లైనను గయ్యంబునఁ గదా వీరౌదురు వారౌదు [3]రన వచ్చు నది యేల నీలోనికి ధర్మనందనుం దెచ్చికొనుటయ నీకుఁ గర్తవ్యం బనిన బాహ్లీకుండు ధార్తరాష్ట్రున కిట్లనియె.

280 క. కసు బ్రిమసిన తెరువరి తన, కనపాయం బైన మార్గ మరసి తగ నెఱిం
గినవారు సెప్పఁగాఁ గై,కొనని కరణిఁ దగిన [1]వెంటకుం జొర వకటా.

281 వ. అనిన వైచిత్రవీర్యుండు దుర్యోధనున కిట్లనియె.

---

276 1. సంభావనాది – కొన్ని ప్రతులు ; సంభోజనాది – కొన్ని ప్రతులు.

278 1. చటిలోని కుటికి – న. కొన్ని ప్రతులు ; చటిదిగనుటికి – ఘు.స.

279 1. తమ ప్రాణంబులు – వ.స ; మానంబును ప్రాణంబులు – కొన్ని ప్రతులు.
2. లైనంగదా కయ్యంబున వీరౌదు – ఖ.న.వ. 3. రను తలపోఁతలవి యేల–న.
వ.వీ.శ.ష.

280 1. మాటకుం – ఏ.ఐ.చ.

282 మ. కొడుకా యే నెటు లట్ల బాహ్లీకుఁడు నీకుం గూర్చు భీష్ముండు నీ
యెడ [1]సస్నేహుఁడు వీరి మాట విను మే మీ మువ్వురఁ మన్ననల్
వడయంగాఁ దగునట్టివారము నినుం బార్థింపెదఁ ధర్మజుఁ
విడువంగాఁ దగ దిమ్మ వారలకు నుర్వీం బాలు నెమ్మిం దగన్.

283 క. [1]అనినను వెండియు నొడఁబా
టునకుఁ [2]జొరని దానికిం గొడుకుతోడఁ గడుం
గినిసి ధరణీశ్వరుం డి
ట్లనుఁ గొలువున నున్న [3]వార లందఱు వినఁగన్.

284 తే [1]బవరములు గావె విటిగిన బార సాఁప
వచ్చునే యొక్కరుండ విచ్చుఁ డడరి
పసులఁ [2]బెట్టించునపుడు నీ బలము [3]విఱుగ
దయ్యెనే నీవుఁ గర్ణుండు నచట లేరే.

285 వ. అని రాధేయుదిక్కు మొగంబై [1]మఱియు నిట్లనియె.

286 ఆ. నాఁటి కొలఁది గాదు నారాయణుఁడు నొగ
లెక్కఁ గెలన భీముఁ డేచి నడవ
ననుజ తనుజ సహితుఁడై వచ్చు విచ్చు
మార్కొనంగ వశమె మనకుఁ గర్ణ.

287 చ. [1]బలమును దర్పముఁ మెఱయ బంటుతనంబున నీవు పాండవే
యుల నని మార్కొనం గడఁగు టొప్పెడు [2]తెం పగుఁ జచ్చి శుద్ధుడై
పలుకులు మాన్ప భృత్యుఁ డను [3]పాటి దలంచెద విట్లు మేలె య
చ్చలమున నీ సుయోధనుని చావున కోర్చుట గాదె యెంతయున్.

---

282 1. సుస్నే – కొన్ని ప్రతులు.

283 1. అని వెండియు – ఐ.వ.ష. 2. జొరమికింగొడుకు – వ. 3. రాజులందరు–న స.

284 1. బరవసము–జొ.స. 2. బట్టించు–స. కొన్ని ప్రతులు. 3. విరుగ డయ్యెనే–య.వ.

285 1. మరియును – పెక్కు ప్రతులు.

287 1. బలిమియు – వ.స. 2. తెంపున – అ.ఊ.గ.స. 3. పాడి – స. పెక్కు ప్రతులు.

288 వ. అనిన విని కానీసుండు సంక్షుభిత మానసుండై యిది యెల్ల నిట్లయ్యె నిట్లుంగాక [1]తక్కిన యది యట్లుండె నదీసూనుండు నన్ను నిరాక[2]రించి పలికిన పలుకుల ఫలం బనుభవించుం గాక యని యతని నుద్దేశించి యిట్లనియె.

-: కర్ణుఁడు భీష్ముపై రోషముచేత నస్త్ర సన్న్యాసంబు సేయుట :-

సం. 5–61–13.

289 తే. నీకు నాలావు తోడ్పాటు [1]లేక యుండ
వలయు నీతెగు నంతకుఁ గలన నిలువ
నాయుధంబులు విడిచితి నంతమీఁద
[2]మెఱసి బల వికర్మంబులు నెఱపువాఁడ.

290 వ. అని శస్త్ర సన్న్యాసంబు చేసి కొలువున నిలువ నొల్లక దిగ్గన లేచి పోయి నట్టియెడ శాంతనవుండు నవ్వుచు దుర్యోధనునితో నిట్లనియె.

291 క. అంతకుఁ జాలఁడె కర్ణుం, డింతకు మును బాసయిచ్చి యెన్నఁడు బొంకం
డింతటి మానిసి యలిగినఁ, గొంతేయుల కెట్లు బ్రదుకఁగా వచ్చు ననినన్.

292 క. అని వెండియు నిట్లను నా, తనిమాటల [1]కెట్లు గడఁగి ధర్మతనయుతో
నని సేయక తక్కవు నీ, వనుమానము వాయఁ జూడు మతనిని నన్నున్.

293 వ. ఏను [1]బాహ్లీక ద్రోణప్రముఖులు గనుంగొనుచుండఁ బ్రతివీరుల ననేక సహస్రంబుల సమయించెదఁ [2]బిదప రాధేయురణంబునుం జూచెదవు గాక యనిన విని దుర్యోధనుండు గర్ణపక్షపాతియు నవినీతుండును నగుటం జేసి సహింపక పితామహుతో నిట్లనియె.

---

288 1. తక్కినప్పటి కదియట్లుండె – ఒ.న.స. 2. రించిన ఫలం – స.

289 1. గాక – ఔ.ఖ.ల. 2. నిలిచి బల – స. కొన్ని ప్రతులు.

292 1. కెల్ల – కొన్ని ప్రతులు ; కెట్లు ధర్మ తనయుని తోడన్ – స.

293 1. సోమదత్త బాహ్లీక – ఇ.ఈ.వ. 2. పదంపడి రాధేయు చేయు రణంబు – పెక్కు ప్రతులు.

294 చ. ఎటిఁగి యెటిఁంగి యొండె [1]మది నేది యెఱుంగక యొండె నెప్డు నం
దఱు వినఁ బాండునందనులు దర్పితులై యని గెల్తురందు ముం
దఱ నిను బాహ్లికు గురునిఁ దక్కటి[2] వారిని నమ్మి[3] యేను నే
ర్తెఱ నని సేయఁ బూనితిఁ గడింది మగంటిమి [4]తోడు సాలదే.

295 ఉ. కర్ణుఁడు దుస్ససేనుఁడును గల్గఁగ నా కొరు లేల సద్భటా
కీర్ణవిరోధి సైన్యముల గెల్వఁగఁ జాలుదు మేమ మాకు నీ
యర్ణవవేష్టితక్షితి యనర్గళవిక్రమ మొప్పదక్కు మా
నిర్ణయ మెల్ల నిట్టి ద[1]వినీతియొ నీతియొ చూడుమీ [2]తుదిన్.

296 క. అనుపలుకులకు విషాదముఁ
దనుకఁగ ధృతరాష్ట్రవిభుఁడు దననందను నే
మనియుం బలుకఁగఁ జాలక
[1]వెనుఁబాటున నిట్టు లనియె విదురునితోడన్.

297 తే. మృత్యు పాశోప[1]హతుఁ డయ్యె మీఁదు లేక
సూతనందనుతోఁ గూడి నాతనూజుఁ
డకట [2]నాశంబుఁ బొందువాఁ డయ్యె మనకు
నింకఁ జేయం[3]గ నగుపని యెద్ది చెపుమ.

298 వ. అనిన విని విదురం డతని కిట్లను మనవారలు మున్న [1]దుర్బలులు తమలోనం
బెనంకువ లయి విరసవచనంబు లాడుచు నింతలు వుట్టించుట యిది యర్జును
నకుఁ [2]గార్యసాధనం బింతియ కాక యే మనువారము వారలు బంధు

---

294 1. మరియేది – ఖ.ప.య.ర. 2. వారల నెల్ల నమ్మియే – అ.య.ర ; వారిని చాల నమ్మియే – ఔ.బ.వ. 3. యొక్కయే – కొన్ని ప్రతులు. 4. యుల్ల సిల్లదే –స.

295 1. యనీతి – ఖ.స. కొన్ని ప్రతులు. 2. తటిన్ – స.

296 1. వినుఁబాటున – వ.స ; వెను బాటున – ఇ.ప.బ.వ.

297 1. నిహతుఁడై మీఁదెఱుఁగక – స ; హతుఁడయ్యె మీఁదెఱుఁగక – వీ.శ.ష. 2. నాకంబు – ఖ. 3. గదగు – అ.క.న.వ ; గఁగల – వీ.శ.ష.

298 1. దుర్జనులు–ఔ ; దుర్బుద్ధులు–అ.ల.శ. 2. కార్యంబింతయ–వా. కొన్ని ప్రతులు ;

మిత్రిసహాయులుం దారును నొక్క[3]తలంపువార లయి యున్నవారు వలవని యీవెంగలి మాటలు విడిచి పాండవులం బిలువం బనిచి తగవు నడపుట దక్క మనకుఁ జేయం దగుపని వేఱొండు గలుగునే యని చెప్పిన ధృతరాష్ట్రుండు సంజయు చెప్పిన కార్యవచనంబుల కొఱంత వినం గల వాఁడై యతనిదిక్కు మొగంబు సేసి.

299 క. మును వరుసతోడఁ దన[1]తలఁ
చినయన్నియు నీవు వినఁగఁ జెప్పి తగవుమై
నిను వీడుకొల్పునెడ న
ర్జునుఁ డేమని [2]నిశ్చయించెఁ జూతము చెపుమా.

300 క. అని యడిగిన సంజయుఁ డి
ట్లనుఁ [1]దుదిఁ బార్థుండు నిశ్చయము సేసి సుయో
ధనుతో [2]నిందలి పెద్దలు
వినఁగా నను మన్నపలుకు వినుము నరేంద్రా.

301 మ. కురువంశోత్తముఁడై న ధర్మజుఁడు నాకుం దండ్రిపా లీఁ దగుఁ
ధరలో సా మని తాన పల్క వినియుఁ దర్పంబుమై నీక త
క్కిర యేనిం జటు[1]లాస్త్రదీయ విశిఖాగ్నిజ్వాలలం దాహుతుల్
వరుసం బెట్టుదు ధార్తరాష్ట్రితతి నైశ్వర్యం [2]బవార్యంబుగన్.

302 వ. అని పలికి కాఁగలించుకొని భూషణాంబరాది కమనీయ వస్తువు లొసంగిన నేనునుం బాండవులను వాసుదేవుని సవినయంబున వీడ్కొని యింతవట్టను దేవరకు నెఱింగింప వేగంబ వచ్చితి ననిన నమ్మాటలు దుర్యోధనుం డాదరింపక పెడచెవులం [1]బెట్టె ధృతరాష్ట్రుండును లీచ్చవడి యూరకుండె నప్పు డయ్యిరువుర పాలను సంజయుం డొక్కరుండు దక్క నయ్యాస్థానంబున నున్న సమస్త జనంబులును దిగ్గన లేచి తమతమ [2]నివాసంబులకుం [3]బోయిరి తదనంతరంబ.

గార్య సాధనం బింతియ — ప వీ.శ.ష. 3. పై యున్న వారు — అ.ఎ.త.య.వ.

299 1. వలచిన — య.స. 2 నిర్ణ — కొన్ని ప్రతులు.

300 1. మది — ఖ.వ.స. 2. నందలు — ఈ.ఏ.చ.ణ.వ.స.

301 1. లాస్త్ర శస్త్ర విశిఖా - స. 2. బుతోఁ గూడఁగాన్ — ఖ.గ.న.వ.వీ.శ.ష.స.

302 1. బెట్టిన—కొన్ని ప్రతులు. 2. నికేతనంబులకు—ఖ.న.వ. 3. జనిరి - కొన్ని ప్రతులు.

303 క. తనుజ వశవర్తి యగు న, మ్మను జేంద్రుఁడు దన సుతుండు మర్దింపఁగ నో
పునో యనిఁ బాండు తనూజుల, నను మతి సంజయు[1]నితోడ నాడె దురాశన్.

304 సీ. ఈ రెండు [1]వీఁకుల తారమ్యంబులు నెఱుఁగుదు [2]పోరైన నెవ్వరో ర్తు
రిది నిశ్చయింతమే యెందు నుపాయంబుఁ బౌరుషంబును గలవారు గలరు
చూతము చెపు మన్న సూతనందనుఁడు న న్నడిగెద వే నొంటి యడుగవలదు
మీ యయ్య సాత్యవతేయుఁ [3]డీయెడకు వేంచేయునట్లుగ భక్తిఁ జేసి తలఁపు

తే. [4]పిలువఁ బంపు గాంధారి వారలు వినీతి
రతులు నిశ్చయ [5]విదులు ధర్మజ్ఞ చిత్తు
లుల్లమున నీ కసూయాదు లొదవె నేని
[6]పూని మాన్పంగ నేర్తురు మానవేంద్ర.

-: కృష్ణ ద్వైపాయనుఁడు ధృతరాష్ట్రుని యొద్దకు వచ్చుట :-

సం. 5-65-8.

305 వ. అనిన విని యంబికా నందనుం డట్లకాక యని యొక కంచుకిం బిలిచి పానిం
బుచ్చి గాంధారి రావించి [1]సద్భక్తి తాత్పర్యంబునఁ గృష్ణ ద్వైపాయన
మహాముని దలంచిన దివ్యబోధ మహనీయుండైన మహాత్ముండు
విజయంచేయుటయు నందఱు దండ ప్రణామంబులు సేసి సమున్న తాస
నంబున నునిచి యర్ఘ్య పాద్యాది విధులం బూజించి యున్న సమయంబున
ధృతరాష్ట్రుండు విన్నపంబు సేయకమున్న యమ్మహా[2]పురుషుండు ధృత
రాష్ట్ర సంజయుల చిత్తవృత్తులు దాన యెఱింగిన వాఁడగుటం జేసి
సంజయువలనఁ బ్రసన్న దృష్టి నవలోకించి యతని కిట్లనియె.

---

303 1. నకిట్టులనియె దురాశన్ – స. పెక్కు ప్రతులు.

304 1. పిల్లుల – ఖ స; వీడుల – స. పెక్కు ప్రతులు. 2. పోరైన – వ. 3. డిందు
లకు – స. 4. పిలువఁ బంపుము గాంధారిఁ బ్రియముతోడ, నిశ్చయింతురు ధర్మ
వి(సు)నీతులగుచు, నుల్ల – స. 5. మతులు – కొన్ని ప్రతులు. 6 వాని – స.
కొన్ని ప్రతులు; దాని – స. కొన్ని ప్రతులు; వారు మాన్పంగ నేర్తురు కొర
వేంద్ర – ఆ.ట త.ప.

305 1. స (న) భక్తి – ఐ.క.ఖ.చ.ణ.న.బ.వ.స. 2. త్ముండు ధృత – ఔ.బ.వ.

306 క. నీవు సమస్తము నెఱుఁగుదు, గావున [1]నీ కూరకుండఁ గాఁ దగదు ధరి
త్రీ వల్లభుఁ డడిగిన పని, యీ విధ మని తెలియఁ [2]బలుకు మేను వినంగన్.

307 వ. అనినఁ బ్రసాదం బని సంజయుండు ధృతరాష్ట్రున కిట్లనియె.

308 క. ఆ సేనకు నీ సేనకు, వాసి యడిగె దీవు నన్ను వసుదేవసుతుం
డా సేనఁ గలఁడు తత్సను, నీ సేనం జూపుమా న[1]రేశ్వర నాకున్.

309 వ. వాసుదేవుం డెట్టివాఁ డని యడిగె దేనిం జెప్పెద.

310 చ. జగముల నన్నిటిం దన వశంబుగఁ జేసిన వీరు [1]భంగమున్
బగయు లలాటలోచనుఁడు [2]వాపఁగఁ బేర్చిన యట్టిబాణు నొ
క్క గడియలోన గర్వ మడఁగం బటిమార్చె సురేంద్రకల్పకం
బు గరము లీలఁ దెచ్చె హరి భూరి పరాక్రమ మప్రసిద్ధమే.

311 ఆ. అధిక దుష్కరంబులైన కార్యంబులు
క్రీడలోలెఁ [1]జేయుఁ గేశవుండు
విను మతండు పార్థు నెనసి [2]యేకార్థుఁడై
యుండు బూర్వ భవ సఖుండు గాన.

312 వ. అట్టి వాసుదేవుని చక్రంబు నిజ మాయా బలంబునఁ బాండవుల సర్వ సమర సాధనంబులయందును సూక్ష్మరూప [1]వ్యాపియై నిలిచి వారికి విజయం బొసంగుచుండు నని చెప్పి మఱియు నిట్లనియె.

313 క. పలుమఱుఁ [1]బాండు తనూజుల, కొలఁది విత్కరించె[2]దవు నిగూఢం బది యేఁ
దెలియం బలికెద వారికి, బలమును [3]సత్త్వంబు హరియ పార్థివ ముఖ్యా·

---

306 1. నీ వూరకుండ – స. పెక్కు ప్రతులు. 2. జెప్పు – కొన్ని ప్రతులు.

308 1. వే – పెక్కు ప్రతులు.

310 1. బన్నమున్ – బ.ర.వ. 2. ప్రాపుగ నేర్చిన - స.

311 1. జేసె – స. 2. యేకాత్ముఁడై – స కొన్ని ప్రతులు.

312 1. వ్యాప్తియై – స. కొన్ని ప్రతులు.

313 1. గుంతీ పుత్రుల - వ.స. 2. దీవు గూఢం–ఊ.ఖ.న.ర.శ.ష. 3. సర్వంబు–ఊ.వ.

314 వ. హరిమహాత్త్వంబు విన్న [1]వించెద నవధరింపుము.

315 క. ఒకతల సమస్త జగములు, [1]నొకఁడ జనార్దనుఁడు నిలిచి యొకతల యైనఁ
సకలము నసార మాతం, డొకరుని సారంబ చాల నుత్కృష్ట మగున్.

316 క. తలఁపునన వాసుదేవుఁడు, గలిగింపను నిలువ నడఁపగా నోపు జగం
బుల మటియునుఁ గ్రీడార్థము, పలువోకలఁ [1]బుచ్చుచుండుఁ [2]బౌరవనాథా,

317 క. ఎక్కడ [1]నడచును సత్యం, బెక్కడ ధర్మంబు [2]వరగు నెక్కడఁ గలుగుం
జక్కటి నిలుచుం గృష్ణుం డక్కడ నతఁ డున్నకడన యగు జయ మధి[3]పా.

318 సీ. పురుషోత్తముం డెల్లభువనంబులును దాక
యఖిల భూతాత్మకుండై విహార
లీల [1]విచేష్టించు నీలోకముల మాయ
[2]దొట్టి యొక్కొకమరి పుట్టి పెరిగి
కర్మానుచరణముల్ గైకొని వర్తించు
శిష్టరక్షణమును దుష్టనిగ్ర
హంబును దనపను లగుటఁ బాండవుల
నెపం బిడుకొని ధర్మబాహ్యులైన
తే. నీతనూజుల [3]నిక్కమ నిగ్రహింపఁ
దలచినాఁ డమ్మహాత్ముండు దథ్య[4]మతని
నిట్టిచందంబువాఁ డని యెఱిఁగి యెవ్వ
రాశ్రయింతురు బ్రదుకుదు రట్టివారు.

---

314 1. పంబు చేసెదనవ – కొన్ని ప్రతులు.

315 1. నొకట – కొన్ని ప్రతులు.

316 1. బోవుచుండు - స. కొన్ని ప్రతులు. 2. పార్థివముఖ్యా - కొన్ని ప్రతులు.

317 1. నిలుచును – కొన్ని ప్రతులు. 2. జరుగు – కొన్ని ప్రతులు. 3. ఈ పద్యము నకు తరువాత "ఘ.బ" ప్రతులలో "అట్లుంగాక" అను వచనమును "ఖ.న.య" ప్రతులలో "అదియునుంగాక" అను వచనము నధికముగా కలవు.

318 1. లవిహరించునీ – ఇ.ఈ. 2. బెట్టి – పెక్కు ప్రతులు. 3. నొక్కమై - స. కొన్ని ప్రతులు. 4. మరయ – అ.ఉ ఔ.స.

319 క. అనవుడు ధృత[1]రాష్ట్రుఁడు వి
ష్ణుని నేనెఱుఁగని విధంబును దెలియఁగ నీ
[2]కని గయున్న తెఱుఁగుఁ జెప్పుమ
యనుటయు [3]సూతసుతుఁ డిట్టు లను నాతనితోఁ.

320 వ విద్యయు నవిద్యయుననఁగా రెండు గల వవిద్యాదూషితుండై తమోగ్రస్తుం డై నవాఁడు విష్ణు నెఱుంగఁడు విద్యాసంపన్ను డెఱుంగు ననిన విద్య యను నది యెట్టిది యెద్దాన నీ వా[1]సర్వేశ్వరు నెఱింగితి [2]దాని నవిద్య యెట్టిది దానిని జెప్పు మ[3]నుటయు నాంబికేయునకు సంజయుం డిట్లనియె సాత్త్విక రాజసతామసవికారంబుల త్రిప్పులం బడక ధర్మం బాచరించుచు భావశుద్ధి గలిగి యుండుదు దీన నేనచ్యుతు నెఱుంగుదు విద్యయిట్టిది నీకునుం దక్కువ్వరికైనను నతని నెఱుంగుటకు నిదియ తెరు విట్టిది గాని విధం బవిద్య యని చెప్పిన నతండు నిజనందనున కిట్లనియె.

321 క. మన కాప్తుఁడు సంజయుఁ డీ
తనియుపదేశంబు వట్టి ధర్మమున ముకుం
దుని [1]నాశ్రయింప వయ్య య
తనిఁ జొచ్చిన బ్రదుకు దీవుఁ దమ్ములు సుతులున్.

322 చ. అనిన సుబోధనుండు దమ యయ్యకు నిట్లను నిజ్జగంబు ల
న్నిని నొక[1]వెట్ట మ్రింగినను సెట్టన సర్వము [2]గాచె నేనియు

---

319 1. రాష్ట్రుండిట్లనుఁ గృష్ణునినే నెఱుంగనగు విధముననీ — అ.ఔ.వ.స ; రాష్ట్రుఁడు విష్ణుని నెఱుఁగు విధంబు తెలియ కున్నది తెలియం గనియెడు తెఱంగు చెపుమా (యతి?) — ల.స ; రాష్ట్రుడు విష్ణుని నెఱిఁగెడి విధము నాకునుం — వీ.ష. 2. య(వ)నుటయు సూతసుతుం డిట్లనియెన్ సంతోష మొదవ నాతనితోడన్-య. 3. సంజయుండు నిట్టులను — స ; సంజయుడు పలికె (పలుకు) నాతని తోడన్ — కొన్ని ప్రతులు.

320 1. వాసుదేవు - ఊ. 2. విద్యయన నెట్టిదవిద్యయన నెట్టిది - ఓ. 3. నిన నాం — అ.ఖ.ర. కొన్ని ప్రతులు.

321 1. ప్రీతి నాశ్రయింపుమ, తని బొందిన — ర.ల.స.

322 1. మాత్ర - మ. 2. గ్రాచె నేనియున్ - ఉ.ల.స ; గ్రాల్చె - ఏ.చ.డ ; గ్రాఁగె

న్వినుము ముకుందుఁ డర్జునుని [3]నెచ్చెలినాఁ జెవులార వించు నిం
క నతని నొక్క [4]బామునకుఁ గా ధృతి పెంపఱి నాశ్రయింతునే.

323 తే. అనిన గాంధారి కిట్లను జనవిభుండు
నీతనూజుండు దుర్మాని నీతిబాహ్యుఁ
డుద్ధతుఁ [1]డీసు మాని నా బుద్ధి వినఁడు
వీఁడు సెడుఁ గాని బ్రదుకంగ లేఁడు సుమ్ము.

324 ఉ. నావుఁడు దల్లి యిట్టులను నందనుతో నిదియేల యాయువు
శ్రీవిభవంబు[1]లన్ మము నశేషసుహృజ్జనులం దొఱంగఁగా
నీవు [2]గడంగె దిట్టి యవినీతులునుం గలరే వృకోదరుం
డై విధి సంపఁగా నొరుల కాఁగఁగ వచ్చునె యింకఁ బుత్రకా.

325 వ. అనియె నట్టియెడం గృష్ణద్వైపాయనుండు ధృతరాష్ట్రున కిట్లనుఁ
గృష్ణుండు నీకుం గూర్చు నీవుం బరమాప్తుండైన సంజయు నతనిపాలికిం
బుచ్చి తది లెస్స కార్యం బయ్యె వీఁడును నిమ్మహానుభావు మహా
నీయ ప్రభావం బున్నరూ పెఱుంగు వీని బుద్ధి విని యద్దేవు నారాధియిం
పుమతం డే[1]కాగ్రచిత్తుఁడై యారాధిం[2]చినవారికిఁ జేరువ యగుఁ గామ
కో[3]ధోపహతులై తమతమ ధనంబులం దృప్తులు గాక యన్యాయంబున
వర్తించువారలకు దూరంబై యుండు నెల్లభంగుల నాత[4]నిం జొచ్చి బ్రదుకు
మనినం బ్రసాదం బట్ల చేయుదు నని విచిత్రవీర్యనందనుండు సూతనంద
నునితో నవ్వాసుదేవు నామనిర్వచనంబు నాకుఁ జేటపడం దెలిపి యతనిం
బొందు నుపాయం బుపదేశింపవే యని యడిగిన.

నేనియున్ – స. 3. నెంచగనా – స. 4. జాము – స. కొన్ని ప్రతులు.

323 1. డేను జెప్పెడు బుద్ధి – ఏ.చ.ణ ; డీసుమానడు బుద్ధి – ల.వ.స.

324 1. లుంజెడ – కొన్ని ప్రతులు. 2. దలంచెదిట్టి – అ.మ.ర.వ.

325 1. కాత్మ్మలై – బ.మ.వ ; కాగ్రులై – ఏ.చ.వ. 2. చువా – పెక్కు ప్రతులు.
3. క్రోధలోభ మోహోప – ఖ.మ.వ ; క్రోధలోభోప – కొన్ని ప్రతులు.
4. నిశరణు – ఊ.మ.య ; నిమరుపు – త.

326 తే. ఎల్లయందును దా వసియించు [1]నెల్ల
యదియుఁ దనయందు వసియించు [2]టండు వాసు
దేవుఁ దనుపేరి కర్థంబు దెల్ల మింత
యెఱుఁగు జనులందుఁ [3]దగ వసియించు శుభము.

327 తే. అతనిఁ బొందు నుపాయంబు నంతరంగ
నిగ్రహమ కాఁగ నార్యు లనుగ్రహింతు
[1]గోపి చిత్త వికారంబు లుడి[2]పి యేక
బుద్ధిఁ గొలువఁబ్రసన్నతఁ బొందు నతఁడు

328 వ. నీవును [1]బలుబుద్ధు లుడిగి గోవిందు నాశ్రయింపు మనినం బ్రజ్ఞాచక్షుం డిట్లనియె.

329 క. నాకు నయనేంద్రి[1]యము గతి, లేకుండుట [2]కంతవగపు లే దఖిల మనో
జ్ఞాకారుఁడైన హరి నా, లోకిం[3]పం గానమికిఁ గలుగు వగ పెపుడున్.

330 ఉ. ఆతనిఁ గన్నులారఁగ నహర్నిశముం గనుఁగొంచు నుండు వా
రేతపమాచరించిరొ యుపేంద్రుని [1]నాశ్రితవత్సలున్ వినీ
ర్ధూతకలంకు ధర్మనిరతుం గరుణాకరు [2]సర్వలోకవి
ఖ్యాతుఁ బవిత్రమూర్తి శరణా గత [3]రక్షకు నాశ్రయించెదన్.

331 వ. అని పలికి పరమశాంతుండై పారాశర్యునుద్దేశించి దేవా యేను వాసుదేవుని [1]శరణు సొచ్చి బ్రదుకువాఁడ ననుచుఁ గృతాంజలి యగుటయు వ్యాస మహాముని యు [2]నాశీర్వాదంబు సేసి యంతర్హితుం డయ్యెఁ గౌరవేశ్వ రుండును దుర్యోధన సంజయుల నిజనివాసంబులకుం బోవం బనిచి తానును

---

326 1. నెల్ల – వెక్కు ప్రతులు. 2. నండ్రు – వెక్కు ప్రతులు. 3. దానవసించు–ఈ.

327 1. రోలి – ఖ. 2. డిగి – ఔ.ద.

328 1. బాల – వ ; దుర్ – ల.

329 1. యంబులులే – ఉ.ఔ.ప.ల. 2. మతినీ – ఖ.న.వ.స ; కొండు వగపు – కొన్ని ప్రతులు. 3. పమినాకుఁ గలుగు లోవగ – ఏ.చ.ణ.

330 1. సంశ్రిత – ఖ.ఘ.వ.స. 2. గృష్ణు – ఆ. 3. వత్సలు – కొన్ని ప్రతులు.

331 1. మఱువు – స ; నాశ్రయించి – ఊ.ఔ. 2. నధికాహ్లో దంబునుం బొంది

గాంధారియు నభ్యంతరమందిరంబున [3]కరిగి యుచితవ్యాపారంబులం
బ్రవర్తిల్లుచు నుండె నని చెప్పిన విని [4]పదంపడి పుట్టిన విశేషంబు లెట్టి వని
[5]యడిగిన.

332 శా. నిత్యానిత్య వివేక వైభవ సమున్నిద్రాంతరంగస్ఫుట
ప్రత్యక్షా పరమేశ [1]విశ్వజగదారాధ్యా మహా[2]నంత చి
త్సత్తా[3]నంద విభుస్వభావ మహితా [4]సంవిత్సమాధాన దా
ర్ఢ్య[5]త్యవ్యాహతి సం[6]ప్రవర్తన విదగ్ధశ్రీపదాంభోరుహా.

333 క. [1]వ్యాసాది మునిప్రోక్తమ, హాసందర్భాప్రమేయతారూఢగుణో
ల్లాసా నైర్గుణ్యసము, ద్భా[2]సిరహస్యానుభావ భక్తాధీనా.

334 మాలిని. నమదనిమిషచూడా నవ్యరత్నప్రభాసం
గమరుచిర పదాబ్జా గర్వదుర్వారదైతో
ద్యమబహులతమోమార్తాండ దోఃక్రీడనప్ర
కృమ [1]లలిత[2]వికాసా గాఢభక్తిప్రకాశా.

గద్యము

ఇది శ్రీమదుభయ కవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర
బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతంబయిన
[1]శ్రీమహాభారతంబున నుద్యోగపర్వంబునందు
ద్వితీయాశ్వాసము.

యాశీ - ర. 3. కుంజని – కొన్ని ప్రతులు. 4. జనమేజయుండు పదం–ఇ.ఈ. ర.వ. 5. యతి కుతూహలా యత్త చిత్తుండై యడిగిన – ఇ.ఈ,బ.

332 1. సర్వ – ఐ.స. 2. నంద – స. కొన్ని ప్రతులు. 3. నంత – స. కొన్ని ప్రతులు. 4. సంపత్ – స. కొన్ని ప్రతులు. 5. త్యావ్యాహృతి – పెక్కు పుస్తకాలు ; త్యావ్యాహతి – స. 6. ప్రవర్ధన – స.

333 1. వ్యాస మునీంద్ర ప్రోక్త – ఉ. 2. సిత – కొన్ని ప్రతులు; సిత వాక్యాను–వ.

334 1. చతుర – న ; వివిధ – య. 2. విలాసా – పెక్కు ప్రతులు.

335 1. (శ్రీ) మహాభారతంబున – పెక్కు ప్రతులలో లేదు.

—: o :—

శ్రీమదాంధ్రమహాభారతము

ఉద్యోగపర్వము – తృతీయాశ్వాసము

1 క. [1]శ్రీవాగ్విభవారోగ్య
పాల్విణ్య [2]పాల్భవాను భావ[3]మహిత సౌ
ఖ్యావహ[4]పద[5]స్మరణ కరు
ణా[6]వాస కటాక్షకిరణ హరిహరనాథా.

—: శ్రీకృష్ణుని రాయబారము :—

సం. 5—70—1.

2 వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె.

3 తే. సంజయుఁడు దన్ను వీడ్కొని చనిన ధర్మ
సుతుఁడు మఱునాఁడు [1]దమ్ముల సుతుల నిష్ట
భృత్యవరు[2]లఁ గొలువునకుఁ బిలువఁ బనిచి
యెల్ల[3]వారలు వినుచుండ నిట్టు లనియె.

4 క. మనము జనార్దను పాలికిఁ, జని కౌరవసభకు నతనిఁ జను మని పార్థిం
చిన మేలు బంధుహితగురు, జనములతో రణము గాక [1]సంప్రీతియగున్.

---

1. శ్రీ విభవ వారోగ్య శుభ – ల.స. 2. ప్రభవాను – ఈ.ఘు.ద.వ. 3. మహా సౌఖ్య – ఇ.ఈ.ఏ.చ.ణ.మ.వ. 4. పద పద్మస్మరణావాస – మ; పద్మస్మర కరు ణా వాస – ఏ.చ.ణ.మ. 5. సుస్థిర – ఓ.వ. 6. వేష – ర.వ.ష.

3 1. దమ్ములుసుతులు – కొన్ని ప్రతులు. 2. ల గొలువునకు – ఓ.వ; లను దొరలను – వా. కొన్ని ప్రతులు; లబ్రియమున – ఒ; ల తగువారి – న. 3. వారలు – పెక్కు ప్రతులు; వారును – వా. కొన్ని ప్రతులు.

4 1. సమ్మతి గలుగున్ – వ.స.

5 వ. అని పలికి వార లందఱు బలసి చనుదేర మాధవుమందిరంబున కరిగి యతని చేత సత్కృతుండయి సమస్త పరిజనంబులుం బరివేష్టింప నొక్కపార్శ్వంబునం బాంచాలియు సముచిత [1]పరివార పరివృతయై యుండ నతండునుం [2]దానును సుఖాసీ[3]నులై యుండి యతనితో నిట్లనియె.

6 క. ఆపదఁ గడవం [1]బెట్టఁగ
నోపి [2]శుభంబై నదాని నొడఁగూర్చను మా
కీపుట్టువునకుఁ బాండు
క్ష్మాపాలుఁడు [3]నిన్నుఁజూపి చనియె మహాత్మా.

7 తే. సమయ మిది [1]మిత్ర్యకార్యంబు చక్కఁ జేయ
నీకతంబున నే మవినీతుఁడైన
యాసుయోధనుతోడి [2]పోరాట [3]దక్క
యనుభవింతుము మాయంశ మగుధరిత్రి.

8 వ. నీకు మేము ప్రద్యుమ్నాది కుమారుల తోడివారము మమ్ము దురితంబులు [1]వొరయ కుండ నరసి [2]రక్షింపు మనవుడు వాసుదేవుండు నీ [3]పంచినయట్ల చేయంగలవాఁడ నెయ్యది తలంపు సెప్పుమనిన నజాతశత్రుండు నీవు కరి నగరంబున [4]కరిగి కౌరవులతోడం దగినమాట [5]లాడి తెఱంగు సేయ వలయు నని ప్రార్థించి యతని నియ్యకొలిపి యిట్లనియె.

---

5 1. పరిచారికా – త.న.ప.ర.వ.వీ.శ.ష. 2. దారును – క.స. 3. నులై – శ. పెక్కు తాళపత్ర ప్రతులు ; నుడై – వా.వీ.ష. ఇచ్చట బాల వ్యాక – క్రియ 120 సూత్రము చూడ దగును.

6 1. పెట్టను – కొన్ని ప్రతులు. 2. సుఖంబైన – ఉ. 3. మిమ్ము-కొన్ని ప్రతులు.

7 1. మంత్రి కార్యంబు – స. 2. పోరెల్ల – త.బ. 3. దక్క – వ.

8 1. దొరయ కుండ – వ. 2. రక్షింప వలయు ననుటయు – త.ద.బ.వ. 3. పని చిన, చెప్పిన – అని పాఠములు. 4. కుంజని – ఆ.ట.త. 5. లాడి సంధికిం దగిన తెరగు – వ ; లాడి సంధి సేయ వలయు – అ.ఒ.క.వ.

9 సీ. మా తండ్రితలఁపును నాతనినందను చందంబు నిన్న నా సంజయుండు
పలికిన పలుకులఁ దెలిసెఁగదా నీకు వారి చిత్తముభంగి వాఁ డెఱుంగుఁ
బాలుపంపని యీక [1]మేలిమాటలన మ మ్మాలుక దీర్చెదరు తా రధిక [2]దుష్క
రం బైన యాసమయం బేను పదుమూఁడు వత్సరంబులు సల్పి వచ్చియుండఁ

ఆ. గులముపాడి నడపఁదలఁపఁడ పతిసెడఁ, దలఁచెనేనిఁ గొడుకు వలచినటి
వాఁడు గాన యతని వక్రత [3]మాన్పలేఁ, డింతకంఁటెఁ గలదె యెడరు మాకు.

10 క. జననియు సమస్త బాంధవ, [1]జనములుఁ బ్రియమంద వారి [2]శాంతులఁగాఁ జే
యను నెమ్మిగ నొక్కటియై, [3]మనసుం దెఱఁగేది [4]యునికి మా పౌరుషమే.

11 క. ఇచ్చటి బంధులు నీవును, నచ్చెరువడి [1]వినుచునుండ [2]నై దూళ్ళను మా
[3]కిచ్చినను జాలు[4]నంటిని, బొచ్చెము గా దింతవట్టు పూర్ణము సుమ్మీ.

12 శా. ఆ దుర్యోధనుఁ [1]డంత [2]మాత్రయును జేయంజాలఁడో [3]కాని పెం
పేదం గ్రూరత [4]కోర్వరాదు [5]సరి నా కేలందునే గ్రాసవా
సో దైన్యంబులు వచ్చు నా యురయు నీ చుట్టాలకుం గావునఁ
మోదం [6]బందుట గల్గుఁ గౌరవులు నేముం [7]బొంది శ్రీ నొందినన్.

13 ఉ. అక్కట [1]లాఁతులైనఁ [2]బగ వైనను జంపన కోర నేల యిం
డొక్క తెఱంగు [3]లేదె యది యొప్పదె బంధు [4]సుహృజ్జనంబు లా

---

9 1. మేలి మాటలన – పెక్కు ప్రతులు ; యేలి మాటలన – వా.శ.ష. 2. దుస్త
రంబైన – వ. 3. మాంచలేడు – ఓ.

10 1. జనులును–ల.శ.ష. 2. శాంతాత్ములఁ జేయను–ఈ.క.ఖ.గ.య. 3. మనుటకుఁ
దెరగేది–ఈ.ఔ.గ.ర. కొన్ని ప్రతులు ; మనుటకు వెరవేది – అ. 4. లేమి – వ.

11 1. చూచు చుండ–స. 2. నైదూళ్ళను – పెక్కు ప్రతులు ; నయి దూళులు–వా.
3. కిచ్చుటయె చాలు ననుటది – జ.స ; 4. ననుడది, ననుటది – అని పాఠములు.

12 1. డింత – కొన్ని ప్రతులు. 2. మాత్రమును – కొన్ని ప్రతులు. 3. కాక –
కొన్ని ప్రతులు. 4. కోపరాదు – పెక్కు ప్రతులు. 5. తుదిగా కేలుండు–ద.
6. బెక్కుట (బెక్కుడు) గల్గు – కొన్ని ప్రతులు. 7. గూడి – ఊ.జ.శ.ష.

13 1. లాతియైన – గ ; జ్ఞాతులైన – త.ద ; తాతలైన – జ ; లాతినైన – ఖ.
2. దగవైనను – ద. 3. లేమి యిది యొప్పదె – వ. 4. జనంబు లెల్లనా –

దిక్కున నున్నవారు గణుతింపక సంపదకై [5]వధించి దూ
[6]ఱెక్కుట [7]దోష మందుటను నీ దురవస్థల కోర్వవచ్చునే.

14 వ. అని పలికి పాండవాగ్రజుండు [1]వెండియు.

15 ఆ. ఉత్త ధర్మ మింత కష్ట[1]మగునె పెఱ, ధర్మ మాచరింపఁ [2]దగదటండు
గాన శస్త్రజీవికయ తగి యున్నది, యైన వంశనాశ [3]మనభిమతము.

16 వ. అదియునుం గాక.

17 ఆ. కలహ [1]మగుడు లక్ష్మిఁ [2]గావించుఁ బ్రాణ హా
నియును జేయు [3]నింత నిక్కువంబు
పలువు రొక[4]ని కోడి పాఱుట [5]బల్లిదు
లనదచేతఁ జెడుటయును ఘటించు.

18 క. జయ మగు నోడుదు మను ని
శ్చయ [1]మొక్కఁడు లేదు వినుము సమరమునఁ బరా
జయము మరణంబుకంటె హృ
దయ [2]పుట భేదనము సేయుఁ దథ్యం బనఘా.

కొన్ని ప్రతులు. 5. వధింప, వధించు – అని పాఠములు. 6. ఱెక్కుడు – స. కొన్ని ప్రతులు. 7. పాప మొందుట, దోస మొందుట, ద్రోహ మొందుట – అని పాఠములు ; దోష మొందునను – స. కొన్ని ప్రతులు

14 1. మఱియు (వెండియు) నిట్లనియె – కొన్ని ప్రతులు.

15 1. మౌనె పరమ – అ.ఖ.య ; మగునె పరమ – కొన్ని ప్రతులు. 2. తగవునండ్రు, తగదు నండ్రు, దగునెయండ్రు – అని పాఠములు. 3 మన భినుతము – వా ; మనభి మతము – శ.ష.స. వెక్కు ప్రతులు ; మభి మతంబె – న.వ.స ; మగు నిజంబు – ఓ.వ ; మనుచితంబు – ఏ.చ.ణ.

17 1. మగుట – వా ; మయిన – కొన్ని ప్రతులు ; మగుడు – కొన్ని ప్రతులు. 2. గారించు – ఉ.ఓ.ర.స. 3. టింత నిక్కువంబు – ఖ. 4. రిదొడరి – క ; నిదొడరి – త. 5. యును ఘనుడనదచేత – ఐ.

18 1. మెక్కడ లేదు, మొకడును లేదు – అని పాఠములు. 2. ఘట భేదనము – వ.

19 క. [1]కాన యవశ్యముఁ బెనఁకువ
గాని [2]యుపాయమునఁ బగఱఁ గడతేర్చు ధృతిం
బూని నడచు నెవ్వఁడు డెం
దానం [3]జెయి వెట్టికొని యతఁడు నిద్రించున్.

20 ఆ. పగయ కలిగెనేనిఁ బా మున్న యింటిలో, నున్న యట్ల కాక యూఁఱడిల్లి
యుండు నెట్లు చిత్త మొక [1]మాటుఁ గావున, వలవ దధిక దీర్ఘవైర వృత్తి.

21 చ. పగ [1]యడఁగించు నెంతయు [2]శుభం బది లెస్స [3]యడంగు[4]నే పగం
బగ [5]వగ గొన్న మార్కొనక పల్కక [6]యుండఁగ వచ్చునే కడుం
[7]దెగ మొదలెత్తి [8]పోవఁ బగ [9]దీర్ప్ఁగ వచ్చినఁ గ్రౌర్య మొందు నే
మిగతిఁ దలంచినం బగకు మేలిమి [10]లేమి ధ్రువంబు గేశవా.

22 ఉ. కావున శాంతిఁ బొందుటయ కర్జము [1]దా నది యట్టు లుండె శ్రీ
గావలె నంచుఁ బోరితము [2]గామియుఁ గోరెద మెల్లసొమ్ములుం
బోవుటయుం గుల క్షయము వుట్టుటయుఁ వెలిగాఁగ నొండుమై
నే విధి నైనఁ జక్కఁబడు నెంతయు నొప్పుఁ జుమీ జనార్దనా.

23 చ. మనమునఁ బక్షపాతగతి మాదెస మానుము ధర్మనీతివ
ర్తనము[1]లు రెండు దిక్కుల హితంబును బెంపును గల్గునట్టి చొ
ప్పున విదురాది సజ్జనుల బుద్ధికి రా నుచితంబు [2]తోడి మె
ల్పునఁ బరుసందనంబునను భూపతు లెల్ల [3]నెఱుంగ నాడు మీ.

---

19 1. కాననవశ్యము – ప. 2. యుపాయంబునంబగఱ దీర్చు ధృతి – ఏ.గ.చ.ణ. మ.ల.స. 3. జేయొడ్డుకొని – స.

20 1. విధమై యుండు – ఓ.

21 1 యుడిగించు – గ. 2. ధ్రువంబది – న. 3. యడంగ నొప్పగున్ – శ. 4. నెవ్వగన్ – జ. 5. దెగగొన్న – ఉ. 6. యూరక యుండ వచ్చునే – ఐ. 7. దెగి మొనలెత్తి పోవ – జ. 8. పోయి పగ దీర్ప్ఁగ – ఊ.మ. 9. తీర్పక యుండిన – ఒ.ష ; తీర్పగ యుండిన కార్య మొందునే – శ. 10. లేదు ధ్రువంబు– శ.ష. పెక్కు ప్రతులు.

22 1. గానది యట్టు – ఉ.శ. 2. కామియ – అ.

23 1. లు, ను–కొన్ని ప్రతులు ; ల–వా. 2. లాడి–ఓ. 3. వినంగ నాడుమీ–బ.వీ.శ.ష.

24 చ. [1]తగవునఁ బోక రాజు బెడిదంబులు వల్కిన యేని సైఁచి యొ
ప్పుగ నిలుమీ గురుత్వముఁ బ్రభుత్వమునుం గల పెద్దవారి మా
ట గొనమి యాసుయోధను కడ్డ నిలువ్ మన మెల్ల గారవం
బుగఁ గురు వృద్ధు [2]పల్కఁ దలఁపుం జన నిచ్చిన మెచ్చరే [3]జనుల్.

25 మ. సుతువాఁడై వినయంబు సే కొనక యే చొప్పుం దగం [1]జెప్పకా
ధృతరాష్ట్రుం డవినీతిఁ జేసినను [2]సంధింపంగ రాదంచు వే
[3]గ తెగం బాఱకు తెంపు సేయునెడ లోకం బెల్ల మెచ్చం బ్రకా
శిత ధర్మ స్థితి నొంది మా మనము నిశ్చింతంబు గాఁ జేయుమీ.

26 ఆ. ఇన్ని సంకటముల నిబ్బంగి నెంతయు, నొగులుచిత్తవృత్తి [1]నొవ్వు దీర్ప
వెజ్జ వీవకావె [2]వేయేల యే[3]గతి, నడపఁ దలఁచి తదియ నాకుఁ బ్రియము

27 వ. అని చెప్పి తలంచికొని వెండియు నిట్లనియె.

28 క. నీవు సుయోధను పాలికిఁ, బోవఁగ వల దనియు నొక్క బుద్ధి వొడమెడున్
గోవింద యతఁడు మంత్రులుఁ, [1]గావరమునఁ జక్కవినరు కార్యవచనముల్

29 తే. కుటిలమతు లవినీతులు క్రూరకర్ము,
లట్టి నీచుల కడకు నిన్ను నుపఁ జాల
నీవు సంకట [1]పడియెడు [2]దేవ పదవి
యైన నే [3]నొల్ల నొంటి యం [4]దరుగు టుడుగు.

---

24 1. తగవుల – శ.ష. పెక్కు ప్రతులు. 2. పట్టు – శ. 3. బుధుల్ – కొన్ని ప్రతులు.

25 1. జేయకా – స. కొన్ని ప్రతులు ; పల్కకా – శ.ష. 2. సిద్ధింపంగ – స ; బోధింపంగ – ఐ. 3. గ తగం బారకు – య.

26 1. నొప్పి – పెక్కు ప్రతులు. 2. వెయ్యేల – కొన్ని ప్రతులు. 3. విధి–శ.ష.

28 1. గావరమునఁ జక్క – శ ; గావలమునఁ జక్క – ష ; గావరములు చక్క–వా. పెక్కు ప్రతులు.

29 1. పడి చేయుదేవ – ల.స. 2. నింద్ర – బ.మ.ల. 3. నొల్ల నంటి నందరుగ ద గదు – వ.స. 4. దరుగ వలదు – ఒ.జ.

30 చ. అనవుడుఁ గృష్ణుఁ [1]డిట్లనియె నా ధృతరాష్ట్రుఁడు నట్టివాఁడ త
త్తనయుఁడ [2]యేల నీపలుకు తథ్యము నీ [3]తలఁ పే నెటింగితి
న్మనమున శంక దక్కము వినన్ వలతే వినుమేను నిక్క ము
ల్లిన నచటం గలండె రణకేళికి మార్కొన [4]నొక్కఁ డేనియున్.

31 క. పనుపుము కౌరవసభ కేఁ, [1]జనుదెట్లును [2]మేలయర్థ సంసిద్ధియగున్
[3]మనకొకటం బాపము రా, కునికికిఁ [4]గతమైనపలుకు [5]లొండెనుగలుగున్.

32 వ. [1]అని పలికిన యుధిష్ఠిరుం డిట్లనియె.

33 ఆ. మేలుగాక నీకుఁ బోలినట్లయిన నం, దరిగి[1]యేము వారు నర్థిఁబొంది
యుండు[2]నట్లు గాఁగనొడఁ బాటుఁ గావింపు, మెల్లభంగి[3]మనకు నిదియ[4] లెస్స.

34 క. మమ్మెఱుఁగు [1]దెదిరి నెఱుఁగుదు
నెమ్మి యెఱుఁగు దర్థసిద్ధి నెటి యెఱుఁగుదు వా
క్యమ్ముల పద్ధ[2]తి నెఱుఁగుదు
పొ మ్మెవ్వఁడ నేనునీకు బుద్ధులు సెప్పన్.

---

30 1. డిట్టులను – ఎ.ఒ.ఓ.ఖ.న.బ.మ.ర.వ. 2. యేల యీ పలుకు – ల.స. పెక్కు ప్రతులు. 3. మత మేనెరింగితి – ద. 4. నెవ్వ డేనియున్ – మ.

31 1. జను డెల్లను – ఎ.ఓ.క.గ.న.ప.బ. 2. లెస్స – అ. 3. మన కొక్కటి, మన కొకటియు, మనకొక పాపంబును – అని పాఠములు. 4. తగవైన – జ.ప. 5. లొండే గలుగున్ – అ.ల ; లొండెడు గలుగున్ – ఘ.వ.

32 1. అనిన విని యుధిష్ఠిరుం – పెక్కు ప్రతులు.

33 1. మేము – ఓ.గ.య.వ.సూ. 2. విధము(మ) – పెక్కు ప్రతులు. 3. మాకు–ప. వ.శ.ష.స. 4. ప్రియము – ద.

34 1. దొరుల – ఆ.ఐ.ఝ.ట.ద.బ.వ. 2. తు లెరుగుదు – అ.జ.

-: శ్రీకృష్ణుఁడు ధర్మరాజుతోఁ గౌరవుల దుర్జయంబు సెప్పుట :-

సం. 5–71–1.

35 సీ. అనిన ముకుందుఁ డిటనియె సంజయుని మా
టలును నీవన్న [1]పల్కులును వింటి
నీ[2]మది ధర్మైకనిష్ఠ[3]మైనున్నది
వైరంబు విడువరు వారు ద్రోణ
భీష్ములు గలరని బిరుదులై యున్న వా
రగునె రాజన్యుల కడఁగి కుడువ
[4]నక్లేశవృత్తి రాజ్యము చవి[5]గొన్న వా
రేలయిత్తురు [6]నీకుఁ బాలు సెపుమ

తే, ధార్తరాష్ట్రు[7]లు సడికి న[8]ధర్మమునకు
[9]నలుక రెన్నఁడు విడువు దైన్యంబు [10]పొడువు
కయ్య మరివర్గ జయమునఁ గలుగు నిహప
రములుఁ జిరకీర్తియును బాండు రాజతనయ

36 మ. గురుభీష్మాదులు సూచుచుండ సభ మీకుం గీడు నాఁ డట్లు ము
ష్కరులై చేసిరి [1]యంతసేసియును బశ్చాత్తాపముం బొందనో
[2]వరు [3]వా రెన్నఁడు నట్టి[4]చోటఁ గృపయున్ బంధుత్వముం దక్కు మె
వ్వరుఁ [5]గోపింపరె యాదురాత్మకుల గర్వ క్రౌర్యముల్ సూచినన్.

---

35 1. మాట – ఇ ఊ.వ. 2. మతి – వ. 3. మై యున్నది – ఖ.న.ప.ల. 4. నక్లే కవృత్తి – వ. 5. గన్న – ఎ.ఒ.ఔ.చ.ట.ణ.మ శ.ష. 6. మహి – స. 7. లనడి గిన – ఓ.వ. 8. ధర్మ్మవు – ఖ. 9. నలుగ రెన్నడు నీవు దైన్యంబు విడువు–ఖ. త.ల. 10. విడువు – కొన్ని ప్రతులు ; చేయు – స.

36 1. దీని కింతయును – ఆ ; యింత సేసియును – ఏ.య.వ. 2. పర – కొన్ని ప్రతులు. 3. కాదెన్నడు – ఇ.ఈ. 4. చోటి కృప – వ. కొన్ని ప్రతులు. 5. శోకింపరె – వ.

37 వ. [1]కపటపు నె_త్తంబు నెపంబుగా మిమ్ము వెడల నడుచునప్పుడు దుర్యోధన దుశ్శాసన [2]శకునిసూతనందనులు పుయలోట దక్కి కలకల [3]నవ్వుచుం బలికిన పలుకు లుగ్గడంప వచ్చునే వాని విని సమ_స్తజనంబులు ధృతరాష్ట్రుని నిందించుచు మీరు బల[4]వంతుల రయి యుండియు [5]సత్యంబు వాటించి యూరకపోక సూచి యచ్చెరు[6]వాటుతో [7]నుమ్మలించు చుండిరి [8]తిట్టు వాట్లం బోయెడువారు దై_వోపహతులై_ మున్న చెడియుండుదురు గావున [9]వారలం జంపనుం జెఱుపనుం జులుకన కూ_రాత్ములగు కౌరవు లెల్ల వారికి వధ్యులుగాఁ దగుదురు నీకేల యవధ్యులై_రి పాపాత్ములగు హింస కులం బాముల నెట్లట్ల నిర్విచారంబుగా వధియించుట క_ర్తవ్యంబు.

38 క. మీతండ్రికి భీష్మునకుం
జేతో[1]ముద మొదవ భ_క్తిసేయన తగు నీ
కా తలకు నేనుఁ జని వి
ఖ్యాతంబుగ నీదు [2]వినయ మభివర్ణింతున్.

39 క. చెలులుం జుట్టలు దేశం
బులరాజులు వినఁగ నీదు పుణ్యచరిత్రం
బులు నీవు ధర్మ[1]మార్గము
దలఁచుటయుం దెలియఁ బలికెదం గురు[2]సభలోన్.

---

37 1. కపటపు నెత్తంబున మిము, కపటపు నెత్తంబు గెలుపుగా; కపటపు నెత్తంబు గావించి; కపటపు నెత్తంబు నిమిత్తంబుగా; కపటపు నెపంబుగా – అని పాఠములు. 2. శకుని – పెక్కు ప్రతులలో లేదు. 3. నగుచు – కొన్ని ప్రతులు. 4. వంతులై, వంతులరై – అని పాఠములు. 5. సత్యంబ – వ; పథ్యంబు – ఏ. 6. పాటుతో – పెక్కు ప్రతులు. 7. నుమ్మలికించు – కొన్ని ప్రతులు. 8. తిట్టు పాట్లం – కొన్ని ప్రతులు. 9. వారలం జంపను జెఱుపనుం – కొన్ని ప్రతులు; వారలం జెఱుపనుం – వా.

38 1. మోదముగ, ముదమంద – అని పాఠములు. 2. చరిత మభి – అ.ఊ.ఒ.ఔ.ల.

39 1. మార్గమ తలచుట – న.య. 2. సభలన్ – కొన్ని ప్రతులు.

40 వ. దానికి దుర్యోధనుం డియ్యకొనక తెఱంగు మాలిన మాటలాడుటయుఁ దండ్రి యతని వారింప నేమికిఁ దోడుపేఱకుం డగుటయుఁ జూచి [1]మీతొల్లింటి పాట్లునుం దలంచి యెల్లవారును వారిన గర్వింతు రింతియ కాక మనకు నొండేమి వలయు నాయోపినంతయుఁ బెక్కుభంగుల సంధియ కావింపం జూచెద నవ్విధంబు సిద్ధించిన మేలు గాదె యట్లు గాక తక్కిన [2]నచ్చోటియుత్సాహంబు చందంబును నందుఁ జేయంగలవారి వర్త[3]నం బులుఁ గొలందులు నెఱింగి నీకు విజయం బగువిధంబునం జనుదెంచెద.

41 తే. ఆసుయోధను ముక్కున నావి గలుగఁ
బుడమి [1]నీకీడుఁ గావునఁ [2]బోర కలుగు
నేను కయ్యపు శకునంబు లెన్ని యేనిఁ
గంటి నీ వనుత్సాహివి గాఁగ [3]వలదు.

42 వ. [1]చతురంగ బలంబుల నాయితంబు గావించుచు దొరలం బురికొల్పికొనుచు నాలస్యంబు లేక సమరంబునకు సన్నాహంబు సేయుచుండ వలయు నని పలికిన విని వృకోదరుండు దామోదరున కిట్లనియె.

43 క. సమరంబు గలుగు ననుచును
మము [1]వెఱపింపంగ వలదు మాధవ నీ వా
కుమతి యగు ధార్తరాష్ట్రుఁడు
[2]శమించు కార్యంబు నడపు సౌజన్యమునఁ.

44 వ. అని వెండియు.

---

40 1. మీ పడిన పాట్లు — ఏ.ఐ.చ.ణ. 2. నచ్చటి, నక్కడి — కొన్ని ప్రతులు. 3. నంబుల కొలందులు — కొన్ని ప్రతులు ; నంబుల తెరంగును - య.

41 1. పాలీడు గావున — ప.మ. 2. బోట కలుగు — గ.న.వ.స. 3. దగదు, తగునె, ఇనదు — అని పాఠములు.

42 1. చతురంగంబుల — పెక్కు ప్రతులు.

43 1. వెఱపింపంగ నేల — వ.స. 2. శమముగ గార్యంబు - అ ; శమియించు విధంబు — ఒ.క.ద ; శమియింపన్ గార్యమరయు — గ.

45 శా. పాపాత్ముండు మదాంధుఁ డాతులువ నీ పంపెట్లునుం జేయఁగా
నోపం డడ్డము సెప్పరెవ్వరును మానోద్రేకమ్ము గర్వముం
గోపంబుం దనుఁ [1]దిర్పి నాప్తజనులం గుందించుటం బోయిన
ట్లే పో నిత్తురు గాన ని న్నతఁడు జాలిం బెట్టెడుం జూడుమీ.

46 ఉ. చొచ్చిన[1]చోన చొచ్చితెగఁ జూచెద నంచుఁ గడంగు చుండు న
న్నెచ్చఁడు బాహు[2]గర్వమున నీచు సుయోధనుఁ డట్టివానితోఁ
బొచ్చెము లేక కూడి మనఁ బోవక పోవఁగ రాదు నాకు వి
వ్వచ్చుఁడు రాచవారుఁ గురు [3]వంశము చేటున [4]కోప కుండుటన్.

47 ఉ. పాండవ కౌరవుల్ గలసి పాలును [1]నీరును బోలె నెమ్మిమై
నుండఁగ దుష్ట చేష్టల సుయోధనుఁ డింతలు సేసె నాతఁ డొ
క్కండ కులక్షయంబునకుఁ గారణ మం ద్రిది దప్ప దైన నీ
[2]వొం డన నేల యా [3]బిరుదు నోపిన యంతయుఁ [4]దీర్పు నేర్పునన్.

48 చ. తన [1]పొరి పోవునంతకు నుదగ్రతయుం గపటంబు మాన నే
ర్చునె ధృతరాష్ట్ర సూనుఁడు యశోభరితం బగు భారతాన్వయం
బున కొక నింద వచ్చు ననుబుద్ధి దురాత్మున కేల కల్గు నా
యన [2]మెయిఁ బోయి హీనగతి నైన ఘటించిన [3]నెంత యొప్పునో.

49 వ. అని పలికి మాకును వారికిఁ బితామహుం డగు భీష్ముండు వినుచుండ
సుయోధనుతోడం గురుకులేశ్వరు నాస్థానంబున నా వచనంబులుగా
నిట్లనుము.

---

45 1. దీర్పనాప్త – ఇ.ద.

46 1. చోట – పెక్కు ప్రతులు ; లోన – గ.ప.ర.స. 2. దర్పమున – కొన్ని ప్రతులు. 3. వర్గము – ఐ. 4. కోర్వ కుండుటన్ – పెక్కు ప్రతులు.

47 1. నీళ్ళును బోలె – కొన్ని ప్రతులు. 2. కొండన నేల – ఉ.ఐ.క.ఖ.ట.న. 3. పరుస – శర. 4. తేర్పు – స.

48 1. పురి – ద ; పొలివోవు – కొన్ని ప్రతులు. 2. మతిబోయి – ఇ. 3. యంత యొప్పునే – కొన్ని ప్రతులు.

50 తే. అన్న దమ్ములమై యుండి యకట మనల
నొరులు దలయెత్తి చూడ నొండొరుల తోడఁ
బెనఁగ నేటికి [1]నీ నేల పెద్దవారి
బుద్ధి విని పంచి కుడుచుట [2]పోల దొక్కొ.

51 క. అని యెవ్విధము నైనను, వనజోదర సంధి సేయ వలయుం దగ నే
మును వారును గలయుట భూ, జనులకు నెల్లను హితంబు సౌఖ్య కరంబున్.

52 చ. అనుటయుఁ బిన్న నవ్వు నగి యంబుజనాభుఁడు వల్కె నెన్నఁడుఁ
వినినివి భీము పాలఁ గడు వింతలు [1]వింటిమి మాట లగ్గి చ
ల్ల నగుట భూరి భూధరము లాఘవ మొందుట గాదె యివ్విధం
బున నితఁ [2]డిప్డు మార్దవముఁ బొందుట యింకటఁ జెప్ప నేటికిన్.

-: శ్రీకృష్ణుఁడు భీమసేనునిఁ గౌరవులతోడి యుద్ధమునకుఁ బురికొల్పుట :-

సం. 5–73–1.

53 తే. అని సహోదరు లాజి నాయాసపడుట
కోర్వమియుఁ గౌరవులఁ జంప నొల్లమియును
గలుగు నెయ్యంబు పెంపున గరుణ [1]నార్ద్రిఁ
జైన పవనజుఁ బురికొల్ప నాత్మఁ [2]దలఁచి.

54 వ. మురమర్దనుం డతనితో నిట్లనియె.

55 ఉ. యుద్ధము మీఁది వేడ్కయు మహోగ్ర విరోధుల [1]నల్కఁ జేయుద
ర్వోద్ధతియుఁ సుయోధనుని యున్నతి సైఁపని యేపు రాజ్య సం
సిద్ధి నిజాగ్రజన్మునకుఁ జేయు తలంపును గల్గునీ వసం
బద్ధములైన వాక్యములు వల్కుట యొప్పునె కీచకాంతకా.

---

50 1. మనలోన - అ ; నేనల – ఐ.గ. 2. పోలదొండు – స. కొన్ని ప్రతులు.

52 1. పుట్టుట - అ. 2. డిప్పు డార్ద్రమున బొందుట - ఐ.

53 1. నార్తుడైన – ఇ.ఈ.ఔ. 2. వలచి – వ.

55 1. నుల్కఁ జేయు – ఉ.మ.వీ.శ.ష ; జుల్కఁ జేయు – స.

56 వ. అని యంత నిలువక.

57 క. వెఱపెట్టిదియో యెన్నఁడు, నెఱుఁగని నీ యట్టివాని కెవ్వరొకో యీ
పిఱికితన మింత యలవడఁ, గఱపినవా రనుచు శౌరి గలకల నవ్వెన్.

58 వ. దానికి దరహసితవదనుం డగుచు భీమసేనుండు వసుదేవ సూనున కిట్లనియె.

59 ఉ. బంటుతనంబు మాటలకుఁ బాఱుకు పాండునృపాలు పాలు గై
కొంటయ చాలు నన్న నృపకుంజరు [1]పల్కుల కడ్డమాడ రా
కుంట యెఱుంగవే మను సుయోధను [2]చందముఁ జూపి యప్పు డే
మంటి [3]యు పేంద్ర నన్నని రణాగ్రమునఁ [4]మూదలించెదన్.

60 క. నా కొలఁది విచారింపక, నీ కిట్లనఁ దగునె మిన్న నేలయు నిమ్మో
గాక [1]తిరుగంగఁ బడినం, బోకే ముంజేతు లొడ్డి [2]పోవఁగఁ ద్రోతున్.

61 ఉ. నావుడు నవ్వుటాల కనినం బవనాత్మజ యింత యేటికిం
గేవలయోధవే పరుల కిల్బిషముల్ దలపోయ కిమ్మొయిఁ
జావడ మైనఁ జూచి యిది చందము గాదని యంటిఁ గాక నీ
చేవయు లావు నీవు మను చేసిన [1]భంగులు నేనెఱుంగనే.

62 వ. అని చెప్పి మాధవుండు [1]మఱియును.

63 ఉ. పార్థుఁడు పోరఁ దేరు గడపం దనకుఁ ననుఁగోరి [1]యెంతయుం
బ్రార్థన సేసె దాని కనురాగము వొందితి నేను గాన యు
ద్ధార్థులమైన మాకు నిను నాసపడం దగదే యశంబు నా
నార్థములుఁ విరోధి [2]విజయంబునఁ దక్కగ నొంటఁ గల్గునే.

---

59 1. మాటల కడ్డ – కొన్ని ప్రతులు. 2. నింబరి మార్చి – న,ప.ర. 3. జనార్ద
నాయని – కొన్ని ప్రతులు. 4. ముందలంచెదన్ (?) – కొన్ని ప్రతులు.

60 1. మరలంగ నెప్పటి పోకన్మును జేయ లొడ్డి – ఈ. 2. ప్రోవన్ ద్రోతున్ –
కొన్ని ప్రతులు.

61 1. చందము లేనెరుంగనే – ఏ.చ.ణ.ప ; చందము నేనెరుంగనే – వ ; చందమునే
మేఱుంగమే – స.

62 1. మరియు నిట్లనియె – కొన్ని ప్రతులు.

63 1. యంతయున్ – ల. కొన్ని ప్రతులు. 2. వినయంబున – వ.స.

64 వ. అనవుడు.

65 శా. ఏమీ పార్థుఁడు నీవు దండిమగలై యీవచ్చు కౌరవ్య సం
గ్రామక్షోభము బాహు [1]దర్పమునఁ దీర్పం బెద్ద మిట్టెక్కిమి
మ్మే మెల్లఁ వెఱఁ గంది చూచెదము గాకీ[2]సారెకుం బోయి రా
భీముం [3]డిత్తటి రిత్తమాటలకుఁ గోపింపండు సూపెం పఱున్.

66 వ. అని పలికి యివ్విధంబున గోపాలదేవు మేలంపు మెయివడి కార్య వచనంబుల
కుం దగం దానును దోడ్తో [1]సరసం బాడుటయ కా మఱుమాట లాడి
యంతటఁ దని వోవక బకమర్దనుం డతనితో నిట్లనియె.

67 ఉ. కయ్యము గల్గిన ట్లయిన గంధ గజ ప్రకరంబు కుంభముల్
ద్రెయ్యఁ దురంగ [1]పంక్తులు ధరంబడఁ [2]దేరిగముల్ బడల్పడఁ
డయ్యమి కీవు వెక్కసపడఁ గద పండువుసేయఁ గోరునా
దయ్యము నెత్తికోలు దుది దాఁకుట గాదె భుజంగ [3]భంజనా.

68 చ. [1]అన విని దేవకీతనయుఁ డాతని కిట్లనుఁ జెప్పినంత కం
చెను మిగులంగఁ జేయుదు గడిందిమగండవు నిన్నుఁ [2]దెప్పగాఁ
గొని పలుమాఱు నాపదలకుఁ భయ మొందక దుఃఖవార్ధి లీఁ
దిన మము నెల్ల [3]నిక్కొఱఁత దీర్చి సుఖాత్ములఁ జేయు పావనీ.

69 క. ఇదె పోయెదఁ గౌరవ్యులఁ, బదనికి రాఁ బలికి సంధి వాటించెద నా
కది యొప్పదె [1]కాని తుదిం, గుదురింతకు నీవ కావె గుణరత్ననిధీ.

---

65 1. గర్వమున – ఒ.జ.ఝు.ణ.ద.బ.ల. 2. సారికిం – ఒ.ఔ.గ.గు.త.శ.ష.స.
3. డింతటి – బ.వ.స.

66 1. సరసంబు లాడుటయు – అ.జ ; పరుసం బాడుటకు – ఖ.

67 1. సంఘములు వ్రాలగ – వ స. 2. తేరుగముల్ – ఖ.ర.ల. పెక్కు ప్రతులు.
3. మర్దనా – ఊ.ఖ.వ.

68 1. అనవుడు – వ. కొన్ని ప్రతులు. 2. తేపగా, చేపగా – అని పాఠములు.
3. నీకొరత – కొన్ని ప్రతులు.

69 1. కాకున్నన్ – స.

—: అర్జునుఁడు శ్రీకృష్ణునితోఁ దన యభిప్రాయంబు సెప్పుట :—

సం. 5—76—1.

70 వ. అనిన వాసుదేవున కర్జునుం డిట్లనియె.

71 తే. చెప్పఁ గల యంతవట్టును జెప్పె నీక
జాత శత్రుండు వింటి వీ వాతెఱంగు
మాకు నెల్లను బలుకంగ మాట లొండు
గలవె యైనను జెప్పెదఁ గన్నయంత.

72 మ. ధృతరాష్ట్రుం డతిలోభదూషితుఁడు ధాత్రీభాగ [1]మీ నేర్చునే
సుతుఁడుం గష్టుఁడు సంధి యేల యగు నంచుఁ మున్న కై పెక్కిన
ట్టితలం పచ్యుత నీకుఁ గల్గినది [2]గాండీవంబు [3]దివ్యాస్త్ర సం
తతియుం బెట్టిన యట్ల [4]యుండ మముఁ [5]జింతం బాప రాదో కదే.

73 ఉ. నీ వొనరింపఁ [1]బూనిన పనిం గమలోదర కీడు [2]వుట్టునే
[3]కా వనినట్ల యుండి యవుఁ గార్యము లట్లగుటం బ్రయత్న సం
భావన[4]సేఁత పౌరుషముపద్ధతి తత్ఫలసిద్ధి యొందుచో
దై వము దోడ్పడఁ వలయుఁ దథ్యము [5]రెండును నీవినోదముల్.

74 ఉ. [1]వేరిమి ధర్మజుం బరిభవించిన ద్రోహులు వధ్యు లన్న నె
వ్వారికిఁ బోలదే సుజనవత్సల [2]నీ విటు లంట వారు మ
మ్మీరస [3]మెత్తి కీడ్పటిచి యింతలు సేసినదాన నీ మదిం
గూరిన నొవ్వుసొంపునను గోపముపెంపునఁ గాదె యారయన్.

---

72 1. మీనిచ్చునే — బ.శ. 2. పాటింపంగ - ద. 3. శస్త్రాస్త్ర - వ. 4. యుండ విక — ప. 5. చింతల్ ఛాయుఱెట్టోకదే — ఓ.

73 1. బోయిన పని — వ.స. 2. గల్గునే — కొన్ని ప్రతులు. 3. కావున యట్ల యుండి — కొన్ని ప్రతులు. 4. శాంతి — త.ద.మ.స. 5. వింతలు — వ ; లెందును - న.

74 1. వీరలు — ఒ.మ.ల.స ; వీరటు - వ. 2. నీవటు లంట — కొన్ని ప్రతులు. 3. మూడి మేల్మ రచియింతలు - ప.

75 ఉ. ఐనను జిత్తగింపు ద్రుపదాత్మజ నా సభ నట్లు సేసినఁ
దానికి [1]సైఁప లెస్స యని ధైన్యముఁ బొందుట [2]కోర్చి యమ్మెయిం
గాననభూమికిం జనుట కారుణికోత్తమ నీ వెఱుంగవే
కాన సహించి పాండవులఁ గౌరవులం దగఁ గూర్పు [3]నేర్పునన్.

76 తే. అలవి యెఱుఁగక ధార్తరాష్ట్రులు గడంగి
మముఁ బజీచిన పాటులు మానసమునఁ
జవుటఁ బెట్టిన విత్తుల చంద మొంది
యంకురింపక చెడిపోయె నంబుజాక్ష.

77 వ. అమ్మొఱకుల నెమ్మెయి నయినను.

78 క. ఒడఁబఱచి మాకు [1]వారికిఁ
బుడమి సగము [2]గాఁగఁ జేసి పొంది పొసఁగి యుం
డెడునట్టి తెఱఁగు సేయుట
కడు మే లది గౌరవము సుఖంబును [3]జేయున్.

79 క. నీ కిట్టిది చిత్తమునకు, [1]రాకున్నది యేని వలదు రం డిమ్మెయి మీ
రీ కార్యము సేయుం డని, మా కానతి యిమ్ము కంసమర్దన తెలియన్.

80 మ. హిత మిబ్భంగిది మాకు ధర్మము తెఱం గిట్లుండునం చేను నీ
[1]మతి బోధింప వలంతినే హితము ధర్మంబుఁ విచారించి చూ
చి [2]తగున్ బొ మ్మని యేది పంచి తది నిశ్చింతంబునం జేసి యు
న్నతిఁ బొందం గలవారమై యునికి గృష్ణా [3]నేడుఁగా వచ్చెనే

---

75 1. శాంతి లెస్స – వ. 2. సూచి – వ.స. 3. పెంపునన్ – జ.బ వ.స.

78 1. నిపుడీ – స. 2. పాలు – ఓ.ఔ.మ.వ ; చేసి యిచ్చి – ఖ.య.వీ.స. 3. మాకున్ – ఓ.

79 1. రాకున్నదియేని – స. పెక్కు ప్రతులు ; రాకుండిన నేని – వా. కొన్ని ప్రతులు.

80 1. మతి బొందింప – ఘు.వ. 2. తగున్ బొమ్మని – వ ; తగం బొమ్మని – వా. పెక్కు ప్రతులు. 3. మేలు – స.

81 వ. అనిన విని [1]కృష్ణుండు విజయున కిట్లనియె.

82 చ. వెరపున లావునం గృషికి వేయువిధంబుల మే లొనర్చినం
దొరకొనునే ఫలంబు [1]దటీతోఁ దగు వర్షము లేక యున్న నె
[2]ప్పరుసున లెస్స సేసినను బౌరుషముల్ ఫలి[3]యించు నెల్ల నా
దరణమునం బ్రసన్న మగు దైవము చేఁతన [4]చూవె ఫల్గునా.

83 ఉ. కావున సంధికిం బురుషకార మొనర్చెద నోపినంతయుఁ
దైవముచేఁత యెట్లగునొ దాని నెఱుంగ సుయోధనుండు సం
భావన సేసి పాలొసఁగు[1]పాడియ కల్గిన బాల్య మాదిగా
నేవిధి నైనసుం జెఱుప నింతలు పాపము లాచరించునే.

84 వ. అది యెల్ల నట్లుండె నిచ్చట విరాటుపసులఁ బెట్టింప నీవు వోయిన
యప్పుడు భీష్ముండు దుర్యోధనుతోఁ జెప్పిన [1]తెఱంగు.

85 ఉ. వచ్చినవాఁడు ఫల్గునుఁ డవశ్యము గెల్తు మనంగ రాదు రా
లచ్చికి నై పెనంగిన బలంబులు రెండును గెల్వ [1]నేర్చునే
హెచ్చగుఁ గుందగుం దొడరు నెల్ల విధంబుల కోర్చుటట్లుగా
కిచ్చ దలంచి యొక్క మెయి నిత్తఱిఁ బొందగు చేఁతయుం దగున్.

86 వ. అనియె దాని కతం డుత్తరం బిచ్చినతెఱంగు.

87 ఆ. మనకుఁ బాండురాజ తనయ వర్గమునకు
నెట్లు [1]వొందు గలుగు నేను రాజ్య
భాగ మీను సమరభంగిక విక్రమ
[2]నిరతిఁ బూను టిదియ నిశ్చయంబు.

---

81 1. విష్ణుండు జిష్ణున కిట్లనియె – కొన్ని ప్రతులు.

82 1. తరి పొందగు – స. 2. వ్వరు సనులెస్స – చ.వ. 3. యించు డెల్ల – ఐ.ట. న.వ. 4. గాదె – ల.

83 1. పాటియ – ల.స.

84 1. చందంబు – పెక్కు ప్రతులు.

85 1. వచ్చునే – కొన్ని ప్రతులు.

87 1. సంధి – అ.ఒ.వ. 2. నియతి – కొన్ని ప్రతులు.

88 వ. అని [1]పలికె నది యంతయుఁ బదంపడి మన మెల్ల వింటిమ కాదె యా
మాటల ఫలం బప్పుడ కనియు నా కష్టాత్ముండు వెండియుఁ [2]దెలియండు.

89 తే. అతని గుణదోషముల [1]చంద మట్ల యుండె
నాకు ధర్మజు బుద్ధిన [2]నడప వలయు
ని త్తెఱుం గాచరింపంగ నేఁగి యచట
నెల్ల తెఱఁగును నేర్పడ నెఱిఁగి వత్తు.

90 చ. అనిన ముకుందుతో నకులుఁ డల్లన యిట్లను నీకు ధర్మజుం
డును బవనాత్మజుండు నరుఁడుం దగఁ జెప్పుట రి త్తగాదు మా
మనము లరణ్యావాసమున మత్స్య మహీమతి పాల నున్న య
ద్దినముల భంగి [1]గావు కృపఁ దీవ్రతఁ గుందినచంద మయ్యెడున్.

91 క. కడవఁగ [1]నొకళ్లు పసరము, నడిచిన నొక్కఁడులుఁ బెయ్య నడువ వలయునే
చెడుతెరు వా కౌరవ్యుల, కడ నిలుచుంగాక [2]మనకుఁ ద్రౌర్యం బేలా.

92 సీ. గో గ్రహ[1]ణంబునఁ గోలె నెంతయు మెత్తఁ
బడ కుండుదురె వారు పద్మనాభ
నీ యనుగ్రహమున నెమ్మిమైఁ గూడిన
బలము లే [2]డఱౌహిణులును దొరలుఁ
బాంచాల యాదవ పాండ్య కేకయ మాత్స్య
లొక తెంపు నెఱుఁగక యున్న [3]వారు
భీమార్జునుల లావు పెంపును నీ సహా
యంబును గలుగుట [4]కలుక రెట్లు

---

88 1. పలికినది యంతయు – కొన్ని ప్రతులు. 2. నా బుద్ధి విడువండు – త.

89 1. భంగి యట్టులుండె – ఊ.న.వ.స. 2. నడప వలయు – కొన్ని ప్రతులు.

90 1. గావు – శ.ష. కొన్ని ప్రతులు ; గాదు– వా. పెక్కు ప్రతులు.

91 1. నొకరుడు – కొన్ని ప్రతులు. 2. మాకు – ల.వ.స.

92 1. ణంబులఁ గోలె – వ ; ణమునాడు గోలె – ల. 2. డఱోహిణులు – కొన్ని ప్రతులు. 3. వారు – వ. కొన్ని ప్రతులు ; వారె – వా. కొన్ని ప్రతులు. 4. కులుక రెట్లు – వ.

ఆ. గురుఁడుఁ గృపుఁడు బాహ్లికుఁడు భీష్మఁడును బుద్ధి
సెప్పి వారిఁ జక్కఁ జేయ రెట్లు
కార్య మీవు సెప్పఁగా విదురుండు వి
నంగ నెట్లు గా దనంగ వచ్చు.

93 వ. అట్లుం గాక నీవు దమ పాలికిం బోవుట ధార్తరాష్ట్రు) లాదరింప[1]కుండ
వెఱవరే నీ పోయి నప్పుడ యీ కార్యంబు చక్కనగు ననిన విని సహ
దేవుండు వాసుదేవున కిట్లనియె.

94 ఉ. రక్కెస మాట లాడెదరు రాజును దమ్ములు వానిలోన నీ
వొక్కటివైనఁ గా దనక యూఁకొనుచుండుట యంతకంటె మే
లక్కట యిట్లు వేఁడి[1]కొన నైనను బోయెదు వో సుయోధనుం
డెక్కడ భూమిలోన సగ మిచ్చుట యెక్కడ దానవాంతకా.

95 మ. తలఁపం గూడునె యింత లేసి దొర లీదైన్యంబు [1]చుట్టంబులుం
జెలులుం దిట్టరె లాఁతి [2]రాజులకు మెచ్చే యివ్విధం [3]బిట్టిదిం
గలదే వేఁడఁగ ధర్మజుం డడుగఁ బోఁగాఁ గృష్ణుఁ డాధార్త రా
ష్ట్రులు పా లీక చలంబునం బెనఁగ నిట్లుం గూడు దీ పయ్యెనే.

96 ఉ. వీరలు ధర్మమార్గము సవిస్తరతం [1]దగ నాడి రేనియు
న్వారలు దాని కియ్యకొనినఁ విను మచ్యుత యట్టి సంధి పెం
పారఁగ నేర్చునే యుచితమైనది కయ్యమ వంకమాట లే
నేరఁ గురు[2]ప్రవీరసభ నిశ్చయ మిట్టిద కాఁగఁ [3]జెప్పుమీ.

---

93 1. కుండుదురె – కొన్ని ప్రతులు.

94 1. కొని యైనను – ల.స.

95 1. చందంబులన్ - వ. 2. వారలకు - వ. 3. బిట్టివిం, గలవే – కొన్ని ప్రతులు.

96 1. దెగనాడి రన్నియున్ – వ.స. 2. ఖీతీశునకు - వ ; ఖీతీశుసభ – కొన్ని ప్రతులు. 3. పల్కుమీ, నాడుమీ – అని పాఠములు.

97 మ. [1]తుది రాజ్యమ్ముసగమ్ము గొ మ్మడవియందుం బేరు వంచించియుం
బదుమూఁడేఁడులు [2]నీవునుం దిరిగి రా పాలీక పోవచ్చునే
యది గాదేఁ దెగి బంటవై [3]యుఱుము [4]మాయల్ వన్ను నేర్పింకఁ జె
ల్లదు సూ నీకని యాసుయోధనుని యుల్లం[5]బుచ్చి పో నాడుమీ.

98 మ. అనినన్ సాత్యకి ప్రీతుఁడై యితఁడు లెమ్మై యుండఁ బల్కెం బ్రయో
జనముం గల్గదు గౌరవంబుఁ జెడు దుశ్చారిత్రకుం డాసుయో
ధను బోధింపఁగఁ బోయినఁ సరభసోత్సాహంబుమై నున్నవీ
రనికాయంబున కెల్లనుం బ్రియము సంగ్రామంబు [1]మే లెమ్మెయిన్.

99 వ. అనిన విని [1]రథికవరు లందఱు సహదేవుం డింత యొప్ప నాడునే సాత్యకిపలుకు
లిట్లుండునే [2]తక్కటివి యొక్కడిమాటలు [3]పగవారి నడిగికొనం బోవుట
యుచితం[4]బటఁ కయ్యంబు కర్జంబు గాదఁట భంగంబు నీఁగికొనందగదఁట
యనునిది మొదలుగా ననేకు లనేక ప్రకారంబుల వీరాలాపంబులం గొలువెల్ల
నొక్కమ్రోఁతగాఁ జెలంగిన యెలుంగులు నింగి ముట్టఁ దదనంతరంబ.

—: ద్రౌపదిఁ గృష్ణునితోఁ దనమున్ను పడిన భంగపాట్లు సెప్పుట :—

సం. 5—80-1.

100 తే. ధర్మనందను పలుకులు దనకు హృదయ
తాప మొనరింప మోమున దైన్యమొంద
నున్న పాంచాలి యిట్లని యొయ్య బలికెఁ
గనలి శౌరితో [1]గద్గదకంఠి యగుచు.

---

97 1. తుది రాజ్యంబును గొంచుఁ బేరడవు లందుం జేరఁగన్ బంచియున్ బది మూఁ డేఁడులు నిండె నంటిరిది (నీవనం దిరిగి) రాఁబాలీక పోవచ్చునే - స. 2. నివసన్ - అ.ఒ.వా. (1964); నీవనిన్ - ర. 3. యఱుము — ఒ.చ.బ.ర.వీ.సూ; నిలువు— ఐ.ఖ. 4. మాయన్ జన్న నేడింక - స. 5. బొల్ల బోవల్కుమీ — స.

98 1. మేలిమ్మెయిన్ — కొన్ని ప్రతులు.

99 1. రథికు లందరు - ర. 2. తక్కినవి, తక్కిన యవి — అని పాఠములు. 3. తన వారి - ర. 4. బఱె .....గాదఱె.....తగదఱె — సం.

100 1. గద్గద కంఠ — వీ.శ. పెక్కు తాళపత్ర ప్రతులు.

101 ఉ. అంతలుసేసి [1]పోనడిచి యక్కట సంజయు[2]చేతఁ జెప్పి పు
త్తెంతురె యిట్టి[3]యూఁటమది బ్రియ[4]మందె యుధిష్ఠిరుండు దా
నంతన [5]యూళ్ళు లేవురకు నైదు సుయోధనుఁ డిచ్చునొక్కొ యీ
కంత కృపావిహీనమతి నాతఁడు [6]నొంచునె యన్నదమ్ములన్.

102 చ. [1]తన మునుబడ్డ[2]బన్నములుఁ దమ్ములపైఁగల కూర్మి పేర్మి నీ
జనపతి [3]సైఁప కున్నెయది సక్కన రాజ్యముపాలు లేక తీ
ఱున కొడఁబాటు గల్గిన నెఱుంగమి పెట్టరె చాల రైరి వీ
రన రొకొ [4]నాన లేమి యని యాడరె లోకమువారు కేశవా.

103 శా. [1]పెంపేదం [2]దమ కిట్టి తక్కువలు రూపింపంగ నేలా విచా
రింపన్ వారిక మేలు సంధి [3]దము వారిం జూచినం దారు సా
ధింపం జాలరొ కాక పోరఁ దగ మర్దింపం దలంపేని శం
కింపం [4]బట్టొకొ [5]వారు బ్రాహ్మణులె యేకీడైన సైరింపఁగఁ.

104 ఉ. [1]ఓట యొకింత యేనియు సుయోధను చిత్తమునందు లేదు నీ
మాటలఁ బోవునే దురభి[2]మానము యెక్కుడు పూనుఁగాక [3]య
చ్చోటన [4]సంగరంబులగు చొప్పులు వుట్టిన [5]నైనఁ బాండవుల్
పోటున కిచ్చగింతురొకొ పోదురొ కానల నుండ నచ్యుతా.

---

101 1. లోనడచి - వ ; పోవిడిచి – ఐ.సం. 2. తోడ – పెక్కు ప్రతులు. 3. మాటల - క. 4. మంది యుధిష్ఠిరుండు – పెక్కు ప్రతులు. 5. యూళ్ళు నేవురకు – కొన్ని ప్రతులు. 6. నోర్చునే – ఊ.ద ; మెచ్చునె – ఇ.జ ; నేచునె – శ.శర.ష ; నెంచునె – గు.

102 1. తనుమును పడ్డ – ఈ.మ.ర. 2. భంగములు - స. 3. సైప లెస్స – ఇ.ఈ. గ.న.ప.ర.వ.స ; సైపకున్న – కొన్ని ప్రతులు. 4. కాన రేమియని - ర ; నాస లేమి – శ.ష. పెక్కు ప్రతులు.

103 1. పెంపొందన్ – శ. కొన్ని ప్రతులు ; పెంపేలా - స. 2. దమ కంపె-ఏ.చ.ణ. 3. తమ వారిన్ – వ.స. కొన్ని ప్రతులు. 4. బట్టరొ – ఊ.ఓ.య.వ ; బట్టకొ-ర; 5. తారు బ్రాహ్మణులె – ఇ.ఈ.ఉ.ఊ.ఏ.చ.జ.ణ.బ.వ.

104 1. ఓటమి కింత యేనియు - స ; ఓట మొకింత యేనియు – ఇ.ఏ.ఖ.జ.ణ.న.ర.వ.శ. 2. మానము నెక్కుడు పూను – కొన్ని ప్రతులు. 3. యెప్పాటన సంగరంబులగు పల్కులు - వ. 4. సంగతంబులు – శ. కొన్ని ప్రతులు. 5. పాండు నంద నుల్ – గ.ప.య.వ ; సైచి పాండవుల్ – వీ.ష.

105 ఉ. ఏనిటు లంటి నా వలవ దింకను నీవును రాజుఁ దమ్ములం
గా నుచితంబు చూచి మనకార్యము మీ [1]సుజనత్వముం జెడం
గా నొకభంగి సేయక తగం గురువర్గము తోడి సంధి మీ
కైన తెఱంగునఁ వలచినట్టుల చేయుఁడు నేర్పు లేర్పడఁ.

106 వ. అని మఱియు నిట్లనియె.

107 ఉ. ఆఱడిఁ బోకయుఁ [1]ఫలము నందుటయుం [2]గని పల్క నేరమిఁ
మూఱట నోరిదాన నయి [3]మాటలు చిత్తము[4]నందు నిల్పకేఁ
గాఱులు [5]పేర్మిలెదన్ వినుఁడు కర్జము నెగ్గును గాన నల్కమై
వీఱిఁడి యైన[6]మానిసికి వెండి వివేకము గల్గ నేర్చునే.

108 చ. వరమునఁ బుట్టితిన్ భరతవంశముఁ జొచ్చితి నందుఁ బాండు భూ
వరునకుఁ గోడలై తి [1]జన వంద్యులఁ బొందితి నీతి విక్రమ
స్థిరు లగు పుత్రులం బడసితిఁ సహజన్మ్ముల ప్రాపు గాంచితిఁ
సరసిజనాభ యిన్నిటఁ [2]బ్రశస్తికి [3]నెక్కిన దాన నెంతయున్.

109 వ. [1]అట్లుంగాక.

110 ఉ. నీవు సుభద్రకంఱఁ గడు [1]నెయ్యము గారవముం దలిర్ప సం
భావన సేయు దిట్టి ననుఁ బంకజ[2]నాభ యొకండు రాజసూ
యావభృథంబునందు శుచియై పెను పొందిన వేణి వట్టి యీ
యేవురుఁ జూడఁగా సభకు నీడ్చిఁ గులాంగన [3]ని ట్లొనర్తురే.

---

105 1. సుభటత్వముం – ల.

107 1. ఫలము లందుటయుం – పెక్కు ప్రతులు; వలువ లంటుటయుం – ఆ.చ.డ.వ. 2. గడు పల్క నేరమిన్ – వ. 3. మానక – వ. 4. నందలంపకే – తి. 5. నేరె దన్ – కొన్ని ప్రతులు; పలెక్కదన్ – కొన్ని ప్రతులు. 6. మానినికి – ర.వ.స.

108 1. బలవంతుల – ఱు. 2. బ్రసిద్ధికి, బ్రశంసకు – అని పాఠములు. 3. నెక్కితి దాన వాంతకా – వ.

109 1. అదియునుంగాక – కొన్ని ప్రతులు.

110 1. నెమ్మియు – కొన్ని ప్రతులు. 2. నేత్ర – కొన్ని ప్రతులు. 3. లిట్టులోర్తురే – పెక్కు ప్రతులు; లింత కోర్తురే – ఆ.డ.వ.

111 ఉ. ఆ సభ కేకవస్త్ర [1]యగునట్టి ననుం గొనివచ్చి [2]నొంచు దు
శ్శాసనుఁ జూచుచుం బతు [3]లసంభ్రములై [4]తగు చేష్ట లేక [5]నా
యాసలు [6]మాని [7]చిత్రముల యాకృతి నున్న యెడ ముకుంద వి
శ్వాసము[8]తోడ నిఁ గొలువ [9]వచ్చె మనం [10]బదియుం దలంపవే

112 చ. అరయమిఁ జేసి కోడ లన కప్పుడు [1]దాసిగఁ [2]జేసె నమ్మహా
పురుషుని పాలికిం బతులు వోవఁగ వీరలతోన యేను జె
చ్చెరఁ జని [3]కోటరంబు దగఁ జేయుదునో యటుగాక పాడి మై
[4]వరవుడ మోపి చేయుదునొ వారికి మాధవ నిశ్చయింపుమా.

113 వ. అని యట్లుగడించి.

114 ఉ. [1]ద్రోవది బంధురం బయిన కొమ్ముడి [2]గ్రమ్మున విడ్చి వెండ్రుకల్
[3]దా వలచేతఁ [4]బూని యసితచ్ఛవిఁ బొల్చు మహా భుజంగమో
నా విలసిల్లి ద్రవేలఁగ మనంబునఁ బొంగు విషాద [5]రోషముల్
గావఁగ లేక బాష్పములు గ్రమ్మఁగ దిగ్గన లేచి యార్తయై.

115 వ. గోవిందు ముందటం బెట్టి యిట్లనియె.

---

111 1. నగు - అ. 2. యున్న – ఉ.గ. 3. లుసంభృతులై - త. 4. తను చేష్ట- ఓ.స; తగ చేష్ట - వ. 5. వా సాసలు మాని - వ. 6. మాల – క.ఘ.ఢ.వ.స; మాన – ఉ.ఊ; దూలి - జ; మాలి – ఏ.ఒ.చ.ఝ. 7. తానముల యాకృతి-వ. 8. తోనినుం – పెక్కు ప్రతులు. 9. వచ్చెడు నంచది యుండలంపనే - ఒ. 10. బది నిశ్చయింపుమా – ఆ.ఢ.

112 1. గాసిగ జేసె – అ.గ.య.వ.స. 2. జేసి రమ్మహా పురుషుల - ఖ; జేసిన(య) మ్మహా పురుషుని – ఏ.చ.త.య; జేసె నమ్మహా పురుషుల – ఔ.ద.ప. 3. కోట్ర కంబు – కొన్ని ప్రతులు; కోటరికమును జేయు – ల.స; కోడ్రికంబు – శ.స. 4. వరుపుట, వరువిట – అని పాఠములు.

114 1. ఆవన జాయ తేఱుణ రయంబున గ్రొమ్ముడి వీడ్చి – వ.స. 2. గ్రన్నన నీడ్చి- వ.స; గ్రమ్మర నీడ్చి – కొన్ని ప్రతులు. 3. దావల చేత (ఎడమ చేతితో అని కొందఱు అర్థము చెప్పు చున్నారు) – సూ. ఇచ్చట మూలము కేశ పఱుం వరా రూహా గృహ్య వామేన పాణినా – 4-82-34; దాపలిచేత – కొన్ని తాళ పత్ర ప్రతులు. అప్పుడు 'పవ' ప్రాసయగును. చూ।। దాపల చేయి – శబ్ద చర్చ – సాహిత్య సమీక్ష(1955)దీపాల పిచ్చయ శాస్త్రి. 4. బట్టి, బూన్చి, జూచి-అని పాఠములు; మూచి – ఏ.చ.ణ. 5. వేదనల్ - స,

116 క. ఇవి దుస్ససేను ద్రవేళ్లం, దవిలి సగము [1]ద్రెవ్విపోయి దక్కినయవి కా
రవు[2]ల కడఁ దీఱు మాటల, యవసరమునఁ [3]దలఁపవలయు నచ్యుత వీనిన్.

117 సీ. ఈ వెండ్రుకలు వట్టి యీడ్చిన యా చేయి
దొలుతగాఁ బోరిలో దుస్ససేను
తను వింత లింతలు దునియలై చెదరి [1]రూ
పటి యున్నఁ గని యుడు కాఱుఁ గాక
[2]యలు పాలఁ బొనుపడు నట్టి చిచ్చే యిది
పెనుగద వట్టిన భీమసేను
బాహు బలంబును బాటించి గాండీవ
[3]మను నొక వి ల్లెప్పుడును [4]వహించు

ఆ. [5]కట్టి విక్రమంబుఁ గాల్పనే యిట్లు బ
న్నములు వడిన ధర్మనందనుండు
నేను రాజరాజుపీనుంగుఁ గన్నారఁ,
గానఁ బడయమైతి మేనిఁ గృష్ణ.

118 ఉ. నెట్టన [1]యిట్టి యల్క మది నిల్పితి రక్కసతాల్మిఁ జిచ్ఛాడిం
గట్టినయట్లు పెద్దయును గాలము [2]దీనికి [3]నాఱు చెన్నఁడుం
బుట్టదు దుష్ట నిగ్రహము పూని జగంబులు గాచునట్టి తోఁ
బుట్టువు [4]తీవ్ర తేజమునఁ బొల్చిన భర్తలుఁ గల్గ నచ్యుతా.

---

116 1. ద్రెస్సి పోయి – కొన్ని ప్రతులు. 2. లాలనంబున దీరెడు నవసరమున దీర్ప వలయు – ఓ.వ.స. 3. దెలుప వలయు – స.

117 1. చూపటి కందునని యెడు కొఱకుఁ గాక – స. 2. పొలు పారఁ బోరిలో భుజ శక్తి తోడను పెనుగద – ఓ.వ.స; యలపాల, యలుపోల – అని పాఠములు. 3. మను పేరి విల్లెప్పుడు – వ.స. 4. ధరించు – కొన్ని ప్రతులు. 5. కడిది, కవల – అని పాఠములు.

118 1. యల్కనాడు – ఆ.డ. 2. నాకిటులుండ నెన్నడున్ – వ. 3. గూడు చెన్న డున్ – ఓ.వ. 4. తీవ్ర తేజమున – పెక్కు ప్రతులు; తోఁబుట్టువ వీవు – వ. శ.ష; బుట్టువు నీవు – వా; తీవ్ర తేజమునఁ బొల్చేఁ గడుం భయమంది యచ్యు తా – వ.స.

–: శ్రీ కృష్ణుఁడు ద్రౌపది నూరార్చుట :-

సం. 5–80–43.

119 వ. అనుచు నెలుంగు చాలుపడ నేడ్చిన యాజ్ఞ సేనిం గృపాయత్త చిత్తుం డయి
నారాయణుం డూరార్చి కూర్చుండ నియమించి కన్నీరు దుడువను బెన్నెఱి
వేణి ముడువనుం దగువారి [1]నియోగించి యమ్మానినితో నిట్లనియె.

120 ఉ. [1]ముచ్చిర [2]నేల నేఁ గలుగ ముద్దియ నాకు వృకోదరుండు వి
వ్వచ్చుఁడుఁ దోడుగాఁగ జనవంద్యుఁడు ధర్మసుతుండు [3]పంప నీ
మెచ్చుగ శత్రుసంతయము మేకొని చేసెదఁ గాక వేఱొకం
డచ్చుపడంగ నేర్చునె దురాత్ములు గౌరవు లుర్వి యిత్తురే

121 క. లలనా యుడుగుము నీ యే,డ్పుల కొలదియె కురునృపాల పుత్రకళత్రం
బుల యేడ్పు లింక [1]వానిం, గల కల నవ్వుచు [2]వినంగఁ గాలం బయ్యెన్

122 క. యమమహిష ఘంటికానా, దము [1]వినఁ గౌతూహలంబు [2]దళుకొత్తెడు చి
త్తములు గల కౌరవుల కి,ష్టము లగునే సంధి కార్య [3]శాంత వచనముల్.

123 క. మొదల విధినియతియును న,ట్టిద యందురు పెద్ద లది ఘటింపక పోదే
మదిఁ జూచి చెప్పినను ద,ప్పదు మేరువు [1]దిరిగెనేనిఁ బాంచాలసుతా.

124 తే. పూని పలికెద వినుము రిపుక్షయంబుఁ, జేసి యుజ్జ్వల పుణ్యలక్ష్మీ సమేతు
లైన పాండు కుమారుల యధికవిభవ, మీవు సూచెదు [1]తడవు లేదిది నిజంబు.

---

119 1. నియమించి – కొన్ని ప్రతులు.

120 1. ముచ్చిర నేల – పెక్కు తాళ పత్రులలో 'రేఫ' రహితముగా నున్నది ; ముచ్చిర నేల – వా.వీ.శ.ష ; ముచ్చర – స. 2. నేలయేఁ గలుగ – పెక్కు ప్రతులు. 3. గల్గి – న.ర.వ.స ; బర్వ – ణ.

121 1. వినుచున్ – వ.స. 2. వెలంగఁగాలంబయ్యెన్ – స ; వినంగ కాలము వచ్చెన్ – ఝు.వ.

122 1. విను కౌతూహలంబు – పెక్కు ప్రతులు. 2. దరి కొలిపెడు – ఆ ; దల కొలిపెడు – డ.త. 3. స్వాంత వచనముల్ – స.

123 1. విరిగె నేని – ఐ.ర.వ.

124 1. దవ్వు లేదిది – బ.వ.

125 క. అని [1]యూఁఱడిలఁగఁ బలికిన, విని [2]యంకిలి దేఱుచిత్తవృత్తి గలుగు నం
గన యేడ్పుడిగెం దగ ఘ,ల్గునుఁ డిట్లని పలికె నపుడు గోవిందునితోన్.

126 తే. పాండవులు ధార్తరాష్ట్రులుఁ బుండరీక
నేత్ర చుట్టరికంబున [1]నీకు నొక్క
రూప కావునఁ [2]గోరి యే రూపు నందు
సుభయపక్షంబులకుఁ జేయు ముచిత [3]హితము.

127 క. ధర్మార్థ సంగ[1]తంబుగ
ధర్మతనయు చెప్పినట్ల తగఁ బల్కఁగ నా
దుర్మతులు కౌరవులు [2]స
త్కర్మమునకుఁ జొరక యున్న దైవమ యెఱుఁగున్.

128 క. అన విని కౌరవులకు మీ,కును హితముఁ బ్రియంబుఁ జేయఁ [1]గోరియ కుంతీ
తనయాగ్రజు పని ధృత రా,ష్ట్రుని కడకుం బోయెదను గడుం [2]బ్రీతిమెయిన్

129 క. అని పలికిన [1]హరిధర్మవ, చనముల తెఱఁగున క జాతశత్రుఁడు చిత్తం
బునఁ బొంగియట్ల చేయుము,మననిశ్చయ మిదియ దీని మఱవకు మనఘా

130 వ. అని కార్యంబు నిశ్చయించి దినశుద్ధి నిరూపించి నారాయణుం జూచి నీ నక్ష
త్రంబు రోహిణిగదా యెల్లి రేవతి నీకుఁ జంద్రతారాబలంబులు గలవు గమ
నంబునకు రేపకడయ మేలు పయనం[1]బగుట లెస్స యని చెప్పిన నప్పలుకుల
కతండు సగౌరవంబుగా నియ్యకొనినం బాండవాగ్రజుండు గొలువుం గల
యం గనుంగొని యెల్లవారును విన [2]నది యట్ల కాక యని పలికి తదనంత
రంబ తానుసుం దమ్ములుఁ బాంచాలియుఁ బరివారంబును నుచిత ప్రకా
బున నిజనివాసంబులకుం జనిరి మఱునాఁ డరుణోదయంబునఁ గృష్ణుండు

---

125 1. యూరడించి — ఓ.మ.స ; యూరడిల్ల — పెక్కు ప్రతులు. 2. కొలువునధీర — ద.

126 1. నెరయ — ఊ. 2. బూనియే రూపునందు — ఖ.స. 3. విధము — ఝు.స.

127 1. తుండగు ధర్మ — అ క. 2. సద్ధర్మమునకు — కొన్ని ప్రతులు.

128 1. గోరితి — కొన్ని ప్రతులు. 2. ప్రియ మెసగన్ — ఏ.చ.ణ.వ.స.

129 1. మాధవుని వచనముల — ఐ.డ.

130 1. బునకు లెస్స — కొన్ని ప్రతులు. 2. నిది యట్ల కదాయని — కొన్ని ప్రతులు

గాలోచిత కృత్యంబులు [3]నిర్వర్తించి సూర్యోపాస్తి సేసి యగ్నిసమా
రాధనం బాచరించి [4]ధరణిసురులం బ్రణామ పూర్వకంబుగాఁ ప్రయాణ
దాన ప్రముఖ పూజావిశేషంబులం బ్రీతులం గావించి [5]వారల యిచ్చు
నాశీర్వాదంబులును సమంతాన్వితత దూర్వాంకురాదులునుం గైకొని
యుచితపరిదేశంబున [6]నుండి సాత్యకి రావించి.

131 క. మనప్రజలోఁ గరిపురికిం, జనుదేరఁగ వలయువారి సవరణతో రం
డని యేర్పడ [1]నియమింపుప, యనమై యే తెమ్ము నీవు ననితగ మటీయుఁ.

132 వ. దుర్యోధనుండు దుష్టాత్మకుం [1]డతని మన్నించు మానుసులునుం గుటిల
[2]బుద్ధులు గావునఁ జక్రగదాద్యాయుధంబులు రథంబునం బెట్టింప వలయు
నని చెప్పి పనిచి [3]సమయజ్ఞతం బొడసూపి నిలుచున్న [4]దారుకుం జూచి
తేరు పూన్ప నియోగించిన నతండును మణిగణప్రభాపటలజటిలంబగు నర
దంబు వన్నె [5]సైబ్య సుగ్రీవ మేఘపుష్ప వలాహకంబు లనం బరగుతురం
గంబులం బూన్చి గరుడధ్వజం [6]బెత్తి తెచ్చినం దానునుం బయనంపుఁ
జందంబునఁ గట్టాయితంబై జనంబుల చూడ్కులకుం బండువగుచుఁ బుండ
రీకాతుండు మంగళతూర్యంబులు సెలంగఁ జామరంబు లుల్లసిల్ల రథం
బెక్కిన యవసరంబున [7]యాదవపరివారంబుతో [8]నరుగుదెంచిన సాత్యకిం
దనరథం బెక్కించుకొని [9]యాంగికంబులైన శుభసూచకంబులు గైకొనుచుఁ
బూర్ణకలశ వృషభాది భద్రపదార్థంబుల నవలోకించుచుఁ బుణ్యాంగనలు
సేస [10]లొలుకఁ జిత్తంబు ప్రసన్నతం బొంద వెడలునప్పుడు.

---

3 తీర్చి – కొన్ని ప్రతులు. 4. ధరణీ(ణి) సురలకు – శ. వెక్కు తాళ పత్ర ప్రతులు. రూపము విచార్యము. 5. వారలిచ్చు – కొన్ని ప్రతులు. 6. గూర్చుండి – కొన్ని ప్రతులు.

131 1. నియమించి – న.ర.శ.ష.స; నియమింపుచు ననఘా యే తెమ్ము – స.

132 1. డతని మన్నించు – వెక్కు ప్రతులు; డతండు మన్నించు – వా. 2. వర్తనులు – జ. 3. నట్టి సమయంబున – బొ.జ. 4. దారకుం తేరుపూన్ప – వెక్కు ప్రతులు; దారుక – మహా భారత నామాను క్రమణిక, సోరన్ సెన్ పుట 234. 5. సైన్య సుగ్రీవ – వెక్కు ప్రతులు; శైబ్య సుగ్రీవ – వీ. చిత్ర శాలా ప్రతి 5–83–19; శైల సుగ్రీవ – వా. 6. బుసంఘటించి, బునిల్పి – అని పాఠములు. 7. కదలి సపరి వారంబుగా – ఖ.ర. 8. బొడ సూపిన – కొన్ని ప్రతులు. 9. యంగీ కారంబులైన – ఖ.ర. 10. లుజల్ల – కొన్ని ప్రతులు.

133 సీ. పాండవ యాదవ పాంచాల కేకయ పాండ్య మాత్స్యాదులు [1]భద్ర దంతి
[2]హయ రథంబులతోడ నతి కుతూహలమున వచ్చినఁ గనుఁగొని వారి నెల్ల
సంభావనంబుల సంభాషణంబుల నాదరించుచుఁ దగ నల్లనల్ల
విభవంబు [3]మెఱయంగ విడిదల[4]పఱ పెల్లఁ గడచిన యత్తఱిఁ గరము శుభము
ఆ. లైన శకునములకు నందఱుఁ బ్రియమంద
నరుగుచున్న యట్టి యవసరమున
రథము రథముఁ గదియ[5]రా నిచ్చి [6]ధర్మ నం
దనుఁడు నెమ్మి నిట్టు లనియె హరికి.

134 ఉ. వచ్చె జనార్దనుం [1]డనిన వార్తకుఁ బ్రాణము మేని [2]కంతకున్
వచ్చిన నేదఁ దేఱుఁ గురు వంశ పవిత్ర చరిత్ర గొంతి నీ
వచ్చటి కేఁగి పాండవుల [3]యందఱి మా అని చెప్పి మ్రొక్కుచున్
[4]గ్రుచ్చిరు కాఁగిలించుకొని కుందిన చిత్తము నొప్పి దీర్పుమీ.

135 చ. అడవికి నేఁగునాఁడు మము నంపఁగ [1]నెంతయు దవ్వు వచ్చిన
ప్పుడు దన మోము [2]దైన్యమునఁ [3]బొందెడు [4]నశ్రులుఁ [5]జూచి చూచి య
ట్లొడఁ[6]బడి డించి పోవలసె నుమ్మలికమ్మున గొంతి [7]యింతకుం
బడు గయి పాలలోఁ బడిన బల్లి విధంబున నుండ కుండునే.

136 క. లక్కయిలు గాలినది మొద, లక్కట మా తల్లి మాకునై [1]నెవ్వగతోఁ
బెక్కిడుమలఁ బడుచున్నది, దిక్కెవ్వరు లేనియట్లు దీనత్వమునన్.

---

133 1. బలసి గొలువ – ఈ. 2. తురగ రథంబులతోఁ గూడఁగా వేగ వచ్చినఁ – స. 3. వెలయంగ – కొన్ని ప్రతులు. 4. పుర మెల్ల, పెంపెల్ల, పథమెల్ల – అని పాఠములు. 5. రావించి – కొన్ని ప్రతులు. 6. ధర్మజుఁ, డాదరమున నిట్టు లనియె హరికి – స.

134 1. డనెడు, డనెడి – అని పాఠములు. 2. కెంతయున్ – కొన్ని ప్రతులు. 3. యందఱి నేమము చెప్పి – వ.స; యందరి మారని మ్రొక్కి చెప్పుచున్ – ఆ. ఈ.డ.బ. 4. గ్రుచ్చి కవుంగ లించుకొని – కొన్ని ప్రతులు.

135 1. పెద్దయు దవ్వు – ఇ.ఈ.గ.త. 2. గన్నులను బొడ్మెడు నశ్రులు – స. 3. బొడ్మెడు – ర. 4. నాయమ – ఘ. 5. రాల జూచి – ఈ. 6. బడడించి – కొన్ని ప్రతులు. 7. యెంతయున్ – కొన్ని ప్రతులు.

136 1. నెవ్వగలం – కొన్ని ప్రతులు.

137 క. ఏ నను గాఁగ దుఃఖము, లైనవి దెగు సమయ మయ్యె నని చెప్పుము మీ
మేన త్త నూఅడింపుము, దా నెప్పుడు నీవు గలవు తన కనుచుండున్.

138 వ. అని చెప్పి వెండియు.

139 ఆ. గురుఁడు [1]భాహ్లికాది కురు వృద్ధులును సుహృ
ద్బాంధవులు నశేష ధరణి పతులుఁ
బ్రీతిఁ బొంద నెవ్వరికి నేది దగుఁ బ్రణా
మాది విధుల నడపు [2]నాదు పలుకు.

140 క. పరమ ప్రియమున నాకై, పరిరంభణసేసి గాఢ బాంధవ సాంద్రా
దరమున [1]సంభావింపు వి,దురుతో [2]మధ్యస్థుఁ డగు హితుం డతఁ డనఘా.

141 వ. అనియెఁ దదనంతరంబ యర్జునుండు.

142 చ. [1]జనులు వినంగ రాజ్యమున సాము గొనం గలవార మన్న యీ
జనపతి [2]కార్య నిశ్చయము సమ్మతి గైకొని చేసిన సుయో
ధనుఁడును దమ్ములు సఖులు దానికి నేమును నియ్యకొందు మొం
డనిన సపుత్ర మిత్రముగ నద్దెస నందఱ [3]గ్రొచ్చి పాఁతుదున్.

143 మ. అనిన మెచ్చి వృకోదరుం డితఁడు కార్యం బింత దెల్లంబుగాఁ
బొనరం బల్కెనె యంచుఁ బేరెలుఁగు సొంపుం బొంద వక్త్రంబు పొ
ల్పున దర్పం బొలయంగ నంగములునుం బొంగార నుద్భృంహిత
ధ్వనియై పొల్చు [1]మహోగ్ర సింధురము చందం బొంది యొప్పెం గడున్.

---

139 1. భీష్ముడాది కురు వృద్ధులును – కొన్ని ప్రతులు. 2. నాదుమాట – స; మా
దరమున – ఐ.క.ఘ.స.

140 1. సంభాషింపు – కొన్ని ప్రతులు. 2. మధ్యస్థుడు నుహితుండు – ఖ.స.

142 1. ఘనులు వినంగ రాజ్యము సగంబు – స. 2. వాక్య – ఔ.వ.స. 3. గ్రుచ్చి–
కొన్ని ప్రతులు.

143 1. మహేంద్ర సింధురము – ర.

144 క. నకుల సహదేవులును దా,నికి సంతసమంది యిట్లు నెయ్యము కయ్యం
బొక [1]తెఱఁగు సేసికొని తడ,యక రమ్మని పలికి రప్పు డచ్యుతుతోడన్.

—: శ్రీకృష్ణుఁడు నారదాది మహాములం గని సంభాషించుట :—

సం. 5—81—58.

145 వ. ఇవ్విధంబునం బాండునందను లందఱును గోవిందునకు వలయు మాటలు
సెప్పి యతనిఁ గౌఁగిలించికొని యథోచిత ప్రకారంబుల వీడుకొని వల
గొని [1]మగిడిరి తక్కినవారలు నర్హంబులగు తెఱంగుల నామంత్రితులై
మరలిరి మాధవుండును బ్రయాణ సర్వసంభార నిర్వాహకులం గలయం
గనుంగొని తగిన సల్లాపంబులు సేసి కరినగరంబు పెందెరువుఁ [2]గైకొని
దారుకుని చతురత్వంబునఁ దురంగంబుల పటుత్వంబున నత్యంత సమీచీనం
బై నయానంబున [3]మనం బలరం జనిచని యొక్క యెడ నారద జమదగ్ని
కణ్వాదులగు మహామునులం గొందఱుం గని రథంబు డిగ్గి నమస్కరించి
సభక్తి తాత్పర్యంబునఁ గుశలం బడిగి మీ రిక్కడకు విజయం చేయుటకుఁ
[4]గతంబేమి సేయంగల పని యెయ్యది నా కానతిం డనిన నారాయణునకు
నారదుం డిటనియె.

146 సీ. అనఘ పుణ్యాత్మఁడ వగు నిన్నుఁ గనుఁగొనఁ గౌరవసభ [1]నీవు గారవమునఁ
బలికెడి పలుకులభంగు [2]లాకర్ణింప విదుర భీష్మాద్ములు వినుతెఱంగు
నుత్తరం బిచ్చు కార్యోక్తులు [3]నెఱుఁగంగ వేడుక వచ్చిరి వీర లెల్ల
నని చెప్ప [4]విని లెస్స యట్ల చేయుదురుగా [5]కని హరి వల్కిన నమ్మునీంద్రు

తే. లతని దీవించి నీవు పొమ్మచటి కేము
నరుగు దెంచెదమని ప్రీతి ననుపనరిగి
యొక్క [6]పుణ్యాశ్రమంబున [7]యొద్ది యేట
విడిసి దివస ప్రవర్తన విధులు [8]నడిపి.

---

144 1. తెరవు — కొన్ని ప్రతులు.

145 1. మగుడిరి — శ. పెక్కు తాళపత్ర ప్రతులు. 2. పట్టి — మ 3. మనం బురం జిల్లంజని — కొన్ని ప్రతులు. 4. గారణం బేమి — ఝ.

146 1. కీవు గౌరవముగ - వ. 2. లాలింపగ — జ.డ.బ.వ. 3. వినగోరి — ఓ.వ. 4. నిది లెస్స-ఉ. 5. కని పల్కినను విని యమ్ము నీంద్రు-స. 6. పుణ్యాశ్రమము చేరి యొండు బయల-ఖ. 7. యొనర—ఇ.ఈ ; యొద్ద చేరి—గ ; యొద్ద మున్ను—శ.ష . యొద్ద నట్లు—ఉ.ఒ.త.న.వి ; యొక్క యెడను — ఔ. 8. సలిపి — పెక్కు ప్రతులు;

147 వ. కమల నాభుండు గదలిపోయి సూర్యాస్తమయ సమయంబునఁ గుశస్థలంబు
సేరం జను[1]నప్పు డందలివిప్రు లెదురు వచ్చి కాంచి నిజనివాసంబు [2]లకుం
బిలిచినం బ్రసన్నవదనుం డగుచు సమ్మర్దం[3]బు వలవదని పలికి విశాలరమణీ
యంబైన బహిరంగణంబునం బటకుటీర ప్రకరం బెత్తించి విడిసి తగువారును
దానును వారల గృహంబుల కరిగి యభ్యాగత పూజలు గైకొని వారిని
సంభావించి విడిదలకుం జని సమయ సముచిత వృత్తిం బ్రవర్తిల్లుచుండె
నంత నక్కడ.

148 తే. వార్త విని [1]యతుణమ కారవఖితీశ్వ
రుండు గాంగేయ గురు విదురులను బుత్రు
సంజయునిఁ గర్ణు సైంధవు శకునిఁ బిలువఁ
బనిచి [2]తానిట్టు లనియె నందనుని తోడ.

149 వ. కృష్ణుండు పాండవ [1]కార్యార్థంబుగా మన [2]యొద్దకు వచ్చుచున్న వాఁడు
నేఁడు కుశస్థలంబున విడిసె రే[3]పిందులకు వచ్చునని వింటి మిట్టి యార్శ్చ
ర్యంబునుం గలదే సర్వలో[4]కాభి గమ్యుండగు నమ్మహానుభావునకు మన
మభిగమ్యులమైతిమి మన కింతకంటెను బెంపెయ్యది యతం డెవ్వరివలన
సంతుష్టుండయ్యె వారికి శుభంబును నెవ్వరి[5]దెస ననాదరంబు సేసె వారికి
నశుభంబు నగుట దప్ప దతనికి వలయుపూజ [6]లాచరించుటకు సంవిధానంబు
సేయుము గృహాలంకరణాది మంగళప్రకారంబు లనుష్ఠింప నియమింపు
మతని [7]చిత్తంబునకు నీవిభవంబును దనమీఁది ప్రియంబునుం దోచునట్టి
తెఱంగున సమస్తంబును [8]సమకట్టుము.

---

147 1. నవరసంబున యందలి – ఇ.ఈ.గ.వ ; సమయంబున నందలి – న.ర ; నప్పుడం
దుల – ఆ.ఉ.ఏ.చ.డ. 2. లకుంజను దెండని పిలిచి నంబ్రసన్న – వా ; లకుం బిలిచి
నంబ్రసన్న – పెక్కు ప్రతులు. 3. బగుట వలదని – కొన్ని ప్రతులు.

148 1. యాతుణమ – వా ; యతుణమ – పెక్కు ప్రతులు. 2. యిట్లనె తనదు
నందనుని తోడ – స.

149 1. కార్యార్థియై – కొన్ని ప్రతులు. 2. పట్టణంబునకు – ఝ. 3. పిందులకు
వచ్చు – పెక్కు ప్రతులు ; పిందు వచ్చునని – వా.శ.ప. 4. కాగ్ర గణ్యుం
డగు – ఐ. 5. వలన, దిక్కు – అని పాఠములు. 6. లొనరించుటకు – ఇ.న.ర.
7. చిత్తంబు నునీ – వా ; చిత్తంబునకునీ – పెక్కు ప్రతులు. 8. సమ కట్టిం
పుము – కొన్ని ప్రతులు.

150 క. [1]అనిన ధృతరాష్ట్రు పలుకులు, గొనియాడిరి సంతసిల్లి గురుఁడును భీష్ముం
డును నౌఁగాకని దుర్యో, ధనుఁడుం బరిచారకప్రతిఁ [2]బిలిపించెన్.

151 వ. ఇట్లుచిత పరివారంబు రావించి యతండు.

152 క. అలుకుఁడు మృగమదమున ఁ్రు
గ్గులు వెట్టుఁడు గప్పురమునఁ గుంకుమమునఁ గో
డలు పూయుఁడు మణి[1]దామక
ములు గట్టుఁడు పెద్దకూటమున సొంపారఁ.

153 వ. మఱియు [1]నగరెల్లను శోభిల్ల నలంకారంబు సేయుండు.

154 క. పెనుపుం జతురత మెఱయఁగ, మనయింటను దుస్ననేను మందిరమున శో
భన శిల్పము లొనరింపుఁడు, చనుఁడు వ్యక్తస్థలమునందుఁ జప్పరములిడఁ.

155 వ. అది [1]విడిపట్టు గ్రాఁదగి యెడుపట్టనిపలికి వాసుదేవుండు రేపకడయ వచ్చు
నంతకు మున్న యింతయుం గావింపవలయునని [2]పనిచి పురంబున నుత్స
వంబు సాటుండని నియోగించి వివిధ గంధ మహిత మాల్యంబులు [3]సంపా
దింపను మణిభూషణ చిత్రాంబరంబులు సమకట్టను సరసాన్నస్వాదుపాన
ద్రవ్యంబు [4]లొడఁగూర్పను నేర్పరు లగుతజ్ఞుల నియమించె నట్టియెడ
నాంబికేయుండు విదురునకిట్లనియె.

—: ధృతరాష్ట్రుండు విదురుతో శ్రీకృష్ణురాక నెప్పి సంతోషించుట :—

సం. 5—84—20.

156 క. వివిధ మణిమయ రథంబులు, జవనాశ్వంబులును భద్రసామజములు ర
త్నవిభూషణములు దాసీ, నివహంబులుఁజాలఁ గృష్ణునికి నే నిత్తుఁ.

---

150 1. అను ధృత రాష్ట్రుని పలుకులు – ఇ.జ.బ.వ. 2. బిలుపించెన్ – కొన్ని ప్రతులు.

152 1. తోరణములు – జ.

153 1. నగరెల్లను – పెక్కు ప్రతులు; నగళ్ళల్లను – వా.

155 1. వీడు పట్టు – ఝు.వీ.ష.సూ. కొన్ని ప్రతులు; విడు పట్టు – ఆ.క.గ; విడి మట్టు – అ.ఉ.ఓ.ఖ.ర.స. 2. పలికి – కొన్ని ప్రతులు. 3. సంఘటింపను–ఓ.మ. 4. లొన గూర్పను – జ.త.న.ప.ర.ల.

157 క. మనయింట సుయోధనుగృహ
మున దుశ్శాసను ని[1]కేతమున నెయ్యది యా
తని[2]చూడ్కి కించు నది యె
ల్లను [3]గౌరవ మొప్ప నీవలయు మన[4]కనఘా.

158 చ. అనవిని యాతఁ[1]డిట్లనియె నంబుజనాభునిఁ బ్రీతుఁ జేయు కం
పెను హితమైన కృత్య మొకటిం గలదే యది మేలు పాండునం
దనులకు [2]నై దయాళ్లు లుచితస్థితి నిచ్చుట [3]కోపమన్న యు
న్కిన యిటులోపు కల్మి ధరణీవర యేమిట వచ్చెఁ జెప్పుమా.

159 ఉ. నీతలఁ వేను గంటి నొకనేర్పున శౌరికి లంచ మిచ్చి సం
ప్రీతునిఁజేసి కార్యగతి భేదము సేయఁగఁ జూచె దింత బే
లై తి గదే సుమేరు సదృశార్థముఁ [1]జూచియుఁ బార్థుఁ బాయునే
యాతఁడు క్రీడిభక్తి యును నచ్యుతు పెంపును నీ వెఱుంగవే.

160 తే. అర్జునుఁడు ప్రాణతుల్యుండు హరికి నట్లు
[1]గాన జలపూర్ణ మంగళ కలశమునకుఁ
బాద్యమునకును గుశల సంప్రశ్నమునకు
మిగుల నొండు జనార్దను మెచ్చు[2]గాదు.

161 క. మన[1]కడకు నేమికార్యం, బునకై యాతండు వచ్చెఁ బూనికిమెయి నా
పని [2]వంచింపక చేయుట, విను మతనికిఁ బ్రియము దక్కు[3] వేయును నేలా

---

157 1. గేహమున, భవమున – అని పాఠములు. 2. చూడ్కికి వచ్చున దెల్లను–కొన్ని ప్రతులు. 3. గారవ మొప్ప – పెక్కు ప్రతులు. 4. మనఘా – కొన్ని ప్రతులు.

158 1. డిట్టులను – కొన్ని ప్రతులు. 2. నై దు నూళ్ళు – కొన్ని ప్రతులు. 3. కొప్పకున్న యున్కిన – వ.స.

159 1. లిచ్చిన – ఏ.ణ.

160 1. గాక – కొన్ని ప్రతులు. 2. గావు – శ.ష. పెక్కు ప్రతులు.

161 1. దెసకు – స. 2. సఫలంబుగ జేయుట – ఇ.ఊ.ఓ.జ.ద.ప.మ ; పంచినట్లు చేయుట – ఉ ; పంజరంబు – ఏ.ఐ.ఒ.చ.ణ.స ; వేగిరంబు – త.స ; మంజుల ముగ – శ.ష ; రంజనంబు – గ. 3. వేయున నేలా – ర ; వేయున దగునే–త.

162 వ. అనిన విని దుర్యోధనుండు దండి కిట్లనియె.

163 క. అది విదురు చెప్పినట్టిద, తుదిఁగృష్ణుఁడు పాండు సుతులతో [1]వేఱుగునే
పద [2]నెఱుఁగ కీఁగి యిచ్చిన, బెదరి రనరె [3]యొచ్చె మైనఁ బిమ్మట ననరే.

164 ఆ. అతఁడు పూజనీయుఁ [1]డగు నే నెఱుంగుదు
నైన ధనము [2]లీఁగి యనదతనము
వచ్చుఁ బెచ్చుపెరిఁగి వైరులు గర్వింతు
రేల పగ యడంగు [3]నిట్టు లైన.

165 క. అనవుడు భీష్ముఁడు ధృతరా,ష్ట్రున కిట్లను [1]నీవునుం గొడుకు [2]నేమే ని
[3]చ్చిన నొకటి యీఁగి లేకు, న్నను [4]వేఱొక్కటి దలంచునా కేశవుఁడున్.

166 క. విను మతఁడు సేయఁ[1]బూనిన
పని దప్పింపంగ రాదు పాండవులం [2]దే
ర్పను [3]గృష్ణుఁడు వెరవుగఁ జొ
చ్చిన మేలాపురుషు పనుపు సేయుము పుత్రా.

---

163 1. వెరవగునే - అ. 2. నెరుగని యీ విచ్చిన - వ; నెరుగ కివి యిచ్చిన – ఖ; నేయీగికి నిచ్చిన – అ.ఇ.ఉ.ఏ.ఒ.ఔ.డ.త.సూ; నేయీగికిఁ జొచ్చిన – ద.బ.పి.ష. 3. పొచ్చెమైన – కొన్ని ప్రతులు.

164 1. డగుఁటే నెఱుంగుదు; డగుటయే నెఱుగుదు – అని పాఠములు. 2. లిచ్చుటన దతనము - ద; లీఁగియ - పి.శ.ష. కొన్ని ప్రతులు; లీఁగన – వా. 3. నెట్టు లైన – ఉ.ఓ.ఔ.సూ; నింతలోన - క.

165 1. నీతనూ జుడును నేమే నిచ్చిన - గ; నీవు గొడుకు చొప్పననే మిచ్చిన – ద.స; పాండు రాజ సుతులకు బాలిచ్చిన – బ.వ. 2. నేమియు నిచ్చిన – కొన్ని ప్రతులు. 3. చ్చినగాని యీగి లేకున్నను – అ.వ; చ్చిన మేలొక్కటి యీకున్నను – బ.వ. 4. నొక్కటి దలచు చుండు నా కేశవుడున్ - ఖ; వేరొక్కండు దలచునా కేశవుడున్ – ఉ.గ.

166 1. గణగెడు - త. 2. దీర్చను – క.న.వ. 3. గృష్ణుడు రేపిట వచ్చిన – శ.ష. కొన్ని ప్రతులు; గృష్ణుడింపు దగ జొచ్చిన – ద.వ; గృష్ణుడు రవుగా జొచ్చిన-వ; గృష్ణుడు దలపుగ జూచిన - ఐ; గృష్ణుడు తెరువుగ జూచిన – ఏ.చ.ణ.

167 క. నారాయణుండు ధర్మా, ర్థారూఢము గాఁగఁ బలుకు నది నీవును నీ
[1]వారును గై కొని [2]యెంతయు,గారవమునఁ [3]జేయ[4]నెల్ల కార్యంబు నగున్.

168 క. అనుటయు సుయోధనుఁడు భీ, ష్మున కిట్లనుఁ బాండు రాజసుతులకు నిమ్మే
దిని హరి సగపా లీఁ దగు, [1]ననుఁ బో యే నీను గాని యది యట్లుండెన్.

169 వ. వేఱొక కార్యంబు [1]సేయం దలంచితి నది [2]వినుము పాండవులకు నేడు
గడయు జనార్దనుం డతనిం బట్టి బంధించిన పెక్కులు విఱిగిన పులుఁగులుం
బోలె వారు నాకు విధేయు లగుదురు పాంచాల యాదవాదులై న తదీయ
బంధు మిత్రులు నా వశంబున వర్తిల్లుదురు సమస్త దేశంబులు నేన
యేలుదు దీనికిం దగిన [3]యుపాయ [4]సహాయంబు లనువు సేసెద నీ వింక
[5]నేమి సెప్పెదవు చెప్పు మనిన విని యతి ఘోరంబగు [6]నవ్విచారంబునకు
నమాత్య సహితంబుగా సంతప్త చిత్తుండై వైచిత్రవీర్యుండు గొడుకున
కిట్లనియె.

170 క. ఓహో యిట్లనుట జగ, ద్ద్రోహం బిమ్మాట [1]మఱవు [2]దూతత్వంబున్
మాహాత్మ్యంబును ధర్మ్మ, త్వాహంబును [3]విను మబాధ్యతకుఁ గారణముల్.

171 క. ఈ కారణములు గల వను, నా కొలఁదియె వాసుదేవుఁ డది గాకయుఁ గీ
డే కురు [1]వంశమున [2]కతని, రాక యతం డేమి సేసె రా పాపాత్మా.

---

167 1. వారలు – కొన్ని ప్రతులు. 2. యంతయు గారవమున – కొన్ని ప్రతులు. 3. జేయు మెల్ల కార్యంబు లగున్ – కొన్ని ప్రతులు; జేయుడెల్ల కార్యము లగున్ – వీ; జేయుఁబెల్ల కార్యంబు నగున్ – వ. 4. కార్యములు నగున్ – ఐ.జ.ల.

168 1. నన బోయిన యీను – క.వీ.స; ననుచుం జెప్పంగ వచ్చునది యట్లుండెన్ – ట.వ; నను బోయన నీనుగాని యది యట్లుండెన్ – ల.

169 1. సేయం దలంచెద; సేయం బూనెద – అని పాఠములు. 2. యెట్లనిన-కొన్ని ప్రతులు. 3. యుపాయంబుల నువుసేసెద – కొన్ని ప్రతులు; యుపాయ సాధ నంబులనువు – జ.వ. 4. సాహాయ్యంబులనువు – వీ; సహాయంబు వలన ననువు- ద.బ. 5. నేమనియెదవు – శ.ష. 6. దుర్విచారంబునకు – గ; నతని విచా రంబునకు – శ.ష.

170 1. మరువు – పెక్కు ప్రతులు; మఱువు – శ.ష. 2. ధూర్తత్వమునన్ – బ.వ. 3. నివియ బాధ్యతకు – కొన్ని ప్రతులు; మవధ్యతకు గారణముల్ – ఖ.

171 1. సంతతి కాతని – ఇ.ఈ. 2. కుదనరాక – వ.స.

172 వ. అని [1]యదల్చె నప్పుడు గాంగేయుం డాంబికేయున కిట్లను నీ కొడుకు ప్రాణ [2]గొడ్డం బైన కార్యంబు సేయం దలంచె దామోదరు నిట్లు [3]సేయం జూచెనేనిం దానును [4]దనవారును వినాశంబుఁ బొందుదు రింతియ యిది [5]సేసిరి సేయరైరి యమ్మహాత్మునెడ నీ [6]యపరాధంబు విచారించిన దుష్టాత్ములు [7]నష్టాత్ములకాక యని పలికి యే నిట్టిదాని [8]వినంజాల ననుచు మొగంబు [9]గంటు వెట్టుకొని దిగ్గన లేచి[10]పోయె ధృతరాష్ట్రుండును దుర్యోధనునితో నిటువంటి కొఱగాములు మనంబునం [11]దలంచినప్పుడు సేయం గలవాఁడవు గావున [12]దీనం జేటు వచ్చు [13]నుడుగు మయ్య యని చెప్పి యతనిం దక్కిన వారినిం బోవం బనిచి తగిన వర్తనంబున నుండె మఱునాఁడు.

173 సీ. [1]కాలోచితము లగు [2]కరణీయములు దీర్చి
కమలనాభుఁడు రేపకడయ కదలి
తనుఁ గుశ [3]స్థలవాసు [4]లనుపరా నందఱ
నాదరంబున నిల్పి యరుగు[5]నపుడు
గజ్జంబులును బండ్లు గంధ [6]మాల్యంబులు
ధృతరాష్ట్రు [7]సుతుఁడు వుత్తేరఁ బ్రీతి
నెడ నెడఁ గొని [8]వచ్చి యిచ్చిన వాని నె
ల్లను వేడ్క ననుభవించిన [9]విధంబు

---

172 1. యదల్చి నట్టియెడ – ర.వ. 2. గొడ్డంబులు సేయు – పెక్కు ప్రతులు. 3. సేయం దలంచెనేని – వ. కొన్ని ప్రతులు. 4. దన వారును – ఆ.ఔ.డ; బ్రధానులును – వా. కొన్ని ప్రతులు. 5. సేసిరి, సేయరైరి యమ్మహాత్ము–వీ.శ.ష. పెక్కు ప్రతులు; సేసిరేమి, సేయరేమి యమ్మహాత్ముడు – వా. కొన్ని ప్రతులు. 6. యపరాధంబు – వీ. కొన్ని ప్రతులు; యపకారంబు – వా. 7. కష్టాత్ములు – ఖ; నష్టాత్ములై పోదురుగాక – ల; నష్టాత్ములగు దురుగాక–ఈ.ఊ.ఖ.ఝు.ర.వ.వీ.శ.ష; కష్టాత్ములుగారె – మ. 8. జూడంజాల – ఏ.చ.ణ.బ. 9. మాడ్చుకొని – ఆ.డ. 10. పోయెనట్టి(నిట్టి)యెడ – క.న.ర.వ. 11. దలం పంగల వాడవు – పెక్కు ప్రతులు. 12. వినినం జేటు– కొన్ని ప్రతులు. 13. నుడు గవయ్య – కొన్ని ప్రతులు.

173 1. కాలోచిత – గ.వ; కార్యోచిత – జ. 2. కమనీయములు (?) – వ. 3. స్థలి వారలను–మ. 4. లనుపంగ నందర–అ.ఊ.ఒ.ప. 5. చుండ–కొన్ని ప్రతులు. 6. మర్ఘ్యంబులు–వ. 7. సుతులు–కొన్ని ప్రతులు. 8. తెచ్చి–ఐ.ల. 9. తెరంగు–ల.

తే. [10]సలిపి యనుభవ [11]మొల్లక చనఁగ నెదుర
బాహ్లిక దోణ భీష్మాది బంధు [12]మిత్ర
గణము సర్వ [13]భూపాల లోకంబుఁ గురు కు
మార వర్గంబుఁ బు త్తెంచె మనుజవిభుఁడు.

—: శ్రీ కృష్ణుఁడు ధృతరాష్ట్రుని మందిరంబునకుఁ బోవుట :—

సం. 5-87-1.

174 వ. ఇట్లు దుర్యోధనుం డొక్కరుండు దక్క నెల్లవారిం దూర్యాది శోభన పదార్థంబులు సమకట్టి ధృతరాష్ట్రుండు వనుప నెదురొక్కిన వాసు దేవుండు వారల నందఱ నయ్యె[1]తెఱంగుల సంభావించి కృతవర్మ[2]దమవాఁడు గావున నతనికి సవిశేష స్నేహంబు సేసి యతండు సేరువ రా సమస్తజనంబు లుం బరివేష్టింపం జని తనరాకకు నలంకృతంబును [3]బ్రమోద చాపల సుభగ జనంబును నైనపురంబు సొచ్చి రాజమార్గంబున నరుగు నవసరంబున మౌక్తికమిళితంబులు బహుగంధ[4]లుళితంబులు నగు నటుత ప్రకరంబులును బుష్పనికరంబులునుం జల్లుచు సంతసిల్లుచు మ్రొక్కుచుఁ[5]జొక్కుచు నిరు గెలంకుల రమ్యహర్మ్యంబులపై నిలిచిపొలిచి కనుంగొను [6]నంగనాజనం బులు తమలోన.

---

10. గలిగి యనుభవ మొల్లక కదలె - వ. 11. మొందక - ర. 12. విప్ర–ఓ.వ.స. 13. నృపాల - వ.

174 1. ప్రకారంబుల - త. 2. బాంధవుండగుట నతనికి - ఐ. 3. ప్రమోద భాషల శుభ కరంబును నైన – ల స; ప్రమోద సంచార, ప్రమోద భాసుర, ప్రమోద భరిత, ప్రమోద మానస, ప్రమోద భాషణ, ప్రమోద బహుల, ప్రమోద శీల, ప్రమోద భాజన – సుభగ జనంబునైన – అని పాఠములు. 4. లలితంబులు, సంయుతంబులు, కలితంబులు – అని పాఠములు. 5. జొక్కుచు – కొన్ని ప్రతులలో లేదు. 6. నవ్యంగ నలగములు(గుములు) – పెక్కు ప్రతులు.

175 సీ. ప్రాణంబుతోఁగూడ [1]రక్కసిచన్నుల పాలు [2]ద్రావిన ప్రౌఢ బాలుఁ డితఁడె
వేల్మిడిఁ జాణూరు [3]విటీచి లోకముల మెచ్చించిన యాజగజెట్టి యితఁడె
[4]దుర్వృత్తుఁడగు కంసుఁ దునిమి యాతని తండ్రిఁ బట్టంబు గట్టిన ప్రభు వితండె
సత్యభామకుఁ బారిజాతంబు[5]పైఁ గల కోర్కి దీర్చిన రసికుం డితండె

తే. [6]వెన్నలును గోపికా చిత్తవృత్తములును
నరసి ప్రుచ్చిల [7]నేర్చిన హరి యితండె
శ్రుతి శిరోభాగములఁ దనసుభగచరణ
సరసిజామోదము[8]ను గూర్చు చతురుఁ డితఁడె.

176 వ. అనుచు నతికుతూహలంబున నవలోకింప నాబాలవృద్ధంబగు పౌరలోకం
బాలోకన [1]కౌతుకంబునఁ దనరథంబు గదిసిన [2]సందడి జడియు వేత్రహస్తుల
వారించుచు నారాయణుండు సమ్మర్దమందగమనంబునం జని [3]మణితోరణ
సుందరంబగు రాజమందిర ద్వారంబు ప్రవేశించి కక్ష్యాంతరంబులు గడచి
[4]యేనుంగు మొగసాలఁ జొచ్చి యరదంబు డిగ్గి యల్లన నడచునప్పు
డంతకు మున్న యరిగి భీష్మద్రోణ ప్రముఖులగు తగువారలు ధృతరాష్ట్రు
నిం బొదువ నతండుఁ బ్రత్యుత్థానంబుసేసి విదురసంజయ సహితంబుగా
నెదురొక్కానం జేరి.

177 ఆ. అతనిఁ గౌఁగిలించి యచ్చటఁ గలవిదు, రాది శిష్టజనుల నాదరార్ద్ర
[1]బంధుదృష్టిఁ జూచి పరిరంభ సంభావ, నము లొనర్చి శౌరి ప్రమద మెసఁగ.

---

175 1. రక్కెస – కొన్ని ప్రతులు ; పణతి రక్కెస (లక్కసి) చన్నుబాలు – బ.వ.స ; పరగ రక్కెస చన్నుబాలు – వ ; పరగు రక్కెస చన్నుబాలు – ఖ. 2. ద్రాగిన– కొన్ని ప్రతులు. 3. విడిచి – వ.సం. 4. దుర్వి నీతుని గంసు – ఆ ; దుర్మత్తు–వ. 5. గోర్కె దీరగ దెచ్చి యిచ్చిన రసికుడితడు – ఓ.వ. 6. వెన్నెలను గోపికా చిత్త విత్తములను – వ. 7. నేర్చు దోహలి యితండె – న.ర.వ. 8. ననుంచు చతురుడు – కొన్ని ప్రతులు ; ననించు – వ ; నదనుపు – ర ; నబూన్చు – య.

176 1. కుతుహలంబున – కొన్ని ప్రతులు. 2. సందడి యెడ గలుగ జడియు – ఆ.ఐ. ఓ.బ. 3. మణిమయ తోరణంబులు – కొన్ని ప్రతులు. 4. యనుంగు మొగ సాల – వ.సూ.

177 1. భావదృష్టి – ల.స.

178 వ. [1]వార లందఱకును సాత్య[2]కిని దగిన సమాచారంబులు నడపం బనిచె నట
మున్న [3]ధృతరాష్ట్రు పనువునం దెచ్చిపెట్టిన నచ్చోటన యున్న యున్నత
కనకాసనంబున నతం డునుప నాసీనుం డయ్యె నవ్వాసుదేవునకు విహితాను
ష్ఠానపరాయణు లగు నగరి పురోహితులు రాజాను మతంబున నర్ఘ్యపాద్య
మధుపరాద్యుపచారంబు లాచరించి యతని తమ్ముని నర్హాపీఠంబున నునిచి
యర్చించిరి నరనాథుండును దొరలును నిజోచితాసనంబుల నుండిరి కొలు
వెల్లను సూర్యోదయ సమయంబునఁ గమలాకరంబు [4]విధంబున [5]వికసించి
యుండె నయ్యవసరంబునఁ గృష్ణుండు ధర్మనందను వచనంబులుగా నాంబి
కేయునకుం దగువారలకుం [6]బ్రణామ పరిరంభణ ప్రముఖ సముచిత సంభావ
నంబులు [7]వలికి సంభాషణంబులకుం జొచ్చి.

179 క. రాజునకుఁ [1]దియ్య మెసఁగెడు, పూజావచనముల నెయ్యపుంబలుకు[2]లఁ బే
రోజమెయి బంధుమిత్ర, స, మాజములకు మేలములఁ గుమారులకుఁ దగన్.

180 వ. ఇంపు వుట్టించుచుఁ గొండొకసేపు నిలిచి పుండరీకాక్షుండు విదురు సద
నంబునకుం జని యెద మటీయుఁ బోవలయు నెడలకుం బోయి వచ్చెద నని
పలికి యాంబికేయు ననుమతి [1]వడసి యరుగ విదురుండు ససంభ్రమంబు[2]నం
గడచి చని [3]మంగళోపచార సహితంబుగా నెదుర్కొని భయభక్తి వినయ
స్నేహానందంబులఁ గందళితుం డగుచు గోవిందునకు దేవోపచారంబుల
ననేక ప్రకారంబుల నర్చన లిచ్చి కౌంతేయుల కుశలం బడిగిన నతనికి వార
వృత్తాంతంబు సమస్తంబును సవిస్తరంబుగాఁ జెప్పిన యనంతరంబ.

---

178 1. వారల కందరకు – కొన్ని ప్రతులు. 2. కిందగిన తెరంగున సమాచారంబులు– ద.ల.వ. 3. ధృతరాష్ట్రుండు వనుప దెచ్చి పెట్టిరి – వ. 4. చందంబున – కొన్ని ప్రతులు. 5. విల సిల్లి – వ.స. 6. బ్రమాణ ప్రమద పరిరంభణ – ఇ.న.ప.వ. 7. సలిపి – కొన్ని ప్రతులు.

179 1. వియ్యం బెసగెడు – వ ; తేజ మెసగెడు – ఊ. 2. లచే నోజనయి బంధు మిత్ర – వ.స.

180 1. తోనరుగ – పెక్కు ప్రతులు. 2. ననడచి, నపరచి – అని పాఠములు. 3. మంగళాచార – ణ.బ.య.ల.స ; మంగళ తూర్య – జ.

181 క. ముదమునఁ గృష్ణుఁడు గుంతీ
[1]సదనమునకుఁ జనియె నపుడు సమ్మదమున న
వ్విదురుం డోగిర మొనరిం
చెద నని తన్నడుగ నట్ల చేయుం డనుచున్.

182 వ. చని కాంచిన నద్దేవియు నతని [1]తోడునీడయుంబోని తనకొడుకులం దలంచి యడలు వుట్టిన నమ్మాధవు మెడ వట్టికొని యెలుంగెత్తి యేడ్చిన నతండు సంబోధించి యూరార్చ నెట్టకేలకు నుడిగి యూతనికి [2]నాసన విన్యాస నాద్యుపచారంబులు సేయించి తత్సమీపంబున నుచితపీఠంబునం గూర్చుండి గద్గద [3]కంఠంబుతో నిట్లనియె.

183 సీ. నీకిఁ [1]బెరుగుఁట నీతిమంతులుఁ బుణ్య
పరులు [2]శూరులు గదా పాండుసుతులు
సుఖవృత్తిఁ బెక్కండ్రు [3]సూరెలఁ గొలువ నుం
డెడువార లిడుములఁ బడుచు నిర్జ
నంబైన కానలో[4]నన యెట్లు నిలిచిరి
ననుఁబెట్టి [5]నాయెద గొనుచుఁ జనిరి
యేను వడ్డింపంగ నింపారఁ గుడిచి మె
త్తని [6]సెజ్జ నిద్రించి వినుత భద్ర

తే. గాన కరిబృంహితముల మేల్కాంచునట్టి
వారు కందమూలంబు లాహారములుగఁ
బొదలఁ బుట్టలఁ [7]బడియుండి పులుఁగు మెకము
లఱువ మేల్క[8]ను చుండిరే యక్కటకట.

---

181 1. సదనంబున కరిగె నపుడు – ర.వ.

182 1. తోడి నీడలం – కొన్ని ప్రతులు. 2. నాస నార్ఘ్యాద్యుప చారంబులు–ఓ.వ. 3. స్వరంబుతో – ఊ.ఒ.

183 1. బరగుట – న.ర.వ. 2. గదా వారు పాండు – వ. 3. శూరులు – కొన్ని ప్రతులు. 4. ననఘు యిట్లుండిరి – ఖ; నన యెట్టులుండిరి – శ.ష. 5. నాయండ గొనుచు – ఉ.ఓ.ఖ.జ.త.య.ర.స; నాయెడ్డ – శ; నాయెడ – న.ల.వీ.ష; వారెడ గొనుచు – మ; నాయండ గొనక చనిరి – త. 6. సెజ్జ – పెక్కు ప్రతులు; శయ్య – వా. 7. నిద్రించి – ఊ.ఖ. 8. నియుండిరే – ఇ.ఉ.త.ల.

184 ఆ. తండ్రిలేని [1]ప్రజలు దల్లిని బాసి పె, ద్దయును గాల మివ్విధమునఁ బడిరి
భంగపాటు దుఃఖపాటును సంకట, పాటు గలిగె విరటు [2]పాలఁ బిదప.

185 వ. అని వెండియు.

186 ఉ. దానదయాపరుం [1]డయిన ధర్మతనూభవు సేమ మెట్లు పం
చాననవిక్రముం డగు బకారికి భద్రమె యస్త్రశస్త్ర వి
ద్యానిపుణుండు క్రీడి సుభయా వినయా భరణుల్ గవల్ సమా
ధానసమేతులే యకట ద్రౌపది సాధ్వి [2]సుఖంబె దానికిఁ.

187 చ. కొడుకులకంటె నయ్యనుఁగు గోడలి [1]కెక్కుడు గూర్తుఁ గోడలుం
గొడుకులు సేయుభక్తి [2]కట కోటిమడుంగులు భక్తి నాకు నె
ప్పుడుఁ దగఁ జేయుచుండు [3]నది పుణ్యచరిత్ర కులాగ్రగణ్య [4]కొ
త్తడి సకలంబుఁ జూడ [5]సభ దైన్యముఁ బొందుట సూచి [6]పొక్కితిఁ.

188 తే. నాఁడు ద్రౌపది పడిన [1]బన్నముల సూడ
నోర్చినప్పుడ యెంతకు నోర్వఁ జెపుమ
యంత గడచి[2]న దుఃఖంబు లనుభవింపఁ
గలవె లోకంబు [3]వారికిఁ గమల[4]నాభ.

189 వ. అట్టియెడ.

190 క. విదురుం [1]డొక్కఁడు దక్కఁగ, సదస్యు లెవ్వరును ధర్మసంశయ మిది గూ
[2]డదు నార యతని[3]శీలమ, కుదు రీలోకమున కింతకుం దలఁపంగన్.

---

184 1. సుతులు – ఝ.మ.వ. 2. పట్టణమున – వ; పాలనధిప – ఊ.ఏ.జ.

186 1. డునగు – ల. 2. శుభంబె – ల.స. కొన్ని ప్రతులు.

187 1. కెంతయు – ల. 2. కిని కోటి మడుగులు – శ.ష; శతకోటి మడుంగులు–ర. 3. నయపుణ్య చరిత్ర, నతిపుణ్య చరిత్ర – వ. 4. కొత్తడి – శ. కొన్ని ప్రతులు(రేఫ రహిత రూపము); సందడి – ఊ.ఓ.వ; గొందడి సకలంబు – ల. 5. కడు దైన్యము – ల. 6. పొక్కుదున్ – అ.క.

188 1. బన్నములు – కొన్ని ప్రతులు. 2. దుఃఖంబుల ననుభవింప – ల. 3. వారలు– ఊ. 4. నయన – ఘ.

190 1. డొకండు, డొకరుడు – అని పాఠములు. 2. డదునాకై రాతని చివుకు దొరయ శోకమున కింతకును దలంపగన్ – ఓ.వ; డదనాక చూచు చుండిరి యదయత కంత కును దార యాధారంబై – ఖ. 3. నేమము – అని పాఠములు.

191 వ. అని యివ్విధంబునఁ గృష్ణతోడఁ దనయుమ్మలికంబు లన్నియుఁ [1]ద్రవ్వికొని శోకంబు [2]వెల్లిగొనఁ గొండొక దిగం బాఱెడు [3]చిత్తంబుతో మటీయు నిట్లనియె

192 క. ఇది యెల్లను నొకతల యీ
పదుమూఁ డేఁడులును నాకు బావకొడుకు చే
నదయ మగు కూడు గుడుచుట
యది యొకతల యయ్యె నేమి యనఁ గల [1]దనఘూ.

193 క. తన్నుఁ దనతమ్ములను నా, కన్నగొడుకులట్ల తలఁతుఁ గాని విభేదం
బెన్నఁడు నామది లేమికి, వెన్నుఁడ వై వంబు సాఁటి [1]వినుము పలికెదన్.

194 క. ఇది నిక్కంబగు [1]నేనియుఁ, దుది [2]నీవుం బాండవులును దురితరహితులై
ముద మందఁ జూడఁ [3]గనియెద, నది దీనికి [4]మందు సువ్వె యంబుజనాభా.

195 సీ. బావ యొప్పం డను[1]పలుకుల నే మగు నాతనికొడుకుఁ గీడాడ నేల
[2]కురువృద్ధుఁ డగు బాహ్లికుని దూఱ నేటికి భీష్మునిపైఁ [3]బ్రయి వెట్ట నగునె
యిట్టికూ[4]రుల యింటి కిచ్చిన మనవారి నందుఁ గాకట్లు [4]దా ననుట మేలె
యర్జును పుట్టిన యప్పుడు వీఁడు లోకములెల్ల గెల్చు పొగడ్త[5]మొగులు

తే. [6]ముట్టునట్టిద యగు రణమున జయించుఁ, గౌరవులసోదరులుఁ దాను భూరిరాజ్య
[7]గౌరవముఁ బొందు ననియశరీరవాణి,వలికె నది దిట్టువడుఁ గాక [8]వలయు నేని.

---

191 1. చెప్పి కొని – కొన్ని ప్రతులు ; ద్రవ్వి శోకంబు వెల్లిగొన – పెక్కు ప్రతులు. 2. వెల్లిగొంత దిగంబార నుత్తల పడు చిత్తంబుతో – ఖ ; వెల్లిగొన గలగ బారెడు చిత్తంబుతో – ఓ.వ ; వెల్లిగొనుడు గలగ బారెడు – త. 3. బీరంబుతో – వ.

192 1. దింకన్ – జ ; దానన్ – వ.శ.ష.స ; ననఘూ – వ.స.

193 1. వినుమని పలికెన్ – ఊ.వ.

194 1. నేనిందుది – కొన్ని ప్రతులు. 2. నీవును బాండు సుతులు – కొన్ని ప్రతులు. 3. దగి యెదనిది – వ. 4. మడ్డు నాకు నంబుజ – జ.డ.వ ; మగుడునాకు-వ ; మట్టు నాకు – మ.య ; సాఁటి నాకు – ఖ.ఘ.

195 1. పలుకున – కొన్ని ప్రతులు. 2. కుల వృద్ధు – వ.శ.ష. 3. నింద, సడి, తప్పు, జెట్ట, మిష, నేర బెట్టనగునె – అని పాఠములు. 4. దమ్మంట మేలె – అ.ప.వ. 5. బొందు, మిగిలె, వడయు – అని పాఠములు ; మొయిలు – ఊ.చ.య. 6. ముట్టి నట్టిది – కొన్ని ప్రతులు. 7. భారమున – ఓ.వ. 8. పలుకు లేల – ఖ.

196 వ. ధర్మంబు [1]గలుగునే నది [2]నిక్కం బయ్యెడు దాని కెల్లను నిర్వాహకుం డవు నీవు గలవు [3]గాదె నీ [4]మన్నించు నెచ్చెలులకుం జెప్పెడు మాటలు గలవు విను మయ్యుధిష్ఠిరునితో నిట్లనుము.

197 క. [1]వేఁడికొని కృపణులై కను, పోడిమి యది యేల రాజ పుత్రులు దమలై
వాఁడిమి [2]దప్పిన నిప్పులు, వేఁడిమి సెడినట్లు జనులు [3]విని యులుకుదు రే.

198 వ. భీమార్జునుల కిట్లని చెప్పుము.

199 ఆ. కొడుకుఁ గాంచు రాచకూఁతు రెద్దానికి, నట్టిపనికి నుచితమైన సమయ
[1]మొదవెఁ [2]దడయు టింక నొప్పదు జనములు, నట్లు గాని పురుషు లనరు మిమ్ము.

200 క. భుజబలము[1]న జీవించుట
నిజధర్మము మెత్తఁబడుట నింద్యము మాద్రీ
ప్రజలకుఁ జెప్పుము ద్రుపదా
త్మజఁ [2]గార్యం బడుగు [3]మనుము తగ నందఱితోన్.

201 చ. అలిగిన భీమ ఫల్గునుల కడ్డము లేమి యెఱుంగు [1]దంతలం
తలు వడి వాని నీఁగ వలదా విను మా పని కెల్లఁ బాండు పు
త్రులె కలవారు నీ కెటులు దోఁచిన [2]నట్లులు సేయువారు గా
కలఘువిచార [3]నాయలఁత [4]యూర్పము నఁ [5]గడతేర్పు మెమ్మెయిన్.

202 వ. అనిన గృష్ణుండు గొంతి ననునయించి యిట్లని యె.

---

196 1. గలిగెనేని – కొన్ని ప్రతులు. 2. నిక్కువం బయ్యెడు – మ. 3. కావె – కొన్ని ప్రతులు. 4. ముద్దు చెలులకుం జెప్పెడు – జ.

197 1. వేడుకొని కృపణులైనను (డైనను, లైకడు) పొడిమి చెడనేల (చెడిపోయి, చెడుటేల) రాజపుత్రులు – ఒ.ఓ.ళ.వ. 2. గప్పిన – వ. 3. విడిచి యలుకరే, విడిచి యలుగరే, వీచి పలుకరే, వీచి యలుకరే, విస్మయ పడరే – అని పాఠములు.

199 1. మొప్పజేసి విక్రమో పేతుడగు వానిగాని పురుషుడనరు కమలనాభ – ఝ.
2 దడయు డింక, దడయ నింక – అని పాఠములు.

200 1. నదీపించుట – ప ; నంజయించుట – బ.వ. 2. క్రౌర్యం బుడుపు మనుము – వ; బన్నము నీగు మనుము తగ – య. 3. డనుము – ఆ.ల.

201 1. దెంత లెంతలు–స. 2. చందము సేయువారు–ద.వ ; వారటు సేయువారు–ఐ.
3. యక్కలతయూర్పము – వ. 4. యూర్పను ముంగిట నేర్పు మెమ్మెయిన్ – గ.
5. గడ తేర్పు – కొన్ని ప్రతులు ; గడ చేర్పు – వ ; వగదీర్పు నేర్పునన్ – వ.

-: శ్రీ కృష్ణుఁడు గుంతీదేవి నూఱడించుట :-

సం. 5-88-89.

203 చ. [1]సుగుణవు పుట్టినింటికిని చొచ్చినయింటికిఁ దేజ మెక్కఁగాఁ
దగు చరితంబునఁ నడచుధన్యవు ధీరవు దేవి [2]నీ వెడ
[3]న్వగ లడఁగింపకున్న భువనంబుల [4]నింకిట నెవ్వ రోర్చు వా
రు గలఁక దక్కుమి హృదయరోగము [5]లన్నియుఁ బుచ్చి వై చెదన్.

204 క. తనయులు గోడలు సేమం,బున నున్నా రధిక భక్తి [1]పూర్వముగా దం
డనమస్కారంబులు నీ, కొనరించిరి కౌఁగిలించి [2]రుల్లములఁ దగన్.

205 క. నీ కొడుకు లొండుసుఖములు, సేకొన [1]రవ్వీరసుఖమ చిత్తములఁ గరం
బాకాంక్షింతు రలంతులఁ, బోక గలుగు నెట్టు లల్పబుద్ధులె వారల్.

206 క. ఉత్సాహంబున శత్రుకు, [1]లోత్సాదన [2]విధి యొనర్చి యున్నత సామా
జ్యోత్సవము నొందుపుత్రుల, నుత్సుకతం జూతు గాక యూఱడు మింకన్.

207 చ. అన విని మోము విచ్చుచు మురారికి నిట్లనుఁ గుంతి పాండునం
దనులకుఁ దండ్రియుఁ గురువు దైవము నారయ నీవ కావె నీ
మనమున ధర్మముఁ హితము [1]మంచిగఁ జూచి [2]విధించినట్ల చే
సి నెగడువారు గాక నినుఁ [3]జేరిన [4]నాపద లొంద నేర్చునే.

208 క. వారలక యేల మాధవ, కౌరవులకు మఱియు నీజగంబుల కెల్లం
జేరుగడ నీవ నీపలు, కారయ వేదంబ కాదె యఖలంబునకున్.

---

203 1. సుగుణవు పుట్టినింటికి – మ.వ. 2. నీయెడన్ వగలుడిగింప – ర; నీకడన్ వగ లడగింప – ఖ; యియ్యెడన్ – కొన్ని ప్రతులు. 3. న్వగ మలగింప – వ; న్వగ తొలగింప – ఆ.డ. 4. నింకిట యెవ్వరోర్చు – ల.వ. కొన్ని ప్రతులు (యడాగమము). 5. లెల్లను – కొన్ని ప్రతులు.

204 1. పూర్ణముగా – ర. 2. రుల్లము చెలగన్ – స.

205 1. రవ్వీర రసమ – వ.

206 1. లోచ్ఛేదన విధి – ఔ.బ.వ. 2. దర్పమణచి – వ.

207 1. మచ్చిక, మచ్చిగ – అని పాఠములు. 2. విధించితట్ల – స. 3. జెందిన – కొన్ని ప్రతులు. 4. వారికి కీడు గల్గునే – జ.ద.స.

209 వ. అనినం బ్రసన్నవదనుం డగుచు నద్దేవి గారవించి యామంత్రణంబు నేసి తదావాసంబు వెలువడి తనరాకకు నలంకృతంబై న దుర్యోధను మందిరంబు నకుఁ గృతవర్మ సాత్యకి సమేతుండయి పోవుగోవిందునిం గని తదీయ ద్వారపాలకులు సంభ్రమంబునం బఱచి యతని కెఱిఁగించి తదనుమతంబు నం బఱతెంచి యెదురొక్కని కక్ష్యాంతరంబుల నందడి నెడ గలుగ జడియుచు వినయంబునం దోడొక్కని చను నమ్మనుజవిభుండు గై లాసశిఖరాకారం బగు [1]సౌధంబున బాహ్లికభీష్మద్రోణ [2]ప్రభృతులు గర్ణశకుని సైంధవాదు లును దుశ్శాసన వికర్ణ దుర్ముఖ ప్రముఖులును మఱియు [3]ననేక దేశాధీశులు నుం బరివేష్టింపఁ బేరోలగంబున సింహాస[4]నాసీనుండై యున్న యెడకుం జనునప్పు డాసుయోధనుండు సపరివారంబుగాఁ బ్రత్యుత్థానంబు సేయం జేర నరిగి యతనికిం దగువారలకు [5]నాలింగనాద్యుపచారంబులు [6]దానుం దమ్ముండును నాచరించి.

210 క. అతఁ డునుపఁగ గనకమ
యోన్నత పర్యంకంబునందు నారాయణుఁ డూ
ర్జిత [1]మహిమ నుండి యభ్య
ర్చితుఁ డయ్యెఁ దగంగ నతనిచే సత్కృతులన్.

-: శ్రీకృష్ణుఁడు దుర్యోధనునితో సంభాషించుట :-

సం. 5–89–1.

211 వ. సాత్యకియును సముచిత [1]ప్రకారంబునం బూజితుం డయ్యెఁ దదనంతరంబు [2]నిజాసనాసీనులయి తనమొగంబునం జూడ్క నిలిపి యున్న దుర్యోధనాదు లతో మాధవుండు మధుర [3]సంభాషణంబులు సేయుచుండె నట్టియెడ.

---

209 1. సౌధంబునుపరిభాగంబున – అ.ఉ; సౌధోపరి భాగంబున – ఋ. 2. ప్రము ఖులు – కొన్ని ప్రతులు. 3. నానా దేశాధీశులు – వ. 4. నారూఢుండై – ఇ. 5. నాస నాద్యుప – ఐ. 6. తానును దమ్ములును – వ. కొన్ని ప్రతులు.

210 1. మహిమ నెససి – ఔ.వ.స; మహిమ తోడన – ప.

211 1. ప్రకార పూజింతుడయ్యె – కొన్ని ప్రతులు. 2. సుఖాసీనులయి – వ. 3. సంభాషణాదులు – ఖ.

212 తే. సముచితంబుగఁ గూరల చంద ముగ్గ
డించి కుడుపు తెఱంగు వుట్టించి పలుకు
నా సుయోధనుతోఁ గృష్ణుఁ డచటఁ దాను
గుడువ [1]నొల్లక యునికి యేర్పడఁగఁ జెప్పె.

213 వ. చెప్పిన విని దుర్యోధనుండు సూర్యసూనువద[1]నం బవలోకించి యల్లన యిట్లనియె.

214 క. హరిపలికినవిధ మెంతయు
నెరవై యున్నయది వింఱె యిమ్మాట తెఱం
గరయుదము తొలుత నీ[1]వెను
పరిచందం బెల్ల [2]నెఱుక పడియెడుఁ బిదపన్.

215 వ. [1]అని పలికి యచ్యుతున కిట్లనియె.

216 తే. [1]వలయు నన్న పానంబులు పలుదెఱఁగుల
నేర్చు విధముల [2]నే మొడఁగూర్చి వేడ్క
[3]నున్న నీ వుపయోగింప నొల్లకునికి
[4]బాంధవమునకు నీతికి బాహిరంబు.

217 క. కౌరవులకుఁ బాండవులకు, నారయ నీ వొక్కరూప యసదృశ ధర్మ్మ
[1]చారుండవు రాజునకుం, గూరుతు[2]కతమేమి [3]యిట్లగుటకుం జెపుమా.

---

212 1. నోపనియున్కి – కొన్ని ప్రతులు; నొల్లకయెల్ల యేర్పడగ జెప్పె – వ; నోపమియునికి – ణ.

213 1. నంబునం జూడ్కి నిలిపి – ఖ.ల.స.

214 1. పెనపరి (= భేదశీలుడు) – ఒ.త.ద.ప.య.ల.శర. 2. నేరు పడియెడు – స.

215 1. అని పలికి యచ్యుతు – కొన్ని ప్రతులు; అని యచ్యుతు – వా.

216 1. వలయు నట్లన్న పానంబు – వ. 2. నేమొడ గూర్చువేడ్క – ఖ.న.ప.ల; గూర్చియు న్వేడ్కనూని – వ. 3. నుండ – కొన్ని ప్రతులు. 4. బాంధవంబున కిది నీతి బాహిరంబు – య.వ.స; బాంధవంబున నీతికి – స.

217 1. చారుఁడవు రాజునకుఁ గడుగూరుతు – ప.వీ.శ.ష; చారుడవు ధర్మ్మజుకు గడు గూరుతు – వ (ధర్మ్మజుకు, నగాగమ రహిత రూపము). 2. కతమేమి – క.నూ; గతమేమి – వా. పెక్కు ప్రతులు. 3. యిటులనుటకుం జెపుమా – వ.

218 క. అనుడు నుపేంద్రుఁడు మనుజేం
ద్రుని కిట్లను దూత లెందుఁ దొలిదొలి గుడువం
[1]గొనఁ గట్టఁ [2]దొడఁగుదురె వ
చ్చిన కార్యము దీర్చి పిదపఁ [3]జేయుదు రెల్లన్.

219 వ. అనిన గాంధారీనందనుండు దేవకీనందనున కిట్లనియె.

220 ఆ. వేగపడుట మేలె వినుము కార్యము దీఱుఁ
దీఱకుండు దానితెఱఁగు దగిన
యప్పు డాడ రాదె యిప్పుడు ముకుఁద్రాటఁ
గాలు [1]గ్రువ్వ నేల కమలనాభ.

221 వ. నీవు వచ్చినవాఁడవు మాయింటఁ గుడిచి కూర్చుండి యెల్లపనులుం జెప్పుట యొప్పుఁగాక కుడువ నొల్ల ననం దగునె [1]దీనికిం గారణంబు నాయెఱింగిన యది లేదు విచారింపక పలికి తనిన [2]మందరధరుండు [3]మంద స్మితంబుతో నందఱం గలయం గనుంగొని ధార్తరాష్ట్రికరంబు గజంబు [4]పల్లవం బల్లన తెమల్చు లీలం గేల నమర్చి యిట్టిమాటలు [5]తేటపఱుప వలయునేని విను మని యతని కిట్లనియె.

222 చ. ప్రియ మెసఁగం దగం బిలిచి [1]పెట్టెడు కూ డది లెస్స [2]కూడు ద
క్కియ నయహీనతం దమకు నాపదయై నెడ నిట్టు [3]నట్టు నే
[4]మియు నన [5]లేనికూ [6]డెదిరి [7]మేవడియై చను నీవు మాదెసం
బ్రియుఁడవు గావు మాకు ధృతి [8]పెంపఱ నాపద లే దొకింతయున్.

---

218 1. గనగట్ట - వ; మునుగట్ట – అ.ఒ.క.ల. 2. గణగుదురే – వ.స. 3. జేయుదు రెల్లన్ – ఒ.బ.య.వి.శ.ష; జేయుం డెల్లన్ – వా. కొన్ని ప్రతులు.

220 1. గ్రువ్వనగునె – వ.శ.ష; త్రవ్వ నేల – ఆ.ఎ.ఐ.య.ల.

221 1. దీనికిం దగిన కారణంబు-వ. 2. ముర హరుండు-ర. 3. మందస్మితవదనంబుతో– వ.స. 4. పల్లవంబు నల్లన – ఊ.ల.వ. 5. తెరంగు పరపవలయు - ల.

222 1. పెట్టెడి కూడది – కొన్ని ప్రతులు. 2. గాక - వ. 3. నట్టు లేమియు – కొన్ని ప్రతులు. 4. మెయికొని తిన్నకూడు - వ. 5. లేమి కూడదియు–ఘ.స; లేని కూడదియు – వ.శర.ష.సూ. 6. దుతిర మైవడి, దుధృతి మైవడి – అని పాఠములు. 7. (మెయివడి?) మైవడి – కొన్ని ప్రతులు. 8. పెంపెద – ఘ.ల.

223 వ. అట్లుంగాక.

224 క. పగవారియింటఁ గుడిచిన, నగుఁ దమ కనుమాన మమృత మైనను దారుం
బగతురకుఁ గుడువఁ బెట్టఁగఁ, దగ[1]దొడళుల కెప్పు డెవ్విధము వాటిలునో.

225 వ. [1]ఏను ఖగతుండనె యంచేని.

226 క. అలుగుదు పాండవులకు వా, రలు నాకుం బ్రాణములు ధరావల్లభ యి
ట్టలముగఁ దమపా్రణములకు, నలుగు జనులు పగతు[1]రగుట యనుమానంబే.

227 ఆ. కారణంబు లేక కౌంతేయులకు బాల్య, మాదిగాఁగఁ [1]గీడె యాచరింతు
పుణ్యపరులు దోడఁబుట్టువు [2]లార్యులు, వైర మెత్తఁ దగునె వారి[3]తోడ.

228 వ. ఇట్లున్న మీయందఱ యన్నంబులు దుష్టాన్నంబులు [1]విదురుం డొక్కని
యన్నంబు [2]భోక్తవ్యం బని నిశ్చయించితిఁ గావున నందుఁ బోయెద నని చెప్పి
యజ్ఞనపతి యనుమతి సేయఁ జనునప్పుడు తోడన బాహ్లిక భీష్మాది కౌర
వులును గుంభసంభవ ప్రముఖులైన మాన్యులును జని మాధవుతోడ
మాయిండ్ల నెల్లను [3]గానిక [4]లాయితంబులు సేసికొని నీవు విజయం
చేయుటకు [5]నెదురుచూచుచున్నవార మని పల్కి [6]ప్రార్థించిన నేనన్ని చోట్లకు
వచ్చినవాఁడన యందఱ [7]యర్చనలుం గైకొంటిన మీరు నిలువుం డని
వారల నిలిపి విదురుగృహంబునకుం బోయిన.

---

224 1. దొడ్లకునె(న)ప్పు – అ.ఒ.క.ఘ.య.స; దొడలికి – కొన్ని ప్రతులు; దొడలుల కెప్పుడు – ఖ (అలఘు లకారము రాని రూపము); దట్లొనరింప నెప్పు – ఓ; దెవరికి, దొరులకు – అని పాఠములు.

225 1. నేను – వా; ఏను – పెక్కు ప్రతులు.

226 1. రనుట – కొన్ని ప్రతులు.

227 1. గీడ యాచరింతు–కొన్ని ప్రతులు. 2. లార్థ్యులు–వ. 3. మీద–కొన్ని పా్రతులు.

228 1. విదురుని యన్నం బొక్కటియ – ఊ; విదురుని యొక్కరుని – ఐ.వ; విదురుని యన్నంబు – శ.ష. 2. భోజ్యంబు – ఊ.గ. 3. గానుకలాయితంబు – పెక్కు పా్రతులు. 4. లాయత్తంబు – ఆ.ఖ.న.ప.బ.వ. 5. నెదురు – పెక్కు ప్రతులు; నెదుళ్లు – వా. కొన్ని ప్రతులు. 6. ప్రార్థించి పిలిచిన నతండేన(ని)న్ని – ల. కొన్ని ప్రతులు. 7. యర్ఘ్యంబులు – ఊ.

229 సీ. సంభ్రమస్నేహ నిశ్చలభక్తి [1]యుక్తిఁ బవిత్రమజ్జనము గావించి విదురుఁ
డెల్ల వంటకమును నేర్పడ బోనాలు [2]వేర్పింప నెంతయుఁ బ్రీతి ముంద
రోజమై బ్రాహ్మణ [3]భోజనం బొనరించి సపరివారముగ విశాల రమ్య
పూత స్థలంబునఁ బుండరీకాక్షుండు దమ్ముండుఁ దాను నుత్సవ మెలర్ప

తే. సరసరంజక మహనీయ సంప్రయోగ
మగుచతుర్విధ హృద్యాన్న [4]మారగించె
లలిత సంభావనామంజులంబు లై న
పలుకు లెడనెడ విదురున కెలమి యొసఁగ.

230 వ. అతండును.

231 క. గోవింద [1]సంభ్రమము సం,భావింపుము మాకు నిదియ పరమధనం బొం
డేవిధమున నీ కర్చన, గావింపం జాలు[2]వాఁడు గలఁడే [3]యెందున్.

232 వ. అని మఱియు నత్యంత [1]వినయవాక్యమ్ముల నారాధించు చుండె నిట్లు
కృతాహారుండై న హరికిఁ జందన [2]చర్చాద్యుపచారంబు లాచరిం[3]చి యవ్వి
దురుండు కృతార్థుండై యుండఁ గవి [4]గాయక పఠ్ముఖ నిఖిల విద్వజ్జనం
బులు పాఠక [5]వాంశిక వై ణికాది వినోదపాత్రంబులు నప్పరమేశ్వరుం గాన
వచ్చి బ్రోద్దు వుచ్చి యభిమతార్థంబు వడసి చనిరి రాత్రి యగుటయుం దగిన
యభ్యంతర మందిరంబున హంసతూలికా తల్పంబున భుజంగతల్పు నునిచి
యతనికడ నుచితాసనంబున [6]నుండి.

---

229 1. తోడ – వ. 2. వెట్టింప – వీ.శ.ష.స. కొన్ని ప్రతులు; బేర్పింప – కొన్ని ప్రతులు. 3. పూజనం – డ.త. 4. మారగించి – కొన్ని ప్రతులు.

231 1. సంబరము – శర; నన్ననొగి సంభా – స. 2. వారు గలరే యెందున్ – కొన్ని ప్రతులు. 3. జగతిన్ – ఒ.

232 1. మధుర, విమల – అని పాఠములు. 2. చర్చాద్యుప చారంబులు – అ.ఐ.య.వ; చర్చాద్యర్చనంబులు – వా. కొన్ని ప్రతులు. 3. చికర్పూర సహితంబు లై న తాంబూలం బులిచ్చి – ఒ.క.ఖ. 4. గణిక – వా; గణ – కొన్ని ప్రతులు; గాయక – వీ.శ.ష. కొన్ని ప్రతులు. 5. వాచక – అ; గణిక పాఠక – చ; గణిక వై ణిక – ణ; వాంశిక వై ణిక వై తాళికాది – వీ.శ.ష. 6. గూర్చుండి – ఱ.

233 ఆ. విదురుఁ డిట్టు లనియె నిది యొకకార్యంబు
గాఁగఁ బూని [1]యిందు రాఁగఁ దగునె
దుష్టబుద్ధి [2]నీచు దుర్యోధనుండు నీ
మాట [3]వినునె దురభిమాన [4]ఘనుఁడు.

234 క. వచ్చిన సైన్యంబులఁ గని
పెచ్చు పెరిఁగినాఁడు ద్రోణభీష్మ్మల లావుల్
నచ్చియుఁ గర్ణుం డొక్కఁడ
యిచ్చుఁ దనకు విజయ [1]మనియు నెంతయుఁ బొంగుఁ.

235 వ. నీ విట వచ్చుట వినినయప్పుడు ధార్తరాష్ట్రులందఱుం [1]గూడం బాటి తమలో [2]నిశ్చయించిన తెఱంగు నీశాసనం బుల్లంఘింపం గలవారు పాండు నందనులకు నేమియు [3]నీ కుండువారు దార యూధాతిర్యంతయు [4]బీఱు వోవకుండ నేలువారు వారిం గూడినరాజు లెల్లను దిగ్విజయంబునాఁడు పాండవులచేత భంగపడినవారు గావునఁ గర్ణుతో [5]నేకార్థులమై చత్తుము [6]గెలుతు మింతియ కాని యొండు లేదని [7]నిశ్చయించికొని యున్నవా రట్లగు టంజేసి దుర్యోధనుండు [8]గండు మిగిలియున్నవాఁడు సంధి గానేరదు వారల కందఱకు [9]నిది ప్రాప్తకాలంబై యున్నయది యెట్లును [10]నుడుగ [11]నేర్చినవారు గా రిట్లు ద మ్మెఱుంగని దుష్టాత్ముల నడుమం గూర్చుండు టయు [12]నవ్వెంగలివిత్తు లఱచు వీఱిడి యఱపులకు వంక లొత్తి [13]మాఱు

---

233 1. యిట్లురాగ - స; యీవురాగ - ఏ. 2. నీచ దుర్యోధనుండు — ఇ.న.ర.వ.
3. వినడు — బ.మ. 4. పరుడు - న.

234 1. మనుచు — అ.త.ప.స.

235 1. గూడిపారి, గూడి — అని పాఠములు. 2. నిశ్చయంబు చేసిన తెరంగు - ఖ.వ. 3. నీకుండం గలవారు — న.ల. 4. జీరు వోవకుండ — కొన్ని ప్రతులు. 5. నేక కార్యార్థులమయి — ప.ర.వ.శ. 6. నొత్తుము - ర. 7. నిర్ణయించుకొని — ఉ. ఖ.న.య.ర.వ. 8. నుక్కు మిగిలి - వ. 9. నిదియ ప్రాప్త కాలంబై — క.ల. శ.ష; విధి ప్రాప్త కాలంబై — అ.వ. 10. మగుడ నేర్చిన వారు - వ. 11. నేర్చునె యట్లు, నేర్తురె యట్లు — అని పాఠములు. 12. నవ్వెంబర విత్తు లఱచు — శ.ర.ష; నవ్వెంగలి చిత్తు లరచు — ఖ.బ.వ. 13. మాఱు — ర. ప్రతి

సెప్పుటయు నొప్పక యుండు వెడంగు లగుటం గార్యవచనంబు [14]లెఱుం
గరు మొఱకు లగుటం బ్రతాపభూషణంబులకు వెఱవరు వారల తలంపులు
గీడు నీమహనీయ ప్రభావబుద్ధి పౌరుషంబు లే నెఱుంగుదు నయినను
బాండవేయులపై స్నేహంబునను నీమీఁది [15]భక్తినిం జెప్పెద నందుఁ
బోవలవ దనిన వాసుదేవుం డతని కిట్లనియె.

236 తే. నీవివేకంబు [1]నాప్తియు నెఱపి తీవు
తల్లిదండ్రుల మాడ్కి హితంబు సెప్పి
తేసు నారాక తెఱఁగెల్ల [2]నేర్పరించి
[3]చెప్ప విని యేమి సెప్పినఁ జేయువాఁడ.

—: శ్రీకృష్ణుఁడు విదురుతో సంభాషించుట :—

సం. 5-91-3.

237 క. ఎఱుఁగుదు నేను సుయోధను
కొఱగామియు నతనితోడఁ గూడిన నృపులం
దఱుఁ బగ [1]మనమున నిడికొని
యఱుముటయును సంధి పొసఁగ దనియు మహాత్మా.

238 ఆ. పుడమియెల్ల నొడ్డగెడ వయి గజవాజి
యుతముగాఁ గడంగి యుగ్రమృత్యు
ముఖము సొరఁగఁ దివురు మూర్ఖత [1]మాన్పుట
యధిక మైన పుణ్య మనఘచరిత.

239 వ. మానుప వచ్చునే యంచేని.

లో లేదు. 14. ల కొండొరు - మ ; ల తెరం గెరుంగరు — య.వ. 15. భక్తి విశేషంబు ననుం జెప్పెద — ర. కొన్ని ప్రతులు.

236 1. నాప్తంబు - ల. 2. నేర్పరించి చెప్ప — పెక్కు ప్రతులు ; నేర్పడంగ. జెప్ప — వా. కొన్ని ప్రతులు. 3. చెప్పెదను వినుమేమైన జేయు వాడ — వ

237 1. మనసు ననిడు — కొన్ని ప్రతులు.

238 1. మాన్పుట — కొన్ని ప్రతులు.

240 క. దొరకొని పుణ్యముఁ బాపము
నరుఁ డర్థిం జేయుచుండ నడుమ నొకట న
వ్వెర వెడలి తప్పినను ద
త్పరిణతిఫల మొందు నంద్రు [1]ధర్మ విధిజ్ఞుల్.

241 వ. అట్లుం గాక.

242 తే. చుట్టములలోన [1]నొప్పమి వుట్టినప్పు
డడ్డపడి వారితోడఁ [2]గొట్లాడి యైన
దాని నుడుపంగఁ జొరకున్న వానిఁ గ్రూర
కర్ముఁ డని చెప్పుదురు కర్మకాండవిదులు.

243 వ. కావున నీ రెండు దెఱంగులవారికి [1]శాంతి గావింపం బ్రయత్నంబు సేసెద ధర్మార్థ [2]సహితంబైన [3]తెఱంగుమాటలు మంత్రిజనసహితుండైన సుయోధనునకుం జెప్పెదఁ దనకుం బాండునందనులకు లోకంబులకు హితం బయిన విధంబు వంచన లేక చెప్పెడునన్ను పాండవులవాఁ డని శంకించి యతండు నా మాట వినం డయ్యె నేనియు [4]మేల కాక యిట్లు సొచ్చి చెప్పకున్న నన్నదమ్ములు దమలోనం బోరఁ గృష్ణుండు వారింపక యుపేక్షించెఁ దనచేతఁ జక్కం బడదా యని యజ్ఞులైన[5]జను లాడుదు రెల్లభంగులం గార్యం బార్య లియ్యకొనం జెప్పుదు ధార్తరాష్ట్రులుం దమకు బ్రదుకు తెరు వైన నా పలుకులు [6]వట్టుదురు పట్టక నీ తలంచిన చందమునం దులువలై [7]కలగం బాఱిన వారు నా ముందర నిలువం జాలుదురే యని పలికిన విదురుం డట్ల కాక యని సమ్మతించి యామంత్రణంబు సేసి నిజశయన స్థానంబునకుం జనియె ననంతరంబ.

---

240 1. తత్వ విధిజ్ఞుల్ — ఘ.

242 1. నొవ్వమి పుట్టి — ఆ. 2. బోరాడియైన — వీ.ష; తోనెట్టు లాడియైన—ఒ.డ.బ; నాట లాడియైన — స. కొన్ని ప్రతులు.

243 1. సంధి గావింప — కొన్ని ప్రతులు. 2. సంగతంబైన — న.య.ర.వ.వీ; సంయుతంబులైన — ఉ. 3. తెఱంగు — ఉ.ద.బ.వీ.శ.ష. ప్రతులలో లేదు. 4. మేలు గాని — కొన్ని ప్రతులు. 5. జనంబు లాడుదురే నెల్లభంగుల — ర. కొన్ని ప్రతులు. 6. వినియెదరు వినక యుండినం జెడుదురు గాక ముందట — ఝు. 7. కలంగ బారినను — ఎ.ఒ.బ.

244 ఆ. అతని వచన రచన యాత్మలోఁ దలపోసి
యట్టివాఁడు గలఁడె యెందు ననుచుఁ
బాలకడలి [1]కడల పాటియ్యె [2]యొప్పున
ప్పాన్పునందు శౌరి పవ్వళించె,

245 వ. ఇట్లు సుఖనిద్ర సేసి [1]వేగుం బోకట మాగధ మంగళ గానంబుల మేలుకాంచి సమయ [2]క ర్తవ్యంబులు సలిపె నట్టియెడఁ గృతవర్మయు సాత్యకియు వచ్చి పొడసూపినం బురుషోత్తముండు వారలు మొదలుగాఁ గల యిష్ట జనంబులు పరివేష్టింప నుచితప్రదేశంబున నున్నంత.

246 క. ఇనతనయ శకుని దుశ్శా, సనసహితముగాఁగ నెలమిఁ జనుదెంచి సుయో
ధనుఁడు ప్రియోక్తులఁ దగువా,రును దానును వారిజోదరుం గొనియాడెన్.

247 వ. అతండును మధుర సంభాషణంబులు సేయ వార లతనికి ధృతరాష్ట్రుండు బంధుమిత్రాది [1]సమస్త పరిజన సమన్వితుం డయి పేరోలగంబున నునికి యెఱిఁగించినఁ బ్రియంబునఁ [2]గట్టాయితం బై న[3]తే రెక్క భేరీశంఖ చామర ప్రముఖ భద్రచిహ్నంబులతో వెడలి గరుడధ్వజంబు గ్రాలఁ గృతవర్మసాత్యకు [4]లొక్కరథంబునను దుర్యోధనాది [5]దుష్టచతుష్టయం బొక్కరథంబునను బార్శ్వంబుల రాఁ బౌరులకుఁ గన్నుల పండు వగుచు రాజమందిరద్వారంబు సేర నరుగు నప్పటి యులివునకుఁ గొలువువా రెల్ల నత్యుత్సుకులై యెదురు చూడ రథో త్తమంబు నవతరించి యరవిందనాభుండు.

---

244 1. పాన్పు పాటియ్యె (కడరఁ బాటియ్యె) – స. కొన్ని ప్రతులు; కరణిఁ బాటియ్యె యొప్పు – వీ.శ.ష; తోడ పాటియ్యె – వ; మించు(కడిమి) పాటియ్యె యొప్పు–వ.
2. యొప్పగు పాన్పు – ఒ.గ.న.య.ర.ల.

245 1. వేగుటయు – ద.ర.శ. 2. వ ర్తనంబులు – వ.

247 1. సమ స్త జన పరి వృతుం డై – కొన్ని ప్రతులు. 2. గట్టాయితం బై తే రెక్క – ఎ.న.మ.ర. 3. తే రెక్క – ఖ. ప్రతిలో లేదు. 4. లేక రథంబున, లేక స్యంద నంబున – అని పాఠములు. 5. దుష్ట – న.మ.య.ల. ప్రతులలో లేదు.

248 తే. ఎదురు వచ్చిన విదురుని యిచ్చుకరముఁ
[1]దమ్ము చేయును రెండు హస్తములఁ బట్టి
నడచె ముందటఁ [2]గదియు సందడిఁ గడంగి
కర్ణ దుర్యోధనులు దొలఁగంగ జడియ.

249 వ. కృతవర్మాది యాదవులు [1]లోనుగాఁగల [2]యభ్యంతరులైన బలుమానుసులు పొదివికొని పోవఁ దన సమీపంబునఁ గౌరవులు రవిసన్నిధి [3]తారాగ్రహంబుల చందం బగుచుండం [4]దేజోరాశియగు రాజీవాతుండు సని తనకుఁ బ్రత్యుత్థానంబు సేసిన కురురాజును దొరలను నభినందించుచు.

250 క. తన కని పెట్టిన మణిమయ, కనకోన్నత పీఠమునఁ [1]బ్రకాశంబున ని
ల్చిన యెడఁ దోఁచిరి నారద, ముని [2]ప్రముఖు లంతరిక్షమున నుజ్జ్వలులై.

251 వ. ఇవ్విధంబున సన్నిహితు లయిన యమ్మహామునులం గురుపితామహునకుం జూపి నారాయణుం డిట్లనియె.

252 ఆ. మనలఁ జూచువేడ్కఁ జనుదెంచినారు మ
హాత్ములైన నారదాదిమునులు
వీరి కర్ఘ్య పాద్య విధు లొన[1]రించి యా
సనము లిడఁగఁ [2]బనుపు సత్వరముగ.

253 వ. వీరలు సముచితాసనంబుల నుండక [1]మనకుఁ గూర్చుండుట దగవు గా దనినం గొలువు వారెల్ల సంభ్రమాశ్చర్యంబులతో మునులవలను జూచుచుండ.

---

248 1. తనదు తమ్ముని కరము హస్తమున బట్టి – అ. 2. నదియు(దగియు)సందడి- స

249 1. మొదలైన - త. 2. యభ్యంతర వర్తులైన - ఖ. 3. తారకంబుల చందంబున – కొన్ని ప్రతులు. 4. తేజోవిరాజి – వ; తేజోరాజి – స.

250 1. సకాశంబున నుండిన (నిల్చిన) – ర.వ. పెక్కు ప్రతులు; సుఖాసీనత – ప. 2. ముఖ్యులు నంతరిక్ష – ఆ.ఓ.డ.మ.వ; వరులును నంతరిక్ష – కొన్ని ప్రతులు.

252 1. రించి యాసనములు, రింప నాసనములు, రింపు డాసనములు – అని పాఠములు; రింపు మాసనములు – వా. కొన్ని ప్రతులు. 2. వలయు – ఆ.డ; బంపు సత్వరముగ – ఇ.ఈ.ఐ.ఓ.జ.న.వ.

253 1. మనము గూర్చుండ – కొన్ని ప్రతులు; మనకు గూర్చుండం దగదనిన–ఔ.ఖ.

భీష్ముండు పరిచారకులం [2]బనిచి కనకమణిమయాసనంబు లనేకంబులు దెప్పింప వార లరుగుదెంచిన వారలకు నమస్కరించి యాసనార్ఘ్య [3]పాద్యాది విధు లం బూజలు సేయించి [4]కృష్ణుండు గూర్చున్న యనంతరంబ ధృత రాష్ట్రుండునుం [5]దక్కటివారును [6]నుచిత పరికారంబుల నమ్మునీందుర్లకు నభివందనంబులు సేసి నిజాసనాసీను లైరి దుశ్శాసనుండును వివింశతియును గద్దియ లిడ సాత్యకియుఁ గృతవర్మయుఁ గృష్ణుం గదిసి యిరువంకలం గూర్చుండిరి కర్ణ దుర్యోధనులుం జేరువ నొక్కగద్దియ నుండిరి విదురుం డును మణి[7]పీఠంబునఁ గృష్ణుని వెనుకదెసఁ దదీయోన్నత పీఠంబునఁ[8] గరం బత్తమిల్లి యుండె గాంధారరాజు నిజపుత్ర పరివృతుండై యొక్కదిక్కున [9]నుచితపీఠాసీనుం డయ్యె నట్టి సమయంబున.

254 క. అంబుద [1]శుభగాత్రుం బీ, తాంబర ధరుఁ గమల దళ నిభాక్షు హరిఁ జూ
డం బడసి లోచనము లమ్మ, తం బానిన మాడ్క సమ్మదంబునఁ [2]దేలన్.

255 క. ఆకొలువువారు గర మచ, లాకృతి నొకపలుకు లేక యందఱు వింజం
బాఁకిడిన [1]కరణి నవశము, దాకారిత చిత్తవృత్తులై యుండంగన్.

—: శ్రీకృష్ణుఁడు ధృతరాష్ట్రునితో సంభాషించుట :—

సం. 5-93-1.

256 క. జలద [1]స్వనగంభీరత, నెలుఁ గొప్పఁగ దంతదీప్తి లెసఁగ ముకుందుం
డలరు[2]చు సభ నఖిలజనం, బులు విన ధృతరాష్ట్రు భూవిభున కిట్లనియెన్.

---

2. బిలిచి, బిలిపించి—అని పాఠములు. 3. పాద్యంబులం బూజించి (బూజలు సేయించి)—ఊ.ఏ.చ.జ.ణ.ర.వ. 4. భీష్ముండు — ఉ.త. 5. దక్కిన వారలును—కొన్ని ప్రతులు. 6. సముచితాసనముల గూర్చుండిరి—త. 7. పీఠంబుహత్తుకొనియు నత్తమిల్లియుండె—శ.ష. 8. కరతలంబున హత్తుకొని యత్తమిల్లియుండె—వి ; కరతలంబున నత్తమిల్లి యుండె—ఔ.య ; సంతసిల్లి యుండె—కొన్ని ప్రతులు ; కరంబున నత్తమిల్లియుండె—కొన్ని ప్రతులు. 9. నుచితాసనాసీనుండు, నుచిత పీఠస్థుండు, నర్హపీఠంబున నుండె — అని పాఠములు.

254 1. శుభ దాకృతు(తి) — ఇ.ఈ.ఏ.చ.ణ ; సుభగాకృతు, సుభగాకృతి — అని పాఠములు. 2. బొదలన్ — ఉ.ఋ.

255 1. చందమున ముగ్ధాకారిత చిత్త—అ ; యట్లు పరమవశాకారిత — కొన్ని ప్రతులు.

256 1. ధ్వని గంభీరత — ఇ.ఈ. 2. చుసభ నఖల — ఇ.ఈ ; చెవుల నఖల — వా. కొన్ని ప్రతులు ; చెయ్యుల — ఉ.ఊ.క.మ ; చవుల నఖల — ఆ.ఔ.ఢ.న.ప.శ.ష.

257 క. జననాథ [1]నీయెఱుంగని, పనులు గలవె యైనఁ[2]దగవుఁ బరమహితంబుం
దనవారికిఁ జెప్పన తగు, నని వచ్చితి భారతాన్వయము ప్రియ మొందన్.

258 క. ఱీరోదకగతిఁ బాండవ, కౌరవు లొడఁగూడి [1]మనికి కార్యం బది నీ
వారసి నడపుము వా రన, వీ రనఁ గురుముఖ్య నీకు వేఱుం గలదే.

259 చ. భరతకులంబు ధర్మమును బాడియు సత్యముఁ [1]బొత్తుఁ బెంపునుం
గరుణయుఁ గల్గియుండు ననఁగా నుతిఁ గన్నది యందు సద్గుణో
త్తరులరు నీవు నీయనుఁగుఁ దమ్ముఁడు నీతనయుల్ యశోధురం
[2]ధరశుభ [3]శీలు రీసుచరితక్రమ మిప్పుడు దప్ప నేటికిఁ.

260 శా. ఈ వంశంబునకెల్ల [1]నీవ కుదు రిం దెవ్వారి [2]చందంబు లె
య్యెఁ [3]వ ర్తిల్లినఁ గీడు మేలుఁ దుది [4]నీయం దొందెడుం గాన స
ద్భావం బారసి [5]లోని పొత్తు వెలివ్యృ త్తంబుఁ జనస్తుత్యముల్
గావింపం దగు [6]నీక యెవ్విధమునం గౌరవ్యవంశాగ్రణీ.

261 చ. వినుము సుయోధనాదు లగువీరు [1]సధర్మ్ములు గాక కార్యము
ల్గొనక మహోర్థసిద్ధి యెడలుం దమ కిట్లన కన్వయంబు వ
ర్తన మిది గా[2]దు నాక బెడిదంపుఁదనంబున బంధుకోటికిన్
న్మనసులు నొవ్వఁగా నవగుణంబులకుం [3]బయిలోడ రేమియున్.

---

257 1. నీ వెరుగని – పెక్కు ప్రతులు. 2. పాడి – ఔ.

258 1. యునికి – ఊ.ఎ.గ.ఖ.న.ర.వ.స.

259 1. బెంపు దాల్మియున్ – అ.వ.స. 2. ధరులు శుభ స్థిరుల్ – ఐ. 3. శీలులీసు చరిత – పెక్కు ప్రతులు.

260 1. నీవగుదు వెందెవ్వారి – వ ; నీవ కుదురౌ దెవ్వారి, నీవ కుదురై తెవ్వారి – అని పాఠములు. 2. చిత్తంబు – ఈ.ల.స. 3. వర్తించునొ, వర్తించిన – అని పాఠములు. 4. నీయందుండెడిం – కొన్ని ప్రతులు. 5. లోని పొందు – ఊ.ఖ. జ.బ. 6. నీకు నెవ్విధమునం – శ.ష. కొన్ని ప్రతులు.

261 1. సమర్థులు గాక – గ.వ.స ; నధర్మ్ములుగాన – కొన్ని ప్రతులు. 2. గాదనాక – పెక్కు ప్రతులు. 3. భువినోడకే – ద.

262 ఉ. కౌరవ పాండవుల్ తెఱఁగు గైకొని శాంతతఁ బొంది యున్కి మే
లారయ నాకు నీకుఁ గులమంతకు నీ నృపకోటి [1]కుర్వికిం
బోరితమైన [2]నింతకును బుట్టు మహోపద గావునఁ ధరి
త్రీరమణాగ్రగణ్య గణుతించి యవశ్యముఁ [3]బొం దొనర్ప వే.

263 తే. [1]నీకు వలసినఁ దీర్పంగ నేరవచ్చు
నధిప తెఱఁగు నీ వశమున యదియ కాన
నీకు వీరలఁ [2]దేర్చుట నెఱియ కాదె
[3]సిద్ధ మెవ్వారిఁ [4]దెలివొందఁ జేయ నేర్తు.

264 ఉ. అందు వృకోదరార్జునుల నాహవరంగము [1]నందు మీఱువా
రెందఱో యెన్నుమా యిచట నీ గురు భీష్ములఁ గ్రేణి సేయు వా
రెందఱో వారు వీరు నని నీల్గుటకంఱె భవ[2]ద్బలంబులై
యందఱుఁ [3]గూడు డొప్పదె జనాధిప శాంతి యొనర్పు మెమ్మెయిన్.

265 తే. జగతిఁ గల జనపతులు నీ చరణపీఠ
మర్థిఁ గొలువ సముద్ర [1]వేలా వృతోర్వి
యెల్ల నేలుట యొప్పదే తల్లి ప్రజల
యెడ విరోధంబు [2]వాటించు టెంత మేలు.

266 క. నరనాథ నీ వుపేక్షా, పరుఁడ వయినఁ [1]గౌరవులక పాండవులక కా
దరయఁగ భూప్రజ కెల్లను, దురితం బొనరిం[2]చినట్ల తుదిఁ గీడు సుమీ.

---

262 1. కింతకుం - ఐ. 2. నింతటికి - ఆ. 3 బొందు నేయవే – వ.స.

263 1. నీవు తలచిన, నీకు వలచిన, నీవు వలచిన – అని పాఠములు. 2. దీర్చుట – పెక్కు ప్రతులు. 3. సిద్ధముగ వారి – ఒ.ల. 4. చెలువొ(వ)ంద జేయ నేర్తు–గ. న.య.ర.వ ; తెలియంగ - వ.

264 1. లోన – పెక్కు పుస్తకములు. 2. ద్వితీయులై – అ.ఇ.ప.వ.స. 3. గూడు టొప్పు హృదయంబున శాంతి – ఇ.వ.స.

265 1. రేఖా వృతోర్వి – కొన్ని ప్రతులు ; వేలాతలోర్వి - వ. 2. గావించు టెంత – ఐ.ఖ.జ.బ.మ ; వాయుట దెంత మేలు - వ.

266 1. గౌరవులకు బాండవులకు – పెక్కు ప్రతులు. 2. చుటదియెతుది – వ.స.

267 క. కౌరవ పాండవులం దె,వ్వారలకుం [1]జావు [2]నొవ్వు వచ్చిన మేలు
ర్వీరమణ చిత్తమున [3]నె,ట్లారయుమా నీకు దుఃఖమగు నెట్లయినన్.

268 ఉ. వీరును వారుఁ బండితులు విక్రమవంతులు సాహసగర్వదు
ర్వారులు [1]పూని రిత్తబవరంబున నాఅడిఁ [2]జావఁబోవ [3]నె
ట్లూరక యుండ[4]వచ్చు కడునొప్పెడు మేనులు వాఁడి[5]కై దువుల్
గూరఁగ నాటినం బుడమిఁ [6]గూలుట కక్కట యోర్వవచ్చునే.

269 ఆ. ఇట్లు గాకయుండ [1]నీరెండు దెఱఁగుఁల, వారిఁ గాచికొనుము వసుమతీశ
నీదు ప్రాభవంబు నీతియు [2]శాంతియు, నఖిలజనులుఁ బొగడునట్లు గాఁగ.

270 వ. అని చెప్పి వెండియు.

—: శ్రీకృష్ణుఁడు పాండవులు సెప్పినమాటలు ధృతరాష్ట్రునితోఁ జెప్పుట :—

సం. 5—93—36.

271 తే. పాండవులు దండ్రిసచ్చిన ప్రజలు వారి, నరసి పోచితి శైశవ మాదిగాఁగ
నడుమ నిష్కారణమ దిగవిడువఁ[1]దగునె,పార[2]మొందంగ రఱింపు[3]గారవమున.

272 వ. పాండుకుమారులు నీకుం [1]బరమభక్తిం బ్రణమిల్లి యందఱు నొక్క
మాటగా [2]నీతోఁ జెప్పుమని నాకుం జెప్పినవిధంబు వినుము తనపంపునం

---

267 1. జూపు — ఊ.ఎ.ఒ. 2. జేటు వచ్చిన — ఆ.ఖ.డ.త ; నొప్పి—వ. కొన్ని ప్రతులు ; నొప్పు — ఓ.ఔ.జ.న.ల ; నోవు — గు.శర. 3. నిట్లారయుమా — కొన్ని ప్రతులు.

268 1. పూని — ఓ త ల.వీ.శ.ష ; పోరిరిత్త — ఊ.ఔ.బ.వ ; వీరలెత్తి(లొత్తి) బవ రంబున — డ.న.య.ర.వ ; లోనిరిత్త - వా. 2. చావుచావ — బ.శ.శర.ష ; చావు మేలె — అ.ఒ.క.వ. 3. నిట్లూరక యుంటమేలె — ఊ.ఖ.డ.వీ.శ.ష ; నిట్లూరక యుండనేల — అ.ఏ.ఒ.వ. 4. బోలు — కొన్ని ప్రతులు. 5. యమ్ములున్ — ఆ.మ. 6. దూలుట, గూలగ — అని పాఠములు.

269 1. యిరు దెరంగుల నెల్లవారి - అ. 2. కీర్తియు - ఐ.

271 1. నగునె, నేల — అని పాఠములు. 2. మేదగ రఱింపు — కొన్ని ప్రతులు. 3. గౌరవేంద్ర — ఒ.డ.ప ; పౌరవేంద్ర — గ.మ.

272 1. ప్రణయ—ఓ.వ.స. 2. నీతో నాడుమని—ఖ.వీ.శ.ష ; మీకుం జెప్పుమన్న వివరంబు

[3]బండ్రెండువత్సరంబులు వనంబున వసియించితిమి పదుమూఁడగు నేఁడు జనపదంబున నజ్ఞాతవాసంబునుం జలిపితిమ [4]మాతండ్రి సమయంబు పరి [5]పాలించి యే మర్ధరాజ్యం బెట్లునుం బడయుదు మని కృతనిశ్చయులమై పడితిమి [6]తల్లియుఁ దండ్రియు నెల్లచుట్టంబులు నేడుగడయును మాకుఁ దాన మావలన నేకమి గల్గినం గినిసి యిట్లు గా దట్లని చక్కం బెట్టునది [7]తనగల పదివేలేండ్లకుం దన్న కాని మటీ యెఱుంగ మెట్టివార మైనను మమ్మును దుర్యోధనాదుల[8]నుం దలంపరు తనయందుఁ [9]దెఱంగు గలిగిన నెవ్వరు గొఱ గాకున్నను గులంబు పాడి సెడక [10]చెల్లు ననిరని పలికి మటీయు నిట్లనియె.

273 ఉ. సారపు ధర్మమున్ విమల సత్యముఁ బాపముచేత బొంకుచేఁ
బారముఁ బొందలేక [1]చెడఁబాటిన దైన యవస్థ దఱు లె
వ్వార లుపేక్ష సేసి రది వారలచేటగుఁ గాని ధర్మ ని
స్తారక మయ్యు సత్య శుభదాయక మయ్యును [2]దైవ[3]ముండెడున్.

274 వ. అని [1]యీసభ్యులకుం జెప్పు మనిరి నీవును సభాసదులైన [2]రాజులు నేమని యెద రనుం డేను ధర్మంబును [3]నీతియుఁ జుట్టటికంబును మున్నిడుకొని మనో[4]వాక్కాయకారంబు లేక [5]రూపంబైన సత్యంబ కాఁ [6]జెప్పితి నిత్తెఱంగు [7]మీకు మేలు క్రోధ[8]మాన మత్సరంబులు విడిచి యిట్లు సేయుండు.

వినుము – వ. 3. బండ్రెండేండ్లు – కొన్ని ప్రతులు. 4. మా తండ్రి సమయాం తరంబున పరిపాలించునట్లయేమర్ధ–ల ; మా తండ్రి యంశంబు పరి (పరి) పాలించి– ఎ.ఔ.ఖ.గ.డ.ద.ప.య.వ. 5. పాలించు నేమర్ధ–కొన్ని ప్రతులు. 6. తల్లిదండ్రులు– కొన్ని ప్రతులు. 7. తానుగల–న.వీ.శ.ష. 8. నునొక్కరూపకా తలంపు–న.శ.ష. 9. బెడంగు – ఏ.చ.ణ. 10. వర్తిల్లు – ఖ.న.

273 1. చెడ బాలివియైన – పెక్కు ప్రతులు ; చెడు పాలిదియైన – ష ; చెడ బాటిలి– ఓ.స ; చెడ పాటిదియైన – ఏ.చ.డ.ణ. 2. దయ్య ముండెడున్ – ఐ. 3. మం దెడున్ – ఊ.త.య ; మొందెడున్ – ఔ.ర.ల ; ముండెడిన్ – బ.

274 1. యా సభ్యులకు, యిట్లు సభ్యులకు – అని పాఠములు. 2. రాజులెల్ల నేమని యెదరు – బ.వ ; రాజులు నెదుర నుండ – ర. 3. నీతియు జుట్టరికంబును మున్నిడుకొని – అ.ఇ.జ.ప.వ ; నీతియును మున్నిడుకొని – వా. కొన్ని ప్రతులు. 4. వాక్కాయక(ర్మ)ంబులు – జ.ద.శ.ష. 5. రూపంబులైన – కొన్ని ప్రతులు. 6. పలికితి – కొన్ని ప్రతులు. 7. మీ కెల్లలేమి – ఓ.వ. 8. మద (మాన) మాత్సర్యంబులు – ఖ.త.ద.వ.వీ.

275 ఆ. పాండవులకుఁ దగిన పాలు మేదినిఁ బంచి
యిచ్చుకంఱెఁ గార్య [1]మెద్ది గలదు
ధర్మ మెద్ది సముచితం బగువిధ మెద్ది
[2]శక్య మెద్ది చెపుఁడ [3]వాక్యవిదులు.

276 క. అని పలికి మహారాజా, వినుమని ధృతరాష్ట్రితోడ వెండియుఁ దాని
ట్లని చెప్పె వాసుదేవుఁడు, తనమది [1]నఱలేక [2]కార్యదశ[3]దెలియంగన్.

277 ఆ. వారితండ్రిపాలు వారికి నిచ్చి నీ
పాలు[1]నీవుఁ బుత్ర[2]పౌత్ర[3]చయము
నసుభవించి సుఖులరై [4]యుండుఁ డిది బంధు
మిత్రిసుజనకోటి మెచ్చు[5]తెఱఁగు.

278 క. ఎఱుఁగవె యజాతశత్రిని
[1]నెఱియును ధర్మంబు సత్యనిష్ఠయు మిము నె
త్తెఱఁగున ననువర్తించెనొ
యెఱుఁగవె తగు [2]చేవ గలుగు నెఱుఁగవె యధిపా.

279 వ. [1]అదియెల్ల నీవెఱుంగు దైనను దెలియఁ జెప్పెద విను మింద్రస్థ పురంబున
నుండి పాండవాగ్రిజుండు నీకుం బెంపునుం బేరునుం జేయం గోరి.

---

275 1. మేది గలదు – వ. కొన్ని ప్రతులు ; మెట్టు గలదు – ల ; మేమి కలదు – స.
2. నిక్క మేది, సత్య మేది, నిత్య మేది – అని పాఠములు. 3. చతురమతులు, సాధుమతులు, శాస్త్రవిదులు, సత్యవిదులు – అని పాఠములు.

276 1. లేని కార్య – అ.న.ర.వ. 2. వాక్యదశ – ఊ.జ. 3. యెరు గంగన్ – ఐ.

277 1. పుత్ర పౌత్ర భ్రాతృచయము – ఖ ; పుత్ర పౌత్ర బంధుచయము – శ.ష.
2. బంధు సహిత మనుభ–జ. 3. యుతము–త.వ. 4. యుండుటిది–కొన్ని ప్రతులు.
5. విధము – ఆ.

278 1. నెఱిగియు సత్యంబు ధర్మ నిష్ఠయు – ఆ.ప. (ఈ పాదమున నఖండయతి)
2. చావు – కొన్ని ప్రతులు ; లావు – త.

279 1. నీ వెరుంగ వేనియు దెలియం జెప్పెద – ఉ.ల.స ; నీ వెఱుంగు దైనను జెప్పెద–వా ; అది యెల్ల నీవెఱుంగు దైనను దెలియఁ జెప్పెద – కొన్ని ప్రతులు.

280 చ. మద మడఁగించి భూపతిసమాజము నెల్లను [1]నిన్ను గొల్వఁ జే
యుదు నని పూని దిగ్విజయ మున్నతిఁ జేసి మహావిభూతితో
మదిమది నుండ నీసుతుఁడు మంత్రులు [2]సౌబలు జూద మార్చి సం
పద గొని యంతఁ బోవక సభఁ ద్రుపదాత్మజ భంగ పెట్టరే.

281 ఉ. దానికి నీ వొడంబడితి ధర్మజుఁ డంతయుఁ జూచి సత్యముం
బూని వృకోదరార్జునులు [1]భుగ్నులుగాఁ బెడచేతఁ గన్ను నీ
రూనఁగ నొత్తుకొంచుఁ జని యుగ్రవనంబున దుఃఖమగ్నుఁడై
దీనత నుండి పూన్కి దగఁ దీర్చియుఁ గూడి మనంగఁ గోరెడిన్.

282 క. తనుఁదాన [1]పోలుఁ గాకే, మన వచ్చు నజాత శత్రు నతిశాంతతయుఁ
వినయము [2]సత్యము మున్నే, జనపతులకుఁ [3]గలవు సెపుమ సౌజన్యనిధీ.

283 క. ఏ నింతాడితి [1]నీసం, తానం బిరుదెఱఁగునకు హితము గోరి భవ
[2]త్సూనునిమతి యతిలోభము, మానిచి పాండవులఁ దెమ్మ మనుజాధీశా.

284 ఉ. వారలు శాంతశూరులు భవచ్చరణంబులు గొల్వఁ [1]బూని యు
న్నా రటుఁగాక [2]మీ కది మనంబున కప్రియమేని నింతకుం
బోరికి వచ్చుచుండుదురు భూవర రెండు దెఱంగులందు నీ
కారయఁ బథ్య మేది యగు నవ్విధ మేర్పడ నిశ్చయింపుమా.

---

280 1. నిన్న కొల్వ – కొన్ని ప్రతులు. 2. మాయపు జూద మార్చి - ఐ ; సౌబలు మిద మార్చి - ల ; జూద మొనర్చి పేర్చి - గ.

281 1. భుగ్నులుగా – గు.వీ శ.ష ; బొంగులుగా - వా ; బొంకులు – ఓ.వ. బొగ్గులుగా – పెక్కు తాళపత్ర ప్రతులు. తేజోహీనులుగా అని భాకూ వివరణము.

282 1. పొగులుగా కేమన - ఆ. 2. సత్యము మున్నే జన పతులకు – వ.స ; గౌరవ మునే జన–వా. పెక్కు ప్రతులు. 3. గలుగు జెపుమ–వీ.శ.ష ; గలవెచెప్ప - వ.

283 1. నని సంధానం బిరు తెరగునకు – ఉ.ఔ ; నను సంధానం బిరుదెరగు – త. 2. త్సూనులమతి – పెక్కు ప్రతులు.

284 1. గోరి – ఖ.వ. 2. నీకది – కొన్ని ప్రతులు.

285 చ, [1]అనవుడు రోమహర్షణము లంగములం బొడమఁ సదస్యు లె
ల్లను బ్రియ మంది నెమ్మనములం బురుషోత్తముఁ డింత యొప్పఁ బ
ల్కునె మఱుమాట లాడ నయకోవిదుఁ [2]డెవ్వఁడు ధీరుఁ డెవ్వఁ డిం
[3]దనువరి యెవ్వఁ డంచు నచలాకృతులై నెఱి నూర కుండఁగన్.

286 వ. [1]జామదగ్న్యమహాముని సుయోధనునితో నిట్లని యె.

287 సీ. వినుము దంభోద్భవుండను రాజు దన కెదు రెవ్వరు [1]లేరంచుఁ గొవ్వి నరుఁడు
[2]నారాయణుం డనువారలు గంధ[3]మాదన మనునగమునఁ దపము సేయ
వారిపైఁ జని యాహవమునకుఁ బిలిచిన నమ్మునీంద్రులు వలదని యనేక
విధములఁ [4]జెప్పంగ వెండియుఁ బోకున్నఁ [5]గుశముష్టి నుజ్జ్వల వీక్షవృష్టి
ఆ. గురిసి [6]నరుఁడు సేనఁ గూల్చి యాతని భంగ, పెట్టి పట్టి విడిచె నట్టి యమ్మ
హాత్మ్మలిపుడు పార్థుఁ డనఁ గృష్ణుఁ డనఁగ లి, లార్థ కలిత జన్మ్మ లై రి సూవె.

288 వ. కావున [1]నీ వాదంభోద్భవు చందంబున నుద్ధతి వాటించుటయు నరనారా
యణులతోడఁ దొడరుటయు మీఁద మేలయి యుండదు పాండవుల తోడి
[2]పొందు మేలనిన యనంతరంబ కణ్వుండు దుర్యోధనున కి ట్లనియె.

---

285 1. అనవిని – పెక్కు ప్రతులు. 2. డొక్కరుడైన నేరనిం – ఐ. 3. దనుమతి యెవ్వడంచు – గ.న.

286 1. జమదగ్ని – వీ.శ.ష. పెక్కు ప్రతులు; జామ దగ్న్య – భాకూ మూలము నందు 'జామదగ్న్య' అనియే కలదు. " తథా తేషుచా సర్వేషు తూష్ణిం భూతేషు రాజసు/జామ దగ్న్య ఇదం వాక్యమ బ్రవీత్కురు సంసది ". చిత్ర శాలా ప్రతి. ఉద్యోగ. పుట 178.

287 1. లేకున్న, లేరని – అని పాఠములు. 2. నారాయణుడు ననువారలు – కొన్ని ప్రతులు. 3. మాదన మహీధరమున – గ.ప.శ.ష. మాదన పర్వతంబునన్ దపము – అ.ఒ.వ. 4. జెప్పిన – పెక్కు ప్రతులు. 5. వేసరి యుజ్జ్వలవీక్ష– కొన్ని ప్రతులు. 6. యతని సేనగూల్చి – వ.

288 1. నా దంభోద్భవు – వా. కొన్ని ప్రతులు; నీవాదంభోద్భవు – అ.ఇ.క.ప.ల. 2. పొత్తు – ఐ.ణ; చెలిమి – ఔ.

-: కణ్వుండు దుర్యోధనునితో గరుత్మంతుని వృత్తాంతంబు సెప్పుట :-

సం. 5–95–1.

289 క. అది వోలుఁ దన్ను నెదిరిని
మది నెఱుఁగక [1]విగ్రహించి మద మెత్తుట [2]యొ
ప్ప దహంకారం బొనరిం
పదె పౌరుషహానిఁ దొల్లి పఱిఁద్రునకున్.

290 వ. అది [1]యెట్లనిన.

291 సీ. [1]అమరేంద్ర రథసూతుఁడైన మాతలి దనసుత గుణకేశికిఁ బతిఁ దగంగ
నారసి యార్యకుండను భుజంగాధిపు మనుమనిఁ జికురుని తనయు సుముఖు
నర్థిమైఁ గోరిన నార్యకుం డుమ్మలికంబుతో నిట్లను [2]గరుడుఁ డితని
[3]తండ్రి వధించి యెంతయు నల్కమై వీని నింకిట నెల సమయించు వాఁడు

ఆ. గాఁగఁ బూనిపోయెఁ గావున నే మియ్య, కొనఁగ [4]నేర మనిన విని బలారి
నడిగి పడసి యిత్తు నాయువు రండని, వారిఁగొనుచు నరిగె సారథియును.

292 వ. వారల భాగ్యంబున నప్పు డింద్రుండును నుపేంద్రుండును నొక్క[1]చో
నుండం గని మాతలి యక్కార్యంబు విన్నవించినం గరుణించి జిష్ణుండు
విష్ణునకుం జెప్పి చేయించువాడై వైనతేయు దెసకుం దాన చాలి సుము
ఖుం జిరాయురుఁ పేతుం జేసిన.

293 క. మాతలి పాణిగ్రహణం, బాతనిఁ జేయించి యున్న నంతయు విని తా
నే తెంచి గరుడుఁ డతికో, పాతురుఁడై [1]రేఁగి పెలుచ నమరాధిపుతోన్.

---

289 1. నిగ్రహించి – వా. కొన్ని ప్రతులు ; విగ్రహించి – కొన్ని ప్రతులు. 2. శ. శ్వదహంకారం బొనరింపదె – ఓ.వ.స.

290 1. యెట్లంచేని – పెక్కు పఠితులు.

291 1. ఇది మూలము నందు దీర్ఘమైన యుపాఖ్యానముగా గనబడు చున్నది. 2. గరు డడితని – పెక్కు తాళపత్ర పఠితులు. 3. తండ్రిని వధియించి తడయక వీనినిం కిట నెల సమయించు వాఁడుగాఁగ – వ.స.(ఇచ్చట రెండవ దళమున యతిచింత్యము) 4. వెరతు మనిన – అ.ఒ.ఓ.ఔ.క.ఝు.య.

292 1. చోనున్నం – పెక్కు ప్రతులు.

293 1. యేగి – కొన్ని పఠితులు.

294 వ. వాసుదేవ సన్నిధి నిట్లనియె.

295 క. వినునీ వదితి సుతుండవు, వినతకొడుక నేను విజ్ఞవీఁగెడు మనకున్
జనకుఁడు గశ్యపుఁ డొక్కఁడ, దనుజుల[1]శోధించి చంపుదము యిరువురమున్.

296 క. ఏమిట నీకేఁ దక్కువ, నామేరకు నడ్డపడితి నావుడు నింద్రుం
డి[1]మహనీయ మహిమ[2]కును, ధామము విష్ణుండు గాక తక్కొరుఁ డగునే.

297 వ. [1]అనిన విని గటకటంబడి [2]గరుత్మంతుం డిట్లనియె.

298 ఉ. [1]తమ్ముఁడ నీవు నాకొలఁది తథ్య[2]మెఱుంగక నాకు నీచభా
వమ్మగు [3]భంగిఁ జేసితివి వాసవ యియ్యదితిప్రసూతవం
శ మ్మఖిలమ్ము దాల్తు నొకసన్నపు [4]టీఁకన యిట్టినన్ను నీ
విమ్మెయిఁ దూల[5]పుత్తె యని యూఱణ రోచులఁ గెం పెలర్పఁగన్.

299 వ. ఉన్నం గనుంగొని కోపించి వాసుదేవుండు [1]వెడనవ్వు నవ్వుచు

300 క. నీవేటి [1]మోపుకాఁడవు, నావెరవున నిన్ను నడిపినను గర్వం బే
లా వెడఁగ యంచు దనముం, జే వీఁపున నిడ సురేంద్రజిత్తు [2]వికలుఁడై.

---

295 1. సాధించి, కడుమించి, సోమించి – అని పాఠములు ; సామించి – భాకూ. (సగముగా పంచుకొని, అని యర్థము వ్రాయ బడినది).

296 1. నీమహిమకు నతుల కృపాధాముడు – అ.గ. 2. కుద్ధాముడు విష్ణుండు – ఇ. వీ.ష. కొన్ని ప్రతులు ; దాముడు విష్ణుండు – స.

297 1. అనినఁ గటకటం – వా ; అనిన విని గటకటం – పెక్కు ప్రతులు. 2. గరుత్మం తుండు – వా ; గరుత్మం తుండిట్లనియె – ఏ.ఐ.ఒ.క.చ.ణ.

298 1. తమ్ముడు నీవు – యెరుంగరు – ఔ.క.జ.న.బ.భాకూ.య. 2. మెరుంగుదు నన్ను – అ ; మెరుంగవు – ఏ.ఒ.ణ.వ. 3. నీతి జేసితివి – వ. 4. టల్కన–ల ; కేలన – ప. 5. పుత్తురని, పుత్తువని, పుచ్చితని – అని పాఠములు.

299 1. వెడ వెడ నవ్వుచు – కొన్ని ప్రతులు.

300 1. మేటి కాడవు – ఖ. 2. విముఖుడై – త.

301 క. [1]ఎఱకలు విచ్చుచుఁ దుండము
దెఱచుచు [2]వ్రేఁ గడరి సొగసి [3]తెర్ఫిల్లి వివశుఁడై
యఱచిన నోడకు మని హరి
నెఱి సక్కఁగఁ ద్రోచి యెత్తె [4]నెగయంగఁ గృపన్.

302 వ. ఇవ్విధంబున నేశవుండు గరుణించి [1]గరుడని ననునయించి యింక [2]నవు దానికి నుద్ధతి మాని బుద్ధి గలిగి యుండు మని వీడ్కొలిపి పుచ్చినం బోయెం గావున గర్వంబు గొఱ[3]గా దింతయు నీమహానుభావుం డెఱుంగు నని నారదుం జూపి యితండు మాతలి కన్యాకార్యంబునకుఁ దోడై నడచె [4]నడుగు మదియ కాదు సర్వేశ్వరుండగు మాధవు [5]మాహాత్మ్యం బితనికిం గరతలా మలకం బయి యుండుఁ [6]బ్రభవిష్ణుం డగు నాదివిష్ణుఁడు గదా యీకృష్ణుం డీతని [7]సహాయత్వంబు గల కౌంతేయులతోడం గూడి మనికి కార్యం బనిన నారదుండు ధార్తరాష్ట్రు[8]నాలోకించి,

303 క. బలవంతుల బలముల న, గ్గల మగుబల మెదురఁ గలుగఁగాఁ [1]గీడ్పడు నే
కొలఁదుల వారికి గర్వము, నిలుచునె నయమార్గవృత్తి నిలిచినభంగిన్.

304 వ. అని పలికి వెండియు నిట్లనియె.

305 ఆ. ఇదియ కాని [1]చేయ నెద్ది యే ననుచు ని, ర్బంధవృత్తిఁ దలఁపు వట్టికొనిన
నట్టి[2]వాని కెందు నలజడి వాటిల్లు, గాలవుండు గుటియ కాఁడె[3]మనకు.

---

301 1. నెఱుకలు – తి. 2. బెగ్గడిలి – వ; మేసడలి – ఛ; వేవేగ సొలసి – కవి. 3. తెరలి – వీ.శ.ష; తేలి వివశుడై – కసం; సోలి – మ. 4. నెగయగ గృపతో – కొన్ని ప్రతులు; నెనయగ గృపతోన్ – స.(ఇచ్చట అఖండ యతియని భావింప వలెను).

302 1. గరుడని – భాకూ. పెక్కు తాళపత్ర ప్రతులు; గరుడుని – వా.వీ.శ.ష. 2. నైనను గర్వంబు మాని – ల; నెద్దానికి – కొన్ని ప్రతులు. 3. గాదది యంతయు – కొన్ని ప్రతులు. 4. వినుమదియుంగాక – ల. 5. మహాను భావంబు– ఎ.గ.న.ర.వ. 6. ప్రభ విష్ణుండుగదా యీ కృష్ణుండు – అ.ఊ.ఏ.ఓ.గ.ణ.బ.య. వీ.ష. 7. సహాయ యత్నంబు గల – ఎ; సహాయంబు గల – కొన్ని ప్రతులు. 8. నవలోకించి – ఖ.ర.ల.వ. పెక్కు ప్రతులు.

303 1. దీర్పడునే – సూ.

305 1. చేయునదియు లేదనుచు – వ. 2. వారికెందు – త.శ.ష. 3. తలప – వ.స.

306 వ. వినుము విశ్వామిత్రుపాల విద్యాభ్యాసంబు సేసి గాలవుం డను[1]మునికుమా
రుండు గురుదక్షిణ యేమి సమర్పింతు నని యడిగిన నతం డేమియు [2]నేల
యని యుడిపిన నుడుగక యెన్ని సెప్పిన నన్నింటికి నన్ని సెప్పి నిర్బంధిం
చినఁ గటకటంబడి యత్తపోధనవర్యుం డప్పోని శుద్ధధవళ వర్ణంబులై యొక్క
కర్ణంబు నీలంబై న యుత్తమాశ్వంబు [3]లెనమన్నూఱు దెచ్చి యిమ్మని పలికి
నం బోయి.

307 తే. గాలవుం డవ్విధము ఘోటకముల నెందుఁ
బడయ[1]లేక చింతాభరభ్రాంతుఁ డగుచు
వెడలి యాహార నిద్రలు విడిచి తా మ
హోపథముఁ బోదుఁ గా కని యరిగి యరిగి.

308 వ. ఒక్కచో గరుడునిం గని బాలసఖుండు గావున నతనికిం దనవృత్తాంతంబు
సెప్పిన నతండు గరు[1]ణాభరితుండై.

309 క. దేవతలు గాని యిట్టివి, గావింపం జాల రీసకలదిక్కులలో
దేవేంద్రు దిక్కు బహుదివి, జావాసం బందుఁ బోద మని మునిపుత్రున్.

310 క. [1]అఱుకడ నిడి ప్రాఙ్ముఖుఁడై
పఱచి జలధిలోనఁ జదలఁ బాఱెడు నెడఁ [2]జె
య్యూఱి దప్పి నిలువఁ జాలక
యొఱగిన గాలవుని డించె నొకగిరిమీఁదన్.

---

306 1. విప్రుండు – ఊ. 2. లేమి – స ; నొల్లనని – ల. 3. లెనమనూరు – కొన్ని తాళపత్ర ప్రతులు ; లెనమ నూటి – ల.

307 1. నేరక చిత్త విభ్రాంతుడగుచు – ద ; లేమి – వ.

308 1. ణాయత్త చిత్తుండై, ణార్ద్ర చిత్తుండై, ణాదర భరితుండై—అని పాఠములు.

310 1. అఱుకట – పెక్కు ప్రతులు. 2. జేపరి – ఐ.య.ల.

311 వ. ఇట్లు డించి డప్పి దేర్చి యందుఁ గశ్యప నందనుండు [1]శాండిలి యను నొక్క తపస్విశాపంబునఁ బశుంబులు డుల్లి యనుగ్రహంబునం గ్రమ్మఱ వచ్చిన విషాదమోదంబు లనుభవించి యట సనుట సాలించి మగుడ మహీతలంబు నకు ముని కుమారుం డెచ్చి యయాతి తన నెచ్చెలి యని ప్రతిష్ఠాన పుర నాథుండగు నతని కడకు నాతనిం దోడ్కొని చని యగ్గాలవు తెఱం గెఱిం గించిన నతండు.

312 క. తన కట్టిగుట్టములు లే, కనికిని మాధవి యనంగ నొప్పెడు పుత్రి
ముని కొసఁగె దీనికై యే, మను[1] జేశుఁడు నీఁడెహాయసమాజమునను చున్.

313 వ. ఇట్లొసంగినం [1]దోడుకొని.

314 తే. ఇట్టి హయముల గలరాజు లెవ్వరొక్కొ
యనుచుఁ దిరిగి యయోధ్యకుఁ జని తదీయ
నాథు నిక్ష్వాకుఁ గనిన నన్నరవరుండు
దనకు నిమ్నాఱు కాని లే వనియె హరులు.

315 క. అన విని మాధవి [1]ఋషికి, ట్లను నొక్క మహానుభావు నతులవరమునం
దనయవతి నయ్యె నేఁ గ, న్యన యగుదుం గాక నిమ్మ న న్నితనికిన్.

316 వ. ఒక్క సమయంబు సేసికొని యిచ్చి గుఱ్ఱంబులు వచ్చినవి యెల్ల రాఁ బుచ్చికొ మ్మనిన గాలవుండు నవ్విధంబునకు సమ్మతించె నపత్యార్థియై యిక్ష్వాకుండును నయ్యింకువునకు భార్య యగుట పుత్రజన్మావధిగా నొడివి యశ్వంబుల నొసంగి కన్యకం బరిగ్రహించి దానియందు వసు మనస్సుం డనుకొడుకుం బడసి గాలవునకు నమ్మగువను మగుడ సమ

---

311 1. శాండిలి – పెక్కు ప్రతులు; శాండిల్యుండను – త.వీ; శాంతిలి – వ.వా; మహా భారతనామానుక్రమణిక నందును 'శాండిలి' అనియే యున్నది. పుట 193. ఇచ్చట మూలము "ఋషభ స్వతతః శృంగమ్ నిపత్య ద్విజ పక్షిణా శాండిలీం బ్రాహ్మణీం తత్ర దదృశాతేతపోన్వితామ్". చిత్రశాలా ప్రతి. 5_113_1.

312 1. జేశ్వరుడీడె – పెక్కు ప్రతులు.

313 1. గైకొని – ల. పెక్కు ప్రతులు.

315 1. మునికిట్లను – కొన్ని ప్రతులు.

ర్పించినఁ జూచి యబ్భంగిం గల చోట్ల నెల్ల నరసి తురంగంబులం గావించి కొమ్మని యతనికిం జెప్పి సుపర్ణుండు సనియె మఱియు మహీతలంబునం గ్రిమ్మరి యమ్మునికుమారుండు గందువ లెఱింగి పోవంబోవ.

317 క. ఆసమయంబునను దివో
దాసుఁడు [1]కౌశీనరుండుఁ దరుణికి నిన్నా
ఱేసి హయంబుల నిచ్చి మ
హాసత్త్వుల సుతులఁ బడసి రధికప్రీతిన్.

318 వ. ఇట్లు క్రమంబునఁ గాశీశ్వరునకుఁ [1]బ్రతర్దనుని భోజపురనాథునకు శిబిం గనిన యక్కన్యకఁ గొని వెండియు వసుంధరం దిరుగుచుండ గరుత్మంతుండు గ్రిమ్మటి వచ్చి యమ్మునితో నీ వింక జాలిం బడ వలవ దొక్కకారణంబున నీరాజులు మువ్వురకు నివ్వాజులు గలిగె నింతియ కాని యొండెడ నీచందం బున మొత్తంబులై దొరక నేర వియ్యాఁబూఁబు గుఱ్ఱంబులను గురువు నకు సమర్పింపు [2]మొక్కటి నెప్పేద విను మని యిట్లనియె.

319 క. ఈమువ్వుర లెఱఁగునఁ దగ
నామునియుం గొడుకుఁ బడయునట్లుగ నిమ్మో
కోమలిని గొఱంతకు వి
శ్వామిత్రుని కెట్టులైన సంపార్థనతోన్.

320 వ. అని తానునుఁ దోడు సని [1]యత్తపస్విపాలికిం బోయి యత్తెఱం గెఱింగించి గాలవుం గానిపించి యీతండు బాలుండు నీవు దయాళుండ వితనిం గృతార్థుం జేయవలయు నని పార్థించి పఱిరా జక్కార్యంబు [2]చక్కంజేసి పోయిన.

---

317 1. కాశీవరుండు — ఎ.ఒ ఖ.గ.త.య.ల ; కాశీశ్వరుండు — అ.మ.సం.సూ ; దివో దాసుఁడు కాశీశ్వరుడు, ఔశీనరుఁడు భోజ నగరాధీశ్వరుఁడు.

318 1. బ్రతర్దనుని — అ.ఆ.ఇ.ఒ.క.ఖ.డ.ర.వ ; బ్రవర్దనుని — ల.వా. కొన్ని ప్రతులు. మూలము నందు "బ్రతర్ద నుడనియే కలదు. "మాధవీజనయామాస పుత్రమేకం ప్రతర్దనమ్". చిత్రశాలా పఠితి. 5-117-18. 2. మొక్క తెఱంగు — వ.స.

320 1. యత్తపస్వి కత్తెరంగెఱింగించి — వ. కొన్ని పఠితులు. 2. చక్కంబెట్టి-ఆ.డ.

321 క. మునివరుఁ డప్పటకుఁ డనియెడు
తనయుఁ బడసి శిష్యునకు సుదతి నొప్పించెన్
వనితయుఁ దపంబు సేయం
జనియెను గాలవున కిట్టి [1]చరితము గలిగెఁ.

322 వ. కావున నెట్టివారికి నిర్బంధము దగదు [1]దుర్మానంబు దుర్దశ నాపాదించు నయ్యయాతి దుర్మానంబునం గాదె పుణ్యలోక పరిభ్రష్టుండై మాధవీ పుత్రులగు నన్నలువురు దౌహిత్రుల కతంబున నూర్ధ్వగతిం గనియె నట్లగుటం జేసి.

323 క. నిర్బంధ దుర్మానము
దుర్బుద్ధికిఁ గాక తగునె దుర్యోధన నీ
[1]మార్బలమె పాండవులకుఁ
దౌర్బల్యము వాపు శుభము దలఁకొను సంధిఁ.

324 వ. కృష్ణునిమాట విని నీ విక్కారవాన్వయంబు రక్షింపు మనియె నివ్విధంబున నమ్మువ్వురు మునీంద్రులు సెప్పినహితోపదేశంబుల దెస ననాదరంబు సేసి గాంధారేయుండు రాధేయుం గనుంగొని చే యప్పళించి నవ్వి వీరలింత వెట్టు లగుదురే యని పలికి వారల నవలోకించి.

—: దుర్యోధనుఁడు నారదాదిమునుల మాటలు వినక విరాకరించుట :—

సం. 5—122-1.

325 క. మునులార నన్ను విధి యే
మని మును పుట్టించె [1]నట్టు లయ్యెడుఁ గా కీ
వినఁ జవి గాని పలుకులకుఁ
బని గలదే [2]యుడుగుఁ డింక బహుభాషణముల్.

---

321 1. చందము – కొన్ని ప్రతులు.

322 1. దుర్మానంబున దుర్దశ వాటిల్లు – కొన్ని ప్రతులు.

323 1. దోర్బల – వ.వీ.శ.శర.ష. కొన్ని ప్రతులు; (నీ)దోర్బలమె పాండవేయుల దౌర్బల్యము వాయు – ఆ.ఒ.డ.ణ.శ.ష. (కాని అన్వయము కుదురుట లేదు).

325 1. నట్ల యయ్యెడు – కొన్ని ప్రతులు. 2. మానుడింక – ఊ.ఎ.య.

326 వ. అనిన విని ధృతరాష్ట్రుం డమ్మహామునులతో నిట్లనియె.

327 తే. మీరు నెప్పినబుద్ధులు [1]గారవమునఁ
జేయఁగాంచినఁ బుణ్యంబు సేయ నెట్లు
నాముఖంబునఁ గార్యంబు నడవ దేమి
సేయువాఁడ నొం డెద్దియుఁ జెప్పలేదు.

328 క. అని యతఁడు శౌరితో ని, ట్లను నిహముం బరముఁ గలుగు నట్టివిధము నీ
వనఘూ చెప్పితి నాకుం, [1]జనవేదియు లేదు దీని సమ్మతి నడపఁ.

329 ఆ. మందబుద్ధి నాదు నందనుఁ డీవు[1]పో
రాని చుట్టమవు మహాను భావుఁ
డవు [2]దయార్ద్ర చిత్తుఁడవు వీనిఁ దేర్పవే
యనఁనయించి యెట్టులైనఁ గృష్ణ.

330 క. అనిన ముకుందుఁడు దుర్యో
ధనుతో నిట్లనియె విమలతర వంశమునన్
జనియించి తెల్ల గుణముల
ననూనుఁడవు నీకు నీదురాగ్రహ [1]మేలా.

331 చ. తులువలు గాక యిట్టిదొర దుర్ణయవృత్తికిఁ [1]జొచ్చు నయ్య పు
త్రులు ననుజన్ములుం జెలులు దుష్టపథంబునఁ బోవకుండఁ జు
ట్టలుఁ దగు వారుఁ దండ్రియు నొడంబడఁ జేయుము కార్యమల్పబు
ద్ధుల వెడమాట లూఁకొనకు దోసము సేగియు వచ్చు [2]నమ్మెయిన్.

---

327 1. గారవ – పెక్కు ప్రతులు ; గౌరవ – వా. కొన్ని పఠితులు.

328 1. జనవు ననువు – వి.శ.ష.సూ ; జనవు మనవు – ఏ.చ.జ ణ.ద.ప.స.

329 1. పోగాని – ఎ. 2. దయా సముద్రుడవు – వ.

330 1. మేలా – ల.వి. కొన్ని ప్రతులు ; మగునే – వా. కొన్ని పఠితులు.

331 1. జొచ్చునయ్య – పెక్కు ప్రతులు ; జొత్తురయ్య – వా. కొన్ని ప్రతులు.
2. నెమ్మెయిన్ – కొన్ని ప్రతులు.

332 క. పాండిత్య [1]శార్యనిత్యులు
పాండు సుతులు వారిఁ గూడి బ్రదుకుట ధృతరా
ష్ట్రుండును బాహ్లికుఁడును భీ
ష్మ్రుండు గురుఁడు గోరు తెఱఁగు [2]సూవె నరేంద్రా.

333 ఆ. విను [1]మసత్య లోభమున [2]సిరి యగునె యాఁ
కొని ముసిండి దినఁ గ్రొవ్వులావుఁ
గలుగు నయ్య శకుని కర్ణ దుశ్శాసన
మంత్రితంబు గార్యతంత్ర మగునె,

334 శా. తోడం బుట్టిన భీమపార్థుల మహోదోర్దర్పముల్ [1]లాఁతులై
తో డంచుం [2]బెఱవారి దుర్బలుల నెందుం [3]జొచ్చి దైన్యంబునం
గూడం బెట్టెదు [4]నీవ పాండుసుతులం గుందింపఁగా సత్యముం
బాడిం దప్ప రొకప్పుడుం గినియ రాబంధుత్వ మేలొల్లవో.

335 ఉ. వారును మీరుఁ [1]బొంది జనవల్లభు లెల్లను భృత్యభావనం
జేర సమస్తవస్తువులుఁ జేకుఱఁగా బ్రదు కొప్పుఁ గాక నీ
కీరస మెత్తికోల్ గఱపి యిప్పుడు కార్యము దప్పఁ[2]జూచు నీ
వారలు ముట్టవచ్చిన నవశ్యము నంతకుఁ [3]జాలరుం జుమీ.

336 ఆ. వీర [1]కారు పాండవేయులఁ బోర మా
ర్కొన [2]సురాసురులకుఁ గొలఁది గాదు
గాన వారితోడి కయ్యంబునకు నిర్ణ
యింప వలదు సంధి సెంపుఁ జేయు.

---

332 1. సత్య నిత్యులు, సత్య శార్యులు, శార్య సత్వులు—అని పాఠములు. 2. సువ్వె- కొన్ని ప్రతులు.

333 1. మపథ్య లోభమున – ఔ.డ.య ; మపథ్య లాభమున, మసత్య లాభమున–అని పాఠములు ; ముసత్య లోపమున – ల. 2. నెఱియగునె – ఖ.

334 1. లాతులే, లాతియె, లాతిగా – అని పాఠములు. 2. బెడ బాపి – వ.స. 3. దెచ్చి – స. కొన్ని ప్రతులు. 4. నీవు – కొన్ని పుస్తకములు.

335 1. గూడి – ఊ.వ.స. 2. జూచి – ఉ.క.బ.వ. 3. జాలవుంజుమీ – బ.వ.

336 1. కాదు – కొన్ని ప్రతులు. 2. గసురలకైన – ణ.

337 క. ఈ యున్న రాజు లందలు
వాయు [1]సుతున కొక్క [2]యెత్తు వాఁ డలిగిన శూ
లాయుధుఁడు వడఁకు నాకౌం
తేయులతోఁ [3]బెనగు టుడుగు ధీరవిచారా.

338 క. ఒక కార్యము సెప్పెద మీ
సకల బలము నందు సవ్యసాచి కెదురుగా
నొకరుఁడు గలిగినఁ గయ్యము
నకుఁ బూనుఁడు రిత్త బహుజన క్షయ మేలా.

339 క. పెక్కండ్రు గోవులం గొని, యుక్కు మిగిలి నడవ వెనుక నుద్ధవిడిం దా
నొక్కఁడ నరుఁడే తెంచినఁ, జిక్కి సమస్తంబు నది ప్రసిద్ధము కాదే.

340 క. తోడు [1]దొన లేని యప్పటి, క్రీడి కొలఁది యట్టి దధిప కినియక వినుమేఁ
దోడై రా నెదురుట గడుఁ, గీడు వలవ [2]దుడుగ వయ్య గెలు పరిది సుమీ.

341 తే. అనుజతనుజులుఁ జెలులు వియ్యములు [1]నడుగు
మాలి పోదురు నీకుఁగా మనుజనాథ
దొరకుఁ గులనాశనుం డనుమూఱు మేలె
పాండవులతోడ నొడఁగూడి బ్రదుకవయ్య.

342 ఉ. రాజ్యముఱార మెల్ల ధృతరాష్ట్రునియంద [1]వెలుంగుచుండఁ ద
త్పూజ్య కుమార పట్టమునఁ బొల్చి చరింపఁగ నీవు [2]పాండవుల్
సజ్యతఁ దండ్రి చిత్తము ప్రసన్నతఁ బొందఁగఁ గొల్చి యున్కి సా
మ్రాజ్యముగాఁ దలంతు [3]రనురక్తమతిం దమ[4]కుఁ ధరాధిపా.

---

337 1. జునని నోర్వగలరె – స. 2. యెత్తె – న.వ.వీ. 3. బెనఁగు – పెక్కు ప్రతులు; బొడుచు – వా; పోరుటుడుగు – అ.వ.

340 1. కొనలేని – ఓ.ల.స. 2. దుడుగువయ్య – కొన్ని ప్రతులు.

341 1. నడుమ మడిసి – వీ.శ.ష; నడుపు మాసి, నడుమ మాసి, నడుపు మాలి – అని పాఠములు.

342 1. మెలంగు చుండ – ఖ. 2. బాంధవుల్ – ఉ. 3. రనురక్తి మదిన్ – ల; రనురక్తి మెయిన్ – కొన్ని ప్రతులు; రనురక్త మతిన్నెపుడున్ – వ. 4. కున్న ధాధిపా – ఘ.

343 క. కౌరవనాయక పాండు కు,మారులు [1]నీ తోడి పొత్తు మనియెద మనఁగా
శ్రీరామోఁకా లొడ్డిన, వారి [2]విధమకాదె నీవు వలదను చెల్లన్.

-: భీష్మద్రోణులు దుర్యోధనునకు హితంబు చెప్పుట :-

సం. 5–123–1.

344 చ. [1]అన విని భీష్మఁ డిట్లనియె నా ధృతరాష్ట్రు తనూజు తోడ [2]నీ
జనకుని మాట వట్టుము [3]ప్రసన్నమతిఁ మనవంశమెల్లఁ బా
వనముగ నిందు వచ్చి బుధవత్సలుఁ డీహరి [4]యిట్లు చెప్పఁగా
వినమిఁ గడుం జెడుండెరువు [5]వీరల[6]పం పొనరింపు [7]పెంపుగన్.

345 క. [1]మానక ధృతరాష్ట్రుఁడు ప్రా,ణానం గలుగంగ బంధునాశము రాజ్య
శ్రీ[2]నాశము సుద్దామయ, శోనాశముఁ జేయ నేల [3]చూచెదు చెపుమా.

346 వ. కృష్ణార్జునుల తోడి విరోధం బీబంధులోకంబునక కాదు లోకంబున
నెవ్వరికినిం జూడం బోలదు లోకంబులు రెంటికిని హానిం జేయక కూడి
[1]బ్రదుకుట మేలనినఁ దదనంతరంబ ద్రోణాచార్యుండు దుర్యోధనున
కిట్లనియె.

347 తే. పితృపితామహ గురులమై ప్రీతిఁ గోరు
చున్న [1]యట్టి మాపరమ హితోపదేశ
వాక్యములు విని దుర్జన వచనరచనఁ
గొనక బంధులతో నొడఁగూడి మనుము.

---

343 1. మీతోడ పొత్తు – కొన్ని ప్రతులు; మీతోడ కలసి - ఆ. 2. పథము – వ.

344 1. అనవుడు – ఉ.ఖ.ద.వ. 2. మీ – పెక్కు ప్రతులు. 3. ప్రసన్నతజో – జ. ద.వ. 4. మేలు సెప్పగా - వ. 5. వీరిడిరీతి సుమీ సుయోధనా - ఝు. 6. పెం పొనరింప బెంపగున్ – కొన్ని ప్రతులు. 7. పెంపగున్ – కొన్ని ప్రతులు.

345 1. మానుగ – అపం.కవి.గ.గణ.చ.ఛ.తి.మ.సం. 2. నాశన మేలనీవు సలిపెదు చెపుమా – వ.స; నాశము గలుగునేల చూచెదు చెపుమా – గణ. 3. చూచెదు చెపుమా – కొన్ని ప్రతులు.

346 1. మనుట - ఐ.

347 1. మా యట్టివారి హితోప – య వ.స.

348 ఉ. వెన్నఁడు ప్రీతిఁ జెప్పిన సవిస్తర [1]వాక్ప్రచయంబు త్రోవఁ బో
వన్న కుమార యట్లయిన నాయువు శ్రీయును [2]నీకుఁ గల్గు మా
కన్నులు సల్లగా నకట [3]గన్గొనుచుండుదు మేము నట్లు గా
కున్నను నీవ నేర్తు నిను నొండన నేరము నిండుకొల్వునన్.

349 చ. అనవుడు నాంబికేయుఁడు నిజాత్మజు దిక్కు మొగంబు చేసి యి
ట్లను హరి నాశ్రయించి భవదగ్రజుఁ బుణ్య నజాతశత్రునిం
గను మట వోయి దీన మన కార్యము [1]లన్నియు సిద్ధిఁ బొందు నీ
తనిపలు [2]కాదరింపమిఁ బదంపడి [3]పాటిలు నెల్లచేటులుఁ.

350 వ. అనియె నట్టియెడ గురుభీష్మ్ములొత్తి చెప్పం దలంచి గాంధారేయునకిట్లనిరి.

351 క. ఈకృష్ణుని సారథ్యము, నా[1]కృష్ణుని గాండివంబు [2]నై తోఁపక ము
న్నీకొలఁదిఁ జక్కఁ బడి నీ, వీకురువంశంబు గావు మిభపుర నాథా.

352 వ. అని పలికి మఱియు.

353 సీ. ధర్మపుత్రుని పద ద్వయమున కతిభక్తి [1]నెఱఁగిన నతఁడు నిన్నెత్తి గ్రుచ్చి
నిడుఁగేలఁ బెద్దయుఁ దడవుగాఁ గౌఁగిలింపఁగ భీముఁడును నీవుఁ బరమహర్ష
మునఁ జారుతర [2]వచనములు సంగతములుగాఁ బరిరంభణం బొనర్పంగనరుఁడుఁ
గవలును మ్రొక్కినఁ గరమర్థిఁ దిగిచి నీవాలింగనంబు సేయంగ నిట్లు

తే. వారు మీరును దగ బాంధవమునఁ బొదలి
యింపు దళుకొత్తఁ దామర తంపరైనఁ
జెలులుఁ జుట్టలుఁ [3]గలిసి పే రెలమిఁ బొంది
యుల్లసిల్లంగఁ గులమెంత యొప్పునొక్కొ.

---

348 1. వాక్యచయంబు – కొన్ని ప్రతులు. 2. బెంపు – వి.శ.ష. 3. కన్గొనమే(నే) మునుగందు మట్లుగా – కొన్ని ప్రతులు ; కన్గొన నేర్తుము మిమ్ము – ఓ.వ.

349 1. లెల్లను – న.వ. 2. కుద్ధరింపమి – వ. 3. చేకురు – అ.

351 1. కవ్వడి లాఘవంబునై – వ. 2. నందును గలుగన్, ప్రాకృతు లెవ్వరు గెలుతురు, శ్రీ కృష్ణుని మాట వినుట సిద్ధము సుండీ – ఓ.వ ; నైదోపక – తి ; ననినోపక – అ.ఖ.గ.న.ర.వ.వి శ.ష.

353 1. నొరగిన నతడు నిన్నొత్తి గ్రుచ్చి – వ. 2. కరములు – వ. 3. గదిసి – ఖ.జ.ఝు వ.

354 క. సమరమునకు వచ్చిన భూ
రమణు లుభయ కటకములను బ్రీమదం బెసఁగం
దమతమ పురములకుం బో
వ మహీ[1]జను లెట్టి యుత్సవముఁ బొందుదురో.

355 వ. అని వెండియు ననేక [1]విధంబులం జెప్పి యీ రెండు దెఱంగుల వారును బంచి కుడిచి సుఖంబున్న నఖిల భూప్రీజకును బ్రీమోదం బగుం గావున నట్లునేసి యందఱచేత దీవనలు వడయవయ్య నీ వనిన విని దుర్యోధనుం డప్పుండరీకాక్షు వీక్షించి యిట్లనియె.

356 క. గురుఁడును బితామహుఁడునీ, నరనాథుఁడు నెల్లప్రొద్దు ననుఁ దూఱుదు రి
ప్పరుసున నీవును దామో, దర దూఱెదు గాని తగవుఁ దలఁపవు కంచే.

357 క. వనితం బట్టిచి రరణ్యం
బున నిడుమలఁ బడితి మనుచుఁ బోటరులై చం
పను [1]జెఱుపఁ దలఁచి మాదెసఁ
[2]గనలుదు రప్పాండు సుతు లకారణమ కడున్.

358 మ. అరయం దప్పాక యింత [1]నా వలన లే దాధర్మపుత్రీండు జూ
దరి [2]వెంటం దమకించి సౌబలునిచేత భూమి గోల్పోయి ము
ష్కరుఁడై వెండియు [3]నొడ్డఁగా నతఁడు నశ్రప్రౌఢిమై గెల్చె నే
తెరువైనం దనయిచ్చ[4]తోఁబడియె నింతే కాక యేఁ బూఁటయే.

---

354 1. జన మెట్టి యుత్సవముం బొందునొకో – కొన్ని ప్రతులు.

355 1. నసేకంబులు – ల. కొన్ని ప్రతులు.

357 1. జెఱుపను మాదెసగడు – వ.స ; జెఱుపను బూనిమాదెస – వ.శ. 2. గన లెదరు – పెక్కు ప్రతులు ; గనియెదరు – వ.

358 1. మావలన – కొన్ని ప్రతులు. 2. పొంటిన్ – ల. 3. నొరగా – వ. 4. లో (తో) మెలగిరింతే కాక – ల.ష.స ; తోజనియె – వ.శ.

359 తే. మాత్స్య పాంచాల [1]పాండ్యాది మనుజ పతులఁ
గూర్చికొని [2]తార కయ్యంబు గోరి యెత్తి
విడిసి రింతియ కాక యివ్విధ[3]ము నుగ్ర
కర్మమున కేము [4]దొడఁగుట గలదె చెపుమ.

360 క. ఉక్కటి సురపతి కైనను
మ్రొక్కము నృపధర్మ మూఁది మొనతలఁ బడినన్
మిక్కిలి [1]పేరును నిట దివి
[2]నక్కజముగఁ బెంపుఁ బడయ నగుట నుపేంద్రా.

361 చ. చిఱుతఁదనంబునం దగవు చిత్తమునం దలపోయ లేక ముం
దఱి [1]యటు వోవ నిచ్చితిఁ బితామహుఁడుఁ జనకుండు నింకఁ గ్ర
చ్చఱి నిలఁ[2]బంచి చక్కగ మక్కడ నెవ్వరికేని మద్బలం
బెఱుఁగక [3]యీఁ దలంచినను నే నది యేటికి సమ్మతించెదఁ.

362 తే. తొంటి చవి గని యిప్పుడుఁ దోఁచి పాండు
సుతులు రాజ్యంబు సేయంగఁ [1]జూచినారు
నాకు నీఁ దీఱునే యింక నాఁటి చూఱ
లెక్కఁడివి ద్రోణ భీష్మ లీదిక్కు సుమ్ము.

363 ఉ. ఏమును వారుఁ బంచికొని యేలుట గల్గదు పల్కకుండు మిం
కేమియు వాఁడిసూదిమొన యించుక మోపిన యంతమాత్రయున్
భూమి యొనర్చి పాండు నృపపుత్రుల కిత్తునె యెవ్వరైన సం
గ్రామమునఁ జయంబుగొని రాజ్యము సేయుట నిశ్చయించితిఁ.

---

359 1. యావవ – ఐ.స. 2. వారు – కొన్ని ప్రతులు. 3. పుటుగ్ర కర్మ – వీ.
4. గడగుట, దొడరుట – అని పాఠములు.

360 1. ధీరము – ఖ. 2. నక్కజమగు – క.గ.న.ప.మ.ల.

361 1. నటువోవ – కొన్ని ప్రతులు. 2. నొక్కఁజేనియును చక్క సగంబును బంచి మద్బలం – గణ.ఛ. 3. యిచ్చిరేనియును – గణ.ఛ.

362 1. జూచినారు – గు.నీ.శ.ష. కొన్ని ప్రతులు ; జూచు కలుచ – ఖాకూ.వా. కొన్ని ప్రతులు ; జూచుటరయ, జూతురకట, జూచి పెలుచ, జూచు వేడ్క – అని పాఠములు.

364 తే. అనిన విని కిన్కఁ బూనిన యలఁతి నగవు
చెలువు మొగమున కొక [1]కొ్రత్త పొలు పొనర్పఁ
బుండరీకాక్షుఁ [2]డగు చెల్లఁ బోయి యప్పు
డరుణ కమలాక్షుఁ డగుచు మురాంతకుండు.

-: శ్రీకృష్ణుఁడు దుర్యోధనునితో మున్నతండు సేసిన దుర్ణయంబు సెప్పుట :-

సం. 5–126–1.

365 క. మొనతలఁ బడియెదు నీ చె,ప్పిన యట్టుల తడవు లేదు బిరుదులఁ దీ నీ
వును [1]వీరు నిలువుఁ డిదె భం,డన మెల్లియ వచ్చె నూఁటలు గనుఁ డింకన్

366 సీ. అరయంగఁ దప్పు లేదంటి నీ వలనఁ గీ డొకనాఁడు సేసియు నొక్కనాఁడు
[1]సేయవె నీజనించినయది యాదిగా నుడుగక పాండవేయులకుఁ జాల
నెగ్గు సేసితి విష మిడి [2]పెనుఁబాముల గఱపించి [3]నీరిలోఁ గట్టి త్రోచి
లక్కయిల్ గాలిచి పెక్కు భంగులఁ జంపఁ దలఁచినఁ జావక ధర్మరక్షుఁ

ఆ. జేసి నెగడి రాచసిరి నొందియున్నఁ జూ, పోప కీవు తీవ్రపాపబుద్ధిఁ
[4]గనలి జూద మొకటి కల్పించి కపటంబు, సేయ దాన నెల్ల చేటుఁ బుట్టె.

367 తే. అన్న [1]దమ్ముల [2]నెత్తంబు లాడి సతుల, తలలు వట్టి సభాస్థలంబులకు నీడ్చి.
చీర లొలిపింతురే [3]యిట్టివారి నెందుఁ, [4]దడవుమా నీవొకండవు దక్కనధిప.

368 ఉ. అప్పుడు నీవుఁ గర్ణుఁడును నాడినమాటలు గొల్వ్వలోపలం
జెప్పెడునట్టివే కులము శీలముఁ గల్గిన పుణ్యకాంత క
ట్లొప్పమి చేయు చెల్లఁ గని యున్న జనంబులు వించుసుండఁగాఁ
ద ప్పొక యింతలే దనువిధం బది నీక [1]చనున్ సుయోధనా.

---

364 1. వింతపొలు – ఉ.ఊ.ఒ.ఓ.ఝు.య.వ. 2. డును డిల్లపోయి – ల.స.

365 1. బలము నిలుడు – ల.

366 1. సేయవొకొ జనియించిన యది మొదలు నుడుగక – వ. 2. భీము బాముల-ల.
3. నీటిలో–కొన్ని ప్రతులు. 4. గనలి–వెక్కు ప్రతులు; గనమి–వా. కొన్ని ప్రతులు.

367 1. దమ్ములు – కొన్ని ప్రతులు. 2. జూదంబులాడి – ఐ. 3. యిట్టి క్రూరు
లెందు – స. 4. దగవు మానినీ వొకరుండు దక్కనధిప – వ.

368 1. చనున్ సుయోధనా – ఏ.చ.ణ; చనుంగుమారకా – వా. కొన్ని ప్రతులు.

369 తే. ఎత్తి విడిసిన వారని యెల్లతప్పుఁ
బాండవుల మీఁదఁ బెట్టిన బ్రదుకు గలదె
ద్రోణ భీష్ములుఁ దండ్రియుఁ దోడుతోడఁ
జెప్పు తగు [1]మాట [2]లేమియుఁ జెవులు సొరవు.

370 క. శాంతిం బొందుట నీకుం
గుంతీ పుత్రులకు మేలగుఁ దానిక యే
నింతయు నాడెద [1]నది నీ
కెంతయు రుచియింప కునికి యెటీఁగి యెటీఁగియున్.

371 వ. అని యిట్లు నారాయణుండు నానాప్రకారంబులం జెప్పుటకుఁ గటకటం బడి యెడు దుర్యోధనునకు దుశ్శాసనుం డిట్లని యె.

372 మ. జనకుండుఁ గురుభీష్ములుం దగినకర్జం బాప్తులై నీకుఁ బ్రీ
తి నెటిఁగించు తెఱంగు గాదు తమ బుద్ధిం బోయి సంధాన [1]మి
ట్లొనరం జేయక యున్నఁ గృష్ణునకు నిన్నొప్పించువా రింత వ
ట్టు నిజం బిచ్చట నింక నీయునికి నెట్లుం గీడు [2]వుట్టుం జుమీ.

373 ఆ. అనిన బాహ్లికాదు లగు కురువృద్ధుల, నాత్మజనకుఁ గృష్ణు నాదరింప
కతఁడు రాజసమున నప్పుడు దిగ్గన, లేచిపోయె సంచలించెఁ గొలువు.

374 తే. అతని వెనుకన కర్ణుండు ననుజగణము
శకునియును వారి [1]పొందైన జనపతులును
బోయి రమ్మోయిఁ జని యొక్క ప్రోవు గట్టి
వేఱ యంతంత నుండిరి [2]గోఱడమున.

---

369 1. బుద్ధులే - వ. 2. లింకేమి – వ.స.

370 1. నీమది కింతయు - జ.

372 1. మిం పొనరన్ - స. 2. వచ్చుంజుమీ – కొన్ని ప్రతులు.

374 1. నాఁటైన - ఇ. 2. గేరడమున – ఔ.క ; గారడమున – య.వ.శ.ష ; ప్రేరణమున - న ; గౌరవమున – శర.

375 వ. ఇట్లున్నం గనుంగొని గాంగేయుండు.

376 చ. ఇతఁ డిది యేల [1]క్రొవ్వి ధరణీశుఁడ నంచు వృథాభిమానియై
మతి సెడి లోభమోహ మద మత్సరముల్ దనుఁ [2]ద్రిప్ప ని ట్లసం
గతమునఁ బోయె పీని వెనుకం జని [3]రేమి దలంచియో మహీ
[4]పతులును వీరు గొంద [5]అతి పౌరుష మానసు లేమి [6]సేయుదున్.

377 తే. అని జనార్దనుఁ గనుఁగొని యకట కాల
[1]పక్వ మయ్యె నీ నరపతి [2]ప్రతతి యెల్ల
ననుడుఁ దగువారిదెసఁ గలయంగఁ జూచి
తగవు మెయి నిట్టు లనియె నన్న గధరుండు.

378 శా. ఈదుర్యోధనుఁ డింత గర్వి యగునే యీయున్న వారెల్ల నా
చే దైన్యంబునఁ బొందు టొప్పదని [1]చర్చింపండ యీభంగికిఁ
లేదే యొండుదెఱంగు సత్కులముఁ [2]బాలింపంగ [3]వర్జింప రా
దే దుష్టాత్మకు [4]నీచు నొక్కరునిఁ [5]బోదే భేద మీజాతి[6]కిఁ.

379 ఉ. కంసుఁడు నిట్ల తండ్రి మది గందెడు [1]చంద మొనర్చి ధర్మ వి
ధ్వంసము సేసినం గులమువారలు నా[2]కెఱిఁగింప నేను దు
ర్మాంసము గోయు వైద్యుని క్రమంబున నాతనిఁ ద్రుంచి యన్యథో
[3]త్తంసముఁ జేయనే జనకుఁ దద్విధ మొప్పదె మీరుఁ జేసిన.

---

376 1. క్రొవ్వె–కొన్ని ప్రతులు. 2. ద్రివ్వ–వ.శ. (రూపము విచారణీయము); దివ్వ – య (తిగుచు ధాతువు); దీర్ప – ఆ.డ. 3. రేది తలంచియో – కొన్ని ప్రతులు. 4. భృతులును..... అతి బీరపు మానసులు – స. 5. అతి పౌరుషమానసులు– న.ప.ర.వ.పీ; అవిచారపు మానసుల్ – ఊ.వ; అవిచారపు మానుసుల్ – ఊ.బ; అతిథారపు మానుసు – వా. కొన్ని ప్రతులు. 6. చెప్పుదున్ –ఝ.

377 1. పాకమయ్యె – పీ. 2. ప్రకరమునకు, ప్రచయమునకు, ప్రకరమెల్ల, ప్రచయమెల్ల – అని పాఠములు.

378 1. చర్చింపంగ–కొన్ని ప్రతులు. 2. వారింపంగ–కొన్ని ప్రతులు. 3. భంజింప – ల; నిర్జింపరాదే–ప.మ. 4. వీని నొక్కరుని–ల; నీకు నొక్కరుని–వ; పుత్రు నొక్కరుని–ద; 5. పొందే నీతియీ జాతికిన్ –ఊ.ఐ.క.ఖ.ఘు.జ.ర.వ.శ.స; పొందే నీచుఁడే జాతికిన్ – గ.న.బ.ల.స; బోదే వైరమీ జాతికిన్ – పీ; బోదే నీతి యీ జాతికిన్ – ష. కొన్ని ప్రతులు. 6. కిన్; వ॥ అని మఱియు గృష్ణుం డిట్లనియె–ల.స.

379 1. భంగి యొనర్చి – ల వ.శ.ష. 2. కెరుగించు – కొన్ని ప్రతులు. 3. త్తంసుని జేయనే – ఇ.ఉ.క.ఖ.జ.ద.

380 ఆ. [1]అంత తోడ నెల్ల యాపదలును [2]తీఱు
వంశ మధిక గౌర[3]వంబు నొందుఁ
గూడి మనుట గలుగుఁ గురుపాండవులకు ని
త్తెఱఁగు [4]సూడ మీకు నుఱవకాదె.

381 వ. అనిన విని ధృతరాష్ట్రుం [1]డదరిపడి విదురున కిట్లనియె.

382 ఆ. బుద్ధిమంతురాలు పొందుగఁ బలుకంగ
నేర్చు వచ్చి కొడుకుఁ దేర్చిపోవుఁ
గాన వేగ నీవు గాంధారిఁ దోడితె
మ్మనుడు నరిగి [2]యతఁడు నట్ల చేసె.

383 వ. అద్దేవియు.

384 క. చనుదెంచి యుచిత పీఠం,బున నున్నం గురువిభుండు పొలఁతుకతో ని
ట్లను నీతనూభవుఁడు దు,ర్వినయంబునఁ జనియె నిట్టి వెంగలి గలఁడే.

385 క. నీవైనఁ జెప్పి శాంతుం, గావింపఁగ [1]నోపుదేనిఁ గౌరవకుల మీ
గోవిందు శాసనము సం,భావింపం గాంచి చెడక బ్రదుకుం జుమ్మీ.

386 తే. అనుడు నీపుత్రుఁ డవినీతుఁ డగుట యెఱిఁగి
యెఱిఁగి వానివశంబున నేల పోయె
దీవు పాండవులకు నేమి యిచ్చి తేని
నడ్డపడ నెవ్వరికి వచ్చు నధిప చెపుమ.

---

380 1. అతని తోడ — ఊ.న.వ ; అంతతో నెల్ల యాపదలపుడు దీరు - వ. 2. మాని-ఏ. 3. వమున బొందు — కొన్ని ప్రతులు. 4. మీకుజూడ తెరువుగాదె — అ ; మీకు జూడ నిరవుకాదె — వ. కొన్ని ప్రతులు ; మనకు జూడ నిరవుకాదె — ల.వ.

381 1. డుదరిపడి — క.జ.డ.భాకూ.వ.

382 1. నీవు పోయి — కొన్ని ప్రతులు. 2. విదురుడట్ల — కొన్ని ప్రతులు.

385 1. నోపితేని, జాలితేని — అని పాఠములు.

387 క. అని గాంధారి పతియుఁ దా, నును విదురుం బనిచె నందనుం బిలువ నతం
డును మొగము జేవుఱింపఁగఁ, జనుదెంచెను [1]సభకు విదుర సంప్రార్థితుఁడై.

388 వ. మున్ను దనతోడం [1]జనినవార లందఱు నచ్చోటన నిలువ నిట్లు వచ్చి
సుయోధనుండు నిజాసనాసీనుండై యున్నఁ జూచి తల్లి చిత్తంబున
గర్హించుచు నతనికి ధర్మంబును నీతియును జుట్టఱికంబును బ్రదుకుఁదెరు
వును నిజశక్తియు [2]సహాయంబుగొలఁదియుఁ గులజన చిత్తప్రకారంబును
బాండుపుత్రుల బలపరాక్ర మంబు[3]లుఁ దెలియునట్లుగాఁ దెఱంగుపడం
జెప్పి బుజ్జగించియుం గినిసియు ననేకవిధంబుల [4]నాడిన నమ్మాటలదెస
ననాదరంబు సేసి యుద్ధతిం గ్రమ్మఱం జని యతండు కర్ణాదులం గలసి
వారునుం దానును దుర్మంత్రంబునకుం జొచ్చి.

–: దుర్యోధనాదులు శ్రీకృష్ణునిం బట్టికొని చెఱం బెట్టఁ దలంచుట :–

సం. 5–128–1.

389 క. హరితలఁ [1]పొప్పదు భీష్ముని, గురునిం గూర్చికొని మనలఁ గ్రొవ్వఱఁ బట్టం
గర మత్సహింపుచున్నాఁ, డరయ నతని వచనరచన నంతయుఁ దెలిసెన్.

390 క. మును దాఁ గంసునిఁ బరిమా,ర్చిన చందము వారికెల్లఁ జెప్పెడుఁ [1]దనకుం
మును మనము గడఁగి [2]వెసఁ బ,ట్టినఁ గార్యంబగుఁ జలంబు డింపకుఁ డింకన్.

391 తే. పట్టి యీతనిఁ జెఱఁ బెట్టి పాండవులకు
[1]దిగులు వుట్టింప మంతటఁ [2]దెగక యెత్తి
వచ్చి సేనియు నిర్జింపవచ్చుఁ గోఱ
లెల్లఁ బుచ్చిన నురగంబు లేమి సేయు.

---

387 1. మగుడ – ఐ.ట.చ.వ.స.

388 1. జను దెంచిన రాజులు – కొన్ని ప్రతులు. 2. నాయంబు – వ. 3. లుమాధవు మాహాత్మ్యంబును – ఆ.డ.ణ. 4. నాడిన మాటల దెస – పెక్కు ప్రతులు.

389 1. పొమ్మెడు – స.

390 1. తెరగున్ – ఓ.వ. 2. తను బట్టిన – కొన్ని ప్రతులు ; లేపట్టిన – శ.ష.

391 1. బుగులు పుట్టింప – వ. 2. దెరల కెత్తి – గ.

392 వ. అని [1]విచారించె నట్లు [2]దుష్కార్యాలోచనంబు సేసి దుర్యోధన దుశ్శాసన శకుని కర్ణులగు దుష్టచతుష్టయంబు మొదలుగాఁ గలయవినీతులు దై తేయ మర్దను మర్దింప నిశ్చయించి రయ్యవసరంబున.

393 చ. అడఁకువ [1]లేమి నల్క యురియాడుట నొండొరుఁ [2]గూడకుండుట బుడిబుడి మాటలాడుటను బోవుచు [3]వచ్చుచు గ్రందు గ్రమ్మలం బడుటను దెల్లమైన మును పన్నుగఁ దాఁ బరికించి యున్క న ప్పుడు హరిఁ బట్టు [4]సంకులము వుట్టుట సాత్యకి నిశ్చయించుచున్.

394 తే. [1]బఱటి కొనిపోయి కృత [2]వర్మఁ బన్నఁ బనిచె
నీవు బలమును వాకిఁట నిలువు మేను
లోపలికి నెల్ల [3]జాలుదుఁ బాపబుద్ధు
లన్న దెసఁ దప్పి రని [4]నిర్భయమునఁ జెప్పె.

395 వ. ఇట్లు పరమాప్తుండగు హార్దిక్య నటవుచ్చి సాత్యకి సత్వరంబుగాఁ జను దెంచి జనార్దనునకు [1]నత్తెఱంగెల్ల నెఱింగించి తదనుమతిం గౌరవేశ్వర బాహ్లీక గురు భీష్మవిదురులతో నిట్లనియె.

396 మ. అదె కౌరవ్య [1]లక్ష్మ దుర్జనత సేయం బూని పైఁ బాఱ జూ
చెద రమ్మీ దమచేతఁ దీఱునె జయశ్రీకాంతు దైత్యాంతకుం
బొదువం దారు దలంచు నెల్ల ననలంబుం జీర బంధింపఁగా
మది నూహించిన యట్ల కాక తమ దుర్మంత్రంబులం [2]బోవునే.

---

392 1. నిశ్చయించి రిట్లు—కొన్ని ప్రతులు. 2. దుష్ట కార్యాలోచన – కొన్ని ప్రతులు.

393 1. లేకయున్క – శ.ష; లేమియున్క – ఖ.న.ప; లేనియున్క – ల; లేమి నుల్క – అ; లేక యల్క నురియాడుట – వ. 2. గూడి కొంకుటల్ – ఓ.వ; గూడ కుండుటల్ – కొన్ని ప్రతులు. 3. వచ్చుచు నుండి క్రమ్మలన్ – ల.వ; వచ్చు క్రమంబు గ్రమ్మలన్ – ఓ.వ. 4. సంకటము – ఖ.గ.న.ర.వ.

394 1. బరపి కొనిపోయి – ఎ.ఐ.య.వ; బరటు కొనిపోయి – జ.ర.ష. 2. వర్మఁ బనిచె నీవు, బలములును గూడి వాకిట నిలువు మేను – స; వర్మ బన్న బర(అ)చె–వ. 3. జాలెద – పెక్కు ప్రతులు. 4. నిశ్చయమున(గ) – కొన్ని ప్రతులు; నిర్భయాత్ముడగుచు – వ.

395 1. నక్కార్యం బల్లన – ల.స.

396 1. లక్ష్మి – శ.ష. పెక్కు ప్రతులు. 2. దీరునే – ఙ.

397 వ. అనిన విదురుం డదరిపడి వై చిత్రవీర్యున కిట్లనియె.

398 ఉ. భూవర నీ తనూభవులు పుణ్య నగణ్యపరాక్రమ హరిం
గేవలమర్త్యఁగాఁ దలఁచి [1]కిట్టినఁ [2]బట్టినఁ దారు మంటపై
వావిరిఁ గ్రమ్మి నాశలభ వర్గము చాడ్పున [3]క్రమంది పోరె కా
లావధి యయ్యెఁ గావలయు నక్కట వారికి వారివారికిఁ.

399 వ. [1]అనుటయు గోవిందుం డందఱు విన నంబికానందనున కిట్లనియె.

400 ఉ. రోషము నాపయిం గలిగి క్రూరతఁ [1]గౌరవు లింత సేఁత సం
తోషము నీవు ప్రాభవముతోఁ దగ నాకు ననుజ్ఞ యిమ్ము నీ
ర్దోషత సేను నోపుగతి దోర్బల [2]దుర్జయు లైనవారి వి
ద్వేషముఁ జక్కఁ బెట్టి జగతీవర [3]యింతకుఁ బోయి వచ్చెదన్.

401 క. [1]అనుడు ససంభ్రమముగ న
జ్జనపతి దుశ్శాసనాది సకల పరిజనం
బును నా దుర్జనునిం దో
డ్కొని [2]రమ్మని విదురుఁ [3]బనుచుడుం జని యతఁడున్.

402 వ. సపరివారంబుగా దుర్యోధనుం దోడ్తెచ్చినం జూచి యతనికి ధృతరాష్ట్రుం డిట్లనియె.

---

398 1. కీడ్వడ బట్టిన – ఏ.ణ ; కీడున బట్టిన – ఏ.వ. 2. వారు చెలంగు మంటపై – వ. 3. క్రమ్గిపోరె – చ.జ.ణ.ద ; మండిపోరె – బ.య.వ.

399 1. ఈ వచనమునకు ముందు 'ఉ' ప్రతిలో నీ క్రింది పద్య మధికముగా కలదు. కాని యీ పద్య మథర్వణ భారతము లోనిదని చెప్పబడు చున్నది.

శా॥ కృష్ణా తంతునిబద్ధ బద్ధులగు రాధేయాదుల నృచ్చి శ్రీ
కృష్ణుం గేవల మర్త్యగా దలచి మర్దింపంగ నుత్సాహ వ
ర్ధిష్ణుండయ్యె సుయోధనుం డకట ధాత్రీనాథ వూహింపుమా
వుష్ణిషంబున గట్టవచ్చునె మదవ్యాధోగ్ర కుండాలమున్.

400 1. మూర్ఖులకింత – స. 2. దుర్బలులైన – బ.వ. 3. యింతట బోయి వచ్చెదన్ – వ.స ; యంతక పోయి – వా ; యింతకు బోయి – కొన్ని ప్రతులు.

401 1. అనవిని సంభ్రమమును – ఒ.వ.స. 2. రండని – ఆ.ఐ.ఒ. 3. బుచ్చుడుం జని – ఆ.ఊ.న.బ ; బంచుటంజని – ల.

403 చ. అలవి యెఱుంగ కిట్లు దనుజారికిఁ గీ డొనరింప నీవు నీ
తులువలు [1]నుత్సహించితిరి దుర్మతులార సమీరు మీకుఁ [2]జే
నలవడఁ బట్ట వచ్చునె మహోద్రిఁ గదల్పఁగఁ బోలునే దవా
నలుఁ జమరంగ శక్యమె వినాశముఁ [3]బొందెద రేమి సేయుదుఁ.

404 ఆ. అనిన విదురుఁ డిట్టులను సుయోధనుతోడ,బాలకేళిఁ దొడఁగి లీలఁ గృష్ణుఁ
డెచట నెచట నెవ్వ రెవ్వరి నేమేమి, సేసె వినవె యేల చెడియె దిట్లు.

405 వ. అనియె నట్టియెడఁ గట్టెదుర నున్న యక్కురుపతి కుమారుం జక్కం
జూచి యే నొక్కరుండన యని తలంచియె దుర్మదంబునం బొదివి పట్ట
నుత్సాహంబు సేసి తనుచు దరహాసంబుసేయువాసుదేవుని ఫాల ప్రదే
శంబున బ్రహ్మయు వక్షంబున విరూపాక్షుండును వదనంబున వహ్నియుఁ
బార్శ్వంబుల నింద్ర యమ వరుణ కుబేరులు నాదిత్య మరు[1]ద్విశ్వేదేవాశ్వి
నులు నుద్భవించిరి హలగాండీవ మండిత బాహులగు బలదేవార్జునులు సవ్య
దక్షిణ భుజంబులను నిజాయుధ హస్తు లగు యుధిష్ఠిర భీమ నకుల సహదే
వులు వీఁపునను వివిధ పరిహరణ పాణులగు యదు వృష్ణి భోజాంధక వీరు
లూరులను బ్రభవించిరి జనిత నానాహస్త విన్యస్తంబులయి శంఖచక్ర గదా
ఖడ్గశక్తిశార్ఙ్గపరిముఖ నిఖిల సాధనంబులు వెలిం గె నేత్రిశోణితనాసావివరం
బుల సధూమధూమకేతుజ్వాలాజాలంబులు [2]నిగిడె రోమకూపకలాపంబులం
దరణి కిరణనిభపరిభలు వెడలె నిట్లు దుర్నిరీక్ష్యం బగు నత్తేజోరూపంబుఁ
గనుంగొనం గొలఁది గాక సకల జనంబులు నయనంబులు మొగిడ్చి యద్భుత
భయా[3]నకరసంబుల జొత్తిల్లు చిత్తంబులతో[4]డం గదలకుండ నప్పుండరీకా
క్షుండు నారదాది మహామునులవలనను భీష్మవిదుర దోణ సంజయుల
[5]యందును గరుణాతరంగితం బగు కటాక్ష వీక్షణం బొలయ వారలకు దివ్య
దృష్టి యొసంగిన నాపుణ్యపురుషులు సాందానందంబునం దేలుచుండి
రయ్యవసరంబున.

---

403 1. నిశ్చయించితిరి – ఖ.వ. 2. జేనలవడ – పెక్కు ప్రతులు; జోఁకలవడి – వా. 3. బొందితిరేమి సెప్పుదున్ – కొన్ని ప్రతులు.

405 1. ద్విశ్వదే వాశ్వి – కొన్ని ప్రతులు. 2. నిగుడి(డె) – కొన్ని ప్రతులు. 3. నకంబులం – కొన్ని ప్రతులు. 4. దలంకుచుండి రప్పుడు – ఆ.ట; గనుం గొను చుండిరి – ఓ.వ. 5. వలనను – త.వ.వీ.

406 తే. దేవదుందుభి[1]వాద్యితంబు దివిరేఁ గల్ప, వృతపుష్ప [2]ధారామయవృష్టి గురిసె
సిద్ధ సాధ్య విద్యాధర శ్రేణి భక్తి, నిచ్చు జయజయ శబ్దంబు లెసఁగెఁ జదల.

407 వ. అప్పుడు ధృతరాష్ట్రుం డమ్మహాసంకులంబు విష్ణుని [1]దివ్య విజృంభణంబు గావలయు నని యూహించి.

408 క. కరుణింపుము [1]సంస్మృతభయ, హరణ ధురీణా సహింపు మ[2]జ్ఞానంబుఁ
శరణంబు వేఁడెద భవ, చ్చరణంబులు గనుఁగొనం బ్రసాదింపఁ గదే.

409 చ. అనుడు దయార్ద్ర చిత్తుఁడగు నప్పరమేశ్వరుఁ డిచ్చె దృష్టి య
జ్ఞ నపతి కద్భుతం బడర సమ్మదపూరము గ్రమ్మ నాతఁడుం
గనుఁగొని భక్తి మ్రొక్కి నినుఁ గంటిఁ గృతార్థుఁడ నైతి నింక నొ
ల్ల [1]నొరులఁ జూడ లోచనములం బురుషోత్తమ సంహరింపవే.

410 క. అనినపలుకులకు నచ్చటి, జనులెల్ల [1]నృపాలు సితవిశాలాతుఁ గనుం
గొనుచుండి రపుడు దమనె,మ్మనమ్మ లాశ్చర్య [2]రసనిమగ్నంబులు గాన్.

411 వ. తదనంతరంబ దామోదరుండు ధృతరాష్ట్ర నభిమతం [1]బొడఁగూడ నతని కన్న లెప్పటియట్ల కావించి నిజ[2]విశ్వరూప ప్రపంచంబు నుపసంహరించి మునీంద్రుల నామంత్రణంబు సేయ నమ్మహాత్మ లంతర్ధానంబు సేసిరి దానును సముత్థానంబు సేసి యంతకు మున్న సన్నిహితులై యున్న [3]కృతవర్మ కరంబును సాత్యకి హస్తంబును నవలంబించి యూరక వెడలె నని చెప్పిన.

---

406 1. ధ్వానంబు, ధ్వనులును – అని పాఠములు. 2. దామంబుల వృష్టి – ఓ.వ.

407 1. విశ్వరూప – ఈ.ఖ.ర.వీ.శ.ష ; విశ్వరూప దివ్య – ల.స ; నిరామయ విశ్వ రూప – గ.న.వ.స.

408 1. సంసృతి భయ – ఓ. 2. జ్ఞానమునీ – ఇ.గ.న.శ.ష.

409 1. నరుల జూడ – అ.ఐ.ఒ ; నునొరుజూడ – త.ల.శ.

410 1. గృపా విశాలు జలజదళాతుం – ఓ.త.ప.శ ; నృపాలు సిత విశాల దళాతున్ – క.య. ఇచ్చట మూలమునందు రాజులెల్ల (జనులెల్ల) ధృతరాష్ట్రునే అద్భుతముతో చూచిరని కలదు. "తదద్భుతం మహారాజ ధృతరాష్ట్ర శ్చచక్షుషి లబ్ధవాన్ వాసుదేవాచ్చ విశ్వరూప దిదృక్షయా"॥ లబ్ధ చక్షుష మాసీనం ధృతరాష్ట్రం నరాధిపాఃవిస్మితాబ్భిషిభిస్సార్థం తుష్టువుర్మధు సూదనమ్ ॥. చిత్రశాలా ప్రతి. ఉద్యోగ. పుట. 217. 2. మాన మగ్నంబులుగాన్ – అ.ఒ.స.

411 1. బొనరించి తోడన యతని కన్నులు-ల. 2. విశ్వ పరిభావంబు-ఖ ; విశ్వరూప ప్రభావంబు-గ. 3. కృతవర్మ సాత్యకుల కరంబు (హస్తంబు) లవలంబించి – అ.ఔ.త.

412 ఆ. ఇవ్విధమునఁ గృష్ణుఁ డేఁగిన [1]పిదపటి
కథ వినంగ నాకుఁ గౌతుకంబు
మనము నిండి గడలు కొనుచున్న యది వివ
రించి చెప్పు మునివరేణ్య[2] యనుఁడు.

413 ఉ. భక్త [1]మనఃప్రమోదకర పాదసరోజవికాస చేతనా
[2]శక్తిమయప్రభావ మునిసంస్తుత సాత్యవతేయ భారతీ
పోక్త [3]నిగూఢ సంప్రకట [4]భూమసమాశ్రయ వత్సలత్వసు
వ్యక్త [5]కృపాభిరామ [6]గుణవర్జన నిష్కల [7]నిత్య [8]పుష్కలా.

414 క. అవ్యయ [1]నిర్మల విభవా, [2]దివ్యప్రభవా సుఖైకదీప్తానుభవా
[3]నవ్యత్వనిత్య యతిసం, సేవ్య సుసాంగత్య లోకజీవనకృత్యా.

415 మాలిని. రవి [1]శశిమయ నేత్రా ప్రస్ఫురత్కాంతి హృద్యా
నవ[2]జరఠవికారన్యాస లీలానవద్యా
వివృతనిగమశాఖా [3]విశ్రుతాగ్రైకవేద్యా
వివిధ [4]నియతచర్యా [5]విత్తచిత్తప్రసాద్యా.

---

412 1. పిమ్మట – అ.ఒ.య.వ.స. 2. యిపుడు – వ.స ; యనిన – ఘు.

413 1. జన ప్రమోద – ఐ.ఓ.వ.స. 2. సక్తమయ ప్రభావ – కొన్ని తాళపత్ర ప్రతులు. 3. నిరూఢ – అ.ఏ.ఐ.ఒ.గ.చ.ఝు.ణ.త.ప.బ.మ.య.వ. 4. భూరి – ఊ.ఘు.ర.ల.స ; భూమి – ఆ.డ. 5. గుణాభి రామ – ఒ.ఔ.జ.ఝు.ద.వ. 6. సుగుణాలయ నిష్కల – ఓ.వ ; గుణవర్జిత – ఐ.మ ; గుణవర్ధన – ష. 7. పుణ్య పుష్కలా – గ.ర. 8. పుష్కరా – ఝు.త.

414 1. నిర్మల భావా। సువ్యక్త సుఖైక దీపసుఖ దానుభవా – స. 2. భవ్యత్వ నిరూఢ భావ భావాతీతా – వ. 3. అవ్యక్త నిత్య – అ.త.న ; సువ్యక్త నిత్య – కొన్ని ప్రతులు ; సవ్యత్వ నిత్య – ఐ.ప.వ.

415 1. శిఖి – వ. హరిహరనాథుని త్రినేత్రునిగా భావించుట విశేషము. 2. జటిల, జలద – అని పాఠములు ; వదన వికాస – వీ ; జరఠ వికాసా – కొన్ని ప్రతులు; జరఠ వికారా – కొన్ని ప్రతులు. 3. విశ్రుతాంగైక వేద్యా – కొన్ని ప్రతులు; విస్తృతాద్రైక వేద్యా – ల. 4. నిగమ – ఏ.ఓ.ఝు.ణ.త.న.ప.వ ; నియమ – ఆ. ఊ.ఔ.క.గ.ఘు.జ.ద.బ.మ.య.ల.స. 5. వృత్త – ర.ల.స. కొన్ని ప్రతులు.

గద్యము

ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర
బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతంబయిన
శ్రీ మహాభారతంబున నుద్యోగ పర్వంబునందుఁ
ధృతి యా శ్వా స ము.

→∞←

శ్రీమదాంధ్ర మహాభారతము

ఉద్యోగపర్వము – చతుర్థాశ్వాసము

1 క. శ్రీమత్తులసీ [1]పల్లవ
దామచ్ఛవిలబ్ధమరకత [2]ప్రతిమత్వో
ద్దామప్రభాస్థిమాలా
[3]శ్యామాయిత విపులవక్ష హరిహరనాథా.

–: కృష్ణుండు గుంతియింటికిం జని యాయమతో మాటలాడుట :–

సం. 5–129–20.

2 వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియెఁ గృష్ణుం డత్తెఱంగున వెడలిన విస్మితయై గాంధారి యభ్యంతరమందిరంబున కరుగం గౌరవు లెల్లను బంధుమిత్ర సహాయ సహితంబుగాఁ దనతోడన వెడల మొగంబు గంటు వెట్టికొని కక్ష్యాంతరంబులు [1]గడచినప్పుడు [2]దారుకుండు [3]తేరినొగ లపై నుండి పొడసూపి కేలుమొగిడ్చి ఫాలభాగంబునం గదియించినం దత్పథదేశంబున [4]నిలిచి వారలదెస [5]మరలి చూచి మీ రింక నిలువుం డని పలి కిన నాంబికేయుండు పుండరీకాక్షుం జేరి నిజతనూజుల నుపలక్షించి.

3 ఉ. వీరును బాండుపుత్రులును [1]వేరము దక్కి పొసంగి మన్కికై
[2]పోరిత మాడి యే నటులు బుద్ధులు సెప్పిన[3]భంగియుం గులా
చారము నిర్వహింపఁ బలుచందములం దగ దుఃఖపాటు నీ
కారవ జాతికిం దెలిసెఁ గాదె గదాధర నీదు సన్నిధిన్.

---

1 1. వల్లభ – ఆ.ఇ.త.ల.స. 2. ప్రతిమ ప్రోద్దామ – అ.ఉ.బ.వీ.శ.ష; ప్రతిమా ప్రోద్దామ - వ; ప్రవిముక్తాదామ – ఘ.ర. 3. శ్యామాయత - పెక్కు ప్రతులు.

2 1. గడచిన యప్పుడు – పెక్కు పఠితులు. 2. వారకుడు – కొన్ని పఠితులు. మూలమునందు దారుక "అనియే కలదు." "ప్రత్య దృశ్యత దారుకః" చిత్రశాలా పఠితి. ఉద్యోగ. పుట. 217. 3. తేరాయితంబు చేసికొని యుండి - త. 4. నున్న వారల - ల. 5. గనుంగొని – డ.మ.వ.

3 1. ద్వేషము-ఇ; వీరము–ఉ.ఐ.ణ.బ.శ. 2. పోరితమాటి–సూ. 3. యట్లునుం-ఇ.

4 వ. అని వెండియు.

5 తే. నీకు శుద్ధుండ నగుట[1]య నిఖల బంధు
మిత్ర గురుజన కోటికి [2]ధాత్రి కెల్ల
నంబుజాక్షు నిర్దోషుండ నగుట గాన
నా [3]తెఱంగు నీ వెఱుఁగుట నాకుఁ జాలు.

6 వ. అనిన విని యచ్యుతుండు బాహ్లీక భీష్మద్రోణ కృప ప్రముఖ నిఖల విశిష్ట జనంబుల నాలోకించి.

7 తే. ఇప్పు డీసభఁ బుట్టిన యింతవట్టు
మీకుఁ దెల్లంబు గాదె [1]యీ మేదినీవి
భుండు [2]దానేమిటికిని ముఖ్యుండఁ గాను
దప్పు [3]దనదెస లే దని చెప్పి విడిచె.

8 వ. కావున నాకు నియ్యెడం దడయం బని లేదు పోయి వచ్చెద ధర్మపుత్రునకు నింత వృత్తాంతం బెఱిఁగింప వలయు నని పలికి వారల నామంత్రణంబు సేసినవాఁడై రథారోహణంబు సేసి ధృతరాష్ట్రుండును నచటి జనంబులును వెనుకం జనఁ జని కుంతీగృహద్వారంబున నరదంబు డిగ్గి.

9 క. వారందఱుఁ దనతోడన
గారవమున [1]నరుగుదేరఁగాఁ [2]జొచ్చి మహో
దారుఁడు గుంతీచరణాం
భోరుహముల [3]కెఱఁగి వినయ భూషణుఁ డగుచున్.

10 క. కౌరపసభఁ దా నాడిన, గౌరవ వాక్యములు గార్య ఖడ్గ క్రమ వా
క్ప్రారములు సుయోధను [1]దు, ప్రారంభము నల్పవచన పద్ధతిఁ జెప్పెన్.

---

5 1. యు – కొన్ని ప్రతులు. 2. మెచ్చు తెరగు – మ. 3. తెరంగీ వెరుంగట– కొన్ని ప్రతులు.

7 1. యిమ్మేదినీ – కొన్ని ప్రతులు. 2. నేనేమిటికిని – వ.స. 3. తనమీద – కొన్ని ప్రతులు ; నామీద – ల.స.

9 1. నేగు దేర – డ.ల. 2. గాంచి – య.ల. 3. కొరగి – ఖ.న.ప.వ.

10 1. దుష్టారంభము నల్ప వచన గతితోఁ జెప్పెన్ – వ.స. (యతి తప్పినది).

11 వ. ఇట్లు ధృతరాష్ట్రు కొలువునం బుట్టినవి శేషంబులు పాండురాజ మహిపి
కెటిం గించి మాధవుండు మటియును.

12 తే. కురుకుమారులు దమయంతఁ గుడిచి క్రొవ్వి
మీఁ దెఱుంగ[1]రు మా కేమి మేలకాక
నాలుకలు గ్రోయు నర్జునానలము [2]దగిన
యెర గొనం గని [3]సంతృప్తి యెసక మెసఁగు.

13 వ. పాండుకుమారులపాలికిం బోయి వచ్చెద వారికిం దగినబుద్ధు లాన తిమ్మనిన
నద్దేవి విక్రమోప [1]జీవులయిన ముచుకుందుండును సృంజయుండును నను
[2]తొంటి నరపతుల [3]చరిత్రంబులు నెప్పి యుధిష్ఠిరుండు వీరిని విసర్జించుక
యని పలికి యెల్లవారును వినుచుండ వెండియు నిట్లనియె.

14 ఉ. రాజుల [1]కెందు నారయఁ బరాక్రమ జీవన వృత్తి దక్క నొం
డోజ నిషిద్ధ మంత్రు[2]మును లుత్తమసత్త్వులు వంశ పూజ్యులై
పూజితభంగిఁ జేయుదురు బుద్ధివిహీనులు వానిఁ దక్కి నీ
వే జపుఁ గూటి కియ్యకొని దీనతఁ బొందుదు రంబుజేక్షణా.

15 క నీ వియ్యంబులు సంధియ, కావిం[1]పం బడిరి వీరిఁ గలయుట కష్టం
బా వెరవు దప్పుట[2]య మే, లై వచ్చెం బొమ్ము విడువు మనుమానంబున్

16 మ. నిజవంశోచిత [1]విరవృత్తమున కున్మేషంబుగా నాకపి
ధ్వజుఁ డుత్సాహము సేయ కున్న నకటా దైన్యంబు వాటిల్లదే
భుజదర్పో[2]ద్ధతుఁడైన భీమునకు నీ పొం దొప్పునే నీవు స
ర్వ జగన్మాన్యుఁడ విందు రాఁ దగునె దైవం బిట్లు [3]దప్పించునే.

---

12 1. రునట్లైన - స. 2. దటిసియెర - సూ; దగిలి – ఊ.ర.ల; దవిలి – య.
3. సంప్రీతి – బ.య.ల.శ.ష.

13 1. జీవితలయిన–వా. కొన్ని ప్రతులు; జీవులయిన–ఐ.ఖ.జ.డ.న.బ.మ.య.ర.ల.వీ.
శ.ష. 2. తొల్లింటి–కొన్ని ప్రతులు. 3. చందంబులు, వృత్తాంతబులు–అనిపాఠములు.

14 1. కున్ బరాక్రమము రాజస జీవన వృత్తి–వ.స. 2. బుధులుత్తమ–కొన్ని ప్రతులు.

15 1. పదలచిరి - అ; పంబడిర యేని - వ. 2. యు – కొన్ని ప్రతులు.

16 1. మైన – వ.స. 2. ద్ధతి జూపు – ల; జ్జ్వలుడైన - య. 3. రక్షించునే - అ;
దప్పింపునే - వ; కల్పించునే - ఖ.

17 వ. అని యంత నిలువక గొంతి యిట్లనియె.

18 క. మఱచిరె కొలువున ద్రౌపదిఁ, బఱచిన బన్నంబు ధర్మపథ[1]ము దొఱఁగఁ
వెఱచుట కప్పటి కది దగుఁ, జెఱచినచో వెదకవలదె చిరతరకీర్తిన్.

-: శ్రీ కృష్ణుఁడు కర్ణుని తన రథం బెక్కించుకొని కొన్ని రహస్యోక్తులు వలుకుట :-

సం. 5—138—1.

19 వ. అని పలికి పుండరీకాక్షుం గౌఁగిలించికొని యచ్యుతుండు మ్రొక్కిన దీవించి యేను సుఖం బున్నదాన నని పాండవులకుం జెప్పుము చేతుల లావునం గనిన జీవనంబున బ్రదుకుం డనుము పోయి రమ్మని వీడుకొల్పిన సింహగమనసుందరంబుగా వెడలి తన తోడన [1]గదలి వచ్చిన ధృతరాష్ట్ర దుల [2]నిలువం బనిచి రథారోహణంబు సేసి గోవిందుండు కర్ణుదెసం గనుం గొని [3]న న్ననిచి వత్తు గాని రమ్మని కరంబు సాఁచి చెయివట్టి తనయరదం బెక్కించికొని సాత్యకి [4]వేసరి నెక్క కెలనం జనుదేరం గదలి చని యనుప వచ్చిన కృతవర్మ నుచితప్రకారంబున సన్నేహంబుగా నిలిపి యరుగు నవస రంబునఁ బౌరలోకంబు.

20 ఉ. అక్కట వాసుదేవు [1]పను పాదరణంబునఁ జేయరైరి వీ
రెక్కడి బుద్ధిమంతు లని నిందును నందును లోకమెల్ల బే
రుక్కున మ్రగ్గుటం దలఁప నొల్ల కపాయము సేసి రట్టె యీ
యుక్కువ లెందునుం గలరె యొప్పరువో ధృతరాష్ట్ర నందనుల్.

21 వ. [1]అని మఱియు ననేకు లనేక ప్రకారంబులం బలుకుచు నిరుగెలంకులం [2]జను చుండఁ బుండరీకాక్షుండు పురంబు నిర్గమించె నట ధృతరాష్ట్రుండును మగిడి కొలువుకూటంబునకు వచ్చి యొప్పటివారలు పరివేష్టింప నుండి కృష్ణునివలని మాటలాడు [3]చున్న సమయంబున సుయోధనుతో భీష్మ ద్రోణు లిట్లనిరి.

---

18 1. ముందొలఁగన్ – కవి.శ.ప.

19 1. తగిలి – ల.వ.వీ.ప. 2. నిలువరించి – వ. 3. నన్ననిపి – కొన్ని ప్రతులు. 4. వేఱొకతే రెక్క – ఔ.వీ; గజంబు నెక్క – మ.ల.

20 1. పలు కాదరణంబున – అ.ఐ.క.గ.ణ.బ.ల.స.

21 1. అనుచునేక ప్రకారంబుల–కొన్నిప్రతులు. 2. జూచుచుండ–వా. పెక్కుప్రతులు; జనుచుండ–వ.స. 3. చుండ నయ్య వసరంబున – ఖ.ప; చున్నయవసరంబున – య.

22 చ. పలుకునె యిట్లు గొంతి విని బమ్మెరపోయితి మింతబెట్టిదం
బు లగునె మాట లయ్యమయుఁ బుణ్యుఁడు గృష్ణుఁడు [1]గార్యవాదముల్
వలికెడు [2]వార లిట్లు దెగఁ బాటిరి ధర్మజ వారిరాశికిం
జెలియలికట్ట వాసె [3]మన[4]చే నగు కర్జముచంద మెట్టిదో.

23 వ. అని పలికి వెండియు.

24 శా. మాకుం జూడఁగఁ [1]బోలు [2]కార్య మిది ధర్మప్రీతి నీ వేఁగి సు
శ్లోకుండై న యుధిష్ఠిరుం గని జనస్తుత్యంబుగా శాంతిమై
నీ కారవ్యుల నెల్లఁ గాచికొనవే [3]యే పొప్ప దెందుం దుదిన్
శోకం [4]బొందక వేగమైఁ గదలి కృష్ణు ంగూడఁ [5]బోవే నృపా.

25 వ. అనిన విని దుర్యోధనుండు మొగంబు రాఁజుచుండ నూరకుండె గాంగే
యుండును గురుండును దిగ్గన [1]లేచి యతని నవలోకించి.

26 క. కురునృప విను సంసారము
దరిదొ్రికినవార [1]మింకఁ దలఁకెదమే సం
గరమునకు నేము నీకై
[2]పొరలితి మెట్లైన [3]నగును బోయెద మనుచున్.

27 క. అరిగిరి రాజును నభ్యం
తరమునకుం జనియె రాజతనయుండు బహిఃు
[1]పరివారముఁ బొమ్మని మిత
పరిజనుఁడై యేఁగె నాత్మ భవనంబునకున్.

---

22 1. మాట లిమ్మొయిం - ప. 2. నట్టివారు – ఐ.ఖ.గు.చ.న.ప.బ.య.ర.ల.వ. వీ.శ.ష. 3. తమచేనగు - వ. 4. నేనకు - ర.

24 1. జాలు - వ. 2. వాక్యమిది - స. 3. యూహింప నెట్లున్ దుదిన్ – ల; యింపొప్ప దెందున్ దుదిన్ – ఉ.ఝు; యిట్లొప్పదే (నే) నిందుదిన్ – య.ర; యిట్లొప్ప దెందున్ దుదిన్–వ. 4. బందక – కొన్ని ప్రతులు. 5. బొమ్మినృపా - జ.

25 1. నిలిచి - ఖ; లేచినిలిచి - ల.

26 1. మేము – ల.స. 2. పోరితిమి - వ; పోరెద మెట్లైన - ల 3. లెస్స – వ.

27 1. పరివారము తోడ నరిగె భవనంబు నకున్ - వ.

28 తే. అంత నక్కడ నచ్యుతుఁ డరిగి యరిగి
యధిక సంప్రీతి దలకొన నర్కతనయు
నాననంబు వీక్షించి యిట్లని యె [1]నెమ్మి
నన్యు లెవ్వరు వినకుండ నతనితోడ.

29 సీ. నీవు వృద్ధజనోపసేవివి ధర్మ సం
వేదివి తెలియంగ వినుము సిద్ధ
మంత్రిబలంబున మార్తాండు వరమునఁ
గన్నియ తటి గొంతి గన్నవాఁడ
వగుటఁ బాండు నృపాలు నగ్రిసుతుండవు
ధర్మమార్గం బిది ధర్మతనయుఁ
డాదిగాఁ గల తమ్ములందఱు నాచేత
[1]నెఱిఁగి నీ యడుగుల కెఱఁగి సకల

ఆ. పుత్త్రమిత్త్ర బంధు భూరిసేనాసమ
[2]న్వితము గాఁగఁ గొలిచి నిన్ను రాజ్య
భారవహనమునకుఁ బట్టంబు గట్ట ను
జ్జ్వలుఁడ [3]వగుదు రమ్ము వారి కడకు.

30 వ. ఏను నిన్ను సామ్రాజ్యంబునకు నభిషిక్తుం జేయుదు నీవు దొలుత వెడలు నప్పటి [1]మహోత్సవంబునకు యువరాజై యుధిష్ఠిరుండు నీ రథంబు[2]న నుండి నీకు ధవళ[3]చామరంబులు [4]వై చు వాయుపుత్త్రుండు సితచ్ఛత్రంబు వట్టు సవ్యసాచి సారథ్యంబుసేయు మఱియుఁ బాంచాల యాదవ పాండ్య మాత్స్యాలు లోనుగాఁ గల రాజ లోకంబు తోడఁ గవలు నభిమన్యు ప్రభృతి కుమా[5]రులు బెరయ నే మెల్లం బలసి పరివేష్టించి వత్తు మిట్టి మహేంద్ర విభవంబున మహనీయుండ వగుచు మహీచక్రం బేలు మని మఱియును.

---

28 1. నచట – వ.స.

29 1. కొరగి-వ. 2. న్వితముగాగనిన్ననతుల రాజ్య–అ.వ. 3. వగుము-గ.ఘ.న.వ.స.

30 1. ముహూర్తంబున – ఉ.శ. 2. నందుండి – న.ప.మ. 3. చ్ఛత్ర చామరంబులు వట్టు వాయు - ర; 4. వట్టు - పెక్కు ప్రతులు. 5. రులు నెఱయం బెఱయ-శ.ష.

31 క. పాంచాల రాజపుత్రియు, నంచితముగ నిన్నుఁ బొందు [1]నాఁటవ వరుసఁ
సంచిత పుణ్యుఁడ వీవొక, యించుకయును వేఱుసేయ కే[2]తె మ్మెలమిన్.

32 వ. ఇట్లైనఁ గుంతికి సమస్త [1]బంధుమిత్రులకుఁ బ్రియం బగు ననిన విని [2]రహ
స్యంబుగా రాధేయుండు మాధవున కిట్లనియె.

—: కర్ణుఁడు శ్రీ కృష్ణునకుఁ దగిన యుత్తరంబు లిచ్చుట :—

సం. 5—139—1.

33 చ. వెడ వెడ యేనుఁ దొల్లి యిది వింటి ననుం గని కుంతి [1]నిర్దయన్
జెడ [2]నది వై చి పోయెఁ గృపఁ జేకొని సూతుఁడు [3]దెచ్చి తాను ముఁ
గొడుకులఁ గాన కున్కఁ బ్రియకుం దగ నిచ్చినఁ జేఁపెఁ జన్నుల
ప్పుడఁతియు నప్పు డాదిగ శుభస్థితిఁ బెంచెఁ బ్రయత్న [4]శీలయై.

34 క. మూత్రపురీషాదులు దమ, గాత్రములం [1]దింక వారు గారవ మెసఁగం
బుత్త్రుం డని [2]సంవర్ధిత, గాత్రునిఁగాఁ జేసి రింతకాలముఁ [3]గూర్మిన్.

35 క. నేఁ డింక నెటిఁగి యొరువుల
వాఁడఁ[1]గదా యనుచు నేను వారిఁ దొఱఁగినం
బోఁడిమి సెడదే మదిఁ గడు
వాఁడి [2]గలదె [3]నాకు నకట వారిజనాభా

---

31 1. నార్వుర — వా. కొన్ని ప్రతులు; నాఱవ — శ.ష. పెక్కు ప్రతులు.
2. తెమ్ము వడిన్ — శ.ష; తెమ్మటకున్ — వ.

32 1. బుధ తతికి — జ. 2. రహస్యం బేకాంతంబుగా — ఖ.

33 1. నిర్దయన్ — పెక్కు ప్రతులు; యెంతయున్ — వా. 2. నటు వై చిపోయె— కొన్ని ప్రతులు. 3. పేర్మి — న.వ. 4. శీలతన్ — అ.వ.

34 1. దింక పరమ కారుణ్యమునన్ — ర.ల.స. 2. ననువర్ధిత గాత్రుని — ప.వ.స.
3. నెమ్మిన్ — ర.ల.స; నెలమిన్ — ఝ.

35 1. జుఁడీ, జుమీ — అని పాఠములు; ననుచు బోయివారి వలను దొరగినన్ — వ.
2. దెగదెనీకు — శ; దిగదెనాకు — న.ప; 3. నాకు — ఇ.న.ప.ర.వ.శర.ష; నీకు — వా. కొన్ని ప్రతులు.

36 వ. వృద్ధోపసేవనంబును ధర్మసంవేదనంబునుం గల వాఁడ వని నన్ను నీవ చెప్పి తివి రాధయు [1]నధిరథుండును నాకు జాతకర్మాది సమస్త [2]సంస్కారంబులు [3]నిజకులోచితంబుగా నాచరించి రట్టి తల్లిదండ్రులకుఁ బుత్రకృత్యంబులు నిర్వర్తింపక వారలం బాసి యేను వచ్చుట ధర్మం బగునే యని పలికి వెండియు.

37 క. సోదరులుఁ బ్రియులు [1]ననుజులు, నాదెసఁ బెక్కండ్రు వారి నందఱి విడువం
గా దని యూహింప దా, మోదర నన్నిట్లు [2]పిలుచు టుచితమె [3]చెపుమా.

38 వ. అదియునుం గాక,

39 ఉ. సూతసుతుండు వీఁ డనక సూనుల తమ్ముల[1]కంటె నాకు సం
ప్రీతి యొనర్చి తేజమును బెంపును [2]నాఁటికి నాఁటి కగ్గలం
బై తనరార నన్నుఁ దనయంతటి మానిసిఁ జేసి యుండ నే
నే [3]తగ వూఁది యాకురుకులేశ్వరుఁ బాయుదు [4]ముట్ట వచ్చినన్.

40 క. నను నయ్యర్జునునకు [1]నెదు
రని [2]పెద్దయు [3]నమ్మియుండు [4]నక్కట దుర్యో
ధనుఁ డా[5]నమ్మగ వమ్మగఁ
జనునే పాండవులఁ గలయఁ [6]జన నా కనఘా.

---

36 1. సూతుండును – శ.ష. పెక్కు ప్రతులు ; నతిరథుండును – అ.క.ఖ.త.న.బ.స.
2. సత్కారంబులు – బ.ర.వ. 3. సముచితంబుగా – శ.ష.

37 1. తనయులు, తనుజులు, తమ్ములు – అని పాఠములు 2. పలుకు టుచిత మె–ఖ.
గ.ఘ.య.బ.వ ; పలుకు డుచిత మె – న. 3. నీకున్ – కొన్ని ప్రతులు.

39 1. యందు నాకు – వ. 2. వాసియు నాడు నాటికంటై – గ ; వేడ్కల కగ్గ
లంబునై – వ. 3. తగవేది – ఎ.ప.బ.మ.య.ర.ల.స. 4. ముట్టి వచ్చినన్–ఖ.

40 1. మారని – ప. 2. నెంతయు – వ. 3. నమ్మియుండ నకటా – వ.
4. నకటా – ఖ.న. 5. నమ్మిక – ప.బ.ర.ల.వ.స. 6. జనఁగా దనఘా – వ ;
జగదాధారా – చ.

41 ఆ. ఏను నర్జునుండు నెక్కఁ జొక్కటి దల
పడక యున్న నగరె పుడమిజనము
లందు [1]నాదువచ్చు టతనికి నపకీ ర్తి
యనిన నాకు వేఱె [2]యడుగ నేల.

42 క. హిత ముపదేశించితి [1]వీ
వతి నిర్మల [2]బుద్ధి వగుట నై నను నిది నా
మతి సొరదు రహస్యము ర
క్షితముగఁ [3]బాటింపు మయ్య చిత్తములోనన్.

43 వ. అది యేమిటి కంచేని.

44 తే. ధర్మతనయుండు దాను నా తమ్ముఁ డగుట
యెఱిఁగె నేనియు సామ్రాజ్య మేల పూను
నట్టి ధార్మికుఁ డాధిపత్యంబుఁ జేయ
[1]వలవదే శాశ్వ[2]తంబుగ వసుధ కెల్ల.

45 క. అనుజులు ఋత్విజులుగ నీ
పని యిటు సేయు మని నీ వుపదిష్టవు గా
విను కురుకుమార పశునిశ
సనమున రణయజ్ఞ మతఁడు సమ్మతిఁ జేయన్,

46 వ. దానం బుణ్యభూమి యగు కురుక్షేత్రంబున మము బోంట్లెల్లను సద్గతి వడయుదురు గాక యనిన విని వసుదేవనందనుండు సూతనందనున కిట్లనియె.

---

41 1. నేను వచ్చుట – ఔ.య.వీ.శ.ష.స ; నేను వచ్చుటప కీ ర్తి కలకాలమనిన-ఱు.
2. యడలనేల – వ.

42 1. నీవతి నిర్మల – వీ.శ.ష. కొన్ని ప్రతులు. 2. మైన బుద్ధి వగుటయు నిదినా – ర.ల. 3. బాటింపవయ్య – అ.ణ.న.బ.మ.య.వ.

44 1. వలదెవసుదేవ నందన వసుధ కేల్ల – ర.ల. 2. తమై యుండ వసుధ కెల్ల – ఉ. వీ.శ.ష.

47 మ. [1]దయ నాయాడిన మాట [2]గై కొనపు సంతాపంబుఁ [3]దెచ్చుం జుమీ
స్మయ మెట్లుం దుది నీకు నర్జునునితో మాత్సర్య మైనం బరా
జయ మొండెన్ మృతి యొండెఁ గాక గెలువ శక్యంబె వెక్కండ్రి కిం
తియ కాలం [4]బగునట్టి నీ మనము శాంతిం బొందఁగా నేర్చునే.

48 క. గాండీవము కవదొనలు న
ఖండిత దివ్యాస్త్రములు నొగలపై నేనుం
జండ భుజబల[1]మై యు
ద్దండత నరుఁ [2]డడర [3]నెదురఁ దరమే నీకున్.

49 వ. ఎల్లభంగులం [1]బాండవుల గెల్తు రది యట్లుండె నీవు పొ మ్మిప్పుడ పోయి సుయోధనునకు గురు భీష్మాలకును మీకుం దోడు వచ్చిన రాజుల కందఱకుం జెప్పు మిమ్మాసంబు సౌమ్యంబై [2]సమశీతోష్ణంబై పుష్ప ఫలోపేతంబును సమగ్ర ధాన్యంబును సులభ [3]యవ సేంధనంబును నగుచు నొప్పి యున్నయది యేడెనిమిది దివసంబులకు నమావాస్య [4]వచ్చు నది పుణ్య దినంబు నాఁడు భండనంబు గావలయు ననినఁ గానీనుండు గమలనాభున కిట్లనియె.

50 క. [1]కలవు నిమిత్తస్వప్నం, బులు కౌరవ పాండవులకుఁ [2]బోటగు దానఁ
గెలు పయ్యుధిష్ఠిరునకును, గల దెఱుఁగుదు నీవు సెప్పఁగా నేమిటికిన్.

---

47 1. దయచే నాడిన - స; దయనే నాడిన — ఏ.చ.ణ య.వ స. 2. గై కొనమీ — వ.స. 3. వచ్చుంజుమీ, పుట్టుంజుమీ, చేయుంజుమీ — అని పాఠములు. 4. బయి యుండ నీమనము — శ.శర.ష.

48 1. మై — వ.స; నై — వా. వెక్కు ప్రతులు. 2. డరుగుదేర - ఉ; డరుగ నెదుర దరమే - వ. 3. గెలువ — అ.వ.స.

49 1. వులు గెల్తురు, వులే గెల్తురు — అని పాఠములు. 2. సమశీతోష్ణంబై -వ వీ.ష; శీతోష్మంబై — ఉ; శీతోష్ణంబులు లేక — భాకూ.వా.శ. కొన్ని ప్రతులు. ఇచ్చట మూలము "నిష్పంకోరసవత్తో యోనాత్యుష్ణ శిశిరః సుఖః" చిత్రశాలా ప్రతి. పుట. 2336. 3. యవ సేంధనంబును — య; పయసేంధనము - వ. (సంధి చింత్యము); యవ సైంధవంబును — వా.శ.ష. వెక్కు ప్రతులు. రూపము విచార్యము. ఇచ్చట మూలము "సుప్రాపయవ సేంధనః"; నీసేంధనంబును — ఖ. 4. వచ్చు చున్నది — ఖ.న.వ.

50 1. తలప - ల. 2. బోరగు — కొన్ని ప్రతులు.

51 వ. [1]అట్లు గాన కదా యే నందు రానని [2]పలికి మటీయును.

52 క. దీనికి మూలము శకునియు, నేనును దుశ్శాసనుండు నింతియ కుంతీ
సూనుల వారలు గలసిన, రానేరఁగ వచ్చు నాకు రాజీవాక్షా.

53 వ. ఈ సమరసముద్రంబు [1]గడవ నీఁది నిన్నుం గనియెదఁ గాదేని నూర్ధ్వ
లోకంబునం గాంచెద నీ వింక నేమి[2]యుం బలుకకుము పని వినియెద నని
కౌగిలించుకొనిన నట్లకాక [3]పొమ్మని విష్ణుండు వీడుకొలుప రాధేయుండు
రథావతరణంబు సేసి గనకరత్నమయం బగు తన యరదంబెక్కి కరిపురంబున
కరిగె నచ్యుతుండును సాత్యకిం దన[4]రథం బెక్కించుకొని దారుకుం జూచి
పదపద పోనిమ్మ పోని మ్మని పలికి [5]లలితాటోపకలితుం డగుచుఁ జనియె
నట్టియెడ విదురుండు విషాదంబుతోఁ బాండురాజమహిషిపాలికిం జని
యిట్లనియె.

54 ఉ. అక్కట కౌరవాన్వయ మహార్ణవమింకెడు[1]నట్లు వుట్టె నిం
దొక్కరుఁడై నఁ గేశవుహితో క్తికి [2]మేకొనఁ డయ్యె నర్జునుం
డెక్కటి దాన చాలుఁ దము నిందఱఁ దీవ్ర[3]శరాగ్నిఁ గాల్పఁ బెం
పెక్కిన [4]పాండునందనుల యే డ్తెఱఁ [5]దొల్లియుఁ దా రెఱుంగరే.

55 తే. [1]అన్నివడియును బంధుక్షయంబు సేయ, నొల్ల కెల్లవిధంబుల [2]నుపశమంబ
కోరి రప్పాండవేయులు వారి కిట్టి, దొసఁగు వచ్చునె తులువలతోడఁ బుట్టి.

---

51 1. అటుగాన పోయెద నందురానని – వ. 2. పలికితినని మటీయు నిట్లనియె–ఇ.మ; యెదనని పలికి మరియును – అ.

53 1. దటీయనీది – వా. కొన్ని ప్రతులు; గడవనీది – పెక్కు ప్రతులు. 2. యు నానతీయకు – వ.స; యుననకుము – ఝు. 3. పోయి రమ్మని – ఇ ఖ.న.ప. య.వ. 4. తే రెక్కించుకొని – కొన్ని ప్రతులు. 5. యనిల వేగకలితాటో పుండ గుచు – వ; లలితాటోప కౌతుకుండగుచు – వ.

54 1. నట్లు దోచె – ఆ.డ.వ.స; నట్టులుండె – ఊ.వ. 2. మైకొనడయ్యె – కొన్ని ప్రతులు. 3. తరాగ్ని–ఊ.ఖ. 4. యట్టి పాండవుల–ఆ.డ. 5. లావును–ఔ.త.ల.

55 1. ఆహవంబున – ఇ.ఊ.త.ర.ల.స; ఆపదలబడి – య. 2. నుపశమింప – కొన్ని ప్రతులు.

56 వ. అని వెండియు నివ్విధంబుమాటలఁ బాండవులకుఁ గయ్యంపుటలజడి యైన వగపు దోఁప నాడుచుం [1]గొండొకపొ7ద్దు నిలిచి నిజనివాసంబునకుం బోయినయనంతరంబ కుంతి [2]యిట్లని వితర్కించె.

57 మ. తమవారిఁ సిరికై వధించు టిది సద్ధర్మంబె యక్లేశ కృ
త్యమె తాఁ గయ్యము దో7ణ భీష్మ కృప కర్ణాటోపముల్ మాన్పుట
ల్పములం దీఱునె యందు నర్కజునియుల్లం బెప్పుడుం గో7ధదీ
ప్తము భీమాదుల [1]మీఁదఁ దక్కొరుల కుత్సాహంబు లే దాజికిన్.

58 వ. అని [1]యిత్తెఱంగునఁ బెక్కులు చింతించి తలంచుకొని కర్ణునకుం బుట్టువు దెలిపి సహోదరస్నేహం [2]బావహించెద నట్లయిన నాహవంబు వలని కడంక యుడుగకుండునె యని విచారించి యతని [3]పాలికిం బోవ నిశ్చ యించి యుచిత ప్రకారంబున వెడలి యతం డను[4]ష్ఠానార్థంబు భాగీర[5]థికిం జనుట విని తత్స7దేశంబున కరిగి యతనికి జపకాలం[6]బయి యునికిం జూచి వెనుకవలనఁ గూర్చుండఁ గొండొకసేపునకు [7]జపంబు [8]దీటి గలయం గనుం గొని యమ్మహాదేవిం [9]గాంచి కానీనుండు సంభ7మవినయంబులతోడం జేరి సూతగోత7ంబును రాధేయనామంబునుం జెప్పి యభివాదనంబు సేసి [10]నీవు విజయంచేసిన కార్యం బేమి నాకుం జేయం గల[11]పని యెయ్యది యాన తిమ్మనినఁ గుంతి యేకాంతంబుగా నిట్లనియె.

---

56 1. గొంత ప్రొద్దు – ఖ.న.వ. 2. దేవి తనమనంబున వితర్కించె – ఱి.

57 1. యందు – అ.వ.స.

58 1. యివ్విధంబున – బ.వీ.శ.ష. 2. బువాటించెద – ఱి ఔ.ల ; బువహింపం జేసెద – ఆ.డ ; బుపన్యసించెద – ఖ.న.వ ; బాపాదించెద – వ. 3. కడకుం–ఎ. 4. డుస్నానార్థంబు – ఐ. 5. కరుగుట – వ ; కరిగినాఁడని – ఉ.శ.ష. 6. బైనఁ జూచి – శ.ష. కొన్ని ప్రతులు. 7. జపంబుడిగి – ల. 8. దీరిచి దిక్కులు గల యంగనుంగొని – శ.ష ; దీర్చి కలయం – కొన్ని ప్రతులు. 9. గాంచి యుచిత ప్రకారంబుగా గానీనుండు – ఇ.ఱి.ఔ.ర. 10. మీరు – బ.ష ; మీరు విచ్చేసిన–ల. 11. కార్యం బెయ్యది – అ.మ.

—: కుంతీదేవి గర్ణునకు నతండు దనపుత్త్రుం డగుట దెలుపుట :—

సం. 5—143—1.

59 సీ. వినుము సూతాన్వయంబున నీవు పుట్టుట
[1]బొంకేను మాకుంతి భోజునింట
గన్నియనాఁడు భాస్కరుని [2]రావించితి
వరమంత్ర బలమున వచ్చి యతఁడు
సంపీ్రతి నొసగంగ [3]జన్మించి నాఁడవు
నాకుఁ [4]గావునఁ బాండు నందనుండ
వగుదు ధర్మస్థితి నట్టి నీ వితరులఁ
గొలువ నేటికిఁ గురుకులవరేణ్య

తే. ధర్మతనయాదులైన నీ తమ్ములకును
ధార్తరాష్ట్రులకును నీవ తగువిభుండ
వేలు [5]మీలోక మెల నీ కేల రాధ
[6]కొడు కితం డనుతక్కువ కొడుకుఁగుట్టి.

60 క. అని పలికిన యవసరమున, నినబింబములోన నుండి యిది నిజ మిబ్భం
గిన [1]నెగడ వన్న మేలగు, ననువాక్యము వెడలెఁ గర్ణుఁ డాకర్ణింపన్.

61 తే. దాని వినియును నపుడు రాధాసుతుండు
దిరుగఁ బడని మనంబుతో ధీరవృత్తిఁ
దల్లి కిట్లను [1]నీ మాట తథ్య [2]మగున
యైన నొక్కటి నెప్పెద నవధరింపు.

---

59 1. బొంకది - ల. 2. నారాధింప — వి.శ.ష. కొన్ని ప్రతులు ; నారాధించ నం తర్బలంబున నతఁడు వచ్చి — వ.స. 3. జనియించి నాడవు — కొన్ని ప్రతులు. 4. నీవును - ర. 5. భూలోక మెల్లను నేలరాధ - స. 6. కొడుకను నిట్టి తక్కువ - వ ; కొడుక నేనను తక్కువ — వ.

60 1. మెలగ నీకు(వన్న) — అ.ఊ.

61 1. తనమాట తథ్యమరయ - స. 2. మరయనైన — అ.వ.స.

62 క. ఉత్త్రియ సంస్కారమునకుఁ
బాత్రముగా నీవు నన్నుఁ బాటింప [1]విహా
మ్రితఫలములకు నీకేఁ
బుత్త్రుఁడ నని వచ్చు టింకఁ [2]బోలునె చెపుమా.

63 వ. [1]సూర్యానుగ్రహంబునం జేసి నింద్యంబు గాక తక్కి నేనియు నా జన్మంబు పరమరహస్యంబునై యున్నయది దీనిఁ బ్రకాశంబు [2]సేయుట మన కెంత మే[3]లట్లుం గాక.

64 ఆ. విజయు విక్రమంబు విఖ్యాతమై యుండ, నేను గుంతికొడుక భానుజుండ
నుచు నతనిఁ [1]గూడ నరిగిన నతనికి, వెఱచి పోయె ననరె వేయు నేల.

65 క. కడిఁదిపగఱ [1]నేఁ దెప్పగఁ, [2]గడవంగా నీఁదఁ దలఁచు కౌరవనాథుం
జెడుఁ గాక యంచు నిత్తఱి, విడువఁ [3]దగునె యతని [4]వలన వెలసిన వాఁడన్

66 క. కౌరవుల [1]చేతఁ [2]గుడిచిన, వారికి నిది సమయ మెట్టివారును సంగా
మారంభమునఁ బాయుదు, రే రాజులు మనలఁ దిట్టరే యట్లయినన్.

67 వ. ఏ నవశ్యంబును దుర్యోధనునకై నీ కొడుకులతోడం బెనంగుదు.

---

62 1. వయామాత్ర ఫలమునకు — శ.ష ; వయో మూత్ర పురీషాదులకే - ర ; గవిణ్మూత్ర ఫలమునకు — గ.మ.ల. 2. బోలునె — పెక్కు ప్రతులు ; బోసఁ గునె — వా. కొన్ని ప్రతులు.

63 1. సూర్య ప్రభావంబు నంజేసి — శ.ష. 2. చేయకుండుట - స ; చేయ కుండు టంత మేలు - ల. 3. లదియునుంగాక — పెక్కు ప్రతులు.

64 1. జేర — వా. కొన్ని ప్రతులు ; గూడ — పెక్కు ప్రతులు.

65 1. నేదీర్పగ — శ.ష ; నేదేపగ — న.భాకూ.వ ; నేనెడ పడగను — య.వ. 2. గడువడి నీదంగా — వ ; గడువఁగ నీదంగఁ దలఁచు — ఉ.ఊ.వీ.శ.ష. 3. జనునె - వ. 4. చేత — వ.స.

66 1. సొమ్ము — బ.వ. 2. వెలసిన వారికి - స.

68 ఉ. నీపలు కెంత [1]వోలినను నిర్ణయ మిట్టిద కాని యొండు లే
దీపని [2]మీఁదిభారమున నీ విట వచ్చితి గాన పాండవుల్
సేపడి రేనిఁ జంప నజసేయక చెప్పెద సవ్యసాచిపైఁ
గోపము పెద్ద వాఁడు [3]సమకూరిన బిట్టఱఁ జంపుదుం జుమీ.

69 ఆ. సవ్యసాచిచేతఁ జచ్చుటయును గీర్తి, కరమ యతఁడు లోనుగాఁగ నేవు
రేను లోనుగాఁగ నేవురు గాని నీ, కొడుకు లార్వు [1]రసుట విడువు మింక.

70 చ. [1]అనుటయు నప్డు గొంతి హృదయంబున శోకము నివ్వటిల్ల ని
ట్లను నిది దైవసంఘటన మక్కట [2]యెట్లును దప్ప నేర్చునే
యనుపమసత్యవిస్ఫురణ నాడినమాట [3]మఱాకు మన్న నీ
యనుజుల నల్వురం గడపు మర్జునుఁ జేతకు సమ్మతించితిన్.

71 ఆ. [1]అనుచుఁ గౌఁగిలింప నర్కజుం [2]డట్లకా
కని ప్రియంబు మెఱయ వినతుఁడైన
నరిగె సదనమునకు నద్దేవి యతఁడును
జనియె నిజనివాసమునకుఁ [3]బీతి.

72 వ. [1]అక్కడ వాసుదేవుం డుచిత [2]ప్రయాణంబుల నుపప్లావ్యంబునకుం జని
ధర్మతనయుచేతం బూజితుం డయి భీమసేనాదులు విరాట ద్రుపద
ముఖ్యులగు తగు[3]వారలుఁ దన్నుం గాంచిన వారినెల్ల నభినందించి కొలు
వున నుండి యుధిష్ఠిరుతో నిట్లనియె.

---

68 1. యోపినను - స. 2. మోచి - వ ; బూని - ర. 3. సమకూడిన బిట్టుగ—ఖ.

69 1. రగుట యుడుగు మింక - వ.

70 1. అనవుడు – అ.ఖ.త.న.ఫాకూ.వ. 2. యిప్పుడు - ఊ ; యెందును – వ.
3. యుమర్వకన్న - ల ; లుమర్వ కుండునీ – వ.

71 1. 'జ' ప్రతిలో నీ క్రింది పద్యము అధికముగా గలదు.

ఆ. ఇంక నొక్క వరముయే నిన్ను వేడెద, సమర తలము నందు సవ్యసాచి
తొడరి దొడగు శరము దొడగకు నాదైన, మాట మరువ కుండు మదిని నీవు.

2. డటకా కయనుచు ప్రియ మెలర్ప వినతుడైన - వ. 3. మరియు – వ.

72 1. అంతనట – కొన్ని పర్వతులు. 2 ప్రకారంబున - స ; ప్రకార ప్రయాణం
బుల – వ. 3. రాజులు – ర.

73 తే. ధా ర్తరాష్ట్రు లున్మత్తులు దగిన [1]పలుకు
లేల విని సంధి సేయుట కిచ్చగింతు
రెదిరిఁ దమ్మును [2]నెఱిఁగిర యేని వార
లంత లంతలు సేయుదు రయ్యనాఁడు.

74 వ. అని యెల్లవారును వినఁ దన పోయివచ్చిన కార్యంబు తెఱం గెఱింగించి [1]పథిశ్రమంబు వుచ్చువాఁ డయి పుండరీకాక్షుండు నిజమందిరంబున [2]కరిగె నాఁటిరాత్రి ధర్మనందనుం డనుజ[3]సహితంబుగా నుచితప్రదేశంబున నుండి గోవిందుని రావించి నీవు సుయోధనుతోఁ బలికినచందం[4]బెయ్యది యతం డేమివిధంబున నుత్తరం బిచ్చె నని యడిగిన నచ్యుతుఁ డిట్లనియె.

—: శ్రీకృష్ణుఁడు ధర్మరాజునకుఁ గౌరవసభం బుట్టినవిశేషంబులు దెలుపుట :—

సం. 5—145—1.

75 క. [1]కయ్యము గాని తెఱంగున
నెయ్యం బగునట్లు గాఁగ నెఱిఁ బలికితి నే
నెయ్యది [2]సుఖంబు పథ్యం
బెయ్యది [3]యరయంగఁ [4]దథ్య మెయ్యది దానిన్.

76 తే. బహు విధంబులఁ బలుకునాపలుకు లెల్లఁ
[1]జీఁదకన్నిడి తనపెడచెవులఁ బెట్టి

---

73 1. తెరగులేల — బ.వ. 2. నెఱిగిన యేని — జ.స.

74 1. పథశ్రమంబు — వ శ.ష. పెక్కు ప్రతులు. 2. కుంజనిన నాటిరాత్రి — ర. 3. సమేతంబుగా — కొన్ని ప్రతులు. 4. బెయ్యది యతండేమి విధంబున — ల.స. పెక్కు ప్రతులు ; బెట్టు లతండు విని యెవ్విధంబున — వా.

75 1. కయ్యమ కాని - వ. 2. శుభంబు — ఖ.ప.మ.ర.వీ.స. 3. యరయంగ-పెక్కు ప్రతులు ; యెఱుగంగ — వా. 4. ధర్మ మెయ్యది — ప.మ.

76 1. చెవిటి కైవడి — భాకూ.శ.శర.ష.సూ ; చెనటి కైవడి - ప ; చిందకను వెట్టి — అ.ఇ.వ ; చేదు కైవడి — మ ; చింత సేయక - ర ; శీతకను వెట్టి — వ. (వైరి సమాసము) ; చీదకను వెట్టి, చిఱుత కనువెట్టి - స. ఇచ్చట మూలము "మయా నాగపురం గత్వాసభా యాం ధృతరాష్ట్ర జఃతథ్యం, పథ్యం హితంచోక్తో

[2]యీ ఆతాఅలు మఱుమాట లిచ్చి యపహా
సించె దుర్యోధనుఁడు వేయుఁ జెప్పనేల.

77 క. అనిన విని ధర్మజుం డి
ట్లను నప్పుడు దండి[7]యుచిత మాడఁదె భీష్ముం
డును గురుఁడు విదురుఁడుం ద
క్కిన పెద్దలుఁ బలుక రే తగిన [1]చందమునన్.

78 క. నావుడు హరి యిట్లను స
ద్భావమున విచిత్రవీర్యతనయుఁడుఁ దగ నా
నావిధములఁ జెప్పిన సం
[1]భావన వినఁ డతఁడు వలుకుఁ [2]బ్రతికూలంబుల్.

79 సీ. శంతను పుణ్యవంశం బంకురించిన
చందంబు నంబికా నందనుండు
జాత్యంధుఁడై యుండ సామ్రాజ్య మంతయుఁ
బాలించి పాండు నృపాలుఁ డతనిఁ
గొలిచి యుండుటయును గురుకులంబున కెల్లఁ
దేజంబుగా మీరు దిగ్విజయము
సేసి కావించిన సిరి వారు వంచనఁ
గొనుటయు సత్య మకుంఠితముగ

తే. నీవు సమయంబు నడపిన నెఱియుఁ దండ్రి
పాలు మీకు నీఁ దగుటయుఁ బాడి లేమి
[1]నరయఁ జెడుదురు కారవు లనియుఁ బెద్ద
లెల్లఁ జెప్పిరి మొగమోట యింత లేక.

నచ గృహ్ణాతి దుర్మతిః" చిత్రశాలా ప్రతి. ఉద్యోగ. పుట. 239. 2. యీ వలా వల – వ.

77 1. చందంబుల్ – కొన్ని ప్రతులు.

78 1. భావింపండతడు - ఇ. 2. ప్రతి వచనంబుల్ – జ.బ.వ.స.

79 1. నరయ – వీ.శ.ష.స. పెక్కు ప్రతులు ; నడర – వా.

80 క. అలయక యందఱుఁ జెప్పం
గల యంతయుఁ జెప్పి రతఁడు గటకడఁ బడి య
క్కొలువు వెడలి పోయెం ద
మ్ములుఁ గర్ణుఁడు రాజలోకముం [1]దో నరుగన్.

81 వ. ఇట్లు గొడుకు ముష్కరుండై యరిగిన ధృతరాష్ట్రుండు గాంధారి రావించి.

82 క. తగ విదురుఁ [1]బంచి యాతని
మగుడఁగఁ [2]బలిపించె నాయమయుఁ దనయునకున్
వగయును గూర్మియు వెరవును
మిగిలిన వచనములఁ [3]సంధి [4]మెయికొనఁ జెప్పెన్.

83 వ. ఎవ్వ రెంత చెప్పినను గైకొనక కడంగి దుర్యోధనుండు తనకుం గలవారల నెల్లను గురుక్షేత్రంబున[1]కు నడవుం డని చెప్పం బనిచె భీష్ముని సేనా ముఖంబు సేసికొని యెత్తి విడియం గల[2]వాఁడిది ధార్తరాష్ట్రుల నిశ్చయం బేనును నాయోపినంత [3]సామ[4]వాదంబు లాడితి నారదాది మహాములులను సుయోధనునకు బుద్ధులు సెప్పునట్లు సేసితి [5]నేమి సెప్పినను నెంతటం బోకున్నం గినుక [6]దెచ్చికొని జంకించియు భంగించియు ధిక్కరించియుఁ దృణీకరించియుం జూచితిఁ గార్యంబు [7]భగ్నం బగుట కొల్లక వెండియు శాంతవచనంబులు వలికితి నతం డశక్త దుర్జనత సేయం జూచిన నమానుషంబు లగువానిం గొన్ని [8]వెడమాయలం బన్ని పెక్కుపోకలం బోయితి [9]నెన్నిభంగుల సంధియ కావలయు నని [10]పొరలం గలయంతయుం బొరలితి

---

80 1. దోనడువన్ -- జౌ.త.

82 1. బుచ్చి – కొన్ని ప్రతులు ; పిలిచి - స. 2. రావించి, రప్పించి – అని పాఠములు. 3. బుద్ధి - ర. 4. మేకొన – కొన్ని ప్రతులు.

83 1. విడియుండని–అ ఐ.వ. 2. వారిది–శ.ష. పెక్కు ప్రతులు 3. సాధువాదంబు–వ. 4. వచనంబు – ఆ.డ.బ.మ. 5. నేమిటం బోకున్న – వీ.శ.ష. కొన్ని ప్రతులు. 6. పుట్టించుకొని - జౌ. 7. భంగంబగుట కోర్వక–వ. 8. వెరగు మాయలు - ఖ. 9. నన్ని చందంబుల – అ.ఐ.జౌ. 10 పోరం గల యంతయు పోరితి - ల.

నప్పాపాత్ముం డెట్లునుం జక్కంబడక తన చలంబుతోన [11]పొట్టుపొర
లయ్యఁ గయ్యంబు వొడుచుం గాని యవశ్యంబును రాజ్యంబు పా లిచ్చు
వాఁడు గాఁడు కౌరవులయెడ [12]దండంబు దక్క నొండుపాయంబు లేదు
మీకుం బోలినతెఱంగు సేయుం డనిన ధర్మతనయుండు దమ్ములం గనుం
గొని యిట్లనియె.

84 క. కురుసభఁ బుట్టినచందము
హరి యంతయుఁ జెప్పె నింక ననుమానము లే
దరిమర్దనమున కయ్యెడు
వెరవుం జేవయును [1]మెఱయ వెడలుఁడు గడఁకన్.

85 వ. అని పలికి యజాతశత్రుండు కరుణాయత్తచిత్తుండై యచ్యుతు నాలోకించి.

86 క. కురువంశము ద్రుంచుటకుం
జొరఁ జాలక నామనంబు సుడివడియెడు నే
వెర[1]పును దొరకొన[2]దు గదే
సరసీరుహనాభ పొందు సంపాదింపన్.

87 వ. నామనంబును దమ్ములతలంపును నీవెఱుంగుదు ధార్తరాష్ట్రులచందంబును భీష్మద్రోణవిదురాదుల చిత్తంబులు నెఱింగి వచ్చితి మాకు ధర్మచ్యుతి లేకుండు నట్టికార్యంబు నిశ్చయింపు మనిన నారాయణుం డిట్లనియె.

88 ఉ. యుద్ధమ కాక కార్య[1]మును నొండొక [2]డెద్దియుఁ గల్గ నేర్చునే
బుద్ధులు సెప్పువాక్యముల పోల వినుఁడన నేల యట్టిచో
బద్ధునిఁ జేయఁ [3]జూచె ననుఁ బట్టి సుయోధనుఁ డింక నయ్యసం
బద్ధునితోడిసంధికి నుపాయము నామతిఁ [4]దోఁప దెమ్మెయిన్.

---

11. పట్టు వదలడయ్యె - ఖ. 12. భండనంబు – వ.

84 1. మిగుల – వ.స.

86 1. వున – కొన్ని ప్రతులు. 2. దగదే – మ.వ.స.

88 1. మను నొండొక – న.బ.వ.స. 2. ఱెయ్యది కల్గు చెప్పుమా – ల.వ.స. పెక్కు పు ప్రతులు. 3. జూచెదను – వ.స. 4. దోచ (ప) దేమియున్ – వ.స. పెక్కు ప్రతులు.

89 వ. అని చెప్పి విదురుం డేకాంతంబున నాడిన మాటలును భీష్మ ద్రోణ బాహ్లీ
కాదు లగు పెద్దలకు ధార్తరాష్ట్రుల [1]దెసం బుట్టిన మనఃక్షోభంబును గుంతి
గౌరవులు వినం బలికినపలుకులుం బ్రికటించి ధర్మ[2]పుత్రుపై నాపంబు
లేకునికిఁ దెలిపి సమరం బవశ్యకర్తవ్యంబుగా నిశ్చయించె నట్టియెడఁ
దమ్ము లన్న మొగంబునం జూడ్కి నిలిపి యూరకుండి రతండు వార[3]లం
గలయం గనుంగొని యిట్లనియె.

90 ఉ. కౌరవకోటిచేత మనకష్టపుఁబాటు దలం[1]పు వచ్చినం
గూర్మి విచేష్టితంబునకు గొంతి యొడంబడె బంధువర్గమున్
ఘోరముగా వధించుటకుఁ [2]గోల్కొన కున్నది బుద్ధి మీరు ని
ర్ధారణ సేయుఁ డాహితము ధర్మము నయ్యెడు [3]వృత్త మెట్టిదో.

91 వ. అనిన విని యర్జునుం డతని కిట్లనియె.

92 చ. హితమును ధర్మ[1]ముం దగవు నిట్టిది నా మన మేమి నేర్తు మ
చ్యుతుఁడు సమస్త ధర్మ [2]పరిశోధకుఁ డావిదురుండుఁ బాండుభూ
పతిసతియుం దగం బలుకుపల్కుల సందియ మెల్లఁ బాసె ని
ర్ణీతఁడు రణంబు సేయుఁడన నింక విచారము లెల్ల నేటికిన్.

93 ఆ. అనిన నట్లకాక యఖిల ధర్మజ్ఞాన
ఘనుఁడు మనకు నేడుగడయుఁ దాన
శౌరి నిశ్చయింప సంశయం బేటికి
సంఘటింపుఁ డుగ్రసమర[1]విధము.

---

89 1. వలనం బుట్టిన – ఖ.న ; యెడం బుట్టిన – వ. 2. పుత్రునకు ప్రత్యు పాయం బులేమి – ఖ.న. 3. లవలన(ను) గనుంగొని – స. కొన్ని ప్రతులు.

90 1. చిచూచినన్ – ఊ.ఔ. 2. నూల్కొన కున్నది, గొరక యున్నది – స ; గూర్కొన కున్నది – ఖ.న.ళాకూ.వ.స. 3. వృత్తి యెట్టిదో, చంద మెట్టిదో – అని పాఠములు.

92 1. మున్ మనకు – ఖ.ర.స. కొన్ని ప్రతులు. 2. కర్మ, కార్య – అని పాఠములు.

93 మునకు – బ.య.స.

94 - వ. అని యుధిష్ఠిరుండు దమ్ము[1]లతో నెట్టకేలకుం [2]దెగువ సెప్పి.

95 క. బాహాగర్వము వివిధ
[1]వ్యూహవిధిజ్ఞ తయుఁ గలిగి [2]యొకరుం డేడ
ఱోహిణులు నడపి భీష్మో
త్సాహంబున కోర్చు చాపధరుఁ డెవ్వఁ[3]డొకో.

96 వ. అట్టివానికి [1]వాహినీనాయకత్వం బిచ్చి యభిషేకంబు సేయవలయు.

97 తే. అనిన సహదేవుఁ డిట్లను [1]నధిప పుత్ర
పౌత్ర సోదర వంతుండు బాహువీర్య
ఘనుఁడు మన కాశ్రయం బయి మనిచె మత్స్య
దేశపతి గాఁడె సేనాపతిత్వమునకు.

98 వ. అనవుడు నకులుండు.

99 చ. [1]బలఁగముఁ బెంపుఁ దేజమును బాహుబలంబును నగ్గలంబు పె
క్కు లెఱుఁగుఁ గార్యఖడ్గములకుం దగు త్రోవలు ద్రోణు లందు భీ
ష్ముల దెసఁ గోపముం గలఁ డమోఘపరాక్రమశాలి నీ బలం
బుల కధినాథుఁగా ద్రుపద భూపతిఁ బట్టముఁ [2]గట్టు మెట్లొకో.

100 వ. అనుటయుం దదనంతరంబ ధనంజయుండు.

---

94 1. లకుం గొడుకులకుం దెగువ – ఔ.గ వస. 2. తేట పడం జెప్పి – వ.

95 1. వ్యూహాభిజ్ఞత – ఆ.త ; వ్యూహ విదగ్ధతయు – వ.స. 2. యొక్కఁ డేడ, ఱో – కొన్ని ప్రతులు. 3. డకో – క.ఖ.గ.చ.డణ.బ.ల.

96 1. సేనా – డ.

97 1. నధిక పుత్ర – ఖ.వ.స.

99 1. బలమును బెంపు – అ.ఆ.ఔ.న.ప.భాకూ.వ.శ.ష.స. 2. గట్ట గాదగున్–ర ; గట్టు టొప్పగున్ – ఐ.భాకూ.శ.ష ; గట్టు టొప్పదే – వ.

—: ధృష్టద్యుమ్నాదులకు సేనానాయకత్వంబు నిర్ణయించుట :—

సం. 5—149—18.

101 సీ. [1]అగ్నికుండమున ద్రోణాచార్యునకు నాశ
మొనరించు [2]దానికై యుద్భవించె
రథరథ్యములు ధనుర్బాణంబులును దను
ర్గిణ ఖడ్గములు [3]నుద్దామలీలఁ
దనతోన జన్మించె దహన శిఖామూర్తి
భుజవీర్య విక్రమ [4]స్ఫూర్తిశాలి
సైన్యనాథుండు ధృష్టద్యుమ్నుఁ డగు నని
తలఁచెద నాతఁడు దక్క నొరులు

తే. భీష్ము[5]తాఁ కోర్వ రుగ్రంపు బిరుదు ధైర్య
ధన ఘనుండు [6]శిఖండి భీష్మునకు మృత్యు
వై జనించినవాఁడు [7]మహాబలుండు
దండనాయకుఁ జేయ నతండు దగును.

102 వ. అనవుడు ధర్మనందనుండు గోవిందుం జూపి యితండు సకల చరాచర తార
తమ్య సంవేది విశేషించి మనకు నితనిమాటయ విజయమూలంబు
గావున నిమ్మహాత్ముండు నిరూపించినవాఁడు వరూథినీముఖ్యుండు.

103 క. అనుటయు దామోదరుఁ డి
ట్లను ధృష్టద్యుమ్నుఁ డర్హుఁ డగు నభిషేకం
బొనరింపుము పేరోలగ
మున నఱోహిణుల కెల్ల [1]ముఖ్యుఁడు గాఁగన్.

---

101 1. అగ్ని గుండమున — కొన్ని పర్తులు. 2. పనికిని — శ.ష. 3. నుత్సాహ లీల — ఔ.వ. 4. స్ఫురణశాలి — శ.ష. 5. నోర్వరు సంగ్రంపు బిరుదు — వ.స; నోర్వరు తుగ్రృష్ట బిరుదు — భాకూ.స. 6. మూలము నందర్జునుఁడు ధృష్టద్యుమ్ను నొక్కని మాత్రమే సేనాపతిగా వేర్కొని నట్లును, శిఖండిని భీముండు ప్రతి పాదించినట్లును కలదు. చిత్రశాలా ప్రతి 7. బాహాబలుండు — ఖ.ల.స.

103 1. ముఖ్యుండగుటన్, ముఖ్యుడగుటకున్ — అని పాఠములు.

104 క. సురగంధర్వఖచరకిం, పురుషాది సమ స్త దివ్య భూతంబుల బం
ధుర భూరి వ్యూహంబుల, విరచనముల నెఱుగు నతఁడు [1]వీరో త్తముఁడున్.

105 క. [1]నీ యొద్ది రాజు లందఱు, ధీయుక్తులు [2]విక్రమ ప్రదీపుల యైనఁ
వేయేటికి ధృష్టద్యు, మ్నాయ త్తము సేయు సై న్య మంతయు నధిపా.

106 వ. అనిన విని యుధిష్ఠిరుం [1]డఱోహిణులకుం బ్రత్యేకనాయకులను నీవ
[2]నిర్దేశింపు మనుటయు నతండు.

107 తే. సేన దమకును గల వారు లేని వారు
ననక తగువారిఁ జెప్పెద నఖిలసమర
పండితుల [1]నేరి వారి నీ బలము లేఁడు
నడపఁ జాలించి యభిషేచనం బొనర్పు.

108 వ. అనిన నట్లు చేయుదు వా రెవ్వ రెవ్వరు నిరూపింపు మని యడిగినఁ గుంతీ
నందనునకు దేవకీనందనుం డి ట్లనియె.

109 సీ. పటుపరాక్రను[1]నిధి పాంచాలపతియు నమానుషతేజుండు మత్స్యవిభుఁడు
శత్రుభీకరమూ ర్తి సాత్యకియును జరాసంధాగ్రతనయుండు శౌర్యఘనుఁడు
సహదేవుఁడును ధై ర్యశాలి యాదవశిరోమణి చేకితానుండు మహితవిభవ
[2]ఖని యగు శిఖపాలతనయుండు [3]దోర్దర్పధుర్యుండు ధృష్టకేతుండు సమర

తే. లంపటుండు శిఖండియు లావు[4]వెరవుఁ
గలరు నీ యెడ ననుర క్తి గలరు సాలఁ
బెంపు గల రుక్మి [5]ముట్టిన తెంపు గలరు
కోరి పతులుగఁ జేయు మఱోహిణులకు.

---

104 1. వీరోద్ధతుడున్ – ఉ.

105 1. నీ యోధ వీరులందఱు – వ.స. 2. విక్రమైక దీప్తులు – వ.స.

106 1. డేడఱోహిణులకు – ఖ.ప.మ.ల.వ. 2. నిశ్చయింపు – అ.ఔ.క.

107 1. నెరిగి – కొన్ని ప్రతులు ; నెఱి వారికి బలము లేదు నడపఁ జాలించి – శ.ష ; నేర్చి వారికి బలము లేదు నడఁప జాలింప నభిషేచనంబొనర్పు – పి.

109 1. శాలి – ఖ.న ల.స. 2. ధనుడగు – ఊ. 3. దోర్గర్వ – చ.డ.త. 4. పెంపు–వ. 5. మిగిలిన పెంపు – ఔ ; ముట్టి నటింపఁ గలరు – శ.ష ; ముట్టినఁ దెంపు గలరు – ఐ.గ బ.య.వి.

110 వ. అని దండ[1]నాథుల నిశ్చయించి వెండియు.

111 క. కురుసైన్యము నిస్సారం, బరయఁగ మనబలము లెల్ల నతిదృఢములు నీ
వరవాయి గొనక నడపుము, ధరణీశ్వర సేన [1]మొగము దైవమ [2]నీకున్.

112 క. [1]నీ యనుజులు దివిజులకు న
జేయులు ధృతరాష్ట్రసుతులఁ జెఱుచుట [2]వ్రేఁగే
తోయజ[3]నాళము గజలీ
లాయత్తము గాదె యెత్తు మాహవమునకున్.

113 వ. అని నిర్ణయించి నారాయణుండు నిజనివాసంబునకుం జనియె ధర్మతన
యుండు [1]దమ్ములుం దానును బ్రియం బంది యారాత్రి సుఖ నిద్ర సేసె
రేపకడయ పాండవాగ్రజుం డనుజతనుజదనుజాంతకసామంత మంత్రి
పురోహిత సహితంబుగాఁ బేరోలగంబున నుండి సమస్త పరివారంబును వినఁ
[2]గార్యంబునిశ్చయంబుఁ దెలియం బలికి తగువారలతో సముచిత సంభా
షణంబులు సేసి [3]మహనీయమహిమ వెలయం బుండరీకాక్షుండు [4]పనిచి
నట్లు [5]పాంచాలనాథప్రముఖుల నఖోహిణులకు నధిపతులుగా వేరువేర
యభిషేకించి [6]శ్వేతవంశజాతుం డగుటంజేసి శ్వేతుం డనం బ్రఖ్యాతుం
డగు ధృష్టద్యుమ్ననకు నుత్కృష్టప్రకారంబున నభిషేకం బొనర్చి సర్వ
సేనాధిపత్యంబునకుం బట్టంబు గట్టి యయ్యెనమండ్రను దక్కటిదొరలను
గనుంగొని మధురవాక్యంబుల నగ్గించి కౌరవులతోడికయ్యంబునకుం

---

110 1. నాయకుల – కొన్ని ప్రతులు.

111 1. ముఖము – బ.శ.ష. 2. యెరుగున్ – వ.

112 1. ఈ పద్యము ' ఆ, త, శ, ' ప్రతులలో లేదు. 2. యరుదే – ఊ.చ. 3. నాళము – అ.ఊ.ఐ.క.గ.వి.ష.

113 1. దమ్ములుం దానును బ్రియంబంది సేసె – ఔ.ల.వి.శ.ష ; దమ్ములుం బ్రియం బంది సేసిరి – వా. 2. గార్య నిశ్చయంబు – కొన్ని ప్రతులు. 3. మహా మహిమ వెలయ – వ ; మహనియ్య – పెక్కు తాళపత్ర ప్రతులు. 4. పంచి నట్లు – కొన్ని ప్రతులు. 5. పాంచాల యాదవ ప్రముఖుల – ఖ.న.ప.మ.వ ; పాంచాల మత్స్య ప్రముఖుల – ఊ. 6. శ్వేతవర జాతుండగుటం – ఝ; "ధృష్ట ద్యుమ్నుడు శ్వేతవంశ సంజాతు డగుటచే శ్వేతుడనం బరగెనను" వాక్యమునకు ఆకరము మూలమునందు లభింప లేదు. శ్వేతుడొక పురాతన రాజర్షియని సోరెన్సన్

గురుక్షేత్రంబునకు విడియం బోద మని చెప్పి వారినెల్ల ధనంజయునకుం జూపి.

114 ఉ. ఎప్పుడు నెయ్యెడం బొదివి యిందఱకుం దగ నీవు కంటికిఁ
ఱెప్పయుఁ బోలె మా టయి నెఱిం బను లారసి యొజ్జచాడ్పునం
జెప్పుచు [1]వీరిబుద్ధి గొని చేయుము [2]కార్యము నీకు రక్తుగా
[3]నిప్పర మేశ్వరుండు గలఁ డిచ్చు శుభం బని చూపెఁ గృష్ణునిన్.

115 వ. ఇట్లు గాంభీర్య మాధుర్యధుర్యుండైన యుధిష్ఠిరుండు [1]వరిష్ఠ ప్రభువుల చిత్తంబు [2]లారాధించి సర్వజనసమ్మతంబుగా సమరోత్సాహంబు సేసి మహోల్లాసంబునం [3]బ్రస్థానభేరి [4]సఱవం బంచివ.

116 సీ. [1]బీఱొండతాఁకున బీటలు [2]వాఱిన పచ్చిగోడల [3]మాడ్కిఁ బగిలె దిశలు
కాఁగిన యెసరుల [4]కరణిఁ బొరిందొరి శరనిధు లుప్పొంగి పొరలఁ బడియెఁ
గలముపైఁ [5]గీలించి గాలి కెత్తినచాఁపవోలె మిన్నంతయు బూరటిల్లెఁ
గులపర్వతావలి [6]గుళిక భయంబున బెదరి వాపోవు నట్లైదురు సెలఁగె
తే. ధాత్రి కుమ్మరిసారె విధమునఁ దిరిగెఁ
జిత్రరూపుల భంగి నిశ్చేష్టితంబు
లయ్యె సర్వ భూతములుఁ బ్రయాణభేరి
భూరినిష్ఠుర ఘోర భాంకార మడర.

మహా భారత నామాను క్రమణిక యందు గలదు. భారత కూలంకష వ్యాఖ్యా కారుడు ధృష్టద్యుమ్నుడు శ్వేతుడని వివరించెను.

114 1. వీరి బుద్ధిగొని – ఘ.ణ.య.ష ; వీరి బుద్ధి విని – అ.బ ; వీరి బట్టు(ట్టి)కొని–ఖ. త.న.ప.ర.శ ; వీరి బట్టువిని – వ ; వీర బుద్ధి – వా. 2. నీవు సురక్షితంబుగా–వ. 3. నిప్పురుషోత్తముండు గల డిత్తరి నీకని చూపె గృష్ణునిన్ – ల.

115 1. గరిష్ఠ – క.ఝు.బ ; పరిశిష్ట – ఉ.త.వ ; విశిష్ట – ల. 2. లారసి – అ.ఏ.ఐ. ఔ.క.వ.స. 3. ప్రయాణభేరి వేయించిన – ర. 4. సఱ(ఱు) వంబంచిన – అ.ఉ. ఐ.చ.ఝు.ప.బ.భాకూ.య.ల.వ.వీ.శ.ష.సూ ; పఱవం బంచిన – వా.

116 1. పేరెండ దాకిన – వ.శ.ష ; బిఱ్ఱెండ – ఇ.ఏ.ఐ.ఔ.క.గ.డ.ణ.త.న.ల.స ; బిఱ్ఱెండ – వ. 2. వాసిన – న.వ.స. 3. రీతి – వ. 4. కైవడి బొరి బొరి–ల. 5. తివియించి – ఖ. 6. యెలసిన భయమున బెదరి వాపోవుచు భీతిగదరె–ఝు.డ; యెలసిన భయమున – ఐ.య.వ.

—: పాండవులు గౌరవులతోడి యుద్ధంబునకు వెడలుట :—

సం 5-149-49.

117 వ. ఇట్లు ప్రస్థానభేరి సెలంగిన సకలసైన్యంబులు దండనాథ సహితంబుగా సన్నద్ధంబు లయ్యె మఱునాఁడు.

118 ఉ. భూరివిభూతిఁ [1]బెండ్లికిని బోవుతెఱంగునఁ బాండునందనుల్
దారును బుత్రులున్ హరియుఁ దమ్ముఁడు నుజ్జ్వలచారులీల శృం
గారము సేసి [2]సమ్మద [3]వికాస మెలర్పఁగ వీర సంభ్రమో
దార [4]సముద్ధతిం జనిరి ద్రౌపది యున్నెడ కందఱుం దగన్.

119 వ. ఇట్లు సని యమ్మహాదేవి నామంత్రణంబు సేసి తత్పూర్వకృతి పుణ్యస్త్రీ కరకలిత లలితాక్ష[1]తంబులు గైకొని విపశ్చిద్వాదం[2]బు లాదరించుచు భద్ర పాఠక శ్లోకంబు లాకర్ణించుచు శోభనపదార్థంబులు [3]గనుంగొనుచు నాంగిక మాంగల్య సూచకంబులు సేకొనుచు [4]వెడలునప్పుడు.

120 క. [1]తగ శంఖకాహళాదిక, మగు మంగళ తూర్య సంచయము గంభీరం
బుగ మ్రోసె జయముఁ దెలుపుచు, జగతీశ్వరుమ్రోల నాకసము దీటుకొనన్.

121 క. మనుమని జయ ప్రయాణం
[1]బనుమోదింపంగ నానుధాంశుఁడు సనుదెం
చినకరణి గొడుగు కుంతీ
తనయాగ్రజు [2]మ్రోల నతిసితప్రభ నొప్పెన్.

---

118 1. పెండిలికి బోవు — క.గ. 2. సంతస — వ.స. 3. విలాస — య.ల. 4. సమున్నతిం — బ.వ.స.

119 1. తంబులు దూర్వాంకురంబులు గైకొని - వ. 2. బులు చేకొనుచు — ఖ.బ. శ.ష ; బులు గైకొనుచు — య.వ ; ధరించుచు, వహించుచు - అని పాఠములు. 3. గైకొనుచు — కొన్ని ప్రతులు. 4. వెడలి నడచు నప్పుడు — ఖ.న.వ.

120 1. తగ — స. కొన్ని ప్రతులు ; తగు — వా. కొన్ని ప్రతులు.

121 1. బను ఘోషింపంగ — వ.స. 2. పాల — ల.శ.ష. కొన్ని ప్రతులు.

122 వ. అట్టియెడ నమ్మహీవల్లభుండు.

123 క. ఉచితగతిఁ [1]జేరి వంది, పరిచయము గీర్తింప నెక్కి రథమం దొనరఁ
[2]ఖచియించిన వజ్రంబుల, [3]రుచులను బొలుపారు [4]సీవిరులు బెరయంగఁ.

124 వ. [1]తదనంతరంబ.

125 సీ. వక్షస్థలంబున వనమాల గ్రాలంగ వెలిమావు గెడల వాగెలు ధరించి
నొగలపై హరి యొప్ప నగచరకేతువు మెఱయంగ నరదంబు మెఱుఁగు లడర
దివ్యకిరీటంబు దీప్తులు భూనభోంతర మెల్లఁ [1]గలయంగఁ బరగు చుండ
గాండీవ తూణ యుగ్మములు పూర్వాపర భాగంబులకు నవాభరణములుగఁ

తే. దెలిమొగంబుతో నల్ల నేతెంచి యొక్క
పార్శ్వమునఁ బొడసూపి భూపతికి మ్రొక్కి
దేవదత్తంబు పూరించె దేవదేవు
పాంచ జన్యంబు[2]నకు మున్న ఫల్గునుండు.

126 శా. భీముండుం గవలుం గుమారులును సంప్రీతిఁ గదాద్యాయుధో
ద్దామ [1]శ్వేతరుచుల్ [2]వెలుంగ రథసంతానంబు రమ్మోజ్జ్వల
[3]శ్రీ మీఱం దగ వచ్చి శంఖములు గర్జిల్లంగఁ బూరించుచున్
భూమిశుం [4]గని యగ్రభాగమున కొప్పుం బెంపునుం జేయుచుఁ.

---

123 1. నేగి – య.స. 2. రచియించిన – ర.వ. కొన్ని ప్రతులు. 3. రుచుల బొలు చుదీధితులహారులు బెరయంగన్ – అ.వ. 4. సీవురులఁ బెరయంగన్ – శర ; నాసిరులు – క.గ.శ.

124 1. తదవసరంబున – కొన్ని ప్రతులు.

125 1. విశదమై – ఇ. 2. నకుమున్న ఫల్గునుండు – ర ; ముందుగా – కొన్ని ప్రతులు; మున్నుగా – వా. కొన్ని ప్రతులు.

126 1. శ్వేతరుచుల్ – ఎ.వ. 2. చెలంగ – త.బ.ర. 3. శ్రీ మిన్నందగ – అ. య.వ.శ.ష ; శ్రీ మైలీలగ – ఔ.త.ర.స ; శ్రీ మై బొల్పుగ – ఖ.న.మ.వ ; శ్రీ మేదిల్లగ – ఉ.ల ; శ్రీ మోదిల్లగ – ఎ. 4. గనిరగ్ర – కొన్ని ప్రతులు.

127 క. నిలిచిరి [1]తక్కటి దొరలును
బలుమానుసులును మహోగ్రభంగి సవరణల్
సెలు వొంద నధిపు[2]చుట్టుల
నలంకరించిరి విభూషణాంశుచ్ఛటలన్.

128 వ. అప్పుడు పాండవాగ్రజున కభిముఖంబుగాఁ జనుదెంచి.

129 క. సాష్టాంగ మెఱుఁగి సమరా, వష్టంభం బొప్ప దివ్య [1]వాహనలీలో
త్కృష్టగతిన్ ముంగలియై, ధృష్టద్యుమ్నుండు వొలిచెఁ దేజోమహిమన్.

130 వ. ఇవ్విధంబునం జారుభీషణంబుగా సన్నద్ధంబై యుధిష్ఠిరుండు గదలి శుభ [1]శకునంబులు గైకొనుచు నడచె నట్టిసమయంబున నెల్లవారి పరిచారకులును శకటాది సకల సాధనంబులును బట[2]గృహంబులును మొదలుగా వలయు సమస్త వస్తువు లొడఁగూర్చి వెడలినదండు పఱవై సముద్రంబుగాఁపు వోవుచందం బయ్యె నిట్లరిగి ధర్మపుత్త్రుండు కురుక్షేత్రంబు దటీయం జొచ్చి ఋష్యాశ్రమంబులకు దేవతాయతనంబులకు నలజడిగాకుండం బరిహారంబు సేయుచుం జని తృణకాష్ఠ జల సమృద్ధంబై తగి యెడు సమస్థలంబున హిరణ్వతి యను వుణ్యనది పొంత విడిదలగా నిరూపించి యచ్చో నిలిచెఁ దదనంతరంబ.

131 తే. విడియుటకు సూచకంబుగ విష్ణుఁ డొత్తెఁ
బాంచజన్యంబు ధర్మజ పారు లాది
గాఁగఁ దమతమ వీరశంఖంబు లెల్ల
దొరలు నొత్తిరి దివి మ్రోఁతఁ [1]దూఁటు గట్ట.

---

127 1. తక్కిన – ర. 2. చుట్టును – కొన్ని ప్రతులు.

129 1. వాహన వీరోత్కృష్ట – ఇ.ఉ.ఐ.క.ప.ళ ; బాణసలీలో త్కృష్ట – స ; వాహినలలితోత్కృష్ట – య ; వారణలీలోత్కృష్ట – మ.

130 1. శకునంబులు – పెక్కు ప్రతులు ; సూచకంబులు – వా. కొన్ని ప్రతులు.
2. కుటి ప్రకరంబులు, కుటీర ప్రకరంబులు – అని పాఠములు.

131 1. దీటుకొనగ – ఆ.ఝ ; దూదుకట్ట – స.

132 వ. తదనంతరంబ యొక్క రమ్యప్రదేశంబున రాజమందిరంబును నుచిత స్థానం
బుల నమస్త జన నినాసం[1]బులునై రమణీయ బంధురంబును సింధురాశ్వ
శాలా మాలికా మనోహరంబునుంగా వీడెల్ల విడిసె వీటిచుట్టునుం దిరిగి
ధృష్టద్యుమ్నుండు సురక్షితంబు చేసి వచ్చె రాజును దొరలును దమ్ములును
సకలపరివారంబును దగినతెఱంగున నుండిరి నానావస్తు బహుళ సంభా
రంబుల మహోదారం బగుచుఁ బాండవస్కంధావారంబు మహనీయా
కారంబున నొప్పె నంత నక్కడ.

133 క. చారులచే నంతయు విని
కౌరవపతి విననియట్ల కర్ణాదులతోఁ
బేరోలగమున [1]విగతవి
కారుండై యిట్టు లనియె గర్వ మెలర్పన్.

134 క తన వచ్చిన కార్యము మన
మనుకూలతఁ జేయకున్న హరి యలుకమెయిఁ
జని యప్పాండుతనూజులు
మనములఁ [1]గిను కూనునట్టిమాటలు[2] నెప్పన్.

135 చ. మును మనచేత భంగపడ [1]ముచ్చిరియుండుటఁ జేసి పాండునం
దనులును నెత్తి వత్తు రుచి[2]తంబుగ [3]సంగర మెట్లుఁ గల్గుఁ బే
ర్చిన బహుసైన్యముల్ [4]బయలఁ జేరఁ దగఁ [5]విడియింత మెల్లి దం
డని పురిఁ జాటఁ బంచి దొర లందఱకున్ [6]బడిసేయుఁ [7]డెత్తెఱన్.

---

132 1. బులును రచియించి రమణీయ – అ.య.ర.వ.

133 1. వీతవికారుండై – అ.

134 1. గిను పూనునట్టి – డ.స ; కడుగినుక పూను(దేరు)మాటలు – వ. 2. నెప్పెన్ – నెక్కు ప్రతులు ; నెప్పన్ – వీ.

135 1. ప్రముచ్చిరి – వ.వీ.శ.ష ; ముచ్చిలి – నెక్కు ప్రతులు ; మూర్ఖతనంబున గూడి పాండు – వ. 2. తంబయి – కొన్ని ప్రతులు. 3. నందును మేలుగల్గు–వ. 4. బలయ జేర – అ.ఆ.డ.న.వ. 5. వడియెత్తి యెల్లిరండని – వ. 6. బయ నంబు సేయుడా – ర ; సమరంబు చెప్పుచున్ – ఔ.ప ; దగ నెప్పుడెడ్తెరన్–వ; బతిసేయు డెడ్తెరన్ – ఏ.ఐ.ణ.య ; బనిసేయు డెడ్తెరన్ – ల. 7. డిత్తెరిన్ – బ.వ.స.

136 వ. మనకు విడిదల కురు[1]క్షేత్రం బని పలికి దుశ్శాసనుం జూచి నీవును గర్ణుం డును గాంధారపతియును [2]సమస్తంబును సమకట్టుం డనుటయు వారలు ప్రియంబునం బని వూని వెడలి దండు [3]సాటించి తగువారల కెల్ల నెఱిం గించి [4]పుచ్చిన సకల పరివారంబును బ్రమోదంబు నొందె భూవల్లభుం డును గొలిచియున్న వారలం బోవం బంచి వలయునెడకుం జని తగిన వర్త నంబున నుండె నట్టి సమయంబునఁ బ్రయాణోచితంబు లగు బహు ప్రకార వ్యాపారంబులయందుఁ దత్పరు లయిన దొరల నానాచేష్టితంబులను గరి తురగ రథంబులకు సవరణలు సమకూర్చు చతురపరిచారకుల సంభ్రమంబు నను వివిధాయుధంబులు [5]రవణంబులుగా నాయితంబులు సేయఁ బ్రవ ర్తించు పదాతివర్గంబుల సంరంభంబునను నయ్యెసరకులు పయనంబున కనువు [6]సేయు బలుమానుసుల [7]తిరుగుడువడుటనుం బురంబు సమ రోత్సాహ చంద్రోదయంబునకు మహార్ణవంబై ఘూర్ణిల్లు చుండె నపరదిన ముఖంబున.

137 క. త్వరితగతి సమయ సముచిత, కరణీయము లాచరించి కమనీయాలం
కరణోజ్జ్వలుఁడై యెలమిం, గురురా జేతెంచెఁ గొలువు కూటంబునకున్.

138 వ. వచ్చి దుశ్శాసన [1]ప్రముఖ నిఖిల సహోదర పరివృతుండై యుండి.

—: దుర్యోధనుఁడు ద్రోణప్రభృతుల సేనాపతులం జేయుట :—

సం. 5—152—27.

139 సీ. అరి భయంకరుఁడు ద్రోణాచార్యుఁడును రణో
త్సాహాలంపటుఁడు [1]రాధాసుతుండు
శరతత్త్వవేది యశ్వత్థామయును భూరి
[2]బాహా విలాసుండు బాహ్లికుండు

---

136 1. క్షేత్రంబగునని, క్షేత్రంబ యగునని — అని పాఠములు. 2. సమస్త బలంబు లను — ఇ.ఊ.ఎ.ఖ.న.ప.ర.వ. 3. సాగించి — వ.స; కుపయనంబు కమ్మని సాటించి — వ 4. వచ్చిన — ఐ.క.వ. 5. రమణంబులు — ఇ.వ. 6. సేయ వలయు పనులు — కొన్ని ప్రతులు. 7. తిరుగం బడుటను — పెక్కు ప్రతులు.

138 1. ప్రభృతి — ఖ.

139 1. రాధాత్మజుండు — బ.(అఖండయతి). 2. బాహు విలాసుండు — ఐ.త.ర.

శార్య వైభవశాలి శల్యుండు ధైర్య సం
పన్నిధి గృపుఁడును బ్రికటశక్తి
సార దుర్జయ మూ ర్తి భూరిశ్రవుండును
[3]దరోజ్వలుండు గాంధారపతియు

తే. నుగ్రతేజుండు గృతవర్మయును బ్రతాప
ఘనుఁడు గాంభోజుఁడును బరాక్రమ ధనుండు
సింధురాజును బతులుగాఁ జేయఁ[4]గోరి
కొనఁగఁ దగువార లగుదు రజ్ఞోహిణులకు.

140 చ. అని మది నిశ్చయించి తగ నందఱఁ బిల్వఁగఁ బంచి వారితో
ననిపని మాట లాడి వినయంబునఁ బ్రార్థనసేసి [1]మీర లీ
[2]యొనరిన సైన్యముల్ [3]పదునొకొంటికిఁ బ్రాభవ మాచరింపఁ జొ
చ్చిన సకలంబు నొవ్వ నభిషేకము గైకొనుఁ డుత్సవంబునన్.

141 క. అనవుడు నందఱు నోఁగా
కని సంతస మంద నధిపుఁ డభిషేకించెఁ
జనులెల్ల సంప్రమోదం
బునఁ బొందఁగ నప్పు[1]డతివిభూతి[2]దలిర్పన్.

142 వ. ఇట్లు మహోమహిమ వెలయ నజ్ఞోహిణీ నాయకుల సమకట్టి రారాజు పితా
మహుపాలికి వారిం దోడ్కొని చని సవినయంబుగా నతనికిఁ బ్రణా
మంబు సేసి వారలం జూపి వీరల మన యజ్ఞోహిణులు [1]పదునొకొంటికిం
బతులఁ గావించితి [2]నిన్ని సైన్యంబులు నొక్క[3]లావున వర్తించు చందంబు
సూచికొన వలయు నని చెప్పుచుఁ జేతులు [4]మొగిచి యిట్లనియె.

---

3. దరోద్ధతుండు–య. 4. గోరఁగాఁ దగెడి(డు) వారలగుదు రజ్ఞౌహిణులకు–వీ.స.

140 1. మీరు మా కొనరిన – కవి.ఛం.సూ. 2. యొనరునజ్ఞోహిణుల్ పదునొ కొం టికి – వ. 3. పదన కొంటికి – భాకూ.శ. పెక్కు ప్రతులు; పద నొకొంటికి–ఛం.న; పదియు నొక్కటి – త.

141 1. డధిక భూతిం బొదలన్ – ర.వ. 2. తిదలిర్పన్ – అ.ఈ.ఏ.ఐ.ఔ.ణ.మ; తిప్రభలన్ – బ.య.వ.శ.ష.స; తింబొదలన్ – ల; తిస్ఫూర్తిన్ – వ.

142 1. పదన కొంటికి – పెక్కు ప్రతులు. 2. నీవిన్ని సైన్యంబులు – ప.వీ. 3. యను వున – ఖ.న.భాకూ.వ. 4. మోడ్చి, మొగిడ్చి – అని పాఠములు.

143 చ. నెటిఁబడి [1]యాజి నీ మొనలు [2]నేరవు గూడి తగం జరింప నిం
[3]దఱమన సొక్కఁ[4]డై చనక తప్పఁ గదా బహుదేశవాసు లం
[5]ద ఱొకటి సేయుచో వెరవు దప్పక చెల్లుట యెట్లు గల్గు ని
త్తెఱఁ గొకచాలు వాని బలుతీర్పునఁ గాక పొసంగ నేర్చునే.

144 ఆ. అమర [1]సేనలును దమంతన వర్తింప
నేరకునికి [2]నాకుమారుమొగము
గా నొనర్ప వలసెఁ గాదె సమస్త సే
నలను నీవ యరసి నడప వలయు.

145 క. తారలకుం జంద్రునిగతిఁ
గౌరవులకు మేటి వీవ కావున [1]నీ వీ
భారంబు పూని మముఁ [2]గడ
చేరుపఁ దగు నెమ్మెయిం బ్రసిద్ధచరిత్రా.

146 తే. సర్వ సేనాధిపత్యంబు నిర్వహింప
నీవు [1]దక్క నిం దొక్కరు నీవ యరసి
[2]పంపుమా కలఁడేని రక్షింపు మమ్ముఁ
బూని పట్టంబు దాల్పుము పొడిచి గెలుము.

147 వ. అనిన విని గాంగేయుండు గాంధారేయున కిట్లనియె.

---

143 1. యోజనీ మొనలు — ఖ.న.వ ; యాజ్ఞ - ఇ ; యొప్ప - వ ; యాజిని న్మొనలు - శ. 2. నేరుపు — కొన్ని ప్రతులు. 3. దఱ(ర)మును నొక్కఁడై — ఔ.త.య.వ. 4. సై చనక — పెక్కు ప్రతులు. 5. దటీకని సేయుచో—వ.స.శ; దఱునని సేయుచో — అ.బ.వ.శ.ష.

144 1. సైన్యములును దమయంత వర్తింప — పెక్కు ప్రతులు. 2. నక్కుమారు మొగము - వ; తి.శర ప్రతులలో నాకు మారు మొగము అన్నట్లు పదచ్ఛేదము చేయ బడినది.

145 1. ననికిన్ — య.ల.స. 2. గడు/గారవమున కావ వలయు గంగా తనయా—ర్థు.

146 1. దప్ప — శ.ష. కొన్ని ప్రతులు ; దక్కంగ తక్కొరు నీవ యరసి — వ ; దక్కంగ నింకెవ్వరీవ యరసి - ర. 2. పంపుమా కలడేని — ల.వీ.శ.ష.శ. పెక్కు ప్రతులు ; చెప్పుమా కలడేని — వా. కొన్ని ప్రతులు.

148 ఆ. మీరుఁ బాండుసుతులు నారయ నాకొక్క
రూప కార్య మున్నరూపు [1]వలుక
వలయుఁ [2]గయ్య మైన వత్తు మిలోన నా
యునికిచందమునకు నుచిత [3]మిదియ.

149 క. సేనా[1]ధిపత్యమును దగఁ
బూనెద ననుఁ మార్కొనంగఁ బురుషుల నుర్విం
గానఁ గిరిటి[2]కి నొక్కని
కే నోర్వ నతండు శరము [3]లెక్కఁ డెఱుంగున్.

150 క. పెఱవారి నెల్లఁ [1]దరమిడి
నఱకుదుఁ బాండుక్షితీశనందనులను రూ
పఱ [2]సేయం జేయాడదు
దఱుమరు నామీఁద నత్యుదగ్ధత [3]వారున్.

151 వ. అప్పటికిఁ దగినభంగి యయ్యెడు నది యట్లుండ నిమ్మని పలికి మఱియు
నిట్లనియె.

152 ఆ. మున్ను కర్ణు నొండె ననొండెఁ గయ్యంబు
సేయఁ బనుపు[1]మిట్లు సేయువాఁడ
వైనఁ గాని సకలసేనాధిపత్యంబుఁ
బూన నేరఁ జుమ్ము [2]భూపవర్య.

---

148 1. సెప్ప వలయు – కొన్ని ప్రతులు. 2. కార్యమైన – వ. 3. మిదియు – కొన్ని ప్రతులు.

149 1. పతిత్వ ముందగ – ర ; పతిత్వమునకున్ – ఊ.ఖ.త. 2. కొకనికినే నోర్వ-వీ. శ.ష. 3. లెక్కఁ డెఱుగుటన్ – మ.వ.స ; లెక్కఁడు నేర్చున్ – ఏ.త.ప.ర.వ.

150 1. దరిమియు – వ. 2. జే(సే)యఁ జేతులాడవు – ఏ.ఖ.ణ.య.ర.శ.ష ; నేయఁ జేతులాడవు – ల.వీ. పెక్కు ప్రతులు ; నేయన్ జేయాడదు – సూ. 3. వారల్ – అ.ఔ.గ.ఘ.త.వ.

152 1. మట్ల నేయు – కొన్ని ప్రతులు. 2. భూవరేణ్య – మ.స ; భూవవర్య-కొన్ని ప్రతులు ; భూపతనయ – వా. కొన్ని ప్రతులు.

153 వ. అనినం గర్ణుండు కౌరవపతితో నిట్లనియె.

154 క. ఇప్పుడు గొఱ్ఱత్తగ దీనిం, జెప్పంగా నేల మున్న చెప్పితఁ గాదే
యెప్పుడు భీష్ముఁడు వడు నే, నప్పు[1]డనికి వచ్చువాఁడ నని సభలోనన్.

155 ఆ. అనిన నట్లకాక యని సర్వసేనాధి
పత్యభార పట్ట [1]బంధమునకు
నియ్యకొనియె భీష్ముఁ డయ్యగ్గలికఁ గొని
యాడె విభుఁడు ప్రముదితాత్ముఁ డగుచు.

156 క. భేరీ మృదంగ శంఖ[1]ము, హోరవములు [2]సెలఁగఁ జేయుఁ డని పనిచి మహో
దారపతాకాద్యుత్సవ, గౌరవములు నడపె నెల్లకడలం బురిలోన్.

157 వ. అట్లు పట్టణాలం [1]కారం[2]బు సంఘటించి రత్నకాంచన కలధౌతమయంబు లగు కలశంబులఁ దీర్థజలంబులు దెప్పించి మణిప్రకరంబునఁ గుసుమనికరంబున మంగళతరు[3]త్వ క్పల్లవ పరిచయంబున మహౌషధినిచయంబున విహిత మంత్రంబుల నుచిత తంత్రంబుల ఋత్విక్పురోహితసహితుండై తత్సంస్కార ప్రకారం బాచరించి.

158 క. గురుఁడును గృపుఁడు [1]లోనగు
గురు లనుమోదింప బాహ్లికుండు మొదలుగాఁ
గురుజాతి యెలర్పఁగ న
న్నరపతి భీష్మాభిషేచనం బొనరించెన్.

---

154 1. డు(డ)నని సేయువాడ — ఊ.ఐ.

155 1. బద్ధమునకు — పెక్కు ప్రతులు.

156 1. మహారవములు — పెక్కు ప్రతులు ; కులారవములు — వా. కొన్ని ప్రతులు.
2. నిగుడ — న.వ.

157 1. కరణంబు — అ.ఉ ఖ.న.మ. 2. బొనరించి — న.శ.ష ; బొనర్చి — ఖ.వ.
3. త్వక్పల్లవ ప్రచయంబున—ఖ.న.వ.స ; త్వక్ర్ప చయంబున—వా. కొన్ని ప్రతులు.

158 1. లోనుగ — కొన్ని ప్రతులు.

159 తే. ఇవ్విధంబున నభిషేక మెలమిఁ జేసి
పరమభ క్తి నఱోహిణీపతులఁ జూపి
వీరికిని సై న్యములకును మీర యొడయ
లనుచుఁ బట్టంబు గట్టె శంతనుతనూజు.

160 క. అ త్తఱిఁ బాషాణంబులు, నెత్తురు నెమ్మాలను గురిసె నిష్ఠురనినదా
య త్త మయి నభము పిడుగుల, మొ త్తంబులు వడియె నగరమున నెల్లెడలన్.

161 క. దానికి జను లుత్సాహవి, హీనతఁ బొందంగఁ గౌరవేంద్రుఁడు నానా
దానాదు లయిన శాంతివి, ధానము లొనరించి యానతత్పరమతియై.

162 క. తల్లియుఁ దండ్రియు [1]వెఱఁగునఁ, బుల్ల[2]వడన్ వారికడకుఁ బోయి తడయఁగా
నొల్లక [3]పయనపు వీడ్కొ, లెల్లను దనయిచ్చ నడపి యేడ్తెఱ వెడలె[4]న్.

163 తే. వెడలి తమ్ములుఁ దగువారు వివిధభృత్య
గణముఁ దానును నేల గ్రిక్కదలఁ [1]గదలి
రాజరాజు గాంగేయుఁ [2]బురస్కరించి
కొని సముద్ధతి నడచె దిక్కులు వడంక.

---

162 1. మనమున – కొన్ని ప్రతులు. 2. వడగ వారి – అ.ఔ.త.న.బ.ల.శ.శర.ష. 3. పయనము వీడ్కొ లెల్లను దనయిచ్చ దెల్పి యిట్లనియెదగన్ – వీ. (పాద సూచిక)శ.శర.ష.శ. 4. ఈ పద్యము తరువాత ప.వీ.(పాద సూచిక).శ.ష.శ. ప్రతులందీ క్రింది పద్యము, వచనము అధికముగా కలవు.

గీ॥. గెలువుమని నన్ను దీవించ వలయుఁ దల్లి, యనుచు గాంధారికిని
మ్రొక్కి వినతుఁడయిన
నెచ్చటను ధర్మముండు దానచ్చటికిని, జయమగు నటంచు నప్పు
డా సాధ్వియనియె.

వ ॥. అనవుడు విని.

మూలమునందీ సందర్భమున దుర్యోధనుఁడు తల్లి యాశీర్వాదము కోరినట్లు లేదు. చూడు, చిత్రశాలా ప్రతి, వావిళ్ళ తెలుఁగులిపి ప్రతి. దీనికి కను గుణమైన ప్రసంగము ఆంధ్ర భారతము స్త్రీ పర్వము ప్రథమాశ్వాసము 151 వ పద్యమందు కలదు.

163 1. వెడలి – కొన్ని ప్రతులు. 2. బురస్కరించుకొని – పెక్కు తాళపత్ర ప్రతులం దీ రూపమే కలదు.

164 వ. నడచి కురుక్షేత్రంబు [1]దటీయం బొచ్చి యందొక్క రమణీయ [2]ప్రదేశంబు విడిదలగా [3]నిరూపించి నిలిచి భానుసూనుండునుం దానును మెలంగి యెల్ల వారిని విడియించి నడుమ నిజనివాసంబు గావించినఁ గౌరవేశ్వరు స్కంధావారంబు వారణపురంబున [4]నెవ్వ రెయ్యెడ వసియింతు రాచందంబున నందంబై యొప్పె నిట్లు రెండువీళ్లును సన్నద్ధంబులైనసమయంబున.

165 ఉ. సంధికి నేఁగి కార్యము పొసంగక [1]కృష్ణుఁడు రాకయుఁ సుహృ
ద్బాంధవ [2]సంఘ [3]యుక్తముగఁ బాండవ [4]కౌరవవీరు లష్టది
క్సింధుర కంధరంబు లడఁగించు బలంబులపెల్లుతోడ గ
ర్వాంధత [5]నాజి కెత్తుటయు నాబలభద్రు డెటింగి [6]యూర్తుఁడై.

—: బలరాముఁడు పాండవుల వీడ్కొని తీర్థయాత్ర వోవుట :—

సం. 5-154-15.

166 వ. కతిపయపరివారంబు పరివేష్టింప రయంబునం జనుదెంచి సముచిత ప్రకారంబున ధర్మనందనుం బేరోలగంబునం గని సంభ్రమాలింగనాసనార్ఘ్య పాద్యంబుల నతనిచేత సంభావితుం డయి దామో[1]దర భీమార్జున నకుల సహ[2]దేవుల యభివాదనంబు లాదరించి [3]పాంచాల విరాటప్రముఖు లగు తగువారల [4]వినయంబుల నభినందించి యాదొరలతోఁ దత్కాలయోగ్య [5]మితసంభాషణంబులు సేసి యనంతరంబ వారల కిట్లనియె.

167 క. కౌరవ పాండవు లెంతయుఁ, గ్రూరత [1]వాటించి బంధుకోటికి నిఖలో
ర్వీరమణులకుం జేటుగఁ, బోరికిఁ, దెగి రిట్టిఘోరపుంబని [2]యగునే.

---

164 1. దటీయం – పెక్కు ప్రతులలో లేదు. 2. స్థలంబు – కొన్ని ప్రతులు. 3. నియమించి – చ.బ.వ. 4. నెవ్వరెవ్వ రెయ్యెడ – అ.ఇ.మ.ర; నెవ్వరెయ్యెడల–ఉ.య.

165 1. కృష్ణుని రాకయున్–శర. కొన్ని ప్రతులు. 2. సైన్య–ఉ. 3. యుగ్మముగ – ర. 4. వీరవరేణ్యులష్ట – వ. 5. నాజి కెక్కుటయు – స; నూదియుండుటయు – ఐ. 6. డెటింగి యూర్తుఁడై – ఇ వ స; డువిన్కి నూర్తుఁడై – వా. పెక్కు ప్రతులు.

166 1. దరసాత్యకి భీమార్జున – ఇ.ర. 2. దేవులు చేసిన యభివాదనంబు – ఏ.చ.ణ. 3. పాంచాలయాదవవిరాట – మ.ర. 4. వందనంబున నభినందించి – వ. 5. విధి సంభాషణంబులు – ఐ.ఔ.క.వ.

167 1. రాబంచి – ఖ. 2. గలదే – కొన్ని ప్రతులు.

168 తే. [1]ఇట్టి [2]దానికి నోర్వక యెన్నఁ డేనిఁ
గృష్ణుతోడ నేఁజెప్పితిఁ గినిసి యిరుదె
ఱంగువారికిఁ దగఁ జెప్పి సంగతంబు
సేయు మని యెంతసెప్పినఁ జేయఁ డయ్యె.

169 క. పలుకుల పొం దెఱుఁగని వా, రలఁ బూజావాక్యములఁ దిరంబై తనకుం
[1]దెలుపం దగదే యేమని, యలుక మెయిఁ సంధి సెఱిచి హరి యే తెంచెఁ.

170 తే. వీరు వారును సంబంధవిషయబంధు
లగుట సరి గాదె హరికిఁ దా నర్జునునకుఁ
బక్షపాతంబు సేయుటఁ బాండవులను
[1]నెట్టిచోటులు గానక [2]పట్టి కాఁగలు.

171 ఉ. కావున వీరికిన్ జయము గల్గుట నిశ్చయ మెల్లభంగులం
జావు నిజంబు వారికి నసంశయమై యిటు లుండ దీని నె
ట్లే వినఁ జూడ [1]నేర్తుఁ దగ నింతప్రవీణుల నేన చేసితిం
జూవె సుయోధనుం బవనసూనుని నొండొరుఁ జంపఁ జూతునే.

172 క. హరి యెఱుఁగని చక్కటియుం
బురుషార్థము నా కెఱుంగఁ బోలునె యీని
ష్ఠురత వినఁ జూడఁ జాలక
సరస్వతీ [1]తీర్థమునకుఁ [2]జని యెడుబుద్ధిఁ.

---

168 1. నెయ్యముననిట్టి పనికి మున్నెన్నఁడీని – వ. (అఖండయతి). 2. వానికి – కొన్ని ప్రతులు.

169 1. దెలుపందగదే – శ.ష.స. కొన్ని ప్రతులు; దెలువందగదే – వా. కలపగ రాదే యి మ్మెయినలుక – వ.

170 1. నెట్టిచోటులు – భాకూ; బెట్టు చోటులు – వా.ష. కొన్ని ప్రతులు; బెట్టుపాటులు గానక – స. 2. పట్టివాఁగలు – అ.వ.శ.

171 1. వచ్చు గద – కొన్ని పఠితులు; వచ్చువగ – ఝ.

172 1. తీరమునకు – ఇ.ఔ.క.గ.వ. 2. జని యెడబ్రీతిన్ – య.

173 వ. మీకుం [1]జెప్పి పోవచ్చితిఁ బోయి వచ్చెద నని పలికి బలదేవుండు వాసుదేవ ధర్మవుత్తు [2]లొడంబడి యనుపఁ దీర్థయాత్ర వోయెఁ దదనంతరంబ.

—: రుక్మి వృత్తాంతము :—

సం. 5—155—1.

174 సీ. కృష్ణునిదేవి రుక్మిణిసోదరుఁడు రుక్మి యను [1]రాజు బలవిక్రమాన్వితుండు
[2]శార్ఙ్గ గాండీవ విజయములు నాఁ గల దివ్యచాపములఁ [3]దృతీయ మైన
చాపంబు గలవాఁడు సైన్య సమేతుఁడై చనుదెంచి ధర్మజుఁ గని తదీయ
సత్కారములు గాంచి సముచితాసనమున నుండి యక్కొలువున నున్నవీరు

ఆ. లెల్ల వినఁ గిరీటి కిట్లను సమరంబు
సేయ వెఱచి తేనిఁ జెప్పు నాకు
నెదురు లేరు జగతి నెవ్వరు నీకుఁ దో
డ్పడి జయింతు నెట్టిపగఱ నైన.

175 వ. అని తన్ను నాక్షేపించి తనతోఁబుట్టువు రుక్మిణిం గొనివచ్చిన యాకృష్ణు సన్నిధిన సిగ్గులేక యాడినమాటలు విని చిఱునవ్వు నవ్వుచుం గవ్వడి యతని యాననం బాలోకించి.

176 తే. [1]చెనసి గంధర్వసేన నిర్జించు[2]నపుడు
మత్స్యనాథు గోవర్గంబు మరలఁ దెచ్చు
[3]నెడను దప్పె నీకందువ యెఱుఁగ నైతి
నింక నోఁ గాని తోడు గ మ్మెచటి కైన.

---

173 1. జెప్ప వచ్చితినని – ఉ.ఏ.చ.ణ.వ. 2. లు సమ్మతించి — ఔ.

174 1. రాజు — భాకూ.వీ.శ.ష. కొన్ని ప్రతులు; వాఁడు — వా. కొన్ని ప్రతులు.
2. శార్ఙ్గ గాండివ దివ్య చాపములకు సరి, యైన మూడవ విల్లు బూనువాడు/సైన్య సమేతుడై చనుదెంచి ధర్మనందను దగు విధమునగని తదీయ — వ. 3. ప్రదీప్త మైన — ఆ.డ.

176 1. చెనకి — ఎ.య.ర. 2. నెడను — ఊ. 3. నపుడు.....యరయనైతి— ఉ.ఐ.క.ఖ.స.

177 వ. అని యతని[1] యు త్తరమునకుఁ దగిన[2]యట్ల పలికి మఱియును.

178 క. మున్నే నసహాయుఁడనై
చన్న[1]గతిం జనఁగ నైనచందం బయ్యెఁ
వెన్నుఁడు [2]దోడు గలఁడు వెఱు
వెన్నుఁడును వలవ దింక నేమిటి కైన.

179 చ. వెఱచి[1]తి రాఁగదే యనిన [2]వెండి కదా [3]పగఁ దీ ర్తు నీవు నా
వెఱ పెటులున్న నీరథిక వీరులు [4]వా వెద రొ ల్ల నిన్ను నీ
[5]యుఱుకడ కేఁగి తోడుపడు [6]మొండ్లకు నెవ్వరికేని నన్న నే
డ్తెఱ నతఁ డేఁగి కౌరవపతిం గని యట్టుల బెట్టు వల్కినన్.

180 క. ఆతఁ డివి యేటిమాటలు
నీతోడగు టొల్లఁ బొ మ్మనిన రుక్మి వృథా
యాతా[1]యాస విషణ్ణుం
డై తనపురమునకు మగుడ నరిగెం [2]బెలుచన్.

181 తే. ఇట్లు బలదేవ రుక్మ్మల కిద్దఱకును
గయ్యమునకు సన్నాహంబు గలుగ దయ్యెఁ
గాని తక్కులోకంబునఁ గలుగు[1]నృపతి
కోటి యిరువాగు [2]నందును గూడె ననికి.

---

177 1. తరమునకు – ఐ.ఔ.ఖ గ.న.బ.వ వీ.శ.ష.స. 2. పలుకులు పలికి – ఖ.న.ప.

178 1. గతింజనగ – అ.ఐ.య.వ.ష ; కడంజనగ – వా. కొన్ని ప్రతులు; కరణి – స.
2. గల డిప్పుడు మా / కెన్నడు నొరుడేలనింక – య.

179 1. తిఁ దోడు రమ్మనుచు వేఁడిన నాఁటికివత్తుగాని – శ.ష. 2. వేడుక నాపగదీర్తు–ల.
3. దీర్పవత్తు – య.వ. 4. దీర్చెదరు – ఖ.న.ప.వ.వీ.శ.ష.స.ళ$_1$; చాలుదురు–ఱు.
5. వుర (అ) వడి నేగి – య ; వొఱువున నేగి – శ ; వొరు (ఱు) కడ కేగి–ప.బ.ర ; వొరు[ఱు] నెడ – వ. కొన్ని ప్రతులు. 6. మొండ్లకు – ప ; మొడ్డుల కెవ్వరి కేని – ఖ.

180 1. యాతవిషణ్ణుం డై – ఖ.శ.ష.స. పెక్కు ప్రతులు. 2. కడంకన్ – వ.

181 1. భూపకోటి – ర.ల. 2. లకునటు గూడె – ల.

182 వ. అట్టియెడ నిశాసమయంబున ధృతరాష్ట్రుండు సంజయు రావించి యిట్లనియె.

183 క. బవరము గీడని [1]యెఱుఁగుదు
నవినీతుండైన కొడుకు నదలిచి యుడుపం
దివిరియు నోరాడమి[2]దై
వవశం బప్పనికి మనకు [3]వగ [4]పిం కేలా.

184 క. ఎయ్యది [1]గానున్నది యది
యయ్యెడుఁ జేయునది గలదె యవనీశులకుం
గయ్యానఁ జచ్చుటయు [2]మే
లయ్యెప్పుట లెస్స గాక యది యట్లుండెన్.

185 వ. రెండు వీళ్లును గురుక్షేత్రంబున విడిసినపిదపం బుట్టినవిశేషంబులు గల [1]వేని నెఱింగింపుము.

-: సంజయుండు ధృతరాష్ట్రుని కులూకుఁడు పాండవుల నాడిన మాటలు సెప్పుట :-

సం. 5–157–1.

186 తే. అనిన సంజయుఁ డిట్లను నకట కొడుకు
మీఁదఁ [1]దప్పు వెట్టెదవు నీమీఁదికొఱఁత
నీకుఁ గానంగ వచ్చునె నీ వెఱుంగ
కుండఁ బఱచెనె యాతండు పాండుసుతుల.

---

183 1. యెరుగదు–ల. 2. దేవవశంబు–శ.ష. 3. తగవిం కేలా–ఖ. 4. పేమిటికిన్ – ర.

184 1. నాకున్నది – ఉ;గాకున్నది–వ. 2. మే లయ్యోపుట – గ.న. ళాకూ; మేలయ్యెప్పెడు – వ.శ.ష; మేలయ్యెదవుట – ఘు.మ.

185 1. వేని యెరింగింపుము – ఖ.ప.బ.మ.య.శ.ష.

186 1. దప్పేల వెట్ట నీ మిది – శ.ష.

187 వ. ఆపని గడవంబడియె వార్తలు విని[1]యెద వేని విసుము దుర్యోధనుండు దుశ్శాసన శకుని కర్ణులతో విచారించి యులూకుం బిలిపించి నీవుపోయి పాండవులం గని వాసుదేవు సన్నిధిని బాంచాల విరాటప్రముఖులు వినఁ బలుకు[2]మని పరుసనిమాటలు గఱపి పుచ్చిన నతండును.

188 క. చని కొలువున ధర్మసుతుం, గని దుర్యోధనుఁడు సెప్పఁగా నను నియమిం
చినమాటలు గొన్ని గలవు, విను మలుగక యనిన నతఁడు విని యిట్లనియెన్.

189 ఆ. [1]నీకు వెఱవ నేల నిన్ను నాబుద్ధిమం
తుండు [2]సెప్పు మనిన తులువమాట
లెన్ని గలవు వాని నన్నింటి ననుమాన
మింత లేక యాడు మెల్ల వినఁగ.

190 వ. అనిన నులూకుం డిట్లనియె.

191 సీ. కయ్యంబునకుఁ బెద్దకాల మేనియుఁ [1]బూఁచి పట్టి వచ్చితి కడు[2]బరవసమున
సంజయుతో మీరు శంక లే కాడిన యెక్కుడు మాటలు పెక్కు గలవు
భూమిభాగము గోలుపోయిన [3]యలుకకు ద్రౌపది [4]బన్నంపు దైన్యమునకుఁ
[5]దగ మంచి బంటవై తటి యిది బాహు బలాస్త్రవిద్యలు సూప నని తలంచి

ఆ. నిలువ వలయు నీకుఁ గలవారి నెల్లను
గూర్చి మోహరించికొని కడంగి
నడవు సమరమునకు [6]వెడ జంకఁ బోదింకఁ
దప్ప గ్రుంక లేదు [7]తటికిఁ జొరుము.

---

187 1. యెదేనివినుము – న.ప. 2. మనిచులుకని పరుసని – ఉ.ఎ.ఔ.గ.ఘ.డ.త.మ. ర.వీ.శ.ష ; మంచులు కని పరుసని – అ ; మనితులువమాటలు – ప.

189 1. నీకు వెరవనేలనాకార్యవంతుండు, నిన్ను చెప్పుమనిననీతిమాట–వ.స. 2. పలుకు మనిన – ర.

191 1. బూని, జూచి – అని పాఠములు. 2. బౌరుషమున – వ. 3. కినుకకు – వ. 4. బన్నంబు దైన్య – పెక్కు ప్రతులు; బరచిన దైన్యమునకు – వా. కొన్ని ప్రతులు. 5. దగు మంచి – ఎ.ల.వ. 6. నడికినబోదింక త.ల.ష; వెడజక్క బోదింక–ఎ.ఖ.బ ; వెడజక్కబడకింక – ర; వెడజంకెఁ బోటింక – ల.వ.స. 7. దరియ జొరుము, దరియ జౌరు – అని పాఠములు.

192 క. ఆతతబలుఁ డగు భీష్ముని, చేతి[1]బలువు ద్రోణు[2]నంపె నెల లవియుటయుం
[3]జూతు రటు రండు కృష్ణుని, చేతన సకలంబుఁ జక్కఁ జేసి[4]కొనుండీ.

193 క. వారిద్దఱ వాలమ్ముల, భారిం బడి యర్జునునకు బ్రదుక వశమె మీ
వా రెల్ల నెఱుంగరె య, వ్వీరుల దివ్యాస్త్రశస్త్ర విభవసమృద్ధుల్.

194 వ. అని భీమసేనుం జూచి.

195 క. ఈవాయుపుత్రుఁ డాజిం, ద్రావుదు నే దుస్ససేను రక్తం బనియెం
ద్రావఁగ శక్యం [1]బేనిం, [2]ద్రావు మనన్ రాదె యింకఁ దడ వేమిటికిఁ.

196 క. విను నూతికప్పవిధమున
నిను నీవ యెఱుంగు దెఱుఁగ నేరవు గర్వం
బున [1]నావలికొలఁది రణం
బున నొకమరి [2]పెట్టువడక పో నేర్చెదవే.

197 వ. అని పలికి సవ్యసాచిం జూచి.

198 తే. వినుము గాండీవ మనునొకవిల్లు [1]తాటి
పొడవు [2]గలిమియుఁ గృష్ణుండు పూని తోడు
గూడుకొని వచ్చుటయు నెఱుంగుదుము వీని
కెల్ల శంకించి భూమిపా లీము గాని.

---

192 1 బరువు – ఖాకూ. స. కొన్ని ప్రతులు. 2. వింటి శితశర వృష్టిన్–వ. 3. జూత మటురండు – వ. 4. కొనుండా - శ.ష.

195 1. బేనిగ, దావిహృతికిని నడుడింక తడమేమిటికిన్ – వ. 2. ద్రావుమనం గాదె యింక – ఖ.వ.శ.ష.స.సూ; ద్రావుమనంగదవెయింక – ర.

196 1. నాగద కొలది – వ.స; నా (మా) వారికొలది రణమున–ఘు.య. 2. వేటు–బ; పట్టు వడక - కొన్ని ప్రతులు.

198 1. తాడిపొడవు – ఔ.ఖ.న.బ.వ.శ. 2 గలిమియు - ఖ.డ.న.మ.వ.శ.ష ; గలిగియు – వా. కొన్ని ప్రతులు.

199 క. పవనజుగదయును నీగాం
డివమును నెటవోయె [1]నంగడికిఁ బాంచాలిం
దివిచికొని వచ్చునెడఁ[2]బరి
భవ మెఱుఁగవె బీర మేల [3]పలుకుదు తోడ్తోక.

200 చ. వలుఁ [1]డనఁ బిరాటుకడ వంటలవాఁ డయి భీముఁడుఁ బృహ
న్నల యన [2]నాఁడు పేడి వయి నాన యొకింతయు లేక నీవు న
గ్గలమగు ధైర్య మొందికడుఁ [3]గాటియ వొందిది రుర్వి యేలు నా
సలఁ బడి సవ్యసాచి యిది [4]శౌర్యమె బాహుబలంబొ చెప్పుమా.

201 ఉ. మాయలు నింద్రజాలములు మాధవుఁ డిందును గొన్ని వన్నినన్
[1]బాయవు రజ్జు లెప్పుడు నవారణ నీవెటు లాడి తేనియుఁ
వేయును నేల పార్థులును విష్ణులు [2]వేపదివేలు వచ్చినం
జేయుదు మేము గయ్య మొక [3]చీరియు [4]సంపదఁ బంచి యిత్తు[5]మే.

---

199 1. నెక్కటికి బాంచాలిం – వ. 2. దలప వెరుంగవె – ర ; ప్రాభవ మెరుగవె–ఉ. 3. పలుకం దోడ్తోన్ – స.

200 1. డ నావిరాటునకు వంటకుదానయి – వ.స. 2. పేడి రూపమయి – వ. 3. గాటి యయిఁబొందితి – బ. భాకూ.శ.ష. 4. శౌర్యమె బాహుబలంబె – బ.వ.

201 1. బాయవురజ్జు – ఎ.ఏ.ఔ.క.గ.గు.ణ.ల.వ.వీ.శ.ష ; వాయపు – బ.భాకూ ; వాయువు – వా. కొన్ని ప్రతులు ; పాయకరజ్జు – ఛం. 2. వేపదివేలు – గు.వ. వీ.శ.ష.స.$శ_1$; నేఁ బదివేలు – వా. కొన్ని ప్రతులు ; వేవురువచ్చిరేనియున్ – ఔ. 3. చీరికయైనను – గు.వీ.శ.ష. 4. మేదిని – బ.మ. 5. ప.వీ.శ.ష. ప్రతులలో నీ క్రింది పద్యములు పాఠ్య భాగము నందధికముగా గలవు. ఈ పద్యములే వానిళ్ళ ఆనంద పత్రులలో పాదసూచియందు గైకొనబడినవి. (స.$శ_1$).

వ॥ అని నకులుం జూచి.

క॥ దామ గ్రంథి యనంగా, మోమిడికొని విరటు గుట్టములఁ బట్టుచు నీ
వామేయి నుండితి రాజ్యము పైమమతను గాక నీకుఁ బౌరుష మేదీ.

వ॥ అని సహదేవుం జూచి.

క॥ వెడఁ దంత్రీ పాలుండనఁ, గడు హీనత విరటు పసులఁ గాచితి వౌ నీ
పుడమిఁ గల నే(దే)మొయను మా, సడి కోర్చితి గాక నీకు శౌర్యము గలదే.

202 వ. అనిన విని భీమార్జున నకుల సహదేవు లొండొరులమొగంబులు సూచుచు [1]నాసనంబులు చలింప మొగంబులు జేవుటింపఁ గ్రోధాయత్తచిత్తులై యున్నం గనుంగొని నవ్వుచు నారాయణుం డులూకున కిట్లనియె నీవు వోయి సుయోధనుతో నెల్లవారును వినని ట్లనుము.

203 తే. బవర మెల్లియ బిరుదవై బరవసంబు, గలిగి [1]చావుము చావక తొలఁగ రాదు
కృష్ణసారథికం బగు జిష్ణురథము, [2]దొడరి నీ వెందుఁ జొచ్చినఁ దోన చొచ్చు.

204 క. రిత్తలు [1]రజ్జెడువాఁడే
మత్తగజాయుతబలుండు మారుతి యని ను
[2]ద్వృత్తుఁ డగు దుస్ససేనుని
నెత్తురురము వర్చి తార్చి వు నీవుం జూడఁ.

205 వ. అని యిట్లు హరి పలికినయనంతరంబ యర్జునుం డులూకున కిట్లనియె.

206 క. వారు గలరు వీరు గలరు
పోరికి నని [1]చెప్పె దీవు పొంగారుచు మీ
వారిని [2]మిమ్మును రేపు గ
దా రూపేర్పడఁగఁ జూచెదం గితవసుతా.

207 చ. తనభుజశక్తి లే[1]క యొరుదర్పము యూఁది పరాక్రమింప వ
చ్చిన నది సెల్లునే కులవిశిష్టుని సువ్రతు వృద్ధు[2]నార్య భీ
ష్మునిని నెసకొల్పి సేనలకు ముఖ్యుఁడ వీవని యుబ్బఁ జేసి యీ
సునఁ దలపెట్టి చంపికొనఁ జూచె సుయోధనుఁ డింత [3]నేమగున్.

---

202 1. మానసంబులు చలింప – వ.

203 1. పొడువుము నిలువుము – అని పాఠములు. 2. తొలగి – కొన్ని ప్రతులు.

204 1. పలికెడివాడే–ఆ.వ.స ; రజ్జుల వాడే – వ.వీ.శ.ష. కొన్ని ప్రతులు. 2. ద్వ్యత్తుం డగు దుశ్శాసను నెత్తురు – ఎ.గ.చ.ల.శ.ష.

206 1. చెప్పి తీవు – అ.డ.త.ప.ల.వ. 2. మమ్మును .... జూచెదవు గితవసుతా – కొన్ని ప్రతులు.

207 1. కొరునిదర్పము – ఏ.చ.ణ.వ. 2. నాజి – క.స. 3. మూర్ఖుడో – ఊ.

208 చ. తనతలఁ పిట్లు భీష్మభుజదర్పము లోకముకంటె నెక్కు డీ
తని నొకభంగి నండగొని తప్పుదుఁ జావున కంచు నున్నవాఁ
డనిఁ దొలుముద్ద గొందుము రయంబున నాతని వెండి ద్రోణులం
దునుముదు మప్డు సూతసుతుఁ దోలుదు మంతట నాస[1]మా లెడున్.

209 క. అను[1]జుల తనుజుల చావులు, గనుఁగొని మటి తాను భీముగదచే నిలఁ గూ
లినయప్ప డైన దుర్యో, ధనుఁడు మదిం దలఁచుఁగాక తనదుష్కృతముల్.

210 వ. అది యట్లుండె నీవు వేగ పోయి రేపకడయ మీరాజుం గలనికి నడపింపు
మని యె నప్పుడు ధర్మనందనుం డులూకునకుం [1]దాంబూలాభరణంబు లిచ్చి
వీడుకొలిపి ధృష్టద్యుమ్ను నవలోకించి యెల్లి కయ్యం బని మనసైన్యం
బుల కెల్ల నెటింగించి సర్వసమరసన్నాహంబులు సమకట్టు మని పనిచి
కొలువు విరిసి చనియె ధృష్టద్యుమ్నుండును ద్రోణులం దొడరం బడసితి నని
యుబ్బుచు వెడలి భీష్మం దలపడఁ గంటి నని పొంగుశిఖండి దోఁడుగా రాజు
శాసనంబు నిర్వర్తించె నిట యులూకుండు వచ్చి దుర్యోధనుం బేరోల
గంబునం గని యతనికిఁ గృష్ణార్జునుల పలుకు లున్నరూపు విన్నవించిన
నతండు కర్ణుదెసఁ గనుంగొని సమస్తసేనలకు రేపు [2]బవరం బని చెప్పి
పుచ్చుము సకలసాధనంబులు నాయితంబులు సేయు మని పనిచిన నతండు
నట్ల చేసె ని ట్లుభయకటకంబులు రణంబునకు నుత్సహించి విజృంభించి
యుల్లసిల్లె ననిన ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె.

211 క. వినుము హరి తోడుగల య
ర్జును గెలువ నదీసుతునకు జొప్పడునే యా
పని నిలుపు ములూ[1]కుని చె
ప్పిన మాటల కేమి యనిరి [2]పిదపఁ గొలువునన్.

---

208 1. మానెడున్ – కొన్ని ప్రతులు.

209 1 జతనూజుల నాప్తుల – వ.

210 1. దాం బూ లాంబరాభరణంబు ర.వ. 2. భండనంబని – న.మ.

211 1. కుడు చెప్పిన – కొన్ని ప్రతులు. 2. పెద్ద కొలువునన్ – వ.స.

212 వ. అనిన విని యంబికానందనునకు సూతనందనుం డిట్లనియె.

213 ఆ. అయ్యులూకు పలుకు లన్నియు విని భవ
త్తనయుతోడ నిట్టు లనియె భీష్ముఁ
డేను గలుగ [1]వెఱవ నేటికి సేనలఁ
గాతు నీవు మెచ్చఁ గౌరవేంద్ర.

214 క. నడిపింపఁగఁ బొడిపింపఁగ
[1]నెడమడువై కలఁగి నప్పు డేర్పఱుపఁగ నేఁ
గడు నేర్తుఁ బేర్చునాదగు
కడిమియ నీసైన్యమునకు [2]గాసెన గాదే.

215 క. అనినం గురురా జిట్లను
వినుము పితామహ మహోగ్రవిత్తము లనఁగాఁ
జను నీవును నాచార్యుం
డును గలుగఁగ నాకు నెన్నఁడును వెఱపేలా.

216 తే. ఏను గంధర్వ కిన్నర దానవాది
దివ్యభూతంబులకును భీతిల్ల ననినఁ
బాండుపుత్రుల [1]మాత్రకు భయము నాకు
నెక్కడిది వ్రేల్మిడిన వారి[2]యుక్కు మడఁతు.

-: భీష్ముఁడు గౌరవసేనలో నతిరథ మహారథాదుల నిరూపణంబు సేయుట :-

సం. 5–162–15.

217 వ. అని పలికి మఱియు నిట్లనియె.

---

213 1. నీకు నేటికి – క.వ.స.

214 1. నెడబరువై – కొన్ని ప్రతులు. 2. కవచము – ఘ ; గనిసెన – ల.శ.ష. కొన్ని ప్రతులు.

216 1. యంతకు – ల.వ. 2. యుక్కడంతు – కొన్ని ప్రతులు.

218 క. నీయందు వారియందుం
జేయం గల మానుసుల విశేషంబులఁ జి
త్తాయత్తంబుగఁ జెప్పుము
నీయెఱుఁగనియవియు లేవు నిక్కపుఁదరముల్.

219 క. అనవుడు నీ విట్లడిగిన
విని[1]యూరక యుండఁ దగదు విను మేర్పడ నె
ల్లను నున్నరూపు నెవ్వెద
మనవారల వారివారిమానము లధిపా.

220 వ. అని గాంగేయుం డిట్లనియె.

221 సీ. నీ వతిరథుఁడవు నీతమ్ములందఱు
సమరథశ్రేష్ఠులు సమరమునకుఁ
బరుసని వీరులు [1]పాంచాలసేన ని
ర్జింతురు ననునేన చెప్పికొనఁగ
నేర నా[2]యే డ్తెఱ మీరెఱుంగుదురు భో
జాగ్రణి కృతవర్మ యతిరథుండు
దృఢవేధి యీతండు దీర్ఘ నెంతటిపని
యైనఁ గైకొని శల్యుఁ డతిరథుండు

ఆ. వాసుదేవుతోడి యీసువాఁ డల్లుర
విడిచె నిన్నుఁ[3]గూడి విక్రమమునఁ
బేరుకొనఁగఁ జాలు భూరిశ్రవుం డతి
[4]రథుల మొదలి యనికి రక్కసుం[5]డు.

---

219 1. యొయ్యన - స.

221 1. పాండవసేన – అ.ఖ.న.ప.ర. 2. యెత్తొర – అ.క.న; యత్తొర–చ.య.ల; యొత్తురు – భాకూ; యెత్తుర – గ.మ. 3. కూడె – కొన్ని ప్రతులు. 4. రథుడు సుమ్ముమేటి రణములోన – ప.వీ.శ.ప. 5. ఈ పద్యము తరువాత, ప.వీ.శ.ప. ప్రతులలో "అని పలికి మటియు నిట్లనియె" అను వచనము అధికముగా గలదు.

222 క. విను సైంధవుఁడు మహారథుఁ
డనిఁ బోక పెనంగు నతని నాద్రౌపదికై
[1]పెనుపఱిఁ బఱిచిరి కుంతీ
తనయులు వారల కెదుర్పఁ దపముం జేసెన్.

223 వ. కాంభోజరాజగు సుదక్షిణుండు సమరథుం డితనిపాల రథబృందంబులు [1]మేలుగలుగుఁ బాండవబలంబులం గలంచు [2]మాహిష్మతీపతి యగునీలుం [3]డర్థరథుం డితనికి సహదేవునకుఁ దెగనిపగయై యుండు దానం జేసి యాలంబున నోల మాస గొనం డవంతిదేశాధీశులగు విందానువిందు లర్ధ రథులు పరస్పర స్నేహంబున సాహసికులై యొకళ్లొకళ్లం బెట్టిపోవక పోరుదురు [4]త్రిగ[5]పతులు దోడంబుట్టువు లేవురును మహారథులు గోగ్రహణంబునం బడినబన్నంబుఁ బాపికొనం గడంగుదురు వీరికి భుజబలం బగ్గలంబై యుండు.

224 క. సమరథుఁడు బిరుదులతృణ
[1]కుమారకుం డేచి మొసలఁ గో[2]ల్తల[2]నేయఁ
[3]మిము నెల్ల మిగులు[4]భుజగ
ర్వము మదముం గలఁడు కొనఁ డరాతుల నధిపా.

225 వ. బృహద్బలుండు సమరథుండు గోసలబలంబుతోడం గడంగి [1]చిచ్చునుం గరువలియునుం గొని తాఁకు దండధా[2]రుం డర్థరథుండు సేనపఱపు గలండు బెట్టిదంబుగాఁ గయ్యంబు సేయు.

---

222 1. పెనుబరచిరతని — య.

223 1. పెక్కుగలవు - ఇ.ఉ. 2. మహిష్మతి — ల. కొన్ని ప్రతులు. 3. డతిరథుండు — వి.సూ.ళ$_1$; సమరథుండు — భాకూ. 4. త్రికర్త — శ. పెక్కు తాళపత్ర ప్రతులు. 5. పతులేవురుం దోడం బుట్టువులు మహా — ఊ.వి.శ.ష.

224 1. కుమారుడు దగనేచిమొనల—వ; కుమారుడుం గదిసి మొనలు గోల్తల — గు.తి. 2. నేయన్—కొన్ని ప్రతులు. 3. మిము — శ.ష. పెక్కు ప్రతులు; ముము — వా. కొన్ని ప్రతులు. 4. గ$_1$ర్వము బలమున దునుమగలడరాతులనధిపా—ర; గ,ర్వము నను మనగలడు కొనడరాతుల — ల.

225 1. చిచ్చెనను బిడికిలింతమనుచుండు—ఊ.క.చ.మ.వ.శ.ష.ళ$_1$. 2. రుండర్ధరథుండు—కొన్ని ప్రతులు; రుఁడుసమరథుఁడు — వా. కొన్ని ప్రతులు.

226 తే. అతిరథో త్తముఁ [1]డివ్వీటియందు మేటి
కృపుఁడు తన[2]పెంపు వాటించి గెలుచుఁ జచ్చుఁ
గాని నాలుగుదెఱఁగుల [3]సేనలకును
దివియఁ డించుకయును నరదేవముఖ్య.

227 క. శకుని విను సమరథుఁడు పాం,డు కుమారుల తోడ నెప్పుడుం [1]బగగొని వా
రికిఁ [2]గీడ రోయు భృత్యులు, ప్రకటబలులు గలరు నేర్చు బవరం[3]బునకున్.

228 మ. వరది వ్యాస్త్ర [1]విదుండు బాహు[2]ఘనుఁ డశ్వత్థామ [3]గాండీవితోఁ
[4]బురుడింపం దగువాఁడు వీనికెన యీభూలోకసంచారు లె
వ్వరు లే రీతఁడు బ్రాహ్మణుం[5]డ నని భావం బూనఁగా [6]నోర్వమిం
దర మూహింపఁగ [7]లేద కాని జముచందం బయ్యెడుం బోరులన్.

229 సీ. అతిరథో త్తముఁడు ద్రోణాచార్యుఁ డందలి
యిందలి [1]విలుకాండ్ర కెల్ల గురుఁడు
హితుఁడు నీకెంతయు [2]నేర్చిన మొన లితం
[3]డడరినఁ [4]జమరినయట్ల [5]మ్రందు
వృద్ధని యితని భావింప రా దనిలోన
నంగవిస్ఫురణంబు భంగిసూడ
నర్జునుపైఁ గూర్మి నతని నో నేయఁడు
సచరాచరంబైన జగము లెల్ల

తే. నొక్కమొగ[6]మై కడంగినఁ జిక్కువఱుచు
దివ్యబాణ జాలంబుల దీటుకొలిపి

---

226 1. డిన్నిటియందు – ర. 2. పేరు – ఔ.క.వ. 3. కయ్యమునకు – వ.

227 1. గీడుం జేయక మాన రట్టి సత్వులు–వ. 2. గీడుగోరు–ఇ. 3. బులకున్–ఇ.క.మ.ల.

228 1. ఘనుండు – ఆ.డ; విభుండు – ఎ.ల ; బలుండు – ర.వ. 2. బలుడ–కొన్ని ప్రతులు. 3. శ్రీరాముతో – గ. 4. బురుణింపం – కొన్ని ప్రతులు. 5. డనిన భావం – ఊ.క.ఘ వ శ.ప.స.సూ.శ$_1$; డనిన భావం బొప్పగా నొప్పమిం – ర ; డనిన చాపంబూనగా – ఘ.వ ; డనగ చాపం–య. 6. నేర్వమిన్ – య. 7. లేమ కాని – ప.వ,వీ.శ.ష ; లేర(రు)కాని – ఘ.త.బ.ర.వ.

229 1. విలుకాండ్ల – ఆ.డ.వ. 2. నేచిన మొనలు – కొన్ని ప్రతులు. 3. డలిగిన – ఊ. 4. కమిలిన – ఆ.డ. 5. మ్రగ్గు – ఊ,ఔ.త. 6. మయితాకిన – ఖ న.

ప్రాణములు డాఁపఁ డీతనిపాటిదొరలఁ
గాన మేరాజ్యములయందుఁ గౌరవేంద్ర.

230 క. అతిరథుఁడు బాహ్లికుఁడు విను
మతులిత బలుఁ డీతనియట్ల యాత్మజుఁడును వి
శ్రుత [1]శ క్తి సోమదత్తుం
[2]డీతనికి నీతనికి సమర మెన పెండిలి[3]కిఁ.

231 క. అసురవరుఁ డీ[1]యలంబుషుఁ
డసమాన బలుండు సమరథాగ్రణి విను పాం
డు సుతులయెడ రోషము గలఁ
డసంఖ్యమాయాబలమున [2]నరులఁ గలంచున్.

232 తే. వినుము పాగ్జ్యోతిషాధీశుఁ డనుపమాన
శ క్తి యాభగదత్తుండు సమరథుండు
గజము నెక్కి తా నేనిక కయ్యమైన
నేర్చు [1]నై రావణము మీఁది యింద్రుఁబోలి.

—: భీష్ముఁడు గర్జని నర్ధరథుండని చెప్పుట :—

సం. 5—165—3.

233 వ. గాంధారరాజు లగు [1]వృకుండును నచలుండును సమరథులు మానిసితనం
బును మానుసులుం గలవారు వీరి [2]సమరోత్సాహం [3]బ జేయంబై యుండు.

---

230 1. కీ ర్తి — పెక్కుప్రతులు. 2. డీతనికి సమాను లవనిం గలరే — అ.ఇ.య వ ; డీతనికి సరివేరు యోధులీ సమరమునన్ — ర. 3. తోన్ — న. భార.కూ.స.

231 1. యలంబసుఁడు — ప.వీ. మూలమునందు అలంబుషుడని కలదు. హలాయుధుఁ డను పేరులేదు. మూలమున అలాయుధుఁడను వాఁడు పదువాల్గవ దినపు యుద్ధ మున వచ్చును ; హలాయుధుఁ డసమాన — వా.శ.ష. పెక్కుప్రతులు. 2. నమరు లఁగలఁచున్ ; నడరుచునుండున్ — స.

232 1. నై రావతము — గ.త.ప.య.వ.వీ

233 1. వృకుండు — పెక్కుప్రతులు ; వృషకుండు — వా ; మూలమునందు వృషకుఁ డనియే కలదు. 2. సమరోపాయం — వా. కొన్ని ప్రతులు ; సమరోత్సాహం — ఔ.ఖ.గ.న.మ. 3. బభేద్యంబై యుండు — ఔ.

234 సీ. నీకుఁ బెఱిగ్గడయును నెయ్యంపుఁ జెలియునై
కయ్యంబునకు నెడ్డుఁ గాలుద్రవ్వుఁ
బాండుపుత్రులతోడి పగకు ని న్నెసకొల్పుఁ
గొలువున రజ్జులు వలుకునట్టి
రాధాసుతుం డర్ధరథుఁడు గుండలములుఁ
గవచంబుఁ బోవుట కారణముగ
బీఱు[1]వాటినవాఁడు వీఱీఁడి [2]కృప పెద్ద
పరశురాముండు శాపమున వీని

తే. యస్త్రవీర్యంబుఁ జెటిచె నట్లగుట వీఁడు
పార్థు మార్కొని మానంబుఁ బ్రాణములును
దనకు సొమ్ముగఁ దక్కించు కొనఁగ లేమి
యెల్లవారికి నెంతయుఁ దెల్ల మధిప.

235 క. అనవుడు గురుఁ డిట్లనుఁ గ
ర్ణుని చందము మున్ను గడఁగు [1]రోయఁడు పాఱన్
విను [2]మేమరియుండుం గా
వున నీతం డర్ధరథుఁ [3]డవుం దలపోయఁ.

236 వ. అనిన విని రాధేయుండు క్రోధతామ్రాక్షుం డగుచు గాం గేయున కిట్లనియె.

237 క. [1]ఒంటమిని లేనియొంటర, మింటరములు వల్కఁ టుచితమే యర్థరథుం
డంటి నను నేమితక్కువ, [2]గంటి చెపుమ దీన నీవు గన్నది గలదే.

---

234 1. వోయినవాఁడు – ఇ న.య.ర.శ.ష ; నీఱుదాటిన – ఉ.ఖ.గ.ఘ.డ. భాకూ.వ
2. కృపయేది – ష ; కృపలేఁడు – శ ; కృపయెడప–ల ; మూలమునందు కర్ణుఁడు దయాస్వభావము కలవాఁడనియే కలదు "కుండలాభ్యాంచ దివ్యాభ్యాం విముక్తః సతతం ఘృణీ" చిత్రశాలాప్రతి ఉద్యోగ పుట. 271.

235 1. రోయఁడు పోరన్ – ప.బ.వ.శ.ష ; రోయుఁడు పాఱున్ – ఇ.ల.వీ; రోయుడు వారిన్ – ఐ ; ఇచ్చట మూలము రణేరణేఽభి మానీచ విముఖశ్చాపి దృశ్యతే – చిత్రశాలాప్రతి ఉద్యోగ పుట 271. 2. మెదిరి నెఱుంగడుగా – శ.ష. 3. డవుట నిజమరయన్ – ఖ.

237 1. ఒంటికిలేనివి, ఒంటమిలేనివి అని పాఠములు ; ఒంటక కలవియు లేనివి – య.
2. గంటివి చెప్పుమది నీవు – వీ ; గంటివి చెపుమయ్య నీవు గంగా తనయా – శ.

238 తే. నొవ్వఁ బలుకుదు సభలోనఁ జివ్వకొల్ల
కేను గురుపతిఁ జూచి సహించి పోదు
సురనదీపుత్ర విను నాకుఁ జూడ నర్ధ
[1]రథుఁడ వగు దీవు లావు బీరంబు [2]నరయ.

239 వ. అని పలికి కొలువుఁ గలయం గనుంగొని.

240 చ. హితుఁ డని నమ్మఁగాఁ దగునె యీతనిఁ [1]గార్యపుమాట [2]లిట్టివే
పతి[3]దెస కూర్మి వాపుటకుఁ [4]బట్టుగ నెక్కువ తక్కువంచు ను
న్నతులగు మేదినీశులకు నానగఁ బల్కుట గాక యిట్టివా
[5]రితవులు తండ్రికిఁ సుతుల కేమన నేర్తుము [6]పెద్దరాజుల.

241 వ. అని దుర్యోధనుం జూచి యిట్లనియె.

242 ఉ. కర్జము [1]దప్పె నీయెదురఁ గష్టపుమాటల కేల యోర్తు రీ
దుర్జనుఁడైన శాంతనవు దోర్బల [2]మేటిది యీతఁ డొక్కఁడుఁ
వర్జితుఁడైన నేమి నృపవర్గము గుందుట [3]యొంటఁ బాయునే
యర్జున పశుపాతి యితఁ డాలము [4]మేకొని చేయఁడుం జుమీ.

243 తే. చాలఁగాలంబు వోవక చతురులైన
వృద్ధజనముల [1]బుద్ధులు విండ్రు గాక
[2]ముదియ మతి దప్పి నోరికి నొదవినట్లు
పలుకు వెడఁగుల మాటలు [3]పాడి యగునె.

---

238 1. రథుడవీవు లావునను బీరమున నరయ – వ. 2. మెరయ – కొన్ని ప్రతులు.

240 1. శౌర్యపు మాటలు – వ. 2. వింటిరే – ఇ.ణ.ప; వింటివే – ఖ.ల. 3. యెడ కూర్మి – ఐ.ఔ.క.వ. 4. బట్టుట – ఘ.ఝ.వా (1964). 5. హితవులు – అ.ఉ. ఊ.గ.త.ల.శ. 6. పెద్దకొల్వునన్ – అ.య.వ; నిండుకొల్వునన్ – ఊ; పెద్ద వారలన్ – వ.

242 1. దప్పి, దక్కి, దప్ప – అని పాఠములు. 2. మేడది, మెట్టిది – అని పాఠములు. 3. వింతబాయునే – య.వ. 4. మైకొని, గైకొని – అని పాఠములు.

243 1. మాటలు ఇ.భాకూ.య.వ. 2. ముదిసి మతిదప్పి – ఎ.క.ణ.ప.ర.వ.వీ.శ.ష. 3. పాటియగునె – వా (1964) కొన్నిప్రతులు.

244 క. సేన మొగ మితఁడైనం
బూని [1]మహీశ్వరులు నీకు బొడిచెదరే దు
ర్మానిని యని కాదె యీతని
తోనడచుట కొల్ల నై తి [2]దురమున కధిపా.

245 వ. అనిన భీష్ముండు [1]సూతసూనున కిట్లనియె,

246 చ. [1]ముదుకఁడ నై ననాదు బల[2]ముం జలమున్ వివిధాస్త్ర శస్త్రసం
పదయును బోయి నీగురుఁడు భార్గవుచే విను మాజిభూమి నా
కెదిరిన[3]వారు పెక్కెడల నేమయిరో యెఱుఁగన్ జగంబు నా
ముదిమియు నీ[4]కుమారు తనమున్ వరుస విజయుం డెఱిం గెడున్.

247 క. అనుమానింపక సభలో
నను నేఁ జెప్పికొనవలసె నా కిమ్మెయి దు
ర్జనితుఁడ వగు నీయెడ నీ
సున [1]నా కిటు వలుకవలసె సూతతనూజా.

248 తే. కార్యమును [1]ఖడ్గమును నింతగలుగు నీవు
గలుగఁ జేటు వాటిల్లె నిక్కౌరవులకు
[2]దీని మముబోఁటు లెల్లను దీర్ప నెట్లు
సాలెదము మంచి [3]బంటవు సక్క నగుము.

---

244 1. మహీనాథులాజి బొడి చెదరే - శ.ప. 2. దురమున నధిపా – కొన్ని ప్రతులు.

245 భాను - పెక్కు ప్రతులు.

246 1. ముదిసిన యట్టినాదు – వ. 2. మున్వి విధాస్త్రచయంబు – వ. 3. రాజు లెయ్యెడల – ఖ.న.బ.వ. 4. కుమారతయు మున్వరుసన్ – అ.ఊ.ఎ.డ.త.శ ; కుమారతయు మువ్వరుసన్ – వ.ష.స.ళ ; కుమారతయు ముందర నావిజయుండు – ఏ.చ.ణ.

247 1. నిను జెడనాడనేల సూత - స. కొన్ని ప్రతులు. నినుఁజెడకుండఁ బోలి – గ.డ.న.ర.వీ.ళ.

248 1. శౌర్యమును – కొన్ని ప్రతులు ; కార్యమునకును మఱియు ఖడ్గమున కీవు గలుగ–శ.ష. 2. తివిరిమము బోటు లెల్లను–య.వ. 3. పోటరి చక్కనిలుము–వ.

249 చ. నెపమిడి మోహ[1]టించి యిటు నీవు దొలంగినఁ [2]బోవ వచ్చునే
కుపిత మనస్కుఁడై నరుఁడు గూల్పఁ గ్రమంబున దొడ్డలెల్లఁ జ
న్నపిదప [3]నెట్లుఁ [4]జొచ్చెదు రణంబున నప్పుడు సావకున్న [5]దై
న్యపుఁ బరివారముం బతియునైన నెటిఁగెద రెల్ల[6]చందముల్,

250 వ. అని పలికి దుర్యోధను నుపలక్షించి కర్ణుతో వెండియు నిట్లనియె.

251 ఆ. సూతపుత్ర యితఁడు నాతలఁ బెద్దమో
పెత్తి నమ్మియున్న యట్టిచోటఁ
గ్రందు సేయ నాకుఁ గాదని సైరించి
యున్న బ్రదికి తింక నూర కుండు.

252 వ. అని యాడి మొగంబుగంటు వెట్టికొనియున్న సురనదీసూనుదిక్కు మొగంబై సుయోధనుండు నీకుం [1]గోపింప నగునె నన్నును గార్య[2]భారంబునుం [3]జూచి నాబ్రదుకునకై సర్వంబును సహింప వలయు నని[4]తేర్చి యంగరాజుం గనుంగొని మిరిద్దఱు నొక్కటియై [5]భరంపడి యిప్పని [6]సక్కంజేసి కాక మీలోన నిట్టి [7]యెరవుమాట లేల యని పొదివి పలికి తదనంతరంబ పాండవ[8]పక్షంబువారల తారతమ్యంబులు వినువాడై యమ్మాట వుట్టించిన నతనికి భీష్మం డిట్లనియె.

253 తే. పాండుపుత్రుల [1]నద్దెసదండిమగలఁ
గల[2]నిజం బేను జెప్పినఁ గర్ణుమనసు
నొచ్చు నీచిత్త మెట్లగునో యెఱుంగ
నాకు నిది యేమి పని రిత్త నడుమ నుండి.

---

249 1. టించితిటు – ఏ.క.చ.బ.వ ; టించుతరి – ల. 2. జావు దప్పునే – అ.ఖ.న.ప.య.వ ; బోవనేర్చునే – వ. 3. నైన – ఏ.చ.ణ.బ.య.వ. 4. జచ్చెదు–ఇ.బ.ర.స.సూ.ళ. 5. సైన్యపు – ఊ.వ. 6. భంగులున్ – వ.

252 1. గోపింపందగునె – ఏ.ఔ.వ. 2. భాగంబునుం – $ క_1 $. 3. బూని – వ. 4. యుపశమంబు చేసి యంగ – ఇ. 5. భారపడి – ర.వ ; పదంపడి – ఉ.మ.వ. 6. సక్కజేసికొనక – వ. 7. యెరపు మాటలు – క.చ.త.ర.సూ ; వైరపు–వ. 8. పక్ష పాతంబు నుంగలుగు – అ.న.వ ; యోధుల – ఇ.ప ; దొరలు – గ.

253 1. యద్దెస – చ.ప.వ.వీ.స.సూ.ళ. 2. నిజంబయేను సెప్పిన – కొన్ని ప్రతులు ; నిజంబులేను – వ.

254 వ. అనిన మఱియు దుర్యోధనుండు [1]దఱిమి యడుగుటయు నిట్లని యె.

—: భీష్ముండు పాండవవీరులం దతిరథ మహారథాదుల నిరూపించి చెప్పుట :—

సం. 5—166—14.

255 తే. అతిరథుండు యుధిష్ఠిరుం డగ్నికల్పుఁ
డాహవంబున నప్రతిహతుఁడు భీముఁ
డతిరథశ్రేష్ఠుఁ డతనిమహాబలం బ
మానుషము విక్రమం బసమాన మధిప.

256 క. సమరథులు గవలు భుజగ
ర్వము పటువిక్రమము దుర్ని[1]వారంబులు వా
రిమనంబులు నిర్భయములు
దమ మొనలకు మించి[2]బెట్టు దాఁకుదు రధిపా.

257 సీ. [1]వారందఱును ధర్మవై భవంబునఁ దప స్సంపద నెక్కుడు జనుల[3]కెల్ల
[3]ధనువు నాఱంగంబులను బరి[4]ణతులు దాఁ కోర్తురు పరులకు నోర్వ రాని
కోల్తల గలరు పెక్కులు పరాక్రమములు వేర్వేఱ చేసిన [5]వీరు లొక్క
మొగమయి తాఁకిన [6]వెగడంద కుండునే మనసేన ము న్నవమాన పాటు

ఆ. దుఃఖపాటు గలిగి తొడరంగ వచ్చిన
వారు [7]గాన నలఁతిఁ బోరు ప్రాణ
మాసపడక యోపినంతయుఁ బెనఁగుదు
[8]రది సహించి నిలుచు టరిది మనకు.

---

254 1. దరిమితరిమి — వ.స.

256 1. వార్యంబులు — వీ.శ.ష. 2. బిట్టు — ఖ.న.వ.స.శ$_1$.

257 1. వార లందరు ధర్మ - ఇ.ర.వ. 2. కంటె — ఐ.క.వ. 3. ధనువున నాలంబులను — వీ.శ.ష ; ఘనులాజిరంగంబులను — య ; ప్రథనరంగంబుల పరిణతుల్—వ. 4. ణతులాజికోర్తురు - న.ప.వ. 5. బిరుదులొక్క — ఇ ; వీరలొక్కమొగమై — బ.య.ల. 6. బెగడంద కుండునే — అ.డ.ప.వ. 7. గొన నలఁతి — శ.ర.ష. ('కాన' ఇది తిక్కనయందు కళగా కాన్పించు చున్నది. ఉద్యోగ — 1 - 358). 8. రధిప సై చి నిలుచుటరిది — అ.ఎ.ఐ.ఔ.క.వ.

258 మ. నరుఁడీ మానమువాఁ డనంగ వశమే నా కంతవా రెందు నె
వ్వరు లేరింకను [1]బుట్ట రా[2]పులికి దుర్వారోద్యముండై న యా
హరియుం దోడఁ బె యేమి చెప్పుదు నతం డాసేనలం గాచు నొ
క్కరుఁడుం గీ టడఁగించు నీబలములఁ గాండీవ దు[3]ర్దాంతుఁడై.

259 వ. అనిన విని యక్కొలువున నున్న రాజులమనంబు లెల్లను జేవ సెడి యె
భీష్ముండు వెండియు నిట్లనియె.

260 సీ. ద్రౌపదేయులు మహారథు లేవురును వారి
తరమ యుత్తరుఁడును ధరణినాథ
యతిరథవర్యుఁ డయ్యభిమన్యుఁ డర్జున
వాసుదేవుల కెన వచ్చువాఁడు
లఘుచిత్రములు నేర్చులావును దాల్మియుఁ
గలఁడు తండ్రులపాటు దలఁచుచుండుఁ
గావున బెడిదంబుగాఁ బోరు సాత్యకి
యతిరథోత్తముఁడు శౌర్యాన్వితుండు

తే. పాండవస్నేహ సక్తుఁడై యుండుఁ గాన
యలుక మనమీఁదఁ బెద్దయుఁ గలిగి పెనఁగు
వీర లిరువురుఁ బరుసనివారు సమర
[1]పరుల నొప్పింతు రియోధవరుల నెల్ల.

261 మ. అలతిం బోరు మహారథుల్ ద్రుపద మత్స్యాధీశు లుద్యద్భుజా
బలశౌర్యాఢ్యులు పాండురాజసుత సంబంధ ప్రియస్నేహముల్
గలిమిం జేసి తదీయ [1]సైన్యమునకుం గా [2]నొచ్చియుం జచ్చియున్
గెలిపింపం దమకించి చొత్తు రని కేకీభూత చేతస్కులై.

---

258 1. చూపనాతనికి – వ.స. 2. పురికి – మ.ల.శ.ర.ష.$ళ_1$. 3. దుర్వారుడై – ఏ.చ.ణ బ.య.వ.

260 1. ధరణి – ఖ.న.ప.ల.వీ.శ.ష.$ళ_1$.

261 1. సైన్యమున – ఇ.న.ప.మ.య.ర.వ.వీ.శ.ష.స.$ళ_1$. ; ద్వైన్యమున – వా. కొన్ని ప్రతులు. 2. నొంచియున్ – బ.

262 ఆ. [1]వీరగుణము బలము వీఁకయుఁ గలఁడు మ
హారథుఁడు శిఖండి యతనితమ్ముఁ
డతిరథుండు దర్పయుతుఁడు ధృష్టద్యుమ్నుఁ
డుగ్రతేజుఁ డనికి నుగ్రునట్లు.

263 క. అతని సుతుఁ డర్థరథుఁ [1]డా, ధృతవర్ముఁడు [2]పిన్ననాఁడు త్రిమ్మటకాఁడై
మతిహీనత శస్త్రాస్త్ర, ప్రతతి పరిశ్రమములేక పాలసుఁ డగుటన్.

264 ఆ. చేదిభూవిభుండు శిశుపాల తనయుండు, ధృష్టకేతుఁ డధికధీరమతి మ
హారథుండు భోజుఁ[1]డజుఁ డనురాజులు, నట్టివార తెంపు నలవుఁగలరు.

265 వ. [1]ఉత్తమౌజుండును యుధామన్యుండును క్షత్రదేవుండును జయంతుం[2]డును నమితౌజుండును విరాటుండును సత్యజితుండును ననం బరగు పాంచాలకుల ప్రదీపకులు మహారథులు మత్తమాతంగబృందంబుచందంబునం బ్రతిబలంబు పయిం గవిసి కోలాహలబహుళంబుగాఁ గలఁపం జాలుదురు కేకయపతు లేవురు సహోదరులు మహారథులు గడిందిమగలు [3]గెంపు రథంబుల మొత్తంబులతోఁ గార్చిచ్చు [4]పగిదిం బొదువుదురు [5]కాశీశుండు నీలుండు సూర్యదత్తుండు మదిరాక్షుండు శంఖుండు విరాటజ్ఞాతులు మహారథులు వివిధాయుధ విద్యా విశారదులు వారిపోరు భరంబై యుండు.

---

262 1. వీరగణము – వ.

263 1. డాకృతవర్ముడు – అ.ఇ.ఏ.ఐ.చ.ణ.య.ల ; మూలము నందు ధృష్టద్యుమ్నుని కుమారుని పేరు "క్షత్రధర్ముఁడ"ని కలదు "క్షత్రధర్మాతురాజేంద్ర మతోమేఽర్థర్థ నృప ధృష్ట ద్యుమ్నస్య తనయో బాల్యా న్నాతి కృత శ్రమః" చిత్ర శాలా ప్రతి. 2. పిన్ననాఁడు – ఔ.ఖ.త.బ.ల.వి.శ.శర.ష.సూ.శ ; పిన్నవాఁడు – వా. కొన్ని ప్రతులు.

264 1. డనుజులు గొడుకులు నట్టి – అ.ఇ.ఖా.కూ.య.వ ; డనుజులు తనుజులు–వ.స; డనురాజు ననుజులు నట్టి – క.ఖ.త.న.ష ; లను రాజులేవురు నట్టి – బ.శ ; డిరుజులు నేవురు – వ.

265 1. ఉత్తమోజుండు – ఏ.క.ఖ.చ.న.బ.య.ల.శ.ష. 2. డమితోజుండును– ఖాకూ. 3. తెంపుగలరు – త.న.ప.వీ.శ.ష ; తెంపుమై – ర ; బెంపుగలరు – య.వ ; గెంపరదంబులతో – ల. మూలమునందు వీరు "ఎట్టి జండాలు" కలవారనియున్నది. "కేకయాః పంచ రాజేంద్ర భ్రాతరో యుద్ధ దుర్మదాః, సర్వే చైవ రథో దారాః సర్వేలోహితక ధ్వజాః". 4. చందంబున – క.య. 5. కాశికుండు – అ.బ.ఖాకూ.వ.

266 సీ. చిత్రాయుధుండును జేకితానుండు మ
హారథు లిద్దఱు నర్జునునకుఁ
గూర్తురు కయ్యాన కోర్తురు నేర్తురా
యుధములకెల్ల నత్యగ్రు లవ్వి
ధమువార చంద్రదత్త వ్యాఘ్రదత్తులు
వినుము సేనాబిందుఁ డనున్నపాలుఁ
డతిరథోత్తముఁడు మారుతపుత్రు నెన యతం
[1]డొక్కరుండును వారి యుద్ధి లావు

ఆ. పాండ్యుఁ డతిరథుండు బలఁగంబు గలవాఁడు
సమరథుండు గాశ్యుఁ డమిత బలుఁడు
కుంతిభోజుఁ డాజికోవిదుఁ డతిరథుం
డతనియొద్ది జోదు లధికబలులు.

267 వ. రోచమానుండు మహారథుండు [1]దేవసమానుండు.

268 తే. అతిరథుల కెల్లఁ [1]దల దండ్రి యట్టివాఁడు
యసురవిభుఁడు ఘటోత్కచుం డాహిడింబ
కొడుకు మాయాబలంబున నొడుచుఁ బగఱ
నతనికడ దానవానీక మగ్గలంబు.

269 వ. [1]నాకుం దోఁచినవారిం బేరుకొంటి నింతియ[2]కాని రెండుపీల్లను మంచి మగలు పెక్కండ్రు గలరని చెప్పి గాంగేయుండు.

---

266 1. డొక్కండమనసేన జిక్కువఱచు – వీ.శ.ష ; డొక్కరుండు ను సేన యుక్కుమడచు – స; డొక్కరుండును వారి యుద్ధిలావు – భాకూ.ల.

267 1. దేవమానుష సంపన్నుండు – మ.

268 1. దండ్రియై నట్టివాఁడు – ఖ.ల.శ.స ; దండ్రు లట్టివాఁడ – స.

269 1. నాకుందోచిన వారిం – కొన్ని ప్రతులు ; తోఁచినవారిం – వా. కొన్ని ప్రతులు.
2. కాందు – వ.

270 క. పాండవుల దిక్కు [1]రథికు ల, ఖండితబలులై న నామొగంబునఁ బడి యు
ద్దండత చూపఁగ లేరు శి, ఖండిని నొక్కరునిఁ జంపఁ గాని కుమారా.

271 క. అనవుడు దుర్యోధనుఁ డా
తని మీరు వధింపమికిఁ గతం బేమి యొకో
వినఁ దగు[1]నేనిం జెపుఁడా
యనుటయు నిట్లని యె భీష్మఁ డతనికి నెమ్మిన్.

272 వ. ఏ నాశిఖండిని జంపమికి మూలంబు సాలం గలదు [1]తత్ప్రపంచం బంతయు
వివరించెద నాకర్ణింపుము.

—: *భీష్ముఁడు దుర్యోధనున కంబోపాఖ్యానము* చెప్పుట :—

సం. 5—170—1.

273 సీ. శంతను పిమ్మట సత్యవతీదేవి
యనుమతితోడఁ జిత్రాంగదునకు
సామ్రాజ్య పట్టంబు సమ్మతిఁ గట్టితి
నల్పకాలంబున నతఁడు దీ ఱెఁ
దత్పరో[1]ఢావస్థఁ దదనుసంభవుని వి
చిత్రవీర్యుని రాజుఁ జేసి పెండ్లి
సేయంగఁ దివిరి కాశీపతి [1]కూఁతులు
కన్యలు మువ్వురు గలుగుటయును

తే. నాతఁ డర్థిఁ దదీయ స్వయంవరమున
కఖిల నృపతులఁ బిలిపించె ననియు [2]నెఱిఁగి
తల్లి కెఱిఁగించి యొంటిమైఁ దత్వరమున
కాయితం బయి పోయితి నరద మెక్కి.

---

270 1. రథికుల ఖండిత - పెక్కు ప్రతులు ; వీరు లఖండిత — వా. కొన్ని ప్రతులు.

271 1. నేనియుఁ జెప్పుఁడ - మ.శ ; నేనిం జెప్పుండ — ఊ.వీ.ష.

272 1. తత్ప్రసంగం బంతయు - ఔ.ర ; తత్ప్రకారం బంతయు - ఉ.ఊ.

273 1. తుంబున - ఊ.ఖ.న.య.వ. 2. నది యెఱింగి — వీ.శ.ష. కొన్ని ప్రతులు.

274 వ. ఇవ్విధంబునం జని యమ్మహోత్సవంబున నలంకృతలై యున్న యంబయు నంబికయు నంబాలికయు ననుముద్దియల మువ్వురం బట్టి రథంబుపయిఁ బెట్టుకొని రా నచ్చటి రాజులెల్లను జతురంగబలంబులతో వచ్చి నన్నుం బొదివినఁ బటువిశిఖానల శిఖాకలాపంబున వేఁడిమి సూపి వారి నిలువరించి యరుగుదెంచి సత్యవతికి నప్పాలంతుల నొప్పించిన నద్దేవి విచిత్రవీర్యునకు వారల వివాహంబు సేయ నుద్యోగించె నట్టియెడ నమ్ముమ్మువ్వురయందుం బెద్దయదియైనయంబ యను కన్యక నాతో నిట్లనియె.

275 తే. సౌంభపుర వల్లభుండైన సాళ్వుమీఁదఁ
దలఁపు గలదు నా కతఁడును దగులు గలిగి
యుండు నాదెస నీవు ధర్మోత్తరుండ
వతనిపాలికిఁ దగ నన్ను ననుపవయ్య.

276 క. అన విని సత్యవతికిఁ జె
ప్పిన నాయమ వనుప నంబఁ బెంపుగ వృద్ధాం
గనలం [1]దోడుగ నప్పుడ
[2]పనిచి యనిచితిని జనంబు ప్రస్తుతి సేయన్.

277 వ. ఇట్లు పనిచి తక్కిన కన్నెల నిరువురం బాణిగ్రహణంబు సేయించితి.

278 క. అంబయు నట సాళ్వునికడ
కుం బోయిన నతఁడు భీష్మ కొనిపోయిన దా
నిం [1]బరచుం గైకొన ధ
ర్మంబే కన్యాత్వ మెడలె [2]మగువా నీకున్.

279 వ. ఇంక నిన్ను భార్యఁగా వరియింపం దగునే యనినఁ గామశరపీడిత యగుచు [1]నక్కామిని యతని కిట్లనియె.

---

276 1. దోడిచ్చియపుడ – వ.శ. 2. పనిచితినను జూచి జనము – వీ; పనిచితిని జగంబు లెల్ల బ్రస్తుతి – వ; పనిచిన ననుజూచి జగము – ర.

278 1. బడుచుంగైకొన – వీ.శర.ష.సూ; బరగఁగైకొనుట – న.స; బరచఁగైకొనుట యుచితంబే .... తరుణీనీకున్ – వ.స; 2. తరుణీనీకున్ – అ.ఔ.

279 1. నక్కోమలి – ల.శ.ష.

280 తే. తమ్ముని కిఁగాఁగ భీష్ముఁ డుదగ్రవృత్తిఁ
గన్నియలఁ గొనిపోయెడుఁ గాన బలిమి
ననుఁ గొనిపోయె నాచేత నిన్నువినిన
యపుడె పుత్తెంచె 1దూషింప ననఘ తగునె.

281 వ. మాతండ్రి యెఱుంగక స్వయంవరాలంకారంబు నాకుం జేయించిన కతం
బున నింతవుట్టె భీష్ముండు నా[1]చెలియండ్రం దన[2]తమ్ముని కిచ్చి నన్ను నీకడ
కుం దగ ననిచె దీన నేమి [3]తప్పని మఱియు ననేక పరికారంబులం బలికిన
[4]వినక తన్నుం జేకొనక సాళ్వుండు.

282 క. కరుణంబుగ నేడ్చు తలో, దరిఁబోపొ మ్మిచట నింకఁ దడయకు మని మం
దిరము వెడలంగ [1]నడిచిన, నరిగె నదియు నార్తచిత్తయై వికలగతిన్.

283 వ. చనిచని [1]యవ్వెలంది యిట్లని వితర్కించు.

284 తే. [1]సాళ్వునకుఁ గానియపుడ సంసారమునకుఁ
[2]బాసితిన యింక భీష్మునిపాలి కేల
యరుగ నాతండు మూల మిహోని కెల్ల
గాన యాతని [3]సాధింతుఁ గాక[4]యేను.

285 క. గాంగేయు [1]గెల్వ నెవ్వరి, కిం గొలఁదియె తపముపేర్మి గెలిచెదఁ గా కం
చుం గాంత సనియె సంయమి, పుంగపు లొకకొంద ఱున్న పుణ్యస్థలికిన్.

---

280 1. నిందింపనగునెయన ఘ – ఊ.

281 1. చెలియండ్లం – ఐ. య (రూపము?). 2. తమ్మునకు వివాహము సేసి – వ.
3. తప్పుకై కొనుమని-ల ; తప్పగై కొనుమని–వ. 4. గై కొనగ సాళ్వుండు-ఐ.గ.ల.

282 1. ననిచిన - వ.స.

283 1. యప్పాలతి – ఉ.గ.

284 1. సాల్వునకు – కొన్ని ప్రతులు (రూపము?). 2. బాసితిని నింక – ల.వ.వీ.ష.
3. సాధిం చుదా ననేను - ఖ.న.బ.య.వ. 4. యనుచు – కొన్ని ప్రతులు.

285 1. చెనయ – ల.స.

286 వ. చని వారలకుం దనవృత్తాంతం బెలిఁంగించిన వా రిది రాజులు[1]సేసినపని సాధుల చేతఁ జక్కఁంబడునే యనిన నవ్వనిత [2]దపశ్చరణంబునకు వచ్చితి ననుటయు నీవు సుకు[3]మారవు నీకిది సొప్పడునే తండ్రిపాలికిం బో మ్మిదియ పరమధర్మం బని పలికిన వారి కన్నారీరత్నం బిట్లనియె.

287 క. ఎవ్వరు నెఱుఁగక యుండఁగ
నివ్వనమునఁ దపముసేఁత యిది నిర్ణయమే
నెవ్వారికడకు నేమని
యెవ్విధిఁ [1]బోనేర్చుదాన నేటికి [2]బంధుల్.

288 వ. అని చెప్పునవసరంబున నయ్యాశ్రమంబునకు [1]హోత్రవాహనుం డను రాజర్షి వచ్చిన నమ్మును లభ్యాగతపూజలు సేసిన యనంతరంబ యంబం గనుంగొని యిక్కన్నియ యెక్కడిది దీని విషాదంబునకుం గారణం బేమని యడిగి వారివలన దానిజన్మప్రకారంబును దద్వృత్తాంతంబును విని తన కూఁతుకూఁతు రగుట యెఱిఁగి యయ్యంగన వినం దపస్విజనంబులకుం జెప్పి యప్పాలంతిం దనయంక [2]తలంబున నునిచికొని వెండియు నడుగ సవిస్తరంబుగా నచ్చేడియ సెప్పిన విని శోకించి యవ్విషమప్రకారంబునకు [3]నిస్తారంబుఁ జింతించి.

289 ఉ. నీ కిది యేటికిం దప మనింద్యచరిత్రవు నీవు నిన్ను నేఁ
జేకొని కాతు నొక్కగతిఁ జెప్పెద భార్గవరాము [1]నాశ్రిత
శ్రీకరుఁ [2]గాన్పు మాపదలు సెందఁగ నీఁ డతఁ డాశ్రయించినఁ
శోకము దక్కు[3]మన్న విని సుందరి [4]యల్లన యిట్లతపస్వితోన్.

---

286 1. సేయు పని – వి.శ.ష. 2. తపంబునకు – వ. 3. మారివి – ర.శ.ష.

287 1. తోనరుగు దాన – కొన్ని ప్రతులు. 2. బుద్ధుల్ – ఉ.ఖ.గ.య.ల.స.

288 1. హోత్రవాహుండు – అ.క.వ; వీతిహోత్రుండను – వ. 2. పీఠంబున – అ. 3. సవిస్తరంబుగఁ జింతించి – వి.

289 1. నానత – ఖ.ప.బ.మ.వ; నాతత శ్రీకరు – య.వ; నున్నత శ్రీకరు – ర. 2. గాంచు మాపదలు – అ.ఐ.వ. 3. మీవనిన – బ.వ.స; 4. యిట్లను నత్తపస్వితోన్ – గ.స.శ$_1$.

290 ఆ. పరశురాముఁ గానఁ [1]బడయుట యెక్కడఁ
గలుగు నాతఁ డెట్లు కరుణసేయు
ననఁ దపస్వి యిట్టు లను మహేంద్రం బను
పర్వతమునఁ జేయుఁ [2]బరమతపము.

291 వ. నన్ను మన్నించుం గావున మదీయ దౌహిత్రివగుట యెఱింగిన నిన్ను రక్షించు నందుఁ బొ మ్మనుసమయంబునం బరశురామ శిష్యుండగు నకృత వ్రణుం డను ముని వచ్చి యతిథిసత్కారంబు[1]లం బూజితుండై యున్నఁ [2]బ్రియపూర్వకంబుగా నాహోత్ర వాహనుండు భార్గవుం డెయ్యెడ నున్న వాఁ డని యడిగిన నతం డిట్లనియె.

292 క. తనప్రియసఖుఁడవు నీ వని, మునిజనులకుఁ జెప్పుచుండు ముదమున నిన్నుం
గనుఁగొనఁగ నెల్లి యిచటికిఁ, జనుదెంచు ననేక శిష్య సంఘముతోడన్.

293 తే. అనిన విని యెల్లవారును నధికహర్ష
మెసఁగ నున్నంత మఱునాఁడ యేఁగుదెంచె
భార్గవుం డమ్మునీంద్రులు పరమభక్తి
నర్చ లిచ్చిరి హోత్రవాహనుఁడుఁ గనియె.

294 వ. కని పరశురాముని [1]సంభావనంబును సంభాషణంబును బడసి కాశిరాజ కన్యకం జూపి యిది నాదౌహిత్రి దీనిన్నృత్తాంతం బంతయు విను మని యమ్మానినిం గానిపించిన నదియును.

295 చ. కనుఁగవ నశ్రుధార లొలుకం [1]జరణానతయైన రాముఁ డి
ట్లను విను హోత్రవాహనుని యట్టుల యేనును నీకు నీమనం
బునఁ గల చింత యంతయును బుచ్చెద నాకడఁ జేరి తింక నీ
వనటఁ దొలంగఁ బెట్టి [2]గరువంబుగఁ జెప్పుము దీనిమూలమున్.

---

290 1. బడుటయు నెక్కడ–య.వ ; బడయుటిం కెక్కడ –ర. 2. బరగు తపము –స.శ$_1$.

291 1. లందో (తో) షితుండై యున్న – ఖ.న.బ.య.వ. 2. బ్రీతిపూర్వకంబుగా – ఖ.న.ప.బ.య.ర.

294 1. సంభావన సంభాషణంబులు వడసి – ర.వీ.శ.ష.

295 1. శరణాగతయైన – అ.క.త.ర.ల.వ.స. 2. యికవాసిగ – అ.

296 వ. అనిన విని యమ్మహాత్మునకు నంబ దనవృత్తాంతం బంతయు సవిస్తరంబుగాఁ
జెప్పి నీ వార్తశరణ్యుండవు నా[1]పరిభవంబు దీర్చి నన్ను రక్షింపు మనవుడు
నతం డిట్లనియె.

297 క. పరిభవము రెండు[1]దెఱఁగులఁ
[2]దరుణీ తోఁచినది సాళ్వుఁ దగఁ[3]దేర్తునొ
యుద్ధురుఁడగు భీష్మునిఁ దీర్తునొ
కరము ప్రియం బెద్ది హృదయగతముం జెపుమా.

298 చ. అనవుడు నింతి యిట్లను మహాపురుషా నను సాళ్వుఁ డింకఁ గై
కొనఁ డది సాలు భీష్మదెసఁ గోపము [1]నామదిఁ గల్గియుండు నా
తని వధియింపఁ [2]బూని యిట తాపసవృత్తికి వచ్చి [3]యిచ్చటన్
నినుఁ గని యీ పరాభవము నీఁగఁగ నీశరణంబుఁ జొచ్చితిన్.

299 తే. అనిన నాచెప్పినట్ల గంగాత్మజుండు
సేయుఁ జేయక తక్కిన శితశరముల
నతనిఁ బడవైతు నూఱఁడు మబల నీకుఁ
దపము సేయంగ నేటికిఁ [1]దనువు[2]డయ్య.

—: పరశురాముఁ డంబం దోడుకొని భీష్మునియొద్దకు వచ్చుట :—

సం. 5—178—23.

300 క. అని పలికి పరశురాముఁడు, సనుదెంచెను మునిజనంబు [1]సమ్మదమునఁ దోఁ
జనుదేరఁ గురుక్షేత్రం, బున కుద్ధతిఁ గాశిరాజపురిం గొనుచున్.

---

296 1. పరిరంభంబు — వ.స. (అర్థము చింత్యము).

297 1. ముఖముల, విధముల — అని పాఠములు. 2. గురుతుగ .... గూర్తునొ — అ.
3. దీర్తునొ — కొన్ని ప్రతులు ; జేర్తునొ - $ళ_1$; గూర్తునొ - ఇ.న.య.వ.స.$ళ_1$.

298 1. నాకును — త.ర. 2. గోరి - ర. 3. యియ్యెడన్ — అ.వ.

299 1. తడవునీవు - అ.వ ; తగవునీవు - వ. 2. బడల — ఊ.

300 1. సమ్మతిఁ దనతో - కొన్ని ప్రతులు.

301 వ. వచ్చి సరస్వతీతీరంబున విడిసి తనరాక నా కెటిం[1]గించి పుత్తెంచిన నేను ఋత్విక్పురోహిత పరిభృతి విశిష్టబ్రాహ్మణ సమేతంబుగాఁ బూజాద్రవ్యంబులు గొని తత్పరిదేశంబున [2]కరిగిన నమ్మహాత్ముండును మదీయ భక్తి వినయ సంభ్రమంబులు సంప్రీతి నభినందించి యర్చనలు గైకొని కాశిరాజ కన్యకం జూపి నాతో నిట్లనియె.

302 తే. బలిమి మున్నేల తెచ్చి [1]తిప్పడఁతి మగుడఁ
ద్రోచి పుచ్చంగఁ [2]దగునయ్య నీచవృత్తి
వచ్చె దీనిఁ దమ్ముని[3]కి వివాహ మింక
నైనఁ జేయుము [4]చేయమి యనుచితంబు.

303 క. అనుటయు ననఘా తెలియఁ
విను మిది నాతోడ సాళ్వవిభునకు నేఁ గూ
[1]ర్చినదాన నతనిపాలికి
ననుపుము న న్ననినఁ గాదె యనిచితి [2]మగుడఁ.

304 తే. ఇంక నాతమ్మునికి దీని నెట్లు పెండ్లి
సేయ నేరుతు ననుడు నాచెప్పినట్లు
సేయ వై తేని నిన్ను నీచెలులఁ జుట్ట
ములను జంపుదు ననియె నమ్మునివరుండు.

305 వ. ఏను వినయంబు వదలక వినతుండ నగుచు వివిధవాక్యంబులం [1]దెలుప నంత కంతకు నతనికిఁ గోపం బగ్గలంబై న వెండియు.

---

301 1. గించిననేను – వా. కొన్ని ప్రతులు ; గించి పుత్తెంచిన నేను – పెక్కు ప్రతులు. 2. కరిగితి నమ్మహాత్ముండు – కొన్ని ప్రతులు.

302 1. లలన – య. 2. జనునయ్య – బ. 3. కిఁదీని వివాహ – ఉ.ఎ.ఔ.క.బ.మ.వ.శ1 ; కినీవు – ఊ.చ.డ.ణ.త.ర. ఇచ్చట మూలము "ప్రత్యాఖ్యాతాహి సాల్వేన త్వయా నీతేతిభారత తస్మాదిమామ్ పున్న యోగాత్ ప్రతిగృహ్ణీష్వభారత" 4. చేయమి– చ.ణ.ల ; చెఱచుట – వా. పెక్కు ప్రతులు.

303 1. ర్చినదాన – పెక్కు ప్రతులు ; ర్చిన చాన – వా. 2. మొదలన్ – ల.

305 1. దెలుపందెలుప – కొన్ని ప్రతులు.

306 ఆ. గురుఁడవై సమగ్ర కోదండ [1]విద్యామ
హత్వ మిచ్చినాఁడ [2]వలుగఁ దగునె
కారణంబు లేక యీరస[3]మెత్తి యి
ట్లనినఁ బరశురాముఁ [4]డాగ్రహమున.

307 చ. గురుఁ డని న న్నెఱుంగు దనఘుండపు నావచనంబు[1]నం దనా
దరణము [2]సేసి తెన్నియొ విధంబులఁ బల్కెదు భక్తితోడ నీ
వెరవులు దక్కు మీయబల వేగమ పెండిలి సేయు [3]మంతతో
మరలు మదీయకోపశిఖి మానదు వేఱొక [4]వేయుఁ జేసినన్.

308 వ. [1]అనిన విని యధర్మాచరణంబున [2]కింత వట్టి పెనంగ నగునె [3]పరానురక్త
చిత్త యగు మగువ నిల్లాలిం జేయువారుం గలరె యిట్టి యకృత్యం బాచ
రించుకంఱె నీచేత నెట్లయినను లెస్స[4]తొల్లి పెద్దలు సెప్పిన చొప్పవధరింపు
మని యిట్లంటి.

309 తే. గర్వియై [1]కార్య మిట్టి దకార్యమిట్టి
దని యెఱుంగక లోకంబు చను[2]పథమునఁ
దిరుగ[3]కున్మదవృత్తి వర్తించునట్టి
వాని గురునైన దండింప వలయు నండ్రు.

---

306 1. దివ్యమహత్వ — ఔ.వ. 2. వలుక తగునె — శ.ష ; పలుకదగునె — ఎ.వ. 3. మెత్తి తీరనిన - స ; మెత్తి తీరనిన నిట్టులనియె నాగ్రహమున — ల. 4. డాగ్ర హించి — డ.య.

307 1. మున్ననా — ఔ. 2. సేసె దెన్నియొ, సేసి తెన్నియొ - అని పాఠములు. 3. మంతలో — కొన్ని ప్రతులు. 4. ఱెన్ని చేసినన్ — స ; ఱేమి సేసినన్ — ఉ.గ.ల ; వేయు జెప్పినన్ — అ.ఊ.న.ప.బ.

308 1. అనిన విని యధర్మా చరణంబునకు — డ.వీ.శ. 2. కింతవట్టు — వ. 3. పరాను రక్తయైన వనిత నిల్లాలి - వ. 4. తొల్లింటి పెద్దలు - ఖ.న.ఖాకూ.మ.య.

309 1. ధర్మవర్తన కార్య మిట్టి/దని — ర.ల ; కార్యమిది యని కడు నెరింగియు నెరుం గక — ఉ.ఖ.వ. 2. విధమున — ఇ.ఔ.క.ఖ.వ. 3. కున్మత్తవృత్తి — ఉ.ఔ.ఖ.త.న. య.వ.స.

310 క. అను[1]మాటకుఁ గాలానల
మునుబోలెను మండి [2]కయ్యమున కాయితమై
మెన[3]లేర్చి వేగ యిచటికిఁ జనుదె మ్మని
భార్గవుండు సంరంభమునన్.

311 వ. [1]పలికిన నేనును.

312 క. [1]చులుకఁ దనంబున [2]విప్రున
కలుగంగాఁ [3]దగదు [4]గురుఁడువై యు[5]న్నాఁడం
[6]చలయక [7]తలఁచితిఁ గా కిటు
నిలుమీ నీరణము సేఁత నిజమగునేనిన్.

313 క. క్షత్రియులఁ దొల్లియలుకకుఁ
బాత్రముసేసి [1]తఱు నాఁడు బలియుఁడు గంగా
పుత్రుఁడు వుట్టమిఁ గా కిది
[2]యీత్రయి [3]నింకేల చెల్లు నెఱుఁగవె నన్నున్

314 క. ఏ[1]నొకరుండన వచ్చెదఁ
గాని బలము దేను నీవు గఱపిన శస్త్రా
స్త్రానేక విధవిలాసము
[2]దాన వలయు సేనగాదె తథ్యం బరయన్.

---

310 1. పలికిన కాలానల – ర. 2. కలహమున కాయితమై – వ. 3. దీర్చి – చ.వ.

311 1. అను మాటకు (కే) నిట్లంటి – ఉ.చ.ణ.బ.వ.వీ.శ.ష.

312 1. చులుకదనంబున – ఔ.క.గు.చ ర.వీ.శ.ష ; అలుకఁ దనంబున – వా. కొన్ని ప్రతులు. 2. విప్రుల కలుగంగా – కొన్ని ప్రతులు. 3. దగునె – కొన్ని ప్రతులు ; గాదనియు – శ.ష ; నగునె – ఇ.ఉ.క. 4. గురుడవై యున్నాడం – పెక్కు ప్రతులు ; గురుఁడునై – వా. 5. యుండుదువంచుం – ఇ.ఉ.వీ.శ.ష. 6. చలు గక కొన్ని ప్రతులు ; 7. తెలిపితి – గు.వీ.శ.ష ; వెరచితి – వ.

313 1. తది, తట – అని పాఠములు. 2. యిత్తరి – ఉ.ఔ.ల. 3. నీకేల–పెక్కు ప్రతులు.

314 1. నొక్కండన – ల. 2. గానవలయు – ప.వ ; గానగవలె – స.

315 వ. అని పలికి యతనికిం బ్రణమిల్లి చనుదెంచి [1]సత్యవతి కింతయు విన్నవించి యద్దేవియనుమతి వడసి సర్వసన్నాహ [2]సమేతంబగు రథం బెక్కి విపాశీర్వా దంబులు సెలంగ వెడలి వచ్చి కురుక్షేత్రంబు దటీయం జనునెడ భాగీరథి భామినీరూపంబున నరుగుదెంచి తన్నెఱింగించి మదీయభక్తి నభినందించి యే నాయితంబై పోవుటకుఁ గారణం బడిగి నాచేత నత్తెఱం గెఱింగినదియై నన్నుం గినిసి భార్గవుపాలికిం జని నీశిష్యుండు నిరపరాధుందు నాకొడుకున కలుగం దగునేయని చెప్పి యతని[3]యందుఁ [4]బిక్క గానక మగుడ నేతెంచి నావలనను [5]మెత్తంబాటు లేకున్నం జనియె నప్పుడు సిద్ధవిద్యాధర మునిగణంబులు గౌతుకంబునం గనుంగొనుచుండ నేను జమదగ్నితనయున కనతిదూరంబునం దేరు[6]డిగి వినతుండనై నిలిచి [7]నీవు భూచారివై యున్న వాఁడవు రథికుండనైన నాకు నీతోడ సమరంబు సేయ నగునే యనిన యనంతరంబ యతండు దివ్యంబులగు రథరథ్యంబులు శస్త్రాస్త్రంబులునుం గలిగి యకృతవ్రణుండు సారథిగా సమరసన్నద్ధుండై తోఁచినం జూచి రథారోహణంబు సేసి శంఖంబు పూరించి గుణంబు సారించి సూతు నగ్గించి తనకు నమస్కరించి కడంగిన నప్పరశురామదేవుండు.

-: భీష్ముఁడు పరశురాముని తో యుద్ధంబు సేయుట :-

సం. 5–180–18.

316 క. శరవర్షము నామీఁదం, గురిసిన నే [1]నాకసమునఁ [2]గుదియించితి నా
యరదంబు పొంతకును న, చ్చెరువుగ నొకబాణమైనఁ జేరక యుండన్.

317 క. ఒకమొగి నఱువదియమ్ములఁ, బ్రకటబలుండైన పరశురాముఁడు నాయం
గకములు దాఁకఁగ నశ్వ, ప్రకరము [1]నోనాఁట సూతుపైఁ బడ నేసెన్.

---

315 1. వతికి నమస్కార పూర్వకంబుగా నంతయు – ఉ.ఖ.న.య.వ. 2. సమేతుండ నగుచు – ణ. 3. వలనం బెక్కు – ఉ.వ. 4. బలుకు – వ.వీ.శ.ష.స; మక్కువ – ఎ.బ ; స్రుక్కు – అ. 5. మెత్తపాటు – శ.ష. 6. డిగ్గి – కొన్ని ప్రతులు. 7. మీరు భూచారులరై యున్నవారు రథస్థుండనైన నాకు మీతోడ – వీ.శ.ష.

316 1. నా రసముల – చ.ణ.వ.స. 2. గురియించితి – ఎ.త.

317 1. నోనాట – శ.ష. (ఆర్ధ బిందు రహిత రూపము) ; నోనాడ – అ.ఎ.ఖ.గ.న.బ.వ.

318 క. దానికి నవ్వుచు వేగం
బే నొకభల్లంబు దొడిగి యేసితి సాంద్ర
జ్యానాదభరిత రోదసి
యైనతదీయోగ్రచాప మటిమటిఁ దునియన్.

319 ఉ. ఒండొక విల్లు వుచ్చికొని [1]యుజ్జ్వలరోష మహోనలార్చు లొం
డొండ మొగంబు[2]పై నెగయ నుర్వి[3]చలింప గుణధ్వనిఁ సము
ద్దండతఁ దీవ్రమార్గణ [4]శతంబున నాయరదంబు ముంచె రా
ముండు వియచ్చర[5]ప్రకరముల్ [6]వెఱఁ గందుచుఁ [7]బ్రస్తుతింపఁగఁ.

320 క. ఉఱుక మదీయాంగంబులు
గిటిగొన నక్లేయుటయుమ [1]గినుక గదిరినన్
మెఱుఁగారు నారసమ్ములు
దఱచుగ నించితిఁ గడంగి తద్గాత్రమునఁ.

321 తే. ఉచ్చి పోయిన [1]యేటుల నొలుకు శోణి
తమున సర్వాంగకంబులుఁ దడిసి యొప్పెఁ
జిగురుఁదఱుచునఁ గెంజాయ మిగిలి చెలువు
వడయు కొత్తమ్మవిచాడ్పున భార్గవుండు.

322 క. నెత్తురు [1]వడిసిన మూర్ఛ, యత్తుండై సొగయుటయును నాతనిఁ గని యు
ద్వృత్తక్షత్రియ ధర్మ్మ, పాత్తంబగు తేజ[2]మొల్లఁబాఱై తోఁచెన్.

323 వ. అప్పుడు మనంబున నన్ను నేన గర్హించుకొనుచుండతి.

---

319 1. యుగ్రత – వ. 2. నన్‌గవియ, పై నెరయ – శ$_1$. 3. సలింప–స. 4. కదంబము–ఊ.త.ర.ల. 5. రుల్ మునులు ముప్పెర గందుచు – ఎ. 6. వెఱగం – శ.ష. (అర్ధ బిందు రహిత రూపము). 7. బిచ్చలింపగన్, జంచలింపగన్ – అని పాఠములు.

320 1. గెడయక నేనున్ – ణ.

321 1. గంట్లను – అ.వ.స; గండ్లను – గ.మ.వ; చోటుల – ఇ.శ.ష.శ$_1$.

322 1. దడిసిన – కొన్ని ప్రతులు. 2. మెల్లపాఱై తోచెన్ – య.ర.వ.

324 ఆ. అంతఁ దెలిసి రాముఁ డతికుపితాత్ముఁడై
[1]యేఱువాలు తెంచు నెసక మెసఁగ
నప్రమేయ శరము లడరించె[2]నవి సత్వ
రముగ నేను బ్రతిహతములు సేసి.

325 క. మరుదస్త్ర మేయ [1]గుహ్యక
శరమున వారించె నతఁడు సరభసముగ ను
ద్ధురశిఖి బాణం బేసిన
గురుఁడు వరుణ విశిఖనిహతిఁ గుదియం జేసెన్.

326 క. ఇమ్మెయి నతఁడును దివ్యా
స్త్రమ్ములు నామీఁద నేయ రయమునఁ బ్రతిఘా
త మ్మొనరించితి దివిజగ
ణ మ్మంబరవీథిఁ [1]గీర్తన మ్మొనరింపన్.

327 తే. రాముఁ డంత్య కాలానలో ద్దామలీల
మండి నాయుర[1]స్థలి యొక్క మార్గణమున
నేసె [2]నంతంత నున్న మునీశ్వరులును
గాశిరాజ [3]కన్యకయును గడఁగి యార్వ.

328 క. అనిశితాస్త్రం బెయ్యది
యో నాకుం దెలియ దది మహోగ్రత నాఁటుం
గా నొచ్చిపడితి నరదము
పై నప్పుడు సూతుఁ[1]డచట [2]వాపె రథంబున్.

---

324 1. యెదురుపారు తెంచు – కొన్ని ప్రతులు. 2. పనతిసత్వరముగ – వ.శ.శర.ష.

325 1. ఇచ్చట మూల మిట్లున్నది "తతోఽహ మస్త్రం వాయవ్యం జామద గ్న్య ప్రయుక్తవాన్ / ప్రత్యాజఘ్ని చతద్రామో గుహ్య కా స్త్రేణ భారత".

326 1. నుండి నను గీర్తింపన్ – కొన్ని ప్రతులు.

327 1. స్థలమొక్క – అ.బ.వ.శ.ష. 2. నచ్చట – శ.ష ; చెంతల – మ ; నింతింత – బ.ల. 3. తనూజయును – త.ర.ల.

328 1. డచొటువాపె – శ. 2. బరపె – వ.

329 తే. చేతనుండనై యేను మత్సూతుఁ గినిసి
రాముఁ డున్నెడకప్పుడు గ్రమ్మఱంగ
రథముఁ దోలించి బాణపరంపరాని
మగ్నుఁ జేసితి నంబనెమ్మనము [1]దలఁక.

330 వ, ఇట్లు బహుప్రకారంబులం బోరుచుఁ బ్రొద్దు గ్రుంకినప్పుడు రణం బుపసంహరించుచు రేపకడ దొడంగుచుం బెనంగ నిరువదిరెండుదివసంబులు [1]చెల్లిన మఱునాఁటి కయ్యంబున నేనునుం [2]గడంగి.

331 క. కడుబెట్టిదముగఁ [1]గదియం
బడి హయములు నొవ్వ ధనువు భగ్నంబుగఁ జే
డ్పడి సారథి [2]దెరలఁగఁ దన
యొడలు [3]సిరుఁగ నేసినను మహోద్ధతి [4]గురుఁడున్.

332 క. ఒకశక్తి వై వ నటీకితి
[1]నకుటిలముగ శక్తిదశక మడరించిన స్రు
క్కక తుఱ్ఱించితి బహుశక్తుల
నికరము [2]వరగించినం దునిమితిం బెలుచన్.

333 క. విస్మయము నొందు భార్గవు
నస్మత్కర మపుడు లాఘవారూఢముగా
సస్మితుఁడ [1]నగుచుఁ బటుదీ
ప్తి స్మేరాస్త్రముల [2]నేసితిం బరవశుఁగన్.

---

329 1. కలగ – వ.

330 1. సనిన – పి.శ.ష. 2. జెలంగి – వ.

331 1. కలియంబడి – వ. 2. దలరన్, దరలన్, దలకన్, దొలగన్ – అని పాఠములు. 3. సినుగ, విరుగ, సొరగ – అని పాఠములు. 4. నిగుడన్ – ణ.

332 1. నకుటిలమగు – ఇ.ఈ.ఖ.న.ప.బ.వ ; నకుటిలమతి – వ.స. 2. లడరించినం – అ.ఔ.త.

333 1. డ నగుచుఁ బటు – అ.క.ఖ.య.ర.వ.ష ; డగుచుంబటు – వా. కొన్ని ప్రతులు. 2. జేసితింబరవశుగాన్ – కొన్ని ప్రతులు.

334 వ. ఇట్లతండు మూర్ఛిల్లిన మునిజనంబులును నంబయు నధికశోక సమాకుల త్వంబు నొంది హాహా[1]కారంబు[2]లు సెలంగఁ బొదివి రంత.

335 ఆ. తెలిసి భార్గవుండు దృఢ[1]తీవ్రనారాచ, పంక్తి గురిసి నన్నఁ బారవశ్య
మంది నేలకొఱగు నట్లుగాఁ జేసి మ, త్సూతు మస్తకంబుఁ దునియ నేసె.

336 వ. అట్టియెడ నెనమండ్రు విప్రులు సమాన వయోరూపంబుల నొప్పువారలు నన్నెత్తి సేద దేర్చి రథంబుపయిం బెట్టి గగన గమనంబునం బోయి రంతకు [1]మున్న మందాకిని మున్ను నాకన్న చందంబున నొగలపయినుండి మదీయ రథ్యంబుల పగ్గంబులు ధరియించి [2]యున్న నేనునుం గనుంగొని నమస్కరించిన దీవించి చనియె వెండియు.

337 క. సారథ్యంబును జేయుచు, ధీరత వాటించి రామదేవునితోడం
గూర్చాస్త్రంబు[1]ల సమరవి, హారం బొనరించితిని సురావలి వొగడఁ.

—: భీష్మునకు వసువులు స్వాప్నసాక్షాత్కారంబున మోహనాస్త్రం బిచ్చుట :—

సం. 5—184—1.

338 వ. ఇవ్విధంబునం బోరి సూర్యాస్తమయం బగుటయు నెప్పటియట్ల చనియే నారాత్రి యేకాంతంబున దర్భశయనంబున నుండి సురభూసుర వర్గంబులం దలంచి భక్తిం బ్రణామంబులు సేసి పరశురాముని జయింప రాదయ్యెడు దినంబులు పెక్కులు సనియె నతని [1]నాజి జయించుట [2]గలుగునేని మీరు నాకుం దోఁచి యూఱడింప వలయు నని ప్రార్థించి నిదించు చుండం

---

334 1. రవంబులు — ఎ.వ. 2. లెసంగ నున్నంత — ఖ.న.వ.శ.ష.

335 1. దీప్త(పి) నారాచ — ఖ.ణ.య.వ.

336 1. ముందు, ముందర — అనిపాఠములు. 2. యున్న యేను నుం — త.న.ర.ల ; యున్న యది యేను — వా.శ.ష. కొన్ని ప్రతులు.

337 1. లసమర విహారంబు — అ.ఉ.క.ఖ.ణ.త.న.ప.బ.మ.య.ర.ల ; లుఁ జతుర విహారంబు — వా. కొన్ని ప్రతులు.

338 1. నే నుజయించుట — అ.ఇ.ప.వ. 2. గలదేని—త.ర.ల ; గలిగెనేని — ఆ.ఔ.క.డ.

బవలు [3]న న్నెత్తి రథంబుపయిం బెట్టిన యెనమండుగ్రీనుం బ్రభాత సమయంబునం గలలోన [4]వచ్చి.

339 తే. నీవు నేమును నొక్కటి నీకు వెఱవ
నేల గాంగేయ రాము జయించునట్టి
శరము సుమ్మని మోహనాస్త్రంబు నాకు
నిచ్చిపోయిరి [1]క్రమ్మఱ [2]నెక్కడేని.

340 వ. ఏను మేలుకాంచి సంతోషించి తన్మంత్రస్వరూపంబును [1]ప్రయోగోపసంహార ప్రకారంబులును చిత్తంబున నిలిపికొనుచుఁ గాలోచిత కృత్యంబు లాచరించి యొక్కసారథి [2]నంగీకరించి యరదంబు పూన్పించి సన్నద్ధుండనై సత్వరంబుగా సమరంబున కరిగినం బరశురామదేవుండు.

341 క. నిన్న నఱ సచ్చిపోయితి
వున్న యఱయు నేఁడు దీర్చి యుడిపెద నీగ
ర్వోన్నతి యింకెట [1]వోయెదు
నన్ను నెఱుఁగ వె[2]ట్టు లనుచు నాపైఁ గవిసెఁ.

342 క. కవిసినఁ గడంగి [1]పెల్లుగ
గవియించితి నంపవెల్లిఁ గడుఁ గ్రూరత భా
ర్గవుఁడును మద్గాత్రంబున
వివిధాస్త్రప్రతతి [2]నించి వెగ డొందించెన్.

343 వ. ఏనుం గోపించి.

మ.య. 3. నన్నెత్తి నేడదేర్చిరథంబుపై – అ. 4. వచ్చినన్నవలోకించి – ఉ.న.వ.

339 1. యందరు – చ.ణ. 2. నెచటికేని – స.

340 1. ప్రయోగసంహార – కొన్ని ప్రతులు. 2. ని సంకల్పించుకొని – ఇ.

341 1. పోనగు – కొన్ని ప్రతులు. 2. యిట్టి డనుచు – వీ.ష.

342 1. పెల్లుగ – స. పెక్కు ప్రతులు ; యేనును – వా. కొన్ని ప్రతులు. 2. గ్రుచ్చి, గురిసి, గూర్చి – అనిపాఠములు.

344 తే. రయము మెఱయంగ నొక్కనారసము ఫాల
దేశమున యందు నాఁటించి తీవ్రశక్తి
నురము వైచినఁ దూఁగాడి [1]యొఱగ నూఁది
పట్టి యకృతవ్రణుఁడు దేర్చెఁ బరశురాము.

345 క. అప్పుడు దెప్పిటికన్నుల
నిప్పులు రాలంగ ననును నిశ్చలదృష్టిం
దప్పక చూచి యలఁతి[1]న
వ్వొప్పఁగ బ్రహ్మాస్త్ర [2]మాతఁ డుగ్రత నేర్పెఁ.

346 క. తెగఁగొని బ్రహ్మాస్త్ర[1]మ యేఁ
దగ నేసిన నొకటికొకటి దార్కొని రెండుఁ
గగనం బంతయుఁ [2]దేజ
స్థ్సగితముగాఁ జేసె సురలు [3]దై త్యులు దలఁకఁ.

347 తే. సకల [1]భూత [2]సంక్షోభ సంజనకమైన
యట్టి [3]యెడఁ గని యిది దటీ యని తలంచి
మోహనా[4]స్త్రంబు నంచితా వాహనంబు,
[5]సేయుటయును జరాచర శ్రేణి మ్రోసె.

348 వ. తదవసరంబున.

---

344 1. యూది నొగలు – అ ; నొగల నూది – వ.స (ఇచ్చట నఖండయతి చూడవలెను) ; యొఱుగు కొలది – వ.

345 1. నగవొప్పగ – కొన్ని ప్రతులు. 2. మతడుదగ్రత – వ.

346 1. మయేదెగనేసితి – వ ; మునేతగనేసిన – కొన్ని ప్రతులు. 2. దేజస మగణిత ముగ – వ.స. 3. మునులు దలంకన్ – ల.స.

347 1. విలోక – ఖ.న.వ. 2. విక్షోభ – అ.ఉ.ఎ.గ.ప.వీ.స.ళ$_1$; విక్షేప – వ. 3. యదనిది తరియగు నని తలంచి – వ. 4. స్త్ర సమంచితావాహనంబు – పెక్కు ప్రతులు. 5. సేయనున్న – గ.బ.

349 క. ఉడుగుడుగు మోహ నాస్త్రము, విడువకు మనునెలుఁగుతోడ వేగంబున న
య్యెడ కేఁగుదెంచి నారదుఁ,[1]డెడమడు గించుకయు లేక యిట్లను నాతోన్.

350 క. గురునకు నవమానము ని,ష్ఠురవృత్తిం [1]జేసె దీవు సూచితిమే యి
ప్పరు[2]సునఁ [3]బరుసపు నడవడిఁ, గురువంశ [4]ప్రవర యిట్లు గూడునె[5]చేయన్.

351 వ. అని సువ్యక్తంబుగాఁ జెప్పి.

352 క. [1]వీరె వసువు లాకసమున, గారవమున బుద్ధి సెప్పఁగా నీ కడకుం
దా రేఁగుదెంచి రని క, న్నారంగాఁ జూపె నాకు నయ్యనమండ్రన్.

353 వ. ఇవ్విధం[1]బున నెప్పటి విప్రవరులు సన్నిధి సేసి నన్నుం జూచి నగు మొగం
బులతో నెఱుఁగని వార పోలె నిట్లనిరి.

354 క. నారదమునిత్రైలోక్యస, మారాధ్యుం డితని పలుకు లాగమ వాక్యో
[1]దారములు వినుము వీనిం,గూర్చిరత వాటింపఁ [2]దగదు గురు విషయమునన్.

355 వ. అనిన విని యేను సమ్మోహనాస్త్రం బేయుట యుడిగి [1]బ్రహ్మాస్త్రంబు
దీపింపఁ జేసితి నప్పుడు జామదగ్న్యుం డది యెల్ల నెఱింగి యోటమి

---

349 1. డెడమడుగించుకయు - శ.ష.స. పెక్కు ప్రతులు ; డెడపడుటించుకయు–వా. కొన్ని ప్రతులు ; డెడఁబడు – స.

350 1. జేసి తీవు – అ.ప.ర.ల. 2. సనినడవడియెందున్ – ఏ.చ.ణ.వ. 3. విరసపు నడవడి – శ ష ; 4. ప్రభవ – పెక్కు ప్రతులు. 5. చెపుమా – కొన్ని ప్రతులు.

352 1. వీరె వసువు లంబరమున – ఏ.చ.ణ.ప.బ.య ; వీరె వసువు లాకసమున – శ.ష ; వీరె సుర లాకసంబున – వా. కొన్ని ప్రతులు.

353 1. బునఁనాకుఁ గలలోఁ దోచిన విప్రవరులు – ష.

354 1. ద్ధారములు – ఎ.గ.డ. 2. వలదు – కొన్ని ప్రతులు.

355 1. బ్రహ్మశిరోనామంబుదీపింపజేసి–డ. ఇచ్చట మూలమునందు బ్రహ్మాస్త్రమనియే కలదు. "తతశ్చప్రతి సంహృత్య తదస్త్రం స్థాపనం మహత్ / బ్రహ్మాస్త్రం దీప యాంచక్రేత స్మిన్‌యుధి యథావిధి. చిత్రశాలాప్రతి. ఉద్యోగ పుట. 292.

[2]యెక్కించుకొని చలంబు [3]మిగిలియున్నం దజ్జనకుండు జమదగ్నియుఁ దదీయ పితృవర్గంబును నతనికి సన్నిధి [4]సేసి వేఁడికొని [5]శాంత వచనంబులం దేర్చి యిట్లనిరి.

356 క. వినుము వసుమూర్తి యీతం, [1]డనన్యసామాన్య తేజుఁ డాహవభూమిఁ
మనకు జయింప వశమె భీ, ష్ముని విప్రున కగునె రోషమును మత్సరమున్.

357 తే. సమర ముడుగు నారాయణసఖుఁడు [1]నరుఁడు
సవ్యసాచి నా నింకొకజన్మ మొంది
యితని వధియించుఁ గాని తక్కితరజనము
లకు నసాధ్యుండు భీష్ముఁ డాలంబులోన.

358 వ. అనిన నతండు వెండియుం బోక పెనంగిన ననేక ప్రకారంబులం జెప్పి యమ్మునులు నాకడకుం జనుదెంచి యుపశమన వాక్యంబులు వలికి జామదగ్న్య తోడం దమయాడిన మాటలు దేటపఱచి యప్పుడు పొడసూపిన జాహ్నవియుం దారు బహువిధంబుల నన్ను ననునయించి భార్గవు పాలికి నమ్మహాదేవిం దోడ్కొని యరిగియుం గ్రమ్మఱ మత్సమీపంబునకు వచ్చియు నెట్టకేలకుం జలం బుడిపిన నేమిరువురమును దివ్యాస్త్రంబు లుపసంహరించి సమరం బుడిగితి మట్టియెడ నయ్యేనమండ్రు విప్రులుం జేరి నాతోనిట్లనిరి.

359 తే. గురుఁడు బ్రహ్మవిదుఁ డకుంఠితతేజుండు
పరశురాముఁ డతని పాలి కీవు
భక్తి మెఱయ నేఁగి ప్రణమిల్లి తదనుగ్ర
హంబు వడయవలయు ననఘ యిపుడు.

---

2. యెక్కించు కొనక — క.డ.య.ర. 3. విడువక - మ. 4. జేరి — ఊ.వ. 5. సాంత్వనవచనంబులి - త.ప.వ.స.ళ$_1$; సాంత్వనస్వరంబున — ఊ; సాత్విక వచనంబుల — ల.స.

356 1. డనూన సామాన్య — స.

357 1. సవ్యసాచి నాగనునిం కొక్క జన్మ మొంది - ల.

360 వ. అని చెప్పి యతనికడకుం దారును నారదమునీశ్వరుండును జమదగ్నిపృ
ఖులును భాగీరథియును జని నీశిష్యుండు దేవవ్రతుఁడు వానియెడ నలుగం
[1]దగునె వాఁడు దగవుమాలినపనిఁ జేయంజాలక పెనంగె నింతియ[2]కాని
విరోధి గాఁడు [3]వానిం గరుణింపు మని [4]తెలిపి నన్నుం బిలిచినం బోయి యే
[5]నమ్మహాత్మునకు సాష్టాంగ దండప్రణామంబు సేసిన నతఁడు దీవనతో గ్రుచ్చి
యెత్తి కౌఁగిలించికొని గాంగేయా నీశక్తికి భక్తికిం బ్రీతుండ నైతి నని
సన్నేహంబుగా సంభావించి యంబ నవలోకించి నన్ను భీష్ముండు గెలిచె
నావలన నయ్యెడు పని యింతియ నీవింక నీకుం జూడం బోలినగతిం
బొమ్మనిన నమ్మానిని దేవా యిది యిట్టిద [6]నీయోపినంతయుం జేసితి
నీచేతం బోకున్న నేమి సేయుదు నేను దపంబు పెంపున భీష్ముని వధించెద
జన్మాంతరంబున నైననుం జలంబు సాధ్యంబు సేయుదు నటు సూడు మని
పలికి పోయెఁ దదనంతరంబ యమ్మునిజన పితృదేవతా సమూహంబును
భృగునందను నన్ను నామంత్రణంబుసేసి యంతర్ధానంబు సేసె భార్గవుండు
ను నన్ను వీడ్కొలిపి మున్ను దనతో వచ్చిన తపోధనవర్గముం దానును
మహేంద్రశైలంబునకుం జనియె నేను మగిడి యెడనెడ నుర్వీసురుల
యాశీర్వాదంబులు సంభావన వచనంబులుఁ బ్రస్తుతివాక్యంబులుఁ గర్ణం
బుల కింపు సేయ నిట వచ్చి సత్యవతికి నమస్కార పూర్వకంబుగా నంతయు
[7]నెఱింగించిన నద్దేవి యభినందించె.

-: నారదుఁడు భీష్మున కంబవృత్తాంతం బంతయుఁ జెప్పుట :-

సం. 5–187–16.

361 తే. అంబవృత్తాంత మరయంగ ననుదినంబుఁ
దగినవారలఁ బుచ్చుచుఁ [1]దలఁకుచుందు
నేను నది యాదిగాఁ జింత నేపు దక్కి
స్రుక్కి యుండియు రాజుల నుక్కు మడఁతు.

---

360 1. జనునె, జనదు – అని పాఠములు. 2. కాని నీ యెడ (నీకు) విరోధి – ఔ.డ. 3. వానికిం గరుణింపు – బ.య.స. 4. చెప్పి, తేర్చి, పలికి – అని పాఠములు. 5. నమ్మహానుభావునకు – ఖ.న.వ. 6. మీ యోపినంతయుం జేసితిరి – కొన్ని ప్రతులు. 7. విన్నవించిన – బ.వ.

361 1. దలచుచుండు – ఖ; తలకుచుండు – డ.ల; ఇచ్చట మూలము "పురు షాం శ్చాదిశమ్ ప్రాజ్ఞాన్ కన్యావృత్తాంత కర్మణి" చిత్రశాలా ప్రతి. ఉద్యోగ పుట. 292.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R I.
Acc. No.

362 వ. ఒక్కనాఁడు పారాశర్య నారదులం గని యక్కార్యంబు భయంబు దోఁప విన్నవించిన వారలు దై వాధీనం బగుదాని మానుషంబు[1]న మానిపింప వశంబుగా దాచింత విడువు మని రందు నారదుం డక్కాశీశ్వరకన్యక తెఱంగు విను మని యిట్లనియె.

363 సీ. ఆతన్వి యమునానదీ తీరమున కేఁగి
యత్యుగ్ర మగుతప మాచరించి
యందుండి కౌశికు నావాస మాదిగాఁ
